SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

సమదర్శిని

మదరాసు, 1929-30

Record no. 731

Samadarśini

Madarāsu, 1929-30

Record no. 731

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

సమదర్శిని : రెండవ ఉగాదిసంచిక, శుక్ల సంవత్సరము / శ్రీరాజా సర్. పానుగంటి రామారాయణము వారి దివ్య స్మరణార్థము ప్రచురము చేయబడినది.- మదరాసు : పింజల సుబ్రహ్మణ్యము శెట్టి, 1929-30.

(150) p. : ill., ports. ; 36 cm.

Record no. 731

Samadarśini : Reṇḍava Ugādisañcika, Śukla saṃvatsaramu / Śrīrājā Sar. Pānugaṇṭi Rāmārāyaṇamu vāri divya smaraṇārthamu bracuramu cēyabaḍinadi.- Madarāsu : Piñjala Subrahmaṇyamu Śeṭṭi, 1929-30.

(150) p. : ill., ports. ; 36 cm.

Record no. 731

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:



నాణ్యము

బంగారునగలు వెండి పాత్రలు చాలకాలమునుండి తయారు చేయుచు, సంతృప్తికరముగ వ్యాపారమును కొనసాగించుచు మా కంపెనీ నమ్మకమునందు పేరు పొందియున్నది.

నూతనము

నూతన నమోనాల ననుసరించి విదేశ యంత్రముల సహాయమున దక్షిణ హిందూదేశమునందు గొప్ప కర్మాగారమున మేము ఖాదీ వెండితో సామగ్రిని హెచ్చు పనితనముతో తయారుచేయించి తక్కువ ధరలకు విక్రయించుచున్నాము.

నాగరికము

నగలనైనను సామానులనైనను ఆధునిక నాగరకమున కనువొనట్లు చేయుటయేకాక అనుదినము నూతనముగ బయలు దేరు నమోనాల ప్రకారము తయారు చేయుదుము.



లక్షణము

పలువిధములగు ప్రకటనలవలన మతి విభ్రమించు ప్రస్తుత కాలమునందు, గుణములు పరిస్ఫుటముగ స్ఫురించుటరుదు, కావున మా కంపెనీయొక్క తీవ్రములగు కొన్ని నియమముల నిందు సూచించెదము.



నిశ్చయము

సుస్థిరముగ మే మొసంగునట్టి జబాబుదారీ:—బంగారు నగలు సవరస్ బంగారుతోడ చేయబడుచున్నవి. వెండిసామగ్రి శుద్ధ వెండితో తయారు చేయబడుచున్నవి. కొన్న సామానులు అక్కరలేనియెడల వారము రోజులలో త్రిప్పివేయుదురేని పూరా సొమ్ము వాపసు చేయబడును.



ఉత్సాహము

దీనితోడ మిక్కిలి యుత్సాహముతోడ మీ యొక్క ఆర్డరును చేసి ముగించ వేచియుండుదు

ఉమ్మిడి రామయ్యశెట్టి, గురుసామిశెట్టి కంపెని,

నమ్మకమైన బంగారు వెండినగల వ్యాపారులు,

ప్రదర్శనాలయము: 24, 25, చీనాబజార్ — మదరాస్. — కర్మాగారము: 62, గోవిందప్పనాయక్కన్ వీధి,

---

ధరసరసము! — నమ్మకమైన సరకు!!

హైందవ పరిశ్రమలకు సహాయము చేయుడు

భారతీయులు పెట్టబడిన కృషిని ప్రోత్సహించుడు

స్వదేశాభిమానులారా! స్వదేశ పరిశ్రమమునకు ప్రోత్సాహమును గలిగించుడు.

అనేక రకముల పెప్పరమెంట్లు, హిందూదేశమునందే హైందవపారిశ్రామికులచే చేతితో తాకకుండ తయారుచేయబడి అన్నిటికంటె శ్రేష్ఠతరమైనది. సరకు నాణ్యము. తక్కువ ధరలు గమనింపుడు.

కాంగ్రెసు ఆదేశము: విదేశవస్తువులు బహిష్కరింపుడు.

The Easter[n] Confectionery Mart,

No. 16, Audiappa Naick St., G. T. Madras.

దీ ఈస్టరన్ కన్ఫెక్షనరీ మార్టు

టెలిగ్రాం: "పేరూరి"

16, ఆదియప్ప నాయుని వీధి, మద్రాసు.

విలియం జాక్స్ కంపెనీ
మదరాస్.



టాబాటా ఆయిల్ ఇంజనులు

విలియం జాక్స్ కంపెనీ
మదరాస్.



ఎక్స్ పాండెడ్ మెటల్



క్రిట్టాల్ లోహపు కిటికీలు



పేజ్ వైర్ దడి

ఆయిల్ ఇంజనులకు, పంపులకు, రోల్డ్ స్టీల్ జాయిస్టు' లోహ సామగ్రి రంగులు మున్నగువానికి వ్రాయుడు.

WILLIAM JACKS & CO.,

P. O. BOX 1252, MADRAS.

క్యాటలాగు ఉచితముగ పంపబడును.

అది ఉల్లాసకరముగనున్నదని

నీవే చెప్పుదువు

ఆ హాయి నీకే తెలియును

సద్భావచయము చేత, పనితనము, గుణము, శోభ విలువ వలన



డ్రాలీస

మాల్టైన్

గ్లిజరిన్

సబ్బు

తప్పక స్వీకరించదగిన సబ్బు అని మీకే తెలియును.

దానిని వెలుతురులో చూచినయెడల స్వచ్ఛముగ తెలియునంత నిర్మలమైనది. అతి సున్నితమును శాస్త్రీయమునగు దాని పనితనము వర్ణనాతీతము.

దాని పరిమళము హృదయాకర్షణీయము. ఇక చాలకాలము అరిగిపోకుండునట్టి గుణము దాని దివ్యాతిశయము.

కాగితమంత సన్నగ అరిగిపోయినను, మొదటినాటివలెనే అంత చక్కగ పనిచేయును.

నిర్మలత్వము
సుగుణము
పరిమళము
మితవ్యయములకు
ఐశ్వర్యుని కీర్తి పొందినది.
అన్ని షాపులలో దొరకును.

సోల్ ఏజెంటు :

ఏ. వి. ఆర్. ఏ. అడైకప్ప శెట్టి, 52, బందరువీధి, జి. టి. మదరాస్.

1885 సం॥ నుండి 30000 పెట్టెలకు పైబడి విక్రయించబడెను

నాటుకోట

పి. ఎల్. ఎం. ముత్తయ్య శెట్టి అండ్ సన్సు



మొట్టమొదట మదరాసులో ఇనుపపెట్టెలను తయారుచేసినవారు

మదరాసు రివిన్యూబోర్డువారిద్వారా అన్ని జిల్లాల ఖజానాలకు దృఢమై బలమైన ఇనుపరేకులతో చేయబడిన సుప్రసిద్ధమగు పెట్టెలను సరఫరా చేసినవారు.

నెం. 7, తిరువత్తియూరు హైరోడ్,

కార్యాలయము }
కర్మాగారము } ప్రాత చాకలపేట, (రైలుస్టేషనుకు చేరువ)

A. Tholasi & Brother,

Horse Food Dealers & General Merchants,

Fresh Stock Of:—

Wheat Bran, Oats, Barley & Australian Oats & Chaff

Always Available

MOUNT ROAD	MADRAS S.C.
Tel Address :	Telephone :
"FEED" MADRAS.	No. 2854.

ఎ. తులసి అండు బ్రదర్,

గుఱ్ఱపు దానా వ్యాపారులు,

మౌంటురోడ్, మదరాసు.

ఆంగ్లభాషా పరిచయము లేనివారలకు బహుసులభముగ నేర్చుకొనుటకు తెలుగు అక్షరములతో నుండు

ఆనంద ఆంగ్ల భాషాబోధిని

అను గ్రంథము మిక్కిలి సహాకారిగ నుండును.

ఇది 700 పేజీలును, చక్కని కాలికో బైండును, భారతకథలును, ఆ కథలకు సంబంధించిన 16 అఫ్టోనుపటములు గలిగియున్నది.

రూ 2-0-0.

దీనియందు ప్రతిపదములకు తెలుగు ఉచ్చారణ, ఇంగ్లీషుపదము, అర్థముచేర్చి నేర్చుకొనువారలకు బహుసులభముగ తెలియునటులు ముద్రించినారము. ఇంగ్లీషు పాఠశాలలలో 10 సంవత్సరములు వేలకొలది రూపాయలు ఖర్చుచేసి సంపాదించిన జ్ఞానమును ఇంటియందుండియే సంపాదింపవచ్చును. ఉపాధ్యాయుల కెదక పనిలేదు. గ్రామోద్యోగులు, కరణములు, దొరలతో సంబంధముగల బట్లర్లు, వంటవారలు, మరి యితర సిబ్బందులకును, ఆంగ్లభాషాపరిచయము లేనివారలకును, మా ఆనంద ఆంగ్లభాషాబోధిని చాల ఉపకారిగనుండును. ప్రతి కుటుంబమునకును ఇది ముఖ్యావశ్యకము.

ఆనందబోధిని ఆఫీసు,
పోస్టుబాక్సు నెం. 176, మదరాసు.

త్వరపడుడు! త్వరపడుడు!!

ఇకను మోసపు పుస్తకములను కొని మోసపోకుడు!

సతీపతికుతూహల రహస్యములు.

ఇట్టి గ్రంథ మిదివర కాంధ్రభాషలో వెలువడియుండలేదు. ఇందు గృహస్థాశ్రమ ధర్మము, సతీపతు లన్యోన్యప్రేమతో వర్తిలగల విధులు, ప్రేమతత్వము, స్త్రీజాతులు, పురుషజాతులు, వాని ప్రవర్తనలు, జాతుల పొంతనములు, వానియొక్క అభిప్రాయము, శయ్యాగృహ రహస్యములు, వాని లక్షణములు, ఎట్టి సతీపతులకెట్టి సంతానము గలుగునను విషయము, గర్భవిషయములు, గర్భ స్త్రీ లనుసరింపవలసిన విధులు, గర్భవతుల యారోగ్యావశ్యకత, శిశురక్షణ. అత్తకోడండ్ర వైరములకు గల కారణములు, వానిని శమింపజేయు నుపాయములు, వారికుండవలసిన స్నేహావశ్యకత, మున్నగు 280 విషయములతోను, సందర్భానుసారముగ గల అఫ్టోన్, లైన్‌బ్లాకులు 25తోను గ్లేజు 410 పేజీల పైబడిన సీమ కాలికోతోను చక్కని బైండుతో విరాజిల్లుచున్నది. ప్రతిగృహస్థుడు తప్పక చదివియే తీరవలెను. కొద్దిప్రతులే గలవు.

పుస్తకము 1-కి రు 2-0-0. తపాల ఖర్చు 7 అణాలు.

రెండు పుస్తకము లొకేసారి కొనువారికి తపాలాఖర్చులేదు.

మా చిరునామా:—ఆర్యన్ బుక్ డిపో,

19. తాండవరాయ మొదలి వీధి, తిరువల్లిక్కేణి, మద్రాసు.

మాయొక్క నూతనగ్రంథము! అందము నకేక అఫ్టోనుపటములు గలది!!

గృహస్థాశ్రమ రహస్యములు

(రెండవ కూర్పు)

మున్నెన్నడుగా నాంధ్రమున మాయొక్క గృహస్థాశ్రమ రహస్యము లను గ్రంథమే వెలువడినది. పిదప దాని వలె నుండవలయునని తలంచి కొందరు అందలి విషయము లనుమార్చియు, చేర్చుకొనియు, గృహస్థాశ్రమ అను పేరు నకు మారుగా నేదో యొకపేరు పెట్టియు నిట్లు నానావిధ ములగు గ్రంథములను ప్రచారింపజేయుచున్నారు. కావున వాటినిజూచి మోసపోకుడు. వారెంత మార్చుకొన్నను మా వ్యాపారచిహ్నమును మార్చలేరు, ఆ వ్యాపారచిహ్నము (Trade Mark) ఫోటోప్లేటులందే మాయొక్క అచ్చుపుస్తకముగా నెరుంగుడు, అదియే వానస్ పుస్తకశాలవారిచే ప్రచురింపబడినదియని తెలిసి దానిని తెప్పించుకొనుడు. ఫోటోప్లేటు గుర్తులేనిది మా పుస్తకము గాదు. ఇతర గ్రంథముజూచి భ్రమించవలదు. ఈ రెండవకూర్పులో కొత్తగా కొన్ని ఆఫ్టోను పటములను చేర్చియున్నాము. ప్రతి 1-8 1-8-0.

రెండుప్రతులు కొనువారికి తపాలుఖర్చు లేదు.

వానస్ పుస్తకశాల, 244 టంకశాలవీథి, మదరాసు.

ధర 2-12-0 మాత్రమే! త్వరపడుడు!! ధర 2-12-0 మాత్రమే!!!

130 వస్తువులుగల జర్మనిపెట్టె.



ఇందలి వస్తువుల వివరము.

18 కారట్ల గోల్డుగోల్డు అందమైన పాళీగల ఫౌంటనుకలము 1; 18 కారట్ల గోల్డుగోల్డు యమిటేషన్ కమలాల ఉంగరములు 2; సదరు పట్టుగుండీలు సెట్టు 12; సదరు కమలాల చెక్కబడిన బ్రూచ్ 1; జపానుదేశపు నూతన బొమ్మలు6; మిక్కిలి చక్కని అద్దము 1; అందమయిన దంతపు దువ్వెన 1; మడతకలకత్తి 1; అందమైన కత్తి 1; కాలికేకడా నూతనకరము కాకంచెవుల పలయము చెయి నరోనవా 1; శ్రేష్ఠమైన కెన్సిల్సు12; కెన్సిలుక్లిప్పులతో కలిసి కలము 1; నానావిధ కములకలములు 6; శ్రేష్ఠమైనకాగితాలు 12; మనీపర్సు1; జర్మనిసిగారుబొక్కి 1;సిగారెట్లు 12; పెంటుబుడ్డి 1; కేరము బ్రాకాఫర్ పెట్టెలు 32; అందమైన పలువిధములను నేకిపిన్నులు 21; కెటకెకములున్న 130 యినివియెందు జర్మనిపెట్టె 1-కి రు. 2—12—0.

జెనురయిన్ వాచ్చి కంపెనీ,

మింటుబిల్డింగ్సు, మదరాసు.

తగ్గింపు ధర! తగ్గింపు ధర!!

22 కారట్ల బంగారు చేతిగడియారములు

వివిధరీతుల ఆకారములుగల గడియారములను పంపుచున్నాము. నూతనమైన కాలము చూపును. ప్రతి గడియారమును శుద్ధి పరచి, పరీక్షించి పంపబడును. గడియారములతోగూడ గోల్డుగోల్డు చేతిగొలుసు ఉచితముగా బహుమాన మివ్వబడును. గొలుసులతో సహా గడియారము 1-కి రు. 4—15—0

పోస్టేజి ప్రత్యేకము.

GENUINE WATCH CO, Mint Buildings, Madras

జీవబ్రహ్మైక్య వేదాంత రహస్యము.

(రెండవ కూర్పు)

ఈ యపూర్వగ్రంథము శ్రీ పరమహంస సచ్చిదానంద యోగీశ్వరులవారిచే రచియింపబడి మాచే కాపీరైట్ స్వాతంత్ర్యమును బొంది ముద్రించి



ప్రకటింపబడినది. పరిపరివిధముల బకుగుచెత్తుచుండు మనస్సును ఒక్కచోటనే నిలుపురీతియు, శ్వాసమును నిమిషనిమిషమునకు సూర్య చంద్రనాడులయందు మార్చుమార్గము, ఏకాంతస్థలమున యోగాభ్యానము (ప్రాణాయామము) చేసి ఆయువు నభివృద్ధిచేసుకొనువిధము నీల్లుత్రాగి కాయశుద్ధిచేసి వ్యాధులురాకుండజేయు పద్ధతియు, తామివారకుచేసిన పాపములన్నియు నాశమగుటకు మార్గ మిందు బట్టబయలుగ వ్రాయబడియుండుటయేగాక ఇం దనేక వేదాంతరహస్యములును, దేవరహస్యములుగూడ నిమిడియున్నవి. వేయేల మోక్షసామ్రాజ్యపదవిని బొందుట కిదియే ముఖ్యమైయున్న గ్రంథము. 800 పుటలు, యోగాభ్యాసము చేయువిధము, 35 ఫోటోపటములు, గిల్టక్షరములువేసి క్యాలికో బైండు చేయబడిన జీవబ్రహ్మైక్య వేదాంతరహస్యము. వెల రు. 3-0-0. వి. పి. ఖర్చులు ప్రత్యేకము.

వలయువారు.—ఆ. రాజగోపాలు అండ్ కో.,

168, ట్రిప్లికేనుహైరోడ్డు పెరంబూరుబ్యారక్సు, మదరాసు.

ఎం. కణ్ణు అండు కంపెనీ.,

శ్యానిటరీ ఇంజినీర్లు.

మ్యునిసిపాలిటీలకును లోకల్ బోర్డులకును సప్లయిచేయువారు. పాతకాలువకు కాలువలను తయారుచేయువారు. మ్యునిసిపల్ పైపులు కుళాయిలు చిమినీలు మున్నగువానిని రప్పించువారు. రబ్బరుస్టాంపులు ఇత్తడి (దవాలీ) బిళ్లలు మున్నగునవి సప్లయిచేయువారు. జనరల్ మర్చంట్సు, కమిషను ఏజెంట్లు, Etc. Etc.

వేపేరి, మదరాసు.



కణ్ణు అండ్ కో

క్యాటలాగు వుచితముగా పంపబడును,

M. CANNU & Co,

Sanitary Engineers.

వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్సు

తంతి విలాసము:— "వావిళ్ల" మదరాసు. 292 ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ. టెలిఫోను నెం. 2878

భక్తిరస శతకసంపుటము—౧

భక్తిరసశతక మొదటిసంపుటములో భక్తిరసోద్బోధకములగు యీక్రింది శతకములను చేర్చి ముద్రించితిమి. శతకములన్నియు నిర్దుష్టముగ మనోహరముగ ముద్రింపబడి విపులములగు టీకలతో నలరారుచున్నవి. 1 వృషాధిప, 2 చెన్నమల్లునీసములు, 3 సర్వేశ్వర, 4 ఒంటిమిట్ట రఘువీర, 5 దేవకీనందన, 6 నారాయణ, 7 దాశరథీ, 8 సింహాద్రినారసింహ, 9 కృష్ణ, 10 మాతృ, 11 ఉన్నవ రాజగోపాల 12 మానసబోధ, 13 చిత్తబోధ, 14 ఆంధ్రనాయక, 15 ప్రసన్నరాఘవ, 16 రామతారక, 17 రామరాఘవ, 18 రామప్రభు, 19 భద్రాద్రిరామ, 20 మారుతిశతకములు గలవు.

వెల రు. 2 0

భక్తిరస శతకసంపుటము—౨

ఇందు 1 సూర్యనారాయణ, 2 రాజలింగ, 3 రఘుకులతిలక, 4 మహిషాసురమర్దని, 5 ఉద్దండరాయ, 6 గొట్టుముక్కల రాజగోపాల, 7 రుక్మిణీపతి, 8 జ్ఞానప్రసూనాంబికా, 9 ముకుంద, 10 శివ, 11 రమాధీశ్వర, 12 భక్తచింతామణి, 13 సీతాపతి, 14 మహిజామనోహర, 15 పార్థసారథి, 16 రాజశేఖర, 17 రంగేశ్వర,18 మాధవ, 19 కామేశ్వరి, 20 విశ్వనాథశతకములు. వెల రు. 2 0

భక్తిరసశతకసంపుటము—3

ఇందు 1 నారాయణ (పోతనకవి), 2 కాళహస్తీశ్వర, 3 రమణీమనోహర, 4 భద్రాద్రిరామ (వేదాంతము), 5 యాదవగిరీంద్ర, 6 నృకేసరి, 7 నరసింహ, 8 భద్రాద్రి, 9 వసుదేవనందన, 10 వీరనారాయణ, 11 సదానందయోగి, 12 శివముకుంద, 13 రామరామ, 14 సంపగిమన్న, 15 శ్రీకృష్ణ, 16లక్ష్మీ, 17 రంగశాయి, 18 కాళహస్తి, 19 ముకుంద రాఘవ, 20 సర్వలోకేశ్వరశతకములు. రు. 2 0

నీతిశతక సంపుటము—౧

ఇందు 1 సుమతి, 2 భాస్కర, 3 వేంకటేశ, 4 గువ్వలచెన్న, 5 చంద్రశేఖర, 6 వేమనపద్యములు, 7 శరభాంకలింగ, 8 కుమార, 9 కుమారీ, 10 కోలంక శ్రీ మదనగోపాల, 11 నీతి, 12 జగన్నాయక, 13 కుక్కుటేశ్వర, 14 రామలింగేశ, 15 నమశ్శివాయ, 16 బాలనీతి, 17 రామచంద్ర, 18 కృష్ణనీతి, 19 మానినీ, 20 రఘురామసుబోధయశతకములు. వెల రు. 2 0

ఈశతకసంపుటములు చిన్నసైజులో పెద్దక్షరములతో ముద్రింపబడి ముద్దులుగులుకు చక్కని కాలికోబైండుతో నలరారుచున్నవి.

శ్రీ తులసీదాసు రామాయణము

ఆంధ్రవచనము

ఈ గ్రంథము ఉత్తరహిందూస్థానములో మహావిఖ్యాతి గాంచిన శ్రీ తులసీదాసనెడి మహాత్మునిచే హిందీభాషలో భక్తిరసభరితముగ రచింపబడినది. ఇది సమస్త కావ్యగుణముల కాకరమై విషయమునుబట్టి సర్వోత్కృష్టమై సర్వోపనిషత్సార మనదగియున్నది. ఈ గ్రంథము నొక్కసారి వినినను ఎట్టి అక్షరకుక్షి న్యూనకైనను ఎట్టి శుష్కహృదయునకైనను భక్తిరసముపుట్టి పొంగిపొరలి ప్రవహించునని చెప్పుట అతిశయోక్తికాదు. ఇట్టి గ్రంథము మన తెనుగుభాషలో లేకుండుటయవమానకరమని తలంచి ప్రకృతము తెనుగుభాషలో మృదుమధురశైలిని మూల గ్రంథములోని భావములేనియు విడనాడక వ్రాయబడినది. అచ్చటచ్చట పాఠకమహాశయుల హృదయములకై తులసీదాసువారి మూలగ్రంథములోని చౌపాయి, సొరఠా, ఛాంద్ అను మనోహరగీతములుగూడ సౌందుపఱుపబడియున్నది. ఈ గ్రంథము ప్రతిపదభక్తి రసాలంకృతమును, సర్వమతస్థాభూషాపాత్రమును అయియుండునన‌ుటకు సందియములేదు.

ప్రతి 1 కి రు. 7 8

వేమనపద్యములు, తాత్పర్యసహితము 3 8

డిటో 2729 పద్యములుమాత్రము, చిన్నసైజు కాలికో 1 12

ఆంధ్రవాఙ్మయ చరిత్ర సంగ్రహము

ఆంధ్రులకెల్లరకు నవశ్యముగ పఠనీయమైన అమూల్యగ్రంథము—వాఙ్మయప్రపంచమును, కనులకు కనబడునట్లు చేయు సూర్యాతపము - దేశచరిత్రము, కవుల జీవితములు, తత్తత్కాల కవితాఫణితులు, సంక్లిష్టసమస్యలు, అనేక గ్రంథ విమర్శనములు నొక్కచోట సమకూర్చబడి, మొద లేది కొరిన దానినంతయు స్పష్టముచేయు చింతామణి - యీ యపూర్వగ్రంథరాజ మ్యము నాంధ్రపాఠకులు గ్రహించి, సాహిత్య పట్టభద్రు లగుదురుగాక? - ఇంతకుబూర్వ మిట్టిగ్రంథము పుట్టియుండలేదనియే దీనిమేలిమి దెలుపుచున్నది.

ప్రతి 1 కి రు. 1 8

శ్రీమద్రామాయణము, ఆంధ్రతాత్పర్యము	రు. 17-0-0	
Sankaranarayana's Telugu English Dictionary శంకరనారాయణగారి తెనుగు ఇంగ్లీషు నిఘంటువు	5	0
Sankaranarayana's English, Telugu Dictionary శంకరనారాయణగారి ఇంగ్లీషు తెనుగు నిఘంటువు, క్రొత్తపదములు అనేకములు చేర్చి సంస్కరించి ముద్రింపబడినది.	8 0	0
ఇండియన్ పీనల్‌కోడ్	4 0	0
గ్రామోద్యోగస్థుల మ్యాన్యూయల్	2 0	0
గ్రామమునసబు మణియగార్ల స్పెషలు టెస్టు పరీక్ష ప్రశ్నోత్తరములు 1, 2 భాగములు	1 8	0

త్రిలింగ—రాజకీయ, మత, సాంఘిక పారిశ్రామిక, విషయములుగల వారపత్రిక

చందా సంవత్సరమునకు రు. 2 8 0.

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారి

రిజిస్టర్డు **జీవామృతము** సీసా 1-కి రూ 3-4-0

జీవామృతము స్త్రీ పురుషులెల్లరు వయోభేదములేక సర్వకాలములయందును సేవింపదగిన గొప్ప బలవర్ధకౌషధము. మనుజునకు సహజముగ రోగోత్పత్తికి మూలమగు బలహీనతవలన జనించు సమస్త రుగ్మతలను జీవామృతము ఆటంకపరచి దేహమునకు సంపూర్ణ ఆరోగ్యమును, క్రొత్త మంచి రక్తమును, నరములకు పటుత్వమును, కండపుష్టిని, భీమబలమును, తేజస్సును జ్ఞాపకశక్తిని పెంపొందించును.

జీవామృతము మన్మథ సామ్రాజ్య పట్టభద్రతవహింప సుత్సాహమును పురికొల్పు సౌఖ్యప్రదాయిని. ఆరోగ్యవంతులు, బలిష్ఠులునగు సత్సంతానమును బడయజేయు పరమహంసక్రియ. కష్టించి జీవయాత్రగడుపవలసినవారికి గొప్ప చేయూత. మెదడు నుపయోగించి పనిచేయవలసినవారికి పరమోపకారి. ఏదేని దీర్ఘవ్యాధికి గురియై ఎక్కుడుగ క్షీణించిపోయినవారి కిప్పటి సంపూర్ణ ఆరోగ్యమును పునఃప్రతిష్ఠింపగల ప్రాణదాత. బలహీనతవలన జనించు సమస్తవిధరుగ్మతల నరికట్టగల రక్ష.

యోగ్యతాపత్రములతో కూడిన కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

ఆయుర్వేదాశ్రమము

టెలిగ్రాం, "పండిట్."

151. గోవిందప్పనాయక వీధి, తపాలపెట్టె నెం. 287.

మదరాసు

మా ఏజంట్లవద్దను మందుల షాపులయందును దొరకును.

టెలిఫోను నెం. 2191



మిత్రులారా! (సదా ఉపయోగింపుడు)

వేసవికి జేమ్సుపొమేడు మిక్కిలి ఉపయోగకారి. జేమ్సుపొమేడులో వెంట్రుకలను పెంచునట్టియు, వాటికి బలమును, కళయును, కాంతియును, మిక్కిలినలుపుదనమును గలిగించునట్టి పరమౌషధములు చేరియున్నవి. ఎట్టి ఓషధులుచేరియున్నను, దాని పరిమళమునకు కొఱతలేదు. దీనిని ఉపయోగించినచో నిమిషనిమిషమునకును మనసును రంజింపజేయు పరిమళమును వెదచల్లుచునే యుండును. యిందు విస్తారముగా బాదంఆయిల్ చేరినందున కన్నులకును, మెదడునకును చలువదనమునిచ్చును. దీని నిర్మలత్వముగురించి ముఖ్యముగా శ్రద్ధవహించుచున్నాము. సాటిలేని దీని నిర్మలత్వమును జూచి యితర పొమేడ్సు ఈర్ష్యవహించియున్నవి. మీరు నకల్ పొమేడ్సు ఎంతమాత్రమును ఉపయోగింపరాదు. అవి శీఘ్రకాలములోనే వెంట్రుకలకు హానిచేయును. సదా జేమ్సుపొమేడునే ఉపయోగింపుడు. అన్ని షాపులలో దొరకును

ప్రతి బుడ్డి నిర్మలత్వమునకు 1000 రూపాయలు గ్యారంటీ.

వెల బుడ్డి 1-కి 0 5 0. డజను రు. 3 0 0

వ్యాపారస్థులకు ప్రత్యేకధరలు - జాబితాకొఱకు వ్రాయుడు.

జేమ్సు పెర్ఫ్యూమరీ కంపెనీ,

233 గోవిందప్పనాయికన్ వీధి, మద్రాసు.

సమయమునకు తగినగ్రంథము! నరసులకు తగినరహస్యశాస్త్రము!!

సంసారమును ఆనందమయముగ చేయుటకై యపేక్షించు

భార్యాభర్తలు తక్షణమే—యీగ్రంథమును కొని చదువుడు.

ముద్దుల మర్మము

గ్రంథకర్త్రి - సి. ప్రభావతీ కుమారి.

ముద్దులు!—ముద్దు లనగ దాని రుచి తెలియనివా రెవరు? దాని యింపైన యమృతమును గ్రోలనివారెవరు? ప్రాచీనకాలమునుండియు ముద్దులకు గల మర్యాద సామాన్యమా? ముద్దుల పుట్టుక, ముద్దులచరిత్ర, ముద్దులవలన గలుగులాభనష్టములు, తపాలు-తంతి-టెలిఫోను ద్వారా ముద్దులుపంపుట, మొదలగు మర్మము లెన్నియో ఇందుకలవు. ముద్దులరాశి! ముద్దులధార!! ముద్దులమాల!!! ముద్దుల మర్మము యౌవనదంపతులు సంతసముతో సుఖముల ననుభవించుటకును, తమ జీవితములను స్వర్గతుల్యముగ గడపుటకును, వలయు రహస్యము, లిందు కుప్పతిప్పలుగ నున్నవి. శోభనపుగది రహస్యము, అలుకగల యానంద రహస్యము, ప్రేమమును పెంచుదారులు, మోహ-ప్రేమ వ్యత్యాసములు, పెండ్లియొక్క లాభనష్టములు, పెండ్లిపద్ధతులు, యేకాంతస్థ యువతీయువకుల తలపులు, లజ్జగల స్త్రీపురుషుల సంభాషణములు, ప్రేమపరీక్షలు, ముద్దులరుచి గ్రహించుదారులు, పడకటింట సతీపతులు విజయముపొందు విధములు, శోభనపు గది సింగారము, పడకటింటికిపోవు అలుకగల యలంకరణము, లజ్జగల సౌందర్యము, రతిలేనివారికగులు, పడకటింట ప్రథమప్రయత్నములును తద్ద్వారా కలుగు ఆనందము, గర్భాదానకారణము, గర్భాదానసమయమున సతీపతుల కుండవలసిన తలంపులు, వారిపద్ధతులు, సంసర్గసమయము, కాలనియతిలేక కలియుటవలని కష్టములు, కామవ్యాధి. తన్నివారణములు, శోభనపు గదిలో సతిని పతి-పతిని సతి-జయింపవలసిన పద్ధతులు, మొదలగు సుమారు 100 అపూర్వరహస్యములు ఇందు వివరింపబడెను. నీతికి, ధర్మమునకు, పుణ్యమునకు విరుద్ధము గాకుండ వ్రాసిన గ్రంథ మగుటవలన, స్త్రీపురుషులు, వయోధికులు నందరును చదువుటకొర కేర్పరచినది.

వెల రూపాయి 1-0-0. తపాలచార్జి ప్రత్యేకము

30 దినములలోనే 3000 గ్రంథములు విక్రయమైపోయినవి!

లోకమున నున్నతపదవి-జీవశక్తి-కార్యసిద్ధి-మహత్వము-మర్యాద-గౌరవము-పూజ్యత-ఆధిక్యత-

మొదలగునవి లభించునట్టి యపూర్వ రహస్యములను తెలిసి యనుష్ఠింపగోరు

వెడల-లోకోపకారముకొరకు

స్వామి ప్రేమానందగారు వ్రాసిన

వశీకరణ తంత్రము

అను అత్యద్భుత గ్రంథమును తక్షణమే వెలకుతీసి చదివి లాభము పొందుడు. ఇందు కోరినపిల్లను పెండ్లియాడుట, కన్యావశీకరణము, మనసులేనిపెండ్లి మంగళమగుట, ప్రేమాభివృద్ధి, చిరస్థాయియైన ప్రేమను సంపాదించుట, పెండ్లికిముందు పెండ్లికూతురి ప్రేమను సంపాదించుట, స్త్రీల వశ్యముచేయుట, స్త్రీ సమాజమున గౌరవముపొందుట, వియోగదంపతు లైక్యమగుట, భార్యప్రేమను భర్తపొందుట, స్త్రీ భర్తను వశీకరించుట, మగని చెడునడకను దిద్దుట, కావలసిన సంతతిని కనుట, పిల్లల చెడునడకలను దిద్దుట, ధనవంతుని లోబరచుకొనుట, అధికారిదయను సంపాదించుట, దేశనాయకుడగుట, విరోధబంధు ప్రీతిసంపాదనట, శేపటిపని నెరవేర్చుట, బంధువులకు నాయకుడగుట, అసాధ్యములైన వ్యాధుల నివర్తించుట, దయ్యములతోలుట, శూన్యములు త్రిప్పుట, ఉన్మాదము పోగొట్టుట, మానవ వశ్యము, జీవజంతువులవశ్యము, ధనాకర్షణము, జనాకర్షణము, కళాకర్షణము, మోహము, స్తంభనము, ఉచ్చాటనము, విద్వేషణము, మారణము, శాంతి మొదలగు 000 ప్రయోగములు సులభమైన మాటలతో పద్ధతులతో విశదపరచబడినది. స్త్రీ పురుషులకు—బ్రాహ్మణ బ్రాహ్మణేతరులకు—హిందూ ముసల్మానులకు—క్రైస్తవులకు మొదలగు సమస్తజాతి మతములవారలకేగాక, బీదలు, ధనవంతులు, కార్మికులు, యజమానులు, మతిమంతులు, మతిహీనులు, భక్తిగలవారు, భక్తిలేనివారు అను విచక్షణలేక యెల్లరును తీసి చదివి యనుష్ఠింపతగిన తంత్రము లిందుకలవు.

ఎన్నియో మర్మములు! ఎన్నియో రహస్యములు!! అన్నియు మర్మములు—అన్నియు

రహస్యములు—అన్నియు తంత్రములు—చదువచదువ చూడచూడ నత్యద్భుత విషయములు!!!

కాగితములలోకెల్ల నుత్తమమైన ఫెదర్వైటు కాగితములందు ముద్రింపబడి, కన్నులకు మిరుమిట్లుగొలుపు నీటు కాలికోబైండు చేయబడినది. ఈ యమూల్య గ్రంథరాజమున కెంతయైన వెల పెట్టవచ్చును. గాని కేవలము నిరుపేదలైన జనులు సహితము తీసి చదువుటకుగాను యేర్పరచిన మిక్కిలి తక్కువ.

వెల రూపాయలు 3-0-0 మాత్రమే. (పోస్టేజి ప్రత్యేకము)

ఎం. ఎస్. రాములు అండు కంపెని, పుస్తక వ్యాపారులు, రాయపురము మద్రాసు.

M. S. RAMULU & CO, Publishers, Book-Sellers, Rayapuram, Madras.

ఆల్బర్ట్ యొక్క ఆకుపచ్చని క్లోరడైన్.

ఈ యద్భుతమైన ఔషధము ప్రత్యేకముగా మేము తయారుచేయునట్టిది. మిక్కిలి ప్రకటింపబడుచున్న యితర క్లోరడైన్ల కంటె చాలా శ్రేష్ఠమైనది. ఇది కొంచెము ఆకుపచ్చని వర్ణము గలదై సర్వ సాధారణముగా బజారులలో నంతటను అమ్ముచున్న యితరములయిన అనేక అబద్ధపు రకముల నుంచి వేరుపఱచి రంగువలన తెలిసికొనవచ్చును. ఈ ప్రెసిడెన్సిలో అంతటను బహుకాలముగా అనేక విషూచికా జాడ్యకాలములలో ఉపయోగింపబడి గుణము చేసినందున ఈ ఔషధమును వాంతిభేదికి అమూల్యమయిన మందు అని మేము మనస్ఫూర్తిగా సర్వజనులకును చెప్పగలుగుచున్నాము. ఆకుపచ్చని క్లోరడైన్‌యొక్క గుణము లేమన:—భేదినికట్టుట, కడుపు నులుచు కొనుటను నిలుపుట, నొప్పిని ఉపశమనముచేయుట, మూత్రమును హెచ్చుచేయుట, నెమ్మది పఱచుట. ఈ మందు అభినితో పరీక్ష అనగా నల్లమందుతో చేసిన మందులయొక్కయు ఇతర ఉపశమనకరమయిన మందులయొక్కయు మంచిగుణము లన్నిటిని గలిగి వాటియొక్క దుర్గుణము లేమియు లేకయున్నది. రుచిలో మంచిదిగాను మహా శీఘ్రముగా గుణము చేయునదిగాను, దేహమునకు ఏవిధమయిన హానిగలుగచేయకనే పనిచేయునదిగానున్నది.

ఒక ఔన్సు బుడ్డి సంపూర్ణమయిన వివరముతో	వెల రు. 1-4-0
అర ఔన్సు బుడ్డి సంపూర్ణమయిన వివరముతో	వెల రు. 0-12-0

ఈ మందు తయారుచేయువారు:—**ఆల్బర్టు కంపెనీ,**

నెం. 182, మవుంటురోడ్డు, మదరాసు.

శ్రీ లక్ష్మీ జ్యూయలరీ కంపెని, బెజవాడ.

కన్నుల పండువ, కాంతలకులుకు.

రండు, చూడుడు, ఆనందించుడు.

ఆంధ్రులారా, ఆంధ్రదేశ మధ్యమున ఆంధ్ర నాగరికతకు ఉనికిపట్టయినచోట పావన కృష్ణా నదీతీరమున విరాజిల్లుచు పేరుకీర్తులు సంపాదించిన మా లక్ష్మీ గృహమున కొక్క సారి దయచేసి కన్నులున్నందులకు తగినఫలమును పొందుడు. మేము డాంబికము లాడుటలేదు. మా వివిధాభరణములు, బంగారు వెండి సామానులు, పలువిధములైన మేలు రత్నములు పొదిగిన అలంకారములు అనేకమందిచేత పొగడ్త నొందుచున్నవి. సామాన్య రైతులవద్దనుండి భూస్వాములు, జమీందారులు, పెద్ద యుద్యోగస్థులు, గొప్ప వర్తకులు, లక్షాధికారులవరకు, మా వస్తువుల నుపయోగించనివారు, నాని సాంకేతమునకు, పనితనమునకు, నాజూకునకు సంతోషించనివారులేరు. మా నిజాయితి, నిక్కచ్చి, పనితనము, గడువు దాటకుండ వస్తువుల నిచ్చు పద్ధతి మొదలైనవియే మాలక్ష్మీజ్యూయలరీకంపెని దినదినాభి వృద్ధికి కారణములు.



మా కంపెనిలో అన్ని రకములైన ఆభరణములు, గృహమునందు వాడుకొను సువర్ణ రజిత వస్తువులు ఎల్లప్పుడు సిద్ధముగా నుండును. మీకు కావలసినవస్తు వేదైనను వెంటనే తయారుచేయించి పంపుదుము.



ప్రొప్రైటరు

ఎర్నేని లక్ష్మీనారాయణ చౌదరి.

MEMORIAL LIBRARY
Acc No. 226
Date
CUDDAPAH.

సమదర్శిని

రెండవ ఉగాది సంచిక

శుక్ల సంవత్సరము

కీర్తిశేషులైన

శ్రీ రాజా సర్. పానుగంటి రామారాయణిం ఎం. ఏ., కే. సి. ఐ. ఇ., గారి

దివ్యస్మరణార్థము ప్రచురము చేయబడినది.

ఇందు

పలువురు ఆంధ్రవిద్వన్మహాజనులచే వ్రాయబడిన

మత, సాంఘిక, రాజకీయ, సారస్వతాది నానావిషయిక వ్యాసములును,

ప్రకృతి చిత్రములయొక్కయు, దేశనాయకులయొక్కయు,

ప్రముఖులయొక్కయు చిత్రపటములును గలవు.

P. VENGANNA CHETTY

మదరాసు.

పత్రికాధిపతి:

శ్రీయుత పింజల సుబ్రహ్మణ్యము శెట్టిగారి

స్వకీయ "సమదర్శిని" ముద్రణాలయమునందు ముద్రింపబడి

ప్రకటింపబడినది.

చందాదారులకు		ఇతరులకు
వెల రు. 1—0—0 లు.	**1929–1930**	వెల రు 1—4—0 లు.
పోష్టుఖర్చులు 0-5-0		పోష్టుఖర్చులు 0-5-0



విషయసూచిక

ప్రస్తావన		
స్వర్గీయ పానగల్లు రాజా సాహెబుగారి చరిత్ర లేశము	...	పండిత గానాల రామమూర్తి గారు.
గ్రామ పరిశ్రమల కల్పనము	...	గౌరవనీయ వేమవరపు రామదాసు పంతులు గారు, బి. ఏ., బి. ఎల్.,
శ్రీ శుక్ల వర్షోదయము (ప)	...	శతావధాని కోమా వేంకటస్వామి గుప్తగారు.
కవిత్రయ ప్రణాళి (ప)	...	నేమాని సూర్యప్రకాశ కవిగారు.
త్యాగరాజ నవరత్నమాల (ప)	...	కం[illegible] నారాయణాచార్యులు గారు.
బమ్మెర పోతరాజు (ప)	...	[illegible] గారు.
మితమే - హితము (ప)	...	[illegible] నరసింహాచార్య గారు.
సమదర్శి శతకము (ప)	...	ముంగపూడి వేంకటశర్మ గారు.
ప్రణయ తత్త్వము (ప)	...	అష్టావధాని వఝల సీతారామాంజనేయులు గారు.
ప్రబోధము (ప)	...	నిరుమామిళ్ల విజయ పార్థసారథి గారు.
పాశ్చాత్య స్త్రీలు	...	బ్యారిస్టరు [illegible] చౌదరిగారు, బి. ఏ., ఆక్సన్ఫర్డు.
మల్లికా మారుత ప్రకరణము (ప)	...	వఝ్ఝల సుబ్బరాయ కవిగారు.
విరహిణి (ప)	...	పురిపండా అప్పలస్వామి గారు.
[illegible] స్త్రీవ్యక్తులు	...	శ్రీ.శ్రీనివాసరావు గారు.
వేడికోలు (ప)	...	[illegible] సత్యనారాయణ గారు.
ప్రవహసి సంసార సుఖము	...	ఆంధ్ర శేషగిరిరావు గారు, బి. ఏ.,
వైరాగ్యోదయము (ప)	...	[illegible] శ్రీరంగనాయకమ్మ గారు.
విరాటపర్వము - తిక్కనస్వతంత్ర రచనము	...	నిడుమ[illegible] సత్యనారాయణమూర్తిగారు, బి. ఏ.,
వేడుకోలు (ప)	...	వెలువోలు సీతారామయ్య చౌదరిగారు.
మూకీస్ పరిణయము (ప)	...	సెట్టి లక్ష్మీనరసింహము గారు బి. ఏ.,
ఏరిన పువ్వులు (ప)	...	స్థానాపతి సత్యనారాయణ శాస్త్రి గారు.
ఉష (ప)	...	కామరాజు బాపయ్య గారు, ప్లీడరు.
పుక్కిటి పురాణము (ప)	...	పూడిపెద్ది వేంకటరమణయ్య గారు.
జీవ కణము (ప)	...	విద్వాన్ కే. వి. కోటిలింగ దేవర గారు.
బెంగాలీభాష — ఉచ్చారణ	...	విజయ గోపాల రెడ్డి గారు.
ప్రశస్తి (ప)	...	కొమరవోలు నాగభూషణరావు గారు.
భట్టుమూర్తి ప్రశంస (ప)	...	అష్టావధాని పింజల సుబ్రహ్మణ్యము గారు.
మా ప్రణయ గాథ (కథ)	...	ఎస్. ఆర్. వి. కృష్ణరావు గారు.
కవులు నిరంకుశులు (ప)	...	గుండిమెడ వేంకట సుబ్బారావు గారు.
కళా ప్రోత్సాహము	...	డాక్టరు బుర్రా శేషగిరిరావు పంతులు గారు, ఎం. ఏ.,
సుకారిపిల్ల (ప)	...	కవికొండల వేంకటరావు గారు బి. ఏ., బి. ఎల్.,
కార్తీకమునుండి కొన్ని పాటలు (ప)	...	దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు, బి. ఏ.,
పూజా భంగము (ప)	...	పి. అన్నాజీ శర్మ గారు.
అచ్చుతప్పు	...	—కొండె గారు.
నటి	...	పరాత్పర రావుగారు.
రాక (ప)	...	ముదుంబై వరాహ నృసింహాచార్యులు గారు.
నీలకంఠేశ్వర స్తవ రాజము (ప)	...	శతావధాని కన్నెకంటి ప్రభు లింగాచార్యులు గారు.
కవి కుమారి (ప)	...	బూదూరు రామానుజులు రెడ్డి గారు.
ప్రేమ గానము (ప)	...	మల్లవరపు విశ్వేశ్వరరావు గారు.
గదబలు	...	గో. రామదాసు గారు, బి. ఏ., ఎమ్. ఆర్. ఏ. ఎస్.,
ధమ్మపదము	...	జంధ్యాల శివన్న శాస్త్రి గారు
ప్రతీక్ష (ప)	...	దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు బి. ఏ.,
జ్ఞాన ప్రశంస	...	నాగపూడి కుప్పుస్వామయ్య గారు, బి. ఏ.,
సంధ్యారాగము (ప)	...	శ్రీరంగం నారాయణ బాబు గారు.
ఆదర్శ వార్తాపత్రిక	...	కొడాలి శివరామకృష్ణారావు గారు
వెలుగు (ప)	...	అడివి బాపిరాజు గారు, బి. ఏ.,

ఉగాది స్వాగతము (ప) ... ... దుర్గముహంతి సోదర కవులు.
నిజాము రాష్ట్రమునందలి ఆంధ్రులు ... ... శతావధానులు శ్రీ శేషాద్రి వేంకటరమణ కవులు.
శాంతి గనరాదు సౌఖ్య మావంతలేదు (ప) ... ... గాడేపల్లి సోమసుందర శాస్త్రిగారు బి. ఏ., బి. ఇ. డి.
అగ్నిపర్వతములు - మధ్యధరాసముద్రము ... ... రంగనాయకులుగారు బి. ఏ., (ఆస్సుఫర్డు)
మంచుకాలపు బ్రొద్దు పొడుపు (ప) ... ... దువ్వూరి రామిరెడ్డి గారు.
వ్యాకరణ శాస్త్రము-తత్ఫలము ... ... విద్వాన్ జనమంచి వేంకటసుబ్రహ్మణ్య శర్మగారు.
అమ్మడు (కథ) ... ... కొక్కొండ వేంకట రామమూర్తిగారు బి. ఏ., బి. ఎల్.
ప్రణయ బలి (ప) ... ... దువ్వూరి రామిరెడ్డి గారు.
గౌరీ గర్వ భంగము ... ... కావ్యవ్యాకరణతీర్థ పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు.
వింశతి శతాబ్దపు టాంధ్ర కవితా లావణ్యము (ప) ... ... సాహిత్య సరస్వతి డి. ఎస్. శర్మ మహాశయులవారు.
మరణానంతరము ... ... చిల్లా శేషగిరిరావు పంతులుగారు, బి. ఏ.,
వేంకటగిరి సంస్థానాధీశులు ... ... సింగంపల్లి వేంకటాద్రిగారు
శ్రీ శుకులు ... ... పండిత పెండ్యాల వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రులవారు.
ఏలపదాలు- నాగరికత ... ... పాణకా పిచ్చిరెడ్డిగారు ఎం. ఏ.,
భీమా కంపెనీలు ... ... డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు.
"మురళీధ్వని" విమర్శనము ... ... సన్నిధి సత్యకేశవ రావుగారు.
పద్యాలు (ప) ... ... సామినేని ముద్దుకృష్ణమ్మ నాయడుగారు బి. ఏ., బి. ఎల్.,
శస్త్రచికిత్సము ... ... ఆంధ్ర విశారద తాపీ ధర్మారావునాయడు బి. ఏ., ఎం. ఆర్. ఏ. ఎస్.,
సావిత్రి (కథ) ... ... పి. ఓ. రాజమన్నారు. నాయడుగారు బి. ఏ., బి. ఎల్.,
అర్గళ రాణి ... ... ఉభయభాషా ప్రవీణ మిన్నకంటి గురునాథశర్మగారు.
రామాయణ సందేహములు ... ... కవికొండల వేంకట సత్యనారాయణమూర్తిగారు.
చిత్రపట వివరణము ... ...

డ్యాజ్ లో డైమండు (రిజిష్టర్) నగలు

రత్నవ్యాపారస్తులు కూడ డ్యాజ్ లో
డైమండులను చూచి వజ్రము లని
భ్రమించుచున్నారు.

డ్యాజ్ లో డైమండ్ల నగలను సవరన్
బంగారుతో తయారుచేసి
పూచీగా పంపబడును.

గాజు రాళ్లు కొని మోస పోకుడు.



వేలకొలది ఖాతాదార్లు
డ్యాజ్ లో డైమండునుచూచి
తృప్తిజెంది యోగ్యతాపత్రములను
గొప్పగొప్ప ఆర్డర్లను దినదినము పంపు

చున్నారు. షుమారు
వేము 160 సం॥ ములనుండి
ఈ వ్యాపారమునందు పరంపర
ముగా అనుభవము కలిగియున్నాము

తంతివిలాసము : "గ్యారంటీ"

నగలు క్యాటలాగు ఇనాము.

డ్యాజ్ లో డైమండు ధరలు రు. 3, 4, 5.

పి. గోపాలస్వామి నాయుడు అండ్ సన్,
సెంట్ థామస్ మౌంటు పోస్టు, (మదరాసు).

P. Gopalswamy Naidu & Son,
SAINT THOMAS MOUNT P. O. (MADRAS.)

ప్రస్తావన

శ్రీ మన్మహాదేవుని యనంతలీలావిలాసమైన విశ్వప్రవృత్తియందు విభవ సంవత్సరము గడచి శుక్లవర్షము ప్రవేశించినది. అనంత కాల చక్రగత మైన యీ యేటి వృత్తాంతము మానవనాగరకతాభివృద్ధి కెట్లుపకరించినదియు, సింహావలోకన మొనర్చుట ప్రకరణశుద్ధి కాకపోదు.

భూగోళము 30,00,00,00,000 ఏండ్లకు పూర్వమున సృష్టింపబడియుండునని శాస్త్రజ్ఞు లూహించు చున్నారు. సూర్యమండలమునకు మనము కొంచెమించుమించు 9,20,00,000 మైళ్లదూరములోనున్నట్లు తెలియుచున్నది. భూగోళవిస్తీర్ణము 19,05,50,000 చదరపుమైళ్లు. అందు 5,55,00,000 చదరపుమయిళ్లు భూభాగము క్రిందను, 1,40 50,000 చదరపుమయిళ్లు జలభాగముక్రిందను, విభజింపబడియున్నది. భూగోళమునందు బ్రిటిషుసామ్రాజ్యము 1,42,20,000 చదరపుమయిళ్లు విస్తరించియున్నది. అందు భారతవర్ష విస్తీర్ణము 1,80,33,23 చదరపుమయిళ్లు. ఈ భూలోకమందు 1,84,95,00,000 జను లున్నారు. అందు 45,00,94,300 ప్రజలు బ్రిటిషుసామ్రాజ్యమునను 31,86,42,480 మంది జనులు భరతఖండమునకు జెందియున్నట్టుల లెక్కల వలన విశదపడుచున్నది.

ప్రపంచ వితర్కణము.

భారతీయ విజ్ఞానమును శాస్త్రములరూపమున బ్రోదిచేయొనర్చిన మన మహర్షులు జ్యోతిశ్శాస్త్రముద్వారా సకల గ్రహములందును జీవజంతువులు నివసించియుండి నట్టుల నిర్ణయించిన మహాసత్యము నేడు పాశ్చాత్యపండితులు నవీన పరిశోధనల మూలమున కుజగోళమునుగూర్చి యొనర్చుచున్న అన్వేషణమందు స్థిరపడిన మన విజ్ఞానముయొక్క పూర్వప్రతిభ యెల్లవారికిని శిరఃకంపమును గూర్చు చున్నది. వాయువార్తలద్వారమున కుజగోళవాసులతో సందేశములనంపుటను చేయబడు చున్న ప్రయత్నములు చేరువలోనే ఫలోన్ముఖములను రాగల వనునాశ యొన్లరి చుదయించుచు మానవనాగరకతాభివృద్ధి యెంతటి శీఘ్రగమనముతో బ్రయాణము చేయుచుండినదియు ప్రతివారికిని స్పష్టముగా రూపింపజేయుచున్నది. శాస్త్ర పరిశోధనయం దింకను మాటలాడుబొమ్మలు మున్నగు నెన్నోయద్భుతముల పాశ్చాత్యపండితులు కనిపెట్టి పామరలోకము నద్భుతసంభ్రమములలో ముంచివేయు చున్నారు.

ఇక రాజ్యాంగవిషయములకు మరలిన ప్రపంచపరిస్థితులు పరమ విషాదమును గలిగించుచున్నవి. పడమటిదేశము లందలి సామ్రాజ్యతత్వవాదు లొనర్చుచున్న రాజకీయార్భాటముల గమనించువారికి చేరువలోనె మరియొక గొప్ప ప్రపంచయుద్ధ మేర్పడకమానదను భీతావహ ముదయింపజేయు చున్నది. అమెరికను సంయుక్త రాష్ట్రముల సభాపతిగనుండిన డాక్టరు విల్సను మహాశయుడు ప్రతిపాదించిన చరిత్రాత్మక మగు పదునాలుగు మహాసూత్రములును నాగరకజాతులచే దుష్కాగితముల బుట్టలోనికి ద్రోయబడి యే దేశమున కా దేశము అన్యదేశముల గబళించుటకు సమరసన్నాహము లొనర్చుచుండుట బహిరంగముగనే గన్పించుచున్నది ఈ విషమపరిస్థితుల నెదుర్కొనుటకు ప్రపంచ రాజ్యములందు మహారాజ్యముగానున్న బ్రిటీషుసామ్రాజ్యమును అపారమైన ద్రవ్యమును సైనిక వ్యయముక్రింద వెచ్చించు చున్నది. గనుక కెల్లాగు ఒడంబడిక నిరర్థకమై శ్మశానవైరాగ్యముగ బరిణమించినను పరోపకారపరాయణు డైన హార్వర్డుహూవరుగారమెరికాఖండ సంయుక్త రాష్ట్రముల కధ్యక్షునిగ నెన్నుకొనబడుటచే అమెరికాఖండమునందును ప్రపంచమందు నీయన కృషి వలన శాంతిసౌఖ్యములు స్థాపింపబడవచ్చునను కొండొక ఆశ యుదయించుచున్నది.

ప్రపంచ ప్రవృత్తి.

నిరంకుశవర్తను లగు పరిపాలకుల కర్కశదండనమునుండి ప్రజా సామాన్యమును, ధనికుల దురాశనుండి పేదలును విముక్తినొందుటకు టాల్‌స్టాయి గారును, లెనిన్, ట్రాట్‌స్కీ నాయకులును రష్యాయందు సమిష్టివాద సిద్ధాంతము ననుసరించి సోవియట్టు పరిపాలనమును నెలకొల్పినారు. కొంచెము నిదానముగ యోచించిన ప్రపంచమునుసామ్రాజ్యవాదుల దురాక్రాంతినుండి తప్పించి సంగ్రామ సన్నాహముల రూపుమాపుటకె యీ బోల్షివిక్కు ఉద్యమ మవతరించి నట్టుల తలంపవచ్చును. ఐన నది యేమిపాపమోగాని సంగ్రామముల నశింపజేయుటకు స్థాపింపబడిన సోవియట్టు ప్రభుత్వమునాశించి కంచెయే చేనుమేసి నన్ను సామెతనుబోలి - సంగ్రామ ప్రయత్నముల గావించుచుండుట పరమవిషాదమును గలిగించుచున్నది. రష్యాపరివర్తనము ప్రపంచసృష్టి నాకర్షించుచున్నను విలయరూపమున చిరకాలము నిలువజాలదనుటకు ఇటలీదేశమందు ఫాసిస్టురూపమున ముస్సోలినీగారు వ్యాపింపజేయుచున్న పరివర్తనమే ప్రబల నిదర్శనముగ నున్నది. సోవియట్టు ప్రయోగానుభవములు మర్త్యలోకమును స్వర్గలోకముగ మార్చివేయును దుష్ఫ్రవృత్తి నిపుడు చాలవరకు నివారించుట శుభసూచనగ దలంపబడవలసి యున్నది.

రష్యా వ్యవహారములు.

మానవులకు సర్వావస్థలయందును సమానస్థితి సాధ్యము కాకపోయినను సమానానంద మనుభవించుట సాధ్యము కాదనుటకు చీనా పరివర్తనమునందు స్పష్టపడినది. ప్రపంచవ్యాప్తమయిన స్వాతంత్ర్యాభిలాష ప్రాగ్దేశములందును యెట్లు తల యెత్తుచున్నదియు డా॥ శే॥ డాక్టరు సన్‌యెట్సునేను గారి బోధలవలన విశదపడినది.

చీనా సంక్షోభము.

ప్రపంచప్రవృత్తి ఆసియాఖండమునందు మహోకవిధముగ నడువజాలదు కద. గనుకనే యిక్కడి వ్యవహారములును శాశ్వతశాంతిస్థాపనపై పునరుద్ధరము మును జూపుచుండినను ప్రకృతపు వ్యవహారములు మరియొకమార్గమునుబట్టి సాగుచుండె ననుటకు అఫ్ఘను స్థాన కల్లోల మొకనిదర్శనముగ నున్నది. నిరు డీదినములయందు సతీసమేతుడై యూరపుఖండమునం దంతటను పర్యటనము సల్పి గౌరవ పీఠమువంటివాడని ఖ్యాతి గాంచిన అమానుల్లా నేడు రాజ్యచ్యుతిని బొంది నిలువ నీడలేక యుల్లాడుచుండుట ఐహికభోగముల యస్థిరత్వమును సూచన చేయుచున్నది. నీవ్లాకావిల్ల మోయునాని కుమారుడు హాబీబుల్లా బచ్చాసాకో సంఘసంస్కరణ విముఖులును బూర్వాచార సూటసాదులు నైన ముల్లాలయండ బలమున నాసును రాజాగ ప్రకటించుకొనుటకు యీశ్వరశక్తియు కారణముగ దలంపబడవలసియున్నను మేజరు లారెన్సు మొదలగు గుప్తచారులు పన్నినతంత్రములు బ్రిటీషుప్రతిష్ఠకు భంగమును కలిగించుచున్నవి. అఫ్ఘనుస్థానము తూర్పు ప్రాంతపు నడవవెల్లియముగ మారి ప్రపంచ సంక్షోభమునకు గారణము కాకుండ త్వరలోనె యీదేశమందు మరల స్థిరమైన ప్రభుత్వ మేర్పడుగాక యని శాంతిప్రియులెల్ల గభిలషించు చున్నారు.

అఫ్ఘనుస్థాన కల్లోలము.

కాని గ్రేటుబ్రిటను వ్యవహారముల పరిశీలించిన ఆంగ్ల రాజనీతిజ్ఞులు ప్రపంచశాంతిని రక్షించుటకంటెను స్వీయ సామ్రాజ్యమును పెంపొందించుటకె యెక్కుడు తహతహలజూపుచున్నారనుటకు వలయునన్ని నిదర్శనములు గానవచ్చుచున్నవి. ప్రపంచ జీవనలక్ష్య మిహలోక భోగభాగ్యములుగనే దలంపబడినంతకాల మేదేశమునందుగూడ నిజమైన శాంతి సౌఖ్యము లేర్పడజాలవు. గనుకనే దక్షిణఆఫ్రికా మున్నగు వలసరాజ్యములు నింగ్లాండుతో సమాన ప్రపత్తిని వాంఛించి ఆందోళన సల్పుచున్నవి. సాధారణయెన్నిక లతిసమీపమున జరుగనుండుటచేతను, నిరుద్యోగ సమస్య మూలమునను యింగ్లాండులో కూడ నంతశ్శాంతి గోచరింప కున్నది.

గ్రేటు బ్రిటను.

ప్రకృతపు టోరీమంత్రాంగము నోడించి లిబరలుపక్షమువారి ప్రతిష్ఠను బునరుద్ధరింప లాయడు జార్జిగారు విశ్వప్రయత్నముల నొనర్చుచున్నారు. రామ్సే మెక్డొనాల్డు గారి నాయకత్వముక్రింద లేబరుపక్షమువారును భూమ్యాకాశముల నేకము చేయుచున్నారు. ఏపక్షమునారు మంత్రాంగమును స్వాధీన మొనర్చుకొందురో సులభముగ నూహించుటకు సాధ్యపడకపోయినను ముఖ్యమంత్రి బాల్డ్విను గారుమాత్రము మరల తమపక్షమే ప్రభుత్వమును స్వీకరించ గలదను దృఢవిశ్వాసముతో బనిచేయుచున్నారు. భారత దేశాభివృద్ధిని లక్ష్యమునం దిడుకొని యోచించిన నాంగ్లదేశమునం దేరాజకీయపక్ష మధికారమునకు వచ్చినను హైందవులకు కలుగ గల లాభనష్టములు సమానమే యను నంశము సైమను కమీషను నియామకమువలననే స్పష్టపడినది. ఈ కమీషను యేర్పాటు

ఇంగ్లండు పక్షములు.

జరపి యిట్టి సంస్కరణముల నిరసించి తీర్మానముల గావించినారు. దేశము పొడుగునను సనాతన వర్ణాశ్రమాచారధర్మసభల నెలకొల్పి శాసనసభాస్థానములకు ప్రతినిధులుగ బ్రాహ్మణులె పోటీ చేయవలయుననియు, పూర్వాచార పరాయణులు తమ వోటుల సంస్కారాభిమానుల కొసగరాదనియు హెచ్చరికల దెలిపినారు. పీఠాధిపతులు నీయాందోళనయందు జోక్యమును గలిగించుకొనుచున్నారు. ఆంధ్రదేశమందు నిట్టి పూర్వాచారసమర్థనమునకైన యొకానొక సభ త్వరలో సమావేశము చేయబడు ప్రయత్నములు గావింపబడుచున్నవి. పూర్వాచార పరాయణులయొక్కయు, సంఘ సంస్కరణ పరాయణుల యొక్కయు, యీవాదోపవాదములు సంఘర్షణను వారిమాపనందు గాక యని విశ్వసించుచున్నాము.

మేము బ్రచురించిన విభవసంవత్సరాదిసంచికను ఆంధ్రమహాజనులు చూపిన యాదర ప్రోత్సాహములే యీ శుక్లసంవత్సరాదిసంచికను బ్రచురించునట్లును బ్రోద్బలపరచినవి. ఉత్తరముల వ్రాయుటయే తడవుగ మాకు వ్యాసముల, చిత్రపటముల బంపిన విశేషక మహాశయులపట్ల మాకుగల కృతజ్ఞత నీసందర్భమునందు స్మరింపకుండజాలము. **స్వవిషయము.**

గ్రామపునరుద్ధారణకై దేశమంతయు నలమటించుచున్న యీసందిగ్ధసమయమందు, మామిత్రులు గౌరవసేయ దేవవరపు రామదానుపంతులుగారు గ్రామపరిశ్రముల కల్పన మనుపేరిట నొక యమూల్య వ్యాసమును వ్రాసి మా సంచికను పన్నెవెట్టుటచే వారి నీసందర్భమున ప్రత్యేకముగా స్మరించుచున్నాము, సమదర్శిని శతకమును రచించిన శ్రీయుత మంగిపూడి వేంకటశర్మగారిని, **వ్యాసములు** పాశ్చాత్య స్త్రీలగూర్చిన వ్యాసమును వ్రాసిన బారిష్టరు లింగం వీరభద్రయ్య చౌదరిగారిని ప్రత్యేకముగా నుగ్గడింపవలసి యున్నది. భారత సందేహముల బ్రచురించిన ఆంధ్రపండితలోకమునం దపూర్వసంచలనమును రేకెత్తించిన పండిత పెండ్యాల వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రిగారివలె కవికొండ వేంకట సత్యనారాయణమూర్తిగారిందు రామాయణసందేహములగూర్చిన యొకానొక పరిశోధక వ్యాసమును సంతరించినారు. శ్రీకృష్ణదేవరాయల తనయ మోహనాంగి రచించిన మరీచీపరిణయమందలి కొంతభాగమని శ్రీయుత సెట్టి లక్ష్మీనరసింహముగారిందు ముద్రింపించిన కావ్యఖండము వారిత:పూర్వమున శ్రీనాథకృతమని బ్రచురించిన శృంగార శ్రీనాథము వోలె బూర్వ కవివిరచితము గాక యధునాతన కల్పితముగ ననుమాన ముదయించుటచే నాయంశమును పండిత పరిశీలనమునకు వదలివేయుచున్నాము. మిగిలిన వ్యాసముల గుణాగుణ పరిశీలన యొనర్చుట గ్రంథ విస్తరమునకె కారణమగునని ఆ మంచిచెడ్డల నిర్ణయించు బాధ్యతను పాఠకమహాశయులు విచక్షణకె విడిచిపెట్టుచున్నాము. ఈ సందర్భమున మే మొకమాటను చెప్పకుండ నన్యవిషయమునకు మరలుటకు వీలులేదు: ఇప్పటికె యీసంచిక పూర్వముకంటె చాల పెద్దదియగుట ముద్రింపవలయునని యనుకొనిన యెన్నో వ్యాసములను చిత్రపటముల ముద్రించుటకు వీలులేకపోయినది. ఈ కారణమున చాల మంది విశేషకుల కనివార్యముగ నాశాభంగము కలిగించియుందుమని దలంపవిచారించుచు మన్నింపవలెనని ఆట్టివారికి విజ్ఞప్తి యొనర్చుచున్నారము. అమరావతీ స్థూప చిత్రముల నిందు ప్రకటింపజేసి యీసంచికను శోభదెచ్చిన శిల్పి టి. రామ నారాయణగారిని మే మెంతయు బహూకరించుచున్నాము.

ఈ సంచికను సమ్యక్పరిశోధనగా సంపాదించి సంపుటీకరించుటకు మాకు దోడుపడిన పండిత గానాల రామమూర్తి గారికిని, యితరవిధముల సాయపడిన పి. ఎం. జయగోపాలునాయుడు గారు ప్రభృతి మాపత్రికా కార్యాలయ సంపాదకవర్గము వారికిని, అచ్చుచిత్తు పరిశోధకులకును, యిందు ముద్రితమయిన చాలమంది వ్యాసకర్తలతో మాకు బరిచయము కలుగుటకు తోడ్పడిన కవితాసమితి కార్యదర్శియు, విశాఖపట్టణము నివాసులునైన శ్రీయుత పుపుడా అప్పలస్వామిగారికిని, మేము కోరుటయేతడవుగ తమపనులనెల్ల మానుకొని బెంగళూరునుండియిక్కడికి దయచేసి అహోరాత్రములు కష్టపడి పనినట్లు సర్వాంగసుందరముగ ముద్రింపించ దోడుపడిన 'టాగోరు' కంపెనీ యజమానులు శ్రీ బి. ఎన్. గుప్తగారికిని, చిత్రపటముల సకాలములో ముద్రించి యిచ్చిన "కాక్‌స్టన్" ముద్రాయంత్రాధికారులకును చెంగల్పట్టు జిల్లాబోర్డు ఉపాధ్యక్షులునైన మం. రా. రా. శ్రీ సి. జయరామనాయుడు గారికిని, ఇందలి "వనోష" యను చిత్రముయొక్క మాతృకను దయచేసిన శ్రీమాన్ డాక్టరు రంగాచారిగారికిని, మా ప్రయత్నములకు తోడ్పడిన తక్కుంగల మిత్రులకును యీ సందర్భమున స్మరింపుకొని వందనముల దెలుపుచున్నాము.

స్వపక్ష, పరపక్షభేదము లేకుండ అన్నితరగతుల యుద్దేశములు గలలేఖకులకును సమానావకాశము లుండునట్లు దీనిని యథాశక్తి సెట్లో సిద్ధముచేసి ఆంధ్రమహాజనుల కర్పించుకొనుచున్నారము. ఇందు పెక్కులు భిన్న ప్రమాదములు దొర్లి యుండవచ్చును. ఉదారులగు మహాజను లెల్లవానిని మన్నించి స్వహస్త పరహస్తముల మా ప్రయత్నములకు దోడ్పడి మేమింకను ద్విగుణీకృతోత్సాహముతో సారస్వతసేవయు, దేశసేవయు నొనర్చు విధమున చేయూతనొసంగెదరు గాకయని ప్రార్థించుచు యీ ప్రస్తావన నింతట విరమింప పాఠకమహాశయుల ననుజ్ఞవేడుచున్నారము.

శుక్ల సంవత్సరము నిజనామమును సార్థకపరచుటకో యన సకలజనులకును విశుద్ధమైన చిత్తశాంతిని ప్రసాదించునట్లు పరాత్పరు డనుగ్రహించు గాక!

సర్వేజనా స్సుఖినోభవంతు

సింజల సుబ్రహ్మణ్యము శెట్టి,

సంస్థాపకుడు.

వాల్మీకి నాటకము.

నవరసపూరితము.

ప్రదర్శనార్హముగ నూతన ఫక్కిని వ్రాయబడినది.

కాళ్లకూరి గోపాలరావుగారిచే రచింపబడినది.

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారి యంకిత మొందినది.

వెల రూ. 1-0-0 పోస్టేజి ప్రత్యేకము.

ప్రకాశకులు:—విశాల్యా డిపో,

నెం. 4. ఆచారప్పన్‌సందు, జి. టి మద్రాసు.

Alex Cowan & Sons Limited,

London.

(ESTD. 1779)

MILLS:

Valley-Field Mills, Bank Mills, Low Mills.

Makers of all high grade papers of world-wide reputation.

Writings, Printings, Bonds, Banks, Azure Laids, Manifolds, Arts, Blottings, Tissues, Envelopes, Account Books, Etc., Etc.,

ALEX. COWAN & SONS, Ltd

PAPER MAKERS. LONDON, E.C.4.

Suppliers of News Prints, Tinted Prints, Tissues, Straw Boards and all other Continental Papers.



Represented by

O. C. P. S. E. ABDUL KADER,

43 & 44, ANDERSON STREET, MADRAS.

భారత పరస్పర జీవిత సహకార సంఘము,

లిమిటెడ్.

(1912 సం॥ VII చట్టము ననుసరించి ఇన్‌కార్పొరేటు చేయబడినది.)

హెడ్ ఆఫీసు:—తిరుపల్లిక్కేణి, మదరాసు.

భారతీయులకు జీవితపు భీమాయును పుత్రపౌత్రాదులకు విలువగ్గైన ఆస్తిని సమకూర్చుటకై పరస్పర సహకార విధానమున నెలకొల్పబడిన ఆదర్శప్రాయమగు సంస్థ.

డైరక్టరులు:—దివాన్‌బహద్దర్ ఏ. వి. రామలింగ అయ్యర్ అవర్‌గళ్, బి.ఏ., బి.సి.ఇ. ఎం.బి.ఇ., రావ్‌బహద్దర్ సి. ఎస్. రత్నసభాపతి మొదలియార్, ఎం. ఎల్. సి., రావ్‌బహద్దర్ పి. బలరామఅయ్యర్ రిటైర్డ్ అకౌంటెంటు జనరల్. రావ్‌బహద్దర్ ఆర్. ఎస్. ఆర్ముగస్వామి మొదలియార్, ఎం. ఎల్. సి., రావుసాహెబ్ ఎం. వెంకటస్వామి నాయుడు అవర్‌గళ్, [illegible] స్వామినాయుడు, బి.ఏ., యఫ్.ఎం.యు., మదరాసు సెంట్రల్ అర్బన్ బ్యాంకు (లిమిటెడ్), కార్యదర్శి, సి. యం. శ్రీనివాస[illegible], బి.ఏ., బి.ఎల్ (ఎక్సు అఫిషియో)

ఈ సంస్థ మిక్కిలి నమ్మికమైనది. వ్యాపార విధానమున నడుపబడుచుండుటవలన ప్రజల కెంతయు మేలైనది. ఎందుచేతననగా.

1. ఇది యజమాన్య విరహితము, కేవలము పారస్పరికము, స్వార్థానియు లెప్పుడు వేరు కావున భీమాదారులకు ప్రాతికూల్యముండదు.

2. ఇందు షేరుదారు లెవ్వరు లేరుకావున లాభమంతయు మెంబరులదే. ఈ సంస్థయందు భీమాదారులే పాలుదారులు.

3. ఈ సంస్థ ఒకానొక పాలకివర్గమువలనగాని కంపెనీలవలనగాని కాక భీమాదారులవలననే స్వతంత్రముగ నడుపబడుచున్నది. కావున యీ సంస్థ వ్యవహారములకు తమ లాభము నిమిత్తము స్వార్థాశయు లెవరైన స్వాధీనపరచుకొనజాలరు.

సంపూర్ణ వివరములను కంపెనీ జనరల్ సెక్రిటరీకిగాని, లేక రాజమహేంద్రవరమునందు ఆంధ్రదేశ శాఖాకార్యదర్శియగు, జి. నరసింహామూర్తిగారికి గాని వ్రాసి తెలిసికొనవచ్చును.

ది మదరాసు పెన్సిల్ ఫ్యాక్టరీ, పోస్టుబాక్సు నెం. 86, మద్రాస్.

స్వర్గీయ శ్రీ పానగల్లు రాజా సాహెబుగారి చరిత్ర లేశము.

పండిత గానాల రామమూర్తి గారు.

ఉ॥ నల్లనివాడు, పద్మనయనంబులవాడు, మహాశుగంబులున్ ।
విల్లును దాల్చువాడు, గడువిప్పగువక్షమువాడు, మేలుపై ।
జల్లెడివాడు, నిక్కిన భుజంబులవాడు, యశంబుదిక్కులం ।
జల్లెడువాడు నైన రఘుసత్తము డిచ్చుత మా కభీష్టముల్ ॥

(శ్రీమ దాంధ్ర మహాభాగవతము.)

ఉపక్రమము:—బ్రాహ్మణేతరోద్యమ స్థాపకు లగు డాక్టరు నాయరు గారును, సర్. పిట్టి త్యాగరాయశెట్టి గారును దివంగతు లైనతరువాత దక్షిణ హిందూదేశ ప్రజోద్ధరణసంఘము (ది సౌత్ యిండియన్ లిబరల్ ఫెడరేషన్) న కధ్యక్షులుగను, న్యాయకక్షి (జస్టిస్ పార్టీ) వారి ప్రధాన నాయకులుగను యెన్నుకొనబడి తన యసమాన రాజనీతి ధౌరేయతచే బ్రాహ్మణేతరపక్షము నత్యంత ప్రతిభాసంపదతో నడిపి కీర్తినార్జించి నట్టియు, నూతన సంస్కరణముల యనంతరమున మదరాసు రాష్ట్రీ స్థానిక స్వపరిపాలనశాఖా ముఖ్య మంత్రిపదవిని సర్వంకష ప్రజ్ఞతో కొంచె మించు మించు అయిదువర్షము లేక ధాటిని నిర్వహించి ప్రజాసేవ యొనర్చుటవలనను ప్రజల యొక్కయు ప్రభుత్వము వారియొక్కయు గౌరవమునకు పాత్రులై యీ రాష్ట్రీ ప్రజాహిత జీవనము నొక మెట్టుపై కెక్కింప పాటుపడి ఖ్యాతి నార్జించినట్టియు శ్రీ రాజా సర్. పానుగంటి రామారాయణముగారి జీవిత మీప్రాంతిక ప్రజలచేతనే గాక యావద్భారత వర్ష బ్రాహ్మణ బ్రాహ్మణేతర జనులచేత నవశ్యము పఠింపబడవలసిన యాదర్శ చరిత్రముగ నుండె ననిచెప్పుట కించుకయు సంశయింప బనిలేదు. కావున అట్టి లోకోత్తర ప్రజానాయకుని యుత్కృష్టజీవనమును సంగ్రహముగ వాచకులకు బరిచయమును గూర్చ యీ స్వల్పావకాశమును పురస్కరించుకొని యుపక్రమించుచున్నాను.

వంశము:—శ్రీ పానగల్లు రాజాసాహెబుగారు జన్మించినది యొకానొక వెలమ సాధారణ జమీందారీ కుటుంబము. అతి ప్రాచీనమును, యశోవిశాలమును గలిగిన యీ వంశస్థులు అనేకశతాబ్దములనుండియు మదరాసు రాజధాని యందలి పలు జమీందారీలకు పరిపాలకులుగా నున్నారు. "వెలమ" శబ్దము సంస్కృతమందలి "వర్మ" శబ్దరూపాంతరముగ దలంపబడుచున్నది. వెలమకులజులు జగన్మిత్రు డగు (సూర్యనారాయణుని) పద్మనాయకుని సంతతివారమనియు, దక్షిణహిందూదేశమున స్థిరనివాస మేర్పరచుకొనిన క్షత్రియులమనియు చెప్పుకొందురు. తమ ప్రకృతపు సాంఘికస్థితిని వారిట్లు సమర్థించుకొను చున్నారు: తైత్రయాత్రార్థము తమపూర్వులు దక్షిణహిందూదేశమున కరుదెంచిన యవసరమున వారితో వంశపురోహితబ్రాహ్మణులు మిక్కిలి స్వల్ప సంఖ్యాకులుగ నరుదెంచిరనియు నీ కారణమున మతసంబంధము లగు నిత్య నైమిత్తిక కర్మాదుల సంతగా పాటించుట కవకాశము లభించియుండలేదనియు, గాన శుభాశుభకార్యములందు సైతము వేదనియమములగాని, పౌరాణికనియమముల గాని సరకుచేయక నిరంకుశముగ వర్తించియుండుటచే వారి సంతతివారిప్పటికి నట్టి స్వేచ్ఛాచారముతోడనే వర్తించుచున్నారనియు చెప్పబడుచున్నది. ఈ సంఘమునందలి నేటి వేదోక్తాచారములు చాలవరకిందు కనుగుణ్యముగనే యుండుట సత్యదూర మైనయంశము కాదు. వారు వేదోక్తాచారముల పాటింపకుండుటకు చారిత్రాత్మక మైన మరియొక కారణము చెల్పబడుచున్నది. పౌరాణిక యశోవిశాల సంపద్వైభవశాలియు దగు మహాపద్ముడు శూద్రులకును, క్షత్రియులకును అంతర్వివాహ సంబంధము నేర్పాటుచేయ నభిలషించి, క్షత్రియుల నిరాకరణమువలన నుగ్రమగు నైయకేయమగు చతురంగ బలముతోడ వారిపై దాడి వెడలి రొదించి క్షాత్రాచ్యములనెల్ల వశపరచుకొని వా రాచరించు వేదోక్తాచారముల బలవంతముగ మాన్పించి క్షత్రియత్వమునే చెరుకేకుండ జేసినాడట! క్షత్రియుల యాధిక్యమును సహింపజాలనివాడగుట యదనుగ "నందాంతం క్షత్రియకులం" అను సూత్రముల కల్పించుటతో వారి నగౌరవించినట్టులగూడ పౌరాణిక గాథలవలన తెలియబడుచున్నది. నందరాజ్యానంతరమునను మహాపద్ము [illegible] పట్టభద్రుడగుట యిది అంత విశ్వసనీయ మైన గాథగ దలంప వీలు పడకున్నదిగాన దీనిని కట్టుకథ క్రింద జమకేసి స్రోని రాజనవచ్చును. ఏదియెట్లున్నను దక్షిణప్రాంతమున కరుదెంచి ఆంధ్రమండలములందు స్థిర నివాసమేర్పరచుకొనిన క్షత్రియజాతికి చెందిన తెగవారుగనే వెలమకాళీయులు గణింపబడ వలసియున్నదనుట నిర్వివాదాంశము. వేంకటగిరి, బొబ్బిలి, పిఠాపురము, నూజివీడు, భద్రాచలము, కాళహస్తి, జటప్రోలు మున్నగుసంస్థానాధిపతులెల్లరు వెలమకుల సంజాతులేయని మాపాఠక మహాశయులు గ్రహింపవలసి యున్నారు.

కుటుంబము:—వరంగల్లు హైందవ రక్తం (తమాత్తుకు) పౌరోగాంద్రగుని వెలమసంస్థాన కుటుంబపు బూర్వులు దక్షిణమునందలి పానగల్లు పట్టణమున కధీశ్వరులై చాలకాల మాప్రాంతమును బరిపాలించి నట్లుల తెలియవచ్చుచున్నది. వరంగల్లు నందలి హిందూసామ్రాజ్య పతనముతో పాటు పానగల్లు పరిపాలకులును దక్షిణమందలి గుంటూరు మండలమునగల కొమ్మూలపాడు గ్రామమునకు వలస వచ్చి యట నొకకోటను నిర్మించుకొని స్థిరనివాస మేర్పరచుకొనిరారు. కాలక్రమమున దద్వంశ మవస్థాంతరములకు లోనై 18 వ శతాబ్దాంతకాలమున తమయాస్తిని చాలవరకు గోలుపోవలసి వచ్చెను. శ్రీ రాజా రామారాయణముగారి ముత్తాత రాజా అంబారాయణముగారు పదవులై యుండు నపుడు కుటుంబ జీవనాధారార్థము కుస్పా, కొమ్మూలపాడు, మొక్కన్నపాలెము మను మూడు గ్రామములు తప్ప మరెట్టిసంస్థానమును లేకుండెను. రాజా అంబారాయణము గారి యనంతరము వారి కుమారరత్నమగు రాజా వేంకట రామారాయణము గారు నెల్లూరుజిల్లాయందును, ఉత్తరఆర్కాటు జిల్లాయందును కొంత భూస్థితిని సంపాదించి చాలకాల మాప్రాంతములందె వసించుచు, తమ వంశీయుల కొమ్మూలపాడునుండి రప్పించి కాళహస్తిలో స్థిరనివాస మేర్పరచుకొనునట్టి వసతిని కలిగించినారు. ఆయన విశాలభావములు గల గొప్ప క్రియాశూరులు. గొప్పరాతనుట కొక్కరాత్రి మాత్రపు స్వల్పకాలములో మచిలీబందరునుండి కొమ్మూలపాడునకు వచ్చుటయె సాక్ష్యము. వీరి కుమారులైన రాజా వేంకటరంగా రాయణముగారు అత్యంత విద్యావిజ్ఞాన సంపద్విభవశాలిశయులు. ఆంధ్రమునందును సంస్కృతమందుకూడ వీరికి పాండిత్యము మెండు. ఉభయభాషాపండితుల నెంతయు నాదరించి సారస్వతపోషకులను ఖ్యాతినార్జించి యుండిరి. శరీరవ్యాయామ మన్న వారి కాదరాభిమానము లెక్కుడు. పుణ్యభావాదరమును, పాపభీతియు గలిగి దీనజనసమాదరణ పరతంత్రమందు నిరంతరము తోడ్పాటుము గలిగించుకొని ఆప్రాంతములందు నిమ్నపరిస్థితులయందెంతయు గుందుచుండిన ఏనాది ఎరుకల తెగల ఉద్ధరణకు ప్రశంస నీయముగ పాటుపడినారు. గనుకనే నేటికి నూద నాపరగణాయందు వీరినామము రేకవిధమున స్మరింపబడు చున్నది. వీరు తమ పూర్వుల సంస్థానము నెంతయు నభివృద్ధిపరచిరి. వీరి జ్యేష్ఠకుమారులగు వేదాచలపతి రాయణంగారు కాళహస్తి ప్రాంతమునందు తమ పూర్వుల ప్రాచీన సంస్థానమగు పానగల్లుపేట నొకగ్రామమును తమ తండ్రిగారి జీవితకాలమందె నిర్మించి యున్నారు. అది సువర్ణముఖీనదికి పశ్చిమతీరమునందు మంచి సాగుబడిగల గ్రామములమధ్య నున్నది.

జననము—బాల్యము:—వేంకటరాయణముగారి పుత్రశ్రేష్ఠులగు రామారాయణముగారు అన 1866 సం॥రమున జన్మించినారు. ముందువీర సమాన మగు ప్రజ్ఞావిశేషముల బ్రదర్శింపగల రను నమ్మకము వీరి బాల్యవర్తనమునందే గోచరించించియుండినది. నేటివలె నాదినములయందు జమీందారులు తమ బిడ్డలకు ఆంగ్లవిద్య గరపుటయందట్టియాసక్తిని జూపించియుండెడివారు కారు గనుక మిగత జమీందారులవలె రామారాయణముగారి జనకులును శ్రీ వారి కాంగ్లవిద్యను జెప్పింపక సంస్కృతాంధ్రములనె బోధింపించుటయు విద్యాభ్యాసమునం దెంతేని అభిరుచిగల శ్రీవారు 18 సం॥రముల ప్రాయము వచ్చుసరికి ఉభయ

భాషలయందును సమాన పాండిత్యమును గడించినారు. సారస్వత విషయము లందు వీరు చూపుచువచ్చిన ప్రతిభకు దిగ్గజములవంటి పండితులు కూడ నచ్చెరు వందుచుండెడివారు. నాడు వీరికి భారతీయ సాహిత్యమునందు గలయభిమానము నేడవరకు నట్టులే యుండినదిగాని యినుమంతయు మొక్కవోయి యుండలేదు.

ఆంగ్లవిద్య :—చిన్నతనమునుండియు వారికి నైతిక విజ్ఞానము, సుస్థిర మగు స్థైర్యము నలవడియుండెను. అట్టి సందర్భమున వారికి ఆంగ్లవిద్యాపరిచయము గల తమ ప్రాయపువారు కొందఱితోడ పరిచయము చేకూరుటయు ఆంగ్లభాష నభ్య సించవలయునను నభిలాష వారియం దతి బలవత్తరముగ పెంపొందుటచే నెట్టు లైన నాంగ్లభాషను చదివితీరవలయు నను ఉత్సాహము హెచ్చుహెచ్చి తద్గమ తమ్ము చెన్నపట్టణ మంపింపవలసినదిగ తమ జనకులను విన్నవించుకొనినారు. అప్పుడు వారివయస్సు 16 సం॥రములు మాత్రమే. కొన్ని మాస ములవర కింటనే హూణవిద్య నభ్యసించిన తరువాత కొంతమంది మిత్రులును తమ తండ్రిగారికి రామారాయణముగారి యింగ్లీషు విద్యాభ్యాసమును గూర్చిన సూచనను బలపరచుచు ప్రోత్సాహము చేయ నారంభించిరి. తుదకు 1882 సం॥రము అంత్యభాగమున వీరిని తిరువళ్లిక్కేణి హిందూ ఉన్నత పాఠ శాలయందు ప్రవేశింపజేసి వీరి యోగక్షేమముల విచారించుటకు సర్. త్యాగ రాయశెట్టిగారి పరిశీలన క్రింద విడిచిపెట్టినారు. పాఠశాలయం దత్యంత శ్రద్ధా భక్తులతో మెలంగుచుండుటచే రామారాయణముగారు విద్యల బడయుటలో తోడివిద్యార్థుల కందరికన్న మిన్నయై మెలంగుచుండిరి. వీరికి గల యుత్తమ గుణంబులకు ముగ్ధులై యుపాధ్యాయులు రామారాయణముగారి నత్యంత ప్రేమ తో నాదరించుచు వచ్చిరి. ఇట్లచిరకాలముననే యుపాధ్యాయుల యనురాగ మును, సహపాఠుల యభిమానమును జూరగొన్న రామారాయణముగారు తమ యుత్తమ గుణాతిశయములవలన తరగతులయం దతి సులభముగ నగ్రస్థానమును వహించుచు 1887 సం॥ర మునందు ప్రవేశతరగతి (మెట్రిక్యులేషన్)లో నుత్తీర్ణు లై శాస్త్రవిద్య నభ్యసించుటకు 1888 వ సం॥ రమునందు రాజధానీ కళాశాల యందు జేరి ప్రొఫెసరుల యనురాగమును శీఘ్రకాలమునందె సంపాదించి సంస్కృతమునె ప్రధానశాఖగా గొని 1893 సం॥ రములో పట్టభద్రతను బడసి అటుపిమ్మట బి. ఎల్., పరీక్షయందు గడతేరి 1896 సం॥ రములో ఎం.ఏ., పరీక్షయందు విజయులైనారు. అప్పటి గవర్నరు పదవి వహించిన శ్రీ వెన్లాకు ప్రభువుగారీసందర్భమున ప్రభుత్వభవనమునకు శ్రీవారిని రావించి ప్రత్యేకముగా దర్శనమొసగి యెంతయు బహూకరించినారు,

ప్రజాహిత జీవనము.—కళాశాల జీవననాటినుండియు వీరికి ప్రజాహిత జీవనమునం దాసక్తి అగ్గలమైయున్న కారణమున విద్యాభ్యాసమును ముగించుట తోడనే ప్రజాసేవ ప్రవేశించుటకు మదరాసు విశ్వవిద్యాలయము యొక్క "ఫెల్లో"గా నియమింపబడి ఆ సంస్థకు గొంత మేలొనర్పగలిగిరి. వీలగునంత వరకు సర్వవిధముల విద్యను వ్యాప్తిగావించుటయే తమ ముఖ్యకర్తవ్యముగ దలంచుచుండిన శ్రీ రామారాయణముగారి సలహాల విశ్వకళాపరిషత్తువారెంతో యున్నతముగ నాదరించుటయగాక తదధికారులు వీరి నాంధ్రభాషకు ప్రధాన పరీక్షకులుగ నియమించి గౌరవించి యుండిరి.

స్థానిక సంస్థలతో జోక్యము:—వీరు ఉత్తరార్కాడు జిల్లాబోర్డునం దాఱు సంవత్సరములు సభ్యత్వమును వహించి, యాప్రాంతమునం దత్యంతి శ్రద్ధా ప్రయా సల కోర్చి, విద్యాప్రబోధమును నెంతయు ప్రబల మొనర్చిరి. కావున శ్రీ విక్టోరియా రాణిగారి జూబిలీ మహోత్సవసందర్భమున ప్రభుత్వమువారు శ్రీవారి ప్రజా హితసేవ నగ్గడించుచు యోగ్యతాపత్రము నొసంగి అభినందించినారు.

శాసన సభా ప్రవేశము:—మదరాసు రాష్ట్రమందలి జమీందారులును, భూస్వాములును, ఆన 1912 సం॥రమునందు వీరిని రాజప్రతినిధిగారి సామ్రాజ్య శాసననిర్మాణ సభాప్రతినిధిగ నెన్నుకొన 3 సం॥రములపాటాపదవి నత్యంత సమర్థతతో నిర్వహించి ప్రజలయొక్కయు, దొరతనము వారియొక్కయు నన్నా మ నందుకొనినారు. అందు వారు సభ్యత్వమును వహించియుండునపుడు భారత దేశ భూస్వాములవిషయమునను, పారిశ్రామికాశయములు పెంపొందింప బడు టకు గలయవరోధముల గూర్చియు, సొరుమాలి కడుపేదలై యధోగతియందు పతితులై యున్న పేదలగూర్చియు నిమ్నజాతులగూర్చియు, లోపముల చక్కజేయ శ్రద్ధవహించుట లేకుండ చాలప్రయాసపడియుండిరి. ప్రతి రాష్ట్రీయప్రభుత్వమందును, నిమ్నజాతుల యభివృద్ధికి ప్రత్యేకోద్యోగులు నియమింపబడవలయునని రామా రాయణముగారు తలంచుచుండెడివారు. కేంద్ర శాసన సభయందును వారుప పా దించిన తీర్మానముల నేకము లంగీకరింపబడియుండెను. వారి యుపన్యాసములు చాలవరకు మితవాదధోరణినె యుండినను అభిప్రాయములుమాత్రము సుస్థిరము లై యుండుట వారియుద్దేశముల నెల్లరును గౌరవించెడివారు. సామ్రాజ్య శాసన సభయొక్క ఆన1914-15 సం॥రముల సమావేశమును ముగించుచు నిప్పటిప్ర భువుగారి తరువాత ప్రజాసానుభూతియందు నొక్కవాడని ప్రసిద్ధి గాంచిన అప్పటి రాజప్రతినిధి పదవివహించిన శ్రీ హార్డింజి ప్రభువుగారు రామారాయ ణముగారి సమున్నతదేశసేవ నుగ్గడించుచు నిట్లు ప్రశంసించినారు:—

"ప్రజాహితములగు ననేకవిషయములు చర్చింపబడి అతి జాగరూక తతో బరిశీలింపబడెను. సభ్యులారా విషయములందు సుస్థిర మితవాద ధోరణి తోడ ప్రభుత్వమువారికి పరిష్కారాంశముల నెంతయు సహాయపడినందులకు వందనీయులు........ఈసంవత్సరము గౌ॥ రామారాయణముగారిచే నత్యంత పరిశీలనాపూర్వకముగ నుపపాదింపబడి చర్చింపబడిన కారాగార పరిపాలనాంశ మువలన; కారాగార పరిపాలనపద్ధతిని పరిశోధించుట కొక విచారణసంఘము నేర్పఱుప తీర్మానింపబడెను. అట్టి సంఘమువలన నెంతయు మేలు చేకూరునని వేరుగ చెప్ప నవసరము లేదుకదా ?"

ఆంధ్రోద్యమము :—ఈ సభాసభ్యత్వమును వహించియున్న దినములయందు వీరు నాయకులయొక్క పరిచయమును సంపాదించుకొనుట కవకాశము కలుగుట యగాక ఆంధ్రరాష్ట్ర నిర్మాణవిషయమున బాటుపడుటకు గూడ వ్యవస్థ యేర్పడినది. సామ్రాజ్య శాసననిర్మాణసభలో వీరు సభ్యత్వమును వహించి యుండినది కొలది సంవత్సరముల స్వల్పకాలమేయయ్యు ఆ తక్కువ యవకాశము నందుగూడ విశ్వవిద్యాలయములందు దేశభాషలకు ప్రాముఖ్య మేర్పడుట కెంతో శ్రమపడి తమ శక్తిసామర్థ్యములు లోపలు గ్రహించునట్లు వర్తించినారు. గనుకనే 1915 సం॥ రములో విశాఖపట్టణమునందు జరగిన తృతీయాంధ్రరాష్ట్రీ యసభకు తెలుగువారు వీరిని సభాపతిగ వరించి స్వాగత మొసగినారు. వీరు రాష్ట్రీయ రిక్రూటుమెంటు బోర్డునందును, అటుపిమ్మట సైనిక సంఘమందును సభ్యతను బడసి సదరుకార్యములం దత్యుత్సాహముతో పాల్గొని యుండిరి. అంతియగాక వారు ప్రచురణసంఘమునందుగూడ సభ్యులుగ నియమింపబడి మన్నింపబడి యుండిరి.

బ్రాహ్మణేతరోద్యమ ప్రవేశము:—నిమ్నజాతుల అభివృద్ధియెడ జూపిన శ్రద్ధయే శ్రీ రామారాయణముగారికి బ్రాహ్మణేతరోద్యమావశ్యకతను బోధ గావించినది. ఆన 1916 సం॥రములో డాక్టరు టి. యం. నాయరు, సర్. పిట్టి త్యాగరాయశెట్టిగారలచే ప్రారంభింపబడిన బ్రాహ్మణేతరోద్యమము వీరి నాకర్షిం చినది. బ్రాహ్మణేతరులు తమ యభివృద్ధికొరకు పాటుబడవలసిన యవసర మెంతేని గలదని శ్రీ రామారాయణముగారు మనఃపూర్తిగ నమ్మినకారణమున ఆ దినములలో నీ యుద్యమముపట్ల గావింపబడు వ్యతిరేక ప్రచారమును, అందు పాల్గొనినవారికి సంభవించిన పలువిధములగు కష్టములను లక్ష్యముచేయక అబ్రాహ్మణసంఘమువా రనుభవించు బాధల నెంత శ్రమకోర్చియైన నివారింప నగునను దృఢచిత్తముతో నీ యుద్యమమునందు చేయిజేసికొని ఆన 1917 సం॥రము లో ప్రథమమున కోయంబత్తూరులో జరగిన మాండలిక సభాధిపత్యమును ధైర్య ముతో స్వీకరించినారు. 1918 సం॥ రమున ఢిల్లీ సామ్రాజ్య మహాసభ కాహ్వా నింపబడిన మదరాసు ప్రతినిధులలో వీరొకరు. ఆన 1919 సం॥రమున అఖిలభారత భూస్వాముల సంఘమువారును మదరాసు జమీందారులు తమ పరిస్థితులను పార్లమెంటరీ జాయింటు కమిటీవారి మ్రోల వ్యక్తపరచుటకు వీరిని తమ ప్రతినిధిగ లండను నగరమున కంపించినారు. రామారాయణము గారిం గ్లండులో నుండునపుడు యుద్ధము విజయవంతముగ ముగిసిన సందర్భమును పుర స్కరించుకొని హిందూదేశ కార్యదర్శి ముఖాంతరమున యావద్భారత భూస్వా ముల సంఘపక్షమున శ్రీ సార్వభౌముని కొక యభినందనపత్రమును సమర్పించి యశోవంతులైనారు. జాయింటు పార్లమెంటరీ కమిటీయెదుట వీరొసగియుండిన సాక్ష్యమునందు బ్రాహ్మణేతరుల కట్టిసంరక్షణ మవసరమో జూనినంతను స్పష్టీక రించియుండిరి. దీనివలనకూడ నీ యుద్యమమునకు కొంత బలమేర్పడియుండెననుట సత్యదూరము కాదు.

అమాత్యపదవి :—ఆన 1919 సం॥రమునందు ప్రవేశపెట్టబడిన క్రొత్త సంస్కరణ శాసనమునుబట్టి మదరాసురాష్ట్రమందు జరగిన సాధారణ యెన్నికల యందు బ్రాహ్మణేతరపక్షము విజయమును బడసినది. అందువలన నప్పటి రాష్ట్రపాలకుడు పదవివహించిన శ్రీ విల్లింగుడన్ ప్రభువుగారు రమాత్యత్రయ నియామకమునుగూర్చి బ్రాహ్మణేతరనాయకులైన సర్. త్యాగరాయశెట్టిగారితో యోచింప శ్రీ వారు దీ॥ బ॥ సుబ్బరాయులురెడ్డి, సర్ వెంకటరెడ్డినాయుడు గార్ల పేరులతో పాటు వీరినామమును గూడ మంత్రి పదవులకు సూచించిన మీదట వారట్లు నియమింపబడినారు. ఆఱుమాసముల స్వల్పకాలములోనే శ్రీ సుబ్బా రాయలురెడ్డిగా రనారోగ్యకారణమున నుద్యోగమును వదలివేయుటయు రామా రాయణముగారటుతరువాత ముఖ్యమంత్రి పదవికి నియమింపబడిన నాటి నుండియు రెండుమారులు ఆ పదవిని వహించి యీ రాష్ట్రమునకును, బ్రాహ్మణేతరులకు నెంతో సాయము నొనర్చియున్నారు. స్థానిక మంత్రిగ వారుద్యోగమును స్వీకరించుటకు ముందు రాష్ట్రీయ స్థానిక స్వపరిపాలనశాఖా వ్యవహారములు మిక్కిలి తారుమారై యుండుట సర్వజన విదితము. బాటల పరిస్థితులు ప్రజాసామాన్యమునకు వైద్యసహాయ్యము మున్నగు వివిధాంశములు లోపభూయిష్టములై యుండెడివి. ఇపు డన్నియో మారుమూల లందున్న గ్రామ ములకు సైతము మోటారులలో బోదగు రహదారీ సౌకర్య మేర్పాటు చేయబడి నది. పల్లెటూరివారికిని ఆంగ్ల వైద్యుల సాహాయ్యము సులభముగ లభించు చున్నది. అంతియగాక బ్రాహ్మణాగ్రహారములుగ నుండిన స్థానిక సంస్థలందు వీరి పరిపాలనలో బ్రాహ్మణేతర ప్రాబల్య మతిశయించినది. మనదేశమం దనాది నుండియు మతసంరక్షణ మొనర్పగలిగిన దేవాలయములును, మఠములను ధర్మ కర్తల దుష్పరిపాలనమున నీతిని గోలుపోయి అంతరించ సిద్ధముగ నుండుటను గమ నించి యుత్తమ దైవభక్తి పరులగుట తత్సంరక్షణ మొనరించి మతము నుద్ధరించు టకు హిందూమత దేవాలయాదాయ సంస్కరణమును గూర్చిన శాసనమును నిర్మించి దాని పెక్కుయిడుములకులోనయ్యు చలించకుండ వీరు కృతార్థులైనారు. ఉన్నతోద్యోగములు భారతీయుల పర మొనరించుటకు చాలమంది నాయకులు ప్రయత్నించియు జయమును గాంచజాలక పోయినను, శ్రీపానగల్లు రాజాగారు పట్టుదలతో కృషిచేయుటయందు కొంతవరకు జయము నార్జింప గలిగినారు. ప్రజారోగ్యము, గ్రామ పునర్నిర్మాణము మున్నగు నంశములందును, ఆయుర్వేద వైద్యమునకు ప్రభుత్వసాయము లభించుట కొనర్చిన పరిశ్రమయందును వీరి సేవ లోక ప్రఖ్యాతి నార్జించిరేయున్నది. బ్రాహ్మణేతర మంత్రాంగమునకు చెందిన సర్. ఎ.పి. పాత్రో మహాశయులు ఆంధ్ర విశ్వవిద్యాపీఠ శాసనమును దయారు చేయుటకు చాలవరకు వీరి తోడ్పాటుకూడ నొకానొక ముఖ్యకారణముగనే జేర్కొనవలసి యున్నది. ఆ సంస్థకు వీ రొక లక్షరూప్యములు ధర్మముగ నొసంగి యున్నారు.

దానధర్మములు:—శ్రీ పానగల్లు రాజాగారు కాళహస్తియం దొక సెకం డరీ విద్యాలయమును బీదల శరణాలయమును నిర్మించి వాని పరిపాలనాదికమును తమ సోదరులకు వశపరచి యుండుటయగాక ఆ ప్రాంతమునందు వ్యవసాయమును పరిశ్రమలు నభివృద్ధికి వచ్చున ట్లెంతయు పాటుపడియుండిరి. రైతుబిడ్డల మేలు కొరకచ్చట నొక వ్యవసాయ విద్యాలయమును తదనుబంధముగ నొక భోజన శాలయు సుమారు యిరువది వేల రూప్యముల వెచ్చించి నిర్మింపజేసి వాని స్థిరపోషణకు తమ సంస్థానమందలి కొన్నిగ్రామములగూడ ప్రత్యేకించినారు. అందు పనులేని కాలమున రైతాంగ ప్రజలకు గృహపరిశ్రమలు బోధింపబడుచున్నవి. హార్డింజి ప్రభువుగారు మదరాసు దయచేసిన సందర్భమును పురస్కరించుకొని వీరు మదరాసు విశ్వ విద్యాలయమువారి కాంధ్రభాషయందు రసాయనిక గ్రంథముల ప్రచురించు నిమిత్తము పదివేల రూప్యముల విరాళము నొసంగుటయు గాక రాజకుమార కళాశాలానిధికి ద్రవిడియన్ భోజనశాలానిధికి చాల ధనమును ధర్మముచేసి యున్నారు. విశ్వబ్రాహ్మణ సంఘమువారు చిక్కవోలందరి ఉలపల్లి లో జరపిన సభను, తెలగా కులజాలు రాజమహేంద్రవరములో జరపిన సభను, మరియు పెక్కువర్ణములవారు రాయలప్రదేశములందు జరపిన సంఘసభల సమా రంభ మొనరించి వీరు తమసమదర్శన స్వభావమును లోకమునకు గుణపాత్ర పూర్వకముగా ప్రదర్శించినారు. అమరావతిలో జరగిన ద్వితీయ యావద్భారత వర్ష బ్రాహ్మణేతర సభకును వీ రధ్యక్షతను వహించియుండిరి. ఆన 1926 సం॥ రములో శ్రీ సార్వభౌములు వీరికి కే. సి. ఐ. ఇ. అను మహాబిరుదము నొసగి సత్కరించినారు.

ప్రకీర్ణ విషయములు:—గత యెన్నికలయందు తమ పక్షమునకు విజయము చేకూరకపోయినను శ్రీ రాజాసాహెబుగారించుకంతయు ధైర్యచ్యుతిని బొందక చాణక్యునివంటి అద్భుత రాజనీతిని ప్రదర్శించి కక్షగౌరవమును పెంపొందింప జేసినారు. ఈ కాలపు జమీందారులు ఆటపాటలతో ప్రొద్దులు పుచ్చుట మాని రాజ్యాంగవిషయములలో పాల్గొనుటకు వీరి కృషియే చాలవరకు కారణము. ప్రతిపక్షు లకు వీరి పేరన్న సింహస్వప్నముగ నుండెడిది. వీరి తుది దినములయందు మదరాసు రాష్ట్రమును పరోక్షముగ నీయనయే పాలించుచున్నారా యనునంతవరకు వీరి గౌరవము విస్తరించినది, సర్. త్యాగరాయశెట్టిగారన్న వీరికి గౌరవాభిమాన ములు మెండు. ఉద్యోగపదవియం దున్నపుడును తరువాతనుగూడ తమకు నాయకులును, గురువును త్యాగరాయ శెట్టిగారే యని బహిరంగముగ నుడు వుచు నాయకోనుసరణమును ఆదర్శపూర్వకముగ ననుచరులకు బోధించుచుండెడి వారు.

సమాప్తి:—ఇట్టి ప్రతిభాసంపదగల శ్రీ పానగల్లు రాజాసాహెబుగారకస్మాత్తుగ ది 15-12-28 సం॥రము తేదిని మదరాసు నందు తమ భౌతిక దేహమును విసర్జించినారు. వీరి నిర్యాణమువలన ముఖ్యముగా బ్రాహ్మణేతరోద్యమ ప్రచా రమునకు తీరని నష్టము వాటిల్లినట్లు స్థూలదృష్టికి గోచరింపక మానదు. లీలామానుష విగ్రహులైన శ్రీ కృష్ణపరమాత్మ అర్జునుని కిట్లు బోధించెనని భగవద్గీతలయందు చెప్పబడి యున్నది:—

శ్లో॥ దేహీనిత్యమవధ్యోయం దేహేసర్వస్య భారత
తస్మాత్సర్వాణి భూతాని నత్వం శోచితు మర్హసి.

[తాత్పర్యము:—ఓ అర్జునా! ఈ దేహము హతమైనను ఆత్మ యెప్పు డును హతము కానిది. అందువలన నీవు సమస్త ప్రాణికోటిగూర్చియు దుఃఖింప నక్కరలేదు.]

అను నీవచనమును మనమునం దిడుకొని సూక్ష్మముగా విచారించుచో మరణమనునది కేవల భ్రమప్రమాదమే యని వైరాగ్యబుద్ధివలన మనము ప్రబోధింప బడకమానము. గనుక శ్రీ మూర్తులవంటి నాయకులు, త్యాగరాయశెట్టి పానగల్లు రాజా గార్ల లక్ష్యమును హృదయమునందుంచుకొని వర్తించినయెడల బ్రాహ్మణేతర పక్ష మువారికి తొంటికంటె నమితబలము కలుగక మానదు. శ్రీ పానగల్లు రాజావారి యాత్మశక్తి తదనుచరుల ధర్మ సంగ్రామమందు విజయమును ప్రాప్తింపజేయక మానదను నమ్మకముతో శాసనసభల సాధారణ యెన్నికలు జరగనున్న యీ సందిగ్ధసమయమున శ్రీ వారి యాదర్శ జీవనము నింతమాత్రము ప్రస్తా వింపబడినది.



LAWN TENNIS RACKETS OF DEPENDABLE QUALITY.

The "Play Best" Unsurpassed for style, finish, durability and playing qualities. Strung with Tracy's gut ... Rs. 32-0
The J. M. A. (Tropical) Specially designed for moist or rainy parts, made of finest English frame and English gut... Rs. 27-0
The Ariel This is one of the most attractive rackets produced. Strung with super quality green and white gut ... Rs. 25-0
The "Spring Bok" Most popular Racket, Beautifully finished, strung green and white or black gut ... Rs. 15-0
We Receive Fresh Stock of Englihs Rackets by weekly mail from Well-known makers.

Slazengers		H. J. Gray's	
Premoris	Rs. 55-0	Light Blue	Rs. 45-0
V. V. V.	„ 52-0	Maxwoosnum	„ 42-8
Anderson.	„ 52-0	Harry C. Lee's	
		The Bat	Rs. 45-0
		The Monogram	Rs. 45-0
Spaldings		Bancroft	
"All England"	Rs. 55-0	"Winner" ...	Rs. 45-0
"Gold Medal"	„ 40-0	"Tilston" ...	„ 47-8
"Tournament"	„ 30-0		

1929 Wisdens Tennis Balls Rs. 12-8 Per Doz.

RESTRINGING AND REPAIRING TENNIS RACKETS.

We specialize in this line and guarantee satisfaction. All Rackets Strung are reshaped, cleaned and polished and made as serviceable as new. Restringing with Best English gut Rs. 15-0
Do. Super Service gut ... „ 10-0
Do. Atropo Black gut ... „ 7-0
Do. First quality Indian... „ 5-0

THE PIONEER SPORTS LTD., MOUNT ROAD, MADRAS.

గృహపరిశ్రమల కల్పనము

గౌరవనీయ వేమవరపు రామదాసుపంతులుగారు.

వ్యవసాయమే ముఖ్యవృత్తిగా గల మనదేశమందు, అనేక గృహపరిశ్రమలు అనుశ్రుతముగా వ్యవసాయకులకును తదితరులకునుగూడ జీవనోపాధి కలిగించుచుండెడివి. భరతఖండమున కలిగిన రాజకీయ, ఆర్థిక, సాంఘిక విపర్యయములచే నీ పరిశ్రమలలో కొన్ని నశించినవి. కొన్ని మిగిలి యున్నవి. వీనిని పునర్జీవింపజేయుటయో, లేక నూతన మార్గముల ననుసరించి సంస్కరించుటయో యావశ్యక మని మనవారు కొంతకాలమునుండి ఆందోళనము సలుపుచున్నారు. అయినను ఈ ఆందోళన మంతగా కార్యకారి కాలేదు. స్వదేశపరిశ్రమలచే వస్తుసామగ్రి నుత్పత్తిచేయుట విదేశయంత్రపరిశ్రమలకు పోటీగా పరిణమించు నను భయముచే మన ప్రభుత్వము వారు మనకు సాయపడుట లేదని కొందఱు తలంచుచున్నారు. ఇది వాస్తవమైనను కావచ్చును. ఆంగ్లదేశమందును, ఈ దేశమందును గల ఐరోపీయపెట్టుబడిదార్లకు మన ప్రభుత్వముమీద అధికారము లేకపోయినను పలుకుబడి గల దనుట నిస్సందేహము. అందుచే నీదేశీయులకు అవసరమగు సమస్తగృహోపకరణములనేగాక ఆహారపదార్థములను సైతము యంత్రములమీద చవుకగా తయారుచేసి యీదేశమున విక్రయించినచో తమ దేశవాసులకు నిరుద్యోగ సమస్యయొక్క భయము తొలగుటయే గాక, తమ పెట్టుబడిదార్లకు ధనసంపత్తియు, తమ దేశమునకు ప్రపంచమునందు ఆర్థికబలమును గలుగునని ఆంగ్లేయులు తలంచుటలో ఆశ్చర్యమేమియు లేదు. అయినను వారి యీ ఆర్థికనీతి దూరదృష్టితో కూడికొనియుండలేదని స్వల్పకాలమునుండి అధికారవర్గమువారును, ఆంగ్లవర్తకబృందమును కొంత తడబడుచున్నారు. ఐరోపా మహాసంగ్రామమునందు ఇండియాయొక్క పారిశ్రామిక నిస్సహాయత, వస్తునిర్మాణశక్తివిహీనత, వాణిజ్యపారతంత్ర్యము మొదలగువాని ఫలమును మన ప్రభుత్వమువారుపూర్తిగా అనుభవించి కోట్లకొలది ద్రవ్యమును ఇతరదేశములపరము చేసి యుండిరి. యుద్ధానంతరము వస్తునిర్మాణప్రాముఖ్యముయుద్ధమునకుపూర్వమువలెఆంగ్లదేశమందు కేంద్రీకరించి యుండినస్థితి మాఱిపోయి అమెరికా, జపాను మొదలగు అన్యదేశములచే చాలవఱకు పంచుకొని తీసికొనబడినది. అందుచే మన అశక్తతచే ఆగ్లేయులుమాత్రమే లాభము పొందుటకు బదులు ఆంగ్లేయులతో పోటీచేయు ఇతరదేశీయులు కూడ లాభమును పొందుచున్నారు.ఇందఱి పోటీమధ్యపడి ఇండియా మరింత నలిగిపోవుచున్నది. ఈస్థితి అధికారవర్గమువారిలో కొంత ఆందోళన గలిగించిన మాట వాస్తవము. మనపరిశ్రమల నొక్కొక్కదాని స్థితిగతులను విచారించి, వాని బలపఱచుమార్గముల నన్వేషించుటకై మూడుసంవత్సరములనుండి టారిఫ్‌బోర్డు (Tariff-Board) ద్వారా గవర్నమెంటువారు చేయుచున్న కృషిచే అనేకరహస్యములు వెల్లడియగుచున్నవి.

ఇది ఇట్లుండ, ఈ యార్థికనీతికి ఫలితముగ ఇండియాదేశమందలి వ్యవసాయస్థితి క్షీణించుచున్నట్లు మనదేశవాసులు గమనించకపోయినను, ఆంగ్లదేశమందును ఈ దేశమందును; గొప్ప యంత్రపరిశ్రమలను నడుపుచున్న విదేశీయవర్తకబృందము గ్రహించుచున్నది. సమస్తమునకు మనజీవయాత్రలో విదేశవస్తువులపై నాధారపడియుండిన కర్షకుడు క్రమశః తన వృత్తినైపుణ్యమును, దానిని లాభకరముగా సాగించుకొను ఆర్థికసామర్థ్యమునుగోల్పోయి ఆంగ్లేయుల యంత్రశాలల కాహుతిచేయుటకైనను తగినపంటదినుసులను పండింపలేకున్నాడు. పండించిన సరకైనను ప్రశస్తమైనది కాకపోవుటచే యంత్రములకు పనికిరాకున్నది. ధరయు తే లేకున్నది. లాంకాషయిరు యంత్రమగ్గములకే గాక బొంబాయి అహమదాబాదు కరాచీమగ్గములకుకూడ అమెరికా,ఈజిప్టుదేశములనుండి ప్రత్తియు,మన దేశమునకు జపానునుండి నూలును దిగుమతి కావలసినస్థితి గలిగినది. అన్యదేశములకు పంచదారను ఎగుమతి చేయుచుండినమనదేశము ఇతరదేశములనుండి చాలవఱకు పంచదారను దిగుమతిచేసికొని వాడుకొనుచున్నది. మఱియు గోదుమలు, బియ్యము మన వ్యవసాయకులు పుష్కలముగా పండించి యితరదేశముల కెగుమతి చేయుచుండిరి. ఇప్పుడు అన్యదేశములు మనకంటె చవుకగా ఈ దేశమునకు వానిని దిగుమతిచేయు చున్నారు. గతసంవత్సరములో 1 కోటి రూపాయల బియ్యము విదేశములనుండి యిచ్చట దిగినది. ఈసంవత్సరము కస్టమ్ డ్యూటీసు (Custom duties) అనగా ఎగుమతి దిగుమతి పన్నులు తగ్గినందుకు కారణము చెప్పుచు క్రొత్త ఆర్థిక మెంబరు సర్ జార్జి షుష్టరుగారు ఒక ఆశ్చర్యకరమగు సంగతి తెల్పిరి. మెడిటరేనియన్ సముద్రప్రాంతదేశములవారు వడ్లు పండించి యిక్కడికి దిగుమతి చేయుచున్నారనియు, అందుచే 7 కోట్ల రూపాయల బియ్యపుసరకు మనదేశములోనుండి ఎగుమతికాక కోస్తాలలో నిల్చిపోయిన దనియు, ఆ కారణమును బట్టి ఎగుమతిపన్ను గవర్నమెంటుకు నష్టము కలిగినదనియు చెప్పియున్నారు. గోదుమలస్థితి యింతకంటె దుర్భరముగనున్నది. లక్షలకొలది టన్నులు అన్యదేశములనుండి దిగుమతి అగుచున్నవి. మనపంటలకు ధరలు తగ్గుచున్నవి. ఇందుచే వ్యవసాయకునికి విదేశవస్తువులు కొను సామర్థ్యముకూడ తగ్గిపోయినది. ఇందుకై ఆంగ్లేయవర్తకులు తహతహపడుచున్నారు. వారు ఈ సంవత్సరము హైందవకర్షకుని కొనుగోలుశక్తికి (Purchasing power) లెక్క తయారు చేయింపగా, యుద్ధమునకు పూర్వము 1914 సంవత్సరములో మన దేశవాసులు మనిషి ఒకటికి 18 గజముల వీసగుడ్డ అనగా గుడ్డ కొనుచుండెననియు, ఇప్పుడు 1929 సంవత్సరములో ఒక్కొక్కడు ఆవరేజిమీద 10 గజములె కొనుచున్నాడనియు, తేల్పబడినది. ఈ కారణములచే వ్యవసాయస్థితి వృద్ధిచేసి, కర్షకుని ఆర్థికస్థితిబలపరచి అతనికొనుగోలుశక్తిని పెంపొందింపవలయునని ఆంగ్లవర్తకులు గవర్నమెంటువారిని ప్రోత్సాహపరచుచున్నారు. పొదుగు కోసికొని పాలుత్రాగిన సామెతగా, కర్షకుని నిర్ధనునిగా చేసినతరువాత, తమ యంత్రనిర్మితవస్తువితతిని, కొనువాడెవడు? కొనగలశక్తి గలవాడెవడు? అను బుద్ధి యిప్పటికి వారికి పొడకట్టినది. ఈ ఆందోళనమే వ్యవసాయపు రాయలు కమిషన్‌కు కారణము. ఆ కమీషనువారు తారిపోర్టులో వ్యవసాయము బాగుపడవలెననియు,వ్యవసాయకుని ఆర్థికస్థితి బాగుపడవలెననియు,అందుకై అతని ఆదాయమును వృద్ధిపొందింపగల యితర వృత్తులను అనగా గృహపరిశ్రమలను కల్పింపవలయు ననియు నిరూపించియున్నారు.

ఇట్టి పరిశ్రమలను యిండియను యిండస్ట్రియలు కమిషను వారు రెండు విధములుగా విభజించియున్నారు. ఒకటి కులక్రమాగత కళాకౌశలమును చూపు వృత్తులు (Crafts) వడ్రంగము, కమ్మరము, బంగారు వెండి నగలవృత్తి, దంతపుపని, నగిషీపని మొదలగునవి. ఇట్టి వృత్తులకు అంతగా యంత్రములపోటీ లేదు.. ఇవి కులవృత్తులుగానుండి అనుశ్రుతముగా కుటుంబములలోని పిల్లలవల్ల శుశ్రూషచే నేర్చుకొనబడుచుండెను. చిన్నతనములోనే ఇవి అలవడవలయునుగాని పెద్దవారికి వీనిని చక్కగానేర్పుటకు సాధ్యముగాదని పారిశ్రామిక పండితులు చెప్పుచున్నారు. ఆధునిక అనుభవమువల్ల ఏ కులములోని పిల్లలకైనను చిన్నతనములోనే చక్కని శిక్షకలుగజేసినచో నిట్టి వృత్తికౌశలము సులభముగా నలవడు నని యిండస్ట్రియలు స్కూళ్లు నడపు నుపాధ్యాయులు తెలుపుచున్నారు. ఈ వృత్తులను తగిన పారిశ్రామిక విద్యాలయముల ద్వారా అభివృద్ధిజేయుటకు మంచిప్రయత్నములు జరుగవలయును. రాష్ట్రములందు ఈ పారిశ్రామికశాఖను పరిపాలించు మంత్రులు ఇందువిషయములో కొంత కృషిచేసి దేశమునకు మేలు చేయవలయునని ప్రయత్నించినమాట వాస్తవము. రాజకీయవాద ప్రతివాదములలో మన కీ పారిశ్రామికకృషిని గుఱించి విమర్శించుటకు కాలము లేకపోవుటచే ఆ ప్రయత్నము లంతగా వెల్లడి కాలేదు. చెన్నరాష్ట్రములో కూడ మంత్రులు 1921 సంవత్సరమునుండియు కొంత కృషి సలిపియే యున్నారు. అయినను రెండు కారణములచే ఈ ప్రయత్నములు అంతగా ఫలవంతములు కాలేదు. మొన్నటివఱకు మెస్టను అవార్డు అమలులోనుండు అభివృద్ధిశాఖలకు ద్రవ్యసహాయము కలుగకపోవుటచే యిండస్ట్రియలు పాఠశాలలు విజృంభింపజేయ వీలు గలుగలేదు. రెండవకారణము ప్రజల అజ్ఞానము, పారిశ్రామికవిషయములందు, రాజకీయములందు లగ్నమనస్కులైనవారి నిస్పృహ నిరాదరణసహా నాయకులైన రాజకీయ నేతలు (leaders) ఈ విషయములవంకకు దృష్టి మరలించుటకు వీనిగతి యిట్లే యుండును. ప్రజలలో ప్రబోధము, దేశనాయకుల పట్టుదల వీని అభివృద్ధికి అత్యావశ్యకములు. చేతినూలు పరిశ్రమ,ఒక్క గాంధిమహాత్ముని ప్రబోధముచే ఎంతవఱకు వ్యాపింపగలిగినది? మహాత్ముని అనుసరించి నాయకు లీ విషయమునందు శ్రద్ధవహించియుండనిచో ఎట్టి అభివృద్ధియు సాధ్యము కాకుండెడిది. ఇండస్ట్రియలు కమీషనువారి విభాగమునుబట్టి రెండవతరగతి వృత్తులను గృహపరిశ్రమ లనదగును. వీనిని జయప్రదముగా నడుపుటకు కావలసినది కులక్రమాగతకళాకౌశలము కాదు. వీనికి కావలయు కౌశలము సులభలభ్యము, కొద్ది శిక్షణతో నలవడును. కళాకౌశలముకంటె వాణిజ్యపరిస్థితుల పరిజ్ఞానము, మంచి పనిముట్ల నుపయోగించుటకు వలయు ద్రవ్యోపపత్తి, సామగ్రిని కొనువారి మనస్సుల నాకర్షించు నమూనాలను తయారుచేయుటకు కావలసిన ప్రపంచజ్ఞానము, తయారుచేసిన వస్తువులను విక్రయించుటకు గల వ్యవహారదక్షత మొదలగునవి అవసరములు. ఇట్టి పరిశ్రమలలో చేతినేత (Hand weaving) అగ్రస్థానమును వహించుచున్నది. చేతినేత పరిశ్రమ మిల్లుపరిశ్రమతో పోటీచేయజాల దను నభిప్రాయము పెక్కండ్రకు గలదు. అది కేవలము పొరపాటని గవర్నమెంటు ప్రచురించిన రిపోర్టులవలననే స్పష్టమగుచున్నది. చేతి నేతగాడు సులభముగా ధనార్జనమునందు మిల్లు పనివానితో పోటీచేయగలడని స్పష్టముగా నిరూపింపబడినది. ఈ పరిశ్రమను పునరుజ్జీవింపజేయుటకు ముఖ్యకారణము బంగాళా రాష్ట్రవిభాగ ఆందోళనము. అప్పటినుండి మనదేశములో తయారు అయిన బట్టలనే కట్టవలయు ననువారి సంఖ్య మిక్కిలి వృద్ధిగాంచిన మాట వాస్తవము.విదేశపునూలుతో నేసినను, స్వదేశపునూలుతో నేసినను, చేతిమగ్గములమీద తయారు అయిన బట్టకు 1907-1908 సంవత్సరము మొదలు ఎక్కువ ప్రోత్సాహము కల్పింపబడినది. నేడు ఇండియాలో వాడబడి బట్టలో పూర్తిగా మూడవవంతు చేతిమగ్గములమీద తయారగుచున్నది. మూడవవంతు యిండియాదేశములోనే మిల్లులమీద తయారు అగుచున్నది. తక్కినమూడవవంతే విదేశములనుండి దిగుమతి అగుచున్నది. ఈ గృహపరిశ్రమను వృద్ధిపొందించుటకు అత్యంతమైన అవకాశముకలదు. కేవలము చేతితో వడికిన నూలు ఈ మగ్గములకు చాలకపోయినను,మంచిదిగా తగినంత దొరకకపోయినను యిండియాలో వడుకుమిల్లుల (Spinning Mills) మీద తయారుచేయబడును. మిల్లునూలుతో ఈ చేతిమగ్గములు సులభముగా మనకు కావలసిన బట్టనంతయు నేయుగల వనుటకు సందేహము లేదు. అనేకమంది నేతగాండ్రకు నేతయే పూర్ణవృత్తి. అది గాక సాలీలలో అనేకులు నేతకు తోడు వ్యవసాయముకూడ వృత్తిగా గలిగియున్నారు. సాలీలు కానివ్యవసాయకులలో ననేకులు నేతవృత్తిని అవలంబించి యున్నారు. కాబట్టి యీ చేతినేత పూర్ణవృత్తిగాను ఖండవృత్తిగాను లక్షలజనలచే అనుసరింపబడుచున్నది. సన్నబట్టలు నేయుటలో చేతిమగ్గము మరమగ్గముకంటె మంచి సాధనము. మిక్కిలి ముతకబట్టలు నేయుటయందును, అట్లే మధ్యతరగతిబట్టలు నేయుటలోను యంత్రములకు కొంత ఎక్కువ చుఱుకు ఉండిన ఉండునుగాని, అందుగూడ చేతిమగ్గపు నేతగాండ్రు మరమగ్గముల పోటీకి నిల్చి మరమగ్గములో పనిచేయువారికి లభించిన దినవెచ్చమును సులభముగా సంపాదింపగలరని నిరూపింపబడినవి. ఈపరిశ్రమను అభివృద్ధి చేయుటకు మద్రాసు పారిశ్రామిక డిపార్టుమెంటువారు కొంత మంచికృషియే సల్పియున్నారు.స్థాయినేతపాఠశాలలు(Fixed weaving schools) మూలముగను, సంచారప్రబోధము (Demonstration) మూలముగను అనేకులు శిక్షణమును బొందియున్నారు. 1914 సంవత్సరములో రెండు సంచార ప్రదర్శన పార్టీ లుండెను. 1920-21 లో 5 పార్టీలును, 1921-22 లో 8 పార్టీలును, 1922-23 లో 10 పార్టీలును ఏర్పాటు చేయబడి మరమగ్గము (Fly shuttle loom) మొదలైన మేలుమగ్గముల వాడుక వ్యాప్తి గావింపబడినది. ఈ కృషివలన అదివఱకు నాలుగజములగుడ్డ నేయుకాలములో 140 మొదలు 200 గజములవఱకు నేయు కౌశలమును సామర్థ్యమును గడించిరి.

షాహుకారులవలనను, వర్తకులవలనను యితరులవలనను ఈ పరిశ్రమకు అనేక అంతరాయములు కల్పింపబడు చున్నవి. తన్నివారణోపాయములను అరసి యీపరిశ్రమను వృద్ధిచేయుట దేశక్షేమము నభిలషించువారి కందఱికిని అవసరము. ఇట్టి సమ పాయములు కలుగజేయుటకు 7 రాష్ట్రములలో కేంద్రసంస్థలు గలవు. (Central Institutes) ఇవి మంచిపని చేయుచున్నవి. వ్యవహార శిక్షణమే గాక, పరిశ్రమశిక్షణముకూడ ఈ సంస్థలద్వారా లభించు చున్నది. నేతపరిశ్రమ కనుబంధములగు కలంకారి, రంగుపనులు కూడ వీని కార్యక్రమమునందు ఇముడ్చబడియున్నవి. కొన్ని రాష్ట్రములందు యీ నేతగాండ్ర సరకులను అమ్ముటకు డిపోలు గవర్నమెంటువారివలన నేర్పఱుపబడినవి. పంజాబులో ఇట్టి డిపో 1921 సంవత్సరమునుండి పని చేయుచు, ఆ నేతగాండ్ర సరకులకు తగిన ధరలను రాబట్టి అమ్ముటలో చాల సహాయము చేసినది. సంయుక్త రాష్ట్రప్రభుత్వమువారు ఈ చేతిమగ్గముల బట్టను ఇంగ్లాండులో విక్రయించుటకు లండనులోని ఏజంట్లను విక్రయించి యిక్కడ ఒక ఎంపోరియముద్వారా బట్టను పంపుచున్నారు. బట్టలు మంచివని అంగీకరింపబడి అమ్మకమగుచున్నవి. మధ్యరాష్ట్ర ప్రభుత్వమువారిచేతను బీహారురాష్ట్రప్రభుత్వమువారి చేతను, అస్సాముప్రభుత్వమువారిచేతను ఇట్టి డిపోలు ఏర్పాటుచేయబడి బాగుగా పనిచేయు చున్నవి. మన రాజధానిలోగూడ నిట్టి ఏర్పాట్లు చేయుట అత్యవసరము. ఎలెక్షను హడావిడులు అయిన వెనుకనైన పారిశ్రామికమంత్రిగారీ విషయమును గమనించెదరని నమ్మెదను.

మనరాజధానియందె పునరుద్ధారణ చేయదగిన పరిశ్రమలు అనేకములు గలవు. వీనియొక్క వివరములను కనుగొనుటకొరక సంక్షేపవిచారణ (Preliminery sources of Cottage industries) జరుగుచున్నది. ఈ విచారణయొక్క ఫలితములను దేశాభిమానులందఱును చదివి, చర్చించి, యీ గృహపరిశ్రమల వృద్ధికి తగుకృషి సలుపవలసియున్నది. గ్రామములయొక్క ఆర్థికస్థితి మాటలతోను బాగుపడదు. నిరంతర కృషి సలుపవలసియుండును. ఆర్థిక పరిశ్రామిక విషయములను ఎంతవఱకు నిర్లక్ష్యముగా చూచెదమో అంతవఱకు అభివృద్ధి లేదు. రాజకీయ సంస్థలు ముఖ్యములే. స్వాతంత్ర్యము లేనిది ఏ ప్రయత్నము పూర్తిగా నెఱవేఱదు. అది నిజమే. అట్లని ఆర్థికవిషయములందు ముఖీభావముగాని, నిరాదరణగాని చూపరాదు. కొందఱు స్వరాజ్యము లేనిది ఏదియు రాదను సంగతినే ఆధారముచేసికొని నిర్వ్యాపారతకు సమాధానమును కల్పించుకొనుచున్నారు. అట్లుగాక నిర్మాణకార్యక్రమములో ఆర్థిక పారిశ్రామిక విషయములను చేర్చి ఎంత స్వల్పమైనను సరే తగిన కృషి ప్రతివారునుచేసి మాతృభూమిని దాస్య శృంఖలములనుండి విడిపించుటతోపాటు ఇప్పటినుండియు ధనధాన్య సమృద్ధముగా జేయుదురుగాక.

కొన్ని మేలైనవి
మాత్రమే
పరీక్షవలన ప్రశస్తములని కనుగొనబడినవి



ఇప్పటి మోస్తరు
వెస్టు మినిస్టర్ ఛైమ్

పెద్ద హాలు గడియారము. 8 అంగుళ డయల్ మహాగనిపెట్టె, పట్టి అంచుతీర్చిన అద్దపు తలుపుకలది. ¼, ½, ¾, 1 పూరా గంటలు చెవులకింపైన నాదముతో కొట్టును. సుందరమైన నిర్మాణము.

రూ. 120

ఆల్ఫా

10 ఏండ్లు మలాము రంగు మారని రోల్డుగోల్డు పూర్తిగా (15) జ్యూయెల్సు, లివర్ మూవ్మెంటు 10½ సైజు ముంజేతి (రిస్టు) గడియారము. 2 ఏండ్లు గ్యారంటీ - ఈ ధరలో యింతటి మేలైనవి లేనేలేవు.

రూ. 36

ఇంతేకాక మా వద్ద వాల్తాం, వెస్టెండు, మెహోరినా, ఎబర్హార్డు జేబుగడియారములు అంత జర్మను జపానీస్, అమెరికా సెత్ థామస్, అన్సోనియా గడియారములు టైంపీసులు, రోల్డుగోల్డునగలునున్నవి. క్యాటలాగు ఇనాముగా పంపబడును.

JALAL & SONS
RATTAN BAZAAR, MADRAS.

జలాల్ అండ్ సన్సు
గవర్నమెంటు, రైల్వే సప్లైదారులు,
46, రాటన్ బజార్, మదరాస్.

శ్రీ శుక్ల వర్షోదయము.

శతావధాని దోమా వేంకటస్వామిగుప్తగారు.

ఉ॥ శ్రీదయితాజ్ఞ నర్తిలు నశేషధరిత్రికి మోద మీయఁగా
నీదగురాక యొప్పనని నెమ్మనమందున నమ్మి నీదు భ
వ్యోదయముంగుఱించి కడునుల్లము మీఱఁగ స్వాగతం బిడం
గాఁ దగువార మబ్దగణగణ్యమ! శుక్లశుభాభిధానమా!

శా॥ కారుణ్యామృతపూరపూరితకటాక్ష శ్రీకర శ్రీరాఘవో
దార బ్రహ్మపదారవిందయుగళీధ్యానప్రధానాశయుల్
సారెకెమించఁగ, రామరాజ్యమటు నీ సంవత్సరంబంతయున్!
మీఱుంగావుతఁ దొంటివర్షముల నెమ్మిన్ సౌఖ్యదత్వంబునన్.

మ॥ కవులున్ బండితులున్ ధనాఢ్యులును రంగద్ధర్మకర్తానుగుల్
మివులన్ మించి; శుభాశుభమ్ములను నెమ్మిన్ గాంచ, కత్యంతదు
ష్టవిధిం గొంపలఁగూల్చి నీచులయి వేషాల్ పైకిఁ జూపించు భ్ర
ష్టవివేకాత్ములు నీదుకాలమున నేలంబాటుగాం బ్రబ్దమా!

శా॥ పూర్వుండౌ విభవాభిధానుఁడకటా! పుణ్యాభిధందాల్చియున్
సర్వత్ష్మాంతలదుఃఖ మొప్ప లజపన్నామున్ మఱిన్ బానగ
ల్లుర్వీశున్ దిగమ్రింగెఁ; "బేరునకు నెంతో పెద్దయూర్బిబ్బ" యై
గుర్వాపన్నికరంబు మాదృశులకుం గూర్పించె; శుక్లాబ్దమా!

ఉ॥ తెల్లనివర్ణ మెంతయును దీఱును దోసములేక యంచు రా
జిల్లును లోకరీతి; యల చెల్వునఁ దాల్చినవాఁడ వీవు న
త్తెల్లనివన్నె పేరు; నటు తెల్లనికీర్తి నెల్లదిక్కులం
దుల్లసిలంగఁ గాంచవలె నొయ్యన; శుక్లసదబ్దరత్నమా!

ఉ॥ పావననామ మూనియును వచ్చెదువారలు వేనవేలు; త
త్పావననామసామ్యముగఁ బావన భావము నూనువారు సం
భావనసేయఁ గొంతగని పర్వెడివారలు; శుక్లవర్షమా!
నీ వొగి భావపూర్తిని ననింద్యచరిత్రుఁడవై చెలంగుమా.

కవిత్రయ ప్రణుతి

నేమాన సూర్యప్రకాశకవిగారు.

సీ॥ రాజరాజనరేంద్ర రాజితాస్థాన స
 త్కవిసార్వభౌముఁ డై గ్రాలె నెవఁడు
భాసమానోభయభాషావిశేషాతి
 శేముషీమహిమంబుఁ జెందె నెవఁడు
వర్ణనీయాహీన వాగనుశాసన
 బిరుద మందిన మహాపురుషుఁ డెవఁడు
వ్యాసరచిత భారతామ్నాయ మాంధ్రీక
 రింపఁబూనిన కవిశ్రేష్ఠుఁ డెవఁడు

అతని మతిమంతు మధురవాగమృతసార
సతత ముదితాంధ్రలోకుఁ బ్రశస్తకీర్తి
ఘనశరచ్చంద్రచంద్రికాక్రాంతసనుది
గంతరుని నన్నయార్యు నే నభినుతింతు.

సీ॥ ఉరుబుద్ధి నిర్వచనోత్తరరామాయ
 ణముఁ గూర్చి యేకవినాథుఁ డలరె
క్రతు వొనరించి సత్కృతి గాంచి క్షితి సోమ
 యాజి యై యేకవి తేజ మొందె
భారతామ్నాయంబు పదునేను పర్వంబు
 లేకవీంద్రుఁడు రచియించి మించె
కాంచనగర్భసంకాశుఁ డితండంచు శ్రీ
 నాథుఁ డేకవిశ్రేష్ఠుఁ బొగడె

నతని సతతాతికీర్తిసుధానులేప
దీపిత మహామనోజ్ఞాంధ్రదేశు నతను
ధీశు పేశలంభాషాఫణీశు సుగుణ
సాంద్రుఁ దిక్కనకవిచంద్రు సన్నుతింతు.

సీ॥ అనవద్యహృద్యవిద్యావిశారదుఁ డయి
 యే మహాకవివర్యుఁ డెనక మెసఁగ
పటుభారతారణ్యపర్వశేషంబు పూ
 రించి యేసుకవివరేణ్యుఁ డలరె
నధికభక్తివహించి హరివంశము రచించి
 యేసత్కవి ధరిత్రి కింపునింపె
పెంపుగా జగము వర్ణింప నేకవిమాళి
 శంభుదాసఖ్యాతి సరవిఁగాంచె

సతని సతులిత సత్కీర్తి వితతఫుల్ల
మల్లికా మాలికావళీ మండితాంధ్ర
దేశ మోహామణీ కంఠ దేశు శ్రీశు
నెఱ్ఱనకవీశు మతిమంతు నే నుతింతు.

చ॥ ప్రకృతకవిప్రతానము సెబా సన నాంధ్రకవిత్వమార్గద
ర్శకు లయి లక్ష్యలక్షణ విరాజిత పూజిత భవ్యకావ్యముల్
సుకరముగా రచించిన యశోధనులన్ ఘనులన్ ద్రిమూర్తులన్
సకలకళావిశారదుల సత్కవిచంద్రుల సన్నుతించెదన్.

గీ॥ ఎలమి వాణీశమహిమ లక్ష్మీశగరిమ
భూరిసర్వజ్ఞవిస్ఫూర్తిఁ బొంది విబుధ
సేవ్యులై త్రిమూర్తులఁబోలె చెలువుఁ గనిన
నన్నయను తిక్కనను నెఱ్ఱనను నుతింతు.

త్యాగరాజ నవరత్నమాల

శ్రీమాన్ కరి నారాయణాచార్యులుగారు, ఆంధ్రగీర్వాణసాహిత్య పరిషత్తు.

శ్రీరఘురామపాదసరసీరుహభక్తమణీ! సుధీమణీ!
చారుతరాతిమార్దవసుశబ్దసమంచితగేయకారకా!
భూరిభవాంబురాశిగలపూరుషసంతరణక్రియోడుపా!
సారెకు నిన్నుఁ బ్రీతిమెయి సన్నుతిఁ జేసెదఁ ద్యాగరాట్సుధీ!

ఉ॥ అచ్చతెనుంగునందుఁ గడు నాపట జానగు దెల్వి మీఱఁగా
ముచ్చట మాటఁ గట్టుగతి ముమ్మర మై యలరారుభక్తితో
లచ్చినెలంతజేనిసయి రంగగు పాటల నెన్నియేని ఘ
స్మచ్చిక మీఱఁజేసితివి మాయురె! ప్రోడవు త్యాగభూవరా!

ఉ॥ క్రొన్ననగుత్తిసింధుతళుకుం దెగనాడు బెడంగు కబ్బపుం
గన్నియ ముద్దుఁ గన్న యలగాటపు బమ్మెరవంగడంపుఁ గో
తన్నవితాన నీవు మదిఁ దద్దయు బత్తిని గైతలింపుగా
వెన్నని మీఁదఁ గూర్చితివి వేడుక మీఱఁగఁ ద్యాగరాట్సుధీ!

ఉ॥ ఒక్కెడ మార్దవోక్తులు మఱొక్కెడ దీర్ఘసమాసజాల మిం
కొక్కెడ నర్థగౌరవ మిఁ కొక్కెడ మంజులభావయుక్త మై
యొక్కెడఁ జూచిన న్మదికి నింపు ఘటించి ముదంబు నిచ్చు నీ
చక్కని కైతలన్ బొగడశక్యమె? మా కిఁకఁ ద్యాగభూవరా!

ఉ॥ మాయురె! నీదుకీర్తనలమాధురిఁ గానఁగలే మొకింతయున్
బాయిని గూర్చుఁ గంపిత మహా! స్ఫురితంబు బళీరె? యాహతం
బా యసమాన మూర్ఛన నహవ్వ! త్రిపుచ్ఛ మి టెన్న శక్యమే?
గాయకసార్వభౌముఁ డన గాఁ దగియుంటివి త్యాగరాట్సుధీ!

చ॥ అతితర మాధురీ రస సమంచిత మై విలసిల్లు తావకా
యత రమణీయ గేయ కమలాంతరవర్తి మరందవాహినీ
తత రసపాన సమ్మద మదభ్రమరవ్రజ సామ్యతన్ భవ
త్కృతుల భజింత్రు మానవు లహీనముదంబునఁ ద్యాగభూవరా!

ఉ॥ తావక గీత సంతతి నదభ్ర ముదంబున నభ్యసించి యీ
భూవలయాన గాయకులు భూపసభాస్థలులందు రత్నభూ
షావళి ముఖ్యగౌరవము లందుచు హస్తగతాపవర్గులై
వావిరి భుక్తిముక్తుల సుభద్రత నుందురు త్యాగరాట్సుధీ!

ఉ॥ అంబుజనాభపాదభజనాదరమోదితమానసుండ వై
తుంబురునారదప్రముఖదుర్జయగానవిశారదుల్వలెం
దంబురఁ జేత మీటుచు ఘనంబుగఁ జిత్తముఁ జక్రిపాదస
క్తం బొనరించి పాడుచును ధన్యుఁడ వైతివి త్యాగభూవరా!

చ॥ ఉరుతరణిప్రకాశ! భవదున్నతభక్తిమహత్త్వసంపదల్
గురుతరముల్ భవద్విమలకోమలగానకళాప్రవీణతల్
వరతరముల్ భవద్విపులభవ్యచరిత్రవిశేషము ల్మనో
హరతరముల్ గణింపఁగఁ గదా నుతు లేటికి? త్యాగరాట్సుధీ



THE NEW NASH "400"

సొగసుగా నీటుగా నుండువారెకటడ చేరుదురో
అకటడ "400" కనుపడును. ప్రశంశింపబడును.

దిల్ ఖుషీగా నుండు ప్రతిస్థలమునందును నాష్ "400" నమోనాబండి తప్ప యితరము లంతగాకనుపడవు. అభిమానింపబడవు.
దాని యొక్క సొగసైన తక్కువ మట్టపు రేసింగు ఆకార సౌష్టవము ఆకార ప్రియులకు ఆకర్షణీయము. దానియొక్క మేలైన ట్విన్ ఇగ్నిషన్ పనితనమును, వశీకృత కరణమును మోటారుబండ్ల అభిమానుల కెంతయు కొనుట కుత్సాహ జనకము.
ఈ రోజులలో ఉల్లాసపరులు గుమిగూడునపుడెల్ల నాష్ "400" తప్పక కనుపడును.

దిన్యూ

నాష్ "400"

మదరాసు రాష్ట్రమునకు సోల్ డిస్ట్రిబ్యూటరులు,

మోటార్ రీకండిషనింగు స్టేషన్,

161, మౌంట్‌రోడ్, మదరాస్.

తంతి: "ఆల్ మోటార్." టెలిఫోన్. 3708.

మీరు ఆశతో ఎదురు చూచుచుండిన మేలైన బనియనులు.

ట్రేడ్ మార్కు

మార్కు ట్రేడ్

EGG BRAND

MADE IN GERMANY

దీపావళి మున్నగు పండుగ దినములయందును, పెండ్లిండ్లు మొదలగు వైభవ దినములయందును ధరించుట కనుకూలములగు మేలైన చక్కని మృదువగు జర్మనీ, జపాను దేశముల బనియనులను ఉపయోగించుడు.

మీకు దృఢమగు గొడుగులు, మేలైన బనియనులు కావలెనా?

ఔను! తప్పక కావలెను!!

అట్లయినయెడల వెలయందు సరసములును, ఎల్లరి అనుభవమువలన మేలైనవనియు పేరుపొందిన మా టెలిఫోన్, గుడ్‌లవ్, చంద్రుడు, అజ్మీర్, గుల్బర్గా, మిరాస్‌దార్ మున్నగు ట్రేడ్‌మార్కులుగల గొడుగులును, నక్షత్రము, గ్రద్ద, నెమలి, రెక్కలగుఱ్ఱము మున్నగు ట్రేడ్‌మార్కులుగల బనియనులను కొని వాడుకొనుడు.

చిల్లరగను టోకుగను సరసముగ విక్రయించువారు.

హాజీ. ము. మ. కాదర్ ఫకీర్ రావుతర్ అండు కంపెనీ.,

గొడుగు, బనియనుల వ్యాపారులు, 21, చీనాబజార్ రోడ్, మదరాస్.

మనోహరములగు నమోనాలు...సొగసైన వర్ణలేపనము...తళతళలాడు క్రోమియం మలాము. మిక్కిలి వినోదకరమైన ఆకారము. ఉల్లాసదాయకమగు సరంజాము, నూతన డైరెక్టరు, రాయల్ సీడాన్, స్టూడీబేకర్ బండ్ల అద్వితీయమగు పరిమాణ సౌష్టవముయొక్క ప్రత్యేక లక్షణములు.

స్టూడీబేకరు ఇంజనీరింగు విజ్ఞానాతిశయము 4751 నిమిషములలో 5000 మైళ్లు ప్రయాణము చేయు 70 గుఱ్ఱముల వడిగల ఖచ్చితమగు సిడాను స్టాకు నమోనా బండిని తయారు చేయకలిగెను. ఈ నమోనా బండ్లయందింతటిది మరియొకటి లేనేలేదు. స్టూడీబేకరుయొక్క హైడ్రాలిక్ షాక్ అబ్జార్బరుసుగల ప్రత్యేకమగు బాల్ బేరింగు స్ప్రింగు ప్యాకిల్సు యీ నూతన డైరెక్టర్ నమోనాబండికి పొందింపబడియుండుటవలన, ఇంతకన్న మూడువంతులు హెచ్చు వెలగల బండ్లకన్న యిందు అదురులేక హాయిగా ప్రయాణము చేయ వీలుపడును.

స్టూడీబేకరుయొక్క ఆధారాతిశయము 76 ఏండ్ల పనితనపు టనుభవమువలననే అంత తక్కువ ధరలో నింతటి గొప్పదగు నూతన డైరెక్టర్, రాయల్ సీడన్, నమోనా తయారుచేయ సావకాశము కలుగ జేసినవి.



ఏజెంట్లు:—రోమర్‌డాన్ అండు కో., మౌంట్ రోడ్, మదరాసు.

స్టూడీబేకరు

స్థాపితము 1852.

బమ్మెర పోతరాజు

శ్రీ ఖాసీం అలీషాగారు.

సీ॥ పసిఁడిమేడ లొసంగు ప్రభువతంసములుండఁ
బూరిండ్లయందునే చేరినావు
రత్నాంబరము లిచ్చు రారాజు లుండంగఁ
గదురుబట్టలఁ గట్టఁ గడఁగినావు
మృష్టాన్నములు గూర్చు మేదినీశ్వరు లుండఁ
దైదంబలినె త్రాగఁ దలఁచినావు
అగ్రహారము లిత్తు మను ధరాధిపు లుండ
దారిద్ర్యభారమే తాల్చినావు
కోరుకుల నంటి నొనగూర్చు ధీరు లుండ
పరులసాయంబు రవ్వంతఁ బడయకుండ
జీవయాత్రను జెల్లించినావు బళిర!
పూతగుణధుర్య! బమ్మెర పోతనార్య!

సీ॥ నిత్యకృత్యమునెల్ల నెఱవేర్చి ప్రత్యూషం
బున భారతీదేవి పూజఁ దీర్చి
కలగంజియైన అంబలియైన భుజియించి
ములుగఱ్ఱ చేతిలోపల ధరించి
కట్టుమట్టునఁ బండినట్టి యెద్దులఁ ద్రాళ్లఁ
గట్టి మూతులకుఁ జిక్కాలు వెట్టి
కోటలిమెడ్లఁ దోల్కొని పోయి చేనివెం
టను నిల్చి అరకపన్నకము పన్ని
దుక్కులను దున్ని పంటలఁ బెక్కు పండఁ
జేసికొని తగ్గ మనుగడఁ జేసికొన్న
నిన్నువంటి కృషీవలుం డున్నవాఁడె
వినుతసద్గుణసాంద్ర! పోతన కవీంద్ర!

సీ॥ తాటాకుఁ బట్టగాఁ దగు నీ యెడమచేయి
మోటుమేడిని నెట్లు పూనెనయ్య?
పైడిగంటముఁ బట్టఁబడు నీదు కుడిచేయి
ములుగఱ్ఱ నేలాగు మోపెనయ్య?
తడి మడివస్త్రంబు ధరియించు భుజ మహా!
చెలగోల యేమాడ్కి నిలిపెనయ్య?
అరుణాబ్జములఁ బోలనైన నీ చరణముల్
పెళ్లరేగిన దుక్కి వెళ్లునయ్య
రేగటెండకుఁ బయిపయిన్ దోఁగుచుండు
చెమటచిత్తడి నొకచేతఁ జెఱుపుకొనుచు
పరుగుపరుగున నెద్దులఁ దఱుముకొనుచు
ఘనత గంటే బుధేంద్ర! పోతనకవీంద్ర.

సీ॥ చిటుకలు గోరువంకలు కోయిలలుగూడఁ
గిలకిల కలరవంబులఁ జెలంగు
కాలతత్వం బెఱుంగని వల్లికలుగూడ
జలజలఁ బుష్పవర్షములు గురియు
ముద్దువాటినయట్టి మోడుమ్రాఁకులుగూడఁ
జిగిరింతలాగునఁ జిగురు వెట్టు
బొడ్డూడిపోవని పురిటిపాపలుగూడ
వెలయంగ నవ్వుటాటలకు దిగుదు
రది యిది యనంగనేల సర్వాంతరముల
ప్రకృతిజీవంబు గల జీవనికర మెల్ల
పర ముదముఁజెందు నీ భక్తిభావములకు
కవితగుణగణ్య! పోతనకవివరేణ్య!

సీ॥ ప్రకృతిశృంగారంబు పరికించి పరికించి
వసతత్త్వభావంబు తఱిచి తఱిచి
దేశీయభాషలఁ దిలకించి తిలకించి
వేదాంతసారంబు వెదకి వెదకి
కవితారహస్యంబు గాలించి గాలించి
శాస్త్రజాలం బెల్లఁ జదివి చదివి
బహుదేశబుధులతో భాషించి భాషించి
సజ్జనస్నేహంబు సలిపి సలిపి
తలఁప సంస్కృతభాగవతమ్ముఁ దెలుఁగు
రచనఁ గావించియుం బునర్జన్మరహిత
యశుఁడ వై ముక్తికామినీ వశుఁడ వైతి
వినుతకవితానివేశ! పోతన కవీశ!

సీ॥ నవనవోన్మేష పూర్వ మాధురీ భావ
భావకుం దగినట్టి భావపుష్టి
భావపుష్టికిఁ దగ్గ పాండిత్యమును బాండి
తికిఁ దగ్గ సద్రసప్రకరణంబు
రసమునకుం దగ్గ రచనావిధానంబు
రచనకుం దగినట్టి రుచిరశయ్య
శయ్యకుం దగినట్టి చతురలోకోక్తులు
లోకోక్తులకుఁ దగ్గ పాకగరిమ
పాకమునకును దగినట్టి ప్రాస యతులు
ప్రాసయతులకుఁ దగినట్టి పైన గణము
లమరి నీ కవితంబు సద్యశముఁ గాంచె
బుధజనవిధేయ! బమ్మెర పోతరాయ!

సీ॥ చీలమండలదాఁకఁ జీరాడి చెన్నారు
జిలుఁగుఁబంగరుజరీచీరఁ గట్టి
కటికిఱాలనుగూడఁ గరఁగించుగానంబుఁ
జిలికించు వీణియఁ జేతఁ బట్టి
కనుదోయినుండియుం దొనికాడు నశ్రువుల్
చేలాంచలంబునఁ జిందఁ గొట్టి
వదనాంబుజమున వెల్వడు గద్గదస్వర
నినదరోదనము వెన్వెనుకఁ బెట్టి

నన్నుఁ గర్ణాటకుల కమ్మ న్యాయమయ్య
కొడుక! యను వాణిఁ గాంచి నీ నుడిన నుడులు
గుండియలు గాలములుగదా పండితులకు
సత్యగుణధుర్య పోతనామాత్యవర్య!

సీ॥ నవయౌవనాఢ్య యౌ కవితాలతాతన్వి
అల్లారుముద్దులఁ గొల్లలాడి
దరహాసచంద్రికాదరముక్తికామినీ
కేళికాగృహమందుఁ గాలు నిలిపి
మునికుమారులయిండ్లముందుఁ గావలిఁ గాయు
ముక్తికామినితోడ ముచ్చటాంది
ప్రకృతి తత్త్వానంద భాసమానాస్య యౌ
రసవిలాసినికూర్మి రతులఁ దేలి
పండితులలోనఁ గవులలో భక్తులందు
బ్రతికినన్నాళ్లు పేరైన బ్రతుకు బ్రతికి
జన్మకిల సార్థకత్వంబు సలిపినావు
సుభగగుణచంద్ర! పోతనసుకవిచంద్ర!

సీ॥ పోటుమానిసినోటిమాటలోపలఁ గూడ
నాటించితివి మేటినాటిసూక్తి
తోరంపుఁగ్రూరజంతువులలోపలఁగూడ
నతికించినాఁడ వనన్య ప్రేమ
తల తోఁక లేని బొమ్మలచేతనుం గూడ
బలికించితి మరుల్ గొలుపు పలుకు
తొలికాఁపురంపు ముగ్ధలచేతనుం గూడ
నడిపించితివి తత్త్వనాటకంబు
భోగి రాగిగ రాగిని భోగిగాఁగ
తిమ్మి బ్రమ్మిగ బ్రమ్మిని తిమ్మిగాగ
త్రిప్పఁగల వార నీ బుద్ధితేటచేత
వినుతభాషానివేశ! పోతనకవీశ!

సీ॥ సిగపూవులం జుట్టి వగలాండ్రయిండ్లలో
సర్వదా చరియించు జారుఁడైన
కంటఁ గారముఁ గొట్టి యొంటిసొమ్ముల నంటి
పుటుపుటుక్కునఁ ద్రెంచు కుటిలుఁడైన
అలమేఁకల గొఱ్ఱియల గొంతులం బట్టి
పరపరఁ దెగఁగోయు పాపుఁడైన
మేలుకొంపలు దివాలాలు దీయించి దీ
పము లార్పు దుష్కృతభావుఁడైన
గురువులందు యతీశ్వరవరులయందు
అప్రమాణంబు లొనరించు నధముఁడైన
భక్తిమై నీదుపద్యముల్ పాడినంత
పతితుఁ డౌఁగద పోతన్నభక్తవర్య!

సీ॥ గుళ్లలో రాచసావిళ్లలోపలఁ గూడ
సూనృతాలాపమే చూపినావు
పీటిలోన శ్మశానవాటిలోపలఁ గూడ
వైరాగ్యతత్త్వమే వలచి నావు
భక్తిలో విషయేచ్ఛ రక్తిలోపలఁ గూడ
సమరసభావమే చాటినావు
కృతులలో నిజదృగాకృతులలోపలఁ గూడ
ముక్తికామినితోడ మురిసినావు
కలనులో జాగ్రదావస్థ కలను గోన
సత్యమార్గానలోకమే సలిపినావు
నిన్నుఁ బోలిన ధీనరుఁ డున్నవాఁడె
రమ్యగుణభోగి! పోతన రాజయోగి!

సీ॥ మడి దున్నుకొని మనుగడఁ జేసికొన్నట్టి
కవిశిరోరత్న మొక్కండు గలఁడె
లేమిడిం బడినూడఁ గామించి పరులకుం
జెయి సాపఁ బోవని శ్రేష్ఠుఁ డున్నె
సహజపాండిత్యంబు సత్కవిత్వంబును
సాధించినటువంటి సరసుఁ డున్నె
ముఱికిసంసారాన మునిఁగియుండియుఁగూడ
గడియలోఁ గడతేరు ఘనుఁడు గలఁడె
మాయలోకానఁ బుట్టి యుపాయ మెఱిఁగి
చేయవలసిన కార్యముల్ చేసి తుదకు
సర్వవిధముల సార్థకజన్మి వైతె
బుధకవి విరాజ బమ్మెరపోతరాజ!

మితమే—హితము

హైదరాబాదు నరసింహాచార్య గారు.

ఎక్కువ మెక్కునాతనికి
నేమియు సాపడకుండువానికిన్
ఎక్కువ నిద్రబోతునకు
నెల్లపుడున్ గత నిద్రవానికిన్
ఎక్కువ భావ గర్వునకు
నెక్కువచింతల నందువానికిన్
దక్కదు యోగ మభ్యసన
తత్త్వమొహో సమదర్శినీ! గనన్,

కొందఱు శాస్త్రవాదములఁ
గొందఱు దాంభికభావరూపులన్
గొందఱు సంఘుబోత్తృములఁ
గొందఱు దాస్యపు గర్వ మత్తతన్
గొంద ఱసూయ దృష్టులనుఁ
గొందఱు యోగ్య విహీనచిత్తులై
యొందఱొ నిన్నుఁ గానకను
వృష్టికిరారు గదమ్మ త్రిశా!

Stewart
MOTOR TRUCKS



బస్సులు



తమవరకే తాము కొనునట్టి బస్సులును లారీలను ప్రతిదినము ఎంత మోటుపని చేయవలసివచ్చినను చాలకాలము చెడిపోకుండ పని చేయవలయునని యభిలషించు సుస్థిరారోగ్యవంతులకు దృఢగాత్రులకు తగినది స్టీవార్టు బస్సులు, లారీలే.
స్టీవార్టు బండ్లు అసలు ఈస్మాన్ మాగ్నెటో ఫిట్టింగులతో యిప్పుడే దిగుమతి యైనవి
బస్సుల బాడీలు కొనువారి సూచనల చొప్పున యేమాదిరిదైనను యే సైజు అయినను తయారుచేయబడును.
ప్రతిదినము అతిశయించుచున్న మా లావాదారుల అవసరము నిమిత్తము అమితముగు యీ ట్రక్కుల విడిభాగముల సరకు మా కిప్పుడే చేరినది.
జిల్లాలయందు సబుడీలరులు కావలెను.
ఇతర వివరములకు వ్రాయుడు.

రాజగోపాల్ మోటార్ వర్క్సు, మదరాస్.

ది
గౌతమ మెడికల్ హాల్
బెజవాడ
(దక్షిణ ఇండియా)

"కలరా సంజీవి"

కలరా జాడ్యమునకు యిది యొక్కటియే అమోఘమైన మందు.

నేలలకు గిలాబా చేయుదుము, స్యానిటరీ సామగ్రిని పొందుపరతుము
ఏమాదిరి, ఎంత పెద్దది, ఎటువంటిదైనను సరే.

ఇండియాలో సకల ప్రాంతములయందు ప్రభుత్వమువారికిని ఇతరులకును మేము విజయవంతముగ ముగించి యిచ్చిన కంట్రాక్టు పనులే విఖ్యాతికిని అనుభవమునకును దివ్య నిదర్శనములగును. రకరకములగు కావలసినంత పెంకుల స్లాబు, స్యానిటరీ, సామగ్రి, మావద్దనున్న నిపుణులగు పనివారలు, వివాదు నిక్కలి భారతీయావసరములయందు మాకుగల జ్ఞానమువలన, ధర, పనితనము, మున్నగు సర్వ విషయములయందు మీరాకు సంతృప్తిని ఎక్కువ సౌకర్యము నొసంగ గలిగియున్నాము.

ప్లానులు, అంచనాలు, వివరములు ఉచితముగ పంపబడును.

మీకు పంపుదుమా?

రావల్ అండ్ కో.,

(స్థాపితము. 1885)

సానిటరీ ఇంజనీర్లు, గిలాబాకారులు,

8, ఆర్మీనియన్ స్ట్రీటు,

మదరాసు.

టెలిఫోను : 2318

టెలిగ్రాము : రావల్కో

పోస్ట్ బాక్సు : నం

శాఖలు

కాన్పూరు

హైదరాబాదు

కరాచీ

"హిస్ మాస్టర్స్‌వాయిస్" నూతన రికార్డులు, గ్రామోఫోనులు,

(అన్ని భాషలయందును) రికార్డులు,హార్మోనియములు, ఫిడేల్లు, శృతి పెట్టెలు, త్రొక్కుడు బండ్లు, పిల్లల మూడు చక్రముల త్రొక్కుడుబండ్లు, వానిసామగ్రి మున్నగు వానికి ఆర్డరులను పంపుడు.

హచ్చిన్స్ అండ్ కంపెనీ, 185, బ్రాడ్వే, మదరాసు.

HUTCHINS & CO.,
185, Broadway, Madras.
Branch :-42-43, Vepery High Road, Madras.

[illegible]

పండిత మోతీలాల్ నెహ్రూగారు.

పండిత మదనమోహన మాలవ్యగారు.

మహాత్మా గాంధీగారు.

[illegible]

పండిత జవహర్లాల్ నెహ్రూగారు.

[illegible]

బ్రాహ్మణు లబ్రాహ్మణు లబ్రాహ్మణులే బ్రాహ్మణు లయి రానా డీ య
బ్రాహ్మణ బ్రాహ్మణ భేదము బ్రహ్మవిదులెం పాటిచేసిరా సమదర్శీ.

ఎక్కడ తక్కువ లేదా లెక్కడ గలవయ్య పాపు లెక్కడివయ్యా
ఒక్కటె యందరు నా డీ తెక్కడ గదిరె నేడె విధిగతిని సమదర్శీ.

ఒక బ్రాహ్మణులే కా దిక సకలజనులు సకల నీతి సంపన్నులుగా
సకలంకులుగ మనిరి పూర్వకాలమున నీ వెఱుంగవా సమదర్శీ.

చదువులు చెప్పిరి ద్విజాలని చదువదనవు నింద లాడ సరసమె మొదలం
దుద వెరుగనలదె బ్రాహ్మణ పదమున కర్థంబు మరచి బహు సమదర్శీ.

అదిని చదువులు చెప్పగ లేదు ద్విజేతరుల కను టలీకము సుమ్మా
లేదు నిదర్శన ముండిన నేకి చూపమను పంది మిది సమదర్శీ.

పేరున కెకలము లేర్పడి కూరిమితో నెల్లవారు కూడి మెలగు గం
భీరోదార యుగం బది యేరీతిని గపట ముండు నిక సమదర్శీ.

చదివినవారికి సంపద సిద్ధగదు సంపదలు సిద్ధరుకొనువారలకున్
చదువులు సిద్ధదవు సుమి చుక్కుదు లే గెంటికిని జూడవే సమదర్శీ.

ఇవి రెండును గలవారలు భువి నరుదుగ నుండు రిది యిప్పుడె కనవచ్చున్
వివరించి చూడు శూద్ర ప్రముఖుల లక్ష్యార్థ మెఱుకపడు సమదర్శీ.

శూద్రులు చదువగరా వను క్షుద్రాత్మకు లిపుడు గలరు కొందరు వారల్
భద్రాత్మకు లగుదురా లోకద్రోహులు గారె నిజముగా సమదర్శీ.

ఏలా శూద్రులకథ తమ స్త్రీలకు చెప్పుదు రె మాధ్య చిత్ర పిశాచం
బాలీల గీలుబొమ్మల పోలిక నాడించుచుండె బో సమదర్శీ.

అది పగచే గాదు సుమా స్వహిత పుత్రికలమీద చల ముందునె మా
ధ్యద శాఘూర్ణపిశాచము గదియగ మనబొమ్మ సైరిగద సమదర్శీ.

అన్నికులంబులలో మును పున్నారుగదయ్య విద్వదున్నతులు మహా
ధన్యస్నతయుతులగు కవులు కలోన్నతి తనయంత నబ్బెనో సమదర్శీ.

చదువు లొకటె బ్రాహ్మణులవి పదవులు నుద్యోగ భోగ్య భాగ్య పదంబుల్
సదముల సామ్రాజ్యంబులు తదితరులవి కావె తెలియదో సమదర్శీ.

మను వెవ్వరు బ్రాహ్మణుడో మనుస్మృతులు రచించినట్టి మహనీయమతుల్
మనుజుషు లెందరు ద్విజులో గనుపడదే నిజము లేటగా సమదర్శీ.

మన తాతల మార్గంబులు మన తండ్రుల దారి జూచి మన పూర్వీకు లి
ట్లనె మనిగని యనుకొనుటయె ఘనమగు పొరపాటుమాట గద సమదర్శీ.

అప్పటి శూద్రులలో గల యొప్పిద మీనాటి శూద్ర యువకులలోనన్
చొప్పడ దేమీ చెప్పుము చెప్పడి దేమిక కులాలె చెడె సమదర్శీ.

భోగుల నుద్యోగుల సమరాగంబున గౌరవింతురా ప్రజ లెపుడున్
త్యాగులనే పూజింతురు త్యాగు లగుటచేతనె గదా సమదర్శీ.

నడుమంతరముగ వచ్చెను గడుపుం గక్కుర్తి విప్రగణ మంతటిలో
చెడిరొయెన్ బ్రాహ్మణగౌరవ మడుగున బడె భరతభూమి హా సమదర్శీ.

సద్యఃఫలితముకొరకై యుద్యోగములందు గలహ ముదయం బయ్యెన్
విద్యాధిపులకు దొలుత నవిద్యామహిమంబు గంటివే సమదర్శీ.

ఏడనొ నూటికి నొకడున్నాడో లేడో త్యక్త వృత్తి స్వైచ్ఛ్యమనక య
ల్లాడెదునా డొరు లందరు గూడుం గుడ్డల నెఱుగ రో సమదర్శీ.

ఇది చదువుకొన్న మూఢుల కదవలె నున్నది కదన్న జ్ఞానుల మనుదుర్
మది దలచుచు సేవకులై బ్రదుకం దొరకొనుట మేలు బళి సమదర్శీ.

ఎవరో కొందరు బ్రాహ్మణబ్రువు లెవరెవ్వరినో మోసపుచ్చిరని ద్విజ
ప్రవరుల నవమానించుట యవమానించుటలు న్యాయమా సమదర్శీ.

అన్నికులంబులలోపల నున్నారు సుమయ్య కుజను లొండొరులనె పా
లెన్నుకొననేల సంఘము నన్నియెడల దిద్దుకొనగ నగు సమదర్శీ.

పసలేని వేషధారుల పసగలిగిన సాధ్య మోహపావకులను సొం
పెసలారగ మసలారిచి పసిగా సంఘమును దిద్ద జను సమదర్శీ.

అకటా బ్రాహ్మణికం బన వికటంబున వెగటుగాగ వేళాకోళ
ప్రకటనముగ మారిన నీ కకవిక పెంచినవి పత్రికలె సమదర్శీ.

అందరు బ్రాహ్మణపదమును బొందగ యోగ్యులటుగాన భూమీసురులన్
నిందించుట తము దామే నిందించుకొను టిది చెల్లునే సమదర్శీ.

కనిపీర నోరుల దిట్టుట పసయగునే తిరుకులంబు బాగుపరచి పెం
పొనగింప జూడవలయును పొసగింపవలెన్ స్వతంత్రమును సమదర్శీ.

విప్రాదులలో సంస్కారక్రియలను నొక్కకడకు రావింపుము భా
వప్రకటన గావింపుము సుప్రీతిగ నొప్పుకొంద్రు సుమి సమదర్శీ.

ఇప్పటి బ్రాహ్మణులందే చొప్పడియున్నారు చిత్తశుద్ధిగ సంఘం
బొప్పిదముగ దిద్దుకొనగ దప్పక ఫలియించు మనమతము సమదర్శీ.

అందరును దొంగ లనుకొన్నం దేవుడె దొంగయగును నమ్మనివాడ సొ
మ్ము సమ్మగు ననుసామెత విందువుగద భావ మెఱుగవే సమదర్శీ.

పూర్వాచారపరాయణు లొవ్వరు మనమాట వారి నొప్పించుట కా
ర్యర్వదు చాలదు కాల మపూర్వగతిక మార్పు సత్యమును సమదర్శీ.

ఏమీ సాధింపగలము లేదో చూతము ఫలంబులే లేవయ్యా
యీ వితర్కము బాల్పి దేవునిమీదను భారమిడి పూనుమీ సమదర్శీ.

అగుచయ్యా యావేశము తగుచయ్యా జాతి కుల మతద్వేషాగ్నుల్
రగులుకొని దేశమంతయు పగులబడెదు నయ్యో యాప్పదగు సమదర్శీ.

కంగారుపడిన గార్యము భంగమగుగా వేగపడిన ఫలితార్థంబుగా
ముందాల పన్నినట్లగు వెంగలివా నీ వెఱుంగవే సమదర్శీ.

తాలిమి విడువక మనమును మాలిమితో కృషిచేయుచున్న మన కనుకూలం
బౌ లేదు నిరాశ కతము తాలిమి మేలిమి యగుగా గదా సమదర్శీ.

తమలోగల సాంఘికభేదములు నిమిత్తములుగాగ దమ శత్రులతో
సముడై దేశక్షేమము తమక్షేమము మఱవ మంచిదా సమదర్శీ.

పాలకవని ద్రవ్యమెదగా హాలాహల ముద్భవించినట్టుల వైష
మ్య ముదయించె స్వరాజ్యాంభోకసమున నీచు టొప్పదో సమదర్శీ.

రతనాలు కొందరికి సతులిత లాభము లొదవు కొందరికి స్వాతంత్ర్య
ప్రతము విపదగను తీవ్రపు యతనా లొనరింపదగు సుమా సమదర్శీ.

ఓడ కపాయము వచ్చిన నోడను గలవార లందఱో మగవలదా
ఓడక దేశం బనుపే రోడ కపాయ మిది చూడు మో సమదర్శీ.

చక్కగ వినుమా సంఘపు హక్కునకై పోరవలయు నన్నలతో నా
చక్కని చక్కని రాజ్యపు హక్కుకు దొరతనము నెదుర నగు సమదర్శీ.

మనకు స్వరాజ్యం బబ్బక మనలో గల కక్ష లెల్ల మానవు సుమ్మా
కనుమా నీని రహస్యము మన రాజోద్యమము బూనుమా సమదర్శీ.

మనసంఘ స్వాతంత్ర్యము గొన మనలో మనము చూచుకొందము స్వేచ్ఛన్
గొనవలె ముందుగ రాజ్యంబున మనమందరము నొక్కుమొగి సమదర్శీ.

నెను కడుగడవలసిన బ్రాహ్మణులే ముదుకొనగ నుండు మార్కొనదగు మీ
రనుమానింపగవలసినపని యేమో విందు చెప్పవా సమదర్శీ.

మనకు స్వరాజ్యము వచ్చిన ననుభవ మబ్రాహ్మణులదె యగు నధికం బా
జనసంఖ్య మీది కనుకను వెనుకంజను వేయజనునె విను సమదర్శీ.

రాజులు కొట్లాడినయెడ పరరాజుల పాల్పేని యెల్లరాజ్యము మన మీ
రొజను బోరాడినచో నీ జగమున మనికి దక్కునే సమదర్శీ.

మనలో బ్రాహ్మణులన్నన్ గదిసిన భయమే గదన్న ఘనకారణ మీ
కద లక్కాగెద కథవలె మదిమది నచ్చెరువు నిడుసుమా సమదర్శీ.

ఎందరు గలరో బ్రాహ్మణు లందరు నబ్రాహ్మణులెగదా యిక మీ కీ
కొందల మేల స్వరాజ్యమునందు బలము మీది యగు గదా సమదర్శీ.

శీలమునే సంపదగా తాలిమినే వ్రతముగాగ దలపోసెడు స
త్యాలాపియె ధర్మ ప్రతిపాలన కర్హుండు వింటివా సమదర్శీ.

బోధనకు గల భారము వేధ కయిన లేదు నమ్మి విధిని సరిగ నా
రాధన చేయవలెగా జామి సాధక బాధకము లరసి సఖ సమదర్శీ.

అందరివలెనే మనమును బొందదగదరాదు దేశదుర్గతి దప్పిం
ప నెరవు లరయవలె స్వచ్ఛందత శాంతమునకే పొసగు సమదర్శీ.

దేశాభిమాని యనగా దేశమె దేవుం డటంచు స్థిరతరభక్తిన్
దేశారాధన చేసెడు ధీశాలికి చెల్లు నిజ మిదే సమదర్శీ.

తన మాతృదాస్యము విమోచనమగుటకు దనకు గలుగు సర్వస్వము వ
ప్పన మొనరింపకయున్నన్ దన కంతశ్శుద్ధిగలుగునా సమదర్శీ.

నాజన్మభూమిసేవకె నే జన్మించితిని దీని నిత్యశుభముకై
నాజీవన మ్మొసగుట సాజం బని తలచి మెలగుజను సమదర్శీ.

దేశాభ్యుదయము తప్పక యాశించెదమేని కవితకాకలకొరకై
యాశింపబోక సర్వక్లేశములకు సిద్ధపడవలెన్ సమదర్శీ.

సిద్ధాంతబద్ధుడు గావలె కక్షల జోరసనను దేశకల్యాణంపుం
పక్షము బూనెద నను చను సత్పురుడై విలయవలయు సుమ సమదర్శీ.

కొందరు బిరుదులకోసము కొందరు పొగడికలకొరకు గొప్పతనముకై
కొందరు నటియింతురు వా రందరు దేశాభిమానులా సమదర్శీ.

నటుల చందంబున నప్పటికప్పటికి తగు వేషభాషల నటనల్
ఘటియించు కపటులందరు నెటులగుదురో దేశభక్తులిహి సమదర్శీ.

దేశాభిమానమును ధనకోశము నింపించుకొనెడు సుగుణ క్రకమున్
గా కొచ్య మనక చేసెడు నాశకులను దేశభక్తులా సమదర్శీ.

ఎవరైనను మనలను మీ రెవరని ప్రశ్నింతురేని నేమందుము మే
మువిదేశుల మందుమ యీ యవనికె బానిసల మందుమా సమదర్శీ.

మనరత్నగర్భ యేరూపున నున్నదో చూడు మన్నపూర్ణయట యహో
మన జన్మభూమి యేభంగిని భంగ మొందెనో కనెదు సమదర్శీ.

మనతల్లి దీనతను మీమనసు కరుగదాయె నెంతమాత్రము నకటా
మనపాలిటి భగవంతుడు కనికరమే చూపడాయె గద సమదర్శీ.

మనతల్లి మాటలుంచుము మన కభిమానంబువలదె మానము గలచే
కనుఖగ మృగ కీటకముల కొనరిన స్వేచ్ఛ మన కున్నదో సమదర్శీ.

మనకు స్వరాజ్యము లేదిపు డనపూర్త్యముకైన విప్లవపదంబులు లే
రనుకూలపు సంస్కారములను జేయ సమర్థు లిక గలరె సమదర్శీ.

మన సంప్రదాయములును మన మతపద్ధతికి దగినమార్గంబుననే
మనసంఘము దిద్దగవలె నని స్వరాజ్యం బగత్యమగు సమదర్శీ.

గుండియపై జెయివైచి పగుండి విమర్శించుకొను నరుల కిదె తోచున్
ఖండితముగ జెప్పెద నెట్లుండునొ నీవైన జూడు మో సమదర్శీ.

స్వాతంత్ర్యము వలదనునే భూతలమున నెవ్వడైన బుద్ధిగలుగు వా
డేతత్స్వరాజ్యసాధన రీతుల భేదములె గద సరిగ సమదర్శీ.

ఈపాటి భావభేదము నైపుణిలేనట్టివారు స్వాతంత్ర్యం బే
రూపున సాధింపగలరో యేపగిది సుఖింతు రయ్యయో సమదర్శీ.

విలువగల కాల మంత కలహంబులతోడ నిట్లు గడపితిమేనిన్
ఫలియించునె సువాంఛలు తలపున దలపోయవలవదా సమదర్శీ.

ఎందునను పోరు నష్టము పొందదే లాభ మను సామ్యమును వినమో యీ
సందియము లేల యేకత నొందిన ఫలసిద్ధి నొందమో సమదర్శీ.

అందరము యత్నించిన నందముగా కార్యసిద్ధి యగు త్వరగా నా
నంద మగు గాన మన స్వచ్ఛందత కందరము గడగ జను సమదర్శీ.

అందరు దేవుని బిడ్డలె యందరు సమభాగులే మహాసౌఖ్యంబుల్
పొందగ నానందింపగ నందరును సమానులే సుమా సమదర్శీ.

అందరని చదువరులగా నందరనిన్ బ్రాహ్మణులుగ నతిశ్రమ చే
యం దలకొనదగు నందరు నిందింపగగూడ దెవరినిన్ సమదర్శీ.

ఈవిధి యంతయు జ్ఞప్తికి దేవలయును సుమ్మి నేను ద్విజకులమునకున్
నీవిధి సుమ్మిని శాంతము నీవు విడువు వేంచెదు సుమీ సమదర్శీ.

సిరిజూచియు సధ కాంచము రవిజూచియు తనదు ప్రస్తుత బలోద్ధతి దా
నరిజూచియు బలులు కా సరిగా రా దెన్న డిది నిజము సమదర్శీ.

కలకాలంబును తనువులె నిలువవు సంపద లవేమి నిత్యములయ్యా
జలబుద్బుదచంచలములు కలకాలము మాట నిలుచుగద సమదర్శీ.

భారతభువి బుట్టినారము సరిజన్మము నెత్తినారము నరులవలెనే
చరియించుచు మన్ననము సరసమె శౌర్యంబొ సాహసమొ సమదర్శీ.

సంపాదించుట శ్రమమా సంపద కక్కుర్తిపడుల సరగున వచ్చున్
సంపాదింపగరానిది సంపాదింపదగినది యశమె సమదర్శీ.

ఈనీతులు నీ వెఱుగవె వీనిని దేశజులకెల్ల వివరింపుము మా
న్యానన్ నడిపింపుము సమ్మానితయశుడై చెలంగుమా సమదర్శీ.

శ్రీజగన్నాథ్యులు తలపను లజపతిరాయలును చిత్తరంజనుడు నా
నుజనులవలె మనవలదా గజవైరులు బ్రతికినట్టుగా సమదర్శీ.

ప్రణయతత్త్వము

అష్టావధాని, వడ్డాది సీతారామాంజనేయులుగారు, కవితాసమితి.

మ॥ సెలయేటుల్ నదిం జేరు, వాహిను లొగిన్ జేపట్టు వారాశిం గ
మ్రలసద్దివ్యసమీరణం బొలయు సారస్యైక్య మాధుర్యతా
కలిమిన్, విశ్వనియంతృరీతి జగతి నేకాకిత్వమే లేదు, పొం
దలరున్, గావున నిన్నుం జేరుటకు నేలా నాకు శంకింపంగన్?

సీ॥ పరికింపుమా! వియద్భాగంబుం జుంబించు
ప్రాంచదుత్తుంగ పర్వతచయంబు
అవె తరంగంబు లన్యోన్యసంశ్లేషాను
మోద పయోరాశిం బొదలుచుండు
జంటపూవులు పరస్పర మనుజాతుల
క్రియ నుండుం దమి సేవగింపు లేక
తులకించు వేయిచేతుల నంశుమంతుం డీ
యవనిం బరిరంభ మావరించు

గీ॥ చంద్రికావళి ముద్దాడు సలిలరాశి
నిన్నిముద్దుల మురువు లవన్ని యెన్న
నేమి కొఱయగు? నిప్పు డింపెసగ మొసంగ
హర్షమున నీవు నన్ను ముద్దాడవేని?

"షెల్లీ"

ప్రబోధము

చిరుమామిళ్ల విజయపార్థసారథిగారు.

ప్రొద్దుపొడిచెను కాలచక్రము
పోవుచున్నది పర్వులెత్తుచు
మేలుకొనుమీ ఆంధ్రపుత్త్రిక
మేలుకొనవయ్యా

వేయికరములు సాచి ప్రాగ్దిశ
వెల్గుచున్నా డరుణకిరణుడు
పేరుపేరున ఎల్లవారిని
పిల్చుచున్నాడు.

శుకపికాదులు చిగురుటాకుల
సుస్వరంబుల పాడుచున్నవి
తొల్లి నిద్రితయుగము ; దిక్కుల
మేలుకొల్పంగన్.

ఆంధ్రదేశపు భాగ్యగరిమము
ఆంధ్రవ్యక్తిత్వంపు పోడిమి
విజయనగరము రాజ్మహేంద్రము
వెల్లడించెనుగా.

పల్నాడు బొబ్బిలి రణములందున
ప్రథితవీర్యుల సాహసోన్నతి
చలములేని స్వరాజ్యవ్రతమును
చాటు వేనోళ్లన్.

రాచపుత్త్రిల క్షాత్రతేజము
వెలమబిడ్డల కీర్తిపుంజము
కమ్మవీరుల గడ్డుమగటిమి
రెడ్డిరాజుల దొడ్డవిజయము
దేశభక్తిని కార్యదీక్షను
తెల్ల మొనరుచుగా!

మంత్రిమణులగు తిమ్మరుసు, ఉ
న్నాదవేష యుగంధరులు మం
త్రాంగవేత్తలు శూరులంబలె
ధన్యమానవు లెరొకో.

తీతాగద పాన్గంటి ప్రభుడను
రాజ్యతంత్ర ప్రవీణుడై
తీర్చిదిద్దెను రాజ్యపద్ధతి
తెన్న నారయమీ.

ఆంధ్రవీరాంగనల ధైర్యము
ఆంధ్రవిదుషీమణుల చతురత
తెల్గు గరితల చారుచరితను
తేటపరచెడిని.

రాణి రుద్రమదేవి నాయకు
రాలు మొదలగు వీరవనితల
బుద్ధికుశలత యుద్ధనైపుణి
పొగడదగినవె యౌను?

ఉల్లమలరగ రచన సల్పిన
మొల్ల గంగాదేవి వేంకమ
మోహనాంగుల మధురకైతలు
మేలుబంతులు నేటికిన్.

కవికుమారులు ప్రణయమధురవు
కావ్యగీతా లల్లుకొంటూ
పదము పదముకు తేనెవాకగ
పాట పాడేరు.

అనుకరిస్తూ వారితోవవలె
అందచందాల్ దిద్దుకొంటూ
వారిసృష్టులు, వాటిమూర్తులు
ప్రణుతిసేయుము సోదరా!

యుగయుగాంతమునుండి పావను
లగుచు వెలసిన ఋషివరేణ్యులు
అధ్యాత్మచింతను పాదుకొల్పిరి
ఆర్యహృదయములన్.

వర్ణవ్యవస్థను నిర్ణయించుట
వృత్తిసాంకేతికము కంచును
వేదకాలమునాడె యోగులు
విప్పి చెప్పారు.

అజ్ఞానమే శూద్రత్వ మని
ప్రజ్ఞానమే బ్రహ్మమటంచును
శ్రుతులె ఘోషిల అగ్రజన్మను
శుష్కదాంభిక మేలొకో.

పంచముం డని భేద మేలా
అంటరాదని వాద మేలా
సర్వగతుకు దృష్టిలో జగ
త్సృష్టియంత సమానమే.

అన్నమో శ్రీరామచంద్రా!
అనుచు పొగిలెడి దీనజనములు
ఆర్తిపరులై చేయుసొదలను
ఆలకించుట మేలుగా

రాజయోగుల నీతిసారము
కవుల నుడికారంపు సొంపులు
పుణ్యసాధ్వుల పూతచరితము
సచివశ్రేష్ఠుల చిత్రచర్యలు
వీరపురుషుల శౌర్యకథలును
రేయిపవలును శ్రావ్యరీతిగ
గౌతమీ కృష్ణా స్రవంతులు
కీర్తిచేసెడిని.

సంప్రదాయపు తీరు లెన్నుచు
సాటిదేశాల్ జాడ లరయుచు
నాటి మన భాగ్యోదయమునకు
నడుము గట్టవలెన్.

జాగుసేయక నిద్రపోవక
జగతి గల యున్నాళ్లు ఆంధ్ర
ప్రజలతేజము చేవ నిలువగ
పాటుపడుమోయీ

పాశ్చాత్య స్త్రీలు

బ్యారిస్టరు లింగం వీరభద్రయ్యచౌదరిగారు బి. ఏ., ఆక్సుఫర్డు.

మనవారికి పాశ్చాత్య స్త్రీలగురించి చాల దురభిప్రాయము లున్నవి. పశ్చిమదేశములందలి స్త్రీలు మిక్కిలి అవినీతిపరురాండ్రని, భోగపరాయణలని, దురహంకారలని, మొత్తముమీద భార్యలుగా నుండదగినవారు కారని మనవారి యభిప్రాయము. ఎవరైన పాశ్చాత్య స్త్రీలవిషయమై యెత్తిన మనము మొదట ననునది వారు వ్యభిచారిణులని. తరువాత భర్తను, ఇతరులను లక్ష్యపెట్టరు, ఇల్లు వాకిలి బట్టించుకొనరు, పిల్లలను పోషింపరు, గాలితనముగా తిరుగుదురు, దేవుడుగాని దయ్యముగాని వారికి లేదు, నద్గుణములు, కోతిమూకలు మొదలైనవి ఏకరువు పెట్టుదుము. ఈ దూషణలు పాశ్చాత్య స్త్రీలెంతమాత్రము సత్యలుగారు. వారిని మనము సరిగా నెరుగకపోవుటచేతను, వారి సంఘపద్ధతులు మనకర్థము గాకపోవుటచేతను, మన యాచారములకును వారి యాచారములకును, మన కట్టుబొట్లకును వారి కట్టుబొట్లకును భేద ముండుటచేతను, మనము యథార్థమును గ్రహింపక నాయంతట్లు దురభిప్రాయము గలవారమై యున్నాము. అట్టిదురభిప్రాయముల కాధార మెంతమాత్రము లేదని చూపి, పశ్చిమదేశ స్త్రీల సఖ్యముజేసికొనుట కవకాశము గల్పించుటకే వ్యాస ముద్దేశింపబడినది.

శ్వేత స్త్రీలవిషయమున మనము పడు మొదటి దురభిప్రాయము వారి జాతికి జాతియంతయు వ్యభిచారిణులని, భార్యలు వ్యభిచరించుచున్న భర్తలూరక యుందురా యన్న శ్వేతజాతులలో వ్యభిచారము తప్పుగాదట యందుము. "ఇది నాది, నాహక్కు, నాభుక్తము" అను భావము మానవస్వభావమున నున్నది. అన్ని యుగములందును స్త్రీ పురుషుని హక్కుభుక్తములలో మిక్కిలి యుత్కృష్టమైనది. స్త్రీలకు పురుషుడు ధనధాన్యములనేగాక మాన ప్రాణములగూడ నర్పించును. ఆమె నెన్నడితరుల కొప్పగించుట కియ్యకొనడు. అట్లుచేయుట స్వభావవిరుద్ధము. జ్ఞానసంపాదనచేసి సకలజీవుల లోబరచుకొని రాజ్యముజేయుచున్న మానవునివిషయ మటుంచుడు. జంతుజాలముల గమనించుడు. "మొదవుకడ నున్న వృషభము" ఇంకొక వృషభమును సహించునా? కోతుల తండమున నాయకుడుగా నున్న మగకోతి, యితరమందనుండిగాని, యింకొకవిధముగాగాని యింకొక కోతి వచ్చి తన యాడకోతులలో గలియ నుంకించి ప్రాణముండువరకు పోరాడదా? చివరకు తనమందను బుట్టిన మగకోతినిగూడ నది పెద్దదైన వెంటనే తన స్త్రీల నెక్కడ దపహరించునో యనుభయముచే మందనుండి దానిని తరిమివేయును. అట్టి కామ క్రోధ మద మాత్సర్యములకు లోనైన మానవుడు, తన ప్రాణముకంటె నెక్కుడైన తన స్త్రీని నితరుల కర్పించునని గాని, ఇతరపురుషులతో నామె వ్యభిచరించుచున్న జూచి చూడ కుండునని గాని తలంచుట మిక్కిలి వెఱ్ఱితనము.

భర్త కిష్టములేకపోయిన నాగునా! అతనికి తెలియకుండ చాటుమాటున వ్యభిచరింతురు. జాతియంతయు గాకపోయినను ముప్పాతిక మూడు భాగము లైనను తప్పక వ్యభిచరింతురని మనవారు వాదింతురు. వ్యభిచరించుటకు గల కారణ మేమిటి అని మనము విచారించవలసియున్నది. నాంద్ర స్వభావసిద్ధమని చెప్పి సంతోషించుట పొరపాటు. స్వభావసిద్ధముగా వ్యభిచరించు స్త్రీలు ప్రతిజాతి యందును గలరు. అట్టివారి సంఖ్య బహుస్వల్పము. వారివిషయము మన కిప్పట అప్రస్తుతము. మనమిప్పుడు చర్చించుచున్న విషయము పాశ్చాత్య స్త్రీజాతియంతయు వ్యభిచరించు స్వభావముగలదియా యని. దొంగతనముచేయుటగాని, అసత్యమాడుటగాని, హత్య లొనరించుటగాని ఒక జాతికంతయు స్వభావసిద్ధము కాదో అట్లె వ్యభిచారము జేయుటకూడ నే జాతికి స్వభావసిద్ధము కాదు. చిన్నచిన్న గుంపులు తెగలు తప్ప, ఏజాతియు నొక చెడు కార్యమును జాతీయపద్ధతిగా నవలంబించదు. అట్లవలంబించిన నది నాగరికత గలజాతిగాక పశుప్రాయదశలో నున్నగుంపగును. పశ్చిమదేశములలో వివాహపద్ధతి చాలవరకు స్వయంవర మని చూతకులకు తెలిసియుండవచ్చును. స్వయంవర మనిన దన కిష్టము లేనివానిని, పరపురుషులతో రమించుట కొక తెరగా నుండువానిని వివాహమాడుట గాదని బుద్ధిమంతు లూహించుకొనకపోరు. పశ్చిమదేశములలోని యాధునిక స్వయంవరములు ప్రాచీనకాలమునందు జరిగియుండిన కొన్ని స్వయంవరములకంటె జాల నుత్తమమైనవి. ప్రాచీన ఆర్యావర్తమునందు కొన్ని స్వయంవరములు పురుషునియందు స్త్రీకి గల్గిన ఆకర్షణ, అనురాగము, ప్రేమలవలన జరిగినవి కావు. ఏ ధనుస్సో, ఏమత్స్యయంత్రమో, అప్పటికాలపు స్వయంవరములలో గొన్నిటికైనను గారణములు. తండ్రి యొక పరీక్ష పెట్టెడివాడు. ఆ పరీక్ష గెలిచినవాడు కన్యను గైకొనెడివాడు. ఒకరికంటె నెక్కువా పరీక్షల నుత్తీర్ణులగుటకు శక్తి గల్గినవారుండిన, దెబ్బలాటలు జరిగి తీరెడివి. పరీక్ష లేని స్వయంవరములలోగూడ కన్య నాశించి విఫలమనోరథులైన యుద్ధకులు, వరించబడినవానిపై కయ్యమునకు గాలుదువ్వెడివారు. అంతియేగాక కన్యనుగూడ బలవంతముగ నెత్తుకొనిపోయెడివారు. మొత్తముమీద పోరు లేకుండ నా కాలములో స్వయంవరములు జరిగెడివి కావు. వరించునది కన్యగాక, పరీక్షను గెలిచిన సాధనము. అట్టి స్వయంవరములకంటె ఆధునిక కాలముల పాశ్చాత్యదేశములందు జరుగుచున్న స్వయంవరములు చాల మెరుగైనవి. ఆ దేశములలో దన కిష్టములేని పురుషుని స్త్రీ చేపట్ట నక్కరలేదు. తన ప్రణయమునకు గురికానియువతిని పురుషుడు గ్రహించ నక్కరలేదు. పరస్పరాకర్షణానురాగములు; ఉభయుల అభిరుచులు, ఆశలు, ఉద్దేశ్యము లొకటియగుట, ఇవి వారి స్వయంవరకారణములు, దాని పునాదులు. కాబట్టి తన వరునియందు శ్రేయసి విముఖురాలై పరపురుషులతో గలియుటసంభవము. తాను ప్రేమించి తన బుద్ధిపూర్వకముగా వరించినప్పుడు తన పురుషునికి ద్రోహముగ బరపురుషులతో వ్యభిచరించు భార్యలు జాల తక్కువగా నుందురు. స్వయంవరవివాహములలో భర్తృద్రోహము, వివాహకాలమందు జేయు ప్రమాణములను భంగపరచుట చాల తక్కువ.

అట్లని పాశ్చాత్యదేశములలో వ్యభిచారమే లేదని చెప్పను. ప్రతిజాతులలోను వ్యభిచారమున్నది. అది మానవదౌర్బల్యము. దానినుండి పూర్తిగ దప్పించుకొనుటకు మానవజాతికి శక్తిలేదు. కాని నిజమున కాదేశములందు అంతరతనము మనదేశములందుకంటె నెక్కుడని చెప్పుటకు వీలులేదు. పశ్చిమదేశీయుల సాంఘిక ధర్మములు, ఆచారములు వేరు. స్త్రీ పురుషులు కలిసి మెలసి తిరుగుదురు. వివాహిత స్త్రీ యితర పురుషునితో షికారుకు వెళ్లుట, కలిసిమెలగుట తప్పుకాదు. కాన నొక స్త్రీ యొకనితో నున్నప్పుడు మామూలుగా జను లామెను చూచుట గల్గును. ఆమె యొకవేళ వ్యభిచరించిన నావిషయము తెలియుట కవకాశమున్నది. ఫలానా పురుషునితో ఫలానా విధముగా ఫలానా స్త్రీ ఫలానాయప్పుడు నెడుగా వర్తించినదని వివరములు తెలియుటకు వీలున్నవి. మనదేశములోనో మనము రహస్యముగ, చాటుమాటున, గుట్టలసందున, జొన్నచేలలో, డొంకల మధ్యను, ఊరిబైట పొదలమాటున, పశువుల చావడిలో, వాములకొట్లలో, ఇక్కడక్కడనననేల వీలున్నచోట్లనెల్ల చీకటిరాత్రులందు, జనసంచారము లేనిసమయములందు నీచముగ వ్యభిచరింతురు. రాత్రులలో స్త్రీలు బహిఃప్రదేశములకు వెళ్లినప్పుడు రాక్షసకృత్యముగా బలవంతముగా వారిని చెఱచు పురుషులున్నారు, తలచుకొనిన ఘోరము. ఒళ్లు జలదరించును. శుభ్రము లేదు, శుచిలేదు, ఇష్టములేదు, కష్టములేదు, వట్టి పశుకృత్యము. నీచము. అట్టి నడవడి వర్ణించుటకు మాటలు లేవు. పాశ్చాత్య స్త్రీపురుషులు వ్యభిచరించదలచుకొనిన, కటికినేల మీటుననుగాని, కాలకృత్యములు తీర్చుకొను బహిఃప్రదేశమునందుగాని లోబడరు. అనుకూలమైన తమయిండ్లయందు, భోగముల కాకరములగు హోటలులందు, అంతకు దప్పిపచ్చినగాని, కామోద్రేకముచే విచక్షణజ్ఞానహీనులైన సందర్భములందుగాని, చిట్టచివరకు రమ్యోద్యానములందైనను, ప్రకృతిసౌందర్యముచే గాంభీర్యమున వనములందైనను, కన్నులపండువుజేయు విశాలమైన పచ్చికబయళ్లందైనను, అనగా సౌఖ్యకరమైన రమణీయప్రదేశములందు, కోర్కెలు సంతృప్తినొందునట్లు, శరీరము లానందమయముగునట్లు సంగమింతురు. వ్యభిచారము చాల తప్పేగాని శృంగారముగను, రమ్యముగను, సౌఖ్యకరముగను, ఆనందమయముగను వ్యభిచరించుటలో గొంత యర్థమున్నది. మానవుడు స్త్రీపురుష సంయోగమువలన గలుగు నత్యధికానందము వాంఛించుట సహజము. సుమార్గమున దానిని సంపాదించుటుత్కృష్టము. అట్లు దొరకకపోవుటచే సుమార్గమున దానిని సంపాదించిన మానవునకు గల సహజలోపములలో నొకదానిని గ్రహించి యతనిని కొంతవ కొంతకైన క్షమించవచ్చును. కాని దయ్యములవలె పైబడి బహిఃప్రదేశములలో నెత్తుకొనిపోవుట, రాక్షసులవలె బలాత్కరించుట, గాడిదలవలె కటికినేలపై బొరలుచుంట, దు

మురికిలో పొలలాడుట మానవస్వభావము నతినీచదశకు తీసికొనివచ్చుట. విద్య లేకపోవుటచేతను, స్వాతంత్ర్యము తెలియకపోవుటచేతను, మనస్త్రీలు ఇతరుల యొక్క భీతహృదయులై యుందురు. ఎదిరించి తృణీకరించుట, ఆత్మరక్షణము చేసికొనుట, సాహసము, మనోధైర్యము కలిగియుండుట మన యువతులకు తక్కువ. ఎల్లప్పుడు, శుద్ధాంతములనుండి యితరపురుషులతో కలసి మెలగకపోవుటచేత పురుషులు తమనుచేరిన నొకవిధమైన భయమునకు లోనౌదురు. విద్యావిహీనత, శుద్ధాంతములు, అజ్ఞానమును పెంపొందించి వారికి మనోదౌర్బల్యమును కలుగజేసినవి. అందువలన మనస్త్రీలలో చాలమంది, పురుషుడు వచ్చి బలాత్కరించిన నెదిరించక లోబడిపోవుదురు. భర్తను ప్రేమించి పాతివ్రత్యమును ప్రధానముగా నెంచుకొనువారెట్లు లోబడక ప్రాణములనైన నాశవదలుకొందురని నాకు తెలియును. కాని జనసామాన్యమున భయములోగూడిన యిటువంటి మనోదుర్బలత్వముండుట నిజము. పురుషు డెట్టివాడైనసరే, దుర్మార్గుడైనను, నిరూపియైనను, తన నతడు బలాత్కరించిన వ్యభిచారముచేయుటకు జంకని స్త్రీ, ఆ ప్రత్యేక వ్యక్తితో సంగమము, తన కెంతమాత్ర మిష్టము లేకపోయినను, ఎదిరించి పోరాడక తన శరీరము నిచ్చివేయును. ఇచ్చివేయుట గా దతడు తీసికొనుచున్న ప్రతిఘటించు మనోధైర్యము లేక యూరకయుండును. ఈవిధముగ పాశ్చాత్యదేశములందు జరుగ దనే చెప్పవచ్చును. ఇదివర కెట్లున్నను, యుద్ధానంతరమునుండియైనను దప్పక స్త్రీ తన కిష్టముగానిది, తాను స్వయముగా నొప్పుకొననిది పురుషునితో సంగమమును జెడమీయదు. ఆమె కిష్టములేనిది పురుషుడొంటిమీదకూడ జేయివేయలేడు. అట్లు జేసిన గట్టిచెంపపెట్టొకటి బహుమతినొందగలడు. పాశ్చాత్యస్త్రీలు తరతరములనుండి వచ్చినసాంఘికస్వాతంత్ర్యమువలన మనోనిబ్బరము, ధైర్యము కలిగియుందురు. మనకోర్కెలు, వాంఛలు పరిమితమైన హద్దులలో నెల్లప్పుడు స్తిమితముగ బంధింపబడియుండవు. ఒక్కొక్కప్పు డవికొంచెముగానైన చెదరుచుండును. తరేకస్థితిలో నొకరి నొకరు కర్షణములకుబడి కించిత్ చలనమైన లేకుండ ప్రేమించుకొను స్త్రీ పురుషు లరుదు. మానవస్వభావమునకొక్కటైనగొంచెము వాంఛ స్త్రీకిపరపురుషునిమీదపోవచ్చును. కొంత సరసములాడవచ్చును. అతనియెడ నామె సరసవాక్కులు, చిరునగవులు, శృంగారచేష్టలు నెట్లువిరియ జేయవచ్చును. కాని తాను నిజముగావరించనిది, మోహముగలిగియుండనిది, పరపురుషునితో శ్వేత స్త్రీ సంయోగమున కొప్పుకొనదు. ఈవిషయమున నింకొకటి చెప్పవలసియున్నది. పాశ్చాత్యదేశములలో స్త్రీ పురుషులు కలసిమెలసితిరిగినను వారివారిగృహములలో ఏకాంతము న్నది. ఒకరియింటికి మఱియొకరు నిజమైనపనిలేనిది వెళ్లరు. కబుర్లు చెప్పుటకు, కాలముగడపుటకు, ఏమియు పనిలేదు. కాబట్టి యూరక నేవచ్చితిని చెప్పుటకవకాశములేదు. మనదేశములో కొన్ని సామాన్యగృహములందు మనుగలేదు. ఇరుగు పొరుగువారువచ్చి చేరుదురు. నిష్కారణనియో మంచినీళ్లకనియో వంకపెట్టుకొనిలోపలికి వెళ్లి పట్టపగలే యింటి స్త్రీలతో వ్యభిచరించువారు గలరు. అట్టిది పశ్చిమదేశములలో జరుగదు.

మన యిండ్లలో, మన గ్రామములలో, మన పట్టణములలో, జరుగు అంతఃపతనము మట్టమధ్యాహ్నపు వెన్నెటగ్గిలో మాడిపోవును. రాత్రులందలి కటికచీకటిలో కలసిపోవును. పైకి రాదు. చెరువుగట్లమీదను, చెట్లక్రిందను యువకులు, ఒక్కొక్కప్పుడు పెద్దవయస్సుగలవారు గుసగుసలు పోవచ్చును. ముసిముసినగవులు నవ్వవచ్చును. సాద్గాలోకనములు చేసికొనవచ్చును. అంతియే. అంతకు పైకిరాదు. పాశ్చాత్యదేశములం దట్లనో ఎక్క. దేవ్యభిచారము జరిగినను పైటికి వచ్చును. అనుమానపడిన భర్త గూఢచారులను పెట్టి అంతులు తీయును. వివాహవిచ్ఛేద కర్మకాండ కోర్టుద్వారా జరిగి ప్రజలకు తెలిసిపోవును. పత్రికలు దేశమంతయు నీ పాపసమాచారములతో నింపివేయును. ఈ విధముగ అంతయు బట్టబైలగుటచే నాదేశములలో వ్యభిచారము హెచ్చని మనకు సామాన్యముగా దోచును.

శ్వేతజాతులగూర్చి మనకు మఱొక విపరీతాభిప్రాయ మున్నది. అదేమన, దేశములందు స్త్రీలు వివాహోత్సవమే తమ కన్యాత్వము పోగొట్టుకొందురని. అట్టి యూహ మిక్కిలి అసంమజసమైనది. ఆదేశములందలి యువతులు మిక్కిలి మనోనిబ్బరము గలవారని పైన వ్రాసియున్నాను. వారు తెలివి తక్కువవారు గారు. తమ లాభనష్టములు బాగుగ గుర్తెరిగినవారు. స్వాభిమానలు, పైగా [illegible]శిష్టమైనవానినే వివాహము జేసికొనవచ్చును. అట్టివారు తమ కన్యాత్వము [illegible] పోగొట్టుకొందురను టపహాస్యకరమైన యసంబద్ధప్రలాపము. ఇతరులతో నాశపోయినను తాము పెండ్లాడబోయెడు పురుషులతో నైన నవి మనవారు వాదించవచ్చును. ఇది నిజముగా మనవారికి వారి వివాహపద్ధతియందు గల దురభిప్రాయము. తెలియమి. పాక్కలేనిది రమించుట కొప్పుకొనిన పురుషునిదృష్టిలో దాను తేలికయై పోదునని స్త్రీకి తెలియును. మఱియు స్వాభిమానము గల యువతి యమూల్యమైన తన కన్యాత్వమును చేతులార చెడగొట్టుకొనదు. ఈ సందర్భమున మన దేశీయ యువకులలో నొకనికి పాశ్చాత్యదేశమున గలిగినయనుభవ మిం దుదాహరించుచున్నాను. ఆ యువకు డొక శ్వేతయువతిని గలిసికొని యామెస్నేహము సంపాదించినాడు. తన నితడు వివాహము చేసికొనునని యామె తలంచినది. ఇతని కట్టి యుద్దేశ్య మేమియును లేదు. కాని యామెను గవ్వించ గోరినాడు. అందుమీద నామె "నీవు విషయతృప్తిని మాత్రమే గోరినయెడల దాని నిచ్చు లంజలు చాలమంది యీ పట్టణమున గలరు. వారియొద్దకేగుము. అవివాహితను. నా కన్యాత్వము చెడగొట్టి నాజీవితము మంట గలుపనేల యిచ్చగించెదవు? ఇది నీకు తగదు" అని బుద్ధి చెప్పెను. మన యువకుడు సిగ్గుపడి క్షమాపణ గోరుకొనెను.

పాశ్చాత్య స్త్రీలు భర్తను మిక్కిలి యలక్ష్యముగను, అనాదరణతోను జూతురని మనవారి అభిప్రాయము. వారి వివాహములు స్వయంవరములని మనము తెలిసికొని యున్నాము. స్వయముగా వరించి వివాహమాడుటకు, ప్రేమానురాగములు, చివర కిష్టమైన నుండవలెను గదా? గౌరవము లేకపోయిన, నిర్లక్ష్యమున్న ప్రేమానురాగములుగాని,యిష్టముగాని యేర్పడు టసంభవము. మన యాచారవ్యవహారములకును, వారి యాచారవ్యవహారములకును చాల భేదము లున్నవని మనము జ్ఞాపకము నుంచుకొనవలెను. పూర్వకాలములో నెట్లున్నను, కొన్ని శతాబ్దములనుండియైన మనము మనస్త్రీలను దక్కువగా జూచుచున్నాము. అన్నివిషయములందును వారు పురుషులకంటె దక్కువవారనియు, నాకారణమున వారు పురుషులవలె గౌరవమును బొందనర్హులు గారనియు, వారు పురుషులకు లోబడి వారి యదుపు అజ్ఞ భయ భక్తులలో నుండవలెనని మనము దలంచుచున్నాము. మఱియు "భర్తయే దైవము. అతని పాదసేవయే ధర్మము. అతని పాదములు గడిగి యానీరు శిరసుల జల్లుకొనినగాని, యిహమునకు బరమునకు స్త్రీలకు గతి యుండద" ని మనము బోధించుచున్నాము. నిజమునకు మనము మనస్త్రీల నిప్పుడు గాకపోయినను మొన్నటివరకైన నన్నివిషయములలోను మిక్కిలి హీనముగా జూచినాము. భూత ప్రపంచమును మనము లోబరుచుకొని సకలవిధములైన జంతుజాలములచేత మనము సేవజేయించుకొనుచున్నాము. కాని మన సేవవలన నవి ముక్తినొందునని మన మెన్నడు తలంచియుండలేదు. ఉద్బోధన చేసియుండలేదు. ఈ విషయమునైనను మనము మన స్త్రీలను పశుపక్ష్యాదులకంటెకూడ హీనముగా చూచినామని చెప్పవలసియున్నది. ఇక పాశ్చాత్యులన్నయో వారు తమ భార్యల నిప్పటివలె మొదటినుండియు నన్నివిషయములందును సరిసమానముగ జూడకపోయినను మొత్తముమీద చాల విషయములందనాదినుండియు గౌరవముగనే జూచియుండినారు. సాంఘిక జీవితములో పాశ్చాత్య స్త్రీ పురుషునికంటె నెక్కుడు మర్యాదను పొందుచున్నది. తా నతనికి జేయు గౌరవముకంటె తా నెక్కుడు గౌరవము స్త్రీ పురుషునియొద్దనుండి పొందుచున్నది. మనవారికి గొప్ప వింతగా దోచునది స్త్రీ వచ్చినప్పుడు పురుషుడు లేచి నిలబడుట. ఇంకొక కుర్చీ లేకపోయిన తన కుర్చీ యిచ్చి తాను నిలబడుట. స్త్రీ కూర్చునియుండగ పురుషుడు వచ్చిన ఆమె లేవకుండుట. అతడు నిలుచునియుండగా తాను కూర్చునియుండియే మాట్లాడుట. ఈ మర్యాదలు, ఈ గౌరవములు, పాశ్చాత్య పురుషులకు వారి స్త్రీలయం దుండెడు పూజ్యభావమును, ఔదార్యబుద్ధిని తెలియజేయుచున్నవి. పురుషు లట్లు స్త్రీల నాదరించుట వారికి భయపడి కాదు, వారి గయ్యాళితనమునకు జంకి కాదు. మనవారనుకొనునట్లు పాశ్చాత్య పురుషులు తమ స్త్రీలకు భయపడి వారి యడుగులకు మడుగు లొత్తరు. గౌరవభావమే వారి యాదరణకు కారణము. దానికి మారుగ పాశ్చాత్య స్త్రీ గూడ భర్తయెడ మిక్కిలి గౌరవాదరములతో వర్తించును. అతని ప్రేమించి యతనికి భోజనముజ్జనాదుల నమర్చి, శయనమున నతని దృప్తిపరచుట మాత్రమే గాక, ఆమె తనభర్తకు సహచారిణిగనుండి అతని కష్టసుఖములలో బాల్గొనును. అతనికి బనులలో దోడ్పడును. సహచారిణియై యాతనికి దోడునీడయై యుండును. అవసరమువచ్చిన సేవజేయును. చివరకు తన ప్రాణమైన నిచ్చి యతని ప్రాణమును గాపాడుటకు సిద్ధపడును. మనదేశమువంటి పరదేశములకు వెళ్లినప్పుడు గాల్లనక, దప్పులనక, చెట్లనక, పుట్టలనక, నిర్జనప్రదేశములందు, ఘోరారణ్యములందు తనభర్తకు తోడునీడగును. ధైర్యసాహసములతో నొంటరిగ నింటనుండి వలసిన పనుల నెరవేర్పించును. అవసరమువచ్చిన భర్తతో గలిసి కయ్యముచేయుటకు జంకదు. ఆమెకు భర్తయందు మిక్కిలి గాఢమైన భక్తి విశ్వాసములు గలవు.

పాశ్చాత్య స్త్రీ బిల్లవాకిలి బట్టుకొనరని యింకొక విపరీతాభిప్రాయము మనవారిలో బ్రబలియున్నది. దీని యుద్దేశమేమన, పశ్చిమదేశములలో గృహజీవనము లేదని. అది నిజముకాదు. ఆదేశములందలి స్త్రీలు, మన స్త్రీలవలెనే 'సంసారము' చేయుదురు. నిజమున కక్కడి గృహిణులు చేయు వెట్టి చాకిరి, మనవారిలో జాలమంది చేయరు. చేయవలసిన యవసరమును లేదు. అక్కడి సాధారణ గృహిణి ఇల్లు వాకిలి శుభ్రపరుచుకొనును; వంటపనులుచేసికొనును; పిల్లలను సవరించుకొనును; బట్టలనుదకుకొని యిస్త్రీజేసికొనును; బట్టలు కుట్టుకొనును. ఇవన్నియుగాక, దొడ్డిలో మన్నకోళ్లు, కుందేళ్లు మొదలైనవాని పోషణజేయును. ఒక్కొక్కప్పుడింటితోట, కూరగాయల పాదులపనికూడ జూడవలసివచ్చును.—— శీతలదేశములగుటచే పాశ్చాత్యదేశములలో నిండ్లను శుభ్రపరచుట మిక్కిలి కష్టమైన పని. మనయిండ్లలోవలె దైపైన నూడ్చి యేపేడనీళ్లో యిన్ని చల్లినజాలదు. నబ్బు, ఒక విధమైన పొడి వేసి మాకాళ్లు కొట్టుకొనిపోవునట్లు బాగుగరుద్ది శుభ్రపరచవలెను. వంటసామానునుగూడ శ్రద్ధతో తోమి కడుగవలెను. భోజనముజేసిన పళ్లెములు మొదలైనవి కడుగుటలో మనకంటె వారెక్కువ శ్రమను దీసికొనవలసియున్నది. పిల్లలపరిచరణగూడ జాస్తియే. వాంత్రనసీళ్లుపోయుట, బట్టలుమార్చుట, భోజనమిడుట, నిద్రబుచ్చుట మిక్కిలి కష్టమైన పనులు. బట్టలు మార్చుట మిక్కిలి విసుగుబుట్టించుపని. మనగ్రామములలో నిత్యము బట్ట లుడుకు చాకలు లున్నారు. అందుచేత మనలో బట్టల నెవరుదుకుకొనరు. పట్టణములలో, కొంతవరకింటివారే యుదుకుకొనవలసివచ్చును గాని, పడమటిదేశములలోవలె విరివిగా నుదుకుకొనవలసిన యవసరముండదు. శీతలదేశములలో నుష్ణదేశములలోకంటె నెక్కువబట్టలు దొడుగుకొనవలసియుండును గదా? ఆకారణమున నాదేశములందు జాకెట్ జాస్తిగానుండును. అంతయు గాక పిల్లలబట్టలు, తరుచుమార్చుచుందురు. శుభ్రముగా నుదుకుటయేగాక, వానిని జక్కగా నిస్త్రీ చేయుదురు. ప్రతిగృహమున జక్కచేరి యిస్త్రీపెట్టెలుండును. వానిలో బొగ్గువేయరు. పొయ్యిమీదవేడిజేసి యిస్త్రీతోముదురు. పగలు పోసుండుటకై గుండీల నుదుకునప్పు డూడదీసి, యిస్త్రీయైన తర్వాత తిరిగి కుట్టుదురు. మఱియు బిల్లల చొక్కాలేమి తమకొంగలదేమి, భర్త పద్దులు లోపలిదుస్తులేమి, ఊలుగుడ్డలు దుప్పటులు మొదలైనవేమి, మిషను మీదగాని, చేతితోగాని కుట్టుదురు. ఇవిగాక, సాక్సు మొదలైనవానికి జిరుగు లేర్పడిన వానిని బాగుచేయుదురు. పైగా, గృహము వెనుక ప్రక్కనుగాని, ముందటిభాగమునగాని, మఱొక ప్రదేశమునగాని, కూరగాయలను, పండ్లను, పుష్పములను పెంచుటయు, దమభర్తల కప్పుడప్పుడు సాయపడుదురు. మఱియు, సాధారణముగ నింటివెనుకదొడ్లలో గోళ్లు, కుందేళ్లు, కుదేలు బందులనుగూడ పెంచుదురుగాన నీపనికూడ కొంతకు గొంత వారినెత్తిమీదబడును. ఈభారమంతయు భార్యమోయవలసినది. కొంతమందికి గంపెడు సంసారమున రవంతైన, నీరుబడియుండదు. అన్నిపనులో నెనొకగృహిణి నెరవుదును. ఆమెను బంద్రెండుగురు సంతానము. ఈపన్రెండు మందిని నామె యీడవలసివచ్చినది. పోషము, నిమిషమైన నామెను తెరపియుండదిదికాదు, గొణుగుకొనెడిదికాదు, సణుగుకొనెడిది కాదు. 'నాకర్మము, చేయక తప్పదు. చిరునగవుతోనేచేయుట ఉత్తమ' మనుకొని యిట్లు మిక్కిలి యుత్సాహముతో నోపికతో పనులజేయుచుండును. ఆమె కెన్న డొకింత విశ్రాంతి కలుగునో భగవంతుని కెఱుక.

శ్వేతవనితలు, తమ పిల్లల పెంచ రనునది మఱొక నిందారోపణ. శ్వేత స్త్రీ పురుషులు. దమ పిల్లలవిషయమున శ్రద్ధ తీసికొనునట్లు, వానిని పోషించి, విద్యాబుద్ధులను గఱపి, పెద్దవానిని జేసి, యొక సంసారమునారనిగా జేయునట్లు మనము చేయము. స్త్రీలుకూడ, పురుషులవలెఁ బిల్లల యభివృద్ధికి, నారోగ్యమునకు, సౌఖ్యమునకు, వారి జీవితము సంతోషప్రదముగ నగుట కెన్నికష్టములైన బడుదురు. త్యాగములైన జేయుదురు. చనుబాలిచ్చి మనలోవలె నొడిలో బెట్టుకొని, జోలపాటలు పాడుచు, నాడించరని మనవా రందురు. దేశ కాల పాత్రలబట్టి పద్ధతులలో కొంతభేదమున్నను, జోలపాటలు పాడి యాడించుటలో మనకు వారికి భేదములేదు. ఇక పాలిచ్చుటలో గొంత వ్యత్యాసమున్నది. మనలోవలె జనుబాలు దీర్ఘకాల మీయరు. అట్లీయకుండుటయే యుత్తమని వైద్యశాస్త్రజ్ఞులుచెప్పుచున్నారు. తల్లికున్న యారోగ్యమునుబట్టి కొన్నిబట్టి శిశుస్థితిగతులబట్టి పాలిచ్చుకాలము, విధము మారుచుండును అంతియేకాని, చనుబా లీయగూడదను నభిప్రాయము జనసామాన్యమున లేదు. మనదేశమున నీ విషయమున మఱియు నన్యాయము. ఒక్కొక్కప్పుడు పిల్లవాడు పెరిగి, పెద్దవాడైనగూడ చనుబా లిత్తురు. నా కొకరు చెప్పిరి. పది పన్రెండేండ్ల పిల్లవాడొకడు, బజారులో నాడుకొనినంతసేపు నాడుకొని, గుఱులు దిరిగినంతసేపు తిరుగు పరుగున వచ్చి తల్లి యెక్కడనున్నను నచట నవియలబడి పాలు గుడిచెడివాడట. [illegible]వాడు పెద్దవా డగుటచే తల్లి నిలుచుండి పాలీయవలసివచ్చెడిదట. ఇటువంటి యనాచారములు, అసహ్యములు, పాశ్చాత్యదేశములలో జరుగవు. ప్రభువులు మొదలైన పెద్దవారి కుటుంబములకు జెందిన యువతులలో గొందఱు శృంగారవతులు పాలిచ్చిన శరీరముయొక్క బిగువు తగ్గిపోవునని భయపడి సౌందర్యరక్షణకై, శిశువు నే దాదిపాలు జేయుటయో కలదుగాని, యిట్టి యుపాయము మన తూర్పుదేశములకును క్రొత్తకాదు. మనదేశములలోను మహారాజులు, రాజులు మొదలైన గొప్పశ్వర్యవంతుల యంతఃపురాంగనలును విటుల మనసుల నాకర్షించు భోగలాలసలగు విలాసినులును, పాశ్చాత్య సుందరీమణుల ప్రోత్సహించుచున్న కారణములచేతనే యనగా దమ యవయవ పుష్టి పోకుండుటకైయే తమ సౌందర్యలావణ్యములు వసివాడ కుండుటకైయే పూర్తిగా జనుబాలిచ్చుటను జాలకాలమునుండి మానివేసినారు. సౌందర్య రక్షణకై చేయు పద్ధతుల నొక్క ప్రతీచీ యువతులేగాక ప్రాచీనయువతులుగూడ నాచారములో బెట్టుకొని యున్నారు. ఇక పిల్లల గనువిషయమున - పై జెప్పిన సౌందర్యరక్షణ మొక కారణమైనను నది యంత ముఖ్యమైన కారణము గాదు. శిశుపోషణ భారమైనది. అది తమ సౌఖ్యమున కడ్డమువచ్చునని గాని తఱుచు పిల్లలను గనిన తమ యారోగ్యము చెడునని గాని, భయముండుటయు గలదు. కాని ముఖ్యమైన హేతు వార్థికము. ధనవంతుల సంఖ్యకంటె నెక్కుడుమందిని గనిన వారి నందఱిని దిద్దుటకు వసతి దక్కుండవలెను. పుట్టినా రనగనే సంబరము కాదు. నాంధ్ర సంరక్షణ బాగుగ జరుగవలెను; వారికి మంచి చదువుచెప్పించవలెను; వారు వృద్ధికి వచ్చుటకు, సుఖజీవనము జేయుటకు వసతు లేర్పరచవలెను. వీని కన్నింటికి నార్థిక శక్తి లేకపోయిన, పిల్లల గనుట సంమజసము. జీవనము సరిగా జరుగదని, కుటుంబములు హెచ్చు గాకుండ జేసికొనువారు మన దేశమందును గలరు. భర్తలు స్వయముగా మందు తీసికొనివచ్చి, భార్యల గర్భముల విచ్ఛిన్నము జేయువిషయమును మనలో గొందఱికైన స్వయముగ దెలిసియుండును. కలిగినగర్భముల జెడగొట్టుకొని, యుపాయములవలన గలుగకుండజేసికొనుటకంటె నవి కలుగకుండగనే చూచుకొనుట యుత్తమము.

గయ్యాళులని, సామాన్యముగా నెవరిని లక్ష్యపెట్టరని, పైపై వేషములకు బెలుదేరుదురని, ఆటపాటలలో గాలము గడపుదురని, భోగపరాయణులని, శృంగారించుకొని నైతక్కలాడుదురని, మనము శ్వేతసుందరులను దూషింతుము. మన స్త్రీలు, మనశాస్త్రముల ప్రకారము, నిరంతర మెవరో యొకరి సంరక్షణలో నుండవలెను. బాల్యమున దండ్రి, యౌవనమందు భర్త, భర్త యనంతరము, కొమారుడు గుమారు డామెను సంరక్షకుడు, పోషకుడు. స్వాతంత్ర్య మన్న దామె కెన్నడును లేదు. ధర్మశాస్త్రములపేర, మనము మన స్త్రీల ననేకబంధముల బంధించి భావదాస్యమున నుంచినాము. కాన వారు మనతో ధైర్యముగను, స్వతంత్రముగను మాట్లాడరు. వారిబిడియము, మూకీభావము, నిస్సహాయత మన కలవాటైపోయినవి. స్వేచ్ఛతో బుట్టి పెరిగి, పురుషులతో, చిన్న పెద్దలతో సరసముగ మాట్లాడి, వ్యవహరించు శ్వేత స్త్రీలను గయ్యాళులని మనము తలంచుకొందుము. బాగుగ జదువుకొని, తెలివితేటలు, వ్యవహారదక్షత గలిగి, ఇతరసహాయము నపేక్షించకయే కార్యములు జక్కజేసికొను నేర్పు గలిగియున్న పాశ్చాత్య స్త్రీలు చదువుసంధ్యలు లేక, చీకటిబడినతర్వాత, దోడులేకుండ బైటకు బోవుటకు భయపడు స్త్రీల నెరిగియున్న మన కండ్లకు గడుసువాండ్రుగను, పెద్ద పిన్న తారతమ్య మెఱుగనివారుగను గనబడుటలో నాశ్చర్యములేదు. వారి సాంఘికపద్ధతులు తెలియని యిదివరలో, జెప్పియే యున్నాను. వారు తమంతటఁ దాముగాని, తమ భర్తలతోఁ గలిసిగాని, బంధువులు స్నేహితులైన యితర స్త్రీ పురుషులతోఁ గలిసిగాని, బైటికి షికారునకేగుట, యాటలాడుట, నాటకములు, సినిమాలు మొదలైనవి చూచుటకుఁ బోవుట తప్పుగాదు.—— ఎప్పు డింటియొద్దనే పడియుండుటవలన సంతోషముండదు. జీవితము సామాన్యముగ మిక్కిలి నిరుల్లాసప్రదమైనది. దాని నుత్సాహపూరితముగఁ జేయుట కాటపాట లవసరము. మఱియు, నారోగ్యవతులుగ నుండి భర్తలకుఁ దోడుపడుటకు, దృఢమైన సంతానమును గని జాతిని తేజవంతముగఁ జేయుటకు, శరీరవ్యాయామ మవసరము. భర్త వెంటలేదని, మనవారివలె నింటిలో ముసిగి పోవుట మిక్కిలి యవివేకము. మనస్సునకు, బుద్ధికి, శరీరమునకు, సంతోషానందముల నారోగ్యవైశద్యముల నిచ్చు పనులను, సక్రమముగ, నీతికరముగ, ధర్మపు కట్టుబాట్లకు లోఁబడి యొనరించుట, నాగరికుల లక్షణము. వాని నిరసించువారు కృత్రిమ నాగరికులని చెప్పవలసియున్నది.—— దిద్దుకొనుటలోఁ [illegible]కాలముగడపు విషయమున —— ప్రతిదేశమందును, నేరంగు గలదియైనను, స్త్రీ యలం[illegible]ప్రియ. మధ్య ఆఫ్రికాలోని నీగ్రోజాతి స్త్రీలు, మొగమునను రంగులువేసికొనియో, [illegible] చిప్పలు గ్రుచ్చి పెదవు తగిలించుకొనియో, తమ జెట్టుజుట్టులోఁ గొంగయీకలు పెట్టుకొనియో సంతోషించుచుందురు. మనవాండ్రు మొన్నటివరకుఁ బచ్చలు పొడిపించుకొనెడువారు. రాగిడి, చంద్రవంకలు, బులాకీలు, ముక్కు వంకరలుపోయినను

గాజులవరుసలు, హారములపంక్తులు, గొలుసులపేటలు, ఉంగరముల జంటలు, వృద్ధి యగుచున్నవి గాని, తగ్గుటలేదు. ఐశ్వర్యవంతులు, కళాభిజ్ఞులు, సద్గ్రహణశాలినులు, నూత్నవస్త్రరచనాదక్షులునైన పశ్చిమదేశీయులు, తమ దేహసౌష్ఠవమునకుఁ బాటుపడుట, శృంగారించుకొనుట తప్పుకాదు. చక్కని నైవస్త్రు వేకాలమునను సంతోషము నిచ్చును. స్త్రీని నగలతో నలంకరించి చక్కని గూటవస్తువు జేసి, యాటలాడుకొను మనము, అలంకారప్రియులని, భోగపరాయణులని, భావశ్యవసుల దూరుటవివేకము. సంసారము ల్లక, తదేకధ్యానమున 'పోసు' చేసికొని క్రిమ్మరితనముగఁ దిరుగుట తగదుకాని యవ్విధముగ శ్వేత స్త్రీలు దిరుగుదురనుట హాస్యాస్పదము.

మనము వారియందుండెడి పైఁజెప్పఁబడిన దురభిప్రాయములచే వారవినీతిపరులని, మతవిహీనులని మన మభిప్రాయపడుచున్నాము. మొత్తముమీద, మనస్త్రీలకంటె నక్కడి స్త్రీ లెక్కుడుగా మతజీవితమునందుఁ బాలుగొనుచున్నారని నా యభిప్రాయము. మనవారు యజ్ఞ, యాగ, క్రతువు లిత్యాదులు చేయు యుగములలో స్త్రీలు మతజీవితమున నిండుగఁ బాల్గొనెడివారు. ఆకాల మిప్పుడు పోయినది. వ్రతములని, నోములని, వారములని, యిప్పటికిని కొన్ని మతసంబంధమైన సందర్భములున్నవిగాని, వాని నాచరించుట తక్కువై పోయినది. బ్రాహ్మణగృహములలో గొంతసుగొంత నవి నిలిచియున్నవిగాని, దేశమందున్న ప్రజాసంఘమున బ్రాహ్మణులసంఖ్య అల్పమగుటచే జాతి యంతయుఁ జేసికొనిన మతజీవితము దేశమునఁ జాల తక్కువయని చెప్పవలసియున్నది. పశ్చిమదేశములలోఁగూడ మతసంబంధమైన కర్మలు, పూర్వముకంటెఁ జాల తక్కువయైపోయినవిగాని, యిప్పటికిని మనదేశములోకంటె నెక్కువయే. వారిలోఁ బ్రతియాదివారము విశ్రాంతిదినము. ఆరోజున మామూలు ఇంటిపనులు దప్ప, సంపాదనకొఱకైన పనులు చేయఁగూడదు. భగవన్నామసంకీర్తనము, భగవత్ప్రార్థన, భగవంతుని గుఱించి బైబిల్ చదువుట చేయవలసియున్నది. అందఱు నట్లు చేయకపోయినను, కొంతమందియైనఁ జేయుదురు. మఱియు నాదివారములందును, పుణ్యదివసములందును, వారి దేవాలయము నలంకరించుటను స్త్రీలు తోడ్పడుదురు. "చర్చి"లోని మతసంబంధమయిన సంగీతసాధనమును వారు వాయించుచుందురు. మతవిహీనులని మనచే దూషింపబడుచున్న పశ్చిమదేశములందలి స్త్రీలు, మనము మనదేవాలయములకుఁ బోవుదానికంటె నెక్కుడుగ వారి "చర్చిల"కుఁ బోవుదురు.

ఇంతవఱకు వ్రాసినదానినిబట్టి పాశ్చాత్య స్త్రీలందఱ అవినీతిపరులుగారని మనకుఁ దెలియవచ్చుచున్నది. మొత్తముమీఁద వారిలో విద్య, తెలివితేటలు, ధైర్యము, సాహసము, ఇంగితజ్ఞత ఎక్కుడని మన మొప్పుకొనక తప్పదు. అట్టియెడ ఝాటాకోరు లని చెప్పు టెట్లు? ప్రతిజాతిలోను దుర్మార్గులు, కుత్సితులు, అవినీతిపరులు? పాదుసుండ ఉందురు. అట్టివారితో మనకుఁ బ్రసక్తిలేదు. ఒకజాతిని గుఱించి, దానిలోనున్న కొలదిమంది నడవడినిబట్టి, "ఇదమిత్థ" మని నిర్ణయింపలేము. శిరోపరిభాగము మొదలుకొని, కాలి బొటనవ్రేలివఱకుఁ దూర్పుదేశీయుఁడనైన నేను మనదేశములగుఱించి చెడుగులు వ్రాయుటకుఁ జింతిలుదును. కాని యథార్థమును గప్పిపుచ్చినందువల్ల నష్టమేగాని లాభమేమియు నుండఁబోదు. సామాన్యముగఁ జిరికొనిన మన తూర్పు దేశీయులకంటె, పడమటి దేశీయులీ కాలమున నెక్కుడు ఋజువర్తనము గలవారు. ఆ ఋజువర్తనము వారి స్త్రీలయందు ధర్మాచరణముగఁ బ్రతిఫలించినది. కాన నమ్మినవారిని గోతిలోఁ బడద్రోయమి పశ్చిమ యువతులలో నెక్కుడు. పురుషులను గట్టెక్కింప వారు విశ్వప్రయత్నములు చేయుదురు. మఱియు, సేవాభిలాష వారిలో మిక్కిలి యభివృద్ధి బొందినది. మన స్త్రీలు తమ గృహములో, తమభర్తబిడ్డలను, నంతను మించిన, యన్నదమ్ములను, బంధువులను సేవజేయుట గలదు. వారన్ననో, పైన జెప్పిన బంధువర్గమునకే గాక యితరులకు, మఱియుఁ బశు పక్ష్యాదులకుఁ గూడ నుపచరింతురు. వారు మిక్కిలి యుత్కృష్టులైన దాదులని మనకుఁ దెలియును. "రెడ్ క్రాసు" మొదలైన సేవాసంఘములద్వారా వారు చేయు నుపకారము జగత్ప్రసిద్ధము. క్రిమియన్ యుద్ధములో గాయపడిన సైనికుల, గంటికిఱెప్పవలెఁ గాచి, వారి కహోరాత్రములు గన్నతల్లికంటె నెక్కుడు ప్రేమతో సేవ చేసిన ప్రేమాస్వరూపిణి, కరుణారసభరితహృదయ, యగు నైటింగేలు కన్యచరిత్ర పాశ్చాత్యస్త్రీల సేవోత్కృష్టతను జాటుచున్నది. అంతదూరము పోనక్కఱలేదు. కడచిన భయంకర యుద్ధములోఁ దమ ప్రాణములనైన సరకుగొనక, పతిసాహసమ్ములతో నోరిమితో నరకబాధల ననుభవించి, గాయములు పడియు, కాళ్లు తెగియు, తలలు సగ మెగిరిపోయియు, మతిభ్రమణము గలిగియు విలపించువారి, క్రోశించు, మూల్గు, సొమ్మసిలిపోవు వేలకొలది సైనికుల కడకేగి, కట్లుగట్టి పరుండబెట్టి, మందు లిచ్చి, యన్నపానీయముల నెప్పటికప్పుడిచ్చి, కంటిమీఁద ఱెప్పనైన వాల్చక సేవించిన పాశ్చాత్య స్త్రీరత్నములు వేనవే లుండినారు. వారిలో గొంతమంది గొప్పకుటుంబములకు జెందినవారు. ఐశ్వర్యవంతుల తనయలు, సౌందర్యవతులు, యౌవనవతులు, ఎందఱెన్నఁగనివారు రుండినారు. సమయము వచ్చినది. తమ సౌందర్యమును, యౌవనమును, భోగలాలసత్వమును బూర్తిగ మఱచిపోయినారు.

ఇంతవఱకు వారి గుణములను, నడవడినిగూర్చి వ్రాసితిని. ఇక వారి సౌందర్యమునుగుఱించి విచారించవలసియున్నది. మనవారికి, వారు 'కోతిమూతు'లనియభిప్రాయమున్నది. ఈ యభిప్రాయము పైఁజెప్పిన దురభిప్రాయముల జతిలోఁ జేరునది కాదు. ఒక స్త్రీ యందవిహీనయని మన మనుకొనిన గౌరవహానియేమియు నుండదు. గుణములు మంచివైయున, సౌందర్యరాహిత్య మొకతప్పు కాదు. కాని, స్త్రీని విరూపియని పిల్చుటొకవిధముగా నిందారోపణయనియే నాకు దోచుచున్నది. స్త్రీకి చక్కదనమొక గొప్పయూత. నిజమున కామె ప్రాణమని చెప్పినను జెప్పవచ్చును. కాన సౌందర్యము లేదని చెప్పుటామెను లోటుచెప్పుటయే. యథార్థమునను, స్త్రీ చక్కనిదిగా నుండవలెనని మనమందఱము గోరుకొందుము. విరూపిని వివాహమాడుటకు మనలో నెవఁడైన ముందంజ వేయఁగలఁడా? అట్టిచోఁ బాడుకువాని పెండ్లమును వికారపు స్త్రీ యని పిలుచుట వాని నవమానించుటయే యగును. కాబట్టి, నిజమునను శ్వేత స్త్రీ లందవిహీనలేమో మనము విచారించవలసియున్నది. కాదని నాకు దోచుచున్నది. వారు తినుతిండి యారోగ్యకరమైనది; బలమునిచ్చునది; వారు నివసించు గృహములు పరిశుభ్రమైనవి; వారు ధరించు వస్త్రములు శుచియైనవి. తఱచు శైత్యకేంద్రస్వచ్ఛమైనగాలిఁ బీల్తురు. శరీరవ్యాయామమునకనువగు టెన్నిసు, హాకి, గాల్ఫు మొదలైన యాటల నాడుదురు. వివిధ శరీరపరిశ్రమ లొనరింతురు, మఱియు. వారికి జాతీయసంస్థ యగు నృత్యమున్నది. వీని యన్నిటివలన వారి కారోగ్యము పెంపొందును; శరీరసౌష్ఠవ మేర్పడును; ముఖమునకు వర్చస్సు కలుగును. విద్యావతులై, పరివిషయముల గ్రహించి, నూరుమందిని గలిసికొని, వేయిమందిలో దిరుగ నేర్తురు. ఆకారణమున సూక్ష్మజ్ఞతగలిగి, చమత్కారవతులై, మాటలసొంపుతో రసజ్ఞతగలిగి, నిండుజీవితముతో నిలమిల లాడిపోవుదురు. తమ శరీరమునెట్లు పోషించుకొనవలెనో, ఏవిధముగ మెరుగులు పెట్టుకొనవలెనో, బట్టల నెట్లు ధరించవలెనో వారికి బాగుగ దెలియును. వీనికి తోడు, పాలు గారు శరీరచ్ఛాయ యున్నది. సౌందర్యవతి శరీరవర్ణము, చిక్కనిపాలలో దేటగులాబిరంగు జల్లినట్లుండును. శ్వేతసుందరులు పుష్పించిన మల్లెపొదరిండ్లు, సమ్మోహనవిగ్రహలు. లావణ్యరాసులు, చమత్కారపుంజములు, రసగ్రహణపాటీలు, నవయౌవనోపేతలు, రసికత్వమునకుఁ బుట్టినిండ్లు. అట్టి నారీరత్నములను, సౌందర్యరాసులను 'విరూపులు, కోతిమూతు లనుట మిక్కిలి యవివేకత్వము. అట్లను నరసిసులు రతిదేవి కోపానలమునకు గుఱిగాకపోరు.

మనలోఁ జాలమంది పాశ్చాత్య స్త్రీలవంటి గయ్యాళులు తమకు భార్యలుగా లేకపోవుట చాల నదృష్టమనుకొందురు. 'అమ్మయ్యో! అటువంటి ముండలతో నెవరు పడగలరు. మన మదృష్టవంతుల' మనుకొని సంతోషించుదురు. ఈజన్మమున లేరు. సంతోషమే. ముందు ఈజన్మములందుఁగూడ నటువంటి భార్యలు వద్దని మ్రొక్కుకొనువారుగూడ గలరు. అట్టివారించుక నిదానించి, ముందుజన్మమందైనఁ దాము పాశ్చాత్యదేశములలోఁ బుట్టకుందమందురేమో యాలోచించుకొనవలసియుండును. ఒకవేళ కర్మము చాలక, శ్వేతమ్లేచ్ఛులుగాఁ బుట్టిన, మనవారిప్పు డాదేశ స్త్రీలవిషయమున ననుకొనినట్లే, వారప్పుడు మనదేశ స్త్రీల విషయమున ననుకొనవలసివచ్చును. అట్టిది యెంత సంతాపకరము!

మనభోగము లెక్కడ తగ్గిపోవునేమో యనియు, మన దర్జా కెక్కడ లోటువచ్చునేమో యనియు, మన నిరంకుశత్వ మెక్కడ సన్నగిల్లునేమో యనియు భయపడి, భర్తతోఁపాటు సమానహక్కుల గోరు పాశ్చాత్యస్త్రీల నిరసింతుము. ఇప్పటివరకు భావదాస్యమున, హీనస్థితియందు నుండి, యిప్పుడిప్పుడే కన్నులఁ దెఱచుచున్న మన స్త్రీలు, భర్తలవలన గౌరవము పొందుచున్న పాశ్చాత్య స్త్రీలనుగుఱించి యేమనుకొందురో మనము తెలిసికొనవలసి యున్నది.

స్థాపితము 1908

C. P. BROWN MEMORIAL LIBRARY Acc. No. Date

టెలిగ్రాములు: బాండ్ పేపర్. టెలిఫోన్: 2096

జే. బి. ఆద్వాని అండ్ కో, లిమిటెడ్.,

మాన్యుఫాక్చరర్ల రెప్రెజెంటేటివులు, కమిషన్ ఏజెంట్లు,

కాగితములు, అట్టలు, ముద్రణాయంత్రాది సామగ్రి వ్యాపారులు.

స్కాటిష్ ప్రెస్ బిల్డింగ్సు, లోక్ స్క్వేర్, పోస్టుబాక్సు 1261,

బ్రాడ్వే, మదరాసు.

హెడ్ ఆఫీసు: కరాచీ.

శాఖలు: బొంబాయి, లాహోరు.

మా ప్రత్యేక విశేషత

ముద్రణము	క్రీంలెయిడ్సు	బ్యాంక్సు
"555" గ్లేజు ప్రింటింగు	ఏగోశ్లే	ఉలూనా
"999" ఎం. ఎఫ్. ప్రింటింగు	డ్రాగన్	ఓరియంటల్ స్కేజ్ రక్.

దక్షిణ ఇండియాలో చాకవ్యాపారులు. మావద్ద ఒకమారు కొనిచూచిన యెడల మా పనితనము, సేవ మీకే బోధపడును.

స్టాకు:

ముద్రాపకునకు, ప్రచారకునకు, వలయునవియన్నియు కలవు.

మా నీతి:

సేవయు, పనితనమే.



MEMORIAL LIBRARY

మల్లికామారుతప్రకరణము

మ-రా-రా-శ్రీ, వడ్డాది సుబ్బరాయకవిగారు.

మ॥ మును షడ్వింశతివత్సపూర్వము యసంపూర్ణంబుగా మల్లికం
దెనుఁగుం జల్పి సరస్వతిం బ్రకటితన్ జేయించితిం బత్రికన్.
వెను కేఁ దెలిఁగింతు శేష మనుకొంటిం గాని, పూరింప నిం
దనుకం బూనమి నేకవుల్, గడఁగితిం దత్పూర్యసంపూర్తికిన్.

చ॥ అమవస, మూఁడుగంటలర వైదునిమేషము లౌడు నర్క-బిం
బము విభవాశ్వినంబునఁ దమంబు స్పృశింపఁగ, గౌతమీనుతీ
ర్థమునను దానమాడి, శుచితన్ విదియన్ బయికార్తికంబునం
దు మొదలుకొంటి మల్లికఁ దెనుం గొనరింపఁగ నల్తుదంక
ముల్.

క॥ మల్లిక నిజసౌరభమున
నుల్లసిలం జేయు నఖల నొకకాలమునన్ ;
మల్లిక యిది తనసరసత
నెల్లప్పుడు రసికజనులహృది నలరించున్.

సీ॥ వ్రాఁతకాఁడు నిజేచ్ఛ వ్రాయంగలఁడు గాని,
వ్రాసినట్టులు వెండి వ్రాయఁగలఁడె ?
పాటకాఁ డాత్మేచ్ఛఁ బాడంగలఁడు గాని,
పాడినట్టులు వెండి పాడఁగలఁడె ?
పడచువాఁ డిచ్చను నడువంగలఁడు గాని,
నడిచినట్టులు వెండి నడువఁగలఁడె ?
స్రష్టయు స్వేచ్ఛమైఁ జలుపంగలఁడు గాని,
సలిపినట్టులు వెండి సలుపఁగలఁడె ?
స్వకృతియే చేసినటు వెండి జరుపరాదు
పరునిపరభాషలోని దా ప్రకరణంబు
నేను నాభాష నటు రచియింపఁ దరమె ?
పోల్కి యేఁ జూపఁ దెలిఁగింపఁ బూనుకొంటి.

మ॥ నన నే నవ్యము నాంధ్రవాణి కిడఁ గాన్క-న్, మల్లికామారుతం
బను నుద్దండకవీరితప్రకరణంబం దాది నా అంకముల్
దెనుఁగుం జేసితి ; నేఁడు దక్కినవి నాల్గింటిన్ రచింపం దొరం
కొనితిం ; గా నది మూలదర్పణము, నాకున్ సాయ మూ
[మీశ్వరా !

మల్లికామారుత ప్రకరణమందలి సప్తమాంక పద్యములు

మ॥ బళి ! మందాకినిగూఢవర్ధితనయస్వాగ్భాజ ముక్కం లెటో
ఫలియించెం గద ; శేష మింకను ఫలింపం గల్గునో గల్గనో ;
బలవన్మార దురంతతాపహరణ స్వాదౌషధిం బుణ్యవ
త్సులభస్, నే రమయంతికం బడసి, సంతోషింపనం గల్గునా ?

క॥ మన సనుసరించి మసలం
గమటి, మిషన్ మాటమాట గలుపుటయు, పౌరం
బున నైపుణ్యము, ముగ్ధం
జనత్రపయుచు కొనంగఁ దగిన నడుపాయంబుల్.

తే॥ మానవహ్నా రగుల్పు పెన్మంచుసుమ్ము
నవతిపై నుచ్చరించుట యువతితతికి ;
భవ్యనిర్వ్యాజ నిర్భరప్రణయహృదయ
లయిన కులకన్యకల, కది యధికతరము,

చ॥ తరుణులకున్ వివాహ మగుదాఁక నె తద్విధి కంతరాయముల్
జరుగకయుండ బంధువులు చాలఁ బ్రయత్నము లాచరింత్రు ; త
త్పరము, ప్రవృద్ధమానసులభప్రియతాగ్రహ సుప్రసాద ; ల
స్పదమపురంధ్రులే, సకలమున్ నవరింపఁగఁజాలుమానసుల్.

ఉ॥ కూరిమికేర్చి మానినులకుం బొలయల్క-ను బూనుమానసుం
జేరిటి పెన్ద్రహంబు విడిపించుట కుంపుఁ, జటుల్క్తు లొట్టు లీ
మేరవి యున్నె ; యన్నిటిని మీఱినయస్త్రము శాంతికిన్, మొదం
జీరను జుట్టఁబెట్టుకొని చేయుట కాళులకుం బ్రణామమున్.

తే॥ నన్నుఁ గాషాయధారణాచ్ఛన్న వేషు
సన్నిధిన యున్న నెఱుఁగ దీ యన్నుమిన్న
యరుణకమలరజంబుపై నలము గలుల
వఱలు రాయంచను స్మరార్తవరటనౌలె.

చ॥ స్మరజగదేక వీరవరసైన్యమదాంధగజేంద్రబృంద మం
బరనదపోత్రిమూఢము దివాంధసమూహదృగంజనంబు ని
ద్రాగమనక్షమైక్యము రథాంగగరుద్రథహృద్విరోగ సం
జ్వర శిఖిసాను పుంజము దెసల్ కబళించెఁ దమం బుదగ్రమై.

చ॥ సముద నిశీథసామజము సంజను కోకనవాళి మాపి నో [కా
ను మను మహాప్రాదంబునదుమన్ మునుఁగం బ్రసూక్ష్మతార
సముపరయు బుద్బుదప్రకరసంకులమై భువనంబు పావిల
త్వముగ పురంతసంతమసపంకము పై కుబికెన్ గరాలతన్.

క॥ మృగనాభి నలఁదుకొని మెయి
మొగముసకుఁ నీలిచేలము, మునుంగుగ, మేల్
నగలాఁపులు తెలిమగలం
జెగి తగులఁ జరింత్రు తిమిర, దేవత లనఁగన్.

ఉ॥ మేలిమి చూరు పట్టెలను మేడలఁ దాపిన మానికంపు దీ
పాలవెలుంగునం బలుచపడ్డయిరుల్ దఱు చయ్యె రథ్యలం
బోలినపట్లకుం బ్రియులపొందున కేగను క్రాలుగంట్ల దృ
క్కుల విసీల చంచలత నీనికలం జనియించు మించులన్.

మ॥ తరుమాలాగ్రతలావకాశముల నుద్యానంబునన్ గప్పి యుం
డురుకాలాయసచూర్ణరాశిఘనతన్ ద్యోతించు పెంజీకటిం [లన్
జనణం బె ట్టిటుల్ మోపు చేగుమున మీశ్వానంగకా ! తెప్ప
విరియంం జేసిన మూసినన్ గనులకున్ భేదంబు లే దేమియున్.

తే॥ కారుమబ్బుల గమిపోలెఁ గ్రమ్ముకొన్న
చిమ్మచీఁకటినా నయనమ్ము లహహ!

నెందుఁ ద్రిప్పిన నట నిందుసుందరంబు
గాన వచ్చెడు రమ యంతికాముఖంబె.

చ॥ పెదవులు వేఁడి యూరుపుల బీఁటలు వాఱఁగఁ బాలచన్నులో
యి దడియ బాష్పవారిని జెయిం జిగి చెక్కునఁ జేర్చి, దీనమౌ
వదనముతోడ వేణి విడి వ్రాలఁగ మూఁపునఁ జిక్కి వెల్లనై
యదె మధురాలసాంగి గనవో శోకహారమె దాల్చి నేలపై.

చ॥ అలఘునితంబ యీమె సఖిహస్తము కేల గ్రహించి భూషణా
వళి గలుగల్లనన్ వెఱఁగుపాటున నెత్తినకన్నదోయి ను
త్పలమయముం బొనర్చుచు సభంబును, మేడఁ బ్రభావనం బటుల్
సలిపిననాఁటి ముచ్చట, తలంపునఁ బొలెడు నాదు నిస్పృడున్.

చ॥ ప్రమదమునన్ సవిభ్రమ తరంగిత తారక భాఁ దమాల మా
ల్యము లటు లైన యీచెలికటాక్షము లిట్టటుఁ బర్వ రాజమా
ర్గ మరయుఁ దాండవోద్ధత శిఖావళి పింఛగుళుచ్ఛరాజి చ
న్న మయిన భాతిఁ దక్షిణమునన్ గనుపట్టె విచిత్ర వైఖరిన్.

చ॥ బలహాల పాతసంక్షుభిత భాను సుతాలహరీ గభీర పూ
కలికిమెఱుంగుఁ గన్నుఁగనకాంతి స్రవంతి ఝరిన్ మునుంగు, చి
ప్పొలఁతుక విల్లువంపు కనుబొమ్మలు మెల్లకరంపుఁ జేష్టితం
బుల నలరారెఁ బెద్దయును బొమ్ము మనోహరలీల నర్తనన్.

ఉ॥ ఆ మదిరాక్షి యచ్చటఁ గటాక్షము లన్ దృఢదీర్ఘ రజ్జులన్
నామెయి సర్వముం బెనఁచి, నన్నుఁ బిఱిందికి లాగినట్లు గాఁ
గా, మదనాశుగాహతులఁ గంది, ప్రయాసముతోడ నెట్లు లె
ట్లో మునుముందు నే నడుగు నుంచి ప్రతోళి నతిక్రమించితిన్.

ఉ॥ తేనెవిసంపుముల్కులను దేఁటితెగన్ ఘటియించి సింగిణిన్
వీనులు సోఁకఁగాఁ దిగిచి ప్రేళులతోడ శరవ్యమైన యి
మ్మైని నిజాప్రతిశిక్షపటిమంబును జూపుచు మాటి కక్కటా!
మానశరాసనుం డరుదుఁగో దిదె నాయెదురం జరించెడున్.

గీ॥ తొలుత నెవని బలాత్కారధూర్తుఁడంటి
ప్రసభఘుతధార్ష్ట్యుఁ డవ్వాఁడె పట్టుఁ జవణ

జలజదానుఁడు సంకల్పసంగ సుముఖ!
యజ్ఞ మిథమట్లు తావకం బరుణపాణి.

క॥ అహాహా! యిన్నాళ్ల కను
గ్రహించె మరుఁ; డీభవంబు, గాదు వృథా; నా
బహుతపము పండె స్వయముగ;
నహహా చేకొంటి నీమె, నన్నులమిన్నన్.

చ॥ బలిమిని లజ్జ సెజ్జగదిఁ బావము వెట్టినముగ్ధ యిప్పు శ్రృం
ఖల బిగఁగట్టి ఖట్వమునఁ గాళ్లు దివిం, గొనిపోయి భర్త ని,
వ్వలనఁ దమాలశాఖ దృఢబద్ధుని జేసి యదృశ్య యయ్యె; హా
యలమరుచుం బిశాచమటు లల్లుఁడు వ్రేలెడుఁ దల్లక్రిందుగన్.

చ॥ అఱచుచుఁ బొలు నోర్వఁదెఱచి యట్లు ప్రజన్ విడి; వీఁడు భూత
వెఱవకుఁ జేద్వ కేవ్వకుఁడు వెట్టులలై పరివారకంచుకుల్! [మూ
నెఱకలువీడ మో మగల నిండసుషిన్ మెయి ఱోలు చల్లుఁ దు
బ్బఱి కలవింగకుంచు వికృతాకృతి యై పకుకిల్లు వెల్వడెన్.

సీ॥ కేళీగృహాంతర క్రీడాపరిశ్రాంత
కుసుమపురీవధూ విసరవదన
పద్మసుగంధంబు బంధు వై కమలాక
రంబుల నిద్రాజడంబు లైన
సారసంబుల మనోహారికూజితము దీ
ర్ఘంబు గావించు చారామములను
బ్రచలితవిచికిల ప్రసవసంచయ సౌర
భంబు వెంబడి మూఁగి పఱచు భ్రమర

గీ॥ సముదయము మన్మథస్వామి సకలలోక
విజయబిరుదావళిని బాడ, వేగుఁ బోకఁ
గోమలంబయి యంగానుకూలముగను
మాతరిశ్వుఁడు విహరించు మందగతిని.

విరహిణి

పురిపండా అప్పలస్వామిగారు, కవితాసమితి.

ఈపులుగు పాటలే
ఈగాలి తేటలే
విరిసికొని పోవునీ విరజాజి నవ్వులే
నాయెడద దహియించు.
నను వేదుగుల ముంచు,
నచ్చెలీ! నచ్చెలీ!
నేనెటుల జీవింతు?
ఈయగమ్య పథాల
నిటులె శోధింతునా!—
ఎడలేక మ్రోగునా
యెద నాటికొందునా?—

అతని యడుగులజాడ
కై పరువు లిడుదునా?—
అంధకారపు బావి
కై నిరీక్షింతునా?—
ఈ తలపు బరువుతో
యెదగాల్చు కోర్కెతో
ఈ నిరాశాపూరితైక జీవితముతో
ఈభాద్రపద రాత్రు
లేరీతి వేగింతు?
నచ్చెలీ! నచ్చెలీ!
నే నెటుల జీవింతు?

'కన్యాశుల్కము'లో స్త్రీ వ్యక్తులు

శ్రీ శ్రీనివాసరావుగారు, కవితాసమితి.

'కన్యాశుల్కము' నందలి అందఱి స్త్రీ వ్యక్తులలో ఎవరిని మొదట పరిశీలించుటా అన్న వితర్కము సెడలుటతో, తళుక్కున మధురవాణి మెరుస్తుంది; బుచ్చమ్మ అమాయికముగా చూస్తుంది; వెంకమ్మ కూర తరుగుతూ కనిపెట్టుకుంటుంది; పూటకూళ్లమ్మ వళ్లెవాటులో చీపురుకట్ట దాచి ప్రవేశిస్తుంది; మీనాక్షి వెంట నంటుతుంది; యోగిని సైగచేస్తుంది; మహేశముకూడా పెళ్లికూతురై ప్రవేశిస్తా నంటాడు.

ఇంతమందిలో ఎవరి సెంచుకుందికీ పాలు పోక అప్పుడు నేను అటూ ఇటూ 'కన్యాశుల్కము' పుటలు త్రిప్పుతాను. అదునాలో అందరికంటె మొదట మధురవాణి కానవస్తుంది. ప్రథమరంగములోనే మధురవాణి మాట వస్తుంది. ఆ కిమ్మట మధురవాణి ఇంట్లో గది! రామప్పంతులు కుర్చీమీద కూర్చుండగా మధురవాణి యెదుటనిలుచుండుట చూస్తాను. ఆమె ఎట్టిదో, ఎందుకో అంటట తెలుసుకొనబోతాను.

మధురవాణి ఒకవేశ్య. విజయనగరము నాట్లకులు. 'సంజీవరావు' గారి కటాక్షమునీడలో కొన్నాళ్లు ఉన్నది. 'ఆయన నాస్తుడు గిరీశము ఆమెను వుంచాడుగాని డబ్బుకి యటామటీగావుండే' దట. సంజీవరావుగారి సమాచారము 'అల్లరి'గా పరిణమించిందట. అది మరపురావడముకుపగా రామప్పంతులతో మధురవాణి బయలుదేరుతుంది. అంతోపున ఆమెయింట్లో నాటకపు రెండవరంగము ప్రదర్శించబడుతుంది. అప్పుడే మనకు పూటకూళ్లమ్మతో ఆదిమ, అంతిమ పరిచయము లభిస్తుంది. రంగమంతటిలో, విమర్శకదృష్టికి, మధురవాణే అధిక మాకర్షముగా ఉంటుంది.

మధురవాణిలో మాంచి సంభాషణ చాతుర్యము కలదని మొట్టమొదటనే స్పష్టమవుతుంది. ఎవరిదగ్గర ఏవిధముగా మాట్లాడవలెనో ఆమె కెంతో బాగా తెలుసును. ఒక్కరంగమందు, ముగ్గురితో మూడువిధాల, అతిస్వాభావికముగా అగపడేటట్లు పలుకుచుండుట చూడగా, మనకీ మధురవాణి ముందుముందు రామచంద్రపురం అగ్రహారము 'సమూలం రాణిగా ఏలగలుగుట' ఆశ్చర్యము జనింపజేసే విషయము కాజాలదు.

గిరీశమువంటి వ్యక్తిచేతులలో పడిఉండినా, ఒప్పుకోవలసిన తెలివైన 'పిల్ల' మధురవాణి. 'నేను యేమో ఉద్యోగాలూ ఊళ్లూ యేలి తనతో వైభవం వెలిగిస్తాననే నమ్మకంలో వుంది' అని గిరీశము నవ్వుకుంటాడు. కాని మధురవాణి అంతర్గుద్ధిగా ప్రవర్తిస్తున్నదా అని కనుగొనలెము. ఈ విషయములో అతనిది మధురవాణి కందనిబుద్ధి కావచ్చుగాని ఆమెమాత్రము అతనిని వదలించుకొన జూచుచుండకపోలేదు. రామప్పంతులుతో ఆమె గిరీశమును గూర్చి ఒనర్చిన ప్రసంగములో బూటకపుధ్వని మనకు వినబడుచునే ఉంటుంది. గిరీశమంటే సదభిప్రాయమున్నది. కాని అతనిమీదనే నమ్మకముంచుకొనుటకేనా వేశ్య. అందువల్లనే రామప్పంతులు 'వుంచుకోవడానికి అంతాసిద్ధం' చేస్తే అతనితో బయలుదేరుతుంది మధురవాణి.

మధురవాణి ఎట్టిదో తెలిసికొనుటకు ఆమెనుగూర్చి అందఱూ ఏమనుకుంటారో పరిశీలించాలి. అప్పుడు మన మామెపై అభిప్రాయము నేర్పరించుకొనుట సాధ్యమవుతుంది. వ్యక్తిత్వపరిశీలనకిది యొకమార్గము.

'మధురవాణి అంటూ ఒక వేశ్యాశిఖామణి యీ కళింగరాజ్యంలో వుండకపోతే, భగవంతుడి సృష్టికి యెంతలోపం వచ్చివుండును?' అని కరటకశాస్త్రి అనుమానపడతాడు. 'నువ్వు మంచిదానివి. యెవరో కాలుజారినసత్పురుషుడి పిల్లవై వుంటావు' అని సౌజన్యారావు అభిప్రాయపడతాడు. లుబ్ధావధాన్లకి మృదువు చేతులూ, తల, తల దగ్గర చేస్తే... ఘుమఘుమా' కలిపి మధురవాణి 'మంచి బుద్ధిమంతురాలు'గా కానవస్తుంది. మిత్రముమీద అందఱూ ఏదోవిధముగా ఆమెను మెచ్చుకునేవాళ్లే. గిరీశము మాత్రము మధురవాణిని 'నాచిడెవిల్', అంటాడు. అయినా 'బ్యూటిఫుల్ నాచిడెవిల్' లెండి. 'నాచిగర్ల్స్ 'అంటే అతనికి 'పొజిటివ్ యువర్కన్స్' డామిట్! అంతా ఇన్సిన్సిటీయే' అట! అయితే గిరీశమునకు మధురవాణియందలి వేశ్య మాత్రమే కనబడింది. ఆమె ఇతర గుణములలో అతనికి పరిచయము కలుగు అవకాశము లేకపోయింది.

నాటకమున మధురవాణి వ్యక్తిత్వము పరిపూర్ణముగా ప్రకటించబడలేదు. కాని చిత్రితమైనంతవరకు మాత్రము అంతా ఎంతో స్ఫుటముగా కానవస్తుంది. అట్లుగా కరటకశాస్త్రి ఆమెను 'త్రిలోక సుందరి' వని పొగడినప్పుడూ, శిష్యుడు 'దాని నవ్వు పట్టుబడాలని నిదానిస్తున్నప్పుడూ మనకామె సౌందర్యము కొంత కానవస్తుంది. రామప్పంతులు 'సొగసుకత్తెల అలకలో కూడా అదో శృంగారం' గ్రహిస్తాడు, ఆమె అందము కొందఱి నాకర్షించగలుగుతుంది. అందమును ప్రదర్శించి ఆమె కొంతకార్యము సానుకూలము చేస్తుంది.

మధురవాణికి విద్యకూడా ఉన్నదని మనము నమ్మవచ్చును. ఆమెకు 'గిరీశము కొంతకాలం యింగిలీషు చదువు చెప్పేవాడు.' ఆమెకు 'మృచ్ఛకటికము' తెలిసిన నిదర్శనాలు ఉన్నవి. 'బుద్ధిమంతురాలైన తల్లి తరిఫీదు' చేత మధురవాణి 'విద్యా' సౌందర్యాలు దోహదంచేసి 'పెంచుచున్న'దట. 'మాతల్లి గర్భమూ'అని, ఆమె నా చెవిలో గూడుకట్టుకుని బుద్ధులు చెప్పబట్టిగాని, అని మధురవాణి తనకు తల్లే ప్రాథమిక సంస్కారము ఇచ్చిందని అడుగడుగుకీ సూచిస్తూ ఉంటుంది. ఆరితేరిన మధురవాణి వీణ వాయించుటలో వింతవిషయము లేదు.

మధురవాణి హృదయ మెట్టిది? 'వృత్తిచేత వేశ్యని గనక చెయ్యవలసిన చోట్ల ద్రవ్యాకర్షణ చేస్తానుగాని, మధురవాణికి దయాదాక్షిణ్యాలు సున్న అని తలచారా'? అంటుం దామె. 'వేశ్య అనగానే అంత చులకనా పంతులుగారూ? సానిదానికి మాత్రం నీతి వుండొద్దా?' అంటుంది. 'నా తలచుకో లేదు... పూటకూళ్లలనూ, సీమకుక్కలనూ దూరంగా వుంచడానికి ఆలోచిస్తున్నాను' అంటుంది. ఇదే ఆమెలో పరివర్తనము. 'వెయ్యిరూపాయలకంటె ఒక ముద్దు యెక్కువ విలవా?' అని సౌజన్యారావు ఆశ్చర్యపడినప్పుడు మధురవాణి సుదృఢత్వము వహిస్తుంది.

వేశ్య వ్యభిచరించుట ప్రమాదము కాదుగాని, మధురవాణికి పొద్దుతో ఎట్టి సంబంధ మున్నదో కనుంగొనవలసి ఉన్నది. 'పొద్దును నౌకరులా తిప్పుతున్నాను కాని అధికములేదే' అని మధురవాణి పలికినమాటలో నమ్మకము ధ్వనిస్తున్నది. కాని రామప్పంతులు లేనిసమయాన నలుగురినీ తెచ్చి పేకాడుచుండుట ఆమె అలస ప్రకృతిని కొంత సూచించకపోదు. రామప్పంతులంటే ఆమె అత్యున్నతిష్టవిధముగా కానరాదు. అతడిని తనవలదనకూ అల్లరి పెట్టుతూనే ఉంటుంది. లుబ్ధావధాన్లు 'మధురవాణికి మీదగ్గర భయం భక్తీ కూడా కద్దు' అన్నప్పుడు రామప్పంతులు 'వుంది, కోపంవొస్తే గడ్డి పరకంత ఖాతరు చెయ్యదు. పరాయిమనిషి వున్నాడని అయినా కానదు.' అంటాడు; కొండొకచోట 'తిక్కలంజ' అని తిట్టుకుంటాడు; ఆమె నెప్పుడూ అనుమానిస్తూ ఉంటాడు.

మధురవాణి అంత నాటకానికీ అతి ముఖ్యమైన స్త్రీపాత్రము. ఆమెవలన కథ సూటిదారిలో ప్రవహిస్తుంది. కథ యెదురు తిరిగితే 'చక్రం అడ్డువేయ' గలిగినంత ధీమా ఆమెకున్నది. అధైర్యము ఎక్కడా ఆమెయందు తోచబోదు. పరిస్థితులు బాగా పరిశీలించి తదనుగుణముగా సూటిగా ప్రవర్తిస్తుంది. కథలో చిక్కు (Complication) తీసుకొని వచ్చునదీ, విడగొట్టునదీ కూడ మధురవాణే. రామప్పంతులుచే శౌక్యచర్చ చెప్పించుకుని, కరటక శాస్త్రితో కార్యాలోచనచేసి, తెర వెనుకనుంచి సమయోచితంగా హంగుచేస్తుంది. చతుర్థాంక ప్రథమరంగములో ఆమె తనపని ఎటువంటి నటనావైవిధ్యము, వైదగ్ధ్యముతో నిర్వహిస్తుందో చూస్తే, కరటక శాస్త్రికి ఆమె యెంత ఉపకారము చేసినదీ తెలిసివస్తుంది.

తరువాత మూలకథ అయిన కంటె వృత్తాంతమూ, దానితో బలవత్తరమైన నాటకవేగమూ వస్తవి. మధురవాణి కంటె 'తాంపీ గదపలో తాలుపెట్ట నివ్వదు' అనుట గదిలో చిక్కుకున్న వ్యక్తుల రక్షణార్థమే అయినా, రామప్పంతులు ఇంటినుండి మరలుటతో కథావస్తువునకు క్రొత్తనడక వస్తుంది. అప్పుడైనా మధురవాణి మనోధైర్యము సన్నగిల్లదు. లుబ్ధావధాన్లుమీది దోషారోపణ అందరికీ అందోళన కలిగించినా, సమస్యావిచ్ఛేదన మాత్రము తనకు తప్పక తెలుసును.

వేడికోలు

[illegible]

[illegible]

[illegible]

ప్రవరుని సంసార సుఖము.

[illegible]

[illegible]

చ॥ జనకభుజావనీజముల చల్లని నీడ వసించియుండు నం
దనులు జగంబున న్సుఖులు తండ్రి మృతుండయి చన్నఁ బిన్ననాఁ
డ నిజకుటుంబభారము గడంగి వహించుచుఁ దీవ్రదుఃఖవే
దనబడువారపుణ్యులు విధాత్రుని చేత భుజంగమేశ్వరా!

—మార్కండేయపురాణము.

అని కదా సారమతులు వచియించెదరు. ప్రవరుని విషయమున నిట్టి కష్టములు లేవు. ప్రవరుఁడు జీవత్తాతపాదుడు. అగుటనే ఈ విషయమున ఆతని కెట్టి కష్టములును లేవనుట సంసారశకటచోదనమునఁ దమ చీమునెత్తురులు వెచ్చించి యేళ్లు గడపిన ఆతని తల్లిదండ్రులు పురాణదంపతు లగు పార్వతీ పరమేశ్వరులవలె సుఖులై కూడియుండి ఇంటిపెత్తనము చక్కఁబెట్టు చుండిరి. ఎట్టి లోపాలోపము లున్నను అనుభవశాలులు, అనురాగయుక్తులు నగు తల్లిదండ్రులే సవరించుకొని పోవుచుండఁగా ఆ కుటుంబి హృదయము సంసారవిషయమున ఆందోళితము కాలేదు; చింతావకుంఠితము కాలేదు. ఆతని సౌఖ్యతురంగమునకు కశాఘాత మనునది లేనేలేదు. ప్రవరునకు సంసారమున సుఖమేకాని బాధ్యతలేదు, అనుభవమే కాని శ్రమలేదు.

ప్రవరుని కుటుంబసుఖమునకుఁ గారణభూతమైన మఱియొక విషయము అనుకూలవతియగు భార్యాలాభము. వాసయోగ్యమైన గ్రామము, తఱుఁగని పాఁడిపంటలు, ఇలు దీర్చెడి తలిదండ్రులు ఉన్నను సంసారికి వహ్నిసాక్షిక మగుసఖ్యమున జన్మాంతమువఱకు పార్శ్వవర్తిని యై మెలఁగు కులకాంత అనుకూల కాదేని ఇసుమంతయైన శాంతిసుఖములు లభింపవు.

క॥ చెప్పిన పని యొనరించిన
యప్పఁతుక కల్లు గహన మది సదన మగుఁగా
జెప్పినపని యొనరింపని
యప్పఁతుక గల్లు సదన మది గహన మగున్.

—చాటుధా.

అనుమాట మంచి అనుభవముమీఁద చెప్పినది కదా! భార్యావిషయమునఁ గూడ ప్రవరాఖ్యుఁడు మంచియదృష్టవంతుఁడు. "కమనీయ కౌతుక శ్రీవిధిఁ గూఁకటుల్ గొలిచి చేసినకూరిమి సోమిదమ్మ" ఆతనిని సౌభాగ్యవహయై సేవించుచుండెను. అభ్యాగతసేవాపరతంత్ర సకలజీవనుఁడైన ప్రవరాఖ్యునకు ఆతనిభార్య సర్వవిధముల తగినది. ఎంతమంది అతిథులు వచ్చినను ఆమె వండుటకు చిరాకుపడదు. అతిథులు అర్ధరాత్రి వచ్చినను ఆమె ఆనందములో వారికిఁ గావలసిన పదార్థములనెల్ల వండిపెట్టును. సహధర్మచారిణి సౌజన్యమువలన ప్రవరుని అతిథిపూజాభిలాష కార్యరూపము దాల్చెను. అందువలన ఆతఁడు గృహమేధి ప్రవరుఁడయ్యెను, "వలపుఁగా, సనుపుఁగా, దగవుఁగా, బ్రియంబునుఁగా" సోమిదమ్మవలన నాతనికి నిండారినవి. సహధర్మచారిణి తలలోనాలుకయై తన్నెప్పుడును ఎడఁబాసియుండని పదదాసియై సేవించుచుండ ప్రవరుఁడు అనంతమగు సంసారసుఖ మనుభవించుచుండెను.

ప్రవరుని సంసారసుఖమునకుఁ గారణభూతమైన వేఱొకవిషయము "విభవానుగుణమైన ఆతని వితరణోన్మేషంబు" ధనమునకు గతులు మూఁడు—భోగము, దానము, నాశము అని 'కట్టక, కుడువక, యొరులకుఁ బెట్టక, 'ధనము గాఁపున్నదయ్యాలఁవఱుమువారి'సంపదకుగతి నాశనమే. అట్టిది సుఖమీయఁజాలదు. సుఖకరమైన లక్ష్మీకి త్యాగభోగములు రక్షలు. భగవంతుఁడు తన కిచ్చిన సంపదను తానసుభవించుటవలన కలిగెడి ఆనందము ఆసంపదలోఁ గొంత యితరులకుఁ బంచియిచ్చుటవలనఁ గలిగెడు తృప్తితో మిళితమైనప్పుడే కుటుంబి జీవనము అవంధ్యజీవన మగును; ఆతని సంసారసుఖము సమగ్ర మగును. ప్రవరుని ధనసంపద భోగము, దానము అను రెండుగతులను బొంది ఆతనికి సావధికముగాని సంసారసుఖము నిచ్చినది.

"చెక్కుటద్దములందు జిగివెల్లువలు చిందు
రమణీయ మణి కుండలములు"

చెవులకు—

"పసిఁడివ్రాఁత చెఱంగు మిసిమి దోఁపఁ జెలంగు
నరుణాంశు కోత్తరీయంబు"

భుజములమీఁద—

"సరిలేని రాకట్టు జాళువా మొలకట్టు"

నడుమునకు—

"కాశికాముద్ర యిడిన యుంగరము"

వ్రేలికి—

'పసిఁడితోరము' బాహువునకుఁ— బెట్టి ఆతఁడు తన ధనమును భోగించినాఁడు. అతిథిజనులకుఁ బెట్టి ఆతఁడు తన ధనమును త్యాగము చేసినాఁడు—ప్రతిదినమును ప్రవరుని గృహాంతరమున అతిథిజనములు పావనస్నానవిధాన్నపానములచేత సంతృప్తులగుచు ఆతని అభ్యాగత సేవాకాంక్షకు ఫలసిద్ధియు, ఆతని గృహస్థ ధర్మమునకు వినియోగమును గలిగించి ఆతనికి తృప్తిసుఖముల నిచ్చుచుండిరి.

ప్రవరుని కుటుంబసౌఖ్యమునకు సహకారియైన మఱియొండు విషయము 'అజస్రశుశ్రూషావికస్వర హృదయంబగు ఆతని శిష్యగణము వటువులకు విద్యగఱపి వేదవిద్య పారంపర్యముగ వెలయించుట ఆర్యవిప్రులకు విధ్యుక్తధర్మము. అంబురుహగర్భ కులాభరణమును అనారతాధ్యాపన తత్పరుఁడును అయిన ప్రవరుఁ డా కారణమున శిష్యులను చేరఁదీసి వారికి వేదవిద్యల నేర్పెను. అట్లగుట నాతఁడు స్వధర్మసేవ యథామతిని నిర్వహించితినిగదా యను సంతోషసుఖమును బొందఁగల్గినాఁడు. ఇట్టి సంతోషసుఖమేగాక ప్రవరునకు ఆతని శిష్యులవలనఁ బ్రత్యేకసుఖముకూడఁ గలిగినది. ఆతనియొద్ద విద్యాభిక్షను గొను విద్యార్థులు గురువునకు పంగనామములు పెట్టు రకముగాక ప్రవరుఁడు అరుణోదయమున వరణానదికి స్నానమునకుఁ బోవునప్పుడు సయితము ఆతని ననుసరించుచు నెల్లవేళల నాతనికిఁ దోడునీడలై క్రీడించుచు సచ్ఛాత్రులై యుండిరి. అట్లగుట వారు ప్రవరుని అనారతాధ్యాపన తత్పరత్వమునకు ఉచితోపయోగ్యవృత్తి నాపాదించి అందుచే ఆతని సంసారసుఖమునకు సమగ్రత్వమును సంపాదించిరి.

ప్రవరుని సంసారసుఖమునకుఁ దోడ్పడిన మఱియొండు విషయము ఆతని నియమబద్ధమైన జీవనము. ఎవఁడు తనజీవనమును నియమబద్ధ మొనర్చుకొనునో వాఁడు ఆరోగ్యవర్ధమానుఁడును సుఖియు నగును. పెందలకడ లేచుట, అరుణోదయమున శీతలజలస్నానము చేయుట, రమణీయప్రకృతికి వేలమువట్టు అగు నదీతీరమున సమిత్కుశార్థ సంచరణము—ఇత్యాది నియమములను ప్రవరుఁడు దినదినము పాటించును.

సీ॥ వరణా తరంగిణీ దర వికస్వరనూత్న
కమలకషాయ గంధము వహించి
ప్రత్యూష పవనాంకురములు పైకొను

బ్రాహ్మీముహూర్తమున ప్రవరుఁడు ప్రతిదినమును నిద్రమేల్కొనును. అప్పుడాతఁడు శిష్యసమేతుఁడై నదికిఁ బోవును. అందాతఁడు దోపతులు ఉదికికొని అఘమర్షణస్నానము ఆచరించును. పిమ్మట ఆతఁడు సాంధ్యకృత్యమును దీర్చికొనును, సావిత్రిని జపియించును; ఆ నది సైకతస్థలిని కర్మసాక్షి కెఱఁగును. సస్యశ్యామలములైన ఆప్రాంతభూములందు ఫలసమిత్కుశ కుసుమాది బహుపదార్థములను దేవతార్చనార్థము సంగ్రహించుకొని శిష్యులతో నింటికి వచ్చును. ఇట్టి నియమముల నవలంబించి తదాచరణమునఁ 'బ్రజ దన్ను మెచ్చిచూడ' ప్రవరుఁడు ఉదంచితసౌఖ్యమునఁ దేలియాడెను.

ప్రవరుని సంసారసుఖమునకు దోహద మొసఁగిన మఱియొక విషయము నిత్యకృత్య సత్కర్మ కలాప నిర్వర్తనమువలన నాతనికిఁ గలిగిన తృప్తి, లేఁబ్రాయముననే వివిధాధ్వరముల నిర్వహించిన తృప్తి, ప్రతిదినక్రమమున 'వేలిమి, సురార్చన, విప్రసపర్య మున్నగు వైదికకర్మల నిర్వర్తించుచున్న తనివి కర్మశక్తి తియైన ఆర్యావర్త దేశమునఁ బుట్టి వివిధాధ్వర నిర్మల ధర్మ కర్మ దీక్షా పరతంత్రుఁడైన ప్రవరుని సంసారసుఖమును పోషించినవి. తన సంసారసుఖమునకుఁ బోషణ మిచ్చిన వైదికకర్మనిష్ఠలయందు ఆతఁడు పూర్తిగ నిమగ్నుఁ డయ్యెను గావుననే ఆతనికి అరణులు, దర్భలు, అగ్నులు ప్రియము లైనట్లు అన్యములు గాకపోయెను. ఆ నిత్యాగ్నిహోత్రికి—

ను......లేపును మాపు హవ్యములచేతఁ దృప్తుఁ డావహ్ని
సత్కరుణాదృష్టి నొసంగు సౌఖ్యము
అగ్గల మైయుండి ఆతని సంసారసుఖమును రెట్టించెను.

ఇట్లు వాసయోగ్యమైన గ్రామమున కాఁపురముగలిగి, పెక్కు చందాలం బంకుమాన్యక్షేత్రములుకలిగి ఒకప్పుడును తఱుఁగనిపాఁడి కలిగి, అతిథిజనుల రాకపోకలచే పావనమైనగృహము కలిగి, ఇలుదీర్చు తలిదండ్రులు కలిగి, సౌభాగ్యవహయై భజియించుభార్య కలిగి, తోడునీడ లైనశిష్యులను కలిగి, ప్రవరుఁడు నిరవధికమైన సంసారసౌఖ్యమునందు ఓలలాడెను. అట్టి ఆతని సుఖమునకు దివ్యత్వమిచ్చినది ఆ కుటుంబమునందలి వివిధ వ్యక్తులనడుమ నెలకొనిన పరస్పరప్రేమ. ప్రవరుని నిలయము నిజముగా ప్రేమనిలయ మనవచ్చును. చూడుఁడు. ఆయింటియందు తల్లి ప్రాజ్ఞుఁడై యజ్ఞము నొనర్చి సోమయాజి యైనతనకుమారుని పిట్టదోషము తగులునని యో మఱియేమో ఎప్పుడును సంధ్యలయందు నిలువెళ్లనీక రక్షించును; ఆయింటియందు తండ్రి తనయుని "నిముసంబు గానకయున్న నూరేళ్ల నరయును" ఆ యింటియందు యజమానుఁడు తాను కార్యార్థియై యెక్కడకుఁ బోయినను కడువృద్ధులగుజననీ జనకులకు భోజనమువేళ యతిక్రమించి వారు ఆఁకలిచే సోలుచు, జింతతోఁ దన్నెదురుచూచుచునుండకుండ వేళకే యింటికిఁ జేరుకొనుచుండును. ఆయింటియందు యజమానురాలు పతికి అనుకూలవతియై ఆతని మనసులో వర్తించును. ఆ యింటియందు శిష్యులు గురువర్యునకుఁ దోడునీడలై క్రీడింతురు. ఇట్లు ప్రేమసూత్రముచే నిబద్ధమైన వ్యక్తులు గల సంసారమునకు అధిపతియైనవాని సుఖము కొలందులు పెట్టఁదరముకానిది. వానికి భూతలమునందే సశరీర స్వర్గసుఖము సమకొనియె నన్నమాట.

ప్రవరుని అగ్గలమగు నిట్టిసంసారసుఖ మనుభవించువానిఁగాఁ జిత్రించుటవలనఁ గావ్యమున సిద్ధించిన పరమప్రయోజన మేమి?

వైరాగ్యోదయము

వాడ్రేవు శ్రీరంగనాయకమ్మగారు, శ్రీ రాజా మంత్రిప్రగడ భుజంగరావు బహద్దరు జమీందారువారికుమార్తె.

క॥ ధారుణి వైరాగ్యోదయ
మేరీతిం గలుగునంచు నెంతయుఁ జింతం
గూరిన మది నూహింపఁగ
నారాయణ! యొక్కనాఁడు నాకుం దోఁచెన్.

గీ॥ ఎటులంటేని వినుమింక నే వచింతు
గట్టిగా నీదుదయఁజూపఁ గడఁగితేని
నీవ యొక కారణంబును నెమ్మిఁ గల్ప
నంబుఁ జేయుదు వీరీతి నంబుజాక్ష!

చ॥ సకల చరాచరంబులను జక్కఁ గనుంగొనఁజాలు నీకు నేఁ
బ్రకటన సేయ నెంచు టది పల్కుఱ విన్నను నవ్వరే యొరుల్
పకపకమంచు; నవ్వినను భావమునం దొకయించుకేనియున్
వికటముగాఁ దలంపకుము; వెంగలినైదును గాని యచ్యుతా!

గీ॥ తల్లిదండ్రులు ప్రేముడిఁ బిల్ల లాడు
కూర్మి వాక్యంబులకుఁ జెవిఁ గూర్చుచుంద్రు;
జగతి సర్వంబుఁ గలిగించుజనకుఁ డీవు
వికటవాక్యంబులకునైన వీ నొసఁగవె!

క॥ కించిజ్జ్ఞుఁడాల నగు నే
నంచితగతి నీకుఁ దెల్ప నాలోచనలో
మించె న్నాయభిలషితం
బెంచి భవద్ధృదయమందు నేర్పడ వినుమా!

క॥ ధారుణి నొకకడ వెలయుం
బేరున నుజ్జయిని యనఁగఁ బెంపగు పురియుం
జేరి వీరున కెన యనఁ
బౌరుషవంతుండు గలఁడు భర్తృహరి యనన్.

చ॥ ఇలఁగల సర్వభోగములు నెన్నఁడుఁదన్నడఁబాయకున్కి ను
జ్జ్వలతరమించి యున్నిటను జాలఁ బ్రశస్తివహించి మించి యా
క్కలిమిపడంతి చంచలతఁగానక యింట వసింపఁ బ్రీతి న
ప్పలుకువెలంది యాస్యమునఁ బల్కుఱ నృత్యమొనర్ప వేడుకన్.

ఉ॥ చారుపతివ్రతామణి సుచారువు భానుమతీ సమాఖ్యత
న్నేమముఱుపాటు కించుకయు నెన్నఁడుఁ జెందక భక్తి యుక్తితో
నేమమునుమీఱఁ గొల్వ నవనిం గన లోకయింత గానకు
ద్దామభుజాబలంబునను దద్దయుఁ బేరును బెంపుఁగాంచుచున్.

గీ॥ ఒక్కనాఁడు విలాసార్థ ముత్సహించి
భానుమతి తన్నుఁ జేరి సుభాష లాడ
నిష్టగోష్ఠీవినోదాల నెసఁగుచుండ
మేడపై నాతఁ డెంతయు మెలఁగు చుండె.

ఉ॥ గొబ్బునఁ దూర్యనాదములు గూడి చెవింబడ నార లేమ యుం
చుబ్బుచుఁ జూడ నేగ నట నోయి పరాత్పర! వారు గాంచి ర
య్యబ్బ! యచేతనాంగమును నాస్తయుతంబుగ నేగుదాని న
య్యబ్బుర మే మటంచును నిజాంగన తన్నటఁ బ్రశ్న సేయఁగన్.

క॥ మనమున నాశ్చర్యము గడుఁ
బెనఁగొన నది మాటుసేసి ప్రియుఁడను వనితా!
వినవే లోకాచారము
ననుసరణము సేయ నేగు నంగన యనుచున్.

క॥ వామాక్షి సహగమనమును
నేమంబునఁ జేయనేగు నెమ్మిం గంటే?
కోమలినని విభుఁ డాడఁగఁ
నామహిళారత్న మిట్టు లంచు వచించెన్.

గీ॥ సహగమనమును జేయఁగాఁ జనవలయునె?
వనితయుంచును బల్కిన వల్లభుండు
కలఁగిన మనంబుతోడఁ జూడ్కుల నిగిడ్చి
తొట్టుగా మది నూహించె నిట్టులనుచు.

ఉ॥ కాంత యెఱుంగదో యిటులు కారణ మేమి వచింపఁగా మదిన్
వంతజనించె; సత్కులజ, వాసియు నన్నెయుఁ గల్గులేమ, నే
నెంతయు దీనిభావమున హీనమతిం గనుఁగొందునంచుఁ దాఁ
జింతనఁజేసి, నాఁడె తన చేడెను వీడి రయంబు మీఱఁగన్.

గీ॥ నేటయున్ బల్ నెపంబును వే ఘటించి
దుర్గమారణ్య పదములఁదోడని చని
యాప్తుఁ డొకాని నొక్కని నమరఁ బిలిచి
చెప్పఁ బంచెను దా మృతిఁ జెందినట్లు.

గీ॥ తల్లిరో! నీదునాథుండు చెల్లెనమ్మ!
బెబ్బులికిఁ జిక్కి; యని వాఁడు బిట్టు వగవ
వార్త చెవినూఁదెనో లేదో! వనిత నేలఁ
గూలి తన ప్రాణములు వేగ గోలుపోయె.

గీ॥ తన సతీరత్న మిట్టులు చనిన తెఱఁగుఁ
దిరిగి వే వచ్చి వేగరి తెలుప విభుఁడు
బెదరు గుదిరిన మనమున వీడుఁ జేర
నూరి వెలుపలఁ గనె శవ మూర! యనేఁడు.

గీ॥ కాంచి వే ఘెట్టుగా విలపించె నిట్లు
నిక్కమా నీదు మరణంబు నెలఁత! నాదు
సత్యహీనంపు జాపునఁ జచ్చితీవు
నిక్కముగ; నేను జావంగనేర నైతి.

చ॥ పరమపతివ్రతామణిరొ! భానమునం దిటు తొనటంచు నే
నెఱుఁగఁగనైతి; నీమనము నేఁ దెలియంగలవాఁడఁ గాను; నీ
మరణముఁ గాంచి జీవముల మానిని! పాయక యుంటి నేను రా
వరయఁగనేక నీవు సరి యాఁగుము నీవెనువెంట వచ్చెదన్.

క॥ అని వగఁగూరిన మతిఁ జిం
తనసేయుచునుండ నండఁ దథ్యముగాఁగన్
మునివరుఁ డొక్కఁడు మృత్పా
త్రను బగుల నడంచి బిట్టు దా వలపోయన్.

గీ॥ ఏల యీలీల జాలిని గూలి తనుచుఁ
బృచ్ఛసేయంగ మానియు నిట్లు వల్కు
నయ్యయో! యీ ఘటంబున కరయ నీదు
పత్నిఘటమునకును భేదభావ మేమి?

గీ॥ దేహము, ఘటంబుఁ బాంచభౌతికము, పోవు
నెప్పటికినైనఁ దమ తమ యిక్కలఁ గన;
నేల చింతిల్లి? నీవును నేనుగూడ
నట్టివారమె కా, మది నరయు మనిన.

క॥ వైరాగ్యోదయ మగుడున్
వారని భక్తిని మునీంద్రు వరపాదంబుల్
చేరఁగ శిరమున; నాతఁడు
ధారుణి సాష్టాంగముగను దగఁ బడ మునియున్.

గీ॥ వానిమనమున భక్తిని నఱల నాటి
తన తెఱంగున వేవేగ దాఁ జనుటయు
భర్తృహరి యంత దుఃఖభావంబు వీడి
భవహరంబైన వైరాగ్యపదవిఁ గాంచె.

క॥ నీవే మానీంద్రుఁడవై
యీవిధమునఁ బోధఁజేసి యీతనికి దయన్
వే వైరాగ్య మొసంగితి;
దేవా! నావిషయమందు దిక్కగు మట్లే.

క॥ కావున నళినదళాక్షా!
యేవెరవునఁ జింతసేయ నేలా నాకున్
వేవే సమయము చనుదే
నీవే వైరాగ్యవృత్తి నెగడింతు మదిన్:

పంచ॥ మానివంద్య! భక్తలోక మానసాబ్జ బంభరా!
దీనజన కృపావనా! తదేకనిష్ఠ మీఱ నో
శ్రీనివాస! నీపదాబ్జ సేనఁ జేతు నెప్పుడున్
మానసమున నిట్టులంచు మానఁబోక భక్తితోన్.

సీ॥ శ్రీకాంత నురమునఁ జెన్నుమీఱ వహించి
కౌస్తుభమణిఁ దాల్చి కంఠసీమ
శంఖచక్రముల హస్తద్వయి ధరియించి
గదయు శార్ఙ్గము రెండుకరముల నిడి
మణిమేఖలను నడుమున నంటఁ గీలించి
భర్మచేలము మేనఁ బాదుకొలిపి
కస్తురికస్తురితిలకమును నుదుట దిద్ది
యాదల మకుటంబు నలవరించి

గీ॥ వెలయు నీ సర్వమంగళవిగ్రహమును
నామనఃపద్మపీఠమునను సభక్తి
కంబుగాఁ గీలుకొలిపి నిక్కంబుఁ బూజ
సేయుదుంబూన్కిమైఁ; గృపసేయుమయ్య!

విరాటపర్వము—తిక్కన స్వతంత్రరచనము.

నిడమర్తి సత్యనారాయణమూర్తిగారు, బి. ఏ., సారస్వతసమాజము.

తిక్కనసోమయాజి తెలుఁగు వాఙ్మయమున నగ్రస్థానము వహించి ఆయిదాఱు శతాబ్దములనుండి తెలుఁగు వాఙ్మయ ప్రపంచమునే కాక తెలుఁగువారి నెల్లరను నిరంకుశముగ శాసించుచున్న ప్రతిభాశాలి. నన్నయ శ్రీనాథాదులు తేనని వారును గూడ నితని భారతమును విని సమానముగ నానందించుచున్నారు. తెలుఁగువారిజాతీయజీవనమునకుఁ జవి నిచ్చి చేవ గలిగించినవి, రెండు మూఁడు గ్రంథములకన్న నెక్కువయుండవు. అవి భారత భాగవత రామాయణములు. వీని యందలి కథలు తెలుఁగు కవులచేఁ సృష్టింపఁబడలేదు. ఇతివృత్తములను సంస్కృతమునందుండి గైకొని మాతృకలను చాలవఱకు అనుసరించుచు, తమ స్వతంత్రభావనకు తగిన యవకాశ మిచ్చుచు, తమ కవితాప్రతిభను జాటుచు వచ్చిరి. వీరియందెల్ల తిక్కన తన యద్భుతసామర్థ్యములవలన మిన్నయై పాఠకలోకము నలరించుచు వారికి ఆశ్చర్యసంభ్రమంబులను గూర్చుచున్నాఁడు. ఇంతటి యుత్కృష్ట కవిత్వ రచనా విశారదుఁ డయ్యును ఇతఁడు 'కవిగాని, పండితుఁడుగాని, రాజకీయవేత్త గాని కాఁ' డని కొందఱు వాదించుచున్నా, రనినచో మన కాశ్చర్యము గలుగక మానదు.

వ్యాసభగవానుని సంస్కృతభారతమును భాషాంతరీకరణ మగుటచే ఆంధ్రమహాభారతమునందలి గుణములెల్లను వ్యాసుని వనియు, దోషము లెల్లను అసమర్థుఁడగు తెలుఁగురచయిత వనియు గొందఱివాదన. ఇతివృత్తమును సృష్టించి కల్పనా కౌశలమును (Creative genius) రచనాకౌశలముతో మేళగించినఁ గాని మహాకవిలక్షణములు గలుగఁజాలవని మఱికొందఱి వాదన. ఏది యెట్లున్నను పై యిరువురును గూడ తిక్కనవంటివారికి మహాకవులవరుసలో స్థానమును నిరాకరించుచున్నారు. ఇదెంతవఱకు న్యాయమో యాలోచింపవలసియున్నది.

మొదటిది సృష్టికౌశలము. ఇది మహాకవికి ముఖ్యావసరము. దీనికి నిదర్శనముగ ప్రపంచ సారస్వతమున స్థానము గైకొనిన హోమరు, మిల్టను, షేక్స్పియరు, వాల్మీకి వ్యాస కాళిదాసాదులను జూతము. హోమరు ఖ్యాతిగాంచిన గ్రీసు కవిపుంగవుఁడు. అంధుఁడయ్యును తన 'ఇలియదు' కావ్యమును జిలారుగైకొనిపాడుచు జగత్తును మోహింపఁజేసిన ప్రతిభాశాలి. ఈతని వీరరచనల చవిచూచి గ్రీసులు తమ సామ్రాజ్యపక్షములను ప్రాచ్యప్రతీచీఖండములయంతర్భాగములకుఁగూడ వ్యాపింపఁజేసిరి. ఇట్టికవి తన కథావృత్తములను తనపూర్వులు రచించిన లెందానపదముల నుండి గైకొని వానికి నాకారము నిచ్చి రసపోషణమును మాత్రము చేసెను. ఇట్లే షేక్స్పియరు. అతని నాటకములం దొక్కదాని యితివృత్తమునుగూడ నాతఁడు సృష్టించలేదు. వానిని పూర్వులు వ్రాసిన కథలనుండియును నాటకముల నుండియును గ్రహించి వలయుమార్పులను జేసి రసరూపముల నిచ్చి యమృతములనుగాఁ జేసి దిగంతవిశ్రాంతకీర్తుఁడై ఆంగ్లేయులనేగాక ఇంగ్లీషునేర్చిన సమస్తమానవకోటిభావప్రపంచమునను రాజ్యముచేయుచున్నాఁడు.

మిల్టనుగూడ నిట్టివాఁడే. సుప్రసిద్ధమగు నతని Paradise Lost నందలి యితివృత్తము బైబిలులోనిది. కాని అకథను చలనము, వేగము, ప్రాణము నిచ్చి మిల్టను సైతానువంటి యద్భుతపాత్రమును పోషించి తనకావ్యమునకును, రచనకును అమృతత్వమును సంపాదించెను. ఇట్టిదే వాల్మీకిరామాయణము. రాముని జీవితమును గావ్యముగా వ్రాసి పాడెను. ఇందలి వస్తువునం దేమాత్రము నాతఁడు స్వతంత్రముగ సృష్టించి యుండలేదని ప్రతీతి. వ్యాసుని భారతముగూడ నిట్టిదే. అదియంతయును జరిగిన సంగతి. దీనియందు సృష్టి లేదు. కాళిదాసుని శకుంతలకథగూడ భారతమునుండి సంగ్రహింపఁబడినది. కాని సంగ్రహించిన వస్తువును తమభావనాగ్నియందు గరఁగించి వలసినరూపగుణములను జేకూర్చుటలో వీరిశక్తి యద్భుతము. వీరి నీవిషయమున స్వర్ణకారునితోఁ బోల్పవచ్చును. అతఁడు ప్రాఁతపడినబంగారమును గైకొని కరఁగించి తనహస్తకౌశలముచే రమ్యమగు వస్తువును దయారుచేయుచున్నాఁడు. అటులే యీమహాకవులును పూర్వకవిగ్రంథగ్రథిత మగువస్తువును గ్రహించి తమ యూహ యనెడిమూసయందుఁ గరఁగించి చదువరులను రంజింపఁజేయఁగలకావ్యమును దయారుచేయుచున్నారు. ఇట్లు చేసినమీఁదట చదువరులు వీరికి చౌర్యము గాని, అసమర్థతగాని యారోపించుటకు అవకాశము లేదు. ఈవిధముగ తేయ

టలో వీ రనేకచమత్కారములను జూపుదురు. ఒకొక్కచోటకథ పెంచెదరు ఒకొక్కచోట తగ్గించెదరు. కథాక్రమమును దాఱుమాఱు చేయుదురు. మూలమునందున్నదానిని తీసివైచి క్రొత్త సంగతులను జొన్పుదురు. వీని నెల్లను గూడ సోమయాజి తన గ్రంథరచనమున నుపయోగించి దానికి వన్నె దెచ్చెను. అందుచే నీరెండఱును దమ యితివృత్తములను వేఱొండు స్థలమునుండి గైకొనినను వీరి రచనలుమాత్రము స్వతంత్రము లని పండితపామరు లెల్లరు నొప్పుకొని యున్నారు.

మూలమునం దున్నవిషయమును స్వల్పముగ మార్చి దానికి ఎక్కువ యందమును గూర్చుటలో సోమయాజినేర్పు చూడఁదగినది. భీమునితో ద్రౌపది తాను ఊడిగముచేయుచు, పడుచున్న కష్టమును జెప్పుకొనుచు

పశ్య కౌంతేయ పాణీ మే నైనా ఽ భూతాంహి యాపురా
ఇత్యస్య దర్శయామాస కిణవంతౌ కరావుభౌ॥

20 అధ్యా 25 శ్లో.

(భీముఁడా! పూర్వ మట్లున్న నాచేతు లిపుడెట్లున్నవో చూమని కాయలు గాచిన తన రెండుచేతులను జూపెను).

ఆంధ్ర మహాభారతమున ద్రౌపది.

నున్ననినంబుగా నలుఁగు నూఱియు జందన మట్లు రాచియుం
బన్నుగ గ్రొత్తవైన కలపంబులఁ గూర్చియు నాసుదేష్ణకుం
గన్నుల సన్నలం బనులు గైకొని వారక చేయుచుంటు నుం
మున్నటు లున్న పాణితలముల్ బలుగాయలు గాచె చూచితే?

అనెను. అమినోటివెంట గాయలు గాచె చూచితే యనినపుడు కల్లు కఠిణము కాయలుగాచిన చేతు లామె చూపెనని కవి చెప్పినప్పు డుండదు. 'బలుగాయలు గాచె చూచితే' యని యామె సంబోధింపఁగనె వృకోదరునిగుండె లెన్నవలె కరఁగిపోయినది. ఇట్లే

ఒల్లరు రాజుదేవులును నొద్దులు రాచిన చందనంబు మే
నెల్ల చెమర్పఁగా నలయు కేను శ్రమంపడి నిల్చి నిల్చి య
ల్లల్లన మార్దనం బొనరునట్లుగ నెట్టుకనేని రాచి మీ
తల్లికి భక్తి పెట్టెడువిధంబునఁ బెట్టుదు బ్రహ్మఁదిట్టుదున్.

అనుపద్యమును మూలమునందున్న ధ్వనికంటె నెక్కుడు రసవంతముగనున్నది. 'బ్రహ్మఁదిట్టుదున్' అను పలుకులందు ద్యోతకమగు దుఃఖము వేఱుపలుకుల కందనిది. ఇట్టి చిన్నవాక్యములమూలమున గొప్పభావములను స్ఫురింపఁజేయుట మహాకవిలక్షణము.

తంచేజ్జీవంత మాదిత్యః ప్రాత రభ్యుదయిష్యతి
విష మాలోడ్య పాస్యామి మా కీచక వశంగమమ్
శ్రేయోహి మరణం మహ్యం భీమసేన తవాఽగ్రతః

—(21 అధ్యాయము. 48, 49 శ్లో.)

[వాఁడు,(కీచకుఁడు) బ్రతికియుండఁగా రేపు సూర్యోదయం బయిన నీయెదుట విషముద్రాగి ప్రాణంబుల విడిచెద. భీమసేనా! యిట్లు దురాత్ముఁడగు కీచకునికిలోఁబడుటకంటె నీయెదుట చచ్చుటయే మేలుకదా?]

అని మూలమునందు ద్రౌపది యనుచుండ, తిక్కనపోషితయగు ద్రౌపది

వాని దెగఁజూడవైతేని వాయుపుత్ర
నీవు గనుఁగొన నురినైన నీరనైన
నగ్నినైన విషంబునవైన నేను
మేను దొఱఁగుదు నెట్లు నీయాన సుమ్ము.

యనిన మాటలుగూడ ఎక్కుడు రసవంతములుగా నున్నవి. కీచకుని జంపి భీముఁడు మద్దగా నయియున్న యాతనిని ద్రౌపదికిఁ జూపి నామె

కీచకం ఘాత యిత్వాతు ద్రౌపదీయో పితాంవరా
ప్రహృష్టా గత సంతాపా సభాపాలానువాచహా

—22 అధ్యా. 91 శ్లో.

(ద్రౌపదియు మన కవమానము దెచ్చిన కీచకుండు సచ్చెను. ఇక భయంబు లేదని కలంకదేరి యుల్లసిల్లును నర్తనశాలా నిత్యులం బిలిచి చెప్పెను.) అని యుండఁగా తెలుఁగున

చూచుచుఁ జేరి ప్రేల్కుడుచుచుం దలయూఁచి. విలక్షచిత్తయై
యా చపలాక్షి ముక్కుపయి నంగుళముం గదియించి దీనికై
కీచక యింత చేసితి సుఖత్వముఁ బొందుదుగాక యింక న
క్లేచిన నిట్లు గా కుడుగునే యనుచున్ వెఱఁగందుచుండఁగన్

సింహబల భీముల పోరాటముయొక్క వర్ణనముకూడ నిట్టులే యున్నది.

తయో ర్వ్యాసీత్సు తుముల స్సంప్రహార స్సుదారుణః
నఖదంతాయుధవతో ర్వ్యాఘ్ర యో రివ దృప్తయోః.

(వారిరువురకును నఖదంష్ట్రాయుధంబులయిన మత్తశార్దూలంబులకుంబోలె దారుణంబయి ఘోరధ్వానంబుగల యుద్ధంబు జరిగెను.)

తయో ర్భుజ వినిష్పేషా దుభయోర్బలినో స్తదా
శబ్దస్స మభవ ద్ఘోరో వేణుస్ఫోట సమో యుధి.

—64

(బలవంతు లయినవా రిరువురును బరస్పరము బాహువుల నొత్తుకొనుట వలన వెదుళ్లు పగిలినప్పుడు గల్గు చప్పుడువంటి గొప్పచప్పు డొకటి గలిగెను).

తత స్తద్భవన శ్రేష్ఠం ప్రాకంపత ముహుర్ముహుః
బలవచ్చాపి సంక్రుద్ధా వన్యోన్యం ప్రతిగర్జతామ్.

—70

(ఒక్కొక్క సమయంబున నీ యిరువురు సంక్రుద్ధులై గర్జనలు సేయఁగా నా నర్తనశాల మాటిమాటికి నదరుచుండెను.)

గృహీత్వా కీచకం భీమో వినునావ మహాబలః
శార్దూలః పిశితా కాంక్షీ గృహీత్వేవ మహామృగమ్.

—75

(మాంసార్థియైన వ్యాఘ్రంబు జింకనుంబోలె భీముఁడు కీచకుని బట్టుకొని సింహనాదంబు చేసెను.

అని సంస్కృతమున నున్నది. రహస్యభంగము గాకుండ యుద్ధము చేయవలసిన భీముఁడును, తన యగపాటు ఒరు లెఱుఁగకుండ నుండవలసిన కీచకుఁడును ఇట్లు ఆర్భాటముతోను అట్టహాసంబులతోను యుద్ధముచేయుట సరిగా లేదు. అందుచే తిక్కన

క॥ తన యగపా టొరు లెఱుఁగుదు
రని సూతుఁడు సమయభంగ మగుటకు భీముఁ
డును గొంకుచు జప్పుడు సే
యు నిగూఢవిమర్దన ప్రహారములఁ దగన్.

వ॥ మల్లయుద్ధనైపుణ్యమున్ మెఱయం గడంగిరి.

అని వ్రాసెను.

కొండవ విషయము : తిక్కన్నదు చితముగ మూలమునందు లేని వర్ణనము లను దెచ్చిపెట్టి తన కావ్యమును తిక్కన యెక్కుడు రసవంతముగ నొనర్చెను.

కీచకునిఁ జంపిన భీముని ద్రౌపది మెచ్చుకొనుట సమంజసము. కాని సంస్కృతమునం దట్టిది తత్క్షణమే జరుగలేదు. కొంతకాలము జరిగినతరువాత స్నాన మాచరించి యనని నవలోకించి

గాత్రాణి వాససీ చైవ ప్రక్షాళ్య సలిలేన సా

— 24 అధ్యా 12శ్లో,

తతో మహా నసద్వారీ భీమసేన మువస్థితమ్
దదర్శ రాజన్ పాంచాలీ యథా మత్తం మహాద్విపమ్
తం విస్మయంతీ శనకై స్సంజ్ఞాభి రిద మబ్రవీత్
గంధర్వరాజాయ నమో యేనాఽస్మి పరిమోక్షితా

— 24 అధ్యా. 14, 15శ్లో.

(అంత ద్రౌపది రాజనగరంబు సొచ్చి వంటశాలలో మత్తగజేంద్రుని పోలిన నున్న భీమునిఁజూచి యబ్బురపడుచుఁ గీచకునివలన విడిపించిన గంధర్వరాజునకు నమస్కారములని సంకేతముఁ జెప్పెను). అని యున్నది. తెలుఁగులో నట్లు గాదు. కీచకునిఁ జంపి నీవు సంతోషించితే యనియాతఁడామె నడుగఁగ నామె యిట్లనెను:

కొలువులోపల నిన్న కోప మగ్గలిత్తిన
దలఁకక నిలిచిన ధైర్యమహిమ
నేఁ డింద ననుదెంచి నిర్వికారతఁ బ్రజ
కన్నులుఁ గప్పిన గౌరవంబు
మనవారిలోన నొక్కనినైన బిల్వక
త్సాహంబు సేసిన సాహసంబు

—22 అధ్యా. 61 శ్లో.

లోకదుర్జయుఁ డగు నీ కీచకునిని ప్రే
ల్మిడి రూపుమాపిన కడిమిసొంపు
నూడఁ దలపోయ మెచ్చ సంస్తుతి యొనర్ప
నా దలంచె నీ యుత్తమ నాయకత్వ
మెఱిఁగి నినుఁ గొనియాడ నే నెంతదాన
మహిత విస్మయానంద నిర్మగ్న నైతి.

ఉబ్బలికఁగదగు భీముఁ డామాటలను మిన్నందెను.

ఉత్తరుని సారథిగాఁ గొని తమపైకి వచ్చు నర్జునునిఁ గాంచి ద్రోణుఁడు

స ఏష పార్థో విక్రాంతః సవ్యసాచీ పరంతపః
నాయుద్ధే నవినర్తేత సర్వై్రగపి సురాసురైః
క్లేశితశ్చ వనే శూరో వాసవే నాపి శిక్షితః
అవర్ష వశ మాపన్నో వాసవప్రతిమోయుధి
నేహాస్య ప్రతిమోద్ధార మహం పశ్యామి కౌరవాః.

—39 అధ్యా. 11,12,13.శ్లో.

(ఇదిగో విక్రమంబు మీఱి వచ్చువాఁడు పరంతపుఁ డయినసవ్యసాచియుం దగు నర్జునుఁడు. ఇతం డనికివచ్చెనేని దేవాసురులలోనైనను బోరాడక మరలఁడు. అర్జునుఁడు వనవాసంబు చేయునపుడు మనవలన నెన్నియేని యిడుమలం బెట్టఁబడినవాఁడు. అతఁడు గినిసి యింద్రునిమాడ్కి యుద్ధమున వచ్చి నిలిచెనేని కౌరవులారా మనలో నతనితో నెదురుగ ముందు నిలిచి యుద్ధముచేయగలవాఁ డొక్కఁడు గలఁడె!) అనెను. తెలుఁగున

సింగం బొకటితో గుహాంతరమునం జేడ్పాటుమైనుండి మా
తంగ స్ఫూర్జితయూథ దర్శన సముద్యద్రోషధమై వచ్చునో
జం గాంతార నివాస ఖిన్నమతి నస్మత్సేనపై వీఁడె వ
చ్చెం గుంతీసుత మధ్యముండు స మరస్థేమాభిరామాకృతిన్.
ఈతనితోడి కయ్యమున కియ్యకొనం దగువార లస్మదీ
యా తతసేనలోఁ గలుగు టారయ సంశయ మెల్లభంగి గో
త్రాతనివర్తనంబు సుకరంబ కిరీటి కితండు రుద్రునిం
బ్రీతునిఁ జేసె నా విసమె పెం పెసలారెడు బాహుసంపదన్.

అను పద్యములం దున్న యావేశమును దనుచితమగు వేగమును సంస్కృతమున గోచరించుటలేదు.

భీముఁ డర్జును నజ్ఞాతవాస వత్సరవ్యాప్తి నిపక్షించి చెప్పుచు

ప్రతి యుద్ధ్యేను సమరే సర్వశస్త్ర భృతాం వరమ్
తస్మా ద్యత్రత కల్యాణం లోకే సద్భి రనుష్ఠితమ్
తత్సం విధీయతాం శీఘ్రం మనో హ్యర్థో ఽ భ్యగాత్పరమ్

—52 అధ్యా. 12. శ్లో.

(కాల్గున మసమందఱకును గలిసి విలుకాండ్రమేటి యైన యర్జును నెదిరింతము. లేదా మనసామ్ము పాండవులకుఁ జెందకుండునట్లు లోకులందఱుచే మంచిదని కొనియాడఁబడు సంధియైనను జేయుదము) అనుటయును ఆంధ్రమున

వచ్చినవాఁడు ఫల్గునుఁ డవశ్యము గెల్తు మనంగరాదు రా
లచ్చికినై పెనంగినబలంబులు రెండును గెల్వ నేర్చునే
హెచ్చుగుఁ గుందగుం దొడరు పెల్లవిధంబుల కోర్చుటట్లుగా
కిచ్చఁదలంచి యెక్కుమెయి నిత్తటి బొందగుచేతయుం దగున్.

అనుదానికిని ఉద్రేకమునం దున్న భేదము చదువరుల కెఱుకయే. ఇటులే చాలచోట్ల తిక్కనసోమయాజి మాతృక ననుసరించుచు దానియం దున్నధ్వని ననుసరించి విపులముగ రచించి కథకును సంభాషణమునకు క్రొత్తపోకడలను గూర్చి ప్రాణము పోసజీవముగఁ జేసెను.

అర్జునుఁ డుత్తరునకు కురువీరులను వేర్వేఱ నిరూపించి చెప్పిన స్థలమున మూలమునం దిట్లున్నది.

లోహితాశ్వ మరిష్టం యం వై యాంత్రు మనుపశ్యసి
నీలాం పతాకా మాశ్రిత్య రథే తిష్ఠంత ముత్తర
కృపస్యై త దనీకాగ్రం ప్రాసయ స్యైత దేవ మామ్
ఏతస్య దర్శయిష్యామి శీఘ్రాస్త్రం దృఢ ధన్వినః

—55 అధ్యా. 43,44శ్లో.

(రక్తాశ్వంబులఁ గట్టినదియు పులితోలుఁ గప్పినదియు నగురథంబున నల్లని టెక్కెముఁగొని యుత్తరదిశనున్నవాఁడు కృపాచార్యుఁడు. అతని సేనలసేముందుగఁ బోవునట్లు సారథంబు నడుపుము. అమ్మేటివిలుకానికి నా శీఘ్రాస్త్రచాతుర్యంబు జూపెద.)

కమండలుధ్వజే యస్య శాతకుంభమయ శ్శుభః
ఆచార్య ఏష హి ద్రోణః సర్వశస్త్రభృతాం వరః
సదా మమైవ మాన్యస్తు సర్వశస్త్రభృతామపి
సుప్రసన్నం మహావీరం కురు ష్వైనం ప్రదక్షిణమ్
అత్రైవ చావరో హైన మేష ధర్మ స్సనాతనః
యది మే ప్రథమం ద్రోణః శరీరే ప్రహరిష్యతి
తతోఽస్య ప్రహరిష్యామి నాస్య కోపో భవే దితి.

—55 అధ్యా. 45,46,47శ్లో.

(పసిండికమండలువును ధ్వజమును గలయాతఁడు విలుకాండ్రమేటి యైన ద్రోణాచార్యుఁడు. ఇతఁడు నాకును ధనుర్ధరుల కందఱకును బూజ్యుఁడు. మన రథం బితనికిఁ బ్రదక్షిణముగాఁ దోలుము. అచట నితనిం జూచినపుడు రథం బితనికి ప్రదక్షిణముగాఁ దోలుము. అచట నితనిం జూచినపుడు రథంబు దిగి తోలుము. ఇది పెద్దల నడవడి. ఇతఁడు మొదట శరంబుల నేసినతరువాతనే నేను మాఱుశరంబులేయుదు. అందుచే నాతనికి కోపము రాదు.)

అస్యా విదూరేచ ధను ర్ధ్వజాగ్రే యస్య దృశ్యతే
ఆచార్య స్యైష పుత్రో వై అశ్వత్థామా మహారథః
సదా మమైవ మాన్యశ్చ సర్వశస్త్రభృతా మపి
ఏతస్య త్వం రథం ప్రాప్య నివర్తేథాః పునః పునః.

—55 అధ్యా. 48,49శ్లో.

(ఇతని రథంబుచేరువఁ గాన్పించు ధనురంకితధ్వజుండు మహారథుం డగునశ్వత్థామయుఁ దండ్రివలె నాకును, సకలధానుష్కులకును బూజనీయుఁడు, అతని రథంబునకు మనరథం బెదురుగాకుండఁ బఱపుము.)

య ఏషతు రథానీకే సువర్ణకవచావృతః
నే నాగ్ర్యేణ తృతీయేన వ్యాపహార్యేణ తిష్ఠతి
యస్య నాగో ధ్వజాగ్రే వై హేమకేతనసంవృతః
ధృతరాష్ట్ర సుత శ్శ్రీమా నేష రాజా సుయోధనః
ఏతస్యాభిముఖం వీర రథం పరరథారుజమ్
ప్రాపయ స్యైష రాజాహి ప్రమాథీ యుద్ధ దుర్మదః

ఏష ద్రోణస్య శిష్యాణాం శీఘ్రాస్త్రే ప్రథమోమతః
ఏతస్య దర్శయిష్యామి శీఘ్రాస్త్రం విపులం రణే.

—55 అధ్యా. 50,51,52,53శ్లో.

(సేనలలో బంగరు మైమఱువు దొడిగి మూఁడవ వ్యూహంబున సర్వ చిహ్నితధ్వజంబునై యున్నవాఁడే ధృతరాష్ట్రపుత్త్రుఁ డయినసుయోధనమహారాజు. అతఁడు శూరుఁడును గర్వియు నైయున్నాఁడు. అతఁడు బాణశీఘ్రప్రయోగంబున ద్రోణాచార్యులశిష్యులలో మొదటివాఁడుగ నెన్నబడువాఁడు. అతని కీయుద్ధరంగంబున నా యస్త్రప్రయోగకౌశలంబుఁ జూపెద. వానికి నూటిగా సారథంబుఁ దోలెద.)

నాగకక్ష్యాతు రుచిరా ధ్వజాగ్రే యస్య తిష్ఠతి
ఏష వైకర్తనః కర్ణో విదితః పూర్వ మేవ తే.
ఏతస్య రథ మాసాద్య రాధేయస్య దురాత్మనః
యత్తో భవేదాః సంగ్రామే స్పర్ధతేహి సదామయా.

—55 అధ్యా. 54,55

(ఏనుఁగుకక్ష్యపై నున్న యల్లికండె కర్ణుండు. అతనిని నీ వింతకుమున్నె యెఱుంగుదువు గదా ? అతఁడు నాతోడ నెల్లప్పుడును బగబట్టి యుండును గాన అతనిరథాభ్యాసంబునకుం బోయినప్పుడు యుద్ధంబున నేమఱుపాటులేక నీ వుండవలయును.)

భీష్మునిధ్వజ మంటియుండును దాదాపు సమముగా నుంటచే నిట దానిని వదలుచున్నాను.

ఇది తిక్కన భారతమునందలి కురువీరులవర్ణనఁ జూతము. కురుసైన్యంబునకు ముఖ్య ద్రోణుఁడును, కుడి యెడమల అశ్వత్థామ కృపాచార్యులును, ముందు కర్ణుఁడును, వెనుక భీష్ముఁడునుండిరి. దుర్యోధనుఁడు సగపాటిసైన్యంబుతో పసుల దోలుకొని పోవుచుండ నితఁడు దుర్యోధనునకును దక్కినవీరులకును మధ్య జొచ్చి పోవుచుండ దూరమునను వారి జెండాలు కన్పించుటచే ముందుగ వానిని నిరూపించి చెప్పెను.

కాంచన మయ వేదికా కనత్కేతనో
జ్జ్వల విభ్రమమువాఁడు కలశజుండు
సింహలాంగూల భూషిత నభోభాగ కే
తు ప్రేంఖణమువాఁడు ద్రోణసుతుఁడు
గసక గోవృష సాంద్ర కాంతి పరిస్ఫుట
ధ్వజ సముల్లాసంబువాఁడు కృపుఁడు
లలిత కంబు ప్రభా కలిత పతాకా వి
హారంబువాఁడు రాధాత్మజుండు
మణిమయోరగ రుచిజాల మహిత మైన
పడగవాఁడు కురుక్షితిపతి......

ఇట్లు తన రథము కొంతముందున కరుగఁగ రథస్థులగు వీరులు కనఁబడుటచే వానిని వేర్వేఱ నిట్లు వర్ణించెను. ద్రోణుని జూచి.

గురునకుఁ బ్రదక్షిణంబుగ
నరదముఁ బోనిత్త మిమ్మహాపురుషు నెడం
భరిధనము వలవ దీతఁడు
కురుకులన్నపతనయశిక్షకుఁడు సుమ్మనఘా.
శస్త్రప్రకౌరనిపుణుం
డస్త్రవిదుఁడు దూరపాతనాభీలుఁడు వ
ర్చస్స్ఫూర్తిసితరిపుఁడు ధను
ర్శాస్త్రపరిజ్ఞాన ఘనుఁ డసదృశుఁడు శక్తిన్.
ఈతనితోడికయ్యమున కియ్యకొన దగ దేను దుస్సధ
ద్వ్యాతజయోద్ధతుం డగుసుయోధనునిం బరిమార్పఁ బోవుచో
శాతశరోత్కరం బితఁడు చక్కఁగ నేయునొ నన్ను నేయుఁడో

చూతము తాన మున్ననికిఁ జొచ్చినఁ జొత్తముగాక పిమ్మటన్.

అనుచుఁ జెప్పి అశ్వత్థామను జూపి

గురుపుత్రుఁడు తేజోనిధి
సురాసురులకైన దేఱిచూడ నరిది సం
గరమున నీతని నీశ్వర
వరజనితుఁడు మేటి కౌరవవ్యూహమునన్.

తదనంతరము కృపునిఁ జూపి.

ధైర్యధనుఁ డితఁడు ద్రోణా
చార్యుల కైన నచ్చు దివ్యశరవిదుఁడు కృపా
చార్యుఁడు మత్పితృసఖుఁ డా
చార్యక మొనరించె మాకు శైశవమునఁ దాన్.
వీర లిరువురు మాన్యులు వీరితోడి
కయ్యమున కిప్డు మన మంత గాలు ద్రవ్వ
వలవ దెచ్చోట నెదురుగా మెలఁగి రచట
మన రథం బల్లనల్లన చనఁగనిమ్ము.

అనెను. ఈ మాటలయందు పితృసఖుఁడును, ఆచార్యుఁడు నగుకృపుని యెడను, గురు కుమారుఁ డగు అశ్వత్థామయెడను, అర్జునునకు గౌరవము మెండని తెల్లమగును. అందుచే వారితో కయ్యమునకుఁ గాలుద్రవ్వక గ్రహించుట నారికి దూర దూరముగా నడిపించు చుండెను. కాని సంస్కృతమున "అశ్వత్థామ చంద్రునివలె వాటినఁ బూజనీయుఁడు. అందుచే మనరథం బతని కడనుండి తొలఁగ నీయుము" అనుచు కృపునిఁ జూచి అతనిసేవలకు ముందుగఁ బోవునట్లు, నాగధను నడుపుము. అనుటచే అర్జునునకుఁ గృపునియందుఁ గల గౌరవభావమునకు న్యూనత వాటిల్లు చున్నది.

అనంతరము కర్ణునిఁ జూపి.

యోధాగ్రేసరుఁ డిద్ధ తేజుఁడు రణోద్యోగానురక్తుండు దు
స్సాధప్రక్రమబాహువీర్యుఁడు గురుత్యాగాపాలవాల్లభ్యల
బ్ధశ్రీధామాత్యుఁడు జామదగ్న్యకలితశ్రేష్ఠాస్త్రవిద్యాఢ్యుఁ డీ
రాధేయుం డొకచీరికిం గొనఁడు వీరవ్రాతముం బోరులన్.
శౌర్యాటోపంబున దో
ర్వీర్యంబున నస్త్రశస్త్రవిద్యమునను మా
త్సర్యంబు సేయునాతను
దుర్యోధనుఁ డెపుడు దన్నెదురు సేయంగన్.
అతిదృఢ వేది పేరు గలయట్టిమగండు రణంబుగల్గెనే
డితనికి నాకుఁ దెల్లముగ నిట్టియెడం బరికించి చూడుమీ
మతి గలఁగంగనీక యనుమానము వాయఁగ నీవు నాయకో
ద్ధతి ప్రకటించుచో బహువిధంబుల నిద్దఱ తారతమ్యముల్.
ఈయెడ ననుఁగని వారణ
సేయుఁడు నిటఁ దగ్గమైన చిచ్చుఱపిడుగై
పోయి పయిఁ బడుదు నీవర
వాయించుక లేక పఱపవలయు రథంబున్.

అని యనుటలో కర్ణుని మహనీయాస్త్రవిశేషంబును, శౌర్యాతిశయమును, కీర్తివాలమును చిరకాలము నొనని పుంగటిమియు గోచరించుచున్నవి. ఆదియునుగాక కర్ణార్జునులకుఁ గలపోటీయును, అర్జునుఁ డతనిపైఁ గలవిద్వేషమును తెలియుచున్నవి. ఆబాల్యసంవర్ధితమై, దురాచారప్రేరితమైన కర్ణార్జునుల పరస్పరవైరము వెంటం గినవారు, కష్టపరంపరల కోర్చి అజ్ఞాతవాసానంతరము కర్ణుని తలపడిన యర్జునుఁడు 'అతఁడు నాతో నెల్లిప్పుడును బవిపట్టి యుండును గాన అద్దురాత్మునిరథంబు నెదుకఁ బోయినప్డు యుద్ధంబు సేమతోయుండు, మని చివరిమాటలతో నూర ముందు నడుకొనగలవాఁడే శౌర్యనిధి యగునర్జును దాలిమిఁజూచినఁ దత్ చిచ్చుఱపిడుగై పోయి యాతనిపయిం బడుట నిజము. అప్రయత్నముగ నామాట లాతనినోటివెంట రావలసినదే. అప్పుడే అర్జునునియొక్క యదుకు మనకు తెలియును.

ఇట్లే సుయోధనునిఁ జూపి

ఉగ్రుఁ డమానమానమహిమోన్నతచిత్తుఁ డజయ్యవిక్రమో
దగ్రుఁడు నాస్త్రలాఘవసమన్వితుఁ డీయనఁడెట్టె సమగ్రకో
పాగ్రహబుద్ధి మాడెను ననార్యుఁడు కార్యమునందు ధార్తరా
ష్ట్రాగ్రజుఁ డీతనిం గదిసినప్పుడు పండువు నాకు నుత్తరా.
అరసికొని యెన్నిభంగుల నైన నితని
తేగ మనబారి కగపడు తెఱఁగు గాంచి
యడరి బాసటయై యెవ్వ రడ్డపడిన
మెఱపు మెఱసిన చాడ్పున దఱియఁ జనుము.

అనెను. తమ్ము నంతంత కష్టములపాలు చేసినదుర్యోధనునిఁ జూచినపుడు నీరసహృదయుఁడగునర్జునునకు కన్నులపండువగాక మఱేమి కాఁగలదు? వీరిని వర్ణించునపుడు తనకీర్తిపై అక్కసికలవో ఎవరెవరియెడ మర్యాద పాటింపఁదలంచెనో తెలియఁజేయుట సమంజసము. తిక్కన నాటకరంగమునందలి పాత్రములు మాట్లాడినట్లుగా సంభాషణమును కల్పించి కథయందు రుచిని కలుగఁజేసియున్నాఁడు.

మూలమునందు దసలే లేనిసంగతులను జొన్పి తిక్కన విరాటపర్వమునకు కావ్యస్వరూపము నిచ్చెను. సూర్యాస్తమయ సూర్యోదయ వర్ణనలును కీచకుని విరహమును, వనవిహారమును మూలమునందు లేనేలేవు. వీనివలన కథకు వింతయందమును కావ్యమునకు వినూత్నసౌష్ఠవమును వచ్చెననుట సాహసము కాఁజాలదు. ఇటులే మూలమునందు లేని చిన్నచిన్న వర్ణనము లెన్నింటినో తనగ్రంథమున తిక్కన చెప్పిపెట్టెను. శమీవృక్షమునుగూర్చి సంస్కృతమున

ఇయం కూలే మనుష్యేన్ద్ర గహనా మహతీ శమీ
భీమశాఖా దురారోహా శ్మశానస్య సమీపతః

—5 అధ్యా. 14 శ్లో.

(నరాధిపా! ఆ యున్నతప్రదేశంబున భీకరంబులగు మృగముల పనికి పట్టయిన యీయరణ్యంబున శ్మశానపాత్రంబునఁ జొరరానిదై గొప్పకొమ్మలు గలిగి యెక్కుటకు సాధ్యపడని యొక జమ్మిచెట్టు గాన్పించుచున్నది.)

అనియుండఁగా ఆంధ్రమున

నెగసినకొలఁది లేచి నింగి యంతంతకు
నవులఁ ద్రోయఁగఁ దనరారుదానిఁ
జాఁగినశాఖలు లోకాచక్రములకొలం
దులు దార వెట్టంగఁ బొలుచుదానిఁ
గవల లొండొంటితోఁ గదియుచు నెడములు
ద్రింగి ప్రబ్బఁగ పొంపు మిగులుదాని
లోనిజొంపము పవలును జెనుఁజీకటి
నొదవించి పొదలంగ నొప్పుదానిఁ
గనిరి యెఁ బవమాన వివిధ నర్తనకళాను
వర్తిఁ గాకఘూరకావస్ఫూర్తిజాత
భీతపరిసరవర్తి నాభీలభుజగ
చండమూర్తి శమీతరుచక్రవర్తి.

అని యున్నది.

ద్రౌపదిని కీచకుఁడు తన్నుట చూచినపుడు

తస్య భీమో వధం ప్రేప్సుః కీచకస్య దురాత్మనః
దన్తైర్దన్తాం స్తదా రోషా న్నిష్పిపేష మహామనాః
ధూమచ్ఛాయా హ్యభజతాం నేత్రే చోచ్ఛ్రితపక్ష్మణీ
సస్వేదా భ్రుకుటీ చోగ్రా లలాటే సమవర్తత.

—16 అధ్యా. 15, 16 శ్లో.

(మరలఁబలుం జయుఁనభీముఁ డా దురాత్ముఁ డయిన కీచకుని వధింపఁగోరి పండ్లు పటపటఁ గొఱికెను. కంటిరెప్పలు లెచ్చి కన్నులు తెల్లఁబాఱినవి. మోము పొగయొక్క చాలు నొందినది. బొమలు ముడివడినవి. నొసటఁ జెమట గాఱినది) అని వ్యాసుఁడు వ్రాసెను. తిక్కన యన్ననో

కనుఁగొని కోపవేగమునఁ గన్నుల నిప్పులు రాల నంగము
ల్దనరఁగ సాంద్రఘర్మసలిలంబులు గ్రమ్మ నితాంతదంతపీ
డనరటదాస్యరంగవికటభ్రుకుటీచటులప్రవృత్తన
ర్తనఘటనాప్రకారభయదస్ఫురణాపరిణద్ధమూర్తియై.
నేలయు నింగియు దాళముల్గా జేసి
యేపున రేగి వాయించి యాడఁ
గులపర్వతంబులు గూల్చి యొండొంటితోఁ
దాఁకంగ వీకమైఁ దన్ని యాడ
నేడుసాగరములు నిక్కడక్కడఁ బెట్టి
పలుచని గొంపి మై నలఁదికొనఁగ
దిక్కులు నాలుగు నొక్కచోటికిఁ దెచ్చి
పిసికి పిండలిసేసి పిడుచగానఁగ
మిగిలి బ్రహ్మాండభాండంబు పగుల వ్రేయ
నప్పళించుచుఁ బ్రళయకాలానలమున
గండరించినరూపంబుకరణి భీముఁ
డతిభయంకరాకారత నతిశయిల్లె.

నని వ్రాసి ప్రళయకాలసమవర్తివలె కోపఘూర్ణితమానసుండై నాట్యము చేయుచున్న భీముని భీమవిగ్రహమును మనయెదుట నిలఁబడునట్లు వర్ణించెను. ఇట్టి వర్ణన తిక్కనసొమ్ము. ఇతఁడు ముట్టిన పాత్ర లన్నియును మాంత్రికుని దండస్పర్శమాత్రమున లేచి నిలఁబడు మాయబొమ్మలవలె చదువరి మనోనేత్రాంగణమున తాండవ మాడుచు నిలుచును. దానికి తోడు భావమును దిలకించు భావుకుని కవనమునకు తీఱని యందము నిచ్చుచున్నది. స్థలవిస్తరభీతిచే నింక నుదాహరణముల నిచ్చుట నిలుపుచున్నాను.

పై విషయములను పరిశీలించిన యనంతరము తిక్కన రచనాసామర్థ్యము అసామాన్యమని తెలుచున్నది. సంస్కృత భారతమునుండి కథా సంగ్రహణము చేయుటయే గాక చాలచోట్ల దానిలో తన గ్రంథమును సమాంతరమున నడుపుచున్నను వలసిన చోటులందెల్ల వర్ణనలను స్వేచ్ఛగాఁ జేసియు పాత్రపోషణమును మేలుగాఁ జేసియు, క్రొత్తసంగతులను జొన్పియు తన గ్రంథమునకు తిక్కన నవత్వమును గలుగఁజేసెను.

సమదర్శిని ఉగాదిసంచిక

తిక్కన గొప్పతనమునకు అతని శైలియు నొక ప్రబలకారణము. ఇతని భాష భావమునకు సరిగా తగియున్నది. భావమునకును, భాషకును ఇంత సన్నిహిత మగుమైత్రియును మహైకతయును గలకవి తెనుఁగుభాషలో మఱొకఁడు లేఁడు. మార్దవమున పోతన యమ్మని యీతని పంచకు రావచ్చును. గుంభనమునను జాతీయమునందును పాండురంగఁ డీతని సరిపోలవచ్చును. నవత్వమున శ్రీనాథుఁడు సమానుఁడు కావచ్చును. గమనసౌందర్యమున సోముఁడు సరిపోలవచ్చును. కాని యితనియం దున్న గుణములలో నే రెండును గూడ మిగిలినవారియొద్ద లేవు. అనవసరము లగు అక్షరములును, పదములు నీతని పద్యములందు లేవు. ఇతనిభాష మహాకవులభాష. "ఉగ్రసుందరము," "తంత్రి వచ్చినప్రజను," "మెత్తని పులి".

మొదలగుప్రయోగము లనితరసామాన్యములు.

తిక్కన కవితాసామర్థ్యము నింతగా వర్ణించుటవలన ప్రథమమున భారతము వ్రాసిన వ్యాసభగవానుని గొప్పతనమును గొంచెపఱుపవలయునని యీవ్యాసము యొక్క యుద్దేశము కాదు. వ్యాసుఁడు విరాటపర్వమును ఇతిహాసముగఁ జేసి నీతి గఱపవలెనని యుద్దేశించెను. అందుచే నతఁడు కథను వన్నెలుచిన్నె లంతగాలేకుండఁ జేసెను. అందుచే వానికి వలయు మార్పులను జేసి కావ్యమున కనువగు వర్ణనలను జొప్పించెను. తిక్కన వ్యాసున కనేకవిధముల ఋణస్థుఁడనుట నిర్వివాదాంశము. వ్యాసునియెడ నితనికిఁ గలమహాగౌరవము ప్రసిద్ధమైనదే. వ్యాసుఁడు మహాకవియును ఎక్కువ సమర్థుఁ డనుట గూడ నిజము. కాని అట్టి వ్యాసు ననుకరించియును తిక్కన తన గ్రంథమును కేవలపురాణగుణములనుండి ఎడఁ జేసి కావ్యముగా మార్చి రసవంతమొనర్చి యాంధ్రకవిలోకమున నాయకుఁడగుటయే గాక కవికవిశ్రేణిలో జేరఁదగినవాఁ డయ్యెను. గోకటిపాటవలె పాడినదే పాడుచు విరాటోద్యోగపర్వములను పెక్కుసారులు చదువువారు మనలో నసేక యున్నారు. చదివినపు డుదయించిన యానందాతిశయముతో "బలేరా తిక్కా" యనువా రున్నారు. కాని యట్టి యానందోదయమునకు హేతువు లగుగుణము లీతనియం దేమి యున్నవి? వానిలో నేమాత్రము వ్యాసభగవానునినుండి యితఁడు గ్రహించెను? ఇతని వ్యక్తిత్వము అం దేమాత్ర మున్నది? యని విచారించినవారు చాల అరుదుగా నున్నారు. అందుచే తిక్కనయొక్క నైజతేజము జనసామాన్యమునకును, విదేశీయులకును మఱుఁగై యున్నది. ప్రాచీన ఆంధ్ర సాహిత్యమును విమర్శించి ఆంధ్రుల ప్రతిభను (Telugu Genius) గ్రహించి తదనుగుణముగ నవ్యకవితల పోకడలను నిర్ణయించినఁగాని మనకు తరణోపాయము కలుగఁజాలదు. అంతవఱకును మన కవిత్వమును, ఆశయములును అరణ్యరోదనములై ఫలితము నీయఁజాలవు. కావున ఉభయభాషాపాండిత్యము గలిగిన ప్రతిభావంతులు ఇట్టి పనులను బూని నన్నయ తిక్కన పోతనాదుల యాత్మస్వరూపమును విపులపఱచి తెలుఁగువారి కృతజ్ఞతకుఁ బాల్పడుదురుగాక!

వేఁడుకోలు

వెలువోలు సీతారామయ్యచౌదరీగారు.

దివ్యమై నిత్యమగుచును దేజరిల్లెడు
నీ యనన్తశక్తి మదీయ నేత్రయుగళ
మునకు సాక్షాత్కరించుత, మనవరతము
భవ్యభవదీయ సుస్వరూపంపుఛాయ
మద్హృదయమున కనుభూత మయి నెగడుత
మధుర మగు నీ సునామము మామకీన
గానము, శ్రుతి, గురుమంత్రమై నిలుచుత
తావకీన ధ్యానంబె మద్ధర్మమును సు
కర్మమును బురుషార్థమై క్రాలుఁగాత

యుష్మదీయ విజ్ఞాన సుజ్యోతిక లన
మద్హృదిని దీప్తి ప్రసరించి మనుత, సతము
నమలమై యెప్పు మీ ప్రణయంబు నాకు
నాశ్రధార, ప్రాణాధార మయి వెలయుత,
నాథ! మీదు సౌందర్యమున కనుగుణము
గను మదీయజీవనము సౌఖ్యములఁ గాంచి
సత్యశాంత శివంబుల సరళశుద్ధ
సుస్వరూపంబగుచు వెల్గుచుండుఁ గాత.

మారీచీ పరిణయము

—మోహనాంగి, శ్రీకృష్ణదేవరాయల తనయ.

సంపాదకుఁడు:—మ-రా-రా-శ్రీ, సెట్టి లక్ష్మీనరసింహముగారు, బి. ఏ.,

శ్రీమజ్జానకి లజ్జతో మెడను బుస్తెం దాను గట్టించుకొం
చౌమై మంగళసూత్ర మూర్తిశగళంబం దర్మిలిం గట్టు శ్రీ
సౌమిత్రిం గన నట్టు నెత్తఁగఁ, దదాస్యం బొస్యముల్ పంచుచుం
బ్రేమం జూచెడిరాముఁ డోముతఁ గృపల్ శ్రీకృష్ణరాయప్రభున్.

చ|| "వనముల బ్రహ్మచర్యమున వర్తిలుచుండుటఁ జూచి కోరి వ
చ్చిన దనుజాంగనల్ మఱఁది చేకొనఁ; డీతని కొక్క యుక్తక
న్యను జతగూర్పఁగా వలయు," నం చెలనవ్వునఁ బల్కు సీత తా
ననుచుత సజ్జనాగ్రణిని మజ్జనకుం డగు కృష్ణరాయనిన్.

మ|| పలుమాఱుల్ జననీపయశ్చయము చేపం జేపఁగా గ్రాగుచుల్
నెలకొలుందు చెలంగ, వానిని జటానీకంపుటుయ్యాలలో
పల జోకొట్టుచు నూఁపుచున్నట్టివిధ మొప్పన్ స్తుత్యముల్ సల్పు క్రొ
న్నెలదాల్పు చ్చుతఁ గృష్ణరాయనికి నిర్ణిద్రంపు పైశ్వర్యముల్.

చ|| పితయును మాత తానె యనఁ జేర్పడి, దిక్కును త్రిప్పి లేని దు
ర్గతి గల దీనమానవులఁ గాచెడునట్టి తలంపునన్ జగ
త్రితయమునందు సత్పథగతిం బరమేశ్వరుతోఁ జరించు సా
ధ్వతి నగసింహకృష్ణవిభు వాసవసన్నిభుఁ జేసి ప్రోచుతన్.

మ|| "కనకంపుచ్చేలచేల కట్టుకొని బంగారంపు రం గూని బొ
జ్జను యుష్మజ్జనకుండు; వీ జనని సాక్షాత్స్వర్ణపుల్ ముద్ద శ్రీ
కనకాంగీమణి; కాన వీ కడుపు బంగారమ్యె," నంచుల్ నిజాం
గన నవ్వన్ నగు బ్రహ్మ మజ్జనకునిం గావించు నిత్యాయువున్.

ఉ|| గాయకకంఠమందుఁ గవికంటమునందును దొల్త సంభవం
బై, యమృత ప్రవాహముగ నచ్చట పెల్వడుచున్ రసజ్ఞహృ
త్తోయధిసంగమంబున నతుల్ గ్రహియించెడి యా సరస్వతిన్
దోయిలి గొన్న కెలుగవతోడను ఁగోరుగ నుండ వేఁడెదన్.

మ|| సురగంగార్ద్రిత మిన్ను ముట్టునటు హెచ్చుం గాంచు గౌరీశు బం
ధురనేత్రాటవిగోపులన్ వెలుగఁపడుంబోలె నెచ్చోటను చం
దురులోఁ గల్గు సుధారసంపు గుణమున్ నుండంబులోఁ గ్రోలి, మా
ధురికిం బెంపును జాల మెచ్చి గజవక్త్రుం డిచ్చు నిర్విఘ్నతన్.

ఉ|| వాకొనునట్టి దెల్ల రసవత్కవితాకృతిగాఁ దనర్చువా
ల్మీకిని, బల్కునట్టి నుడి లేశముఁ గేవలవేదరూపము
జేకొనునట్టి వ్యాసుని, రచించిన దంతయు తానె కృతిం
గైకొను కాళిదాసు, నధికం బగుభక్తిని సంస్మరించెదన్.

మ|| తెనుఁగుల్ భాష ప్రపంచమున తెలికి నాదిం బొల్చి, నిర్దోషతా
ట నిజాంచద్వచనముల్ బుధాగ్రణులు వేడ్కన్ మాటలం బొల్చ న
న్నన నల్పంగఁ, ద్రిమూర్తులై వెలయు నా నన్నయ్య యిక్కన్న యె
ఱ్ఱనలన్ భావమునన్ స్మరించెదను నే నాంధ్రాభిలాషంబునన్.

ఉ|| "పెద్దన పెద్దలందుఁ గడుఁ బెద్ద నీయన, పెల్పటాజ్ఞ నెం
తో పెద్దనఁ, దక్కనట్టి కవి యొట్టిదు నీతనితోడఁ బోల్ప గో
ప్పెద్దన, తమ్ముని కజుఁడే యగు నా యలసానివంశజుం
బెద్దన, మద్గురూత్తముని బెద్దయు గౌరవబుద్ధిఁ గొల్చెదన్.

చ|| అకలుషమాఘనీరధిశినైన యలసాని కవీశుబోలె న
ల్లికబిగి, ముక్కుతిమ్మకవిలీలను ముద్దగు పల్కుఁ, బాండురం
గకవిగతిం బదక్రమము గల్గు కవిత్వముతోడ విష్ణుచి
త్తకథ రచించు మజ్జనకుఁ దొరపుభక్తి నుతించి మ్రొక్కెదన్.

చ|| కవియతను దోషముల్ వెదకు కార్యము కాకవి చేయునట్టిదే
యయినను, దానిచే నుకవు లందఱు శ్రద్ధమెయిం బ్రబంధనం

చయము లొనర్తు రంచును విచారణ చేయుచు బాలిగానికిన్
భయమును భక్తియుం గలిగి సల్మలు మ్రొక్కి బహూకరించెదన్.

సీ|| జిగిబిగిప్రాయంపు వగలాండ్రు పొగడు సో
యగమందుఁ దొగతేని యల్లుఁ డగుచు,
భోగులన్ భోగులఁ గాఁగఁ జేయఁ గల ద
యాగుణంబున వార్ధి యల్లుఁ డగుచు,
విశ్వవిశ్వంభరాధీశ్వరులున్ మెచ్చు
నైశ్వర్యమునఁ గొండ యల్లుఁ డగుచుఁ,
గవిసి ఖానుల తవతవలాడఁ జేయు నా
హవకేళి వసుదేవు నల్లుఁ డగుచుఁ,
గృష్ణరాయ వసుంధరాధీశు నల్లుఁ
డౌట నల్లుడయుం డల్లుఁ డగుచు, నళియ
బిరుదు నరుదుగాఁ గొన్నట్టి బిరుదుమగని,
మగని మదిలోన నిల్పి నమస్కరింతు.

చ|| ననుఁ దరియించునట్లుగ నొసఁగెడి తారకమంత్ర మయ్యు, నే
ఘనుని సమాఖ్య నోటఁ బలుకంగను జెల్లదు గాన నేను నె
మ్మనమున సంస్మరింతు, నల మన్విభు పద్మజద్వయంబు నేఁ
గనులను నద్దుకొందు నధికం బగు భక్తియు రక్తియుం దగన్.

తే|| గీ|| "రాఘవా, మహీపుత్రీకారమణ, రావ
ణారి, జానురాణ తనయావనా", యనఁ బ్రథ
మాక్షరావళి యేఘను వాఖ్య యానొ
యట్టి మత్పతి దైవంబె యగును నాకు.

వ|| ఇట్లిష్టదేవతా ప్రార్థనంబును, బురాతనాధునాతన సంస్కృతాంధ్ర కవీంద్రసంస్మరణంబును గురుజన నమస్కరణంబును గావించి, యొద్దియేనిఁ బ్రబంధంబు నవరసబంధురంబుగా రచింప నుద్దేశించి యున్నసమయంబున.

సీ|| తనయాజ్ఞ తెల్లఁ గుంతలమేదినీంద్రుఁ డౌ
దలమీఁదఁ దాలిచి సలుపుచుండఁ,
దనకాళ్లకుం గటకస్థపాలకుఁడు మ్రొంగ
మురపుం గరము లెత్తి మ్రొక్కుచుండఁ,
దన మ్రోల మధురాపురనరేశ్వరుఁడు దయ
కయి తీయమాటల నాడుచుండఁ,
దనకుఁ గాంచీపురీజననాయకుఁడు పనుల్
నడుము కట్టుకొని యొనర్చుచుండఁ,
దనదుధాటికి భామినీధరణిపతులు
భీరుజనమునై గడగడ వెగ్గడిలఁగ
నతులకర్ణాటరాజ్యసింహాసనమున
నోలగం బున్న కృష్ణరాయోర్విధవుఁడు.

వ|| తెండియుఁ బుండరీక స్వర్గాండభాండ పిచండిల పాండురాఖండ యశస్సుధాస్వాదన పరిలబ్ధ సర్వదిక్సత్వమండిత ప్రచండరిపుప్రకాండుండును, మూరురాయరగండుండును, నిజభుజారంగరంగత్కృపాణాంగనా హృదయంగమ నృత్తరంగస్థలాయమాన సంగరరంగ రంగవల్లీభంగీ సంపాది రిపుసంఘ మాతంగ కుంభగళిత మౌక్తిక చయుండును, రిపురాజులకేళీహృదయ ప్రియుండును, మధ్యందినాంభోజబాంధవకుంభ త్తేజోవిజృంభ న్నిజబాహుక్రపరాక్రమ కుంభసంభవ చులుకిత గంభీరాంబోధి విభావిభాసిత క్షాత్రవహైన్య సంహారుండును, జిన్నాంబా మనోహరుండును, స్వకీయామంద దానవినిందిత ఘనాఘన బృందారవిందారి బృందారక ధేనుసింధుసంతోష హరినందన హరిచందనుండును, నరసింహదేవరాయ ప్రియనందనుండును, గవిజనరాజరాజి భోజన భాజన కవిరా

విరాజమాన ముఖాంభోజ విభ్రాజిత నవీనభోజుండును, నాగమాంబా తనూజాతుండును, నమజ్జనవ్యూజ్జలజాత వికసనజనకుండును, మజ్జనకుండును, దుష్కర దుష్కర తురుష్క వక్త్ర పుష్కర శ్మశ్రు శైవాల పుష్కల పరనమా పుష్కరిణీపరివర్త గంధసింధురుండును, గర్ణాటరాజ్య రమా ధురంధరుండు నగు శ్రీకృష్ణదేవరాయ వసుంధరావర పురందరుండు కొలువు విడిచి, యిందిరాసుందరీ మందిరంబగుట నర విందంబు చందంబున నందంబుగం దనర్చు తన సౌధంబునందలి కేళిసల యాకృతి గైకొను వాకిళులఁ గడచివచ్చి, యంతిపురంబుఁ జొచ్చి, యచ్చోట హెచ్చుగు మెచ్చులం దెచ్చు నొక గదియం దచ్చపుంజీత్తరుఘుంబోలె మెత్తని దిండున కొత్తు కొని చిత్రంబున మొత్తంబులై పుట్టు క్రొత్తయూహలకరంబునఁ దన్నుం జూడని నన్నుం జేరి, యంభోధనగంభీరవాగ్గుంభనంబుల ని ట్లనియె.

తే|| గీ|| "కన్నుబొమలు పై కెగసి యి టున్న దేల?
చేతియం దిటు చెక్కిలి చేర నేల?
చూపు లిటు వట్టిబయలును జూచు నేల?
పట్టి, యెట్టి గట్టిసమస్య పట్టుకొంటి?"

క|| అన నులికి పడుచుఁ గడుఁ జ
య్యన లేచి, తదీయ మృదుపదాబ్జద్వయికిన్
వినతి యొనరించి, నే నా
పున నిలిచి, మదిం గల చనవున ని ట్లంటిన్.

ఉ|| "తండ్రి, సమస్య పూర్తికి నెదం దలపోయుట లేదు; మీర లే
మంత్రి మనీయసాహసము నారసి, కావ్య మొనర్పఁ బూనితిన్;
'వీం ద్రకునఁ బాక ముండఁగఁ, గవిత్వపుఁబాకము నేల?' యంచు ని
ల్లాండ్రను గేలిసేయు జను లందఱు మెచ్చెడునట్టి శైలిలో".

చ|| అన విని, "యెట్టెటూ? పలుకవమ్మ మఱొక్కతఱిం; బ్రబంధ మీ
వొనరుప నింతకాలమున నూహ యొనర్చితె? యెంత చెప్పినన్
వినకయె యుంటి విందనుక; నీనులవిందుగ నీదుకబ్బ మో
తనయ, వినంగ నబ్బునో కదా" యని నిత్య మపేక్ష చేయుదున్.

క|| చదువుల సరస్వతివి; నీ
మృదుకవితాశైలి స్త్రీలకే యన నేలా?
తుదకుం గొమ్మలు తిరిగిన
మదవత్కవిపుంగవులకు మహిని గలుగునే?.

శా|| స్త్రీ లన్నంతనె చుల్క చేయుట కుమారీ, మౌఢ్యమే సుమ్ము; నా
కీలోకంబున కేముక్తీయుతలు లేరే పూర్వ? మిం తేటికిన్,
నారీశాసను రాణి స్త్రీయె కద? యొన్నం, గోమలాంగీవచో
లాలిత్యం బది మోటు పూరుషుల కేలా యబ్బఁగా నేరుచున్?

ఉ|| కమ్మని తేనె లుట్టిపడఁగా నిపు డీ వొనరించు గ్రంథ మో
యమ్మరొ, యిష్టదైవమున కంకితమున్ సలుపంగ నీదు డెం
దమ్మున నీవు నిశ్చయ మొనర్చిన లెస్సయె; లేక యున్న, నా
కిమ్ము త్వదీయకావ్యమునఁ; నే నెదఁ జేర్చి యాదరించెదన్.

చ|| అవునవు, భార్త్రిగా మనుమరాలిని తెండిలి యాడ వచ్చు; నీ
నవనవకావ్యకన్య యిది నాయెద, వృద్ధపయుండ నౌట, మ
కన్నవ పడ దంచు దూనుకొనఁగూడదు. తక్కువయీడు భార్య కె
క్కువ యగు మక్కువన్ సుఖముఁ గూరుచు నెక్కువ యీడు భర్తయే.

ఉ|| పుత్రిక తొల్తఁ బుట్టు టతిపుణ్యకరం బని నే నెఱింగియుం,
బుత్రుఁడు నా కొఱం దయినఁ బుట్టమి, రాజ్యము నెల్ల నేల దౌ
హిత్రుఁడె నాకుఁ దొల్త జనియింపఁగఁ గోరెదఁ; గానఁ, గబ్బపుం
బుత్రిక నీవు కాంచుమెదఁ, బుణ్యమునుం బురుషార్థముం జామీ.

క|| నగ లిచ్చెద, వాణెము లె
వ్వగ నిచ్చెదఁ, గోరినట్టి సొమ్మిచ్చెద నీ
పొగడుంగృతికన్యక," కని
నగుచున్ నా మొగము చూచి, నాయన పలుకన్.

ఉ|| అల్లన నిట్టు లంటి, "దయ నల్లునియల్లుఁడవైతివే కదా"
యల్లది చాల, కీసరణి నల్లునియల్లుఁడ వౌట కొంచితే
తల్లికిఁ గ్రొత్తగా సవతి దాపుర మైనను, దండ్రి పెండ్లి యుం
జెల్లదు పెండ్లి సంబరంపడుదురే కద? కావున నట్లె చేసెదన్.

క|| ముదిరిన కొలందిని రసము
గదిగొడు చెఱకట్టులు గనికత ముదిరిన నిన్
ముదుసఁడ వనవచ్చునె? యెు
ట్లొదవును గన్యకల కిట్టి యొదయఁ?" దటన్నన్.

ఉ|| నవ్వుచుఁ దండ్రి నాదు వదనంబునఁ జూడ్కిని నిల్పి పల్కె, "నీ
వెవ్విధి నేని సమ్మతిలుటే కద కావలె? నీదు కన్య లే
జవ్వనమందు నున్నఁ, దనుజాతరో, తాతను నాతి యైనచో,
నవ్వయె యౌ; నటుల్ పడుచుటన్న నొనర్పు కృతిన్ బిగిన్ మతిన్.

క|| తియ్యని నుడువులును నడక
యొయ్యారము కలిగి భూషణోజ్వలయై, నా
కెయ్యెద గర్తి గొలిపి, వ్వుడు
శయ్యను నీ కృతినుత పడ సమ్మతి నమ్మీ.

ఉ|| బాలము వద్దు," టంచు సరసంబుగఁ బల్కిన తండ్రిఁ జూచి నే,
"నాలును జాలు లేదు, మతి యర్భకు నాదము సోమలింగ మున్
లీలగ నున్న," దంచుఁ గడు లేనగ వొప్పఁగ నన్నఁ, "జాలు నో
బాలిక, తప్పకొంట కిటు పల్కెదె? యొప్పనుజామ్మి తప్పినన్.

వ|| ఇదె నిశ్చయతాంబూల," మని నికటస్థిత కనకకలాచికనుండి కర్పూరవీటికం దీసి నాచేత నునిచి మం టాడమంద నాన లిడియె.

చ|| పసితనమందు నేను దన పక్కను జిందులు త్రొక్కుచుండఁ, గ్రొం
బసిఁడి పసందు టందియలఁ బల్కెడి మువ్వలమ్రోత వింటనన్
వినువఁడు; నాదు పద్దములు విద్దెల ముద్దియ పైఁడి యందెలం
దెసఁగెడు మ్రోఁత లంచు విను నిప్పుడు మజ్జనకుండు ప్రేమచే.

క|| "అమ్మా, నీ గర్భమ్మునఁ
గ్రమ్మఱ జనియింతు నమ్మ; కడుఁ బ్రేముడి నా
కమ్మయిఁ బెట్టుము యీ నా
మమ్మే" యను నాదు తండ్రి మక్కువ యెంతో.

ఉ|| తిర్మలదేవికే పొడమితిం గనుకన్ మను తిర్మలాంబ యం
చర్మిలి పేరు నా కిడియు నట్లుగఁ దాఁ బిలువంగ రామి, నన్
గూర్మిని మోహనాంగి యను క్రొత్త సమాఖ్యను బిల్చు తండ్రికిన్
జర్మము కోసి యిచ్చినను జాలదు గాదె ఋణంబు దీర్పఁగన్.

సీ|| చతురంగబలయుతిసైన్యముల్ నడిపెను
నతఁడు నాతోఁ జతురంగ మాడు;
గంగార్భటిని నాకు కవిత చెప్పునతండు
నా సమస్యాపూర్తి కాస చెందు;
దిక్కుద్యములను నత్కీర్తిఁ జిత్రించు నా
తఁడు నా రాయు చిత్రముల మెచ్చు;
రాగసంభరితాంతరంగుఁ డౌ నతఁడు నే
రాగ మాలాపింప రక్తి గాంచు;
నన్న, మన్నాథునింట మన్ననలతోడఁ
గన్నులం గప్పుకొని ప్రోచెఁగాదె? యట్టి
ఓర మహాకావ్యకర్తకన్ కృతిని గోరి!
నాదు భాగ్యంబు వర్ణింపఁగాఁ దరంబె?

ఉ|| నాయన కిష్ట మాకథయె నాదు ప్రబంధమునా నొనర్తు; రా
మాయణ మన్న నాయనకు మక్కువ మిక్కిలి యొక్క డౌట నే
నాయది కొంచుఁ గల్పితమునందు నొకించుక చేర్చి కూర్చెదం
దోయజ సన్మరందరస తుందిల సుందర కందళోక్తులన్.

వ|| అని నిశ్చయంబు సల్పి, యనల్పవైచిత్రితో నొక నవీనకథ కల్పించి, దానిని మారీచీపరిణయం బనుప్రబంధంబుగా రచింప నెంచి, తత్కృతిముఖంబున కలంకృతిగా మత్పితృవంశాభివర్ణనం బాచరించెద.

సీ|| అమలంపుఁ గమలంపు రమ లింపునను నింపు
చెలుల మోములను మండలముచేతఁ
దొగచాలు వగఁ జాలు జిగి దాలుచుచుఁ గ్రాలు
మగువల కమలంకవృగముచేతఁ

పాతాళంబుననుండి వెల్వడిన సర్పస్వామియో నాఁగ సం
జాతం బయ్యెను పొట్టునూరి విజయస్తంభం బహీనాకృతిన్.

మ॥ తన శౌర్యం బచలంబు గాఁగఁ బరఁగం దా మేటి యోధాగ్ర మొ
ప్ప, నృసింహాధిపకృష్ణరాయఁడు మథింపన్ భంగమున్ గన్న జీ
వనముం గ్రొల్ల ప్రతాపరుద్రుఁ డొకఁ డేవం బా సతీసత్వముం
గని, లక్ష్మిం దనకూఁతు నిచ్చి ముదితుం గావించె భూమీశునిన్.

మ॥ అనిలోఁ గన్ నరసింహకృష్ణవిభు నత్యంతోగ్రతేజంబునం
గను గన్నొగ్గియుఁ జూడ నోడిన తురుష్కక్షోణిపుల్ మింటిత్రో
వను దత్తేజపు ముక్కలే యనుచు భావంబందు నూహించి, సూ
ర్యుని నెమ్మేనును జీల్చుచుం జనుదు రోహో! యెంత మాహాత్మ్యమో?

ఉ॥ ఏఁ డిలఁ గృష్ణరాయ ధరణీశునితో నని సేయఁ గల్గువాఁ?
డేడిలఖాను, బీజపుర మేలు పటా, నటు చేసి, ప్రాణముల్
వీడి, యముండు లేఁ దయిన వీటికిఁ బోనక, రంభ మేనకన్
వీడియముం గొనం జనిరొ, వేల్పుబొజుంగులు నిచ్చ నూర్పఁగన్

సీ॥ ఊర్వశి నెమ్మేని పూఁయలు చూపుట మాని,
బురఖాను ధరియించి తిరుగ సాగె,
మేనక చీరలు మాని యిజారులఁ
గుడితనీలున్ వేసికొనఁగ సాగె;
రవికల విడనాడి రంభ జుబ్బాలు క
బ్బాలు బిబ్బీలట్లు వాడ సాగె;
లోచనంబులఁ దిలోత్తమ కాటుక
మాని సుర్మా నిత్య మూన సాగెఁ;
గృష్ణరాయకరాసిచేఁ గ్రొల్లి గోల
కొండ బీజపురంబులనుండి స్వర్గ
పట్టణంబున కరుదెంచినట్టి దొడ్డ
ఖాను బిడ్డల కంపుడుకత్తె లగుచు.

ఉ॥ రాజు కరంబుఁ బేదలఁ దిరంబుగ శ్రీమలఁ జేయు నీవిచే;
రాజు సతీజనాళి కనురాగము కల్గఁగఁ జేయు రూపుచే;
రాజు సుధామయంబుగ ధరావలయంబును జేయుఁ గీర్తిచే;
రాజు నృసింహకృష్ణుఁ డవురా! భువిలోన సమస్తరీతులన్.

సీ॥ శరములో, శరదంబుధరములో, మౌక్తిక
సరములో, ధవళచామరములో, భి
దురములో, రజతభూధరములో, నమరకుం
జరములో, సురవధూఝరములో, మి
హిరములో, నమృతశీకరములోఁ, జంద్రరో
త్కరములో, దుగ్ధసాగరములోఁ, గ
పురములోఁ, బరిశుభ్రదరములోఁ, బన్నగ
వరములో, నవబిసాంకురములో న
మం బనఁ జను గవుల్ తనదు యశంబు పొగడ,
గాయకులు, “సరిగా, సరిగా,” యని శిర
ములు కదపఁ, గవితాగానములను మాత్ర
మలరు శ్రీకృష్ణదేవరాయప్రభుండు.

ఉ॥ కోటులు గాఁగ గృష్ణవిభుఁ గూర్చి కవుల్ విరచించినట్టి యా
చాటువు లెల్లఁ గూర్చినఁ బ్రశస్తతరం బగు గ్రంథ మౌను; గ
ర్ణాట కవీశు, లాంధ్ర కవినాథులుఁ దత్సభ మాటిమాటికిన్
మేటుల మేమె మేటులము మేమె యటందురు కాటులాటగాన్.

సీ॥ మనుచరిత్రము కృతిగ నొసంగి పెద్దనఁ
దగు నాంధ్రకవితాపితామహుండు,
నద్భుతమైఁ బారిజాతాపహరణము కృ
తిగ నొసంగిన నందితిమ్మనకవి,
మాటల నతులితమాధురీమహిమంబు
లొదఁ బల్కుచునుండు ధూర్జటికవి
రస ముప్పతిలుచుండ రచనచే సుధ వెదఁ
జల్లు మాదయ గారిమల్లనకవి,
మున్ను గల యష్టదిగ్గజంబు లను కవుల
మంత్రిసత్తముఁ డైన తిమ్మరసుఁ గూడి
భువనవిజయనామకసభాభవనమందు
నోలగం బుండు కృష్ణభూపాలసుండు.

ఉ॥ తానుఁ గవీశ్వరుం డఁట! సభా తనచుట్టును గూరుచుండి స
జ్జ్ఞానము లందువారు కవితల్లజులే యఁట! సైజరాజభా
నీనగరంబు కృష్ణధరణీతలనేతకుఁ జేరు గన్న వి
ద్యానగరంబు గాఁగఁ దనరారుటలోన విచిత్ర మున్నదే?

చ॥ తెనుఁగు నృపాలుఁడై నరపతిత్వము కల్గిన వీరభద్రు పు
త్రిని, మతి యోఢ్రుఁడై గజపతిత్వము కల్గు ప్రతాపరుద్రు పు
త్రిని వరియించియుం దురక లేఁ దగు నశ్వపతీశు పుత్రిఁ గై
కొనక నృసింహకృష్ణుఁ డొనగూర్చెను బంక్తిని బక్షపాతమున్.

సీ॥ ప్రజలను ధాత్రి యై రక్షించు నొక్కతె,
సిరు లిచ్చి మనుచును శ్రితుల నొకతె;
నిరతసామ్రాజ్యతోఁ జరియించు నొక్కతె,
శ్రీకాంత యనఁగను జెలఁగు నొకతె;
సుగుణంబులను సంతగ నొప్పు నొక్కతె,
యగును జంచల చూపులందు నొకతె;
రమణుని పలు గౌరవము లొందు నొక్కతె,
మగని యెదకు హత్తి మసలు నొకతె;
భూసతియు శ్రీసతియు నాఁగ వాని గాంచి
యున్న యన్నపూర్ణాదేవియును దిరుమల
దేవియును బట్టపుదేవు లై చెలఁగెను
గృష్ణరాయప్రభుండు శ్రీవిష్ణునిభుఁడు.

తే॥ గీ॥ కని సుతల మోహనాంగి నైన నఁగ దిరుమ
లాంబయందు, నా చెల్లెలైనట్టి వేంగ
ళాంబ యన్నపూర్ణాంబికయందు మూడు
జనకుఁ డగు కృష్ణరాయ రాజన్యమౌళి.

సీ॥ ఆముక్తమాల్యద సంకితం బందిన
యలువేల్పు శ్రీవేంకటేశ్వరుండు,
తత్ప్రబంధంబునం దలికథానాయకుం
డై యున్న శ్రీరంగనాయకుండు,
తనుఁ దత్కృతి రచింపు మని కలం బ్రత్యక్ష
మైనట్టి శ్రీకాకుళాంధ్రవిష్ణు,
నా ప్రబంధంబు వ్రాయక మున్నుఁ దాఁ గొల్చి
నట్టి శ్రీసింహాచలాధినేత,
సర్వగతుల రక్షింప రాజపరమేశ
రాజరాజాధిరాజ వీరప్రతాప
మూరురాయరగండప్రముఖబిరుదస
నాథుఁ డై కృష్ణరాయభూనాథుఁ డలరు.

కం॥ ఏవంవిధచరితునకు, శ్రీ
తావకసమయస్ఫురద్దయాభరితునకున్,
శ్రీవేంకటేశపదసం
సేవాపరిలబ్ధపుణ్యజితదురితునకున్.

కం॥ విద్యాభోజునకుఁ బ్రచం
డద్యుమణిసమానతేజునకు, శ్రితపాళీ
సద్యస్స్వరభూజున, కన
వద్యగుణసమాజునకు నవమనోజునకున్.

క॥ హరిచందన హరిచందన
శరదిందనవారవింద శశిశర దంభో
ధర తారక ధరతారక
దరహీరక హార తుషార ధవళ యశునకున్.

క॥ స్వభుజాయత బలశమిత ది
గిభునకు రఘుముఖ్యపూర్వపృథివీశునకున్,
త్రిభువనశుభకరగుణవై
భవునకు నరసింహకృష్ణరాయవిభునకున్.

క॥ అమితనిజాశ్రితగృహ వ
ర్ధమానబహువస్తువాహధనకనకునకున్
విమలాలికనునకు ని
ర్మమతాగుణజనకునకును మజ్జనకునకున్.

వ. సభక్తితాత్పర్యంబుగా సాష్టాంగదండప్రణామంబు లాచరించి తద్రాజకందర్పజనునకు సమర్పణంబుగా నాచే నొనర్పంబడిన శ్రీమారీచీపరిణయప్రబంధమునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

కథాసంగ్రహము

1 వ ఆశ్వాసము.—పదునాలుగేండ్ల బాలిక యొకతె దక్షిణసముద్రతీరమున శరత్కాలపూర్ణిమారాత్రి నొంటికత్తెయై యాటలాడుకొనుచుండఁగా, విశ్వామిత్రయాగావనము చేయుచున్నలక్ష్మణుని బాణముచేత దూలఁ గొట్టఁబడిన మారీచుఁ డచ్చట గబాలున మీఁదినుండి పడి మూర్ఛ చెంది, యాబాలిక చేసిన శీతలోపచారములవలన సేదదేఱి, యామె కంతవఱకును మాటలాడు సామర్థ్యము గాని ప్రపంచజ్ఞానము గాని లేకుండుట యెఱింగి, సరస్వతిని బ్రసన్నురాలినిగాఁ జేసికొని, యా బాలికకు సర్వభాషాజ్ఞానమును, వేదశాస్త్రాది విద్యాజ్ఞానమును, ప్రపంచజ్ఞానమును కలిగించి, దండకారణ్యమున నొక పర్ణశాలయందు నామెయుఁ దానును నివసించుచుండును.

మారీచుని పుత్రిక యై యా బాలిక మారీచి యైనది.

2 వ ఆశ్వాసము.—మారీచి యడుగఁగా మారీచుఁడు తన వెనుకటి వృత్తాంతమా మెకుఁ దెలుపును. (ఆవిధముగా రామాయణకథ సీతారామలక్ష్మణుల పర్ణశాలానివాసమువఱకును నడచును.) మారీచుని పర్ణశాలకు సమీపముఁ గల పుష్పోద్యానమందు మారీచీలక్ష్మణు లొండొరులను జూచుట తటస్థించును. వారి కొండొరులపై మోహ మంకురించి, మొలకెత్తి, యెదుగసాగును. అది తెలిసి మారీచుఁడు లక్ష్మణునిపైఁ దనకుఁ గలభయముచేతను గోపముచేతను దన నివాసము లంక కీవలియొడ్డునఁ గలసముద్రతీరమునకు మార్చుకొనఁగా, పుష్పకముపై రాకపోక లొనర్చు రావణుఁడు మారీచిని జూచి మోహించి, యామెను దొంగిలించి కొనిపోవుటకై సమయ మరయుచుండును. మాయలమారీచుఁడు జీవించియుండఁగా అట్టిపని సాధ్యము కా దని వాఁడు తెలిసికొనును.

3 వ ఆశ్వాసము.—శూర్పణఖాపరాభవము. ఖరాదులమరణము. శూర్పణఖ రావణునితోఁ దన పరాభవమును, సీతారామలక్ష్మణుల వృత్తాంతమును దెలిపి, సీతాపహరణమునకుఁ బ్రేరేచును. అంతకంటె మారీచ్యపహరణమును, మారీచమరణమును ముఖ్యముగాఁ గోరుచున్న రావణుఁడు తగినమిష దొరకుటను సంతోషించి, మారీచుని మాయలేడిగాఁ బంపించి, చంపించి “రామరామా” యని యేడ్చుచున్న సీతను, “లక్ష్మణలక్ష్మణా,” యని యేడ్చుచున్న మారీచిని బలాత్కారముగా లంకకుఁ గొనిపోయి, చెఱఁ బెట్టును.

4 వ ఆశ్వాసము.—సీతాన్వేషణము. సుగ్రీవసఖ్యము. సుందరకాండకథ సేతుబంధనము.

5 వ ఆశ్వాసము.—యుద్ధము. లక్ష్మణమూర్ఛ. పదునాలుగేండ్లు నిద్రాహారములు లేని వాఁడు సంజీవి పోసినచో తప్ప పదునాలుగేండ్లు నిద్రాహారములు లేని లక్ష్మణుఁడు మూర్ఛ లేవఁ డని జాంబవంతుఁడు చెప్పఁగా, అట్టిది మారీచి యని నారదునివలన విని యామెను దెప్పించి, హనుమంతుఁడు తెచ్చిన సంజీవిమూలమున రాముఁడు లక్ష్మణుని బ్రదికించుకొనును. నిరాశతో రాముఁడు యుద్ధము మానుకొనఁబోఁగా, నారదుఁడు రావణునికి బ్రహ్మవలనఁ గలిగిన శాపమును గూర్చి చెప్పును. ఆ శాప మేమనఁగా:—రావణుని తపస్సునకు మెచ్చి బ్రహ్మ ప్రత్యక్షమై వరము కోరుకొ మ్మనఁగా రావణుఁడు తనకుఁ జావులేమి కోరెను. అది స్వభావవిరుద్ధ మని బ్రహ్మ యనఁగా, “కూఁతును గామించుట మాత్రము స్వభావవిరుద్ధము కాదా? అట్టిది జరుగుచుండుట లేదా? తాతా,” యని రావణుఁడు గేలి చేసెను. “కూఁతును గామించినచో నీకుఁ జావు కలుగఁ గలదు; అంతవఱకును గలుగదు,” అని బ్రహ్మ యదే శాపముగాను వరముగాను బలికెను. ఈ శాపవృత్తాంతము తెలిసి నారదుఁడు, “రామా, బ్రహ్మశాపము ఫలించి రావణుఁ డిఁకఁ జచ్చుట తప్ప,” దని తెలుపును. అది యెట్లనిన: నలకూబరునికడకుఁ బోవుచున్న రంభ కైలాసప్రాంతమున రావణుని కంటఁ బడఁగా, నాఁ డామెను బలాత్కరించి పోయెను. సద్యోగర్భమున రంభ యొక స్త్రీశిశువును కని జుగుప్సకతమున దాని నచ్చటనే పాఱవైచి చనియెను. ఆ శిశువు రోదనము విని కైలాసమునుండి పార్వతీపరమేశ్వరులు దిగి వచ్చి, యా శిశువును దమ విమానముపై నెక్కించుకొని, యా బాలిక నెవ్వరైనను తీసి పెంచువఱకు నపాయముగాని యాఁకలినిద్రలు గాని కలుగకుండునట్లు వరము లిచ్చి, సముద్రతీరమున డించి పోయిరి. ఆమె యచ్చట నొంటిగా పదునాలుగేండ్లుండి తుదకు మారీచుని పుత్రిక యయ్యెను. కాఁబట్టి మారీచి రంభారావణులపుత్రిక. పుత్రికను గామించిన రావణుఁడు చచ్చుట తప్ప దని నారదుఁడు రామునికిఁ దెలుపును.

6 వ ఆశ్వాసము.—రావణవధ. సీతాగ్నిప్రవేశము. సీతారామలక్ష్మణు లయోధ్యకు తిరిగివచ్చుట. ఊర్మిళాదేవినిద్ర. ఆమెపాలయుఱుక. మారీచీపరిణయము.

మారీచీపరిణయచతుర్థాశ్వాసాది నిట్లున్నది:—

“కం॥ శ్రీ సుమశర సమరూప వి
లాస విభాసుర సుపుత్రలాభప్రాప్త!
శ్రీసామ్య తిరుమలాంబా
నాసహృదయ! కృష్ణరాయ వసుధాభ్యుదయా!

వ. తండ్రీ! నాయొనర్చినపుణ్యం బగణ్యం బనుట నిస్సంశయంబు. ప్రశంసాపూర్వకంబుగా మీరు నాకరంబున నిశ్చయతాంబూలంబు పెట్టినది యొట్టి శుభముహూర్తంబో కాని, మీరు పరిగ్రహించి ధన్యం జేయనెంచిన నా కావ్యకన్య కరచరణాద్యవయవంబు లేర్పడి మత్కవితాగర్భంబునుండి వెలువడకమున్న వెలందుల తలమిన్న యైనమా యంబ తిరుమలాంబాదేవి గర్భంబు ఫలించి, పాలికదలి సంతానంబు వడువున నామె చిరకాంక్షితపుత్రసంతానంబు నడసినది. సదాశివుసత్కృపం బొడమిన మాతమ్ముఁడు సదాశివుఁడు శుక్లపక్షయామినీధవుఁడుంబోలె దినదినప్రవర్ధమానుం డై, సౌందర్యంబునఁ గందర్పసమానుండై తల్లిదండ్రుల రగుమీకు, నక్కలమగు మాకుఁ దమ్ముఁ గల యొల్లవారలకు నల్లారుముద్దుగాఁ బెరుఁగుచున్నవాఁడు.

శా॥ మార్కండేయచిరాయువున్, సకలసామ్రాజ్యంబు, నాచంద్రతా
రార్కం బైనయశంబుతుం గలిగి, యే యంశంబునన్ దోసనం
పర్కం బొందక, కోరుకే తడవుగా మా ముద్దుతమ్ముండు తాఁ
గోర్కుల్ తీరి, సదాశివుం డగుచు నీ క్షోణిన్ మనం గావుతన్!

వ. చిరకాల మనోభీష్టసిద్ధిచే సంతుష్టాంతరంగుండ నై యున్న యోతండ్రీ! పరాకు మాని యవధరింపు. మనంతరకథావిధానం బెట్టి దనిన:—

ఏరిన పువ్వులు

స్థానాపతి సత్యనారాయణ శాస్త్రిగారు, కవితాసమితి.

ఉ॥ భూరిత శేభగండ మదపూర్ణత వర్ధిలి సారకైరవో
దార పరాగబంధుర నితాంత సుగంధ కృతాంగమై సదా
మీఁ రెదు మట్పదం బకట మేదుర నింబ సుమార్కవాటి సం
చార కుసర్పఁగావలసె శాశ్యవిధిన్ గురుతింప శక్యమే.

చ॥ అరయఁగ బంధుమధ్యమున నర్థములేక వసించుకంటె భీ
కర వృక భల్లుకాది మృగకాండ వికీర్ణ మహాటవీస్థలిన్
వరలుచు కందమూల ఫలపత్రములన్ భుజియించి శాద్వలాం
తరముల బండినారల ననారతముస్ ధరియించు టొప్పగున్.

అంజనీసుతుఁ డీ తరుణార్కబింబ
రుచులఁ బరిపక్వ ఫల మాధురులఁ దలంచి
మరఁగి కబళింపఁ జని హనూమంతుఁ డయ్యె
ఘన ఫలాపేక్ష దుఃఖభాజనము చెలియ !

మే నొలిచి యాచకున కిడ్డ మేటి దాత
స్వామికార్యానుకూలదీక్షాపరతుండు
వీస ముడివోని భారతవీరవరుఁడు
కర్ణుఁ డీ వేఁడివేలుపు కన్నకొడుకు
ఇనకులము క్షాత్త్రమునకుఁ బెట్టినది పేరు.

నాయిక

"రమణ సుకుమారకుసుమసౌరభ తరంగ
మాలికల వెల్లిగొల్పుచు మందగతుల
నొలపాటల నిచట వాహ్యాళి సలుపు
నితఁడు మగువలఁ గని యోసరిల్లఁడమ్మ !
గంధవహుఁ డన్న మగవాఁడు గాఁడె ? చెలియ !"

చెలియ

గాలి

సర్వసముఁడైన యీ ప్రభంజనుఁడు-వనిత !
సృష్టిలోఁ గల చేతనాచేతనముల
భేద మెన్నక, డాకొన్న ప్రియునిబోలె
గూరిమి రచింప నెనసి యక్కున గదించు
నిట్టి యవ్యాజపుం బ్రేమ మెసఁగ జగము
నోజఁ బాలించు మహనీయుఁడే జగత్తు.

శాక్యగా నిడ్డ విమల ముక్తాఫలాల
నాత్రమునఁ జీల్చి రామనామాక్షరముల
నరయు భాగవతోత్తము నంతవాని
తండ్రి యగునీతఁడే జగత్ప్రాణుఁ డబల.
సింహబలు ప్రేలికొనలఁ జీల్చిన బలిష్ఠు
మొనసి రారాజుఁ దునిమిన పోటుబంటు
భీము, నానాఁటి భారతవీరుఁ దొల్లి
పడఁతి ! పడసిన యమ్మహాబలుఁ డితండు.

వనితి ! యీశుని కన్నురెప్పల మెలంగు
విమలతేజస్వి నతులపవిత్రచరితుఁ
బావకుం డననొప్పు దిక్పతిని గన్న
జనకుఁ డీతఁడు వాయువ్యచక్రవర్తి.

నాయిక

ఇంతి! యాక్రేవ నొదల నెత్తి మనల
నచలుఁ డైచాటు చాటున నరసి యరసి
మిన్ను ముట్టెడుఁ గనుమా మహోన్నతుండు!
ఘనుల చూపులు నిత్యనిష్కల్మషములె ?

చెలియ

కొండ

పడఁతి ! ముగ్గిన నేరేడుపండు మోము
మొగిలు తెరలోన దాఁగుడుమూఁత లాడ
జగముశృంగార మెల్ల నిశ్చలతఁ జూచు
నతఁడు నగరాజు వస్తుతత్త్వార్థవేది !

గండుతుమ్మెదలట్లు పక్షములఁ జూచి
యీ గిరులు దిక్తటమ్ముల నెగసెనంట !
పృథ్వి పూవయి యానాఁడు విరిసె నేమొ
వారిధులు తేనెకాల్వలై పారెనేమొ
చెలియ ! తెలియదు మనకొంటిసిరులమేర !

మనికి సవినయసాష్టాంగమును రచింప
బడుగువలె నేలనిలువునఁ బడ్డవింధ్య
నిలువ దీ నాటికిని వాని నియతి లేక
ఉవిద ! భక్తికి భారతీయులది పేరు !

కలికి యీపర్వతమ్ముల కులముసామి
కలిమిలేముల పగ్గాలఁ గట్టువడక
కన్నకూఁతును బేదజంగమున కిచ్చెఁ
భారతము కన్నదాతల పంటనేల !

కడలినఁమునుగూడ మార్గమునఁ బోవు
నాంజనేయున కాతిథేయమ్ము నిడ్డ
నాఁటిగృహమేధి చెలియ మైనాకనగము.
భారతీయుల దతిథిసత్కారదీక్ష !

మున్ను సౌమిత్రి సంగ్రామభూమిలోన
నలుఁగు పోటునఁ బడి సొమ్మసిలిననాఁడు
ప్రాణదానమ్ము సేసెను ద్రోణనగము
నెలఁత ! మనదేశ మోషధీ నిలయమమ్మ !

గోకులమ్మున జా వాన గురియునాఁడు
గోప గోగణముల తలగొడుగుగాఁగ
వఱలి పేరొందినట్టి గోవర్ధనమ్ము
శైలమే సుమ్ము ! దీనజనాళికెల్ల
వనిత మనభూమి తలదాఁచికొను చోటు,

పాలవెల్లిని సురుల త్రిప్పటలఁ బొంది
వేలుపులకెల్ల నమృతంపు విందుఁబెట్టి
ధన్య మయ్యెను దొల్లి మందరనగమ్ము
భారతీయులు ధర్మతత్పరులు తరుణి !

వెలఁది వెన్నెలపూవులు విరిసినట్లు
పాలచిమ్ముల జల్లులు ప్రాఁకినట్లు
లలిత మై వెల్గునదియ కైలాసనగము
అదియ త్రిపురాంతకునకు సింహాసనమ్ము
పొలఁతి ! మనదేశ మెన్నిన పుణ్యభూమి!

మేరు వనఁ బర్వతమ్ములఁ బేరువడిన
శైలరాజమ్ము తప్తకాంచనమయమ్ము
బాణతీక్ష్ణము ధైర్యసంపన్న మబల !
నగములకు భక్తిపూర్వప్రణామశతము.

నాయిక

రమణి ! సవిలాసముగ సంబరమున కెగయు
కొండచరియలలో నాడికొను నొకర్తు
కెరలి యాతమ్మిపూఁదోఁట క్రీడ సలుపు
జల జలజగంధి ! తొలి తెరచాటు లేదె ?

చెలియ

నది

మబ్బు చివురుల మించుజొంపముల నలరు
మిన్నుపూఁదోఁట వాహ్యాళి మెలఁగునామె
స్వర్ణదీకన్య నిర్మల స్వాదుశీల
మురిపెములప్రోవు వెన్నుని ముద్దుబిడ్డ.
చెలియ ! తెలినీటి జల్లు గజ్జియలమ్రోత
చెలఁగ నటియించు నీ విలాసిని వరించె
గరళకంఠుని నటరాజుగా నెఱింగి
జాహ్నవీకన్య లలిత రసజ్ఞురాలు.
వెలుఁగు నెలవంకతో మబ్బుబెడఁగుతోడ
తళతళలు వోవు నల వియత్తలమువోలెఁ
గరము పెంపొందు తన మనోహరుని శిరము
పుట్టినిఁ ల్లయి తోఁచుఁ గాఁబోలు ! చెలియ
శివు జటాజూటమున గంగ చిందులాడు.

నాఁడు నమసిన సగరసంతతి తరింప
నెలఁత యీ వినిర్మల నాకధునీ లతాంగిఁ
దనయుఁగ భగీరథుఁడు పెంచికొనియెఁ గోరి
పతిత దేశమ్ము నుద్ధరింపఁగఁ బవిత్ర
చరిత యీ లేమ యొక్కతె చాలునమ్మ !
ఇంతి ! తనపట్టిసవతిగ నెఱిఁగి యెఱిఁగి
యీ నదీకన్య హిమవంతుఁ డెలమిఁ బెంచు
ప్రవిమలాకార- సరళ స్వభావలలిత-
సరసగుణజాల- వంశభూషణము గాదె?
వీరుఁ డయ్యును సమరసాత్త్వికుఁడు రాగ
వర్తనుం డయ్యు నైష్ఠిక బ్రహ్మచారి
యత్త్రకాలుఁ డయ్యు సన్న్యాసివరుఁడు
త్యాగధనుఁ డయ్యు పృథులప్రతాపశాలి
భీష్ముఁ డీస్వర్ణదీకన్యబిడ్డఁ డమ్మ !
కలికి ! మన కెల్ల నీ వియద్గంగ, గంగ !

నాయిక

ఈ లలిత మనోహర వస్తుజాల మరసి
ఓ వెలఁది ! నా మనమ్ము నిల్పోపదయ్యె !
నక్కున గదింతునా ? వాని నాదరమున
ముద్దిడి తరింతునా ? బాష్పములు దొరంగ.

చెలియ

పాము

తెలిపడుఁగుఁబోలు నెమ్మేని దిద్దుబాటు
కనులకాటుక, యాఁదలమణివిభూష
సడలిపోవని నవకమ్ము నడల తీరుఁ
గాంచి భ్రమఁ గొని ముద్దాడఁ గడఁగ నేల !
నోట విన మమ్మ యీఫణీంద్రునకుఁ జెలియ !
ఈ పొదలలోన నెమ్మిగ మింతఁ జేసి
బెదరిచూచుచుఁ జిఱుకెంపు పెదవిఁ దడిపి

కొనుచు నన్య మెఱుంగని గోలవోలె
నొంటినై నాడు నీ పాప యూర్పుటలలు
నకియ ! ఘోరవిషానలజ్వాల లమ్మ !
విరియు గేదంగి పూరేకు తెరలలోన
జిలుఁగుదిండులఁబుప్పొడి సెజ్జఁ బండి
గాలిమీఁగడఁ దిని మంజుగానవీథిఁ,

దిరిగి వాహ్యాళి జగ మెల్ల మఱచు నిద్ది
భోగి యాఁగాని చెలి దీనిపొత్తు మిత్తి !
చిఱుసడికి కన్నుమసెడు నీ చిలువనేత
తలను దొలి మోసెనంట భూతలము నెల్ల
తరుణి ! నీ యుంగరాల ముంగురులనీడ
వాడిపోయెడు నీ నవవారిజమ్ము
బ్రహ్మ భరియింపదే బంభరమునుబోలె !
మధుర కలశాంబుధి తరంగమాలలోన
నెగయు బడబానలజ్వాల రగులుకొల్పె
స్వచ్ఛమైనట్టి యుచ్చైశ్శ్రవమ్ము మేనఁ
గందుఁ గల్పించె నీభుజంగంబ చెలియ!
పాపజాతికి విపరీతవర్తనములు.

పరులకు విసమ్ము పెట్టు నీపన్నగమ్ము
తాను గడుపార మధురామృతమును ద్రావఁ
బూరిఁ గఱవ నాలుక బీఁటవాఱెఁ జెలియ !
ఫలము దానానుసరణమై వెలయుఁ గాదె?

చిన్నికృష్ణుఁడు మంజు మంజీర రవము
గడలుకొన నీయనంతునిపడగమీఁద
నటివ! సవిలాసముగ నృత్యమాడెనంట
యదిగొ ! కన్గొను మడుగుల యానవాలు
పడఁతి మిలమిలలాడు నీపాముఁ జూచి
బిచ్చగాఁడైన దిస మొలవేల్పుగూడ
భూషణమ్ముగఁ గంఠానఁ బొదివికొనియె
సోయగ మ్మొక్కటియె పూజనీయ మేమొ !
వెన్నుఁ డొకవేళ నిల్లాలి విందుకొఱకు
బడుకటింటను వంశానఁ బాడునేమొ
పాటరుచులను జొక్కు నీ పాఁపఱేఁడు
విడువఁ డాగానలోలుని విరులపాన్పు
కలికి ! తొలిసేయు సర్పయాగమ్మునాఁడు
వేలుపులఱేని గద్దియ వెనుక డాఁగి
ప్రాణముల నిల్పికొన్న యీ పాఁపఱేఁడు
కోరి యా పరీక్షిత్తును గూలఁబొడిచె
పగుల కుండదె తననంటి బ్రతుకుతీపు ?
పొలఁతి! యేమర్మ మెఱుఁగని ముగ్ధరాంద్రు
భారతీయ పురంధ్రు లీ పాము నెఱిఁగి
సవినయమ్ముగ నాగులచవితినాఁడు
దీనిఁ బూజింత్రు పాలపంచేరములిడి
శిష్టునకుఁ దుష్టునకుఁ గూడఁ జేయిమోడ్పు !

జీవకణము

—విద్వాన్ కే. బి. కోటిలింగ దేవరగారు.

గీ॥ అనిల వియ దగ్ని వార్భూము లణుమయములు
తృణ లతా గుల్మ వృక్షాదు లణుమయంబు
లఖిల పశుపక్షి క్రిమిజాల మణుమయంబు
లణుమయము గాని దేది బ్రహ్మాండమందు?

గీ॥ మహితవాగర్థములభంగి మాన్య మగుచు
ననిశ మొండొంటి వీడి శూన్య మగునట్లు
జీవమును వీడి కణమె ట్లభావమగునో!
కణము విడనాడి జీవ మా కరణి లేదు.

గీ॥ స్థావరాదిక ధాతుసంతతులయందు
గర్భితం బైనచిచ్ఛక్తి గాంచలేక
జడము జడ మని వచియించు జడమనస్కు-
డంతియే కాని జడమొకం డవనిఁ గలదె?

గీ॥ తూలికాధూళి చేల మై క్రాలులీల
మృద్రజఃపాళి కుంభ మై మొనఁగుభంగి
నీ సమష్టిస్వరూపమే నిఖిలసృష్టి
నీ వియోగంబె లయము సంజీవకణమ!

గీ॥ సాంద్రతాశీతలోష్ణవైషమ్యకలన
చిత్రముగ నిన్ను నీవె సృష్టించుకొనుచు
ఖేలనము సల్పి క్షణములో వ్రీలుచుండు
నిరత పరిణామ శీలవే నీవు కణమ!

గీ॥ నీ సమాశ్లేష వైషమ్య నియతిఁ జేసి
బాహ్యపరిణామమున జగద్భావమందు
దంతియేకాని నీ నైజ మింతయైన
శిథిల మొందదు సుమ్మ సంజీవ కణమ!

గీ॥ కూడునప్పుడు మోదంబు వీడునపుడు
ఖేదమును లేక నిత్య మామోద మెసఁగ
చిత్రగతి సృష్టి లయములఁ జేసికొనుచు
వెలఁగుచే నీదు నైజంబు జీవకణమ!

గీ॥ చటుల జీమూతపటల గర్జారవంబు
మృదువిపంచీగుణక్వణామృతరసంబు
బాలికా కలకంఠ నిస్వానకలన
నీ వికంపన భేదముల్ గావె కణమ!

గీ॥ మృదుశిరీష లతాంత సంపదలయందు
మృదుతర మరందబిందు సద్బృందమందు
మృదులతమ మగు పూవ తెమ్మెరలయందు
నీ విరళభావ భేదంబె జీవకణమ!

గీ॥ కఠినలతికా ప్రకాండ కార్కశ్యమునకు
కఠినతర దారుశైల కార్కశ్యమునకు
కఠినతమ లోహ వజ్రకార్కశ్యమునకు
నీ విఘట్టన భేదంబె జీవకణమ!

గీ॥ గ్రహము లొండొంటిఁ దాఁకి చూర్ణమయినపుడు
చూర్ణితాజాండములు నీట స్రుక్కినపుడు
ఘోరవిలయాగ్ని జలరాశిఁ గ్రోలినపుడు
అంత్యకాలానిలం బగ్ని నార్పినపుడు.

గీ॥ అనిలచలనంబు మింటిలో నడఁగినపుడు
మిన్ను సూక్ష్మించి బుద్ధిలో మెలఁగినపుడు
బుద్ధి యవ్యక్తరూపంబుఁ బొందినపుడు
చెడనిదానవు నీవెకా జీవకణమ!

గీ॥ ప్రకృతి పురుషస్వరూపమై వఱలు నీవె
యాదికారణమనియె కణాదమేని
జగదుదయ లయ శక్తిసంసక్త వగుట
దేవుఁ డెవ్వఁడు నీకంటె జీవకణమ!

* * *

మల్లిక

చిలుకతెక్క హొరంగు పుట్టము
లలిత లతికాంగమున జాఱఁగ
పలిత పీత పలాశ కంచుక
కలిత వైతివి మల్లికా.

ననలు దొడిగిన నీదువన్నియ
కనుల కింపగుఁ గమ్మవిల్తుని
మొనలు నూఱిన వెండిముల్కుల
దొనల గనివలె మల్లికా.

నవ్వగల సకి వేయినోళుల
నవ్వినట్టుల పూచి తావుల
త్రవ్వి నింపితి వెల్లతావులఁ
బువ్వుఁబోడియ మల్లికా.

కమ్మతెమ్మెర కొంటెకుఱ్ఱఁడు
తుమ్మెదల ముడివిప్పగమితో
దొమ్మిగా నీసారభస్వము
చిమ్మిపోయెనె మల్లికా.

అందముగఁ గైసేసి వేసఁగి
సందెవేళ నృపాంగసంగతి
నంది యేల కృశించిపోయెదు
మందమతి వై మల్లికా.

సలుపవే నెత్తావి కరువలిఁ
గలుపవే పూఁదేనెసోనల
నిలుపవే నీరూపు వెలుఁగున
పొలుపు మీఱఁగ మల్లికా.

బెంగాలిభాష - ఉచ్చారణ

శ్రీయుత. విజయ గోపాలరెడ్డిగారు బి. లిట్ విశ్వభారతి.

౧

ప్రస్తుతము భరతవర్షమున నూతన జాగరణ (Awakening) ను గాంచుచున్నాము. రాజకీయవిషయములయందును, సారస్వత విషయములయందును, చిత్రకళావిషయములందును,గృహపరిశ్రమలలోను కొలదికాలము క్రితము మనల ఆవరించియుండిన జడత్వమును త్రోసివైచితిమి. దేశమును సకలవిధముల ఉన్నతపదవికి గైకొనిపోవుటకు యత్నించుచున్నారము. ఈ నవ చలనమునకు హేతువులు ముఖ్యముగ రెండు:—

ఈ జాగరణ స్ఫురణ (స్ఫూర్తి) ప్రపంచములోని సర్వదేశములందును ప్రవహించి, ఆయా వాఙ్మయములను, కళలను సస్యవంతములుగ నొనరింప గలుగుచున్నది. ప్రజల రాజకీయఅభిప్రాయముల మార్చివైచుచున్నది. అట్టితఱి,బహుకాలమునుండియు గొప్పనాగరికత ననుభవించి, పెక్కు నాగరకసంతతి గంగాప్రవాహములకు గంగోత్రియై అలరారుచుండిన యీభరతవర్షము సహితము మేల్కాంచుటలో అబ్బురము లేదు.

ప్రాచ్య పాశ్చాత్య నాగరికతా సమ్మేళనము రెండవకారణము. మనల పరిపాలించుచున్న ఆంగ్లేయులు మన కొసగు విద్య మనకు నూతనభావములను, నూతన ఆదర్శముల నొసగినది. ఇదియే మనకు స్వతఅభిప్రాయముల గుచ్చి వైకి నెత్తిగలిగినది.

ఈ రెండు హేతువులచే మనదేశములోను జాగరణ వసంతపవనము వీచి, మృతప్రాయములగు సారస్వత తరు లతాదుల చిగురింప జేయగల్గినది. ఇక భావి ప్రబుద్ధభారతవర్షము తన మధురపరిమళముల నల్దిక్కుల ప్రసరింపజేసి, తన పూర్వ ఉన్నతపదవిని అనతికాలములోనే చేరగలదనుట నిస్సందేహము.

కాని, భారతవర్షము రాజకీయ, మత సాంప్రదాయముల ననుసరించి ఒకే దేశమని పిలువబడుచున్నను, నిజముగ నిదియొక యౌరోపావలెనే ఒకఖండము. ఇందును పెక్కుభాషలు, పెక్కుజాతులు, పెక్కుమతములు గలవు. మన అభాగ్యవశమున, ఒక ప్రాంతమునకును, మరియొక ప్రాంతమునకును సామీప్యసంబంధము కుదురుటకు వీలుగాని పరిస్థితులు ఏర్పడియున్నవి. ఈపరిస్థితుల నిటులే యుండనిచ్చి, మనము ప్రస్తుత మున్నరీతినే విచ్ఛిన్నమైయుండిన యీ అభివృద్ధిని సాధించుచున్న శకోదయమునుండి విశేషమైన సహాయమును పొందనేరము. ప్రతి ప్రాంతమునందును, జాగరణ తన్ను ఏవిధముగ వ్యక్తపఱచుకొనుచున్నదియు, ఏరీతి క్రొత్త పంథల ననుసరించుచున్నదియు, యెటుల మానవహృదయములపై నూతన అభిప్రాయములతో ఆధిపత్యమును చలాయించుచున్నదియు తెలిసికొన నవశ్యకత మెండు. ఇట్లు ఒకరి నొకరు తెలిసికొని, సానుభూతి జూపి అందఱును ఏకమనస్సుతో పని జేసినగాని, ఫలితమును పొందనేరము. ఈ జాగరణావస్థ లేనిచో నింతగ మూర్ఛిత యవస్థగ మారిన మనము నెంతయో ఆశాభంగకరముగ నుందుము. అట్టి విషమావస్థ ఆసన్నము కాకమునుపే, యెల్లవారును యీవిషయమై మేల్కాంచుట మేలు.

ఈ క్షుద్రవ్యాసమున బెంగాలినిగురించి కొంత చెప్ప దలంచుచున్నాడను. ఈ నూతన జాగరణ మధుర వేణుగానమునకు ఫణముల విప్పి నాట్యము సల్పుచున్న కృష్ణసర్పములలో 'బాంగ్లా' కృష్ణసర్పము ప్రధానమైనది. అది అన్నిటికన్న ముందుగనే,ఆమురళీనాదస్వారస్యమును గ్రహించి పారవశ్యము నొందినది. ఇతర వాఙ్మయములు కొన్ని ఉయ్యెలలలోను, కొన్ని కౌమార ప్రాంగణమునందును, కొన్ని నవ యౌవనములోనుండ, యీ బాంగ్లా వాఙ్మయరాజము పరిణీతయై, సంసారమధువును ఆస్వాదించుచున్నది. కనుకనే, యీమె యన్న తన కుటుంబములోనియితరులకును, యిరుగుపొరుగువారికిని యింతగౌరవము, యింతశ్రద్ధ. ఆమెయే గృహిణి. ఆమెయే యింటిపెద్ద. స్వాభావికముగ, అపరసారస్వత కిశోరములు తమ జ్యేష్ఠ సోదరి, నాయకురాలును నగు బాంగ్లా వాఙ్మయపు అభివృద్ధి, సొంపు, కులుకుల చమత్కారముల గమనింపవలసి యున్నది.

రవీంద్రనాథుఁడు వంగ సాహిత్య గగనమండలమున రవి మాఱ్కియే విరాజిల్లి, తనసహస్రకరముల నల్దిక్కుల ప్రసరింపజేయ మొదలిడినతఱినుండియు, పెక్కుమంది ఆంధ్రులు, బెంగాలి సాహిత్య విషయమై తెలిసికొన కుతూహలులగు చున్నారు. అందులో, అనుకూలపరిస్థితుల పొందిన కొలదిమంది, ఆభాషనుగూడ నేర్చుకొని, దాని సాహిత్య మీమాంస చేయదొడంగిరి. క్రమముగ బెంగాలి నేర్చిన ఆంధ్రులసంఖ్య కొలఁదికొలఁదిగ హెచ్చుచున్నది. మఱియు ఆభాషను నేర్చుకొనవలయు ననెడి ఆసక్తియు, యితరులయందు అధికమగుచున్నది. బెంగాలి నేర్చుకొనబోవువారికి, ఉచ్చారణవిషయమై యీ వ్యాసము కొంత సహాయపడగలదని నమ్మిక.

అక్షర శాస్త్రజ్ఞులు బాంగ్లా అక్షరములకును, నాగరి అక్షరములకును సంబంధమున్నదని నిర్ధారించుచున్నను, బెంగాలి లిపివేరనియే చెప్పవచ్చును. బెంగాలి హిందీలలో అక్షరముల సంఖ్యలో భేదములేదు. మనదేశములోని పెక్కుభాషలవలెనే, అ, ఆ, ఇ, ఈ, క, ఖ, గ, ఘలు గలవు. కాని ఉచ్చారణలో కొంత భేదము కలదు. కాన బాంగ్లా ఉచ్చారణ యితరప్రాంతీయుల కలవడుట దుష్కరమే. వారు మాట్లాడు వాక్యములలో పెక్కు సంస్కృతపదము లున్నను ఉచ్చారణ భేదముచే తెలిసికొనుటకు బొత్తుగ వలనుపడదు. సంస్కృతమును చదువు వంగీయులు, సంస్కృతమునుగూడ తమభాషరీతినే చదివెదరు గాన, వారు సంస్కృతశ్లోకముల చదువుచున్నను, మనకు అగమ్యగోచరముగ నుండును. మధుర మగుసంస్కృతము వంగీయుల వదనములలో బడి అపభ్రంశ మగుచున్నదా యనునట్లుండును. స్వచ్ఛముగ సంస్కృతమును పఠింపగల మనకు కర్ణకఠోరముగ నుండును. వారి ఉచ్చారణను, బెంగాలీలు పలుమారు ఇతరుల అపహాస్యమునకు పాత్రులగుచుందురు. బెంగాలిఉచ్చారణయే కొందఱి యింగ్లీషుఉచ్చారణపైగూడ ప్రసరించుచుండును.

౨

తెలుగులోనున్న అక్షరములలో పెక్కు బెంగాలియందు లేవు. తెలుగులో లేనివి బెంగాలియందు కొలదిఅక్షరములుగలవు. ఎ, ఒ, చ, జ, ఱ,ళ, యివి బెంగాలియందు లేవు. వ, ఫ, య (దీనివిషయమై తర్వాత చర్చించెదను) ౦, ః, అక్షరములు బెంగాలియందు ఎక్కువ యున్నవి. ఉచ్చారణ వేఱుగా నుండు అక్షరముల మాత్రము గైకొని చర్చించెదను.

అ. దీని ఉచ్చారణయే వంగీయేతరులకు కొంతకష్టము. దీని ఉచ్చారణ మన 'ఒ'కు చాల సామీప్యము. అ- పదప్రథమమునఁ గాని,మధ్యగాని వచ్చిన-ఒ-మాదిరి పలుకవలయును. కపి బెంగాలి ప్రకారము కొపియగును. కామనా, కొమొనా యగును*. పదముయొక్క చివర వచ్చిన, కొన్ని పర్యాయములు - ఒ - యగును. కొన్ని పర్యాయములు దాని ఉచ్చారణయే లోపమై కేవలము హలంత మగును.

మన్మథ	మొనొ్మథొ	యగును
జల	జొల్	,,

ఏ పదములయందు - ఒ - యగును, ఏ పదములయందు అసలే లోపించునను విషయమై సూత్రము లేమియు లేవు. అభ్యాసముచేతనే తెలిసికొనవలయును. బెంగాలి క్రొత్తగ నేర్చుకొనువారు, దీని ఉచ్చారణవిషయమై చాల శ్రద్ధనుంచవలయును.

బెంగాలియందు ఒ లేదుగాన, ఒ, ఓ, లకు వ్యత్యాసము చేయక ఓ గానే పలుకవలయును- పద్యములలో మాత్రము ఒక్కొకపుడు హ్రస్వమౌ తాగ మగును. ఈ పద్ధతియే ఎ. ఏ లకు గూడ అనువర్తించును.

ఋకారము:—ఇందు సంస్కృతములోనే కొంత మతభేద మున్నట్లు గాన్పించు చున్నది. దీనిని 'రి'వలె 'రు' వలెగూడ సంస్కృతమున నుచ్చరింప వచ్చు నని కొందఱు సంస్కృతపండితులు అభిప్రాయ మిచ్చి యున్నారు. అస్సామీ, బెంగాలి. హిందీలలో దీని ఉచ్చారణ 'రి'కి దగ్గరగా నున్నది.

* అ-ఉచ్చారణ ఒ-మాదిరిఉండునవిన దానికిని దీనికిని భేదములేదని కాదు. భేదము బహుస్వల్పము. క్రొత్తగ వినువారు భేదమును కనుగొనజాలరు.

ఋషి	ఉచ్చారణ రిషి	
అమృతము	,,	అమ్రితము.
ఋగ్వేదము	,,	రిగ్వేదము

గుజరాతి, మరాఠీ, కన్నడము, తెలుగు, ఒరియా భాషలలో 'ఋ' 'రు' దగ్గఱగా నుండును.

ఋషి	రుషి
ఋతువు	రుతువు
కృతము	క్రుతము

కాని బెంగాలి చదువునప్పుడు -ఋ- వలెనే పలుకవలయును.

తెలుగువారు ఋ- ను రెండుచోట్లను రు- వలె ఉచ్చరించుచు, కృష్ణుడు అను పదమును మాత్రము క్రిష్ణుడు అని పలుకుటకు కారణము దుర్గ్రాహ్యము.

ఌ గూడ లి వలెనే బెంగాలియందు పలుకబడును.

ఐ ఉచ్చారణ ఓయ్

పైసా	పోయ్‌సాగా	గా ఉచ్చరింపనగు
భైరవ	భోయ్‌రోబో	,,
ధైర్య	ధోయ్‌ర్జో	,,

ం- దీనిఉచ్చారణ తెలుగులో ంగ్ - వలెనగును.

అం- అని వ్రాసి అంగ్ వలె ఉచ్చరించెదరు.

ఢం.	ఢంగ్

బెంగాలీలో రజ్ అని గాని, రంగ్ అని గాని వ్రాయవలయుననిన రం- అని వ్రాసిన చాలును. దీనికి భిన్నమగు నుచ్చారణ యుండుటచేతనే చంద్రుడు అని వ్రాయుటకు బెంగాలీలో చన్ద్రుడు అని వ్రాయవలసి వచ్చుచున్నది. తెలుగులో వలె చంద్రుడు అనివ్రాసిన చజ్ద్రడు పలుకవలసివచ్చునుగాన చన్ద్రుడనియే వ్రాయవలసి యుండును.

రవీంద్రుడు	రవీన్ద్రుడు.
గీతాంజలి	గీతాఞ్జలి
అంబరము	అమ్బరము.

కాని, బెంగాలి సంయుక్తాక్షరముల వ్రాయునపుడు మనకు కొలదికష్టముగ నుండును.

ఁ ఇది ద్రవిడభాషలలో లేదు. పెక్కు ఉత్తర హిందూస్థానపు భాషలలో గలదు. దీనిని నాసికద్వారా పలుక వలయును. ఇంగ్లీషులో Fan ను ఉచ్చరించుటకు Fa ను ఉచ్చరించిన రీతికి దగ్గరనుండును.

చాఁద్	(చంద్రుడు)	
హాఁసి	(హాసు)	—మున్నగునవి.

ఇక హల్లుల విషయము చర్చించెదము.—ఉచ్చారణ వేఱుగానున్న యక్షరముల గూర్చియే చర్చించుట యని చదువరికి మరొకమారు జ్ఞప్తికి దెచ్చుచున్నాను.

ణ, న- న- ల ఉచ్చారణ యొకటియే. రెంటిని 'న' వలెనే పలుకవలయును. గుజరాతి,మరాఠీ,ఓఢ్రభాషలలో -ణ- ఉచ్చారణ పలుమారువచ్చుట తటస్థించుటచే వినుటకు కటువుగనుండును. బెంగాలిలో -ణ- వచ్చిన ప్రతిచోట 'న' గనే పలుకుటచే చాల మృదువుగనుండును.

ఫణి	ఫొని
కోణ	కోన్

బెంగాలీలో రెండు 'య'లు కలవు. ఈ రెండింటిలో నొకదాని యుచ్చారణ 'జ'- మఱొకదాని ఉచ్చారణ 'య'. య అని ఉచ్చరింపవలసిన అక్షరము పదాదినిగాని, పదాంతమునగాని యెన్నడును రాదు. కేవలము పదమధ్యమున వచ్చుచుండును. అనగా దాదాపు 'య' అను ఉచ్చారణ మొదట గల పదమే బెంగాలిలో లేదు. ఈ రెండు 'య'ల తారతమ్యము తెలిసికొనుటకు 'య' అని ఉచ్చరింపవలసినదాని క్రింద ఒక చుక్కను పెట్టెదరు.

యమ	జోమొ
యుద్ధ	జుద్ధో
వాత్స్యాయన	వాత్సాయొన్

జలధి-మున్నగు పదములలోని జకారము తెలుగులోని 'జ'వంటిదే. జోమొ లోని 'జ'కును జలధిలోని 'జ'కును సంబంధములేదు. ఆకారములు కూడ వేఱు.

'జ' ఉచ్చారణతో ప్రారంభమగు క్రొత్తపదమును వ్రాయవలయు ననిన బెంగాలీలోనే అభిప్రాయభేద మేర్పడకమానదు. సహాధారణముగ అభ్యాసముచేతనే తెలిసికొనవలయును.

వ, బ, అను రెండు అక్షరములు లెక్కకు ఉన్నను, ఆకారములో అ రెండింటికిని భేదము లేదు గాన రెంటిని బ అనియే పలికెదరు.

వన్దే మాతరమ్	బొన్దే మాతోరొమ్
కవి	కొబి

సంస్కృతము చదువు బెంగాలీలు, బెంగాలిలిపిలోనుండు సంస్కృతగ్రంథముల చదివెదరుగాన, పెక్కుమందికి సంస్కృతమున వందేమాతరమా లేక బందే మాతరమా యను సందేహముగూడ తఱుచుగ గల్గుచుండును.

అసామీ, బెంగాలీ, హిందీలలో ళ-లేదు. కాన వారికి ళ-ను ఉచ్చరింపవలసిన అవసరమును లేదు. మనకళాభవనము వారి 'కొలాభోబొన్' యగును. వ్రాయునప్పుడుకూడ 'ల' యే వ్రాసెదరు.

ఓడియా, మరాఠీ, కన్నడ, గుజరాతీలలో పెక్కుసంస్కృతపదములలోని 'ల' 'ళ' యగును.

బాలక	బాళక
తిలక	తిళక

బెంగాలీలో శ, ష, స ల ఉచ్చారణలలో భేదములేదు. వ్రాయునపుడు వేఱుగ వ్రాసినను, అన్నిటిని 'ష'వలెనే పలికెదరు.

శాస్త్రి	షాస్త్రి
శపథ	షొపొథ్
సకల	షొకొల్
షట్పద	షొట్పొదొ

హిందీ గుజరాతీలలో స, శల భేదముచేయరు.

అశోక	అషోక

'శ' ను 'స'గనే ఉచ్చరించెదరు. బెంగాలీలో మూడిటిని 'ష'గ మార్చివై చెదరు.

అస్సామీలో 'స' 'హ'గ పలుకబడును. శ, షలు 'ష'గ మారును.

సకల	హకల	యగును.
అసాం	అహోం	

అదేభాషలో 'చ' 'స' గా పలుకబడును. ,,

ఆచమన	ఆసమన

బెంగాలీలో 'క్ష' ను 'క్ఖ' వలె ఉచ్చరించెదరు.

అక్షయ	ఒక్ఖోయ్.
క్షమ	ఖ్ఖోమొ.

డ, ఢ ల క్రింద చుక్కలు పెట్టబడిన రెండు అక్షరములు హిందీ,బెంగాలీలలో గలవు. వీటి ఉచ్చారణ సరిగా నిర్దేశించుట కష్టము. 'యఫ్' అని వ్రాసి క్రింద చుక్కను పెట్టి యింగ్లీషు-F-వలె మనము ఉచ్చరించుకొనినచో, యీ రెండుఅక్షరముల ఉచ్చారణయు మారును. హిందీ కొద్దిగ వచ్చినవారికి వీటి ఉచ్చారణ అతిసులభము.

హిందీలో ఈ రెండుఅక్షరముల క్రిందనే గాక, అరబ్బీ- ఫారసీ పదములకు వలసిన చోట్లంతయు నీ చుక్కను క్రింద నుంచెదరు. ముఖ్యముగ 'క - -ఖ - గ - జ- ఫ'- ల క్రింద.

వక్త్	(సమయము)
ఖబర్	(సమాచారము)
అఫ్గనిస్థాన్	
జాదె	(ఎక్కువ)
ఫాయిదా	(లాభము)

ఇంతటితో హల్లుల విషయ మైపోయినది. కొన్ని కొన్ని సంయుక్తాక్షరములకును ఉచ్చారణభేదము గలదు. కాని, వానినిమాత్రములచే బంధించుటకు వలనుపడదు.

ఈ క్రింది కొన్ని పదముల, వాని ఉచ్చారణల చదువరులు గమనించిన చాలవరకు బోధపడగలదని నమ్మిక.

పదము	ఉచ్చారణ	
చిహ్న	చిన్హ	
వాక్య	బాక్కొ	
యజ్ఞ	జగ్గొఁ	తుది కొద్దిగ అనునాసికస్వరము గలదు.
ప్రతిజ్ఞ	ప్రొతిగ్గొఁ	తుది కొద్దిగ అనునాసికస్వరము గలదు.
మహాత్మ	మహాత్తొఁ	తుది కొద్దిగ అనునాసికస్వరము గలదు.
జ్ఞాన	గ్గాన్	(Cat లోని 'a' వలె)
వ్యాప్త	బ్యాప్తొ	(,,)
లక్ష్మీ	లొక్ఖి	
ఆర్య	ఆర్జొ	
సన్న్యాసి	షొన్నాషి.	

ఒకప్పుడు బౌద్ధమతము వంగదేశమున ప్రబలియుండినదనియు, అందువలన ప్రజలు విరివిగ 'పాలి' పుస్తకముల చదువుచుండుటచే పాలీ లోని ఉచ్చారణయే బెంగాలీకిగూడ వచ్చినదనియు, అందువల్లనే బెంగాలి ఉచ్చారణ వేఱైనదనియు పలువురు పండితులు అభిప్రాయపడుచున్నారు.

ఈపైసూత్రముల శ్రద్ధగ గమనించి బెంగాలి చదువగడంగిన ఆంధ్రమహాశయునికి బెంగాలి ఉచ్చారణ చాలవరకు సరిగ నుండగలదని నమ్ముచు వ్యాసమును పూర్తి చేయుచున్నాను.

*   *   *   *   *

మానసి

శ్రీ రవీంద్రనాథ్ ఠాకూరు.

కేవలము విధాతృని సృష్టివి కావు నీవు నారీ,
పురుషుడుగూడ తన అంతరమునుండి సౌందర్యమును సంగ్రహించి నిన్ను కల్పించుచున్నాడు.
కవులు కూర్చొని సువర్ణ ఉపమాన సూత్రములచే వసనముల నేయుచున్నారు.
నీపై నూతనమహిమను సమర్పించి, శిల్పి నీదుప్రతిమను అమర్త్యతమొనర్చుచున్నాడు.
ఎన్ని వర్ణములు,ఎన్ని సుగంధములు,ఎన్ని భూషణములు నీకై చేకూరుచున్నవి!
సింధువునుండి ముత్యములు, ఖనినుండి కాంచనము వచ్చుచున్నవి. వసంతపు వనములనుండి పుష్పభారము ఏతెంచుచున్నది.
చరణముల అలంకరించుటకు కీటకములు తమ ప్రాణముల నర్పించుచున్నవి.
సిగ్గునొంతల నిచ్చి, అలంకరణముల నొసంగి, ఆచ్ఛాదనములతో నిన్ను దుర్లభముచేసి గోపనము కావించుచున్నారు.
ప్రదీప్త అభిలాషలు నీపై ప్రాలుచున్నవి.
సగము మాత్రము మానవివి నీవు. సగము కేవలము కల్పన.

ప్రశస్తి

కొమరవోలు నాగభూషణరావుగారు.

అర్కకులవంశమణి జైత్రయాత్ర వెడలి
సమరరంగంబునందు సుక్షాత్ర శౌర్య
తేజ మెడలించి ధవళ దీధితి వహింప
మరలినాడు వసుంధరాపురముదెసికి.
ప్రావృషేణ్య పయోధర ప్రభలతోడ
లలితకాంతుల విద్యుచ్ఛలాకతోడ
జయజయధ్వను లీను గర్జనముతోడ
ఆహవప్రీతిఁ జూపె వియత్ప్రభాంగి.
అతులితానంద మొప్ప జోహారొనర్చి
బహువిధ మాధురఫలసమర్పణముఁ జేసి
పుష్పములతోడ భక్తిమైఁ బూజజరపి
వృక్షములుగూడ నపుడు చూపించె భక్తి.
చిఱుతరొద సేయు సెలయేఱు శ్రీమహాది
శక్తు వీరస్థ గాంగ నిర్ఝరిణికరణి
ఉరుతరంగార్భటీ విసంఘూర్ణమాన
దివ్యమాధుర్యవిజయగీతికలు పాడె.
ప్రభవ మొందిన నీరేజప్రసవసమితి
తరళకాంతుల కించిత్స్మితంబు సూపె;
అరుణరాగార్ద్రమైనబాలార్కబింబ
కిరణ సంశ్లేష మోదసాగరము నింపె.

విస్తృతం బగుచుఁ బరిఘావృతము నగుచుఁ
గనుల కింపెసలారు దుర్గంపుగోపు
రాళి దృగ్జాలదర్శనప్రాయ మయ్యె;
వసుధ నుండు కైలాసపర్వతమువోలె.
అది మహోన్నత వైభవాభ్యుదయతతికిఁ
దావలం బైన శౌర్యముక్తాఫలంబు;
శ్రీ మహాలక్ష్మి కనకాభిషేచనాంత
రమున మాణిక్యవల్లికారాజితంబు.
వాహినీపదఘట్టనా వ్యాపకోత్ప
రాగశోభితాలక శ్రేణి రాణఁ గూర్ప
అగణముంగురు లొచు ముత్తైదువాళి
లాజ లర్పించిరఁట మహోల్లాసగరిమ.
మావి మరకత మాంగల్యమహితతోర
ణములు విలసిల్లె వింతవిన్నాణసరణి;
దర్శనాసాధ్య భూరిసౌధములనుండి
పతన మగుచుండె మౌక్తికయుతసరములు
రాజమందిర ప్రాంగణ రమ్యభూమి
స్వప్నాతీత మైనట్టి వైభవంబు
తోడ వెలుఁగుచు బహుళసంతోషపాత్ర;
పొగడ దరిలేని వైకుంఠపురమువోలె.

కృష్ణమూర్తి ప్రశంస

[illegible]

భద్రమైనది! దృఢమైనది!! నమ్మకమైనది!!!

మా ఫ్యాక్టరీలో క్రొత్తరకములతో యినుపపెట్టెలు తయారుచేయించి
విక్రయించబడును.
ఉత్తరములు వ్రాసిన బదులు వ్రాయబడును.

చక్కా వెంకయ్య శెట్టి బ్రదర్సు, 58, బ్రాడ్వే, మదరాసు.

C. Venkayya Chetty Bros, 58, BROADWAY, MADRAS.

TELEPHONE: 2266 POST NO. 175. TELEGRAMS: 'CYCLE'

English Cycle & Motor Importing Co.,

9, Broadway, MADRAS.

RAY

A Photo Type of Raleigh

Sole Distributors.

1. 'Sunbeam' Cycles with the little oil bath. The only Cycle with automatic lubrication. Models from **Rs. 225**
2. **Rudge whitworth** with the patent couple Brakes for Safety, Comfort & pleasure. Models from **Rs. 93**
3. **Centaur** The King of High grade Cycles with oil retaining Hubs. Models from **Rs. 135**

Sole Distributors.

HERCULES POPULAR

The popular cycle as the name indicates. A High grade Cycle at low cost—produced on Mass production Basis. Average production 15,000 to 20,000 Cycles in a week. Models from **Rs. 55**

Pearl Special.—A close companion in every-way to the above. The pearl of cycles. Models **Rs. 56**

Ray Cycles Rs. 83.

టెలిఫోను నెం. 2760. టెలిగ్రాం : "లకిన్."

లక్ష్మీ రతనుం లిమిటెడ్.

36, తంబుశెట్టి వీథి, మదరాసు.

కట్టడములకు వలయు సకలవిధ సామానులు సరసమైనవి సరఫరా చేయబడును.

ఇనుప సామగ్రి

దూలములు, ఆంగిల్ దూలములు, పట్టెములు, కమ్ములు మొదలగునవి ఎల్లప్పుడు మావద్ద లభించును. అవసరమగు సమయములందు తయారుచేసి పంపబడును.

తుత్తినాగపు పూత పూయబడిన రేకులు,



ఇంజనులు వలయు సామానులు, పంపులు మున్నగునవి మావద్ద లభించును. భవనములకు వలయు కిటికీలు గొట్టములు మొదలగునవి వలయు సామాగ్రియు సరఫరా చేయబడును.

దళసరు నరాళ్లు

నేలమట్టమునకు తగిన దళసరు నరాళ్లు, కట్టికోటగజవాదశిలలు, చలువరాళ్లు మున్నగునవి 8"x8" సైజులో ప్రత్యే



కముగా మానిమిత్తము తయారుచేయబడినవి సిద్ధముగా నున్నవి. వానియందు జలము ఊరదు, మేలురకము. 30 సంవత్సరములు చెక్కుచెదరక యుండును.

రంగులు

తెలుపు, సీసపుతెలుపు, తుత్తినాగపు తెలుపు, చాక్లెట్, పచ్చ మున్నగు పొడిరంగులు, నూనెరంగులు చెదలు పట్టనీయని నూనెలు, మెరుగునూనెలు మున్నగు సకలవిధ వర్ణ లేపనములు లభించును. సైలుకంపెనీలు మా రంగులను విస్తారముగ వాడుచున్నవి. ధర సరసము. గుణాధికము.

గిలాబా పనులకు

ఇంటికి వలయు పలువిధ సిమెంటులు మావద్ద కలవు. సిమెంటుకన్నను మేలైనది మరియొకటి లేదు. 400 రాతల్ సిమెంటు ఉండును. ఉపయోగించిచూచిన దాని గుణాతిశయము తెలియగలదు.

శ్యానిటరీ సామగ్రి





స్నానమునకు ముఖప్రక్షాళనమునకు వలయుతొట్లు, సరి గొట్టములు మున్నగు సామగ్రి మావద్ద లభించును. వలయునేని భవనములయందు పొందించిగూడ ఇవ్వగలము.

గోడబిళ్లలు

సాదాతెలుపు, పచ్చ, నీలి మున్నగు రంగుల సాదాపూతలు, అచ్చులు కలవు.

అలంకార సామగ్రి

మేలైన నిలువుటద్దములు, చలువరాతిబొమ్మలు మున్నగు నలంకార సామగ్రి మావద్ద సెట్టిమైనను లభించును.

(సీలింగు) సరంబీ సామగ్రి

సరంబిల కనువగు ఆస్బెస్టస్ ఫలకములు (4 అడుగుల చదరము 3.16 ఘనము) పలువిధములగు చిత్రఫలకములు, సాదా ఇనుపరేకులు, తుత్తినాగపు వివిధ ఫలకములు, బోర్డులు మున్నగునవి లభించును. అవసరమగునేని గొప్ప గొప్ప భవనములకు మేము సరంబీలను పొందుపరచి రంగువేసి కూడ యివ్వగలము. పైకప్పులు, రబ్బరుపెంకులు, ఆస్బెస్టస్ వంపుపెంకులు, తుత్తినాగపు పెంకులు, గాజుపెంకులు మా వద్ద కలవు.

LAKSHMI RATANS LIMITED

మా ప్రణయగాథ

ఎస్. ఆర్. వి. కృష్ణరావు గారు.

1

"ఎన్నాళ్ల కొచ్చావోయి, బావా మా యింటికి!" అని ఆహ్వానించింది కమలం గుమ్మంలో అడుగుపెట్టగానే.

"ఎంతవాడవయ్యావురా నువ్వు! మొన్న చూచిన గుంటడవు అప్పుడే బి. యే., ప్యాసవడానికి సిద్ధమయ్యావు!" అని ఆనందంతో ఆదరించాడు మా మామయ్య. సరే. తక్కినవారుకూడా ఆహ్వానించం తరవాత సావిట్లో కుర్చీలో కూచున్నాను.

"మొన్న వస్తానని రాకపోతే నువ్వు రావనుకున్నాంసుమీ బావా!" అంటో దగ్గిర కొచ్చి పక్క కుర్చీలో కూచుంది కమలం.

"కమలా, పెద్దదానవయ్యావే నువ్వు" అన్నా నేను చిరునవ్వుతోటి.

"నువ్వుమాత్రం కాలేదు"...ఆరేళ్లయిందికదా మాయింటి కొచ్చి, బంధువులని చూడాలని ఆమాత్రంవుండదు కాబోలు!" అంది నునుసిగ్గుతోటి అనురాగంగా కమలం.

"అబ్బే కమలం అదికాదు. ఎప్పటి కప్పుడే వద్దా మనుకుంటోండడం, వ్యవధి చిక్కకపోవడం"

"సరే! ఇప్పుడే వ్యవధి లేకపోతే రేపు బి. ఏ., ప్యాసయితే అసలే కనపడం!"

"వెంటనే పరవాలేదులే నిరుద్యోగసమస్య—"

"కమలం! బావని స్నానానికిలెమ్మను" ఇంట్లోంచి మా అత్తయ్య.

"ఆ. బావా! స్నానానికిట లేవోయి. పాపం అలిసిపోయావు ప్రయాణంబడలికచేత"

2

వెంకటేశ్వరరావుగారు నాకొక్కడే మేనమామ. బెజవాడలో సబ్ కలెక్టరు కచేరీలో పని. కొంచెం ఆస్తిగలవాడనే చెప్పవొచ్చు. ముగ్గురు పిల్లలు. వొకడు మొగబ్బాయి, తక్కినవాళ్లిద్దరు ఆడపిల్లలు. కమలం రెండోది, దానిచెల్లెలు మాణిక్యానికి దానికిమధ్య నొక సంతానం నష్టమైంది. మాణిక్యాని కిప్పుడు ఎనిమిదోయేడు. కమలం నాకన్న సుమా రొకవత్సరం పెద్ద. నాకుపన్నెండోయేట నాల్గోఫారం చదువుతోన్నపుడు కమలానికి వివాహమయింది. అప్పుడు వెళ్లడమేగాని, మళ్లీ మా మామయ్య కుటుంబాన్ని చూడ్డం తటస్థించింది కాదు. ప్రతియేడు శెలవుల్లో రమ్మని ఆయన వ్రాస్తోండడం నే నశ్రద్ధచేయడం అయ్యేది. కాని ఈమాటు వాళ్లు రమ్మని వ్రాయకుండానే బందరు పనిమీద వెళ్లడంవల్ల తిరిగి వచ్చేటప్పుడు బెజవాడలో వారిని చూడ్డానికి దిగాను.

3

భోజన మయిం తరవాత ఇవతలి కొచ్చాను. సావిట్లో 'బెర్నార్డుషాగారి డాక్టర్సు డైలమ్మా' అనేపుస్తకం చదువుతో కూచుంది కమలం. చూడగానే నా కాశ్చర్యమయింది.

"అబ్బో బెర్నార్డుషాగారి గ్రంథాలు చదివేవరకు వచ్చింది చదువు!" అన్నా నవ్వుతో నేను.

"ఏం! నువ్వేగాని ఇంకెవ్వరూ చదవకోడదా?"

"అదికాదు. చదువు ఇంతవృద్ధి ఎప్పుడు పొందిందా అని."

"మనిషి పెరిగితే మనస్సూ పెరుగుతుంది. తెలివి తేటలు ఎక్కువవతాయి; చదువూ వృద్ధవుతుంది, ఎల్లకాలం ఓలాగే వుంటా డేమిటి మానవుడు?"

"నేను నీపెళ్లినాటికి చూశేటప్పటికి రెండోఫారంలోలా వుంది అవునా? చదువుతోండేదానవు. పెళ్లవగానే బడిమానేస్తివి. ఇంతవృద్ధి ఎల్లా చేసుకోగలిగావా అని సందేహం."

"మీఅన్నగారి సహాయంవల్ల తీరికవుండడంవల్ల ఇంతవృద్ధి చేసుకున్నాను.

"అడగడం మర్చిపోయాను. అన్నగారు ఎల్లావున్నారు? మళ్లీ పిల్లలా?"

"ఉంటే కనబడరూ! ఏమిటా అడగడం?

"కోప్పడకు మరి. ఎన్నాళ్లయింది నువ్విక్కడ కొచ్చి? ఇంటి దగ్గిర ఎవరున్నారు?"

"పెద్దమ్మాయి ఆయన వున్నారు, ఓవారంరోజులయింది వచ్చి."

"అయితే మళ్లీ ప్రయాణమెప్పుడు?"

"ఏం! నే నిక్కడనుంచి త్వరగా వెళ్లిపోవా లనుండా ఏమిటి నీకు?"

"ఆహా! అదికాదు ఊరికే అడిగాను."

"అమ్మాయీ! అన్నానికిరా?" ఇంట్లోంచి.

"వస్తున్నా, రావోయిబావా అక్కడ కూచుందుగాని వీ కేస్తాను."

4

మాధవరావుగారికి పెళ్లినాటికి సుమారు నలభైయేళ్లుంటాయి. కమలం రెండో వివాహం ఆయనకి. మొదటిభార్యకు ఇద్దరు ఆడపిల్లలు. పెద్దపిల్ల లక్ష్మీప్రసాదం వితంతువు. రెండోది లలిత. పదునాల్గేళ్లుంటాయి. పెళ్లయి కొద్దిదినాల క్రిందనే కాపరానికెళ్లిందట. మాధవరావుగారు మంచి ఆస్తిపరుడు. గుంటూరు అరండేలుపేటలో మంచి మేడ వుంది. ఉద్యోగంలేదు. అక్కరలేదు కూడాను.

♦ ♦ ♦ ♦ ♦

కమలం, నేను మొదట ఆరేళ్ల క్రింద చూచినప్పుడు అందమయినపిల్లనే అనుకునేవాణ్ని. అయితే అప్పటి కింకా అవయవలావణ్యాన్నిగురించిగాని, అతివ సౌందర్యాన్నిగురించిగాని స్ఫుటమైన భావాలుండేవి కావు.

కమలం వాళ్లనాన్న ముద్దుబిడ్డ. అందగాడికి, విద్యావంతుడికి చేద్దామని ఆయన ప్రయత్నం. అయితే మన ప్రయత్నం అన్నింటిలోను సఫల మవుతుంది? చివరకి అల్లాంటి వరు డెవ్వరూ దొరక్కపోతే ఓ ఏడాది చిన్నవాణ్ణయినా నాకే కట్టిబెడదామని

చూశారు. మా అమ్మ "ఊ" అన్నా, మా నాన్నమాత్రం ఒప్పుకోలేదు.

వెతికి వెతికి చివరకి ప్రాణం విసిగి మాధవరావుగార్కి కట్టిపెట్టారు కమలాన్ని. అయితే కమలాని కప్పుడు మాధవరావుగార్ని చేసుకోడం ఏమాత్రం యిష్టంలేదు.

"అత్తయ్యా ఎల్లకాలం ఇల్లాగే వుంటాడా ఏమిటి? పెద్దవాడవనూ బావ! నేను బావనే చేసుకుంటాను. ఒక ఏడాదే కాదూ నేను బావకన్న పెద్ద?" అని మా అమ్మదగ్గిర ఏడ్వడంమొదలుపెట్టింది.

"అవునే అమ్మా నేను పెద్దవాడ నవనులే? ఎల్లకాలం ఇల్లాగే వుంటానా ఏమిటి? షేక్స్పియరు తనకన్న ఆరేళ్ల పెద్ద పెళ్లాన్ని చేసుకున్నాడు. నేను చేసుకుంటే తప్పా ఏమిటి? అయినా కమలంకన్న నేను ఓ ఏడాదేగా చిన్న?" అని నే నన్నాను.

మామయ్య, అంతా నవ్వి "తప్పమ్మా అల్లా చేసుకోకూడదు. కులంలోంచి వెలేస్తారు మన్ని నువ్వు బావని చేసుకుంటే" నని చివరకి ఎల్లాగో వొప్పించేటప్పటికి బ్రహ్మాండ మైంది.

◆ ◆ ◆ ◆ ◆

ఆనాడు పెళ్లయింతరవాత ఆరేళ్లకి ఇదే చూడడం కమలాన్ని.

పూర్వంకమలం కా దిప్పుడు. ఇదివరకు నాకన్న కమలే పొడుగైనా ఇప్పుడు నేనే పొడుగ్గావున్నాను. యౌవనలావణ్యం, అంగసౌష్ఠవం, దేహకాంతి కమలాన్ని నిజంగా అందకత్తెని చేశాయి. దానికి తగ్గట్టు ఆ ఉడుపులు. సన్న జరీ తెల్లచీర, కాఫీరంగువంటి మెడజాకట్టు. ఆ మెడలో కొంచెం బిగువుగా (జిగినీకి బదులు కాబోలు) మంచిముత్యాల పేరు, వాలుజడ, పట్టీగొలుసులు, కాళ్లకి బర్మాజోడు, ఇవన్నీ కలిసి ఓవింత అందం ఇచ్చాయి కమలానికి. పాశ్చాత్య నాగరకతాపిచికలు కుసుమసౌరభాన్ని ఆమెదేహకాంతులలో విరజిమ్మాయి. దానికితోడు చదువు. ఇంగ్లీషు బాగా వొచ్చును. (Sholly, Keats, Byron,) షెల్లీ, కీట్సు, బైరను (Wells, Shaw) వెల్సు, షా, మొదలైన ఆధునిక కవులనే కాక, షేక్స్పియరు మొదలైన ప్రాచీనకవులనికూడా చదవడమే గడచిన రెండేండ్లనుంచీ పని అని చెప్పింది. ఏమైతే నేం? కమలంలో ఇప్పుడు ఒకనూత్నజ్యోతి వెలుగుతోంది. ఆనయనాల్లోవింతకాంతులు ప్రసరిస్తున్నాయి. పరిపక్వపరిమళం ఆమెలో వెల్లువిరుస్తోంది. సరసత్వం ఆమెను స్వీకరించింది. లలితత్వం ఆమెలో లీనమైపోయింది. సురూప సుకుమారంతో స్వర్ణలతలాగా మెరుస్తోంది కమలం. బాంధవ్య బంధనాలతో ఇదివరకే కొంచెం ప్రేమబద్ధుడైన పద్దెనిమిదేళ్ల ఆధునికయువకుని ముగ్ధుని చేయడాని కింతకంటే ఏం కావాలి?

5

ఇదివరకు ప్రేమనుగూర్చి, ప్రియులనుగూర్చి పుస్తకజ్ఞానమేగాని, అనుభవజ్ఞానం లేదు. ప్రేమవారిధిలో సంతోషతరంగాలమీద తేలి ఆడడం, ఆ ప్రియురాలి ఊసడింపులు, ప్రియుడి బ్రతిమాలడాలు, ప్రణయకలహాలు, ప్రేమజాడ్యాలు, వెన్నెల విహారాలు, విరహతాపాలు, ఊహాప్రపంచంలోనేగాని ప్రత్యక్షానుభవం ఎప్పుడూలేదు. నేను కమలాన్ని ప్రేమిస్తున్నా నని అనుకోగానే— అనుకోవడ మేమిటి? ప్రేమిస్తున్నాను— ఇదివరకు నవలలలోను,కావ్యాలలోను చదివిందంతా ఆవర్ణన,ఆనాయికానాయకులు, వారిచేష్టలు ఒక్కసారి మెఱుపువేగంతో తళుక్కుమన్నాయి. ఒడలు గగుర్పొడిచింది. హృద్వేగం ఎక్కువయింది. కమలాన్ని ఆ సాయంత్రమే సరిగ్గా చూడలేకపోయాను. అప్రయత్నంగా నా నడవడికలో, నాచేష్టలలో, నాచూపులలో మార్పు కల్గింది. మార్చుకొందామని యత్నించినా మారిందికాదు. ఆ సాయింత్రం మా యిద్దరిచూపులు పెక్కుసార్లు కలుసుకున్నాయి. హృదయాంతరాళాలని కరిగించేశాయి.

నాలో కల్గినమార్పు కమలం ఒకచిరునవ్వుతో కనిపెట్టింది. కానీ ఏమీ అనలేదు నాకూ తెలుసును ఆమె కనిపెట్టిం దని. నేనూ ఏమీ అనలేదు.

ఆమెలోకూడా కలిగిందిమార్పు. మయూరవయ్యారం విషాదరూపం దాల్చింది. ఆమె నేత్రాల్లో వింతచూపులు ప్రసరించాయి. ఆ చూపులలో తన్మయత్వం, ఆహ్వానంకూడా కనిపించాయి. నళిననేత్రాలు నన్ను పరవశుణ్ణి చేశాయి.

కమలంతో ప్రొద్దున్నలాగ మాట్లాడలేకపోయాను. ఏదిమాట్లాడదామని ఉపక్రమించినా కష్ట మనిపించేది. ఎల్లా పలకరించాలో కూడా తెలిసింది కాదు. నా నడత నాకే వింతగా గన్పట్టింది. కమలంకూడా అల్లాగే వుంది. షికారు వెడదామని డ్రెస్సు వేసుకు బయల్దేరాను.

"బావా దీని కర్థమేమిటోయి?" అని వెనక్కిపిలిచింది కమలం. దగ్గిర కెళ్లాను. అది 'షా'గారి ఇంకో గ్రంథం. "పరస్పరానురాగబద్ధులైన ఇరువురికలయికకి వాళ్లని దూరంగావుంచడమే అత్యుత్తమమార్గ" మని వ్రాశా డాయన. అందులో ఏ మర్థం కాలేదో తెలిసిందికాదు నాకు. "ఇందులో ఏమర్థం కాలే ద" న్నాను.

"అర్థాని కేముగాని, దీన్నిగురించి నీ అభిప్రాయమేమి" టంది చిరునవ్వుతో నా ముఖంకేసి చూశి.

నా ఒడలు కంప మెత్తింది. ప్రేమవాహిని హృదయాంతరాళాల్లోంచి ఒక్కసారిగా పొర్లిపోయింది. రక్తనాళాల్లోంచి వెల్లువలై పారింది. పరవశంవల్ల ఒడలు మైమరచింది. నాసంగతి కనిపెట్టి కమలం "కూర్చో బావా బాగాఆలోచించు తొందరలేదులే" అంది ఎదురుగా ఒకకుర్చీ చూపించి.

అప్పు డులిక్కిపడి లేచాను ప్రేమ నిద్దరలోంచి. ప్రేమతత్వమిప్పుడు బాగా బోధపడ్డది. నాకే మాట్లాడడం సిగ్గయింది. అయితే వూరుకున్నానా? లేదు. నా హృదయం ఒత్తిడి వేదన భరింపలేకపోయింది. కమలం రెండుచేతులు పట్టుకుని "కమలం, నిన్ను హృదయపూర్వకంగా, మనసార ప్రేమిస్తున్నాను. నా ప్రేమ ఎంతనిష్కళంకమైందో, ఎంత నిర్మలమైందో యీశ్వరునకే తెలుసును. నీమ—"

"నిన్ను ప్రేమిస్తున్నానో లేదో అనా? బావా ముందర కూచో. ని న్నీవాలకలంలో చూస్తే అత్తయ్యేమనుకుంటుంది?"

"ఏమనుకుంటుంది? ఏమనుకున్నా సరే. నాజీవితరహస్యం నీకు చెప్పేశాను. హృదయంమీంచి పెద్దబరువు దింపినట్టుంది"

"……………………"

"ప్రొద్దున్నేగదావచ్చాను. ఇంతలో అంత ప్రేమఎల్లావొచ్చిం దంటావేమా? ప్రేమలోని ప్రధానపదార్థం మానవాతీతమైంది. నీ విక్కడున్నావుగాని నా మనోవీథిలో నువ్విలావుంటావు, ఇంత పెరిగి వుంటావని ఎప్పుడూ ప్రేమ నీప్రతిమను ప్రదర్శిస్తూవుండేది.

"బావా ప్రేమంటే అర్థ మేమిటో నా కిప్పుడు తెలిసింది. నేను నిన్ను ప్రేమిస్తున్నాను కాని—"

"ఆమాటలు వినబడడంతోటే నాజీవితం ధన్యమైం దనుకున్నాను. పరిష్వంగసౌఖ్యానికి బాహువులు చాచాను.

"ఆ…ఆ…"

'ఆ' లేదు. 'ఊ' లేదు. మా తనువులతోకూడా మా ఆత్మలు ఏక మైపోయాయి.

……………………

ఒక్కనిమిషం.—కమలండులిక్కిపడి విదల్చుకుని తలవాల్చుకుని సిగ్గుతో "బావా సరిగ్గా కూర్చో నీ కుర్చీలో" అంది.

నాహృదయం నిలువునా నీరైపోయింది.

"నేను పరస్త్రీనిగదా! నీవు చదువుకున్నవాడవు. ఇల్లా చేయడం నీతి బాహ్యం కాదా?".

"నీవు పరస్త్రీవని ఎవరు చెప్పారు?"

"ఇంకొకరి భార్యను నీకు పరస్త్రీని గానా?"

"నేను నిన్ను ప్రేమిస్తున్నప్పుడు నీవు నాకు పరస్త్రీ వెట్లా అవుతావు."?

"నేను ఇంకొకరికి వివాహం చేయబడ్డాను. వారిసొత్తునయిపోయాను. ఆయనకూడా నన్నుప్రేమిస్తున్నాడు. నీవు నన్నల్లా ప్రేమించడం నీతిబాహ్యం కాదా?"

"మళ్లీ మొదటి కొస్తున్నావు. ప్రేమతత్వం బోధపడ్డదన్నావు. ఇదేనా? ప్రేమలోని, ప్రధానపదార్థం మానవాతీతమైందని చెప్పలేదా? నీ వాయనను ప్రేమించడం లేదు."

"కాని ఆయన నన్ను ప్రేమిస్తున్నారు."

"అయితే?"

"అల్లాంటప్పుడు నీవు నన్ను ప్రేమించడం, నేను ప్రేమించనియ్యడం నీతిబాహ్యం కాదా?"

"ఎన్నటికి కాదు. నీ తేమిటి? దేవుడు మొదట ఇవన్నీ తెచ్చిపెట్టాడా? నీతి, అవినీతి, మంచి, చెడ్డ, పాపం, పుణ్యం ఇవన్నీ కూడా బాంధవ్యపదాలు (Belati^o terms) మంచి లేకపోతే చెడ్డంటారు, నీ నీతి నా అవినీతి. వారివారి భావాలనిబట్టి,వారివారి ఆలోచనలు, రుచులనిబట్టి నీతి అవినీతులు ఏర్పడుతోంటాయి. నాకు ఇష్టమయింది, నేను ప్రేమిస్తోన్నది, పదిమందికి ఇష్టముండదు. వారు దాన్ని గర్హిస్తారు. మానవనిర్మితులైన వీనినన్నిటిని మానవుడు పట్టుకు వ్రాగులాడడం పరిహాసాస్పదం."

"కాని నీవు చెప్పినట్లు నడుచుకుంటే ప్రపంచంలో ఎంత సంక్షోభం, ఎంత కల్లోలం బయల్దేరుతుందో నీవు గ్రహించడంలేదు."

"నీవు చాలా పొరబడుతున్నావు. ఒకరు నిర్మించిన సాంఘికకట్టుబాట్లవల్ల, ఒకరు ఏర్పరచిన నీతి అవినీతులవల్ల తాను మానవసేవ చేస్తున్నానని మానవుడు తలవడంకన్న ఆత్మవంచన ఇంకొటి లేదు. హిందూసంఘానికి పనికివచ్చింది. అది ఆచరణలో పెట్టుతోన్నది ఇంకోసంఘం గర్హించి విసర్జిస్తుంది. అందుచేత మానవుడు

తనకుతానే తన ఆత్మజ్ఞానానుసారం మంచి చెడ్డ విచక్షణ చేసుకు నడవాలిగాని ఇంకొకరిమీద సంఘంమీద ఆధారపడడం చేతగానిపని. జైనసంకల్పానికి విరుద్ధం."

"పెద్దలయెదుట అగ్నిసాక్షిగ పెండ్లాడినభర్తనువదలి—"

"ఒకరిసాక్ష్యమేమిటి పెళ్లికి? 'అయ్యో! మనం ఒకకట్టుబాటు ననుసరించి చేసుకున్నాం,దాని అతిక్రమిస్తే ఇతరు లేమనుకుంటారో, సంఘ మేమనుకుంటుందో' అని ఆలోచించి చేసుకుంటే అది వివాహ మవుతుందా? ప్రేమప్రపూరితములైన ఇరువురిహృదయాలకి వారి ఆత్మవివాహం భగవంతుడే చేస్తాడు. అట్టితరిదాన్ని విచ్ఛిన్నంచేసి మానవనిర్మితమైన కట్టుబాట్లకి లోబడి ఉండడంకన్న దైవద్రోహం వేరే ఉండబోదు. అందుకనే హిందూకుటుంబాల్లో 99 పాళ్లు సంసారం అంత శృంగారరహితంగా వుంటుంది. పెద్దలు, ఋషులే కావచ్చు, ఏర్పరచినకట్టుబాట్లు త ప్పని, ప్రకృతివిరుద్ధములని వారికి తెలుసును. అందుచేతనే సంసారాన్ని వారు విచారసాగర మన్నారు."

"……………………"

"తెలిసిందా! క్రమంగా మనం ఇప్పుడు కొన్ని వేల సంవత్సరాల తరువాత మేలుకొన్నాం. ఆధ్యాత్మికానందానికి, పరలోకసౌఖ్యానికి ఇహలోకంలో కష్టపడాలని మనపూర్వుల అభిప్రాయం. అది శుద్ధపొరబా టని చెప్పనుగాని వాళ్లు ఒకవైపే తీసుకున్నారని నా అభిప్రాయం. 'ఎందే డెందముగందళించురహించే సేకాగ్రతం… 'ఆనందో పరబ్రహ్మ' అని చెప్పిన సుడువులుకూడా పై రెండింటికి త్రోవలే?"

"కాని అట్లాంటివి 'తుచ్ఛ సుఖముల్, మీసాలపై తేనియల్' అని త్రోసివేయలేదా?"

"చేశాడు. అది వాడికి ఆకవికి ఉత్తమమార్గమయింది. అందుచేత వాళ్లు ఆధ్యాత్మికానందునికి, పరలోకసౌఖ్యానికి ముక్కుమూసుకుని 'కరణులు, దర్భలు మొదలైనవాటితో నిత్యకృత్యాలు తీర్చుకోవడం ఒకటే సాధనమనుకున్నారు గనుక."

"అయితే ఇంకోసాధనం వున్నదా?"

"ఆ. ప్రేమప్రపూర్ణులైన ఇరువురు స్త్రీపురుషులు వారిప్రేమ ఐహికసుఖాలవంకకి మరలినంత సేపు గృహస్థాశ్రమంలోనుండి శృంగారసౌఖ్యాల ననుభవిస్తూ మానవసేవ చేస్తే అదీవాటికి మార్గమే. ముక్కుమూసుకు వేదాలువల్లిస్తూ కూచోడం కన్న ఇవే ఉత్తమమార్గం. మానవ సేవ అత్యుత్కృష్టమైంది. అదే కర్మయోగం. అదే తక్కిన యోగాలికి ముఖ్యసాధనం."

◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆

కమలం ఒక్క నిట్టూర్పు విడిచింది.

"బావా! అయినా ఈజన్మలో నేను నీదానను కాజాలను. మరుసటిజన్మములోనైనా మనలనిద్దర భార్యాభర్తలుగచేయ భగవంతుని ప్రార్థిస్తాను. నాజీవితం మకరందపరిమళములు లేని ఒకపూవువంటిది, అది పై అందాన్ని చూశి మురిసేవాళ్లకే తప్ప నీకుపనికిరాదు."

"అదే పిచ్చిపూహ. ఈజన్మంలోమాత్రం నీవు నాదానవెందుకు కాగూడదు?"

"నీవు కోరేది తుచ్ఛ ఐహికసుఖం. పరస్పరానురాగ బద్ధులైన ఇరువురి హృదయాలు దూరంగావున్నా! సంప్రతిస్తూనే వుంటాయని చెప్పలేదా 'కార్లైలు కవీశ్వరుడు?

"అవును. కాని మనలాంటి మానవమాత్రులకి ఇంకా ఆనంద పరిపూర్తికావాలంటే, భౌతికసౌఖ్యాలుకూడా కావాలి. ప్రియుల భౌతికానందంలో కొంత పరమార్థం ఉంది. అది వారి నేకీభవింపజేసి, భగవంతుని సచ్చిదానందునిగ గ్రహింప వీలు కలుగజేస్తుంది."

"బావా! నా ప్రేమసంగతి నీకు తెలియదు. ఇన్నేళ్లనుంచి నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నిన్ను పొందాలంటే పొందగలను. కాని నా కది ఇష్టంలేదు. నా ప్రకృతి కావచ్చు, లేక నా స్వభావం కావచ్చు, నా మనోభావం కావచ్చు. ఆ తాపంలోనే, ఆ నిరాశలోనే, ఆ ప్రేమాభంగంలోనే ఒక ఆనందంవుంది. ఆ బాధలో ఒక విధమైన శక్తివుంది. నా కదే ఓర్పునిస్తుంది. నిన్ను ప్రేమిస్తున్నాను. అదే నాకు కావలసినది. నా కీ జీవితంలో భౌతికసుఖంకూడా లేదని తెలుసును. మానవమాత్రులై పుట్టినతరువాత కామతృష్ణ (Sex-passion) సాధారణంగావున్నా అది భార్య భర్తయెడల విధిగా నిర్వహిస్తుంది గాని, అవసరంగా తీసుకోదు. నాలాంటి స్త్రీలు హిందూకుటుంబాల్లో కోట్లకొద్దీ వున్నారు. వాళ్లనుభవిస్తోన్నది సంసారసుఖం కాదని చెప్పవచ్చు. జ్ఞానులై.........

"అమ్మాయీ! ఎంతసే పామాటలు! భోజనంవేళయింది తెలుసునా? ఇవ్వాళ నాన్నగారు అన్నయ్య ఆలస్యంగావస్తారు బావని మడికట్టుకోమను."

నేను ఆ రాత్రి బండికే బెజవాడ వదిలిపెట్టాను. కమలం విగ్రహంహృదయఫలకంమీదపరిస్ఫుటంగాముద్రింపబడిపోయింది. ఇక ఎన్నితుపానులైనా ఆ దివ్యమూర్తిని చెరిపెయ్యలేవు. ఆమె ఆఖరుమాటలు "నాలాంటిస్త్రీలు హిందూకుటుంబాల్లో కోట్లకొద్దీ వున్నారు. జ్ఞానులైతే......"? ఏంచెప్పదల్చుకుందో కమలం?

కవులు నిరంకుశులు

గుండిమెడ వేంకట సుబ్బారావుగారు.

సీ॥ హిమవన్మహీధరాగ్రమునుండి పుడమి లం
ఘించు గంగాతరంగిణి యనంగ
అగ్నిభూధర గర్భ మవలీలఁ జీల్చి మి
న్నంటు మహోగ్రానలార్చి యనఁగ
అరిలోక దహన లీలార్థి గాండీవ శరా
సన ముక్త దుర్జయాస్త్రం బనంగ
జలద పంక్తులనుండి జాఱి, భూగర్భంబు
భేదించి పోరఁ బారు పిడు గనంగ

గీ॥ దుర్నివార ప్రభావ విద్యోతగతుల
పొడముచు మానసంబునఁ దడవు గాఁగ
ఎట్టి నిజమనోభావార్థ మేని యిట్టె
వెలికి రాకున్న కవి మనో వీథినుండి!

సీ॥ తన వాక్ప్రతాప దుర్దాంత మహాగ్ని క
ణ్రను ఘూర్ణ చక్రంబు కంప మొందఁ
తన సుధామధుర సుందర గాన వాహిని
కఖిలభూతములు జోహా రనంగ
తన దిగ్విశాల శీతల ముఖ్యజ్యోతి కు
ద్భట తమఃపటలి విధ్వంస మొందఁ
తన సూక్ష్మ దృగ్జాలమునకు దృశ్యాదృశ్య
బహుళ విశ్వము బట్టబయలు గాఁగ

గీ॥ అద్వితీయ కాంతుల మయూరాసనంబు
నందు వాణీసమేతుఁడై యధివసించి
మించి పదునాల్గు భువనముల్ సంచరించు
సత్కవి నిరంకుశుఁడు కాఁడె జగతిలోన.

సీ॥ ఆగ్రహం బుదయించెనా, పీఁను చితి యౌను
మణి రత్నఖచిత సింహాసనంబు!
కారుణ్య మొదవెనా కఠిన దరిద్రతా
స్థానంబు సౌభాగ్య ధామ మగును!
వైషమ్య ముండెనా వసుమతీ నరకమై
తనరు నెట్టి నరేంద్రు మనికి యైన!
అభిమాన మొప్పెనా యతినిష్ఠురంపు జీ
వనమేని భూతల స్వర్గ మగును!

గీ॥ అహహా! సర్వస్వతంత్రుఁడై యఖిలవేది
యై, యవార్య శాపానుగ్రహ ప్రభావ
గమ్యుఁ డగుచు, నమోఘ సంకల్పుఁడైన
సత్కవి నిరంకుశుఁడు కాఁడె జగతిలోన!

చ॥ కనులను మంటలొల్క, వు ముఖం బిసుమంతయు జేవురింప దా
త్మను దురహంకృతోద్ధతులు మచ్చునకేనియుఁ గానరావు! ధూ
ర్తనయుల మూర్ఖవర్తన కతంబునఁ జిత్తము ఖేద మంద దే
మనఁదగు! సత్కవీశ్వరు హృదంతర రీతులు చిత్ర చిత్రముల్!

సీ॥ లేదు రాజభయంబు లేదు లోకభయంబు,
ఆత్మీయశక్తి నిరంకుశంబు!
లేదు భాగ్యస్ఫూర్తి లేదు దారిద్ర్యంబు,
కలిమిలేములు మూర్ఖ కల్పితములు!
లేదు సంతోషంబు లేదు విచారంబు
సకలంబు నానందసాగరంబు!
లేదు మిత్రగణంబు లేదు శత్రుగణంబు
జన్మలగ్న మజాత శాత్రవంబు!

గీ॥ అహహా! కవిచంద్ర! సకల కల్యాణసాంద్ర!
సిద్ధ సుకవితా సామ్రాజ్య సింహపీఠి
నధివసించి బ్రహ్మాండంబు నరయుచున్న
నీకు నను రెండు కలవె ముల్లోకములను!!

నవీనరకములు — అత్యద్భుత ఎలక్ట్రో బ్యాటరి

స్త్రీకి ప్రియమైనదేది— గిల్టు ఆభరణములు

అట్టి ఆభరణములు అందరును ధరించుటకు తగిన ఎలెక్ట్రో బ్యాటరి గిల్టు నగలు మావద్ద సిద్ధముగానున్నవి. ఇదివరకు మాతో వేరము చేసినవారంద రును తృప్తిజెందుటమాత్రమే గాక పదేపదే ఆర్డరులను పంపుట మా నమ్మకమునకు ప్రబల నిదర్శనము. నేడే క్యాటలాగుకు వ్రాయుడు. కావలసిన నగలను తెప్పించి ఆనందింపుడు.

సుమారు 750 రూ. ఖరీదు గల నిజమైన రాళ్లు పొదిగి సెట్టిన సంకీ వడ్డాణం 1-కి రూ. 6-0-0

డిటో చిన్నది	5-0-0
సాదా వడ్డాణం పెద్దది	3-0-0
½ కాసుల దండ	4-8-0
¼ కాసుల దండ	4-0-0
పట్టుదారం గొల్లుఅడ్డిగె	1-4-0
తెల్లరాళ్ల కమ్మలు జత 1-కి	0-10-0
తెల్లరాళ్ల చంపసరం	1-8-0
పుడుచ్చేరి నాను, టీకాతో సహా	1-12-0



కే. ఎన్. రాధాకృష్ణ అండు బ్రదర్సు,
ఇమిటేషన్ నగల వ్యాపారము,
నెం. 109, చైనాబజారు రోడ్డు, మదరాసు.

చౌకధర — నూతన రిస్టు గడియారములు



తక్కువ నాగరికతముగా తగినట్టి యీ గడియారములు తెప్పించి చౌకధరలకు విక్రయించెదము.

3 సంవత్సరములు గ్యారంటీ గలవి

నిక్కల్ చేతి వాచ్	4-12-0
బంగారువన్నె చేతి వాచ్	5-4-0
నిక్కల్ లీవర్ పాకెట్టు వాచ్	2-12-0
బంగారు గిల్టు గలవి	4-4-0
8 రోజుల కొకసారి కీయిచ్చే లీవరు పాకెట్టు వాచ్	7-8-0

5 సంవత్సరములు గ్యారంటీ గలవి

రోల్డుగోల్డు చేతివాచ్	7-8-0

10 సంవత్సరములు గ్యారంటీ గలవి

9 క్యారట్లు బంగారు 8 కంపులను చేతివాచ్	10-8-0
14 కారట్లు డిటో	12-0-0
15 కారట్లు డిటో	14-0-0
డబిల్ బెల్ అలారం	4-4-0
సింగిల్ బెల్ అలారం	3-4-0
నీగ్రో అలారం	5-2-0
అమెరికన్ బిగ్ బెన్	8-8-0

రీగల్ వాచ్ కంపెని,
గడియారం వర్తకం,
పోస్టు బాక్సు నెం. 243, మదరాసు.

Y. NARAYAN, PROPRIETOR,

Y. NARAYAN'S TYPEWRITER SUPPLY AGENCY,
364, Esplanade Row, Madras.

MORE THAN 30 YEARS REPUTATION.

I deal in all kinds of :—
New Tamil Typewriters,
New Portable Typewriters (All Makes)
Bijou Portable Typewriters
New Standard Typewriters—All Makes
Factory Rebuilt Typewriters (Underwood and Remington)
Second hand Typewriters of all Descriptions
Typewriter Accessories for all Makes of Typewriters
Shorthand Books, Typewriting Books and Commercial Books
All kinds of Typewriters are undertaken for repairs.

For Particulars apply to the above Address.

The United India Life Assurance Company Limited.

HEAD OFFICE :
"UNITED INDIA ASSURANCE BUILDINGS" MADRAS.

ESTABLISHED 1906

Policyholders, Trust Fund Rupees Thirty Lakhs

Wanted respectable and influential Agents in the several Telugu Districts in the Presidency. Good remuneration to capable men. Applications to be sent to the Managers,

POST BOX No. 281, MADRAS.

What
షణ్ముగం
Shunmugam Snuff
Does every Day

కళాప్రోత్సాహము

డాక్టరు బుర్రా శేషగిరిరావు పంతులుగారు ఎం. ఏ., ఆంధ్రభారతీ తీర్థప్రధాని, విజయనగరము.

మన దేశమును కలవరపరచుచున్న సమస్య లన్నిటిలో స్వాతంత్ర్యసమస్య యగ్రగణ్య మయినది. ప్రపంచమందలి యితర రాజ్యము లెట్టి స్వాతంత్ర్యము గలిగి దినదినప్రవర్ధమానము లగుచున్నవో అట్లే మన దేశమును తొల్లిటివలె స్వాతంత్ర్యత గలిగి సమస్త వైభవములతోను తులదూగుచు దినదినాభివృద్ధి గాంచవలె నని మన భారతీయు లందరి యాశయమును నైయున్నది. ఆర్థిక స్వాతంత్ర్యము గల్గినగాని రాజకీయ స్వాతంత్ర్యము కలుగనేరదనియును, అంతా అంగీకరించిన సిద్ధాంతమే. కేవలము ముసద్దీ వృత్తిచేతను, తత్తుల్యము లగు నౌఖరీ వృత్తులచేతను, ఆర్థిక స్వాతంత్ర్యము చేకూరనేర దనుటయు నందరికి తెలిసియే యున్నది. పూర్వము హిందూదేశమున నీ ముసద్దీనౌఖరీవృత్తు లేకొద్దిమంది గలజాతులకో వంశపారంపర్యము లైయుండి దేశీయులలో మూడు వంతు లందరు స్వయంకృషి చేసి స్వతంత్రజీవనము చేయుటకు తగిన వృత్తివిద్యల నభ్యసించి యుండిరి. కాగా దేశములో పారతంత్ర్యము తక్కువగా నుండెను. ప్రస్తుతపు విద్యావిధానము వల్ల వృత్తిజీవన విద్యలయందు నిరసనభావమును, ముసద్దీ వృత్తులయందు గౌరవమును కలిగియుండుటచేతను, విద్యావిధానమంతయు ముసద్దీవృత్తికే అనుకూలముగా నేర్పడియుండుటచేతను, ముసద్దీ వృత్తిలో ముసలికాలము వచ్చునరికి రాజకీయముగా వ్యక్తులకు పెద్దపదవులు లభించుచుండుటచేతను, విద్యాభ్యాసమునకు దిగిన వారిలో చాలామంది యిట్టి విద్యయే పరమావధిగా చేసుకొని వంశ పారంపర్యముగా తమ తమ జాతములలో గల వృత్తివిద్యలయందు నిరసనము చూపి యుభయభ్రష్టులై నిరుద్యోగపు సమస్యను దేశములో తెచ్చిపెట్టుటకు కారణభూతు లగుచున్నారు. పూర్వము మన దేశములో విద్యలు, కళలు, అనేకముగా ప్రబలియుండినవి. దేశ మీ విద్యలును కళలును ఉపాసించుటకు తగిన సాధనసామగ్రి సమకూర్చి యుండెను. వంశపారంపర్యముగా ఆయా జాతములలో నచ్చుచుండిన జ్ఞానముగాక గ్రంథస్థమై గురుకటాక్ష ప్రాప్తము కాగల ప్రయోగమూలక విద్యా కళాజ్ఞానము పలువిధములుగ లభ్యము కాగలిగి యుండెను. జైనులు, బౌద్ధులు, శైవులు, అజీవికులు, వైదిక సన్న్యాసులు మొదలగు కర్మజ్ఞాననిష్ఠాపరాయణు లెందరో గిరిగహ్వరాంతరములలో గల తమ తమ గురుకులములలో శిష్యుల కిట్టివిద్యలయు, కళలయు, రహస్యములను ప్రయోగమూలకముగా ప్రత్యక్షప్రమాణములతో బోధించుచుండిరి. ఏ యొక్క విద్యయో కళయో సాధించినయెడల మనుష్యునికి జీవితములో సౌఖ్యము చేకూరుచుండెను. ఆ జ్ఞాన మేమైనది? ఆ గ్రంథము లేమైనవి? రాజకీయ విప్లవములలో కొన్ని దగ్ధమై పోయినవని చెప్పక తప్పదు. కాని యింకను కొన్ని మిగిలి యున్నవి. కొన్ని రాజ్యాంతరముల పాశ్చాత్యులను చేరుకొన్నవి. పోగా మిగిలిన వైనను మనము సంగ్రహించినయెడల, సంగ్రహించి విద్యావిధానములోనికి దించినయెడల, నూతనప్రయోగమూలకములుగాజేసి పరిశోధనల కాధారము చేసికొన్నయెడల, తిరిగి మనదేశములో వృత్తిజీవితము రేకెత్తగలదు. వృత్తులు అర్థవంత మయినయెడల దేశము భాగ్యవంతమగును. ఆర్థికస్వాతంత్ర్యము చేకూరును. దానంజేసి రాజకీయ స్వాతంత్ర్య ప్రయత్నము సుకరమై సుగమమై పోవును.

వృత్తిజీవితమునకు తగిన కార్మిక విద్యాప్రదానమునకు ప్రాముఖ్యముగల విశ్వకళాపరిషత్తును ఆంధ్రదేశమందు స్థాపింపవలెనన్న కోటానకోట్లు వెచ్చింపవలె నని యందురు. పాశ్చాత్య దేశములందు సంవత్సరములకొలది కృషిచేసి యొక తరగతి యభివృద్ధికి తేబడిన వృత్తివిద్యల నా దేశములో నెట్లు బోధింతురో అచ్చముగా ఆరీతినే బోధింపగల పరిషత్తు కావలసినయెడల నట్లే యనుకొనవచ్చును గాని దేశీయము లైన వృత్తివిద్యలు నేర్పుట కంత ధన మవసరములేదు.

బట్టల నేతలో సాపుపని, రంగులు వేయుటలో సాపుపని, పైరు పంటలు తెగులు పట్టకుండా నిలుపుకోగల సాధనములు, జలాశయములు నిర్మించుటకు కావలసిన భౌతికశాస్త్రము, ఖనిజశాస్త్రము, ఔషధతంత్రము, సంగీతము, నాట్యము, శిల్పము, తోళ్లు బాగుచేసుకోగల శాస్త్రము, అశ్వశాస్త్రము, రత్నశాస్త్రము, హేమతంత్రము, వాస్తుశాస్త్రము, చిత్రలేఖనము, నీరు బాగుచేయు శాస్త్రము, విషవైద్యము, పశుశాస్త్రము మొదలగున వెన్నియో కార్మికవిద్యాబోధకము లగుశాస్త్రములు పోగా మిగిలియున్నవి దేశములో కలవు. ప్రారంభములో గురు శిష్యులకీ గ్రంథములలోని యంశము లవగాహనము చేసుకొనుటయు, వీటిని గూర్చిన ప్రయోగములు (Experiments) స్వయముగా చేసి చూచుకొనుటయు పని యగును. ఈ గ్రంథములను సేకరించి ముద్రితము చేయుట మరియొక పని యగును. కేవలము విద్యావిషయక వాదగ్రహణమునకే యుపయోగపడునవి గాక ఇట్టి ప్రయోగము లెంతవరకు సిద్ధించిన నంతవరకే సఫలములు కాగలవు.

ధనుర్విద్య చూచుకొనుడు. దీనిలో పూర్వము రెండు భాగము లుండెను. అస్త్రభాగము, శరభాగము. కేవలము శరలాఘవముచేతనే చేయగల యద్భుతచర్య లీ శాస్త్రములో నెన్నో కలవు. అర్జునుని ధనుర్విద్యా కౌశలమును ప్రకటించిన పనులలో చాలామట్టుకు శరలాఘవము ననుసరించినవే. ఈ విద్యలో మంత్రసాధ్యములగు అస్త్రములు "విద్యలు" "మహిమలు" అనవగును. శరలాఘవముపై నాధారపడి అభ్యాస విశేషమున సాధ్యము కాగలవి "కళా" విశేషములు. ఆంధ్రమందు "ధనుశ్శాస్త్రము" పాకలపాటివారు, క్షత్రియులు రచించినది కలదు. దానిప్రతులు కొన్ని కీ॥ శే॥ శ్రీ శ్రీ శ్రీ తుని రాజాబహా

ద్ధరువారు ముద్రింపించిరి. కాని అది దేశప్రఖ్యాతము కాలేదు. ఉదారపురుషులు ప్రకటించ దలచినయెడల ఆంధ్ర భారతీ తీర్థ మందలి ప్రతియు, శ్రీ శ్రీ శ్రీ దవేజరు రాణీసాహెబా అను తుని వారు ఆంధ్రభారతీ తీర్థమునకు దయచేయించిన ముద్రిత ప్రతియు పోల్చి, ఆంధ్రభారతీ తీర్థమునకు పీఠిక వ్రాసి యివ్వగలను. అర్జునుడు చేసిన అద్భుతపు పనులన్నియు అభ్యాసయోగమున చేయగల సామర్థ్య మెట్లు చేకూరునో ఇందులో చెప్పబడి యున్నది. గ్రంథమే గురువు. విల్లులు, అమ్ములు, నారి అన్నియు తయారు చేసుకోవడమునకు మార్గములు బోధింపబడి యున్నవి. ఇవి పని మరుగులు (Trade Secrets) మోటారు బళ్లు దేశములోనికి దిగుమతి యగుచున్నవి. మోటారు బళ్లకు కావలసిన భాగములును దిగుమతి యగుచున్నవి. కాని ఈ భాగములన్నియు తయారు చేయగల జ్ఞానవిశేషములుమాత్రము పని మరుగులు (Trade Secrets) ఇవి దేశాంతరములలో కార్మికవిద్య నేర్చిన మనవారికిని లభ్యము కాలేదు. అట్లుగాక పని మరుగులు కూడా మర్మము విడిచి బోధించే గ్రంథమీ ధనుశ్శాస్త్రము. ఇది యొకడు నేర్చి యభ్యాసమునకు దించి యందలి యద్భుతకార్యములు సాధించినయెడల అస్త్రసంరక్షణకే గాక అత్యద్భుత కరలాఘవము చూపి ప్రజల మెప్పించి వేలకువేలు ఆర్థికముగా నార్జించగల కాలము లభించును.

ఇక మంత్ర సాధ్యము లగు అస్త్రభాగములును పూర్తిగా అంతరించలేదు. ఆంధ్రదేశములో అది కొన్ని కొన్ని చోట్ల గుప్తముగా నున్నది. బ్రహ్మాస్త్రము, నారాయణాస్త్రము మొదలగు నవి కలవు. కాని మన దౌర్భాగ్యముచేత మన దేశీయులు శాస్త్ర విశ్వాసమును, ఆత్మశాస్త్ర విశ్వాసమును అంతరించిపోయినవి. కారణములకు వెదకుటలోనే మనము కాలము గడపు చున్నాము గాని, పోగా నిలిచియున్న జ్ఞానమును జమచేసి పరిశోధించుటకు తగిన యేర్పాటులు చేయకున్నాము. ఈ కార్మిక జ్ఞాన పునరుజ్జీవనమునకు రెండుమార్గములు కనబడు చున్నవి.

౧. కళాప్రదర్శనములు పెట్టి, ఏ కార్మికవిద్యయం దైనా కౌశలములు చూపగలవారికి ప్రోత్సాహకముగా బిరుదపత్రమును, పతకములును ఇచ్చుట. ఇది పోటీమార్గముగా గాక పరీక్షామార్గముగా నుండవలెను. ఈ పని కొంత ఆంధ్ర భారతీ తీర్థవర్థంతి యుత్సవములలో ప్రతి సంవత్సరమును జరుగుచున్నది.

౨. కార్మిక జ్ఞానవంతము లగు గ్రంథములను, గ్రంథ భాగములను సేకరించి ప్రచురించుట. గ్రంథసంగ్రహము ఆంధ్రదేశము నందలి వివిధ గ్రంథాలయములలో జరుగవచ్చును. అట్టి గ్రంథ సూచికలను "సమదర్శిని" వంటి పత్రికలు ప్రకటించుచుండ వచ్చును.

౩. ప్రయోగ పరిశ్రమలు.

ఇవి జరుగుటకు తగిన యేర్పాటులు వివిధ విద్యాలయములలో జరుగవలసియుండును. ప్రస్తుతపు విద్యాలయములలో గవర్నమెంటువారును, విశ్వకళా పరిషత్తువారును ఏర్పరచిన గ్రంథ బోధనము పరీక్షాధికారులను మెప్పించుటకు మాత్రము కావలసిన రీతిని బోధించుటతో సరిపోవుచున్నది. దీనివల్ల జ్ఞానమూ అభివృద్ధి కావడము లేదు. ఐహిక కారణోపాయమూ కలుగుటలేదు దీనికి తోడుగా ఆయా విద్యాలయ పరిస్థితుల కనుకూలమగు కార్మిక విద్యాబోధన కొంత జరుపబడుచుండినయెడల కొంతలో కొంతయైనను లోకోపకారము కాగలదు.

దేశాభిమాను లీ యంశమును తగురీతిని విచారణచేసి దేశమున కార్మిక స్వాతంత్ర్యము చేకూరగల కార్మిక విద్యావిధానమును ఏర్పరింతురు గాక!

సుకారిపిల్ల

తిరుకొండల వెంకటరావుగారు.

గీతిక

ఆపిల్లకేసి నేజూస్తే
యౌవనవతి యని చెప్పి
చూడలేదు. సొగసైన
చేవ మిన్న యని చెప్పి
చింతన మిడలేదు.
పిల్ల తనదు చెవికురుల
నల్లుకొన్న తెలిగవ్వల—
పిల్ల తనదు మణికట్ల
వేసికొన్న తెలిగాజుల—
పిల్ల తనదు పాదములకు
బెట్టుకొన్న చిఱు మువ్వల—
నలరి, తలరి, యరసితి నోహో —
....
సుకారిపిల్ల
కకావికావవు

లోకేవితముగా—
కోడెదూడకంటె
కొమరు మీఱియుండె
దూడమెడను మువ్వ
దూడమెడను గవ్వ
చేవ మిన్న గవకు
చేవ మిన్న మువకు
జోడు గుండ దన్నా
వాడి మాట గాదు,
స్వేచ్ఛకూడ నంతే;
పిల్ల కోన నడుమ
నల్లసిల్లు తీరు
మల్లి చూడమెందు;
బొంత పరికిణీ పై
వింత రంగు పరుట—
పుంటిపొద్దు కాంతిఁ;
వెలుగు గొలుపుచుండు.
....
"రాగిడిస్త పిల్లా!
రంగుగాజు లేస్తా!
అంగడిలో నీ కమరే
అన్నినగలు లేస్తా!"
"వద్దు నాకు మామా!
ఎద్దునమ్ముకుంటూ
ఎద్దుమెడను గవ్వ
ఎద్దు మెడను మువ్వ
దిద్దు చుందు నేను.
దిద్ది దిద్ది నేను
ముద్దు గొందు దాని.
దాని కంత సొగసు
వేనివలన వచ్చె?
గవ్వవలన కాదె?
మువ్వవలన కాదె?
గవ్వ అంటె గవ్వా?
కడలియోర గవ్వ!
మువ్వ అంటె మువ్వా?
నవ్వకోరి మామా!"

'కార్తీకి' నుండి కొన్ని పాటలు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు.

మ్రోయింవ కోయ్ మురళి మ్రోయింప కోయ్ కృష్ణా
తీయ తేనియ బరువు మోయలే నీ బ్రతుకు!

మురళిపాటకు రగిలి
మరుగు నీ వెన్నెలలు;
సొగయు నాయెద కేల
తగని సౌఖ్య జ్వాల!

కాలు చల్లదనాలో!
కనలు తీయదనాలో!
వలపు పిల్లనగ్రోవి
పిలుపులో, సొలపులో!!

వలదోయి, అలము నీ
కలలలో నిదురింతు!
భరమోయి నీ ప్రేమ
వరమే నేటి రేయి!!

మ్రోయింప కోయ్ మురళి
మ్రోయింప కోయ్ కృష్ణా!!
ఎడబాసి పోకోయి యీగాసి నీరేయి
ఈ యెదకు నిముసమే

నెడబాటు విసమేను!
చెదరు నా బ్రదుకులో
కదలు స్వప్నాలలో
నీ సొగసు నీలాల నిలుపలే దేవేళ!

పరచు నీ పద మాగ,
బ్రదు కంటికొని పోగ
విడని సంకెలగ నా యెడద బంధింపనా!
నీచరణ ధూళిలో

నిదురించు బ్రదుకులో
ఏతావు లెగయునో, ఏ తేనె లలయునో!

ఎడబాసి పోకోయి
ఈ దాసి నీరేయి!!

ఏ విసువు లేదు నా హృదయేశ్వరునకు నా
కే వేదనైన తన వేణూత్సవమ్మున?
అలయ దా రేయి వెన్నెలల నుల్లియ యెడద,
ఎడలేని యమృతాల జడులేల ఆ వేల

కేవిసువు లేదు నాహృదయేశ్వరునకు—

ఎగయునా యమున హృదయమున నల లేవయిన,
సొగయించు వాసనలె సెగలైన ఆదీన

కేవిసువు లేదు నాహృదయేశ్వరునకు—

భరియించుకోగలది నిరుపేదవాలి యెద,
పులకించు సుకములే పొరలగా విరియగా—

ఏవిసువు లేదు నాహృదయేశ్వరునకు—

నేడే రమ్ము నేడే రమ్ము వాడిన యీ సుమము గోయ!
నేల వాలిపోవునో, పెం ధూళి కేగివేగునో!!!

విసరు గాలి తొందరలో,
వేసవి నిశ్వాసములో!

మసలకోయి, యీనిముసపు కోపనె గాదె నామనుగడ!!

ముసురు రేయి తొలిచీకటి
మసక మసకలే యలమునో!

మసలకోయి, నీ పూజా మంగళ సమయమె పోవునో!!

మన్ననో శ్రీగళమాలిక
మలసి నిలుచునో లేదో!

మసలకోయి, మధువు లేల, మధురపరిమళము లేల!!

కొనగోరుల తుదమవేమొ!
కూర్పవో బాధా భాగ్యము!

మసలకోయి, మసలకోయి, మన్నింపవో జాలి మనవి!!

నేడే రమ్ము నేడే రమ్ము
వాడిన యీసుమము గోయ!!!

పూజా భంగము.

వి. అన్నాజీశర్మ గారు.

నగము నిద్దురలో సుఖ స్వప్న మట్లు
కనులకుం గట్టు నీ రూపమును మదీయ
హృదయమున నిల్పియుండఁగా నెదియొ కాని
తెలియరాని కంఠము నన్ను బిలిచిలేపె.

అపుడు మెల్లన దూరంబునందు మావి
తొలి చిగురు తిండి కోయిల కలికి పాట
యలలుగా, తావిగా గాలియందు నచ్చి
నిల్చి పోయిన నన్ను మంత్రించి వైచె.

౨

నిశ్చలంబగు నీదుమూర్తిని
భక్తితో పూజించు వేళల
తన్మయత నేకాగ్రదృష్టిని
సర్వమున్ మఱ పొందితిన్.

నీవె లోకము గాఁగ భావనఁ
జేయుచుండెడు వేళ నేదో
భ్రాంతి మైమఱచితే యిటు
వంతలన్ ననుఁ ద్రోసెదే?

౩

తమ్మికొలఁకుల కెలఁకు లందున
నరసి చలువ విసాళి గాలుల
వలపు లేపులు వీచు వైపుల
కేగఁగా మన సయ్యెనే?

తరఁగలందలి తళతళం గన
మెఱపులందలి మిలమిలం గన
కారుమబ్బుల కలకలం గన
దీనబంధూ పోయితే?

వియద్గంగా వీచికలపై
తేలియాడే హంస దంపతు
లార్ద్రహృదయము లైక్యపఱచుక
మెలఁగుట ల్గనఁబోయితో?

లీలగా చదలేటి తుంపర
లోపలన్ కనకంపు వీతిక
మీఁదట న్నవరోహణం బొన
రించి పో మన సయ్యెనో?

చిగురుదొన్నెలఁ బూవుఁదేనెల
గ్రోలు లసక్రన్మత్త మధుచయ
గీత నిస్వన లహరి మ్రోసెడు
పూఁబొదళ్లకుఁ బోయితే?

హరిత రంజిత శాద్వలస్థలి
మధురిమంబున మధురుతంబుల
మసృణ రాగ లహరిని నింపె
నామరుల న్వినఁబోయితో?

ప్రసవ సుందరి నిండు కౌఁగిట
భ్రామికొనిన పరిమళంబుల
లోని కమ్మని చల్లఁదనమును
ద్రావఁగానే పోయితో?

ఉదయభానుని శాతకిరణో
న్మీలితంబున పరిమళించెడు
వారిరుహములలోని మధుపూ
రంబు గ్రోలఁగ బోయితో?

వ్రాలు సంజలు మెఱుగు వాఱిన
మబ్బుతున్కల పరుగు లాటల
దారి తెలియక యాకసంబున
దారులాడుచు నుంటివో?

౪

పూవులో తేనె చుక్కగా భువికి జాఱి
యింకిపోయిన నా వల పేల నీకు?
సుమములో తావిగా గాలి సురిగిపోయి
ఎగిరి పోయిన నావల పేల నీకు?

నీవు వచ్చెద వనునాస నిలువలేని
యలలు పుట్టించె నా హృదయంబునందు,
నీవు నన్నేలు దనునాస భావిలేని
యున్నతిని ముందుఁ బెట్టి నాచిన్నయెదకు.

మన మనసు లెవ్వ రెఱుఁగరే మాటలాడి
కొన్న యాత్మణముఁ బ్రదికియున్ననాళ్లు
మరల మరల నాయెడఁదలో మరిగి మరిగి
లేపి పుట్టించు నవియెు పెట్టితలఁపులను.

౫

మాఘవీలత కభిముఖంబుగ
నీవు నిల్వఁగ మించు స్వరముల
నాలపించెడి కదలికలతో
బరవశతగను వీణయున్.

దివ్యమోహన మందిరాంతర
భవ్య నిర్మిత కనకవేదిని
భక్తితో మీ కమరఁజేసిన
ప్రణయ పూజాపీఠమున్.

పొంగి పొరలెడు దుఃఖ మంతయు
మ్రింగివేయుచు నిన్ను కన్గొన
వేచియున్నవి, కరుణఁ బ్రోవఁగ
వేగ రాఁగదవే!

* * *

నీకొఱకె నీకొఱకె సుమీ నిలువలేక
నిలువలేని తలపు లేవియో కలచి వైవ
యలలలో పూవువలె తెలియంగరాని
గతులఁ దిరుగాడు చుంటి, వన్ గావరాద.

అచ్చుతప్పు

కొంటెకాడు.

మూడురోజు లాలోచించి, ముచ్చట తీరా "మురళీమోహన" మని మూడు ముత్యాల సరాలురాశాను. పద్యాలు చాలా బాగున్నట్టు కనిపించాయి. అంటేయేమిటి? ఆకల్పన – కల్పనకు తగినమాటలు – మాటలలోని మధురిమ – మధురిమలోపలి లాలిత్యము-లాలిత్యములోని...ఇన్నెందుకూ? చాలా బాగానే ఉన్నాయి పద్యాలు. పైవాళ్లకు వినిపిస్తే ఎలాగుంటుందో అని చూచాను. అప్పుడక్కడ, సుబ్బావధాన్లుగారి భార్య, మా మేనల్లు డింటర్మీడియేటు చదువుతున్నాడు వాడూ, మా ఆవిడా, అనసూయానికి వచ్చిన మాజోస్యులుగారూ (చెవిటి జోస్యులంటారుగానీ ఆయని కేమి చెవుడు?) వీళ్లందరున్నారు. అందరినీ కొంచెం వినుమని ఆ పద్యాలు చదివాను. నిజంగా, నేను చదువుతూవుంటే, వాళ్లంతా అలా కొయ్యలైపోయి నిలబడిపోయారు. చదివి ఆగేసరికి, "మరి లేవా?" అని అందరూ (జోస్యులుగారు తప్ప) ఒక్కసారి అడిగారు. దానితో వాళ్లహృదయాల్లో భావరాగాలు స్థితి వేసుకుంటున్నా యని గ్రహించి పద్యాలు పనికిమాలినవికా వని సంతోషిస్తున్నాను.

తరవాత, చిన్నఉద్దేశం కలిగింది. పోనీ, నాలుగు రూపాయిలు పోతే పోతాయిగానీ, ఈ మూడు ముత్యాలసరాలూ చిన్న "ఖండకావ్యం" కింద అచ్చువేసి, నలుగురి కిస్తే సంతోషిస్తారు గదా అని అనుకున్నాను. ఎలాగైతే నేం? మా గవరసెట్టి ఛన్నాన్ని అచ్చువేయించాను. అచ్చులో ఆపద్యాలు చూచేటప్పటికి నాకే చెప్పరాని ముద్దువేసింది. సంతోషముతో సంగీతం వరసను చదివాను—ఇం కేముంది! చతికిల బడ్డాను!—ఏమంటా రేమిటి? అర్థం పాడయింది: అంతడబ్బూ వ్యర్థమయింది—రెండో పద్యంలో మూడోపాదంలో "ప్రణయ" మని ఉండడానికి బదులు "ప్రళయ" మని అచ్చుపడ్డాది...ప్రణయమంటే ఏమిటా! నల్లకాదు! ప్రణయమంటే ప్రణయమే! ప్రేమ, అనురాగం, అంటే పేలవంగా ఉంటుంది—దాన్ని పాడుచేసి ప్రళయంచేశాడు దుర్మార్గుడు—అచ్చుతప్పని మెల్లిగా అంటా రేమిటి? కొంపలుతీసినతప్పుకాదూ యిది!

నా కొళ్లంతా మంటలెత్తుతుంది. కడుపులోని మంట కళ్లల్లో కొచ్చింది. అచ్చువాళ్లమీదికోపం ఆపుకోలేకపోయాను; అమాంతంగావెళ్లి అచ్చాపీసంతా ఆపోసనంపడతే బాగుంటుందని అనిపించింది—ఆహా! అదికాదు, తప్పు కూర్చాలంటే మరెక్కడా చోటులేదూ? తప్పులేకుండా అచ్చువేస్తే తప్పుగాబోలు ఈ తెలుగువాళ్లకి? తెలుగచ్చులో తప్పులేకపోతే దేవతలు శపిస్తారో! కాబట్టే అశుద్ధపత్రిక గ్రంథంలో అలవాటయి పోయినాయి. పోనీ యండి, తప్పుతప్పకుండా ఉండవలసిందే అనుకుందాం—మరెక్కడ వెయ్యకూడదా—మరెక్కడ వెయ్యకూడదా అడుక్కుమాలిన తప్పు? జలంఅంటేమలం అని వేసేటట్టు, సరిగ్గా ప్రణయాన్నే ప్రళయం చెయ్యాలీ? లేదులేదు! ఇది సాధారణమైన పొరపాటు కాదు. ఉద్దేశపూర్వకంగా, చెయ్యాలని, చేసిందే యిది. ఉహూ! పద్యాలు బాగున్నాయని పాడుచెయ్యాలని చూచారు. ఇదంతా ప్రబంధవాదులకుట్ర. అవును వాళ్లదే! కొత్త కవిత్వమంటే గొంతు కోసుకుంటారు. అయితే? అచ్చునాడి కేంపో యాకాలం?

ఇలా అనుకుంటూ ఉంటే నా శాపాదమస్తకమూ అగ్నిజ్వాలలు పరిగెట్టాయి. సాధారణంగా నేను ప్రళయ మూర్తిగానే ఉండేవాడను; కాని, నిజంగా, ప్రళయమూర్తినైపోయాను. అక్షరాల్లోవచ్చిన అచ్చుతప్పు ఆత్మలో కెగబాకిరి పోయింది. దాన్తో ప్రళయకాలరుద్రుడిలాగ లేచాను. లేచేసరికి, మా గురువుగారిమాట జ్ఞాపకంవచ్చింది. "అపరిమితంగా కోపంవస్తే, అరవైదాకా లెక్కపెట్టు" మన్నారు మాగురువుగారు. ఆసూత్రం ప్రకారం లెక్కపెట్టడం మొదలుపెట్టాను. పందొమ్మిదీ, ఇరవై, యిరవైయొకటీ, యిరవైరెండూ అనేసరికల్లా, బోధివృక్షంకింద బుద్ధుడికికలిగినట్టు, నాకుకూడా ఒకచిన్నఊహ పొడగట్టింది. అచ్చుతప్పాయూ టే ప్రైటని అనుకోకూడదా అని తోచింది. సరేకానియ్యాని, "అచ్చే ప్రైటు, నాదేతప్పు" అని తర్కంతో అట్నుంచి నరుక్కురావాలని అనుకున్నాను. పద్యాలుపట్టుకొని "ప్రణయమెందుకవాలి? ప్రళయ మెందుకు కాకూడదు?" అని అడుక్కున్నాను—ఛీ! మస్కిముండామాట!—ప్రశ్న వేసుకున్నాను. వేసుకొనేసరికి, మీరు నమ్ముతారో నమ్మరోగాని—నిశ్చయంగా, ప్రణయ మనడానికన్నా ప్రళయమంటేనే బాగున్నట్టు కనిపించింది పద్యం. పద్యంలో సుధిరపాత్ర, రక్తశీధువు, నీలాభ్రపంక్తులు, హృదయ దారణాలు, అన్నీ చక్కగా ప్రళయానికే సరిపోయినాయి. ఇలాంటి వర్ణనలో ప్రణయ ముంటుందా అని అనుకొని అచ్చువేసేవాడు—బుద్ధిమంతుడులాగున్నాడు—ప్రళయ మని చక్కగా అచ్చువేశాడురా అని నిశ్చయించుకున్నాను.

ఇంతేకాదు-రెండోది:—ప్రళయ మంటే ఏమిటి? లోకంలో ఏదైనాఒకటి, నీరో, అగ్నో, గాలో, ఏదో ఒకటిగాని, కొన్నిగాని, ప్రకోపించి అన్నిటినీ మించిపోతే, దాన్నే ప్రళయమంటారు. అవునా? మరీ ప్రణయ మన్నమాట చూడండి. ఇప్పుడేపత్రిక చూచినా ప్రణయములేనిపత్రిక లేదు. ప్రతిపుస్తకంలోనూ ప్రణయమే, ప్రతిపాటలోనూ ప్రణయమే. చిన్నకథల్లోనూ, నవలల్లోనూ,గీతాల్లోనూ, నాటకాల్లోనూ, అన్నిటిలోనూ ప్రణయమే. ప్రణయ హత్యలు, ప్రణయరోదనాలు, ప్రణయత్రాపింగులు, ప్రణయ కాఫీ హొటేల్లూ, అన్నీ ప్రణయవస్తువులే. అంతా ప్రణయమే! ప్రణయం ప్రకోపించి పోయిందంటూరా, లేదంటారా? కాబట్టే ప్రళయమన్నాడు అచ్చుసోదరుడు. "ముద్రితవాక్యము రిత్తవోవునే" అని అనాలి మరి.

పాపం! వేటూరు ప్రభాకరశాస్త్రిగారి లాంటి వారెవరో "ణ" కు "ళ" వంటి గురుతుంటే బాగుంటుందని లిపిసంస్కారము చేశారేమో అని మొదట అనుకున్నాను. కాని అదికాదు. అయినా, ఎందుకైనామంచిదని అచ్చాపీసుకి వెళ్లి "ఇలాగేనా చేస్తారు" అని అడిగాను. పాపము వాళ్లుకూడా గక్కురుమని పోయారు. కష్టపడి వెతికి, నే నిచ్చిన కాగితంచూచారు. నేనూ చూచాను—ఏముంది! నాచేత్తోనే, నాకొంకిరి వస్తూరితోనే ప్రళయ మని అక్షరాలారా ఉన్నాది. ఏమిరా యిది అని అనుకున్నాను. అది ప్రణయ భావాల్లోని ప్రణయతొందరవల్ల కలిగిన ప్రణయ పొరపాటని పోల్చుకున్నాను. ఇంకా, "ముద్రితవాక్యము రిత్తవోవునే" అని వాళ్లనీ వీళ్లనీ గొప్పచేయుడ మెందుకని, "పండితవాక్యము రిత్తవోవునే" అని పాతపాటే పాడుకుంటూ యింటికిపోయాను.

నటి

పరాత్పర రావుగారు

రాజేశ్వర ప్రసాదసింగు హిందీమూలమునుండి అనువాదితము.

౧

తుది సీమ్సుకై తెరను దించారు. శకుంతలపాత్రను ధరించి నటన మొనరించుచున్న తారాదేవి ప్రేక్షకుల స్తుతులగావించె. నవ్వు, పశ్చాత్తాపము, దూషణలు ముప్పిరిగొన దుష్యంత ఁనిచెంత నిలువంబడి నాపె వచించుచుండ ప్రేక్షకులెల్లరు నాపెను స్తుతించుచుఁ జప్పట్లు కొట్టుచుఁ బ్రదర్శనరంగముచెంత కరిగిరి.

రథారూఢస్ణు మేనక వచ్చి నాపెను గొంపోనకపోయినఁ బ్రేక్షకులలో కొందఱాయువులఁ బాసి యుండు రావేశముచే. నాట్యమండలి నధిపతి యరుదెంచి వారి మెచ్చుదలయ గడుంగడు మెచ్చుకొని నాప్రదర్శనమునే మరల మఱుచటి దినంబునఁ బ్రదర్శింపఁజేతు నని నావేశాపూరితు లైనవారల శాంతహృదయుల గావించె. రంగస్థలమం . దింకను నందచందముల నొప్పారెడి నొక యువకుఁడు నిలచియుండె. అతఁ డొక రాజకుమారుని బోలి యున్న వాఁడు.

'తారాదేవిని నే నొక్కపరి చూడవచ్చునా యని' ప్రేక్షకులెల్ల వెడలినంత నాట్యమండలి నధిపతితో ననియె.

'మా సంఘచట్టముల కయ్యది విరుద్ధమగు'నని నాతఁడ నెను.

'నా కాగితము నాపెవద్దకు ...నికిఁ బంపెదరా'

'అయ్యదియు మాసంఘచట్టవిరుద్ధమే'

నిరాశుఁడై నా రాజపుత్రుఁడు వెడలిపోవ నున్నంత,

'అయ్యా ! ఒక్క త్రుటి నే పొగుడు'

అంత నాతఁ డొక కాగితముపై నేదో వ్రాసి నా నాటకాధిపతి కిచ్చె.

మానేజ రా కాగితమును దిలకించి నివ్విధమున నద్దానిచదివె.

కన్వారు నిర్మల్ ఖంటు చౌదరి ఓ. బి. యి.

మానేజరుమోము వికసించినది, గానవిశారదుఁడైన, విద్వాంసుఁడైన, యేడెనిమిది లక్షల నాదాయపరుఁడైన, బహిరంగసభల కవ్వారిధనము వెచ్చింపబడెనో యట్టి యాతఁడు దన యెదుట సర్వసామాన్యునిఁబోలె నిలచియుండె గదా !.

అంత మానేజ రొక్కింత తాఁ జేసినదానికి సిగ్గుపడి

ఆర్యా! క్షమించుము. మీ లేఖనుఁ దారాదేవివద్ద కిప్పుడే గొంపోయెద అని వినమ్రుఁడై జవాబిడె.

కన్వారు సాహిబు నాతని వాగుమని సైగఁజేసి 'ఆపె నేమి శ్రమ నీను కొన నివ్వద్దు. విశ్రాంతి దీసుకొను కాల మాపె కియ్యది. రే పుదయమున నామెను బిలచెదను' అని నాతఁడు.

'కాదు. ఆమె యిది యేమియు సరకుగొనదు. ఒక్క త్రుటిలో వచ్చెద.

మానేజరు తనను గౌరవించినందులకు నందనము లొనర్చి యీవు వచ్చెదనని వెడలెను.

౨

శుచిగా నున్న నొక గదియందుఁదార నొక మేజాబల్లవద్దఁ గూర్చొని నాలోచనాంబుధి నోలలాడుచుండె. ఆవెనుకటి రేయిజరిగినదెల్ల జ్ఞప్తికివచ్చె. అదియంతయు తనవద్ద తిరుగ జరుగుచున్నట్లు గన్పడెను. ఆదినముఖ మరల వచ్చునా? ఆమెతో స్నేహము గావించుకొన, నామెనుఁ దిలకింప వారెంత యాతురత పడిరి !

ఆమె వారలఁ దృణీకరించె. ఆ కలకలములో నొక్కఁడు నిశ్చలముగా యుండె. వాని నొక్కయవయమైన గదలలేదు. వాని నేత్రములలో నెంత ప్రేమసుధ యున్నది. ఆపెహృదయము మన్మథతూణీరంబులచే జర్జరీకృత మైనట్లు నామె మరల వానిని దిలకించునా. ఎవరు చెప్పెదరు. అదృష్టదేవత నామె నావేశించిన, నాతఁడు నేఁదరుదెంచిన, మాటాడక నాతనిని వదలి పెట్టదు. ఆపె అంతట ముకురములో మోము చూచుకొనెను. ఆపెమోము పూర్ణకళాపూర్ణమైన పంకజము ననుకరించుచుండె ! ఈ నవనవలాడు వికసితపద్మము ముప్పదై దేండ్లు చూచినదని నెవ్వారు నా క్రచ్చెదరు. ఆసుందరాంగన సౌందర్యము, నాకాంతి నేపదతి నైన సిగ్గులచేటు గావించదా. మరల నామె తన హృదయాలయమందు ప్రేమదివ్వెను వెలిగించినది. ఇఱువదేండ్ల క్రితము తార ప్రేమయొక్క విషానుభవమును గాంచినది. నాటంగోలె నాపె వైధవ్యకాలయాపన గావించుచుండె. అగణిత ప్రేమస్వభావు లాపెనుదమ వశీకరణిగాఁ జేయఁ దలఁచిరి. కాని ఆమె వారలప్రార్థనల నిరాకరించె.

వారిది ప్రేమగాదు, మోహము. వారలో పయోముఖవిషకుంభములు. ఆపె నింద్రియనిగ్రహ మిక్కెళ యలంకరించినది. ఇఱువదేండ్ల క్రితము ననుభవించిన బాధయే నేఁ డొందినది. ఆ జనసంఖ్యలో నామెహృదయపద్మము నొక్క భ్రమరము నాకర్షించుచున్నది. అట్టివాని మఱవ నాపెకు శక్యమే. తనకై ప్రేమస్వభావుఁడై నిలుచుండ వానిని నిరాకరింప నాపెకు వశమే.

ఆపెదాసియరుదెంచి బాజీ నిన్నటిబహుమతుల నేను లోనికి దేనా,

వద్దు. తేవలసిన నవసరములేదు. అను మొక్క త్రుటి. అక్కడ జరిగేదేమిటి? అనొకగుంపు. ఎరదఱని నేను నుడివెద. అచ్చట సువర్ణనారోలు, గుండీలు, తాయెత్తులు, ఉంగరాలు, అందమైన హారమాలిక గల్గిన నొకచిన్న పెటిక గలదు. అద్దాని నెప్పుడు నేను చూడలేదు. అవన్నిటిని వరుసగా నేర్పఱచితి పెట్టెలో.

అట్లైన నా పేటిక నిట్లు తెమ్ము. అట్టిసమయంబున నొకసిల్లవాఁ డేగుదెంచి నొకయుత్తర మిచ్చిపోయె. కన్వారు నిర్మలుఖంటు ఓ. బి. యి అని దస్కతుచేయబడియున్నది దానిపైన. ఇది నీకవరిచ్చారు. జరీతలపాగా ధరించినాఁడా అయిచ్చినయాతఁడు. కాదు.

మానేజరుసాహి బిచ్చారు. (అని ఆబాలుఁడు వెడలె) తారా ఆపెట్టిని దెఱవ మొట్టమొదట నాపె నొక చిన్నిపేటికను గాంచె. అం దొక లేఖ, హారము యున్నవి. అద్దాని చదివె నిట్లు: కన్వారు నిర్మల్ ఖంటు ......!

ఆలేఖ క్రింపడినది. ఆపె అంతట నచ్చటనుండి లేచి ననేకగదులుదాఁటి మానేజరునావడి చేరెను. మానేజ రామెను గౌరవించి నీజయమునకు సంతసించితి. ఇదె వందనములనెను. కన్వారు నిర్మలుఖంటుబయట వేచియున్నాఁడా. బాలుఁడొకడు లేఖనిచ్చి నే నేమైన నడుగకముందే నదృశ్యమాయె. నేను కన్వారు సాహిబు యొక్క లేఖ నిన్నటిరేయి నీవు వెడలినంత పొందితి. అప్పుడే నాకేలపంపలేదు? నీవు విశ్రాంతిగై కొనుచుంటివని దలఁచితి. అప్పుడు నిన్నుకలతపెట్టదలఁచలేదు. నిన్ను కన్వారు సాహిబును స్నేహముగొల్పి నేను నిజంగా గోల్పోవనున్నాను.

నేనే వనితనైన నాతని నేమూలకైన వెంబడించి యుండుదునే అంత అందగాని నే నెన్నఁడు గాంచలేదు. జరీతలపాగా ధరించిన దాతఁడే. నీవుకూడా చూచితి వనుకొనెద.

అవును. మరల నాతఁ డెప్పుడు వచ్చును? అవును. అతఁ డైదుఘంటలకు వచ్చును. విద్వాంసుఁ డాతఁడు, ఇవాళ రిహార్సలుకు రాను (అని ఆపె ద్వారము చెంతకు వెళ్లుచు), తన యెట్టయెదుట నేమియో తదేకదృష్టితో చూచు చుండె.

3

కన్వారుసాహిబు వచ్చెద నన్నవేళ యతిక్రమించుచున్నది.

ఆపె ముకురముచెంత గూర్చొన నాపె దాసి నామెకు దుస్తులఁ దొడిగె. కాంత నొక్కొక్క యవయవ సౌష్టవమునకుగాను నొక్కొక్క భూషణములంకరించెడివారు. ఇప్పుడో ఎవ్వారిమనంబుల కెట్లుదోచిన. అందచందముల నొప్పారవలె ననెడియాశయే మనోనిశ్చయమే పదునైదేండ్లనుండి రంగస్థలమున బ్రవేశింపనలవాటుకలదై యెల్లవారి మనముల చూఱగొన్నది. ఆ కోరగంటి చూపులు, అమందస్మిత వదనారవిందము, ఆ దేహలత మెఱుపును, ఆ కేశపాశముల నిగనిగ యెట్టి మానిసినైన నాపె పాదపద్మ మకరందమును గ్రోల నేతెంచిన భ్రమరముభాతి నాకర్షించునన్న తికయో క్తి గలదే.

ఇపంతయు నానుదతికన్న నింకెవ్వారికిఁ దెలియు. అప్పఁడతిలనగదియందు బల్లవద్ద నిల్చుని కన్వారుసాహిబు లేఖను దిలకించుచుండె. మోటారు సవ్వడి వినఁబడునేమోయని నాపెవీనులు విన కుతూహలపడుచున్నవి. తన చిత్తచోరుఁ డప్పుడే యేతెంచిన బాగుండునని తహతహపడుచున్నది. యెదకాంతిఁబొందువేళను నా జీవితరంగమును నాకాంతాలలామ సమీపించినదని జీవితము ముందు సౌకుమార్యము జోహారు లిడెనని నెవ్వారలు నాక్రచ్చెదరు?

కన్వారుసాహి బాపూబోడిని గాంచ వేచ పడుచుండె. పదినిముసములలో కన్వారుసాహిబ్ చలనమోటారు శకటపు సవ్వడి నాపెవీనులఁ బడె. ఒక్క త్రుటిలో నిర్మల్ ఖంటా పద్మాక్షి యెట్టయెదుట సాక్షాత్కరించె. ఆ లలనామణి తనను తన కరకమలము నొసంగుటగూడ మఱచి వివశయైపోయె. అతనియెదుట లజ్జావనత్రయైన కన్నియవోలె నిల్చుండె. అతఁ డాపె గ్రీవాలంకృత ముత్యాలహారమును గాంచి తనచే నీబడినదగుటచే హర్షసాగరంబున నీదులాడె. అతఁ డిప్పుడు నిరాశ ఆశ యైనట్లు భావించె.

నిన్న మఱువాత శ్రమ నీకిగొన జేసినందులకు నన్ను మన్నింపుమా. భవదీయ దర్శనా కుతూహలనైన నా కిం కేమి కావలె. తఱచుగా మిమ్ముల జూచెదనని దలఁచెద.

నీవు నన్నుచూడఁ దలచినప్పటికిఁ బ్రతిదినము నీ గృహకవాటమును దట్టుచుండెద.

నవీన వస్తు వెద్దియైన మిమ్ముల నాకర్షించువఱకు గాఁబోలు! అంతేనా

ఇయ్యది. కబుర్ల కాలం గాదు. జీవితసంబంధమైన విషయసూచిక. నిన్ను నానందాంబుధి నోలలాడింపఁజేయుటయందు మఱియును నాయువులఁ బాసినను నాకుకొఱతగాదు. వార లల్పాహారంబుఁ గైకొని నెవ్వకత్రోవ వారు చనిరి. ప్రేమ పాశబద్ధులైపోయి రా యిర్వురు.

౪

ఒకమాసము గడచిపోయె. కన్వారు సాహి బామె ననేకపర్యాయములు దర్శించె. ఒక్క త్రుటినేనైన నామె నెడఁబాసి యుండలేకపోయాఁ డా సర్వాంగుఁడు. ప్రతిదినము షికారు వెళ్లుచున్నా రా ప్రేమస్వభావులు.

వా రొక్కపరి చిన్నిపడవనెక్కి నదియందుపోయియు, నారామములయందు క్రమ్మరియుఁ, గాలక్షేపంబు గావించుచుండి రా ప్రేమడిగొన్నవారు. తారాదేవి ప్రేమైకజాలములో కన్వారుసాహిబ్ చిక్కుకున్నాడని, నాతని ధనమెల్ల నాపె తస్కరించుచున్నదని ప్రజలు తలఁచిరి. తారకుఁ దన మనోహరుని ప్రేమకన్న నెక్కుడు విలువ గాదు ప్రపంచమందలి ధనరాసులు. ఆ యువిదకుఁ గావలసిన దాతని ప్రసాద మేదురంబగు కటాక్షమే.

అతనిఁ గాంచి నెల లైనప్పటికిఁ దనకుఁ గావలసినది పదయలే దాతార. అతఁడెల్లవేళల ప్రేమైక సంభాషణలనుడివినను బరిణయమూడుమాట నెత్తనే లేదు. దాహము గొన్నమానవుఁడుదనకుఁగావలసిన నుదకము లభ్యముగా కెట్లుతపించునో నట్లే తారఁస్థితికూడ. తననుబరిణయమాడుమాట నాతఁడెత్తకుండుట నామెను వింతగానున్నది. అతని నానతి యైన సెగ లేని జ్వాలజాలముల నుఱికి నాయువులనైనఁ బాయ సంసిద్ధురాలై యున్నది. ప్రేమకు ప్రేమయే గావలె. ఆపె ఒక్కపరినాతని గొంతనాస్తి నపహరించి యుండనోపు.

కన్వారు సాహిబుతో కూడిన సిగ్గులచేటు జీవనము గడపఁజాల దిఁక తార. నిర్మలఖంటు బంధుబాంధవసముదాయముకెల్లర కీ గతవార్తలు దెలియకపోలేదు. తారాదేవినుండి నాతని విడదీయ వారు వాంఛించిరి. వేరె నేకో నెచ్చటో నాతనికి వైవాహికము గూర్పఁదలఁచిరి. వారాతఁడు తారనుబరిణయమాడినసుందరాంగికి నాస్తి యిచ్చునేమోయని భయపడిరి. సాయంసమయమున కన్వారుసాహిబ్

తారా ఇటు చూడు. నిన్నొకటి యడుగుచుంటి. అద్దాని నియ్యదలచుమా.

తారాడెందముటకటట కొట్టుకొన్నది.

ఏమి టది. చెప్పుమా ! నేనేమి నివ్వదలఁపను.

అతఁడు మరుపచింపకముందే నాతని పాదములచెంతవాటిని దన యశ్రుకణంబుచే దడిపివైచె. ప్రేమ యన నిట్టిది కాదా !

౫

"నా ఆశలన్నీ నిరాశలైనవి. నన్ను చాలాకాలము పరీక్ష చేసితివి."

"నీవనుకొనునది కాదు. అది ఉపోహ. నీవు నన్నంగీకరించెదవని దృఢనమ్మకమున్న నావాఁడే నేనీ ప్రార్థనను తలయూపినవాఁడ నయ్యెడివాఁడను. నను పరికింపుమా. ఎద్దానిలో నీకు సముఁడ నేను. నీవో సకలసద్గుణ సన్నిభురాలవు, నేనోఎట్టివాఁడనో నెఱుంగుదువు గదా. నీసేవాపరతంత్రుఁడనై కాలంబు గడప నావాంఛ. నావద్ద నెద్దియైన సుగుణమున్నదన్న నయ్యది నిన్ను ప్రేమించుట నీవో గానవిశారదవు. నేనొకొద్దిపాటి చదువరిని. నాకు నీవుసామాన్య రాలవోలె గన్పట్టుటలేదు. అప్సరసవోలె దేవకన్యకవోలె నాకు దృగ్గోచర యవుచుంటివి. నాయీ యదృష్టరేఖను నేమన్మ గ్నుఁడనైపోయి యుండవలసినదే. అని తనహృదయాంతరాళరహస్యవిషయములెల్ల నాతఁడు కనుచీకటివడువరకు నుడివె. అతఁడు నుడివినదెల్ల నా బోటి వినుచుండె. ఆపె మనమున బశ్చాత్తాపము, నొవ్వు, లజ్జ ముప్పిరిగొనుటచే ముఖపద్మము వాడి పోయినది.

ఈసున్నఖా కారుఁడు సర్వసాధారణముగా అడంకువతో వచించుచుండె. ఘనుఁడుగాదె !

నాహృదయారవిందము (కోరిక) వికసించునద్దే వఱువాత. లావణ్యరాశీ! చాలదినంబులవఱకు నాలస్యము గావించకుమా.

చట్టమునను మనమెదు రెట్లెగుదము? దానికి నుపాయంబెయ్యది ?

నన్నద్దానివిషయంబై వినిగింపకు. న్యాయవాదుల సదివఱకే నడిగితి. మన నైక్యము గావించు చట్ట మొకటి గలదు. అది సివిలు వివాహచట్టము. ఇద్దినమే మఱుసటిదినమున మహూర్త సమయము. అంగీకరింతువా ? తారా అంగీకారసూచకంబుగ దలయూపె. అద్దినపు వేకువవేళ నిన్ను గొంపోవ పిలచెద. సర్వసిద్ధురాలవై యుండుమా. ముద్దులగొమ్మా.

తార దుస్తకమును గ్రిందికివాల్చి మరుమాటాడలేదు. అతఁడు వెడలిపోయె. కాని ఆపె యింకను నచ్చట శిలాప్రతిమవోలెఁ గూర్చొనియుండె.

తన మనోహరుని పంచ్వంగముఖంబున నోలలాడి నాతనిలో నైక్యమై సర్ధాంగియని పిల్వబడు వివాహపుదినమే తెంచె. ఎల్లవారా సుందరాంగిని గొనియాడియుఁ గానుకల నొసంగిరి. కన్వారు సాహి బామెకు నమూల్యభూషణాంబరయుత పేటిక నిచ్చె. అపూబోడికి మనంబున సంతసరాగచిహ్నమైన నంకురించలేదు. అతని నాటాడించుటకా యీవైఖరి. లేక ప్రేమైకస్వభావుని మోసగించునా? ఎల్ల బంధువర్గమును విడచి వచ్చిన నాతని మంచుబిందువువంటివాని మోసగించునా? కా దన్నటికి.

ఆ కోమలాంగి యెందఱను మోసగించలేదు! ఇట్టి ప్రేమ నదివర కెవరివద్దనుండి గైకొనలేదే అలతాంగి. కన్వారు సాహిబ్ నానందింపఁజేయునా చేయవచ్చు. ప్రకృతిని మోసగింప సాధ్యమే నెవ్వారికైన? భాస్కరుఁడు మధ్యాహ్నమార్తాండుఁడై చండమయూఖంబుల బ్రసరించుపగిది నపరాద్రి గ్రుంకునెడ గావింపఁగలఁడే, అసాధ్యంబుగాదే.

అవ్వారితమగల నెచ్చట నా నానందము, నా హోస్యరసము నా ప్రేమ గాంచగల్గు? ఇన్నిటితో గూడుకొనిన నాతనిని మరలఁ గాంచగల్గునే! కన్వారు సాహిబు జీవితము సుఖవంతముగా జేయనోపునే! వృషభమునకు యౌవనమలంకరించిన వృషభమునకు సమానత్వము గలదే !

ఎందు కాపె యీస్థితికి రావలె ?

కల్పనాచాతుర్యముచే నాత నిట్లు లేనేల?

ఆస్థితికి వచ్చియు నాపె యేల తన యౌవన మంతరించినదని నాక్రుచ్చనేల?

అద్దరేయి. బల్లకెదురుగ చతికిలఁబడి నాలతాంగి యేలొకో నాలోచనామగ్నమానసురాలై యున్నది. ఎట్టయెదుట తనకువచ్చిన సన్మానములరాశి గోచరించుచుండె. వాటిని దిలకించుట లేదు.

కొద్దిగోజులక్రిందట నాపెకు వీటిపై నపేక్ష గలదు.

ఇప్పుడో వాటిపై వైరాగ్యము కల్గినది. ప్రేమ సత్యమైనది.

ప్రేమ, కాపట్యము నొక్కతోవ కలిసి చనఁజాలవు.

అప్పదేశము వీడి తార యింకొకచోటికి పోగూడదా?

ఎవ్వ రెఱుంగరాని ప్రదేశమునకు పోగూడదా?

తనలో తానే ప్రశ్నించుకొన్నది. కన్వారు పరిణయమైన తదుపరి తననుగురించి చెప్పుకొనఁగూడదా! అతని కెద్ది నాటిల్లునో యా పరమార్థకుఁగాక నితరులకుఁ దెలియునా? ఆపెకు మార్గమెద్దియు గోచరించుటలేదు. తనజీవితమును నాపె దుఃఖములో వెక్కివెక్కి యేడ్చుటలోఁ గడపవలెఁ నిఁక. తన కెద్దిసంభవించిననుఁ నాపె తనను నమ్మిన మానవుని ప్రేమైకస్వభావుని మోసగించఁజాలదు. స్వార్థపరురాలై! ఆపెకు శిక్షయే యియ్యది!

అట్టితతి నొకదాసి విచ్చేసి,

బాజీ ఇటురా కొంచెము తీసుకో. పన్నెండైనది. నీ కెద్దియు లేదు.

లేదు. ముదుసలీ నాకాఁకలిలేదు. నీ వాహారము గైకొను. వెళ్లు.

బాజీ నన్ను మఱవకుమా, నిన్ను నేను వెంబడించెద.

అట్లయిన సరే. సరే. నీకు నూతనదుస్తులు తయారుచేయుచున్నావా?

అయ్యో! బాల్జీ క్రొత్తదుస్తులతో నే నేమిచేయుదును? నీజీర్ణవసనములు నాకు చాలవా?

దాసి యదృశ్యయైనంత, తారా గడియారంవంక చూపుఁ బ్రసరించింది. ఇప్పుడు పన్నెండే. వేదవేళ కింక నాలు ఘంటలున్నది. పలునాళ్ళ వాలేదు నా పైను దిలుచును బానిఁయమారుదు ప్రదేశముగను. దైవమా! ఏల నీ వాపెను మఱచి పోయిన సంగతి జ్ఞప్తికి దెచ్చితివి?

తారాలేచె.

అమూల్యభూషణములఁ గాంచనాంబరముల దృజించి ధవళవసనము ధరించెను. సుఖప్రక్షాళనము గావించి తనుపరి నా లలనామణి ముకురమునుచెంత కరిగె. ఆ ప్రేమ యెక్కడ! ఆ నవనవలాడు నెల్లనాటి మనంబుల నాకర్షించు నాపంకజాక్షు లెవ్వి? ఆ అందచందములెటు మాయమయ్యె? సుందరాంగి యని యింక పిల్వ బడునే? అప్పుడు నామె యింకనుండ లేకపోయింది. సుఖప్రదమైన నానమూల్యభూషణములు విచ్చలవిడిగా నాబల్లపైఁ బడియుండె. తనకాపట్యము తననే బాధించుచుండె. విద్యుద్దీపసమన్వితమై నేత్రపర్వ సౌందర్య నాగృహ మామెను నగ్నిహోత్ర సమన్విత కమ్మరకొలిమివోలె గన్పించుచుండె. ఎక్కడనుపోవలెనా అని నామెమనమున బ్రశ్నయుదయించినది. ధూమశకటపట్టాలవెంబడిపోయిన దప్పించుకొనుట కష్టము. ఎవ్వారలు దనను వెంబడింపజాలని జోరరాని మార్గానువర్తియై పోవఁ దలఁచె.

తారహృదయము గర్వంపుటడుగు పూర్ణమైయుండె. ఆమెను నిరాశగాని శోకముగాని లేదు. మరల నామె తిరిగి కన్యాయసాహిజోవద్దకు వచ్చినఁ గావచ్చు. తనను గనుఁగొనజాలక బీభత్సకృత్య మెట్టిదైనఁ గావించునేమో యనునొక తలంపామె హృదయముఁ దటిల్లతవోలె మెఱసె. ఆతలంపు నామెను వొఫ్వల పాలుఁ గావించె. నిరాశయై యామె యొక్కచిన్నటిసీసాగి మేజాబల్లసద్దఁగి యి ల్విధమున వ్రాయఁదొడంగె:

మనోహరా! నన్ను మన్నింపుము. నీకుఁ దగినదానను గాను నేను. నే నెన్నడు చూడలేని ప్రేమసుధ నాకొసంగితివి. ఇంతేచాలు. నాచివరి దినములలో నీచే ప్రేమింపబడితినను దలంపుచేఁ దృప్తి గల్గి యుండవలసివచ్చె. కామముకన్న ప్రేమస్వభావమును దలఁచుకొన్న నెక్కుడు నానందము కలదని నాయభిప్రాయము. నే నచ్చటికి వచ్చి నిన్ను దర్శింపగల్గుదు. నేమో నీవివాహానంతరము నేను వచ్చుటకియ్యదియే పరదు. ఆగ్రహావేశుఁడవు గాఁబోకుమా. ప్రేమస్వభావుఁడా! నీవు నా కిచ్చిన భూషణముల నీ గాంబోయె దర్శింగి కిమ్మా, నేను వాటి నిచ్చుటవదలి వెళ్లుచున్నాను. నీ ప్రేమైకసన్మానమగు నాముత్యాలహారమును మాత్రమే గొంపోవుచున్నాను. నాకొఱకై వెదకకుమా. నీకునేను ముకుళీకృతహస్తనై వందనములర్పించుచుంటిఁ గైకొనుమా. నీదానను. నీలో నైక్యమైపోవుదానయెప్పటికిని.

నీ ప్రియ తార.

ఈలేఖనుబిసమాప్తిగావించి నాబల్లపై పెట్టిముత్యాలహారమునుగ్రీవాలంకృతము గావించుకొని నాగదినుండి నిర్గమించె. నాటకరంగమునుండి సంగీత మామెవీనులఁ బడుచుండె. హఠాత్తుగా నామె యేలోకో కొంతవడికి నాగిపోయినది. చిత్రప్రతిమవోలె నిశ్చేష్టయై పోయినది. అప్పటికిప్పుడు బంధుబాంధవుల నెల్ల నెచ్చెలుల నెల్ల విడనాడవలసివచ్చె. ఆపెను శోకావేశ ముదయించినది. అచ్చోటి తనకెదురుగ మానేజరు నడచివచ్చుచున్నట్లు గన్పించె. ఆయుర్విదహృదయము టటటట కొట్టుకొనసాగె. ఒక సిద్ధ్యముమెనుక నామె దాఁగుకొనెను.

మానేజరు తన దృష్టినుండి తొలఁగినంత నచ్చోటునుండి వెడలి అసంఖ్యాకమైన వీధులు క్రంతలు గడచి యెట్టకేలకుఁ బవిత్రగంగానదికిఁ దోడ్కొనిపోవు మార్గానువర్తియై పోయె.

గంగానదిచెంత నిశ్శబ్దముగానుండెను. అచ్చటచ్చట సన్యాసులు హోమగుండము లెసుటనుండఁ గాంచె. కంబళులపై బరున్న యాత్రికులు గోచరించిరి. హరిపాద పంకేరుహోద్భవపవిత్రఅంభోహారి యను నా గంగానాహిని భీకరసర్పాకారంబుఁ దాల్చి ప్రాఁకుచున్నదో యన మహావేగంబునఁ బ్రవహించుచుండె.

ఒక చిన్నిపడవ నద్దరినుండె. అందున్న పడవవాఁడునునిద్రపోలుపడుచుండె.

నావికా! నన్నద్దరి చేర్చెదవా?

ఇయ్యర్ధరేయి వలనుపడదు (అని నిద్రనుండిలేచి అనెను)

మామూలుకన్న హెచ్చింపిచ్చెద నన్నుప్పు దామె, నాతఁడు నెడ్డుగొని పడవ కట్టు విడిలించి, అమ్మా! ఎచ్చట దిగెదరు?

అద్దరి నున్న నొకగ్రామమునకు నెట్టు నేను తక్కిన ప్రయాణికుల నెట్టు సంపాదింతు.

పోనీలే, నన్నొక్కతెనే గొంపొమ్మా.

తా నాపడవలో నెక్కఁగనే నాపడవ కెరటముల నురవడివెన్ను వాఁడు త్రిప్పె. అమ్మ యొక పిశాచము, రాత్రివేళ పోవుచున్నదా యనిపించునట్లుండె. భూసుహములపైనుండి సుధాకరుఁడు పడవతోఁగూడ ననంతసంద్రము నీఁదుచున్నాఁడా యనునట్లు గాన్పించె.

రాక

ముడుంబై నరాహ నృసింహాచార్యులుగారు.

సీ॥ కలశపాథోరాశి కడుఁ బ్రీతి నూర్మికా
పృథుకరంబుల నిన్నుఁ బిలుచుచుండు
నల చకోరక బృంద మలఘు మోదంబున
త్వద్దర్శనాభీష్టతను చెలంగు
కమనీయకల్హార ఘనవితానము నీదు
శుభోదయమునకై చూచుచుండు
నల నిశా లలితాంగి యత్యధిక ప్రేమో
దాంచితంబుగ నిరీక్షించుచుండు

గీ॥ తారకాంగన లెల్ల నిన్ గోరుచుండ్రు
నోషధులు త్వద్దిదృక్షచే నొప్పుచుండు
దంపతులు నిన్ను మాటికిఁ దలచుచుండ్రు
రాక! యిట్లవి యొప్పు నీరాకకొఱకు.

చ॥ కలువలనోముపంట! సురకాండపు టాఁకటివంట! పల్ వియో
గుల కరికాలిమంట! రవికూరిమి జంట! చకోరముల్ కడున్
గులికెడి పేర్మిదంట! జనకోటికిఁ జల్లనిపంట! జక్కవల్
పలికెడిమింటిమంట! త్వరపాటునఁ బూర్ణత నొంది రమ్మికన్.

సి. కుమారస్వామి నాయుడు అండు సన్సు

35, చిన్నతంబి వీధి, మద్రాసు.

కుమార వాచక పుస్తకములు

		అ.	పై.
మొదటి తరగతి పుస్తకము	...	3	0
రెండవ తరగతి పుస్తకము	...	3	0
మూఁడవ తరగతి పుస్తకము	...	4	0
నాల్గవ తరగతి పుస్తకము	...	5	0
ఐదవ తరగతి పుస్తకము	...	6	0
ఆఱవ తరగతి పుస్తకము	...	8	0
ఏడవ తరగతి పుస్తకము	...	8	0
ఎనిమిదవ తరగతి పుస్తకము	...	8	0

బాల వాచకములు

మొదటి తరగతి	... ...	3	0
రెండవ తరగతి	... ...	3	0
మూఁడవ తరగతి	... ...	4	0
నాల్గవ తరగతి	... ...	5	0

లోకజ్ఞాన వాచకములు ఒకటి మొదలు 5 వరకు (తెనుగు)

K. దొరసామి శర్మ వ్రాసిన పటముల ననుసరించిన

భూగోళశాస్త్రము

చెన్నరాజధాని (I- భాగము)	...	8	0
హిందూదేశము (II-భాగము)	...	10	0

		అ.	పై.
గోపాలుఁడు	... ...	6	0
కుమారస్వామి	... ...	3	0
గణపతి	... ...	4	0

నీతిబోధక గ్రంథమాల

వివేక చంద్రిక (మొదటి భాగము)	7	0
వివేక చంద్రిక (రెండవ భాగము)	8	0

TELUGU GRAMMARS
BY
P. ABBOYI NAIDU

1. పెద్దది	... ...	8	0
2. చిన్నది	... ...	4	0

సృష్టి పరిశీలన పుస్తకములు

1-వ పుస్తకము	... ...	2	6
2-వ పుస్తకము	... ...	4	0
3-వ పుస్తకము	... ...	6	0
4-వ పుస్తకము	... ...	8	0

భూగోళము

Modern
Junior School Geography Series.
(ప్రపంచ సంబంధమైన విషయములు. ఖండములు)

		అ.	పై.
ఇండియా (I ఫారము)	...	9	0
ఆసియా, ఐరోపా (II ఫారము)	...	12	0
ఆఫ్రికా, అమెరికా, ఓషేనియా (III ఫారము)		14	0

హిందూదేశ చరిత్రములు

చెన్నపట్టణము గోవిందునాయకర్ సెకండరీ స్కూలు ప్రధానోపాధ్యాయులగు G. రత్నం. బి. ఏ., ఎల్., టి.

(విద్యాయిలాఖా క్రొత్తగా ప్రకటించియుండు సిలబస్ ప్రకారము వ్రాసినది.)

బాలుర స్థానిక చరిత్రకథలు (IV-తరగతి)	4	0
హిందూదేశచరిత్ర బాలబోధము V తరగతి	5	0
బాలుర హిందూదేశ చరిత్రాలోకము (I ఫారము)	8	0
బాలుర హిందూదేశ చరిత్రము (II ఫారము)	10	0
బాలుర హిందూదేశ చరిత్రము (III ఫారము)	10	0

ఎలిమెంటరీ పాఠశాలలో వరుసగా 4, 5, 6, 7. 8 తరగతులకు ఉపయోగపడును.

వ్యవసాయ పుస్తకములు

1-వ పుస్తకము	... ...	3	0
2-వ పుస్తకము	... ...	8	0

దేశ పరిపాలనము

దేశ పరిపాలన మన నెట్టిదో, అందుగల వివిధశాఖలవలన ప్రజలకు గలుగు యుపయోగములు, వాటి వాటి పనులు మొదలగునవి ప్రాథమిక పాఠశాలలందు చదువు విద్యార్థులకును, ప్రజలకును విపులముగ దెలియునటుల చక్కని సులభశైలిని వ్రాయబడినవి. వీని జదువుటవలన, వారు పెద్దవారైనపిమ్మట రాచకీయ పరిపాలనయొక్క సౌఖ్యములను బాగుటగుర్తెఱిగినవారై మెలఁగ గలుగుదురు.

దీనిని గుఱించి బాలురకును, బాలికలకును యెక్కువసులభముగా బోధించగలుగునటులను, విస్తారము ప్రాథమిక పాఠశాలలందుపయోగపడునటుల రాజ్యపరిపాలన విషయమైన పెక్కు సంగతులు తేటతెల్లముగ నిం దనేక చిత్రపటములతో బోధింపబడియున్నది. మొదటి పుస్తకము 0 3 0, రెండవ పుస్తకము 0 5 0

(ఐదు భాగములు) ఆదిపాండురంగ

భక్తవిజయము

రాయల్ సైజులో మొత్తం 860 పుటలు గలది.

21 అఫ్‌టోన్ పటములు చేర్పబడ్డవి. వెల రు. 6-0-0 పోస్టేజి ప్రత్యేకము

ఈభక్తవిజయ గ్రంథమందు, మహారాష్ట్రదేశంబునందవతరించినమహాభక్తుల చరిత్రము లన్నియున్నవి. ఇందు అత్యుత్తమమైనభగవద్గీత, పాండవగీత, ముకుందమాల, భాగవతము, విష్ణుపురాణము మొదలగు గ్రంథములనుండి యనేక ఉదాహరణము లుదహరింపబడియున్నవి. ఎట్టివారికిని ఏస్థితియందుండువారికిని, ఈ పుస్తకము మహోపకారి యగును. ఎట్టివారినైనను సన్మార్గమునందే పోవునట్లు చేయుట కిదిసాధనమైనమహాగ్రంథము. స్త్రీలుకూడ నీ గ్రంథమును జదివిరేని వివేకము, జ్ఞానము గలిగి, తమబిడ్డలకును మంచి మతిని గఱపగలుగుదురు.

ఆది త్యాగరాజస్వామి కీర్తనలు

విష్ణు, శివసంబంధ కీర్తనలు 600 ఉన్నవి. మంచి కాలికో బైండు చేయబడియున్నది. స్వాములవారి చరిత్రయున్ను వారియొక్క ఫోటో యున్ను ఉన్నవి. వెల. 3-0-0

శ్రీ త్యాగరాయహృదయము

530 పుటలుగల 3సంపుటములుగ మంచి గ్లేజు కాగితములో ముద్రింపబడి మేలు బైండు చేయబడియున్నది. ఇందలి విషయములు:—మహనీయులగు శ్రీ త్యాగరాజ అయ్యగారిచే రచియింపబడిన కీర్తనములలో 225 కీర్తనములను చక్కనిగ వానికి అవతారిక, మూలము, ప్రతిపదార్థము, విశేషార్థము, రాగలక్షణము స్వర సాహిత్యములును వ్రాయబడియున్నవి. 3 సంపుటములు సెట్టు 1-కి ధర రు. 10. సంపుటము 1-కి రు 4.

ఆది సంగీతసుధాంబుధి

ఇందుసంగీతలక్షణములును, ప్రథమాభ్యాసపద్ధతులును, వాడుకయందున్న అనేక రాగములకు ఆరోహణావరోహణాదిక్రమములును, త్యాగయ్య, దీక్షితులు, శ్యామాశాస్త్రులు, ఘనం సీనయ్య, కన్నకుడి కృష్ణయ్య, సుబ్రహ్మణ్యయ్య, గోవిందరామయ్య గర్భపురివారులు, పురందరవిఠలు నారాయణతీర్థులు, తరంగంబాడి పంచనాధయ్య సదాశివరావు, మొదలగు షుమారు 35 పూర్వ ప్రసిద్ధ వాగ్గేయకారక విరచితంబులైన వర్ణములు కీర్తనలు జావళీలు మొదలగునవియును తత్కాల రుచ్యమైన హిందుస్థానీలు పార్సీలు ఇంగ్లీషునోటు తిల్లానా మొదలగు (Delicious Miscellany) లలితమిశ్రమములును స్వరములతో నున్నవి. ఇందు వీణ హార్మోనియ పటములును అమర్పబడియున్నవి. మంచి గ్లేజు కాగితములో ముద్రితమై మేలు బైండు చేయబడినది. వెల రు. 3-0-0

ఎం. ఆది అండు కంపెనీ, పుస్తకవ్యాపారులు. అప్పా బిల్డింగ్సు, 11/286, ఎస్ప్లనేడ్, మదరాసు.

అన్ని షాపులలో
మిక్కిలి
JOHN EXSHAW
Nº 1 BRANDY
మంచిది
దొరకును

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

నీలకంఠేశ్వర స్తవ రాజము

[illegible]

[illegible]

కవితా కుమారి

[illegible]

[illegible]

ప్రేమగానము

శ్రీయుత మల్లవరపు విశ్వేశ్వరరావుగారు.

నీ
సోగకన్నుల కొనల
చూపొక్క నోసఖి!
వేయి తారల మిణుకు
లూ తళుకులూ నాకు!—

ఏ నభస్సీమ వో,
ఏ సుదూర సురాల
యజ్యోత్స్నలో, దివ్య
సుమ కోరకాలో?

నీ కళ్లలోతులం
దో కోమలీ! తూగు
తూ, ఊగుతూ, పాడు
తూ నాట్య మాడేవి-
ఆలేత వెల్గు నీ
దలు నన్ను పులకించు!

ఓ చెలీ! నీ పల్కు
తేనెవాకల దేలి
నే స్నాన మాడేవి,
నే పూత మయ్యేవి,—

ఆ దినాల శుభోద
యా లెప్పుడో?
ఆ శుభోత్సవ సుఖ
గా లెన్నడో?

నీ గులాబీ నవ్వు
లో సౌరభించేవి,—
ఆ లేత భావాలు,
ఆ వింత సైగలూ,
నా గుండెలని లాగి
నా యౌవనము రేగి,
నీ చీర చెరగు గా
లులు సోకినంతనే
ఉపశమన పొందుదునో
తహతహాల వేగుదునో
తెలియనే తెలియకే
అలిసి నిట్టూర్తునే
నో దివ్య సమ్మోహినీ కామినీ!
ఓ చకిత సౌరభిత సౌదామినీ!

నా జీవనపు యావ
నవు విహ్వాల పథాల
నే నొంటినై గాలి
లా సాగిపోయేది
ఎంతకాలము చెలీ?—

చెంత నీవే గాని
వింతగా నిల్చుచో,
అంతంత నిన్నేల
తాంతమ్ముగా దాల్చ
నాహాళినై నేను!
ఈ ప్రపంచపు ధూళి
లో ఒక్క రేణు వై
నా సోక నిత్తునా
నాచెలీ! నీమంజు
పాదాంచలములైన?
నే నీ జగ మ్మేలు
రారాజు నైనచో
నా మయూరాసన
మ్మే నీది! రాణీ
వే నీవు నాచెలీ!

నా భాగ్యమే పండి
నాభావి వెల్గు నై,
నాగానమే దిగం
తా లంటి మ్రోసెనా,
నా సంపదవు నీవు!
నా మనోరథ మీవు!
నాగానమున మ్రోయు
నాదలక్ష్మివి నీవు!

నాకు నీవే లేని
నాకలోక మెడారి!
నా జీవితపు వాగు
నడిదారినే హరించు!
ఆర బోసి విపాస
నవసి నే తపియించి
అర విచ్చి పసివాడు
సుమ మౌదునో?
విరిగి రాలిన లేత
ద్రుమ మౌదునో?

గదబలు

డా॥ రామదాసు గారు, బి.ఏ.ఎమ్. ఆర్. ఏ. ఎస్. ఎం. ఏ. ఓ. ఎస్, కవితాసమితి.

విశాఖపట్నంజిల్లా కొండప్రదేశమందుండు నాదిమనివాసులలో గదబలనువా రొక జాతివారు. వీరు సవరలవలె మూండాకిజాతులలోఁ జేరినవారు. వీరచ్చటచ్చటఁ జెదరియుండుటచే వీరి విషయమైన భోగట్టా సంపాదించుట దుస్తరమైనను నవకాశము గలిగినపుడెల్ల స్వంతముగా వీరితో మాట్లాడి సంపాదించిన భోగట్టాను, నాకంటెఁ బూర్వమున నీజాతివారి మర్యాదలను గ్రహించి ప్రచురముఁ జేసిన వారిచ్చిన యంశములతోఁ గలిపి యిచ్చుట న్యాయఁ బూనకొంటిని.

ప్రస్తుతకాలమందు గదబలనేక వృత్తుల నవలంబించుచున్నారు. కొందఱు వ్యవసాయముచేసి జీవించుచున్నారు. కొండ అడవిలోఁ బిట్టలను జంతువులనుఁ బట్టి చంపి జీవనోపాధి గావించుచున్నారు. మరి కొంతమంది సవారీలుమోసి జీవించుచున్నారు. కాని గదబలకు నిర్ణీతమైన వృత్తి చేఁపలను బట్టుటవలె నగపడుచున్నది. ఏజాతియొక్క యైన స్వవృత్తిని గమనింపవలెనన్న నాజాతివారు వివాహములయందు, మృతతిథులయందు నాచరించు కర్మలను బరిశీలించవలెను. భాష, బట్టలు, నలంకారములు మారిన మారుఁ గాని పెండ్లి పెడాకులయందలి వృత్తులు మాత్రము విడువఁబడవు. నాగరికతఁ జెందిన చాతుర్వర్ణ్యములవారికి నిర్ణీతమైన కర్మలు విధించి గ్రంథస్థమైనను బుస్తకములయందు లేకుండ పూర్వాచార విధిగా జరుగుచున్న క్రియలు కొన్నియాచరించుట చూచుచున్నాము. వివాహదినములలో శేషహోమమైన వెంటనే దొంగవేలము జరుపుట బ్రాహ్మణ వంశములలో విధియై యున్నది. ఇదియే శాస్త్రమందు నగపడదు. నాకబలియైన తరువాత వసంతముల యాటగూడ నటువలెనే పూర్వాచార విధి. ఇటువంటి యాచారములఁ గనిపెట్టి చూచిన నాజాతియొక్క పూర్వసంబంధములు బోధపడును.

ఇటువలెనే గదబ లపరకర్మలయం దాచరించు విధులను బరిశీలించిన వీరికి నిర్ణయమైన వృత్తి మనకుఁ దెలియఁగలదు. ఒక జనుఁడు మృతినొందిన వెంటనే గ్రామస్థులందఱు శవమును శ్మశానమునకుఁ గొనిపోయి దానినిగాల్చియో పూడ్చియో వచ్చి యొక గెడ్డయందుఁ జేఁపలనుబట్టి వండి ప్రేత తృప్త్యర్థము త్రోవలో విడుతురు. వివాహకాలమందు గెడ్డలోఁబట్టి తెచ్చిన మత్స్యములను ముఖ్యముగా వండుదురు. వీరు నివసించు ప్రదేశములుగూడ సాధారణముగా గెడ్డయొద్దనునే యుండును. ఈయంశములనుబట్టి గెడ్డలయందుండి జీవించువారని తోఁచుచున్నది. అందుచేతనే వీరికి గదబ (గెడ్డ—బ) లని నామకరణమైనట్లు పొడఁగట్టుచున్నది. గోదావరి యొద్దనుండి వచ్చినవారుగాన వీరి కీపేరు గలిగెనని చెప్పుదురుగాని యదంత సమంజసముగా లేదు. ప్రస్తుతము గదబలుండు ప్రదేశములను దేశపటమందు గుర్తించిచూచిన గోదావరి తీరమునకు నెంతో దూరముందున్నవి. మూండాకిజాతులవా రందఱును వింధ్యపర్వతప్రాంతములనుండి యుత్తరగాఁ దూర్పుకొసమలలోనికి వచ్చినట్లు కనఁబడును. సవరజాతివారు నేఁటికిని గంజాం మాలయాలలోనే గాక మధ్య హిందూస్థానమందు సాగర్. డమో అ, యను జిల్లాలలోఁగూడ నున్నారు. గదబలు కూడ నీజాతులతో సంబంధించిన వారగుటవలన వీరుగూడ మధ్య హిందూస్థానమందు వింధ్య ప్రాంతములనుండి తూర్పు కనుమలలోనికి వచ్చినట్లు సూచించును. విశాఖపట్నం మాలయా ప్రదేశములయందు, దీనికిఁ జేరియున్న బస్తరు, కలహాండీ పరగణాలయందును గదబలున్నారు. ఇంతియేగాక యాచార వ్యవహారముల యందేగాక భాషలోనుగూడ సవర, ఖుర్యా, సంతాలీ, మూండాకి జాతులవారితో సంబంధము గలిగియుండుటచే గదబ లుత్తర హిందూస్థానమునుండి దక్షిణమునకు వచ్చినవారేగాని గోదావరి నదితో నెట్టిదైన సంబంధము గలిగియున్నట్లు దోఁపదు.

గదబలలో నైదు జాతులున్నవి:—

1. పెద్దలేక గూటాబ్ గదబలు:—వీరి యాఁడువారు చెవులకుఁ బెద్ద యిత్తడి రింగచుట్లు పెట్టుకొందురు. నీలి, యెఱుపు బద్దెలుగలబట్టలు కట్టుకొందురు.

2. పారెంగు గదబలు:—చెవుల యిత్తడిచుట్లు చిన్నవి. ముక్కులకుఁ గమ్మలు పెట్టికొనియెదరు. కట్టుకొనెడి బట్టలకు, నెఱుపు, నీలి దోరియాలునన్నగా నుండును.

3. ఒలార్ గదబలు:—పారెంగ్ గదబలవలెనె యలంకారములు దుస్తులను ధరియింతురుగాని, మెలచుట్టు చిక్కుమువలె నల్లిన త్రాటినిధరియింతురు. దీనికి కుద్దల్ అని యందురు.

4. కాఁపు గదబలు:—తెలుఁగుదేశములో నివసించి యాజనుల యాచార వ్యవహారముల నవలంబించిన జాతులకుఁ గాఁపుశబ్దము ముందుఁబెట్టి యా జాతిపేరు చెప్పుదురు. అట్టివారే యీ కాఁపు గదబలు. ఇలాగుననే గంజాం జిల్లాలో గాఁపు సవరలున్నారు.

అలంకారములు:—ఏజాతిలోనైనను బురుషులకు నలంకారము లుండవు. అలంకారములెల్ల నాఁడువారివే. గదబ స్త్రీలు ప్రతినిత్యము నుదయమునను తల దువ్వుకొని, శరీరమున కంగరాగము పూసుకొనినపైనియలంకారములను ధరింతురు. తలచుట్టు నిత్తడితోఁగాని గవ్వలతోఁగాని చేసినయొకవలయమును ధరింతురు. చెవులకిత్తడితీఁగెచుట్లు, మెడయందు నల్లపూసలు, తగరము, పత్తు, రొమ్ములోమినియములోఁజేసిన గుల్లు కలిపిచేసిన వివిధహారములను జేతికి మందమైందలు మోచేయి వఱకు నిత్తడికడియములు, గాజులను, గాళ్లకునందెలు కడియములు, చేతికి నుంగరములు, కాలివ్రేళ్లకు పిల్లాల్లు పెట్టుకొందురు. ఇత్తడికడియములు రెండుచేతులకు వేసికొందురుగాని గాజులమాత్ర మెడమచేతికే తొడుగుకొందురు. ఇందులకు గారణమేమని నేనడుగఁగా, "కుడిచేతితోఁ బనిచేయునపు డప్పుడు దెబ్బలుతగిలి గాజులు పోవును - అందుచే నొక్కయెడమచేతికే వేసికొందు" మని ప్రత్యుత్తరమిచ్చిరి.

బట్టలు:—పురుషులేబట్టలనైనను వాడుకొనియెదరు. వారికిఁ గావలసిన వెల్లఁ గాపీనము, శిరోవేష్టనము. స్త్రీలుమాత్రం అట్లుగాదు. ఏజాతిలోనైనను స్వజాతిమర్యాద పోషకులాడువారే- గదబ స్త్రీస్వంతముగా నేసికొనినబట్టను దప్ప నితరబట్టనువాడదు. బట్టనేయుటనేర్చినఁగాని స్త్రీవివాహ యోగ్యురాలు గాదు. అత్తవారింటికి వెళ్లునప్పుడు తనకొఱకొక బట్టయుఁ, దనపురుషునికొక బట్టయు స్వంతముగానేసి తీసుకొనివెళ్లును. ఈబట్టలు కెరంగ్ అను నారతో నేయుదురు. ఇదియడవిలో మొలచునొక జాతి మొక్కయొక్క పైపట్టనుండి చేయుదురు. మూడుమూళ్లపొడవు నందులో సగముపెడల్పుతో నొక్కొకబట్ట యుండును. పెద్ద గదబలు నెఱుపు, నీలిబద్దెలువెడల్పుగా నుంచెదరు. పారెంగ్ గదబలు వాటినే సన్నముగానుంచెదరు. ప్రతి స్త్రీయు రెండుబట్టలు ధరించును. కట్టుకొనుట కొకటి పై మీదకొకటి. పూర్వ మీబట్టలకుఁ బడుగుపట్టెకూడ నారతోనే నేసేవారు; సీమనూలు వచ్చిననాఁటినుండి పడుగును సీమనూలే పెట్టుచున్నారు. పట్నవాసపుఁ జెంతనున్నగదబలు నాతిజాతికి నుచితమైనదుస్తులను నలంకారములను విడిచి సన్నని సొగసైన బట్టలను నాగరకత గలయలంకారములను ధరించుచున్నారు.

నివాసము:—గదబవాం డ్రందఱు నొక్కస్థలమందు నిండ్లుగట్టుకొని నివసించెదరు. గ్రామాధికారి నాయకుఁడు; ఇతనిగృహము గ్రామములోని కెల్ల పెద్దది. ఇందు శయనగృహము, వంటగృహము, పానగృహము, దినుస్సులు నిలవచేసుకొనుటందు కొక గృహము. పశువులసాల- గృహప్రాకారమధ్యను రెండువరుసలను గృహములు గట్టుదురు. ఒకదానియందుఁ బడకగది, సామానుకొట్టు, వంటిల్లునుండును. దీనికెదుట కొంచెముదూరములో పశువులసాల, దానిప్రక్కను పానగృహము కలిపి కట్టియుండును. మద్యపానము చేయునప్పు డీపానగృహమందుఁ దప్ప నలుగురు కూర్చొని పుచ్చుకోరు. గ్రామస్థులందఱు గలసి మద్యము సేవింపవలసినపుడు గ్రామములో నొకచోట నాయకునియింటివెనుక విశాలస్థలమును నేర్పఱచి యుంచెదరు. అందఱు నచ్చట సమావేశమై కల్లుకుండలు మధ్య నుంచుకొని త్రాగెదరు.

గ్రామములో నిండ్లు రెండువరుసలుగాఁగట్టి మధ్యను బ్రాంగణము విశాలముగానుంచుదురు. నడివాకిలి మధ్యనొకచెట్టు మఱ్ఱి, రావి, మామిడి మొదలైన వృక్షములలో నొకదానిని నాటి దానిచుట్టును బలకరాళ్లతో నొకయున్నతాసనము నేర్పఱతురు. చెట్టు మొదట నొకగుండురాతిని నిశానదేవత యను పేరుననుంచెదరు. గ్రామతగవులు పరిష్కరింపవలసినప్పుడు నాయకుఁడు మొదలైన, గ్రామములో నున్న పెద్దమనుష్యు లీచెట్టువద్దనే కూర్చొని తీర్మానించెదరు.

ఏకుటుంబమున కాయిల్లున్నప్పటికి, యువతీ యువకులు రాత్రులయందుఁ గలయుకుండ వేర్వేఱుగా శయనించుటకు గృహము లుండును. యువతీజనమున కంద

టికి నొకటి- వీనికి దూరముగా యువకులకందఱికి మఱియొకటి. పదిరెండువత్సరములు వచ్చిన బాలికలుగాని, పదియాఱు వత్సరములు వయస్సైన బాలురుగాని తలిదండ్రులయిండ్లలోఁ బరుండఁగూడదు. వీరువీరికొఱకుఁగట్టినగృహములయందే శయనింపవలెను. ఇట్లు వివాహముయ్యేవఱకే. వివాహమైనవెంటనే యావధూవరులు స్వగృహములయం దుందురు. యువకులందఱిలో నొకనిని యజమానునిగా నేర్పఱచుకొని యతని యాజ్ఞలలో నందఱుఁ బ్రవర్తించెదరు. అలాగుననే యువతులకుఁ గూడ నొకపెద్దయుండును. ప్రొద్దుట లేవగానే యువకులు వారిగృహమును యువతులు వారిగృహమును శుభ్రపఱచుకొన్నతర్వాత నెవరిపనులకు వారు పోవలయును. పరుండు సమయముననే వీరు వేర్వేఱు గృహములందుండుటగాని యితర కాలములయం దందఱు కలసిమెలసి తిరుగుచుందురు; ఆడుకొనుచుందురు.

వివాహము:—గదబజాతిలోఁ గూడ గోత్రము లున్నవి. ఒక్కగోత్రపుఁ బిల్ల, పిల్లవాఁడు, వివాహము చేసికొనఁగూడదు. పిల్లవాఁడు తనగోత్రీకురాలు కాని యొకయువతి నెంచుకొని తనతలిదండ్రులతో నాకన్యను వివాహమాడవలెనని యున్నదని చెప్పును. కొన్నిసమయములందు పిల్లవాఁడు చెప్పనవసరముగూడ లేదు. పిల్లవానికి వివాహయోగ్యవయస్సు వచ్చినదని గ్రహించి వానితలిదండ్రులే వానికిఁ దగినకన్య నాలోచింప యత్నించెదరు. వీరిలో 'కన్య'యనఁగా వివాహముగానిపిల్ల యనియేగాని రజస్వల కానిదని యర్థములేదు.

పిల్లవాని యిష్టానిష్టములను గనిపెట్టి, యాకన్య కన్నవారింటికి కొంచెము బియ్యము, కొంతమద్యముతో తమబంధువులలో నొకనిఁ బంపుదురు. అతను నా బియ్యమును, మద్యమును నాకన్యయింటివాకిట నుంచి కూర్చొనును. కన్యయొక్క తలిదండ్రులువచ్చి "యేమికార్యముపై వచ్చితి"వని ప్రశ్నించెదరు. "ఏమియులేదు. మీతో సంబంధము చేయవలె"నని వచ్చితిమి. ఈబియ్యము, ఈ మద్యము స్వీకరింపుఁడు" అని ప్రత్యుత్తరమిచ్చును. ఆమద్యము వెళ్లినవాఁడు పిల్లతండ్రి యన్నదమ్ములు మొదలైనవారు గలసి త్రాగుదురు. సంబంధమిష్టములేనిచో బియ్యమును మద్యమును త్రిప్పివేయుదురు. ఇది మిగుల నరుదు.

మఱికొన్నినాళ్లు పోయినతర్వాత మఱ్ఱిబియ్యము, మఱింతమద్యమును బట్టించుకొని మధ్యవర్తితోఁ గన్యయింటికి పిల్లవానితలిదండ్రులే వెళ్లుదురు. పిల్లపుట్టింటి వాకిట బియ్యము మద్యమునుంచి కూర్చుందురు. పిల్లతాలూకు తలిదండ్రులు, నన్నదమ్ములు నింకనితరబంధువులు సమావేశమై కూర్చునియుండఁగా పిల్లవానితండ్రి కన్యయొక్కతండ్రితో 'మీపిల్లను మాపిల్లవానికిచ్చి వివాహముచేయు'మని యడుగును. 'సరే' అలాగే చేయవచ్చును'మా బంధుమిత్రులున్నారుగదా! ఆలోచింతము'' అని జవాబుచెప్పును. ఆ తీసుకొనివెళ్లినమద్యమును నందఱుగలసి సేవించిన పిమ్మట వరునితాలూకువారు తిరిగి యిండ్లకువత్తురు. మఱికొన్నిరోజులు పోయిన తర్వాతఁ దిరిగి కొన్నిబియ్యము మఱింతకల్లుపట్టించుకొని పిల్లవాని తలిదండ్రులు, బంధుమిత్రులుకలసి కన్యయింటికి వెళ్లుదురు. వీరువెళ్లినతోడనే పిల్లతాలూకు తలిదండ్రులు బంధువులు స్నేహితులు జమగూడి కూర్చుందురు. వీరువారు గలసి వివాహమువిషయమై ప్రశంసింతురు. పిల్లకీయవలసినకట్నమును, పిల్లతాలూకు బంధువులకు మిత్రులకియ్యవలసిన కట్నములను గానుకలను నిర్ణయించుకొనియెదరు. గ్రామపురోహితుఁడు (దిసారి) ముహూర్తము నిశ్చయముచేయును. నక్షత్రములను బడిగట్టి యోగములజూచి నిర్ణయించును. తదుపరి నందఱు గలసి యా తెచ్చిన మద్యమును త్రాగుదురు. ఊఁగుకొనుచు, జోగుకొనుచు పిల్లవాని తలిదండ్రులు మొదలైనవాళ్లుఁ దిరిగి యిండ్లకు వత్తురు.

వివాహదినము రేపనగాఁ బెండ్లికుమారునికి బసుపురాచి స్నానముచేయించి, క్రొత్తబట్టలుగట్టించి వాద్యవిశేషములతో వానిని దీసుకొని పెండ్లికుమార్తె యింటికి వెళ్లుదురు. అచ్చట కన్యయొక్కతల్లికొక యర్ధరూపాయియు నొక క్రొత్తబట్టయు, దండ్రికి రెండురూపాయలు వివాహశుభసూచకముగ నిచ్చెదరు. ఇంతకాల మా కన్యతో నాడుచుపాడుచునుండిన యువతీజనమున కొక యర్ధరూపాయియు నిత్తురు. అటు మ్మట పెండ్లికుమార్తెచేతికి నిత్తడికడియములు తొడిగి యాచేయిఁబట్టుకొని పెండ్లికుమారుఁడు దానిని లాగికొనివచ్చును. వధువువారడ్డుకొన్నట్లు నటించఁగా వరునివారు సహాయమునకు వెళ్లుదురు. అంతటవారు వీరును గలసి త్రొక్కిసలాట గుద్దులాటయు నటింతురు. ఇట్లు కొంతతడవు జర్గిన పైని వాద్యములతో వధూవరులను దీసుకొని యందఱు వరుని యింటికి వత్తురు.

పెండ్లికుమారుని యింటియెదుట నొక పందిరి వేసియుండును. ఆపందిరి మధ్యను నొక యిప్పగిర్రకఱ్ఱయు, నొక వెదురుకఱ్ఱయు, నొక గుగ్గిలపుకఱ్ఱయుఁ, గలిపి కట్టి పాతుదురు. దాని చెంతను నొక తిరగటి దిమ్మనొకటి వేసియుంచెదరు. ఆ తిరగటి పాపపైఁ బెండ్లికుమార్తెను గూర్చుండఁబెట్టి యామెయొడిలో వరుఁడు గూర్చొనును. అచట సమావేశమైనస్త్రీలందఱు నట్లు కూర్చొని యున్నవధూవరులపైఁ బసుపు, పసుపు నీళ్లు పోయుదురు. తదుపరి వారికి స్నానముఁజేయించి క్రొత్తబట్టలను గట్టించెదరు. దిసారివచ్చి వారుచేతులు గలిపి వారికొంగులు ముడివేయును. ఇదియే పాణిగ్రహణోత్సవము. ఇది యైనవెంటనే యందఱు గలసి బాగా దిని త్రాగి యుత్సాహముగా నుందురు.

రెండవ దినమునఁదిరిగి వధూవరులను బందిటిలోనికి తీసుకొనివత్తురు. దిసారివచ్చి పందిలికెలుపలఁ గొంత మట్టిని బోగుచేసియుంచి యందులోఁ జేరెఁడు తీసి పందిటిమధ్యను వేయును. అంతట వధూవరు లిద్దఱు నామంటిలో నీళ్లుఁబోసి బురదఁజేసి యాబురద నందఱిపైని జల్లుదురు. ఒకరిపై నొకరు పెండ్లివాళ్లు బురద చల్లుకొని వినోదించెదరు. తర్వాత స్నానార్థమై యొక జలాశయమునకో గడ్డకో వెళ్లుదురు. శుభ్రముగా స్నానములుచేసి బట్ట లుదుకుకొని యిండ్లకువచ్చి విందు లారగించెదరు. వాద్యములు వాయించుచుఁ, బాడుచు నాట్యమాడుదురు. ఇందులో వధూవరులుమాత్రము గలియరు. వీ రొకచోట నుపవసించి చూచుచుండ యావన్మంది స్త్రీ పురుషులు గలసి యాటపాటలను జరుపుదురు.

భర్తృ మరణానంతరము విధవ తిరిగి పెండ్లి చేసికొనవచ్చును. తన పెనిమిటి తమ్మునిఁ బెండ్లియాడుటయే ముఖ్యము. అతనిని వివాహమాడుట తనకిష్టము లేనప్పుడామెను వివాహమాడు పురుషుఁడు పెద్దలు నిర్ణయించిన శుల్కమును నామె మఱిదికిచ్చుకొనవలెను. మగవానికి భార్యయం దిష్టములేక విడిచినను నామెకు రెండురూపాయ లిచ్చి విడనాడవచ్చును. స్త్రీకి పురుషునిపై నిష్టములేక మఱియొకనికిఁ బోయెనా, యా నూతనభర్త వదలిన పెనిమిటికిఁ బెద్దలు నిర్ణయించిన తప్పిచ్చుకొనవలెను.

ఉత్సవములు:—సంవత్సరమునకు మూఁడుపండుగలు. ఈమూఁడు పండుగలు విశేష శ్రద్ధాభక్తులతోఁ జేయుదురు. వసంతకాలములో చైత్రపర్వము; వర్షాకాలమందు బలిజాత్ర; హేమంతకాలమందు పుష్యపర్వము.

చైత్రపర్వము:—చైత్ర వైశాఖమాసములయందు నీయుత్సవము ప్రతి గ్రామమందును జరుగును. ఈ రెండు మాసములయందును గ్రామములోనున్న పురుషులందఱును, ముసలివారు, రోగులు, పిల్లలు తప్ప, నడవికివెళ్లి జంతువులను వేటాడి తెత్తురు. ఇండ్లవద్దనున్న స్త్రీ లలంకరించుకొని యాటపాటలయందు కాలము గడపుదురు. స్త్రీలు మనోహరముగ పాట పాడెదరు. పురుషులు స్త్రీలు నగలసి వాక్యోపవాక్యములుగ నీపాట పాడినప్పుడు చాల మనోహరముగ నుండును. పాటలోని మాటలు నాక్షణమందు కల్పించినవే. భావగర్భితమై ఛందోబద్ధములుగా స్వరమున నమర్చియుండును. స్త్రీ భావములను యుక్తిగాఁ బ్రత్యుత్తరముగాఁ బాడఁదగినపురుషుఁడు దొరికినప్పుడు స్త్రీకిఁ గలిగిన యానందము విపరీతము. ఈ పాటకుఁగూడ చైత్రపర్వమని పేరు. పాటకంతము లేదు. కథోపకథనము సరిగాఁ బాడఁగలిగినవారైతే నెలరోజులకొలఁది పాడుదురు. ఇందులోఁ బురుషుఁడు పాడలేకపోయిన స్త్రీకిఁ గొంత పైకమిచ్చుకొని నమస్కారముచేసి వెళ్లవలెను. స్త్రీగాని పాడలేనప్పుడు పురుషునికి విందుఁజేసి సంతోషపెట్టవలెను.

వేటకుఁ బోయిన పురుషులు జంతువును చంపకుండ నింటికి వచ్చిరా, స్త్రీలందఱు వారిపై పేడనీళ్లు చల్లి వారినవమానించెదరు. ఏజంతువునైనా జంపినయెడల ముందుగా నొకఁడు గ్రామమునకు వచ్చి చెప్పును. వెంటనే స్త్రీ లలంకరించుకొని వాద్యములతో నడవియెదురుకు వెళ్లుదురు. ఇంతలో వేటాడినవారు జంతువునుమోసుకొని యడవి వెలుపలికి వచ్చియుందురు. స్త్రీలు పాడుచు వేటలోఁ జచ్చిన జంతువుల చుట్టూ నాట్యముచేతురు. తరువాత నీజంతువులను జట్టీపట్టి పురుషులు మోసుకొనిరాఁగా, ముందు స్త్రీలు పాడుకొనుచు నాడుకొనుచు గ్రామమునకు వత్తురు. గ్రామమధ్యను జంతువులనుంచి చర్మము నొలుచుట, తినవలసినదైన మాంసము పంచుకొనుట మొదలైన యుత్సవమును జరపెదరు.

ఈ చైత్రపర్వోత్సవము చేసినఁగాని, స్త్రీలుగాని పురుషులుగాని మఱియే పనియును జేయరు. ఈపర్వకాలములలో వనితలు బాగా నగలుపెట్టుకొని, శుభ్రమైన బట్టలు కట్టుకొని వనములయం దానందముగా నుందురు. ఒక్క భోజనము నకుఁ దప్ప సర్వకాలములయందును గీత వాద్య నాట్యములయందే కాలము గడపెదరు. పెద్ద చిన్నయని లేదు. అందులో నవివాహితులైన యువక యువతీజనములకు మఱింత యుత్సాహము. స్త్రీ పురుషుల యలంకారములను నుత్సాహమును నీరోజులలోఁ జూచి తీరవలెను.

బలిజాత్ర:—ఈ యుత్సవము వర్షాకాలమందు ముఖ్యముగా భాద్రపద మాసమందును జరుగును. ఇది తొమ్మిదిరోజులపండుగ. ఊరివెలుపల పాకనొకటి వేసి యందు 9 మట్టి పాలికలయందు మన్నునింపి యందు నవధాన్యములు జల్లుదురు. ప్రతినిత్యము వాటికి నీరు పోయుట, పూజ లొనర్చుట గాన గీత వాద్య నృత్యములతో గాలము వెళ్లఁబుత్తురు. వివిధ వేషములు వేసికొని నాట్యమాడెదరు. ఈపాలికలకుఁ బూజ నొనరించువాఁడు నపుంసకుఁడు, స్త్రీ వేషధారి. అట్టివాఁడు లభించనప్పుడు స్త్రీయే యాపనికి నియమింపఁబడును. పూజయైనతర్వాత దేవత యావేశమునకు వచ్చును. పూజారికి-దప్పులు డోళ్లు తప్పెటలు, నందఱును వాయించఁగా, వారిమధ్యను గత్తిపట్టుకొని యొడలుతెలియని తాండవ మాచరించును. ఇట్లు నవరాత్రములుజరిగి పదియవరోజున నీయుత్సవము నడుపుదురు. ఆరోజు సూర్యోదయమైనది మొదలు వివిధవేషములు వేసికొనినవారు పాకవద్దకువచ్చి నాట్యముచేయ, జూచుటకు నాగ్రామములోనివారెల్ల నక్కడ సమావేశమగుదురు. పాకలోపలనుంచినపాలికలలో నీ 9 రోజులకు మొక్కలునుమారు 9 యంగుళములు పెరిగియుండును. వీటికే 'బల్లి'యని యందురు. ఇవి యుంచినపాక బల్లిపాక. పదియవరోజు నుదయమున బల్లిపాకయొద్ద నందఱు సమావేశమై యొకగొఱ్ఱెపోతును బలియిచ్చి కొంత నేపుత్సవముచేసి గంధ్రిముములోఁ దిరిగి వెళ్లిపోవుదురు. తిరుగ సాయంకాలమునందు నదవిపాకయొద్దఁ జేరి యుత్సవముఁజేయుదురు, బలులిచ్చినపైని బల్లిని పాలికనుండి పైకిఁ దెచ్చియుంచి, పూజారి (దీనిసానియని తెలుఁగుదేశమందును, ఓఢ్రదేశములయందు బెజ్జాఅని చెప్పుదురు.) కొంతతడవు నాట్యముచేసి యచ్చటవేసియున్న ముళ్లయుయ్యలపైఁ గూర్చొని యూగును. ఈ సమయమున నెవరేని ప్రశ్నలడిగిన దీనిసానిచెప్పునని, యతఁడుచెప్పునట్లు జరుగునని యొకనమ్మకము. ఆముళ్లయుయ్యలలో, దా నూగుటయేగాక నెవరినైన గూర్చుండఁబెట్టి యూగించునని, ముండ్లుగుచ్చుకొనవని గూడ చెప్పుదురు.

పుష్యపున్నమ:—పుష్యమాసపు పౌర్ణమి నాఁడీ యుత్సవము జేయుదురు. ప్రొద్దుటలేచి స్నానములుచేసి పిండివంటలతో బంధుమిత్రులుగలసి భుజింతురు. దప్పులు డోళ్లు వాయించుచుఁ బాడుచు నాట్యమాడుదురు. ఎనుముగాని, పందినిగాని చంపి, దానిమాంసమువండి భుజింతురు. రెండు మూఁడురోజు లీ పండుగ జరుగును. ఇది యింటింటజరిగే పండుగ. పైనిచెప్పిన పండుగలు గ్రామమంతా కలిసి చేసెడివి.

ఈజాతివారి వాద్యములు:—దప్పులు, డోలులు. సంధ్రిముములో గ్రామస్థులందఱు వెళ్లునప్పుడు ముందు వీటిని వాయింతురు. తప్పెటలుచిన్నవి, పెద్దవిగూడ నుండును. వీటిని దోలుపట్టీలతో వాయించెదరు. ఆనపకాయ బుఱ్ఱను వెదురుకఱ్ఱ నమర్చి ఒక్కతీఁగె గట్టిన తంబురా- దీనిని పాడఁగలిగిన పురుషుఁడే వాయించును. ఇది వాయించుచుండఁగాఁ జుట్టును స్త్రీలు నాట్యమాడుదురు.

భుజించు పదార్థములు:—ధాన్యము, చోళ్లు పండించుకొని తినెదరు. అడవియందు దొరకెడు వెదురువేళ్లు, కొన్నిరకముల దుంపలు, ఆకుకూరలు మొదలైనవాటినేగాక నాగుఁబాముతప్ప తక్కినపాములను, గప్పలను, నెలుకజాతులన్నిటిని, ఎండ్రికలనుగూడ తిందురు. గడ్డలలోని చేపలను చెప్పనే యక్కఱలేదు. చేపలుపట్టుటయందు నీజాతివారిప్రావీణ్యము చెప్పనక్కఱలేదు. పిట్టజాతులలో, కోళ్లు పావురాలెగాక, చిలుకలు, గ్రద్దలు, కాకులు, గుడ్లగూబలు మొదలైనవన్నియు వీరికి ప్రీతియే. మేకలు గొఱ్ఱెలు చిన్నచిన్న పండుగులయందును ఆలపసువులను, ఎనుములను బందులను పెద్దపండుగులయందును దిందురు- జీలుగచెట్టునుండి దీసినకల్లు, ఇప్పపూవుతోవండిన సారాయి చెరఁ ద్రాగుదురు. పండుగరోజులలోఁ జోడిపిండితో 'లాండా' యను నిషాద్రవ్యము వండుదురు- ఇది త్రాగిన చాల నిషా నిచ్చునట- ఇది త్రాగుటవల్లనే రోగములు జరుగుచున్నవనికూడ ననియెదరు. ఇప్పపూవును నెఱ్ఱతోట కూరగింజలతోఁజేసిన పేలాలును గలిపి మిఠాయిజేతురు. ఇది మందముగా నిషాజేయునట. ఈ తోటకూర పెగళ్లలోఁ బండింతురు. మొక్కలు కూడ చాల సొగసుగానుండి మూరెడేసి వెన్నులు వేయును.

అపరక్రియలు:—గ్రామములో నెవరు చనిపోయినను, కళేబరమువెంట శ్మశానమునకు స్త్రీపురుషాదులందఱును వెళ్లుదురు. పురుషుఁడుచచ్చిన వానిభార్యయు, స్త్రీపోయిన దానిపురుషుఁడును వెంటవెళ్లవలెను. పురుషులు, ముసలివారుడు వారు చనిపోయిన కాల్తురు. తక్కినవారినందఱిని పూడ్తురు. మృతకళేబరమును శ్మశానమందు వినియోగపఱచిన తర్వాత నందఱును సమీపమందున్న గెడ్డలో స్నానముచేసి కొన్ని చేపలనుబట్టి యింటికిదెత్తురు. అచ్చట నొకపిడతలో నన్నమును, మఱియొకదానియందు నీచేపలనువండి శ్మశానమునకు వెళ్లుదారిలో విడిచివచ్చి మఱితాముభుజింతురు. తిరుగమూఁడవరోజునఁ బ్రేతమునకుబలిప్రదానముచేయుదురు. అన్నముచేపలువండి మృతునిపేర శ్మశానమందు విడుతురు- తరువాత గ్రామస్థులందఱునుగూడి భుజింతురు. మద్యముగూడ వినియోగమగును.

పదియవరోజున నింతకన్న నెక్కువగా శ్రాద్ధక్రియ జరుపుదురు. ఇతరగ్రామములలోని బంధుమిత్రులుగూడ వత్తురు. ఒకయాల పశువునో లేక యెనుమునో చంపి వండుదురు. మద్యము విస్తారముగాఁ దెత్తురు- ప్రేతపేరున బలిదాన మిచ్చి, యందఱు భుజింతురు. ఇంతటితో జచ్చినవానికిని బ్రతికినవారికిని సంబంధము తెగి

పోదు. మూఁడు నాలుగేండ్లలోపున విశేషోత్సవముతోఁ జచ్చినవారికిఁ దృప్తిచేయవలెను. దీనికి 'గోత్ర' యని యందురు.

గోత్ర:—చచ్చినవానిని శ్మశానమందుగాల్చియో, పూడ్చియో యిండ్లకుఁ దిరిగివచ్చునప్పుడు, కర్మ చేయువాఁడు, శ్మశానమునుండి యొకఱాతిని దెచ్చి తనయింటి వద్ద భద్రపఱచి యుంచును- ప్రతిసంవత్సరమును దనయాదాయములో కొంతతీసి వేరేయుంచును. ఇట్లు మూఁడుసంవత్సరములకో, నాలుగు సంవత్సరములకో కొంతసొమ్ము కూర్చుకొని యొక్కడెక్కడ నున్నబంధువులకు స్నేహితులకు నాఁటికి రమ్మనమని వర్తమానము బంపును. సుమారు రెండు మూఁడు వందలమంది సమావేశమగుదురు. వచ్చినవారందఱికి భోజనములుపెట్టి యతఁడాదరించును. నియమితదినమున గ్రామమధ్యమున నొకగాట పాతి దానికిపశువులను గట్టుదురు. ఆకుటుంబములో జచ్చినవారొక్కొక్కరిపేరున నొక్కొక్క పశువుచొప్పున గట్టుదురు. యజమానుడే గాదు, అతనియన్నదమ్ములు, పినతండ్రి కొడుకులుకూడ నొక్కొక్క పశువును గట్టుదురు. ముఖ్యముగా నెనుములనే కట్టుదురు. అందులో నొకదానికిఁ జట్టుతో బది రూపాయల మూటనుగూడ దిగిపింతురు. అంతయు నైనతర్వాత నాపశువుల నన్నిటిని బావమఱఁదుల కిచ్చివేయుదురు- వారు నాటికన్నిటికి కన్నెలువిప్పివేసి తఱుముకొనిపోదురు. మిగిలినవాళ్లు చేగొడ్డళ్లుపట్టుకొని వాటిని వెంటఁదఱుముచు, వాటి గుదస్థానముకుండ చేయిలోపునకు జొనపెట్టి ప్రేగులను పైకిబెఱికి చంపుదురు. అట్లుచేయుటలో ఎవనికాలిగిపించిన పదిరూపాయలు దొరికితే యవి వానివే! ఎవఁడు పెఱికి ప్రేగులు వాఁడుతనయొడిలో వేసికొనిపోవును. ఈప్రకారముగా గాటకుఁ గట్టినపశువులనన్నిటిని జంపుదురు. ఈ యుత్సవకాలమందుఁ దగవులాటలు, దెబ్బలాటలుగూడ నుండు. అనేకవత్సరములనుండి దేశాంతరమునం దున్నబంధువుల నందఱిని యొకస్థలమందు సమావేశముచేసి బంధుత్వము తెగిపోకుండ నుంచుటకు నిర్ణయించిన యుత్సవ మిది యని తోఁచుచున్నది- సగోత్రీకులందఱు కలియుదురు కాన నీ యుత్సవమునకు 'గోత్ర' యని పేరుకాఁబోలు.

భాష:—గదబభాష క్రమేణ క్షీణించిపోవుచున్నది. గదబలు చెంతనున్న నాగరికభాష నవలంబించి స్వభాషను మఱచిపోవుచున్నారు. తెలుఁగులేక కాఁపు గదబలు తెలుఁగుభాషయును, ఓఢ్రదేశమందలి వా రోఢ్రమును, హిందీజనుల చెంతనున్నవారు హిందీభాష నవలంబించి వారిస్వభాషను బొత్తిగా మఱచిరి. అచ్చటచ్చటఁ జెదరియుండుటచేతఁగూడ నీజనులభాష విస్తరించలేదు. ఈ భాషాపదములను గ్రహించుటే చాలాదుస్తరము. అయినను కొన్ని పదములను బొందుపఱచి యీదిగువను వ్రాయుచున్నాను.

	తెనుఁగు	గదబ
1	చేయి	తిత్తి, ఓతి (సేయి)
2	పాదము	దుసంగ్, సుసంగ్ (పావల)
3	ముక్కు	మి (ముక్కు)
4	కన్ను	మో (మూ)
5	నోరు	సాఁడో (తోఁవో)
6	పన్ను (పల్లు)	గీనే (జి)
7	చెవి	కిత్తిర్ (లొవ్వు)
8	జుట్టు	ఇంగో
9	తల	బోక్ (ఖా)
10	నాలుక	ల అంగ్
11	కడుపు	సులోఇ (పుటాని)
12	తండ్రి	ఆపోంగ్
13	తల్లి	ఈయోంగ్
14	మనిషి	రేమల్
15	ఆడది	కుంసై
16	కొడుకు	ఓడు - అఙ్
17	కూతురు	ఒనో - అఙ్
18	దేవుడు	కీటు - అఙ్
19	దయ్యము	సే ఆరాఇ
20	సూర్యుడు	సీఇ
21	చంద్రుడు	అర్కీ
22	నక్షత్రము	పోటీంగ్
23	నీరు	డాఙ్వ
24	అన్నము	లాయి
25	అంబలి	ఇడ్డా
26	కూర	మా
27	ఉప్పు	బిత్తి, బిట్టి
28	ఒకటి	మూయే
29	రెండు	ఉంబగ్
30	మూడు	ఇగ్గఙ్

ధమ్మపదము

శ్రీ రవీంద్రనాథ ఠాకూరుగారి వ్యాసమునకు అనువాదము, జంధ్యాల శివన్నశాస్త్రిగారు

పాలీ భాషయందలి 'ధమ్మపద' మను గ్రంథమును, మూలము, సంస్కృత వ్యాఖ్య, వంగానువాదములతో శ్రీ చారుచంద్ర వసువుగారు ప్రకటించిరి. ప్రపంచవిఖ్యాతము లగు రెండు మూడు ఉత్తమ ధర్మ గ్రంథములలో 'ధమ్మపదము' గూడ నొకటి. ఇందలి విషయము లన్నియు బుద్ధునినోటనుండి వెలువడినవే యనియు, బుద్ధుని నిర్యాణానంతరము కొలఁదికాలముననే అవి గ్రంథరూపమున సంకలితము లయ్యె ననియు బౌద్ధులతలంపు.

ఈ గ్రంథమందలి శ్లోకబద్ధములగు ఉపదేశము లన్నియు బుద్ధుని రచనలే యని గట్టిగ చెప్పఁజాలము. కాని యీ ఉపదేశములు పూర్వమునుండియు భారతదేశమున ప్రచలితములై బుద్ధదేవుని కాలమునఁ గూడ వాడుకలోనికి వచ్చినవి. ఇందలి కొన్ని శ్లోకములు మహాభారతము, పంచతంత్రము, మనుస్మృతి మున్నగు వాని శ్లోకములతో నేకీభవించుచున్నవి. ఈ విషయమును పండిత సతీశచంద్ర విద్యాభూషణుఁడు గారు ఈ వంగానువాదపు భూమికలో స్పష్టపఱచి యున్నారు. ఇట్టి స్థితిలో ఎవరు ఎవరి గ్రంథమును సంగ్రహించిరి అను వివాదము వ్యర్థము. ఇట్టి భావముల ప్రవాహము చిరకాలమునుండి భారతవర్షమున ప్రవహింపుచు వచ్చుచున్నది. మనదేశము అనాదినుండియు ఇట్టి భావనలనే కలిగి యున్నది. బుద్ధభగవానుఁడు ఈభావములనే నలుప్రక్కలనుండి ప్రోగుచేసి తనవిగాఁ జేసికొని వానికి చిరస్థాయిత్వ మొసఁగెను—విచ్చలవిడిగ నున్న యాభావములనే యొక సూత్రమున గ్రుచ్చి వానిని వ్యవహార యోగ్యములుగ నొనర్చెను. కనుకనే భగవద్గీత యందుబలె ధమ్మపదమునఁ గూడ భారతహృదయము చిత్రితమయ్యెను. కనుకనే గీతయందును ధమ్మపదమందును భారతీయ గ్రంథాంతరములందలి పెక్కువిషయముల ప్రతిబింబము కనుపట్టుచున్నది.

ధర్మగ్రంథమును ధర్మగ్రంథమునుబలె వ్యవహరించువారలకు దానిచే నేమిఫలము గలుగునో అది యిచటఁ జర్చింపఁబడదు. మన మిచట నీవిషయమును చారిత్రక దృష్టితోఁ జూడఁ గోరుచున్నాము. కనుక ధమ్మపదముచే ప్రపంచమున కేమిలాభము గల్గెను? అను మాట యెత్తుకొనక భారతవర్షముతో దీని కెట్టిసంపర్కము గలదు? విషయమునే ముఖ్యముగ నిచట విచారింతము.

ప్రతి మానవుని జీవితచరిత్రయు నొకవిధముగ నుండనటుల ప్రతిదేశపు చరిత్రయు నొకవిధముగ నుండదు గాన భారతదేశమున ఐతిహాసికసామగ్రి దొరకుట లేదనిన, భారతదేశమున బిగోపాఖండమువంటి ఐతిహాసికసామగ్రి దొరకుట లే దనుకొనవలెను. అనఁగా భారతీయేతిహాసము, రాష్ట్రీయేతిహాసము గాదు. భారతవర్షమున ఒకటిగాని అంతకంటె నెక్కుడుగ గాని జాతులు గలసి ఎన్నఁడును, రాష్ట్రస్థాపనకుఁ బ్రయత్నింపలేదు. కాన ఈ దేశమున ఎవ్వఁడు ఎప్పుడు రా జయ్యెను? ఎన్ని రోజులవఱకు వాఁడు రాజ్యముచేసెను? అను మాటలను వ్రాసియుంచు సంకల్పము దేశమున కెన్నఁడును గలుగనే లేదు.

భారతవర్షము రాష్ట్రనిర్మాణమున లీనమయి యున్నచో ఐతిహాసిక సాధనము లెక్కువగ లభించెడివి. అప్పుడు ఇతిహాస లేఖకులపని చాల సులభ మయ్యెడిది. అయితే ఇంత మాత్రమున భారతవర్షము తన భూతభవిష్యత్తులను ఐక్యసూత్రమున బంధింపనే లేదని చెప్పుటకు వీలులేదు. ఆ ఐక్యసూత్రము సూక్ష్మము. కాని దాని ప్రభావము అల్పము గాదు. అది స్థూల దృష్టికి గోచరింపకున్నను అదియే నేటిదనుక మనల నొక్కచో బంధించి యుంచినది. మనలను చిందఱవందఱగఁ బోనీయలేదు. అంతటను ఇది యొకవిధమగు వైచిత్ర్యరహిత మగుసమత్వమును స్థాపించినది. అన్ని వైచిత్ర్యములకును, అన్ని విషమత్వములకును మూలమున అప్రత్యక్షముగ సంయోగసూత్రము గర్భితమై యున్నది. కనుకనే మహాభారతకాలము నాఁటి భారతవర్షమునకును ఇప్పటి భారతవర్షమునకును పెక్కు విషయములందు భేదమున్నను రెంటి మధ్యను నాడీయోగము విచ్ఛిన్నము గాలేదు.

ఈయోగమే భారతవర్షమునకు సర్వాధికమగు సత్యము. ఈ యోగేతిహాసమే నిక్కమగు భారతవర్షేతిహాసము. ఈయోగము దేనిమూలమున నేర్పడెను? తొలుతనే చెప్పితిమి. రాష్ట్రీయ స్వార్థముతో నీయోగము కలుగలేదు. ధర్మమూలముననే ఈ యోగ మేర్పడెను. ధర్మ మన నేమియని తర్కమునకు దిగుచో దీనికంత యెన్నఁటికిని నుండదు. మఱియు భారతవర్షమున ధర్మముయొక్క బాహ్యరూపమున అనేక పరివర్తనములు కలుగుచు వచ్చెను. ధర్మమునకు నేఁడు గాంచుచున్న రూపము, పూర్వము లేదనుటకు సందియ మిసుమంతయు లేదు. అయినను పరివర్తనముచే విచ్ఛేదము తెల్లమగుట లేదు. శైశవదశనుండి యౌవనదశకు పరివర్తనము చెందుట విచ్ఛేదమూలమున కలుగదు. అనఁగా యౌవనము శైశవముయొక్క వికాసమేగాని దానికి భిన్నముగాదు. యూరోపీయ చరిత్రమునందును రాష్ట్రీయ ప్రకృతిలో ననేక పరివర్తనములు గలిగెను. ఆ పరివర్తనములనుండి ఐతిహాసిక పరిణామ స్వరూపమును బ్రకటించుటయే చరిత్రకారుల పని.

యూరపునందలి రాష్ట్ర నిర్మాతలు అనేక పరివర్తనములనుండియే రాష్ట్ర సంఘటనము చేయుటకుఁ గడంగిరి. భారతీయులును అనేక పరివర్తనములనుండియే ధర్మమునకు సమాజమున అనేకరూపముల నిచ్చుటకు ప్రయత్నము చేసిరి. ఈప్రయత్నమునందే ప్రాచీనాధునికభారతవర్షముల ఐక్య మిమిడియున్నది.

యూరపునందు ధార్మికశక్తి అంశరూపముననే తన ప్రభావమునఁ జాటెను. కాని రాష్ట్రీయశక్తి సంపూర్ణముగ తన ప్రభా

*ఈ వ్యాసమందలి ధర్మశబ్దమునకు మతమని యర్థము. మతముకన్న ధర్మము విశాలార్థబోధక మగుటచే అశబ్దమే ఇందు ప్రయోగింపఁబడినది.

వమును విస్తరింపఁ జేసెను. అక్కడ ధర్మము స్వతంత్ర భావముతో నుదయించెనుగాని అది రాష్ట్రమున కంగమయ్యెను. అట్లు కానిచో ధర్మమునకును రాష్ట్రమునకును శాశ్వతమగు విరోధము గలిగెడిది.

మహమ్మదీయ ప్రభుత్వకాలమున మనదేశములో రాష్ట్రీయశక్తి శివాజీ నాశ్రయించి తలయెత్తెను. ఆసమయమున ఆశక్తి తన ధార్మికలక్ష్యమును మఱచియుండలేదు. శివాజీకి ధర్మగురు వగు రామదాసు దీనికి ముఖ్యాధారమై యుండెను. దీనిని బట్టి భారతదేశమున రాష్ట్రీయశక్తి ధర్మమున కంగమయ్యె నని స్పష్టమగుచున్నది.

రాజనీతియు (Politics) జాతియు (Nation) యూరపునకు ప్రధాన విషయము లయినటుల ధర్మ్మచర్చ భారతదేశమునకు ప్రధాన విషయము. పాలిటిక్సు, నేషన్ శబ్దములకు సరియగు అనువాదము మన భాషయందు అసంభవమగునటుల ధర్మశబ్దమునకు, ప్రతిశబ్దము యూరోపీయ భాషలయందు దొరకఁజాలదు. గాన మనము ధర్మమును ఇంగ్లీషులో (Religion) అని పిలుచుచు చాల పొరపడుచున్నాము. ధర్మసంగంబైక్యమే భారతదేశముయొక్క ఐక్య మనిన ఎల్లరకు స్పష్టముగ తెలియక పోవచ్చును.

మానవుఁడు ముఖ్యముగ ఫలము నపేక్షించియే పనిచేయుచుండును. దీనిని బట్టియే వాని ప్రకృతి గోచరించుచున్నది. మానవుఁడు స్వలాభముకొఱకు ధన మార్జించును. కల్యాణకాముఁడు చేతను ధన మార్జించును. (స్వార్థపరతయందు పాపభీతి యుండదు. కల్యాణకామమునందు పాపభీతి యుండును.) కల్యాణకామికి ధనార్జనమందు అనేక విఘ్నములు గలుగును. జాగరూకతతో వానిని వారించుకొని యతఁడు ముందుకుఁ బోవును. స్వార్థపరుఁడు ఇట్టి విఘ్నములను లక్ష్యముచేయఁడు. (పని జరుగుటయే వానికి ప్రధానము.)

మనము కల్యాణమును (మంచి) ఎందుకుఁ గోరుచున్నాము? భారతవర్షము లాభముకంటె కల్యాణమును—ప్రేమముకంటె శ్రేయమును ఏల వాంఛించుచున్నది? ఈవిషయమై యిపుడు యోజింతము.

కేవలము ఏకాకిగా నున్నవానికి మంచి యనియు చెడ్డ యనియు నేమి యుండదు. ఆత్మానాత్మల యోగముచేతనే మంచి చెడ్డ పనులు పుట్టుచున్నవి. గాన తొలుత ఆత్మానాత్మల యథార్థ సంబంధమును నిర్ణయింపవలయును. సంబంధమును నిర్ణయించుటయు ఆసంబంధమును నిత్యవ్యవహారమున స్వీకరించుటయునే అనాదిగా భారతదేశముయొక్క సర్వ ప్రధానమగు కృషియైయున్నది. భారతదేశమున గనఁబడు వింత యేమన, ఇచ్చట వేర్వేఱుమతములవారు ఈసంబంధనిర్ణయమును వేఱువేఱు విధముల చేయుచున్నారు. కాని వ్యవహారమున అందఱును ఒక స్థానముననే చేరుచున్నారు. వేఱువేఱు స్వతంత్రరూపములతో భారతవర్ష మొకమాటనే చెప్పుచున్నది. ఒకసంప్రదాయము ఆత్మానాత్మలకు భేదము లేదనియు, భేదము గనుపెట్టుటకు కారణము అవిద్యయేయనియు చెప్పుచున్నది.

అయితే ఒకటికంటె నెక్కువగ రెండవది లేనిచో, మంచి చెడ్డల కాస్పదము లేదు. కాని ఏ అజ్ఞానముచే ఒకటి రెండుగా తోఁచుచున్నదో దానిని నశింపఁజేయవలయును. లేనిచో మాయాచక్రమునఁబడి నిరంతరము దుఃఖమునే అనుభవించవలసియుండును. ఈ లక్ష్యమున దృష్టియుంచి కర్మయొక్క మంచిచెడ్డలను స్థిరపఱుపవలయును.

మఱియొక సంప్రదాయము చెప్పుచున్నది—మనము ఈ మిథ్యాప్రపంచమున వాసనాబద్ధులమై భ్రమించుచు, దుఃఖముల నందుచున్నాము. ఒక కర్మచే మఱియొక కర్మయును దానిచే వేఱొక కర్మయు నుత్పన్నము లగుచున్నవి. ఇట్టి శృంఖములచే మనము బంధింపఁబడుచున్నాము. ఈ కర్మపాశమును త్రెంచుకొని ముక్తుఁడగుటయే మానవునికి శుభమగు కర్తవ్యము.

అయితే ఏపనియు జేయక యూరకుండవలసినదని కాదు. కర్మనుండి విముక్తఁబడుట అంత సులభమగు పనికాదు, గాన కర్మను నియమిత మొనరింపుచో దానిబంధము క్రమముగ శిథిలమగును. దీనిపై లక్ష్య ముంచి కర్మయొక్క శుభాశుభముల నిర్ణయించుకొనవలయును.

ఒక సంప్రదాయము చెప్పుచున్నది—ఈ ప్రపంచము భగవంతుని లీల, ఈలీలకు మూలముగుభగవంతుని ప్రేమను, ఆనందమును అనుభవించుటయందే మనకు సార్థక్యము గలుగుచున్నది.

ఈ సార్థక్యోపాయముగూడ పైని రెండుసంప్రదాయముల యుపాయములకును భిన్నము గాదు. మనము మనవాసనను తగ్గించుకొనకుండ భగవంతుని యిచ్చను అనుభవింపఁజాలము. భగవంతుని యిచ్ఛయందు మనయిచ్ఛను మిళితము చేయుటయే ముక్తి. ఈ ముక్తిని లక్ష్యమున నుంచుకొనియే శుభాశుభకర్మలు నిర్ణయింపఁబడుచున్నవి.

అద్వైతానందము లక్ష్యముగాఁ గలవారును వాసనను మోహమును నశింపఁజేయఁ గోరుచున్నారు. కర్మశృంఖలనుండి ముక్తి నపేక్షించువారును వాసన నుద్వాసనము గోరుచున్నారు. భగవంతుని ప్రేమయందే లీనమయి కల్యాణము నభిలషించువారును, విషయవాసనను తుచ్ఛముగ నెంచి దూరముగ నుండఁదలఁచుచున్నారు.

ఈవివిధసంప్రదాయముల యుపదేశములు కేవలము జ్ఞానవిషయములే మై మనకు జ్ఞాతములగుచో, మన పారస్పరిక భేదమున కంత ముండెడిది కాదు. కాని ఈసంప్రదాయప్రవర్తకులెల్ల తమ తమ తత్త్వములను కర్మయందు పెట్టుటకు కృషిసల్పిరి. అతత్త్వములు ఎంతసూక్ష్మము లయ్యును ఎంతస్థూలములయ్యును, వానిని ఆచరణలో పెట్టుట కెన్నికష్టములు కలిగినను వానిని సహించి మన గురువులు అతత్త్వములనుకర్మమార్గమునసఫలమొనరించుటకు కృషి చేసిరి. భారతవర్ష మెంతకఠినవిషయమునైనను అసాధ్యమని కాని జీవయాత్రకయోగ్యమనికాని, తలఁచి భయపడి యెన్నఁడును త్రోసిపుచ్చలేదు. కనుకనే యొకనాఁడు మాంసాహారిగనున్న భారతవర్షము నేఁడు ప్రాయికముగా నంతటను నిరామిషభోజిగాఁ గనుపట్టుచున్నది. ప్రపంచమున నిట్టి దృష్టాంతము మఱియెచ్చటను గానరాదు. జాతిగతప్రవర్తనములన్నిటియందును సదుపాయమే యోజించుయూరపుఖండము భారతవర్షము కృషిప్రధానమనియు, గోజాతి లేనిచో కృషి కఠినముగాన భారతవాసులు గోమాంసమును విసర్జించిరనియు చెప్పవచ్చును. కాని మనుస్మృతి మున్నగు గ్రంథములందు ప్రమాణమున్నను భారతవర్షముమాంసాహారమును, తుదకు

మత్స్యభోజనమునుగూడ పెక్కుస్థానములందు విసర్జించినది. 'ఏప్రాణిని హింసింపవలదు' అను ఉపదేశమును కఠినముగఁ బాలించు జైనుల ధర్మనిష్ఠను జూడ, 'సదుపాయమునకై మాంసాహారము వర్జింపఁబడినది' అని యెవ్వరును చెప్పఁజాలరు.

ఏమైననగుఁగాక తత్త్వజ్ఞాన మెంతదూరము పోయెనో కర్మను గూడ అంతదనుక భారతవర్షము ఈడ్చుకొని పోయినది. భారతవర్షము కర్మతో తత్త్వమును వేఱుసేయలేదు. కనుకనే మనదేశమున కర్మయే ధర్మము. కర్మయే మానవునికి లక్ష్యము, కర్మచే ముక్తి పొందుటయు, ముక్తికొఱకు కర్మ సేయుటయునే ధర్మము.

తొలుతనే చెప్పితిమి: తత్త్వములలో మనకు భేద ముండుఁగాక, కర్మలయందు ఐక్యమే గోచరించును. అద్వైతానుభవముననేని ముక్తియగుఁగాక. భగవంతుని యప్రమేయపరమానందముననేని ముక్తి యగుఁగాక ప్రకృతిభేదముచే ముక్తికిఆదర్శ మేదేని యగుఁగాక. ముక్తిమార్గమునకుఁ గొంపోవు నుపాయములలో నొకవిధమగు ఐక్యమే కనుపట్టును. ఆ ఐక్యము మఱియేమియుఁగాదు, అన్ని కర్మలను నివృత్తివైపునకుఁ ద్రిప్పుటయే. మెట్లనుదాఁటిపోవుటకు మెట్లే యుపాయమయినటులు భారతవర్షమున కర్మను దాఁటుటకు కర్మయే యుపాయము. మన సమస్త శ్రుతిస్మృతిపురాణములందును ఈ ఉపదేశమే యొసఁగఁబడినది. మనసమాజము ఈభావముమీఁదనే ప్రతిష్ఠింపఁబడినది.

యూరపుఖండము కర్మను కర్మనుండి ముక్తినిపొందించు సోపానముగఁ జేయలేదు. అది కర్మనే లక్ష్యముగాఁ జేసికొనెను. కనుకనే యూరపునందు కర్మసంగ్రామమున కంతములేదు. అచ్చటకర్మ క్రమముగ విస్తృతమును విచిత్రమును అగుచున్నది. ఇందులో సఫలత్వ మొందుట ఎల్లర యుద్దేశ్యము నయియున్నది. యూరపుయొక్క ఇతిహాసము కర్మయొక్క ఇతిహాస మయియున్నది. యూరపు కర్మను గొప్పగా నెంచుచున్నది, గాన కర్మకరుల కది స్వాతంత్ర్యమును గోరుచున్నది. మాయిచ్చవచ్చినటుల మేము నడచెద మను స్వాతంత్ర్యకాంక్షచే నితరుల స్వాతంత్ర్యమునకునష్టము గూర్చుచోటనే శాసననియమము (చట్టము) ఆవశ్యకమగుచున్నది. ఈచట్టము లేనిచో సంఘమున ప్రతి వ్యక్తికిని నుచితమగు స్వాతంత్ర్యముండనే యుండదు. కనుకనే యూరోపీయ సమాజమున ప్రతిమానవుని యిచ్ఛను స్వతంత్రముగఁ జేయుటకొఱకే శాసనములు కల్పింపఁబడినవి.

భారతవర్షముగూడ స్వాతంత్ర్యమును గోరుచున్నది కాని. ఆ స్వాతంత్ర్యము కర్మలనుండి విముక్తినిపొందు స్వాతంత్ర్యము. మనము దేనిని ప్రపంచమని యనుచున్నామో అచ్చట యథార్థమునకు కర్మయే కర్త. మానవుఁడు దానికి వాహకుఁడు. పుట్టినది మొదలు చచ్చువఱకును మనము ఒకవాసన తర్వాత మఱియొక వాసన, ఒక కర్మ తర్వాత మఱియొక కర్మను మోయుచు తిరుగుచున్నాము. ఊపిరి తీసికొనుటకుఁగూడ నవకాశము గల్గుట లేదు. అటుపిమ్మట నీ కర్మభారమును మఱియొకని నెత్తిపైఁ బెట్టి హఠాత్తుగ మృత్యుముఖమునఁ బడుచున్నాము. వాసనావశీభూతుల మై యనంత కర్మల నొనరింపుచు మనము జీవితమును గడపుచున్నాము. అట్టి కర్మల నిరంతరదాస్యమునుండి విముక్తి నొందుటయే భారతవర్షముయొక్క యుద్దేశ మై యున్నది.

ఈలక్ష్యభేదముచేతనే యూరపు వాసనకు వీలగునంతవఱకు స్వాతంత్ర్య మొసఁగెను. ఇంక మన మీవాసనను వీలగునంతవఱకు తగ్గింపఁ గోరుచున్నాము. వాసన యెన్నఁడును శాంతిపక్షమునకు గొంపోవఁజాలదు. అది పరిణామ రహితమగు కర్మచేష్టనే విజృంభింపఁ జేయును. దీనినే మనము వాసనాదౌష్ట్యమని చెప్పుచు ఏవగించుచుందుము. యూరపు ఏమనుచున్నదో చూడుఁడు. వాసన యెట్టి పరిణామమునకును జేర్పఁజాలదు. అది మన ప్రయాసను హెచ్చరించుచుండును. అదియే దానికి గౌరవము. ప్రాప్తిలేకున్నమాని సంధానమే యానందము. ఇంక భారతవర్షముయొక్క జనాంబు లిలకింపుఁడు—దేనిని మీరు ప్రాప్తియనుచున్నారో అందు ఆనందమే లేదు. ఏమన, ఆ ప్రాప్తివిషయమై మన సంధానమున కంతముండదు. ఆప్రాప్తి మనలను మఱియొక ప్రాప్తికడకు ఈడ్చుకొని పోవుచున్నది. మనము ప్రతిప్రాప్తిని పరిణామ మనుకొందుము. అది వట్టిభ్రాంతి. ఏమన, ఆపరిణామము సిద్ధమగుటలేదు. ఏప్రాప్తిచే మనకు శాంతికలుగునో, ఏప్రాప్తిచే మనసాధనల కంత మేర్పడునో, అట్టి ప్రాప్తినుండి మనల నీభ్రాంతి దూరస్థులఁ జేయుచున్నది. మన కెవ్విధమునను ముక్తి నొసఁగుటలేదు. ఏవాసన ఆముక్తికి విరోధియో దానిని మనము బలహీనముగఁ జేసి విడువవలయును. మనము కర్మను ఎప్పుడును విజయిని కానీయఁగూడదు. దానినే మనము జయింపవలయును.

మన గృహస్థధర్మములు, మనసన్న్యాసధర్మములు, మన యాహారవిహార నియమములు, మన సాధారణ భిక్షుకుని మొదలు గొప్పగొప్ప తత్త్వవేత్తల శాస్త్ర చర్చల పర్యంతము సర్వత్ర ఈ భావమే ప్రభుత్వము సేయుచున్నది. కృషీవలుఁడు మొదలు పెద్ద పండితులవఱకు ఈమాటనే చెప్పుట విందుము—మనము వివేకముచే ముక్తిమార్గమును బడయుటకే దుర్లభమగు మానవ శరీరమును దాల్చితిమి. ప్రపంచమందలి యనంతములగు నావర్తముల యాకర్షణముల నుండి తప్పుకొనిననే మన జన్మము సార్థకమగును.

సంస్కృతభాషలో భవశబ్దమునకు ధాత్వర్థము 'అగుట' యని. భవబంధనమును మనము త్రెంపుకొనఁగోరుచున్నాము. యూరపు దానిని ఇంకను బలపఱచుకొనఁగోరుచున్నది. ఇట్టిభయంకరమగు స్వాతంత్ర్యప్రయత్నము మంచిదియా చెడ్డదియాయని నిర్ణయించుట కఠినము. స్వాభావిక విరక్తి గలవారితో ఆసక్తులగువారు కలసియున్నచో వా రనేక కష్టముల నెదుర్కొనవలసి యుందురు. తుదకు మృత్యుముఖమునఁబడుటకూడ అసంభవముగాదు. అయితే జీవనమరణసార్థక్యమే అంతిమపరీక్షగాదు. ఫ్రాంసు భయంకరమగు తనరాష్ట్రవిప్లవమందు విశేషమగు నొక స్వాతంత్ర్యాదర్శమును నిలువఁబెట్టుటకు ప్రయత్నించెను. ఆప్రయత్నములో దాని యంతము సన్నిహితముగనే యుండెను. అట్టి స్థితిలో అది నష్టమగుచో దాని యాత్మగౌరవము నష్టమగునా? మునిఁగిపోవుచున్న మానవుని రక్షించుటకై యొకఁడు తన ప్రాణమిచ్చెను. మఱియొకఁడు ఒడ్డున కూర్చుండి తమాషా చూచుచుండెను. వాని ప్రయత్నము మరణపరిణామాత్మకమని ప్రాణరక్షకుని నిందింపవచ్చునా? నేఁడు ప్రపంచములో అన్నిదేశములందును వాసనా ప్రచండాగ్ని ప్రజ్వరిల్లుచున్నది. కర్మసంగ్రామము ద్విగుణితముగ జరుగుచున్నది. నేఁడు భారతవర్షము జడత్వముచేతను, మూర్ఖత్వముచేతను గాక, ప్రబుద్ధమును సచేతనమును అయి వాసనాబంధమగు మోక్షాదర్శమునకై శాంతివిజయపతాకను చలింపక దృఢముగఁ బట్టుకొని పృథివీవ్యాప్తమును రక్తరంజితము నగు ఈ యశాంతిపై నిలఁబడి వరణించినను లోకులు దానిని నిందించిన నిందింతురుగాక. మృత్యువు మాత్రము దాని నెన్నఁడును అవమానింపఁజాలదు.

ఈ వివాదముతో నిచ్చట పనిలేదు. ఒక్కటేమాట, యూరోపీయేతిహాసముతో మన యితిహాసమునకు కలయిక కుదురఁజాలదు. ఈ మాటను మనము మాటిమాటికి మఱచిపోవుచున్నాము. ఏ ఐక్యసూత్రమున భారతదేశముయొక్క భూతభవిష్యత్తు లిమిడియున్నవో సాంఘికులు దాని ననుసరించుటకై అనుష్ఠానమునకుఁ బూనుకొనవలయును గాని వ్యర్థమగునాక్షేపణలు చేయుటచే నేమియు ప్రయోజనము లేదు. యూరపు ఇతిహాసముయొక్క ఆదర్శమును బుచ్చుకొని భారతేతిహాసమును వ్రాయుట కెన్నఁడును బూనఁగూడదు.

ఈ ఇతిహాసమునకు వలయు పెక్కుసాధనములు బౌద్ధశాస్త్రములయందు నిండియున్న వనుటకు సందియము లేదు. మనవారు పెక్కుసంవత్సరములనుండి బౌద్ధశాస్త్రములవంక కన్నెత్తియైనను చూచుటలేదు. ఇప్పుడు యూరోపీయపండితులు వాని నుద్ధరించుటకుఁ బూనుకొనియున్నారు. మనము వారిని అనుకరించుటకు వేచియున్నాము. ఇదియే మనదేశమునకు ఘోరలజ్జాకర మగువిషయము. మనదేశభక్తి యంతయు ప్రభుత్వమువారిని బిచ్చమడుగుటయందే సరిపోవుచున్నది. దానికి వేరొకగతి లేదు. ఇంతదేశములో ఐదుగురు మనుష్యులైనను బౌద్ధశాస్త్రముల నుద్ధరించుటకు తమ జీవితమును ధారపోయరా? ఈబౌద్ధశాస్త్రజ్ఞానము లేకుండుటచే భారతేతిహాసమంతయు అసంపూర్ణముగ నున్నది. ఇది యెఱింగియైనను దేశములోని నవయువకులు ఈపనికిఁ బూనుకొనరా?

ఇప్పుడు శ్రీయుత చారుచంద్ర వసువుగారు ధమ్మపదమును అనువదించి దేశీయులకృతజ్ఞతకుఁ బాత్రులయిరి. వారు ఇంతటితో విరమింపక బౌద్ధశాస్త్రముల నన్నిటిని అనువదించి సాహిత్యకళంకమును బాపుదురు గాక. మూలమునుండి మక్కికి మక్కిగా అనువదించుట మంచిది. కఠినమగుచోట దానికి వ్యాఖ్యవ్రాసి భావమును స్పష్టపఱుపవచ్చును. అనువాదము సర్వత్ర వ్యాఖ్యారూపమును దాల్చుట అన్యాయము. ఏమన, వ్యాఖ్యలో అనువాదకునికి భ్రాంతి గలుగు టసంభవము. గాన అనువాదము, వ్యాఖ్యయు వేఱువేఱుగానుండుటచే పాఠకులవిమర్శన కవకాశము కలుగును. మూలములో స్పష్టము కానిమాటలను అనువాదములో అట్లే యుంచుట మంచి దని మా యభిప్రాయము. గ్రంథమందలి మొదటిశ్లోకమే దీనికి దృష్టాంతము.

మూలము—"మనోపు న్వంగమాధమ్మా మనోసేట్ఠా మనోమయా" చారుబాబు దీని నిట్లు లనువదించెను—మనస్సే ధర్మమునకు పురోగామి, మనస్సే ధర్మములందు శ్రేష్ఠమైనది. ధర్మము మనస్సునుండియే యుత్పన్న మగుచున్నది.

దీనిని మూలములో నున్నప్రకారము వ్రాయుచో—"ధర్మములు మనఃపూర్వంగమములు, మనఃశ్రేష్ఠములు, మనోమయములు" అని యుండెడిది. పాఠకులు మూలమందలి అస్పష్టతపై అర్థవిచారము చేసెడివారు. "మనస్సే ధర్మములందు శ్రేష్ఠము" అనుటచే వాస్తవికార్థము బోధ యగుటలేదు. ఇట్టిస్థానములందు మూలమునే ఉన్న దున్నట్టుల నుంచుట మంచిది.

"అక్కోచ్ఛిమం అవధిమం అజినిమం అహాసిమే
యేచతం ఉపనహ్యంతి వేరం తేసం నసమ్మతి॥"

అనువాదము—నన్ను తిట్టిరి, నన్ను కొట్టిరి, నన్ను ఓడించిరి, నాద్రవ్యము హరించిరి, అను ఆలోచన ఎవరి హృదయమునఁ బుట్టదో వానికి వైరభావము తొలఁగిపోవు చున్నది.

'అను ఆలోచన ఎవరి హృదయమున బుట్టదో' అను వాక్యము వ్యాఖ్యగాని అనువాదముగాదు. 'ఎవరు ఇందు చిక్కుకొనరో' అని యున్నచో బహుశః మూలము ననుసరించెడిది. అర్థబోధకై విశేషవిషయములను బ్రాకెటులో వ్రాయవచ్చును.

ఉదా—నన్ను తిట్టిరి, నన్ను కొట్టిరి, నన్ను ఓడించిరి, నా (ధనమును) హరించిరి, ఈమాటలను ఎవరు (హృదయమున) పెట్టుకొనరో వారి వైరము శాంతించుచున్నది.

ఈ గ్రంథమున మూలమున కన్వయము, సంస్కృత భాషాంతరము, వంగానువాదము ఉండుటచే పాఠకులకును విద్యార్థులకును విశేషోపయోగముగ నున్నది, ఈ గ్రంథసహాయమున పాలీభాష నేర్చుకొనుట సుగమముగా నుండును.

ఈపాలీధమ్మపదమునే శ్రీహరిహరానందస్వామివారుసంస్కృత వంగానువాదములతోఁ బ్రకటించిరి. అదికూడ ఈ ధర్మ గ్రంథ ప్రచారమున సాయపడును.

సమదర్శిని ఉగాదిసంచిక

ప్రతీక్ష

దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు.

నీలి నీలి దారాల తారా లతాంత
మాలు లల్లును నా ప్రియురాలు రేలు;
వువ్వువ్వుగ విడదీసి మబ్బుల చెరంగు
కొసల ముడివైచి నొడి దాచికొను పవళ్లు!!

ఎన్నడును గాని నారాక కెదురుచూచు
నాసకియ జీవితము సుంత నవయుబోదు;
ప్రతి నిశా చంచలా చల ల్లాస్యములగు
పరువులిడునామె వ్రేళ్ల తొందరలు నాకు.

జ్ఞాన ప్రశంస

మ॥ రా॥ రా॥ శ్రీ నాగపూడి. కుప్పుస్వామయ్యగారు.

లోకమున నెల్లవారును నెల్లకాలములందును సుఖమునే యనుభవింపఁ గోరుదు రనుట యెల్లవారు నెఱింగినవిషయమే. సుఖ మనఁగా మనసునకుఁ గలుగు నిష్టరూప మగు నానందము. దుఃఖ నివృత్తిసహితంబుగ నున్నంగాని సుఖానుభవంబు గలుగదు. దుఃఖ సమ్మిశ్రితం బగుసుఖము సుఖాభాసమే కాని కేవల సుఖము కానేరదు. ఇది యైహికసుఖములకును ఆముష్మికసుఖములకును నన్వయించును. దుఃఖ మప్రియము. సుఖము ప్రియము. కావున దుఃఖమును నివర్తింపఁ గోరుటయు, సుఖమును బొందఁగోరుటయుఁ బ్రాణిమాత్రసహజగుణ మైయున్నది. ఆపద- రోగము- మొదలగునవి, ప్రాణుల కప్రియము లైనకారణంబుచే వాని నెవ్వారును గోరరు. అవి తమంతన వచ్చెనేని వాని నెట్లయినం దొలఁగింపఁ జూచుదురు. ఇట్లున్నను నీవిషయమున మానవులకును దదితర ప్రాణులకును గొంత భేదము కనఁబడుచున్నది. మనుష్యేతరము లగుజీవకోటులకు మనుష్యుల కున్నట్లు వివేకసామగ్రి లేమిచే వానికిఁ గలుగు సుఖదుఃఖములును నల్పములే. పశుపక్ష్యాదుల నెవరైనను దూషించినను భూషించినను నవి ఖేద మోదములం బొందవు. కొన్నిజంతువులు తప్పఁ దక్కినవి తమ సహవాసులతో నెడఁబాటు గలిగినపుడు దుఃఖించునట్లును వానికి సంయోగ వియోగముల భేదము తెలియు ననియుఁ దోఁపదు. తాము చేయు ప్రయత్నము లత్యల్పములు. అవియు విఫలము లయ్యెనేని వానికై జంతువులు చింతింపవు. మనుష్యులకు బుద్ధియు వివేకమును భగవంతుఁ డధికముగా ననుగ్రహించి యుండుటచే వారికి సుఖదుఃఖ పరంపరలు బహుళములుగా నుండును.

మనుజులకుఁ గలుగుదుఃఖము లిన్నియని చెప్పశక్యముకాదు. అవి యనంతములును నానాప్రకారములును నై యుండును. జనన ప్రభృతి మరణపర్యంతము బాల్యకౌమార యౌవనవార్ధకములను, నన్నిదశలందును నేవియోదుఃఖములు మనుజులకు సంభవించుచునే యుండును. పుడమి యేలెడు రాజులకును, మడక దున్నుకొని జీవించు కాఁపువానికిని నేవో సంకటములు గలిగి వారిం బీడించుచుండును. రోగము- దారిద్ర్యము - స్వజనవిరోధము-నింద-హింస మొదలగు దుఃఖములెన్నియో సతతము మనుజులను వేధించుచుండును. ఇవి యిహలోకమునకు సంబంధించిన కష్టములు. ఇవి కాక జనన మరణాది క్లేశరూపమగు సంసార మనియెడు గొప్ప దుఃఖమును గలదు. అది పరలోకమునకు సంబంధించినది. ఈ యిరుదెఱంగులగు దుఃఖములను దొలఁగించి యభీష్టసుఖములను బడయుటకుఁ బ్రధానమగు సాధనము జ్ఞానము. జ్ఞానముచేతనే మనుజులకుసంబులలో దుఃఖనిరసనోపాయంబులును సుఖాపాదనోపాయంబులును స్ఫురించును.

జ్ఞానము నానాప్రకారములు గలది. జ్ఞాన మనఁగా బుద్ధివికాసరూప మగు చిత్తవిస్తారము.. ఏ పని చేయువానికిని దానికిఁ దగినంతవఱకైనను జ్ఞానమును సంపాదింపకున్నచో వాఁడు చేయు పని నెఱవేఱదు. ఏకాలమునం దేవిత్తనము చల్లవలయునో యది తెలియక యకాలమందుఁ జల్లెనేని విత్తనము పాడగును. వెన్నెల రాత్రులలో వెదురు బొంగులను నఱికి తెచ్చినయెడల నవి పుచ్చిపోవును. అవియే యమావాస్యరేలు నఱికి తెచ్చినచో నెంతకాలమైనను దృఢముగా నుండును. తల్లికి బిడ్డలఁ బోషించువిధము లెస్సగాఁ దెలియకున్నను స్త్రీలు ప్రసవించునపుడు గమనింపవలసిన విధులు తెలియకున్నను బ్రమాదములు సంభవించును. రాజులకు రాజ్యతంత్రములు తెలియకున్నచో వారికిని బ్రజలకును మహానర్థములు పొసఁగును. ఇట్లు సకలవ్యాపారములందును వివేకము లేకున్నచోఁ గష్టములు సంభవించును. అట్టి వివేకమునకే జ్ఞాన మని పేరు.

అది సద్గ్రంథపఠనమువలనను, నార్యు లగుసజ్జనులసంగతి వలనను గలుగును. ప్రాచీను లగుమనపెద్దలు తమ వెనుకటివారి హితంబు గోరియే వేద స్మృతి పురాణాదు లగుగ్రంథములను వ్రాసి యున్నారు. వానిని వ్రాయుటకు వారి కితర ప్రయోజనము లెవ్వియు లేవు. అవి యొకకాలమున కని మాత్రమే కాక సర్వకాలములందును సర్వజనానుష్ఠేయము లై హితకరంబు లగునట్లు వ్రాసి యున్నారు. వాని నన్నింటిని బఠించుటకు జీవితకాలమంతయుఁ బ్రయత్నించినను జాలదు. కావున వానిలోఁ బ్రధానము లగువానినైనను నెల్లవారును బఠింపవలయును. విద్యవలన మన కున్నయవివేకమునకు సదసద్వివేకము గలుగును. ధర్మాధర్మము లివి యని తెలియనగు. కష్టములను రానీయక యాపుటకును, నవి వచ్చునపుడు పాపుటకును సదుపాయములు గోచరించును. ఇంతకు మున్ను లేని సౌకర్యములను గలిగించుకొని క్రొత్తసుఖంబుల ననుభవింపను దగు నుపాయములను నెఱుంగఁ గలము. జ్ఞానము హెచ్చగు కొలఁది మన సౌఖ్యమునకే కాక లోకుల సౌఖ్యమునకును సదుపాయంబులు స్ఫురించి వానిం జేసి సకలజనహితంబు సేయఁజాలుదుము. ఏగ్రంథములను బఠింపవలయు ననిన సులభోత్తరంబు చెప్ప శక్యముకాదు. మనుజులు తమ జీవయాత్ర నడపుటకు వలసిన విద్యఁ గఱపుగ్రంథముల నవశ్యము పఠింపవలయు. ఇది గాక ధర్మములను నీతులను లోకసంప్రదాయములను దెలుపు గ్రంథములను బఠించుటయు నావశ్యకము. వీనిలో దేశ వార్తాపత్రికలును జేరుచున్నవి. ఇవి యివి యననేల? జ్ఞానమునకుఁ బరిమితియే లేదు కావున మనుజులు సర్వదా తమకుఁ దీఱిక యున్నపుడెల్లను జ్ఞానదాయకము లగునుత్తమగ్రంథములను బఠించుచు జ్ఞానాభివృద్ధిఁ గావించుచునే యుండవలయు.

ఇక సత్సంగతింగూర్చి చెప్పెద. సాధుజనులతోడి సాంగత్యమువలన మనకుఁ జాల మేలు కలుగును. సాధువు లెవరనగా పాపదూరులు, సర్వభూతహితకాంక్షులు, దయాళువులు, పరమశాంతులు, సత్యశీలురు, కామ క్రోధ వివర్జితులు, గభీరస్వాంతులు, అద్రోహచింతనులు, అహింసావ్రతులు, దంభాహంకారరహితులు, ఈశ్వర భజనతత్పరులు. ఇట్టివారు సాధువులని భగవంతుఁ డగు శ్రీ కృష్ణుఁ డుద్ధవున కుపదేశించెను. వారే సత్పురుషులు. వారితోడి సాంగత్యము కలుషాపహారమును సర్వశ్రేయస్కరమును నగుట,

"సదా సంతోభిగంతవ్యాః యద్య ప్యుపదిశంతి న।
యాహిస్వైరకథా తేషా ముపదేశాభవంతి తాః॥"

అను నార్యవచనముచొప్పున వారు మన కేమియు నుపదేశింపకున్నను వారు చెప్పెడుసామాన్యకథలును మనుజుల కుపదేశములే యగును.

గంగాస్నానము చేసినచోఁ బాపములు నశించును. చంద్రకిరణములు సోఁకినచో శరీరతాపము శమించును. కల్పవృక్షము దైన్యమును (దారిద్ర్యమును) పోఁగొట్టును. సజ్జనదర్శనము పాపమును దాపమును దైన్యమును బోఁగొట్టును.

"గంగా పాపం శశీతాపం దైన్యం కల్పతరుస్తథా।
పాపం తాపంచ దైన్యంచ హంతి సజ్జనదర్శనమ్॥"

అని యార్యులు చెప్పియున్నారు.

జ్ఞానము, సత్సంగము- ఈ రెండును జనులకు రెండునేత్రములు. నేత్రములు లేనియంధుఁడు సంచరింపనేరనివిధమున నీరెండు నేత్రములు లేనిజనులు మంచిమార్గములందు సంచరింపనేరరు. ఈ యర్థమునే

"సత్సంగశ్చ వివేకశ్చ నిర్మలం నయనద్వయం।
యస్య నాస్తి నరస్సోంధః కథం నస్యాదమార్గగః॥"

అని పెద్దలు చెప్పియున్నారు.

కావున జ్ఞానసంపాదనమునకై సద్గ్రంథపఠనంబును సత్సాంగత్యమును మనుజుల కవశ్యకర్తవ్యములు. వీనిచేఁ గలుషంబులు నశించు. కామక్రోధాదులు క్రమంబుగఁ బోలియు. సదాచారంబు పట్టువడును. అనర్థచింతలు మాను. ధర్మచింత లొదవు. భేదదృష్టివలనఁ గలుగునసూయాద్వేషాదులు నిర్మూలంబులై చెడు. సర్వభూతంబులందును సోదరీ సోదరభావం బొదవి సమదర్శిత్వబుద్ధి కలుగు. ఎవరినైనను నిందింపను నేప్రాణికైన నపకారముచేయను దలంపుగలుగదు. అన్ని జీవకోటులకును నుపకారము చేయుతలంపు గలుగును.

ఇవి యీశ్వరానుగ్రహంబువలన లభించు. ఈశ్వరానుగ్రహము మనము పూర్వజన్మములందుఁ జేసిన సుకృతవిశేషంబువలనఁ గలుగు. దానిచే భగవద్భక్తి యొదవు. భక్తియే యీకాలంబున నుత్తమగతిం బడయుటకు ముఖ్యసాధనము. దానింగూర్చి విస్తరించి చెప్పఁ బూనిన నీయుపన్యాసము కడుం బెద్దదిగా బెరుఁగు ననుభయంబున నింతటితో విరమించెద.

సంధ్యావేగము

శ్రీరంగం నారాయణబాబు గారు, కవితాసమితి.

గీ॥ ఆంధ్రవని పాడు నంబరంబంటి సంధ్య
సాంప్రదాయసూత్రమ్ముల జాఱవిడిచి
తెనుఁగు మీఱిన యాంధ్రపుత్రికలు భక్తి
పూయు డో లాత్ము యరుణిమ పోకమున్నె.

గీ॥ వెన్నెలల్ తిని విహరించు వెలది గాంచి
చీకటులఁ ద్రావి జీవించు చెలియఁజూచి
సంధిసేయగ మింటను సంధ్య మెఱసె
రాయబారగీతాలాపరాజి మ్రోయ.

గీ॥ కలుషదుఃఖతమంబుల కారునిశనొ
విరియు ప్రేమల వెన్నెల వెండి రేయొ
ఏది నా కిత్తువో మీర తెలుకరాదు
సంధ్య! ప్రియురాలి యధరంపు చక్కదనమ!

....

....

గీ॥ సంధ్య చివురాకుదోనెలో చల్లనైన
తుహినబిందువు నా చుక్క తోఁచె నంత
విరహ దావాగ్నికీలల వేడి వెతల
వలపు లాలికించు తీయని తలపుభాతి.

గీ॥ పాంచభౌతిక దేహంబు పతిత మాట
హుతవహుని పూతజిహ్వాకాహుతిగఁ జేసి
పరమపద శాంతి పర్వాల పరిమళించి
వెలుఁగుమానినీ శీలంపు వెన్నపూస.

గీ॥ పరిమళించెడు భావాల పదనుకత్తి
దృశ్యకావ్యోర్మికా గీత సస్యఫలము
పులకరింపుల తొలికారు పూలమొగ్గ
అధరరుచిలోన మధురంపు సుధలచుక్క.

....

....

గీ॥ ఊడి రేకులు గా పడివాడె సంధ్య
విశ్వమంత సుషుప్తికై వేచియుండె
అప్పుడప్పుడు జృంభికలట్లు తోఁచె
మారుతమ్ములు యీ మునిమాపువేళ.

గీ॥ సాంధ్యరాగసుధాసూత్ర సంచయములు
కాలపురుషుండు త్రెంచెను గడియలోన
చీదరించెను దుఃఖమై చీకువాలు
ఉసులు స్మృతికణములై లే తొడిమ దొడిగె.

గీ॥ ప్రకృతి యవ్యాజముగ నిచ్చె ప్రణయరక్తి
పచ్చియాఱని తాంబూల పాటలంబు
కాలపురుషుండు చీకట్ల గలుపకుండ
త్రాగలే డని చెప్పవే మూగపికము.

....

నవ్యతేజస్సు దిక్కుల నారుగట్ట
లేతజాబిల్లి వెన్నెల పూతబూసె
భువన మంతయు నానందభవన మయ్యె
ఎందులకొ నేడ్చు నీ వెఱ్ఱిడెంద మకట!
సమసిపోయిన సంజకై జాలిగాను.

గీ॥ కవితకోరంపు భావనాకల్పలతల
నవ్యరాగంపు వంశీనినాదములను
చాటుమరించిన సంధ్యల పూలవాన
కారురాతిరి కెర యంచు నేరి కెఱుక.

....

సాంధ్యరాగాంబురుఝరులను స్నాన మాడి
చలువచేసిన వెన్నెలవలువఁ దాల్చి
మధు రసాలకిసాలల మధ్య నిలిచి
పాడె ఋక్కులు కోయిలబ్రహ్మచారి.

ఆదర్శ వార్తాపత్రిక

నిజాము రాష్ట్రమునందలి ఆంధ్రులు.

శతావధానులు శ్రీ శేషాద్రి రమణకవులు.

విశాలమగు నాంధ్రదేశమునందలి నలువదియొక్క కోటి మూఁడువందల నలువదియొక్క చదరపుమైళ్ల విశాలప్రదేశము నిజాముదొరతనమువారి పాలనమునం దున్నది. ఆంధ్రజాతీయతను, ఆంధ్రవికాసమును, ఆటపట్టగు నీపుణ్యభూమిని శోధించి చరిత్రాంశములను సేకరించువఱ కాంధ్రచరిత్రము సమగ్రము గాదు. అచట కవులజీవితములను సేకరించి చర్చించువఱ కాంధ్రకవిచరిత్రము సమగ్రముగాదు. రాజకీయసంబంధ మగుతెఱ యొకటి యడ్డుపడుటచే ఆంధ్రదేశము రెండుచీలికలైనది. వాఙ్మయ సంబంధమున నీతెఱను జించివేసి ఆంధ్రైక్యమునకు మంచి యవకాశము చిక్కెను. నిజామురాష్ట్రములోని పదిరాజమండలములలో 1 వరంగల్లు, 2 కరీంనగరు, 3 ఆదిలాబాదు, 4 అత్రాఫుబల్దా, 5 మెదకు 6 నిజామాబాదు, 7 మహబూబునగరు, 8 నల్లగొండమండలములు పూర్తిగా నాంధ్రమండలములు. గుల్బర్గాజిల్లా చాలభాగ మాంధ్రదేశమే. ఇంక కర్నాట మహారాష్ట్రప్రాంతములలోఁ గొన్ని యాంధ్రగ్రామములు కలవు. మొత్తముగ నీరాష్ట్రమున ఆఱువదినాలుగులక్షలకు పైన నాంధ్రులు గలరు, వీరలందఱు నించుమించుగా నీప్రాంతమునం దాదిమవాసు లని చెప్పవచ్చును. మహమ్మదీయ నామాంకితము లగు గ్రామనామములన్నియు నిన్నమొన్నటివఱకు దేశీయ నామములతో నుండెడివి. వానిని ప్రభువులు, అధికారులు, జమీందారులు స్వనామాంకితములుగ మార్చి చరిత్రగౌరవమును బలవంతముగఁ దొలంగించిరని విజ్ఞులు తలంతురుగాక. వందలకొలఁది సంవత్సరములనుండి యవనులు పాలించుచుంటచే నిచటి యాంధ్రులకు దేశభాషలలోఁ గొంతమార్పు గలిగెను. ఉన్నతపాఠశాలలందు ఆంధ్రమునకుఁ బ్రాముఖ్యము లేకపోవుటవలనను, ప్రాథమిక పాఠశాల లాంధ్రులకుఁ జాలినన్ని లేకపోవుటవలనను జనసామాన్యమున కిచట ఆంధ్రభాషాప్రవేశము తగ్గినదని తోఁచును. మహమ్మదీయులు పెట్టిన గ్రామనామములు రాజకీయ వ్యవహారములలో నెట్లు వాడఁబడుచుండెనో అటులే పూర్వనామములు ప్రజావ్యవహారములలో వాడుచున్నచోఁ జరిత్రమునకుఁ గొంత యనుకూలపరిస్థితి యేర్పడును. జాతీయత యేనాటికేని బహిరంగ మగును.

నిజామురాష్ట్రమునందు దాదాపు సగము భాగ మాంధ్రదేశము. ఇచటి యాంధ్రులు వసించుపుణ్యభూమి, యాంధ్రచరిత్ర రహస్యములకు నెలవు. మహాకవు లిందు పలువురుదయించిరి. త్యాగమూర్తు లగు రాజాధిరాజు లీప్రదేశమునఁ సామ్రాజ్యములు నెలకొల్పి యాంధ్రవ్యక్తిత్వము నెలకొల్పిరి. ఆంధ్రశిల్పు లిందు దృఢతరము లగుదుర్గములు, చిత్రతరములగు దేవళములు కట్టి యాంధ్రకౌశలమును వెల్లడించిరి. ఈ విశాలచారిత్రకప్రదేశ మిపుడు నూతనోత్సాహముతోఁ దనజాతీయతను నిలువఁబెట్టుకొన ముందంజ వేయుచున్నది.

చరిత్రస్థలములు.

చరిత్రదృష్టితో శోధించితిమేని నిజామురాష్ట్రమున సుప్రసిద్ధము లగు ప్రాచీననగరము లెన్నియో గోచరించును. ఇపుడు నాందేడు అనఁబడునగరము పూర్వము నందగిరియని వ్యవహరింపఁబడుచుఁ బశ్చిమచాళుక్యుల పరిపాలనమున మహాభోగముల ననుభవించెను. ఆలేరుచెంతనున్న కొలనుపాకసుప్రసిద్ధమగు జైనక్షేత్రము. అచ్చటి జైనవిగ్రహము అమూల్యమును ప్రాచీనతరము నైయున్నది. విజాపురమండలములోని బాదామి పశ్చిమచాళుక్యులలోఁ బ్రథముఁ డగు సత్యాశ్రయ పులకేశివల్లభునికాలమున మహత్తరముగ నుండెను. రాష్ట్రకూటుల రాజధాని యగుకట్టలూరును, అనంతరరాజధాని యగు మాల్యఖేటము ఉస్మానాబాదు ప్రాంతములలో నున్నవి. మాల్యఖేటము ప్రపంచములో నాలుగవ సార్వభౌముఁ డని ప్రశంసగొన్న గోవిందరాజు రాజధాని, అశోకుని రాజప్రతినిధి వసించిన సువర్ణగిరియు అమూల్యమగు అశోకుని శిలాశాసనము లభించిన మాస్కి రాయచూరుప్రాంతమున నున్నవి. విక్రమాంకదేవచరిత్రమున బిల్హణకవిచే నభివర్ణితుఁడైన ఆఱవ విక్రమాదిత్యునికి రాజధానియగు కల్యాణపురము గుల్బర్గామండలములోనిది. ఇంతియగాక గంగాపురము, వేలకొండపల్లి, పానుగల్లు, ధర్మపురి నందగిరి, అమనగల్లు, ఏలేశ్వరము, ఓరుగల్లు మున్నగు చరిత్రప్రసిద్ధములగు గ్రామము లీరాష్ట్రమునఁగలవు. ఈచరిత్రస్థలములలో నున్న వారికి జరిత్రాభిమానము లేకుంటచేతను రాష్ట్రీయులకు దూరస్థులగుటచే బ్రిటిషు ఆంధ్రులకిట బరిచయము లేకున్నది. ఇంతియగాక భద్రాచలారణ్యమునందును, ములుగుప్రాంతమునందలియరణ్యమునందును, గోదావరి పరిసరభాగములందును మహానగరచిహ్నములు, శాసనములు, దేవాలయములు లెక్కకుమించినన్ని గోచరించుచున్నవి. అరణ్యములలోనున్న యీ యగమ్యభాగముల వృత్తాంతములు తెలిసికొనువారె అరుదుగ నున్నారు.

శాసనములు, చరిత్రాంశములు.

రాష్ట్రకూటులు, పశ్చిమచాళుక్యులు, చోళులు. కాకతీయులు మున్నగు ఆంధ్రరాజన్యులచరిత్రములం దింక నెన్నియోనవచరిత్రాంశములు తెలియవలసియున్నవి. రాష్ట్రీయుల ఉపేక్షాదృష్టిచే నిజాంరాష్ట్రమునఁ జరిత్రోపయుక్తము లగుశాసనములు దురవస్థలో నున్నవి. ఎడతెగని దండయాత్రలలో నిజామురాష్ట్రాంధ్రులు సర్వస్వము గోలుపోయిరి. ఛిన్నాభిన్నము గాని యాలయమే లేదు. రూపుమాయని విగ్రహమే లేదు. ఎటనైనఁ జూడుఁడు. శాసనములు విఱిగి ముక్కలు ముక్కలై పైభాగ మొకతావునను, క్రిందిభాగము వేఱొకతావునను లభించుచున్నవి. హనుమకొండలోని యొకశాసనమునఁ గాకతీయులు తొలుత జైను లని తెలియును. మఱియొకశాసనమువలనఁ బ్రసిద్ధరాజులగు గుండరాజు, జగద్దేవుఁడు, మేడరాజు, గోవిందరాజు, మైలిగిదేవుఁడు మున్నగువారల నామములు గోచరించుచున్నవి. కొలవి, గూడూరుగ్రామములందలిశాసనములు నన్నయభట్టారకునకుఁ బూర్వమునున్న ఆంధ్రవాఙ్మయమును జవిచూపుచున్నవి. రంగశాయి గుట్టచెంత నున్నగుహలోని శాసనములు సిద్ధేశ్వరాలయ గుహాశాసనములు ఆంధ్ర సామ్రాజ్య వైభవమున సహస్రముఖములఁ గొనియాడుచున్నవి. కొలనుపాక, అలంపూరు, అల్లాదుర్గము, అమనగల్లు, గంగాపురములలోనిశాసనములు పశ్చిమచాళుక్యుల రాజ్యవిస్తీర్ణమునకుఁ బరిపాలన కౌశల్యమునకుఁ దార్కాణముగ నున్నవి. అయ్యనకోలు శాసనమువలన అనపోతనాయకుఁ డను వెలమవీరుఁడు సోమకుల పరశురామ బిరు దొందినట్లు తెలియును. ఉమామహేశ్వరశాసనమువలన ద్విపద రచనాధౌరేయుఁ డగు గౌరన వంశముకాలము, విష్ణుపురాణరచయితయగు నాగనాథునికాలము తెలియుచున్నది. వేములశాసనమున ప్రతాపరుద్రునిమంత్రి పురవరిమహాదేవనాయకు లని కలదు. సామంతకూరుని శాసనము, పానుగల్లుశాసనము, ఇనుగుర్తిశాసనము, కొలనుపాకశాసనము, రుద్రమదేవి గణపతిదేవునిపుత్రి యనితెలుపుచున్నవి. ఇటులె చరిత్రవిషయమున నమూల్యము లగుశాసనరాజములు నిజామురాష్ట్రమునందలి ఆంధ్రభాగములలో విరివిగ లభించుచున్నవి. కాలశాసనములు విలువ తెలియక అరుగులకు బావులకు చెఱువుతూములకు ఆలయప్రాకారములకు బిగించి, వాని ప్రయోజనము రూపుమాపిరి. దొరతనమువారు 1914 లో శాసనపరిశోధనశాఖను నెలకొల్పిరి గాని ఆంధ్రచరిత్రమున కుపయోగించు శాసనములను ఏదింటినో నాలుగింటినో ప్రచురించియున్నారు. ఎన్నివేల శాసనములో ప్రచురణము కావలసి యున్నవి.

శిల్పములు - దేవాలయములు.

అజంటాలోని శిల్పములు లోకోత్తరములు. ఇచటి చిత్రములు జీర్ణమైపోయినచో శిల్పకళకుఁ గొఱత కలుగునని త్రివర్ణచిత్రములతో లక్షలకొలఁది రూప్యములు వెచ్చించి నిజాము దొరతనమువారు వ్రాయింప నెంచుట శుభసూచకము. అజంతా బౌద్ధయుగమునాఁటి శిల్పప్రశస్తికి దార్కాణము. సమీపమున నున్న ఎల్లోరా గుహలు అద్భుతమువారి విజ్ఞానమునకు దృష్టాంతముగనున్నవి. ఈరెంటినిగూర్చి దేశీయులకుఁ బ్రత్యేకించి పరిచయము గలిగింపవలసినపనిలేదు. ఇవి ఔరంగబాదు మండలములో నున్నవి. మహమ్మదీయదండయాత్రలలో చిత్రతరము లగుశిల్పములు గల ఆలయరాజములు చాలవఱకు రూపుమాసినవి. విగ్రహములు నశించినవి. పూజా పురస్కారములు శూన్యమైనవి. ఎంద ఱెన్నివిధముల భగ్నమొనరించినను ప్రాచీనశిల్పకళమాత్ర మప్రతిమానముగ గోచరించు చున్నది. నిజామురాష్ట్రమున జైనులు, బౌద్ధులు కట్టినయాలయములు నేఁటికిఁ గొన్ని గోచరించుచున్నవి. కొలనుపాక వీరనారాయణాలయము, అల్లాదుర్గములోని వీరభద్రాలయము, నగనూరులోని శివాలయము, వేములవాడలోని రాజేశ్వరాలయము తొలుత జైనాలయములె. పంటచెరువులోని మూఁడువందల జైనాలయములను శైవులు శివాలయములుగ మార్చిరి. హనుమకొండలోని పద్మాక్షి జైనదేవత. ఇపు డామె కాళియపరావతార మైనది. ఇవియన్నియు మతకలహములలో నొందిన రూపాంతరములు. చాళుక్యులు, కాకతీయులు ఎనిమిదవ శతాబ్దముమొదలు పదునాలుగవ శతాబ్దమువఱకు శిల్పకళను బెంపొందించిరి. చాళుక్యశిల్పమునఁ గొంత జీవకళ యతిశయముగ నుండును. కాకతీయశిల్పము ఆకారవైచిత్ర శిల్పవిన్యాసముల పై మెఱుంగులతో నుండును. చాళుక్యశిల్పమునకుఁ జెందినవి గంగాపురము, కోడూరు, పానుగల్లు, అలంపూరు, కల్యాణనగరములలోని దేవళములు. కాకతీయ శిల్పమునకుఁ జెందినవి. హనుమకొండ, పిల్లలమఱ్ఱి, నాగులపాడు, జలాలుపురము, పాలెంపట్టు, గణపురము మున్నగుతావులలోని దేవళములు. ఈ యాలయములందలి స్త్రీప్రతిమల శృంగారహావభావములు, పురాణకథాశిల్పములు, లతాకల్పనములు, త్రిభంగినృత్యము ప్రత్యేకప్రశంసాపాత్రములు. పాలెంపట్టు దేవాలయములోని విగ్రహములు శృంగారరసమునకుఁ బరమావధి యనఁదగినవి. ఓరుగల్లులో శంభునిగుడి దండయాత్రలలో రూపుమాపఁబడెను. ఇపుడున్న యాలయము మధ్యకాలమునఁ గట్టినది. మనోహర మగు నీ యాలయ శిల్పకళలములు దుర్గపు గోడలందును, అసంపూర్ణభవనములందును, ప్రాకారములందును మధ్యకాలమున జేర్చి కట్టిరి. ఇవియుఁ గాకతీయశిల్పమునకు లక్ష్యములే. ఓరుగల్లులోని శిలాద్వారములు, శోభనాలబావి, అక్కచెల్లెండ్రబావి, కాకతమ్మబావి, మైలారుదేవుని అయ్యకోలు దేవాలయము, ప్రత్యేకప్రశంసాపాత్రములు. ఈ యాలయరాజము లన్నియు మహమ్మదీయుల గునపుదెబ్బలకోర్చి ఛిన్నభిన్నములైన జీర్ణచిహ్నము లనుసంగతి సోదరాంధ్రులు మఱువ వలదని మాప్రార్థనము.

దుర్గములు - తటాకములు.

ఆంధ్రవీరుల ప్రత్యేకవ్యక్తిత్వము దెలుపుదుర్గములను బ్రశంసించుట ప్రకృతము గాకపోదు. విశాల మగునాంధ్రసామ్రాజ్యమునకు నెలవైన ఓరుగల్లుకోట దర్శనీయము. ఆ యగడ్తలు, ఱాతికోట, మట్టికోట. బురుజులు, పూర్వప్రాభవము నేటికిని జాటుచున్నవి. కాకతీయుల కాలమునను, దరువాతికాలమునను బేరుగొన్న రాచకొండ, ఆరామగిరి, భువనగిరి, కంభముమెట్టు, ఉర్లుగొండ, ఊరుగొండ, దేవరకొండ, కనకగిరి, దుర్గములు నేఁటికి దర్శనీయములుగ నున్నవి. ఇవిగాక అరణ్యములలో నెన్నియోదుర్గములు శూన్యమృగావృతములై దగ్గమములుగా నున్నవి. మహమ్మదీయులకాలములోఁ గట్టఁబడిన నిర్మలదుర్గము, వేల్పుకోఁటదుర్గము, గోలకొండదుర్గము ఆధునికములు గాన, నింకను దృఢతరములుగనున్నను కల్పనాలాఘవమున ఆంధ్రవ్యక్తిత్వము దెలుపుదుర్గములముందు దీసిపోవుచున్నవి. కాకతీయరాజులకాలములో నెలకొల్పఁబడిన తటాకములు నేటివఱకు నెట్టి మరమ్మతులో గూడఁ బనిలేకుండ అగాధజలపూరితములై రాష్ట్రీయులకు శాల్యోదనము ప్రభుత్వమునకు లెక్కలేనంత బొక్కసము సమకూర్చుచున్నవి. రామప్పచెఱువు, పాలచెఱువు, లక్నారముచెఱువు, గణపురము చెఱువు, కమలాపురము చెఱువు, పర్వసాగరము చెఱువు ప్రత్యేక ప్రశంసాపాత్రములు. ఓరుగల్లు కోటచుట్టు నున్న అగడ్తయే కొన్నితావులఁ దటాకమువలెఁ బైరుపచ్చల కుపయోగముగ నున్నది. ఎన్నియో తటాకములు గండ్లుపడి సేద్యము చేయఁబడుచున్నవి.

ఆధునికయుగము - పరిశ్రమలు.

ఇతరస్థలములనుండి దిగుమతి యగువస్తువులకు సుంకము విధించు నాచార మిండుటవలనను, విదేశవస్తువులు ప్రయాణసౌకర్యములు లేని మారుమూలలకుఁ బోవ వీలు లేకపోవుటవలనను ఈరాష్ట్రమునఁ జేతిపనులకు భంగము కలుగలేదు. సీమనూలువలె సన్నగ మృదువుగా దారమువడుకు మలకాండ్లు, చక్కఁగ నేయఁగల పనివాండ్రు పలువురు గలరు. లోహములతోఁ జిత్రములగుపోఁతపనులు చేయువారలు, కొమ్ములతోఁ జిత్రము లగు పెట్టెలు, కలములు, కత్తులుచేయువారలు నేఁటికిఁ గలరు. పట్టువస్త్రములు చిత్రములగు అంచుబట్టలు, కత్తులు, కాళీలములు, దుప్పటులు, మున్నగున వీరాష్ట్రమున విరివిగఁ దయారగుచున్నవి. తాళములు, పెట్టెలు, వాహనములు, గాజులు చేయుట, రాళ్లనుండి లోహములను దీయుట, ఔషధపరిశ్రమ నేటికీ రాష్ట్రమున సజీవముగ నున్నది. రాష్ట్రీయు లీవృత్తుల నభిమానించుచుంట యొక విశేషము.

నవయుగారంభము. నూతనవికాసము

నిజామురాష్ట్రాంధ్రు లిపు డభ్యుదయ కాంక్షులై ముందంజవేయుచున్నారు. యువకులలో మృదుమధురముగఁ గవితరచింపఁగలవారలు, సరసముగ, జమత్కారముగఁ, గాలోచితముగఁ గథాకల్పనము గావించువారలు ముందంజ వైచి సరస్వతీసేవనుఁ బూనుకొనుటయే శుభోదయ సూచనము. ఏకారణమువలననైననేమి, రాష్ట్రమునఁ బుట్టి నంపాదించిన నీలగిరి, తెనుఁగుపత్రిక యను వారపత్రిక లిపు డంతరించినవి. ఇవి రెండు రాష్ట్రమునఁ బ్రబోధము కలిగించిన వనుట సత్యము. ఇపుడు గోలకొండ యనుద్వైవారపత్రిక రాష్ట్రమునను విజ్ఞానము ప్రసాదించుచు, విజ్ఞానవ్యాప్తి కుపయోగించు చున్నది. సుజాత యను సచిత్రమాసపత్రిక రెండుమూఁడు సంవత్సరములనుండి సర్వాంగసుందరముగఁ బ్రచురింపఁబడుచున్నది. కృష్ణదేవరాయ గ్రంథాలయపక్షమున రెండుసంవత్సరముల క్రింద హైదరాబాదులో జరుపఁబడిన రజతోత్సవసందర్భమునఁ బ్రచురింపఁబడిన సంచికలు రెండును, ఆంధ్రగ్రంథాలయోద్యమజీవిత మీరాష్ట్రము నెట్లభ్యుదయము నొందినది తెలుపుచున్నవి. సారస్వత పరిషత్తు లనుపేర యువకులు వృద్ధులు బాలురుకూడ ఆవేశాభిమానములతో నీయుత్సవసందర్భమునను సంచికాప్రకటనమునను జూపిన ప్రత్యేకాభిమానము ప్రశంసాపాత్రము. ఆంధ్రవ్యక్తిత్వమును నిలువఁబెట్టుటకుఁ బ్రయత్నించు ఆంధ్రకేంద్రసంఘము ను, దాని కార్యదర్శియు నిరాడంబర కార్యదీక్షాతత్పరుఁడును నగు శ్రీమాడపాటి హనుమంతరావు పంతులుగారిని మన మీసందర్భమునఁ బ్రశంసింపవలసి యున్నది. ఆంధ్రకేంద్రసంఘము జాతీయతను నిలువఁబెట్టుటయందును, గుణసంఘములను దనపాలనములోనికిఁ దెచ్చుటయందు, ఆంధ్రుల ప్రత్యేకవ్యక్తిత్వమును గార్యశూరత్వమును బ్రకటించుటయందును, శక్తికొలఁది పాటుపడుచున్నది. పరిశోధనశాఖను గ్రంథాలయశాఖను బోషించుచు కేంద్రసంఘము మహారాష్ట్రకర్ణాట మహమ్మదీయ వ్యక్తిత్వముల నతిశయించి ఆంధ్రవ్యక్తిత్వము పేరొందుటకై గావించుప్రయత్నము లేనాఁటికేని ఫలింపకపోవు. సంఘసంస్కారణోద్యమము, పంచమసంఘోద్ధరణము, జీవహింసానిరోధము, స్త్రీవిద్య మున్నగు నూతనోద్యమములలో నిజామురాష్ట్రమందలి బ్రాహ్మణేతరులు ముందంజ వేయు చున్నవి. కాని, విరంతూరివారి యితరసంస్కారములు పల్లెలలోఁగూడ యువకుల నాచరణమునఁ బెట్టుటచే సాంఘికవిప్లవములు, బహిష్కారములు, అన్యోన్యాభియోగములు చెలరేఁగి కలహములకుఁ గారణమగుట సంతాపకరము.

భాషాసేవ - పరిశోధనము

ఉస్మానియా యూనివర్సిటీవారు ఆంధ్రభాషనుగూడఁ జే నొసంగిరి. కాని, ఆంధ్రవిద్యార్థులసంఖ్య చాల స్వల్పముగ నున్నది. రాజకీయములలో నాంధ్రమునకుఁ దావు లేకుండుటచే నీపరిస్థితి యేర్పడిన దని కొందఱందురు. మహోన్నతములగునాంధ్రులు తొలుత విశ్వవిద్యాలయ విద్యార్థులలో నాంధ్రమును సహాయభాషగాఁ గైకొను విద్యార్థులసంఖ్య పెంపొందించుట చాల అవసరము. మహారాష్ట్ర లనుయువకులను, కన్నడులను, ఈసందర్భమున ఆదర్శముగాఁ గైకొనుట యుక్తము. ఆంధ్రులలోఁ బలువురు ఆంగ్లవ్యాసములపైఁ యభిమానముఁ జూపుచున్నారు గాని మాతృభాషా గ్రంథపఠనములయం దింక నభిమానము పొడముటలేదు. ఇపుడిపుడు మే మాంధ్రులము, మాది ఆంధ్రభాష, మాకును బ్రత్యేకవ్యక్తిత్వము ప్రత్యేకవాఙ్మయము గల దనునభిమాన ముదయించినది. నిశ్చయముగా నుపన్యాసవేదికలపై నధికారులు ఆంధ్రభాష మృతభాషయని సాహసించి పలుకుటయు, దేశభాషలను తుంగలోఁద్రొక్కి ఉర్దూను మాతృభాషగ వ్యవహారభాషగ, నీరాష్ట్రమునఁ జేయవలయునని ఉర్దూపత్రికలు సాహసించుటయు నీమధ్య జరిగినది. ఈ యవనసోదరులు తెనుగుసంగ్రహపఠనోపాఖ్యానము, యమూర్తి చరిత్రము మున్నగు ఆంధ్రకావ్యముల సంకేతము గాఁగొన్న యవనులసంతతివారమే యను సంగతి మఱచిపోవుట సంతాపకరము, నిజామురాష్ట్రమున స్థానికసంఘములు పురపాలకసంఘములు కొలదినమువారి యధీనములం దున్నవి. అందుచే దేశభాషల బోధించు ప్రాథమిక పాఠశాలలు ప్రజాపక్షమున చాలినన్ని లేవు. ప్రత్యేకపాఠశాలలు (Privato Schools) ఉండఁగూడదని దొరతనమునా జ్ఞాపించిరి. ఆంధ్రవ్యక్తిత్వమున కిది యెంత భంగకరమో పాఠకు లూహింపఁగలరు! నిజాము దొరతనమువారు కీమధ్య (1914 లో) పరిశోధనశాఖను నెలకొల్పిరి. ఈసంఘము నా రింతవఱకుఁ దెలుఁగుశాసనములను నాలుగింటినో యైదింటినో ప్రచురించిరి. వందలకొలఁదిగఁ బ్రతిగ్రామమునఁ బడియున్న దిక్కుమాలిన తెలుఁగు శాసనముల పై వీరి యనుగ్రహదృష్టి యంతగాఁ బ్రసరింపకుంట సంతాపకరము. ఈ లోపమును దీర్చుటకై కేంద్రసంఘమువారి యధీనమున నున్న ఆంధ్రపరిశోధకసంఘమువారు ప్రాచీనగ్రంథసంపాదనము శాసనసంపాదనము ధారాళముగఁ జేయుచున్నారు. దొరతనమువారు దీశాఖను రొంతిగ్రాంటు నొసంగి యభిమానించినచో ఆర్థికలోపము తొలంగి యింకను గొంత కృషి జరుగ నవకాశము లభించును. పరిశోధకశాఖయెడ శ్రీ మునగాలరాజావారు ప్రత్యేకాభిమానము జూపుచున్నారు. ఈ శాఖయెడ ఆదిరాజు వీరభద్రరావుగారు, నిరుగూరి హనుమంతరావుగారు,

రాజాబహద్దరు పిళ్లెగారు ప్రత్యేకాభిమానము చూపుచున్నారు. ప్రతి సంవత్సరము వేసవిలో మేము ఈసంఘపక్షమున శాసనపరిశోధనయును గ్రంథ సంపాదనమును జరుపుచున్నారము. ఇప్పటికి దాదాపుగ 225 శాసనములు, 200 తాళపత్రగ్రంథములు సమకూర్పఁబడినవి. పరిశోధక శాఖకుఁ బ్రత్యేక కార్యస్థానము, ప్రచురణపత్రిక, అవసరమని తోఁచుచున్నది. ఆర్థికలోపముచే నింత వఱకీయత్నమే లేకున్నది. అన్నితావులందువలె నిజామురాష్ట్రమున నిరుద్యోగ సమస్య తలసూపనున్నది. యువకులు త్యాగముచేయుటకు సిద్ధముగా నున్నారు. సూర్యాపేటలో జరిగినయువక సభ ఆంధ్రుల భవిష్యజ్జీవిత విధానమును సూచించుట యొక విశేషాంశము. యువకులదృష్టి ప్రతిభ వాఙ్మయమునందును, స్వదేశసేవ యందును, గ్రంథరచనమునందును, పరిశోధనమునందును, బ్రసరించినచో రాష్ట్రాభ్యుదయమున కెంతయో విలంబము కాదు.

రాజకీయపరిస్థితులు.

దొరతనమువారు రొకప్రక్క గ్రంథాలయములకు విరాళముల నొసంగుచున్నారు. పోలీసువారు రొకప్రక్కనుండి గ్రంథనిలయములు బలవంతముగా మూయించుచున్నారు. ఈ యతివృష్టికిగాని, యీయనావృష్టికిఁగాని కారణములు తెలియకున్నవి. ఆంధ్రసంఘమువారలు గావించు వార్షికసభలలో భజనసంఘము, గ్రంథాలయోద్యమము,సంఘసంస్కరణము,కేంద్రసంఘ కార్యప్రణాళిక మున్నగునవియె చర్చింపఁబడును. రాజకీయముల కిందు తావులేదు. కాని ప్రభుత్వమువారి యలజడి మెండు. సభల కనుజ్ఞయే యొసంగరు. సభలుజరుపవచ్చును. వాని నాటంకపఱుపరాదను న్యాయస్థానపు తీర్మానమునకు ఆచరణమునకు సంబంధము లేకున్నది. నిజాము దొరతనమువారి యభిమానమునకుఁ బాత్రులగు జ్ఞానవయోవృద్ధులు పూర్వాను నీయాంధ్రోద్యమము సెడ్డదిగా బ్రభుత్వమువా రభిమానము జూపుట, అనుమానము విడుచుట కర్తవ్యము. దొరతనమువారి పాఠశాలలలోఁ బెట్టబడు పఠనీయ గ్రంథములలో మార్పు గావలసినంత గోచరింప కున్నది. వాఙ్మయమునం దపూర్వ మగుప్రచారము జరుగుచున్నది. వాఙ్మయ వికాసమునకు హేతుభూతములగువాచకములు కావ్యములు వ్యాకరణములు నవలలు పెక్కులు బయలువెడలుచున్నవి. దొరతనమువారి పాఠశాలలలో నీనూతనగ్రంథములకుఁ దావులేదు. విద్యాశాఖవారి ప్రత్యేకాజ్ఞ యున్నఁగాని, నూతనగ్రంథముల నేర్పఱుపరు. మహమ్మదీయమతమును ఇతరవిషయముల నీగ్రంథము విమర్శించుటలేదని ప్రత్యేకోద్యోగి విద్యాశాఖవారికిఁ దెలుపవలెను. ఇవి యనుకొన్నంత సులభముగా జరుగునవికాకపోవుటచేఁ బరంపరగా నొకేవిధమగు పఠనీయగ్రంథములు వాడుకలోనున్నవి. ఈమధ్య పఠనీయగ్రంథపఠ్యాలు వసుచరిత్రమును బఠనీయముగా నేర్పఱుప దొరతనమువారి పక్షమునుండి అందలి కృత్యాదిలో మహమ్మదీయుల పరాజయములు వర్ణింపఁబడెనుగాన నిషేధింపవలయు ననిరఁట. ఇట్టిపరిస్థితులు మాఱుట కింక నెంతకాలము పట్టునో!

జరుగవలసినపని.

ఆంధ్రపరిశోధనశాఖపక్షమునఁ బరిశోధన మెంతయో జరుగవలెను. చివికి శీర్ణించు వ్రాతప్రతులను సేకరించి అముద్రితములకుఁ బ్రత్యంతరములను వ్రాయవలెను. కేంద్రసంఘము వాఙ్మయదేశీయ సంస్థలఁబోషించుట కంతేని మూలధనము గడింపవలెను. నిజాము రాష్ట్రమున నున్న గ్రంథాలయములు దాదాపుగ 120 ఉండును. వీనిపక్షమున నొక త్రైమాసిక పత్రికయో, అట్టి యవకాశము గలుగనిచో సుజాతలో గ్రంథాలయానుబంధమో వెలువరించుట యవసరము. ఆంధ్రు లెచ్చటనున్న నొక్కటియే యను సువారభావమునకు భంగకర మగు "రాష్ట్రీయాంధ్రులు, రాష్ట్రేతరాంధ్రులు" అను ప్రశ్నకుఁ దావీయక ఆంధ్రు లందఱు పాలు నీరువలెఁ గలసి రాజకీయ వాఙ్మయైతిహాసిక లలితకళలలోఁ బూర్వాని యాంధ్రాభ్యుదయమునకుఁ బాటుపడవలెను. నిజాం రాష్ట్రాంధ్రులు కాందానికేతనమునకు, ఆంధ్రజాతీయ విద్యాలయమునకు, స్వరాజ్యపత్రికకు, లక్ష్మీనృసింహ షష్టిపూర్తిసంపుట ప్రచురణమునకు, ఇంకను నిట్టిదేశీయసంస్థలకుఁ గావించిన సేవయు, సహాయము అపారము. చారిత్రికవిషయశోధనము గావించువారికి, కవి జీవితమునకు, గ్రంథ సముదాయమునకు ని॥ రాష్ట్రము రత్నఖని. ఈ ఖనియందలి రత్నము లన్నింటిని సమకూర్చుట యమూల్యహారము గావించి ఆంధ్రభారతి కంఠమున నలంకరించుట ప్రత్యాంధ్రునివిధి. ఎనిమిదిమండలముల వైశాల్యముగ అఱువదినాలుగు లక్షల యాంధ్రసోదరులకు నెలవై గద్వాల, వనపర్తి మున్నగు స్వదేశ సంస్థానముల కాటపట్టయి, ఆంధ్రవాఙ్మయ పీఠమగు నీరాష్ట్రమధ్యమున ఆంధ్రులపక్షమున ఒక చిత్రవస్తుప్రదర్శనశాల, ఒక ప్రాచీనగ్రంథనిలయము, ఒక యితిహాస పరిశోధక శాఖ యవసరము.

సమాప్తి.

నిజామురాష్ట్రములోని యాంధ్రసంస్థానములు వాఙ్మయమునకు గావించిన సేవయపారము. సేవాఫలితమును రాష్ట్రస్వరూపపటమును రాష్ట్ర స్థానిక చరిత్రములను బ్రచురించి నిజామురాష్ట్రములోని యాంధ్రభాగము ఐతిహాసిక దృష్టితో సమగ్ర మగు నాంధ్రఖండమున నొకభాగ మనునంశము రూఢిచేయుట కాంధ్రులందఱును బ్రయత్నించుటయును, బ్రిటిషు ఆంధ్రప్రాంతములలోని పత్రికలు విరివిగ నిజామురాష్ట్రమునను, నిజామురాష్ట్రాంధ్ర పత్రికలు బ్రిటిషు ఆంధ్రదేశమునను వ్యాపింపఁజేసి, "ఎక్కడనున్న నాంధ్రులంద ఱొక్కటియే" యను నభిమానము దేశీయుల హృదయములలో స్థిరపఱుప నాంధ్రనాయక రత్నములను బ్రార్థించెదము. నిజామురాష్ట్రమునుండి బొంబాయి ప్రాంతములకు వలస యేగిన యాంధ్రసోదరులు మాతృదేశాభ్యుదయమును గాంక్షించి, కేంద్రసంఘమునకు విరాళముల నొసంగుచు, నిజామురాష్ట్ర విశేషాంశములు తమమాసపత్రికయందును సంవత్సరాది సంచికయందును బ్రచురించుచు, ఆంధ్రాభ్యుదయమునకు సర్వాంకషముగ యత్నించుట భాషాభివృద్ధికి శుభచిహ్నము. ఆంధ్రసోదరులు చరిత్రదృష్టితోను, సమష్టిభావముతోను, సోదరాభిమానముతోను నిజామురాష్ట్రముపై దృష్టిపఱుపుట ధర్మము.

శాంతి గనరాదు! సౌఖ్య మావంత లేదు!

గాడేపల్లి సోమసుందర శాస్త్రిగారు బి. ఎ., బి. ఇ. డి.

శారద, తుషార, చంద్రికా జనిత శమన
భాసుర నిశాప్రశాంత గర్భమున నైన;
అభ్రచుంబిత భర్మ హర్మ్యాంతరస్థ
హంసతూలికా మృదులశయ్యలను నైన;
శాంతి గనరాదు! సౌఖ్య మావంత లేదు!
రత్నకోటి కిరీట విరాజమాన
విమల మాణిక్య సింహాసనమున నైన;
నీల, నిర్మల, నిబిడ, విశాల, శాంత
శమిత గంభీర సింధు గర్భమున నైన;
శాంతి గనరాదు! సౌఖ్య మావంత లేదు!
అమల కాసార శకులార్భ కాళి నకట!
ప్రబల పాఠీన మొక్కటి పట్టి మెసవు;
దాని మ్రింగఁగ నంతరిక్షానఁ దిరుగు
ఘనతరానిల రయమున క్రౌంచమొకటి;
కర్కశవు కార్ముకంబును గరము బట్టి
శరము సంధించి క్రౌంచమ్ముఁ గబళివేయు;
ఎక్కడిది శాంతి! సౌఖ్యమింకేడఁ గలుగు!

కఱకు కత్తులనొండొరుల్ నఱుకుకొనఁగ
సోదరులె తీవ్రదృష్టులఁ జూచుచుంద్రు;
"ఇదియె నామతిధర్మ" మంచెగిరిపడుచు
పరమపుణ్యుని నొకఁడు తుపాకిఁ గాల్చు
ఎక్కడిది శాంతి! సౌఖ్యమింకేడఁ గలుగు!
మదగజతురంగ సైన్య సంహతులతోడ
జరిగి పరరాజ్య కబళన సలుపురాజు!
కఠిన భీషణ తీవ్ర భూకంపమునను
సకలరాజ్యంబు లొకపెట్టు సమసిపోవు;
ఎక్కడిది శాంతి! సౌఖ్యమింకేడఁ గలుగు!
కానగారాదు సృష్టి యెక్కడను నైన,
సహన మనుమాటయే వినజాల మెపుడు,
ఎచ్చటను జెప్పజాడ రహింసమాట,
ఎక్కడిది శాంతి! సౌఖ్యమింకేడఁ గలుగు!
ఈ, వినాశా మహాచక్ర హేతి, నిట్టి
క్రమ క్రమాక్రమితో గ్రసంఘర్షములను,
ఎక్కడిది శాంతి! సౌఖ్యమింకేడఁ గలుగు!

అగ్ని పర్వతములు-మధ్యధరా సముద్రము

రంగనాయకులుగారు, ఆక్సుఫర్డు.

మనదేశమునుండి ఇంగ్లండు వెళ్లునప్పుడు హిందూమహాసముద్రము, ఎఱ్ఱసముద్రము, సూయజు కెనాల్ దాటినపిమ్మట "పోర్టుసెయిదు" అను పట్టణమునకు వచ్చెదము. అచ్చటనుండి మధ్యధరాసముద్రమునందు ఐదుదినములు ప్రయాణ మొనర్చిన పిమ్మట గమ్యస్థాన మగు 'మార్సెల్సు' అను ఫ్రెంచి రేవుపట్టణమునకు చేరెదము. "మార్సెల్సు"నకు రెండుదినములలో, సుమారు 45 గంటలలో చేరెదమను సమయమునందు, "మెస్సిని" జలసంధి మధ్య ప్రయాణము చేయుచుండెదము. ఈజలసంధి కొకవైపున ఇటలీదేశపు దక్షిణపు కొనయు, మఱొకవైపున "సిసిలీ" యనుద్వీపమును కలవు. ఇటలీదేశముయొక్క కొనపై, "రెగ్యోడ కలబ్రి" అనుపట్టణము కానవచ్చును. సిసిలీద్వీపముపై, క్రమముగా మెస్సిని, ఎక్రి, కాటెనా, సిరక్యూసు అను పట్టణములు దృక్పథమున వచ్చును.

ఈసిసిలీద్వీపమునకు ముఖ్యపట్టణము,"మెస్సిని" యనునది. ఇది యొకగొప్పపట్టణము, ఈ పట్టణపు పేరునుండియే, జలసంధి, తన పేరును పొందుచున్నది. ప్రథమపర్యాయము, ఈజలసంధిద్వారా పోవుచున్నప్పుడు, సాయంత్రము మూడుగంట లగుచుండెను. భానుడు, అపరదిక్కున ధగధగ మెరయుచుండెను. సూర్యకిరణములచే శోభిల్లుచు, పర్వతమయ మైన "ఇటలీ" సముద్రతీర మొక గొప్పరాగికోట గోడవలె మెరయుచు, కాంతిమయమై, చూపఱుల కాశ్చర్యము కలుగజేయు చుండెను. మెరుగు పెట్టిన రాగిగోడలా, లేక సముద్రమథనము జేయునప్పుడుపయోగించినపాత్రముల శిథిలములా, లేక సముద్రతరంగముల రాపిడివలన భూమికి, సముద్రమునకు ప్రతినిముసము జరుగుచున్న అంతర్యుద్ధమునందు జనించిన కోపాగ్నియా అనునట్లు అత్యద్భుతముగా, ఆసముద్రతీరము ఇసుకమయమై యుండుటకుమారు, ఎత్తయిన, ఎక్కుటకు వీలుగాని,నిలువుగనున్న సముద్రపుటంచులతో నిండియుండెను. గంటలు గడచెను. సముద్రము ఘోషించుట మానలేదు. సూర్యుడు చల్లగ దిగుచుండెను. ధగధగ మనుచున్న గోడలు క్రమక్రమముగ వేడియారిన రాగిపాత్రములవలె, స్వచ్ఛంపమగు కోపమునకుమారు దుర్వ్యాపారయుతమగు దుర్మార్గబుద్ధివలె నల్లని యెరుపురంగును బొందుచుండెను. సాయంత్రము ఆఱైనది సూర్యుడు క్రుంకెను. గోడలు దూరమునన్న చీకటికట్టడములవలె దృక్కునందుండి వెనుకకు వెడలుచుండెను. సిసిలీవంక తిరిగితిమి. భగభగ మంటలు ఆకాశమునకు దగ్గరలో కాన్పించుచున్నవి. ఎల్లరము నివ్వెరపడి చూచుచుంటిమి. అందరొక్కపరి "ఎట్నా ఎట్నా" అనుచుండిరి. కొలుము, ఏది ఏది యని యెగురుచుండిరి. పెద్ద లనేకులు. చుక్కాణియద్దముల నా మంటవైపునకు త్రిప్పుచుండిరి.

మంటతగ్గెను. నల్లనిపొగ బయలుదేరెను. తెల్లనిపొగ, మంట అన్నియు కలిసిన ప్రవాహము, పొగయెల్లెడనాపర్వతముపై కన్పట్టుచుండెను. కొన్ని గ్రామములు తగులబడుచుండినను, అట్టి దృశ్యము కలుగదు. గాలి, ఆయెత్తున తక్కువగుటచే, వేగవేగముగ తగులబడుటకు మారు, నిర్భయముగ, గంభీరముగ, మందగమనమున, ఆయగ్ని వెల్వడుచుండెను. కుమిలి కుమిలి, ఆపరానిదుఃఖము, నెమ్మదిగ కన్నీటిద్వారా ఇంగ్లీషు స్త్రీభావము బయల్పడుచున్నట్లు, ఆ పొగ బయల్వెడలుచుండెను. ఆకస మెల్లెడ చంద్రునివెన్నెలద్వారా కాంతిమయమై యుండుటచే ఆ "ఎట్నా" దుఃఖపూర్వక మగు అగ్నిజ్వాల లెట్లా పర్వతమున కిరుప్రక్కల మైళ్లకొలదిగా ఆకసమును భీభత్సయుతముగా జేయుచున్నవో కన్నులకుగట్టినట్లు చూపట్టెను. ఎఱ్ఱనికరుళ్లా, పచ్చని బంగారు రేకులా, ఘుమఘుమారావ సంకులఘోరజీమూతపటలసంభవన్మాభ్రమా, అస్తమించు సూర్యుని కోపజ్వాలలా అనునట్లు, అనేకవిధముల చిక్కిరిబిక్కిరిగా, భావప్రపంచమును తాగడాల్పెట్టి వెదకి, జ్యోతిని ముట్టించునట్లుగా, కవుల హృదయముల తేజోమయముగా జేయునట్లు, సృష్టివైచిత్ర్యముల జూచి ఆనందింపగల్గు నావంటివారి కన్నులకు గొప్ప వినోదములాగ, ఫోటోలుతీయువారిపాలిటి పంటవలె, బాలురకు గొప్ప భగవత్స్వరూపమువలె ఆయగ్నిజాలలు కన్పట్టుచుండెను. భగవంతుని జూచుచున్న భక్తునకు వర్ణించుటకు మాటలువచ్చునా! హిరణ్యకశ్యపుని జంపిన నృసింహుని దేవతలు వర్ణింపజాలరన్న పోతన "కవిహృదయము"ను, ఎఱింగెనసుటలో ఆశ్చర్యమున్నదా! కాదనునారు, ఈ"ఎట్నా" మంటలు, అచ్చటనుండు నాకసమును జూచిన బాగు.

ఇంతకు "ఎట్నా" యేమిటి? అది యొక యద్భుతమైనయగ్ని పర్వతము. అనేకులు రాజకీయజ్ఞు లుండవచ్చు. కాని, వారిలో తత్కాలమునందు,ప్రాముఖ్యమువహించి, రాచకార్యముల నిర్వహించుటనో, ఎదిరించుటనో చేయుచున్నవారినే మనము గణించుచుండెదము. అటులనే యగ్నిపర్వతములు ప్రపంచమున గలవు. ఇటలీదేశమునం దనేకవందలపర్వతములు అట్టివి కలవు. కాని, యూరపుఖండమునందెల్ల ఈ "ఎట్నా" పర్వత మత్యధికముగా ప్రఖ్యాతి వహించి యున్నది. ఏల? 1908 సంవత్సరమునందు పొంగి పొర్లి ప్రవాహమై, గ్రామముల, పట్టణముల, దేశము నంతను తనవరదల వశము గావించెను. ఆవరదలు మనకృష్ణా, గోదావరి, కావేరివరదలు కావు. మనవరదలవలె తేలికయగు, ఉరవడిగ ప్రవహించు, భయంకరాకార మగు నీటిప్రవాహములు కావు. ఈవరదలు, నీటివలెనున్న. కాగిన యాముదమువలె ప్రవహించు, కరగిన బంగారువలె కన్పడు అగ్నిప్రవాహము. మంటలు కావు. గాలికి ఎగురు కరుళ్లు కావు. నుసిగ్గమైనకొండరాయిలో కల్గినమంట ప్రవాహములు. నదులవలెవచ్చును. అగ్నివలెకాల్చును. నూనె ప్రవాహాలువలె ప్రవహించును.వరదలవలె నన్నిటి నూడ్చును.వేటకానివలెఅన్ని దిక్కులనుండి ప్రజల, వారిగృహముల, పొలములచుట్టును గాలివానవలె భయంకరముగ నుండును. భగవత్స్వరూపమువలె మహాప్రళయముగ కానబడును. ప్రపంచమును భస్మముజేయుటకు ఈశ్వరుడు మూడవ నేత్రము తెరవగా వచ్చుచున్న కాంతిరేకులవలె తళుక్కుతళుక్కు మనుచు వెల్వడుచుండును. గజేంద్రునిగావవచ్చుచున్న "చక్రము"

లాగనిశ్శబ్దయుతముగ ఆవడిమాత్రములేక బయలుదేరును. మంగళగిరి పానకాలరాయలుస్వామి పానకమును బళక్కు బళక్కుమని తడవతడవకు, వెలిగ్రక్కుచున్నట్లు గొప్ప మహానుభావుడు అగ్నిని. పర్వతగర్భమునుండి, ''ఉస్సు''మని, ఊదుచున్నట్లు వెలికి ఇంతంతన రాని ఇన్నిటన్నులు అడుగు లని చెప్పరాని అగ్నిప్రవాహము వెలికి వచ్చుచుండును.

మెస్సినాపట్టణమునందు, రెండుభాగములు 1908 సంవత్సరపు వరదలక్రింద భస్మ మయ్యెను.

1,26,500 ప్రజ లా అగ్నిప్రవాహామునందు నాశన మైరి. మెస్సినీ పట్టము దగ్ధమైన దని ప్రపంచము తెలిసికొనెను. ఎల్లెడ భయంకరముగ జూపట్టెను. తిరిగి "మెస్సిని" పట్టణమేర్పడినది. దగ్ధమైన యిండ్లస్థానములందే తిరిగి ప్రజలు గృహముల నిర్మించిరి. తిరిగి లక్షప్రజలు, క్రొత్తవారు నచ్చి నివసించుచున్నారు. మరల, గొప్ప వ్యాపారము ఈ పట్టణమునందు సాగుచున్నది. ఇందు గలమాహాత్మ్యమును కనుగొనగలమా? వీరందఱు, తిరిగి యెప్పుడో "ఎట్నా" బయలుదేరునని యెరుంగుదురు. మరల నొకపరి తమగృహములు, ధనము, తమప్రాణములు దగ్ధ మగు నని తెలియును. ఏ సమయముననో, తాము నిదురించునప్పు డెప్పుడో, ఆ మహారాక్షసి అగ్నివర్షముతో బయల్వెడలి, శక్తిస్వరూపమును ప్రజలకు గనబరచి, తన యమోఘ మగునోట లక్షలకొలది ప్రజల నుసిజేయునని ఎల్లరెఱుంగుదురు. ఐనను, తిరిగి యిచ్చటికే వత్తురు. 1922 సంవత్సరమున తిరిగి ఆ మహాప్రళయము వచ్చెను. ప్రజలు నిదురించుచుండగా, కొన్నిగ్రామములు ముట్టడింపబడెను. కొన్ని పట్టణములనుండి పారిపోవు ప్రజల, దారిలో భస్మమొనర్చెను. బిడ్డలకై యిండ్లలోని కురికినతల్లులు మాయ మైరి. ధనము, గృహము అన్నియు వెనుక భస్మమగుచుండ, ప్రాణరక్షణార్థమై వేలకొలది ప్రజలు పరుగెత్తుచుండిరి. ఇటలీ ప్రభుత్వము, మోటారు లారీలద్వారా, కారులద్వారా. వేలకొలది ప్రజల సురక్షితమగుప్రదేశములకు జేరవేసెను. కొన్ని గ్రామములను ఎత్తైన గుదికట్టలద్వారా రక్షించెను. "మెస్సిని" పట్టణమునకు కొలదిగా నష్టముతిరిగి కల్గెను. కాని "రక్షణ" మార్గములద్వారా కలుగబోవు నష్టమును తగ్గించిరి. యజమాని వదలినను, పిల్లి తన పాతగృహమును వీడదట? సింహములు, పులులతో నున్నయడవుల బోయవారు, చెంచువా రధికముగ ప్రేమింతురు. తుపాను లనేకముల నెదిరించుటకు, ఓడవలు పగులుటకు, ప్రాణనష్టము నెదుర్కొనుట కనేక సముద్ర ప్రయాణికులు తయారగు చున్నారు. ప్రతిదినము ఐదుగురు మృత్యుప్రవాతం బడుచున్నను, ఇంగ్లండునందు లక్షలకొలది ప్రజలు, గనులందు బొగ్గును బగులగొట్టుటకు భయపడుట లేదు. అనేక విమానములు తగులబడుచున్నను, తల క్రిందుగా భూమిపై బడుచున్నను, వందలకొలది యువకులు ఉత్సాహులై, వాయువు జయింప విమానముల నాడించు చున్నారు! "సృష్టి" యద్భుతము. రత్నగర్భము. కష్టముల కాలవాలము. కష్టముల నెదుర్కొని, ధైర్యమున సృష్టి నెదిరించి, సృష్టిని మానవుల కుపయోగార్థముగ, వృద్ధికరముగ జేయుటకు అనుదినము కోట్లకొలది ప్రజలు ప్రతినిముసము ప్రయత్నముల నెదుర్కొను చుండుటవలననే వృద్ధి కల్గుచున్నది. నాగరికతాభివృద్ధి గాంచు చున్నారము. మనుష్యశక్తి హెచ్చుగుచున్నది. భయంకర మగుప్రపంచము, స్నేహపూర్వక మగు. కళకళమని నవ్వుచుండు, పచ్చగ మెరయు పచ్చిక యనుతివాసీలతో, తేజోవంతమగు సస్యము లనువృక్షములతో, కోకిల, లార్కు, చిలుక, గోరువంక, శుకపిక, కుకూ నినాదములద్వారా మానవుల హృదయములను సృష్టి శక్తియం దైక్యమొనర్చి, భగవత్స్వరూపమును మనుజుల హృదయనాళములందు ప్రపంచమును కళలతో, తేజముతో, జీవితముతో, భగవత్స్వరూపులగు ప్రజలకు జీవసమాన మగుప్రపంచముగా మార్చుటకు సాధ్యమగుచున్నది.

రాత్రి యయ్యెను. "ఎలెక్ట్రిక్ దీపములు" వరుసలు వరుసలుగా, బారులు బారులుగా, లక్షలకొలదిగా ముత్యపు సరముల మాడ్కి, మైళ్లపర్యంతము ఆపట్టణములనుండి కన్పట్టుచుండెను. దీపావళినాడుగూడ మన పట్టణము లంత తళతళ మను చుండవు. వీథులుగాని, ప్రజలుగాని, గృహములుగాని మాకు కానరావు. వెలుతురు దీపములు మాత్రము, చీకటి యనుమహారణ్యమును భేదించుచు, మినుకు మినుకు మనుచు, తళ తళ మనుచుకనుబట్టుచుండెను. షేక్స్పియరు మహాకవియొక్క "మాక్బెత్తు" నందలి "దయ్యముల" వెలుతురులా, మన రైతులు బొలురకు జూపెట్టు కాగడాల దయ్యములా, వరిపంటలపై లక్షలకొలదిగా నెగురుచుండు మిణుగురు పురుగులా యనునట్లు, ఆ విద్యుద్దీపములు చూపట్టుచుండెను. యుద్ధములు చేయుటకు బారులు దీర్చి, "మార్చి" చేయు చున్నారా, గుంపులు గుంపులుగా నున్నచోట, "జనరలు" క్యాంపులు వేసికొని యున్నారా, యని తట్టును. వెంటనే సైనికులు చూతు రన్న భయముచేత వెలుతురు, యుద్ధమునం దున్న యిరుపక్షములవారు ఉంచరని తోచుటతోడనే, మనసునకు ప్రయత్నరహితముగనే సంధికి వచ్చిన యిరుపక్షములవారు సంతోషప్రకటన మొనర్చుటకే, వెలుతురు పెట్టిసుఖ మొందుచున్నారా యని తోచును. మైలుమైలు దాటినకొలది గుంపులు గుంపులుగా ఈ వెలుతురుదీపము లుండుట పైభావమును సమర్థించును. ప్రపంచము మరచిన, కవి భావకత్వముగల్గినవానికీ పిచ్చిభ్రమలన్నియు కల్గును సుఖశాంతి, ఆతురత, ఆశ్చర్య మొక్కుమ్మడి గల్గును. ఇంతలో తనస్థానము జ్ఞప్తికివచ్చును. అంత తన కన్నిభావముల తట్టజేసిన ఆదృశ్యమును ప్రేమించును.

రైలుకూతలు "కూయికూయి" మని వినబడెను. ఎచ్చటెచ్చటనని యందరము నివ్వెరపడిచూచుచుంటిమి. కానరాలేదు. నిముసములు గడచెను. దృశ్యము కాలేదు. ఇంతలో నేను వెనుదిరిగితి. మా బోటువెనుక నొకబోటుపోవుచున్నట్లును, దానిపై బారులకొలది విద్యుద్దీపము లున్నట్లు కానవచ్చె. అందఱికి తెల్పితి. పకపక నవ్వువారు, ఆశ్చర్యపడువారు, గంతు లెత్తువారుగా నెల్ల గుండిరి చల్లగ నెలుతురుదీపము లావలియొడ్డునకు చేరెను. 'కూయి' మని కూత వచ్చె రైలు పోయెను. రెండుభూభాగముల మధ్య బోటు సాయముచే రైలును నడుపుచున్నారని కన్గొంటిమి. అబ్బ! అప్పుడు మా కెంతిహృదయపరితాపము! కల్గెను. దినమంతదాహము తీర్చుకొనబాలక! ఆతురతతోవచ్చిన బాటసారికి బావికన్పడినను చేదరాడు లేనట్లు వేలకొలది ప్రాక్షపండ్లు దగ్గరలో నున్నను ఎక్కి కోసి తినుటకు శక్తి లేనివానివలె సముద్రప్రయాణమునుండి యలసిసొలసియుండి ఎప్పుడుభూమికిజేరి, ఎప్పుడు రైలెక్కి ఈలంకణాలబోటు వదలి రైలెక్కి త్వరత్వరగా ఇంటికి జేరుచుంటి మనుభావముచే సంతోషము జెంద నిచ్చయున్నను రైలు అంతదగ్గరలో నున్నను భూమి యంతసామీప్యములో నున్నను మేము దిగలేని స్థితియందుండుటయు ఇంకమూడుదినములు సముద్రమువీాద నుండవలయునను తలంపుకల్గుటయు ఎంతకష్టమో యాలోచింపనగు. రెండువత్సరములక్రితమీదృశ్యము ననుభవించితిని. ఇంకను అట్లేతళతళమనిలాలింపుచు నాముం దాదృశ్య మట్లె యౌవనమున నాట్యమాడుచున్నది.

మంచు కాలపుఁ బ్రొద్దు పొడుపు

శ్రీయుత దుప్పూరి రామిరెడ్డిగారు.

పిలికివాఁ డొక సింహపంజరముఁ దెఱచు
నట్లు, కిటికీని దెఱచితి నల్లనల్లఁ;
జలికిఁ గప్పిన కంబళి సడలనీక
తొంగిచూచితిఁ; గనుక్రొత్త దోఁచె నాకు!

ఆకసంబద్ధముగ ప్రాలె ననఁగ మంచు
దట్టముగ ప్రేలి సర్వంబు దాని యయ్యె;
భావ దుర్బిణీ యంత్రంబుఁ బట్టి చూడఁ
బ్రళయకాల సూక్ష్మాకృతి ప్రతిఫలించె.

బాలభానుండు మంచులోపల వెలుంగఁ
గ్రమముగా బహుత్వము చుట్టుఁ గాన నయ్యె;
బాల్యమున విన్న "దయ్యాల బైని" కథకుఁ
దగిన యస్ఫుటచిత్రమై తనరె జగతి!

పలికిం జెమ్మలుపోయి కుత్తుక మెదల్పక లేక లేమెండ రాఁ
గలకుఁ జెక్కలు విచ్చి యార్చుఖగసంఘాతంబు ప్రాభాత మం
జులగీతల్ వినిపింప నోపవు;హిమాంశుం డయ్యె సూర్యుండు;ప్ర
చిలవం బేనియుఁ జిత్రకారునకు సంసేవ్యంబు గా దిప్పుడున్.

ఇనకరతాపచండిమము హెచ్చుకొలందిని మంచుకోఁత కో
యను పరిమళ్లకుం బఱచుమాలికపాళి సువర్ణగోచులన్
మునిఁగి యథార్థరూప పరిపూర్ణత నొందిరి తద్వసుంధరా
తనయ లపిత్రపూజ నరిదాకున విగ్రహపూజ లెన్నియేన్.

నా కిటికీకి నేరుగఁ గనంబడి రిద్దఱు యౌవనంపు లేఁ
బాకపుఁ దీపులన్ మెఱుఁగువాఱిన యాలుమగల్; నెలంతయుం
బోఁక సగంబుగం గొఱికి ముందుగ భర్తకు పెట్ట నాతఁడున్
ఆకుఁ బొగాకుఁ ద్రుంచుకొని యాలిపయింటనుగట్టె శేషమున్.

పెండ్లిక్రొత్తఁదనము వీడని దాంపత్య
లజ్జ, యలుకువాలు లాలనంబు
మొదటి ప్రేమ దుడుకుపోకల మురిపెంబు
వారి చేఁతలం దవార్య మయ్యె.

పనులు పాటులు నంరిగాఁ బట్టువనని
తరుణి ములువును మున్నుగాఁ దానకోయు;
ప్రేమకుఁ దాళని చెలిపైన జాలి పుట్టి
దప్పి గొనె నీరు దె మ్మని తడయఁ బంపు.

అంఁసుబిడ్డల యత్తల యాడికలకుఁ
బొంచుచూపుల కెడమైన పొలముపనియె
క్రొత్త మిథునంబునకు స్వేచ్ఛఁ గూర్చునేమొ!
తోడి పనిపాటు ప్రేమకు గోహదంబు.

వా రటు పంటచేలఁ బని పాటొనరింపఁగఁ గాంచి నేను నో
మారితనంబునన్ గిలకమంచము డిగ్గక, యున్నికాలు వే
మాఱక పొర్లుచుంటఁ గని మాటికి నావయి రోఁత పుట్టి నం
సారి వ్రతంబుఁ బూనుటకు సల్పితి గొప్పప్రతిజ్ఞ ధీరతన్.

Spencer & Co. Ltd., Madras and Branches

సెపనసర్ అండు కంపెనీ లిమిటెడ్

మదరాసు నగరము
బ్రాంచి ఆఫీసులు

డిపార్టుమెంట్లు

మౌంటురోడ్డు మదరాసు.

HEAD OFFICE:— MOUNT ROAD, MADRAS.

TEL "TORPEDOS"

వ్యాకరణశాస్త్రము - తత్ఫలము

కావ్య పురాణ తీర్థ విద్వాన్, జనమంచి వేంకట సుబ్రహ్మణ్య శర్మగారు, కడప.

భాషాపోషకులారా! ఆస్తిక మహాజనులారా! గ్రహ నక్షత్ర తారాది పరిశోభితం బగు జగత్ర్యస్త కథీనం బైన యీ జగంబంతయు నెట్లు విలసిల్లుచున్నదో యే నియమంబునకు లోనయి రక్షింపఁబడుచున్నదో యెఱుంగ నబ్బురం బగుచున్నయది. ఇట్టి మనోహర మై విమలమైన యాదర్శమును మన కన్నుల యెదుట నుంచుకొని నిశ్చలుల మై చూచుచున్న వార మయ్యును నిదమిత్థ మని నొక్కి వక్కాణింపఁజాలక చిత్రప్రతిమల మై వడి నా పరమేశ్వరుని లీలా విలాసంబులయందు నడంగి యిదియంతయును భగవన్నియమాధీనం బనియు, నాతఁడు నియంత యనియుఁ దలంచి యేమియుఁ దక్కుం గలదానిని స్మరింపనేరక యున్నారము. మన భావంబునకుఁ దోఁచిన యర్థజాలంబునే మనము భగవన్నియమంబులేక వక్కాణింపఁజాలక యున్నారము. జగత్తునందుఁ గలిగిన యీ యవస్థ కల్పనాతీతమై విరాజిల్లుట సహజ మైనది. ఈ ప్రపంచంబునందు జరుగుచున్న కార్యజాలంబులం దన్నింట భగవంతునిచేఁ జేయఁబడిన యేర్పాటులు, నియమములు నిండియున్నవని వ్రాయుట కెవ్వఁడును జంకఁడు. నిజ మగు నిద్ధానికి సంశయంబు గలుగఁ జాలునే. ఒక్కొక్క ప్రాణికి నననేల, జడంబులు మున్నగువానికెల్లఁ గాలాదినియమంబులు గల్పించి మించిన మహానుభావుని నెంచ సామాన్య బుద్ధిబలయుతులు పలంతు లగుదురే. మహానుభావు లగుమునీంద్రు లాత్మభావనానియమంబున నప్పరంజ్యోతింగనుంగొని తన్మయు లై విలసిల్లుచు నప్పరమాత్మ తత్త్వంబు నీదృశమహిమావిరాజితం బనియును, నీదృశరూప సమన్వితం బనియుఁ దెలియఁజాలకయున్నవారు. తక్కుంగలవారి లెక్కసేయనేల? భగవన్నియమబద్ధుండు గానివాఁ డెవ్వఁడును లేఁడు.

సర్వ వ్యాపారములందు నియమంబులను గల్పించిన పరమేశ్వరుఁడు మానవ సముదాయంబునకుఁ గల భాషయందును నియమంబుల నేర్పఱచినవాఁ డనుటలోఁ గ్రొత్త లేదు. మనస్సుల యందుఁ బ్రతిఫలించు భావంబును బ్రకాశింపఁజేయుటకే భాష యుప్పతిల్లినది. ఆ భాష సార్థక మై నియమబద్ధమయిననే గాని యొప్పార దని తలంచియే భాషను బోషింప నెంచిన సృష్టికర్త వ్యాకరణశాస్త్రంబును నిర్మించెను. వేదార్థంబుల నెఱుంగుటకైనను, భారతీయము లగు శాస్త్రసముదయంబుల చందం బెఱుంగుటకును వ్యాకరణ నియమంబులు దెలియక యున్నచో గ్రుడ్డివాఁ డద్దంబునందుఁ దన రూపంబును జూచుకొన్నరీతిగనే యగును. కాఁబట్టియే పెద్దలు వ్యాకరణశాస్త్రంబును "ముఖం వ్యాకరణం స్మృతమ్" అని ఘంటాపథంబున వాక్రుచ్చిరి. అనఁగా సమస్త పదార్థ తత్త్వబోధకు వ్యాకరణ నియమంబులే యాద్య సాధనంబులని భావము. భాష యనుజగంబునందు సరస్వతీదేవి మందిరంబు గలదు. అది పవిత్రమై యచ్ఛ మైన సాహిత్య మను మనోహరమై విశాల మైనదివ్యసుందరం బగుమందిరము. దానికి వ్యాకరణ శాస్త్రమే ముఖద్వారము. దానినే సింహద్వార మందురు. నిక్కంపు మాతృభక్తి గలవాఁ డా సింహద్వారమునఁ బ్రవేశించి మంద మంద గమనంబుల నా భవ్య మందిరాభ్యంతరంబుఁ జొచ్చి యందుఁ బద్మాసనాసీనయై యలరారు సరస్వతీదేవి చరణసరసిజంబులకు సాష్టాంగదండప్రణామంబు లాచరించి స్తుతి కుసుమాంజలుల సమర్పించి దివ్య పుష్పాలంకారములచే నా భాషాజనని నలంకృతం గావించును. అట్టి మహిమ గలవాఁడే విద్యావినోది యనఁ బను భక్తవరేణ్యుఁడు. ఎవ్విఁడేని కుమార్గంబున దేవీమందిరంబునఁ బ్రవేశించి వ్యాకరణ విరుద్ధంబు లగుపదంబులచే రచియింపఁబడిన మాలికచే నెవఁడు సరస్వతీదేవియొక్క పాదపద్మముల నలంకరింపఁ బూనునో యట్టివాఁడు కుందేందు తుషారధవళంబు లగు దేవీచరణకమలంబులఁ గళంకవంతంబులఁ గావించునట్టివాఁడగు. గాలిపడగ యెట్లు సూత్రబద్ధ మై యాకసంబున నెగురుచు మనంబున కానందంబు సంఘటింపఁ గలదు? అది వాతాహతిచే ఖండితసూత్రం బయ్యేనేని మన నయనంబుల కగపడక యెట్లు విచ్చలవిడిఁ బోయి మనచేతికిఁ జిక్కక శీర్ణం బై నిరుపయోగం బగును? అక్కరణిఁ జక్కని వ్యాకరణ నియమంబులం బాటించిన, భాషామతల్లి యెంతయు శోభిల్లఁ గలదు. విపరీతం బయ్యేనేని ఫలంబును విపరీతంబ యగును. సందియంబు గలదా? ధీరులు కుమార్గగాములై భాషాజననికిఁ గళంక మాపాదింపఁ బ్రయత్నించునట్టివానిని మహాపాపి యనియు, దోషియనియుఁ బల్కుదురు. ధీరు లనఁగా నెట్టివారు? "అవయః కేవల కవయః, కీరాః స్యుః కేవలం వీరాః, ధీరాః పండిత కవయః, తాన వమంతాస్తు కేవలం గవయః" అనఁగాఁ గేవల కవు లజాసదృశులనియుఁ, గేవల పండితులు శుకసదృశులనియుఁ, బండితులయి శాస్త్రనియమంబులకు బద్ధులై చక్కని కవిత్వముఁ జెప్పు మహానుభావులు ధీరులనియు, వారి నవమానించువారు గురుపోతులనియు నొక్కమహాశయుండు పలికినట్లు ధీరుల గుణంబట్టిది. భాషాజనయిత్రికి నంతఁ గల్పింపక పోషించునట్టివాఁడే సుకృతి. పాపియై నియమంబుఁ బాటింపక స్వేచ్ఛం జరించువాఁ డపకృతిఁ గావించువాఁడు. కాఁబట్టి సుకృతంబు నాపాదించునది వ్యాకరణ శాస్త్రంబేగాని యితరంబు గాదు. వాగ్దేవీ నిర్మల ధవళ చరణ సారసంబులకు పవిత్ర మై శ్వేతవర్ణవిభ్రాజితం బగుచందనం బనంబడు రంజక ద్రవ్యంబు వ్యాకరణంబు. సాహిత్యంబునకు సౌందర్యంబు నొసంగునది వ్యాకరణంబు. సాహిత్య శిరోభూషణంబు వ్యాకరణంబు. చూచుట కందముచే నొప్పారుచుఁ దప్తకాంచన సమానతను కాంతియొప్పుచు మిగుల సుందరవదనారవిందుఁ డై యొసఁగు కుమారుఁడు మూఁగ యైన నా సౌందర్య లావణ్యాదులు లెక్కకు వచ్చునా? అట్లే వ్యాకరణ జ్ఞానహీనుఁ డైనవాఁడు సాహిత్యాలంకార చతురుండు గాకపోవును. రూపయౌవన సంపన్నయు, నున్నతకుల సంభవయు, సౌందర్యంబున సాటిలేనిదియు, "సర్వోపమాద్రవ్యసముచ్చయేన వినిర్మితా విశ్వసృజా ప్రవృత్తిః" అను రీతి నెసఁగుచున్న దై సమస్తాలంకారాలంకృత యై, సకలైశ్వర్య

ధుర్యయై, హర్మ్యతలంబున నివసించు చున్నదయ్యును యువతి సతీ ధర్మవివర్జితురాలైనంతమాత్రమున నెట్లు సామాజికు లగువిద్వాం సులచేతనేగాక యెల్లరచే దూషిత యగునో యట్లే వ్యాకరణ జ్ఞానరత్నహీనుఁడైనవాఁడు భాషావిలాసవిషయంబున నార్యవర్యు లచే దూషితుఁడగును.

భాష సాధ్వసాధుభేదములచే ద్వివిధముగ నుండును. గ్రంథ రచనయందు సాధుభాషయు, వ్యవహారమునందుఁ బరస్పరోప కథన మున నసాధుభాషయు బ్రవర్తిల్లును. వ్యాకరణంబు సాధుభాషకు మూలంబు. అదియే సంస్కరింపఁబడిన దని పెద్దలచేఁ బేరు గాంచు. వ్యాకరణ మసాధుభాషయగు వ్యవహారభాష కనావశ్యకంబు. వ్యవహారభాష తాత్కాలికము. సాధుభాష సార్వకాలిక మై గ్రంథస్థమై యొప్పుచుండును. ప్రాచీనకాలంబునుండియు వ్యాకరణ సూత్రబద్ధంబగు సాధుభాషపట్ల నెల్లవారికి నాదరంబు మెండు. వ్యాకరణప్రకాశము లేక భాష ప్రకాశింపఁజాలదు. ఒక్కొక్క దేశంబున నొక్కటేభాష పెక్కు తెఱంగులుగ నున్నను జక్కని భాష యొక్కటొక్కటే యుండును. కాంచిలేని నిష్కలుష మగు భాషకుఁ గల స్థిరత్వము? ఇందుఁ జిత్రంబు గలదా? ఇది వ్యాకరణ మహిమంబే కాని యన్యంబు గాఁజాలదు.

భారతదేశంబున సాహిత్యశాస్త్రంబు విస్తరిల్లినట్లు మ ఱెం దును విస్తృతం బయియుండలేదు. వ్యాకరణము తెలియకయున్న చో సాహిత్యాగారమునం దుండుజ్ఞానరత్నము సులభ సాధ్యము గాఁజాలదు.

మనదేశంబున మనభాషయందేమి, సంస్కృతభాషయం దేమి, తక్కంగల భాషలయందేమి నిర్మలంబుగ వెలుంగు జ్ఞాన రత్నంబు వ్యాకరణజ్ఞానదీపంబు లేక పొందఁజాలక ముగ్ధులై స్వేచ్ఛా చారులై భాషను బలువిధంబులుగఁ ద్రిప్పుచు నియమంబులను నిగళ ప్రాయంబులుగాఁ దలంచువారి విచిత్రచరిత్రంబు వాక్రువ్వ నాచతుర్ము ఖునకు సాధ్యంబుగాదు. భిన్నభిన్నాభిప్రాయులై ప్రాచీన మార్గం బులఁ బరిత్యజించి కుమార్గంబులఁ ద్రొక్కఁజూచుట బాధకంబగును గాని సుఖసంపాదకంబుగాఁజాలదు.

శాస్త్రసముదాయకాంతిపుంజరంజితంబైన భాషాకాశంబు నందు సాంఖ్యవేదాంతోపనిష దాది నక్షత్రములు సర్వ కాలంబులందును నిర్మలంబులై వెలుంగుచున్నయవి. ఇందు సకలజన మానసాకాశాశేష శాంతివిధాయక మగువేదమే శీత కరుఁడు. అందుఁ గల సమస్తపదార్థనిచయమును బ్రకాశింపఁజేయు టచే వ్యాకరణంబే సూర్యోపమానం బగునది. కాఁబట్టి మన శాస్త్రంబులందుఁ గల దివ్యజ్ఞానంబు సంపాదించుటకు వ్యాకరణమే సాధకం బగును. ఈ మాట శాస్త్రపారంగతు లగువిద్వాంసు లెల్లరు నంగీకరింపక మానరు. ఇందుల కుదాహరణముఁ గనుం గొనుఁడు. సర్వదర్శన సంగ్రహాంతర్గతపాణి నిదర్శనంబున "ప్రథమం ఛంద సామంగ మాహు ర్వ్యాకరణం బుధాః" అని యొక్కమొగి నొక్కి వాక్రుచ్చి యున్నాఁడు. కాఁబట్టి వ్యాకరణ శాస్త్రమునకు శబ్దానుశాసనం బనియు, సకల పదార్థ దర్శనం బనియు, వేదపరిరక్షకంబనియు, లోకరక్షణం బనియు, నాయుస్స నియు, వ్యవహారము కలిగినది. దీని ననుసరించియే భాష్యకారుఁడు "రక్షోహా గమలఘ్వ సందేహాః ప్రయోజనమ్" అని నిర్వచిం చెను. లోకమున నెవ్వఁడైనను శబ్దార్థాదిదోషములులేక వ్యాక రణ సంస్కృతంబైన చక్కనిపదమును బ్రయోగించినఁ గీర్తి యుతుఁడగుననియు, నపవర్గ ప్రాప్తియుతుండగుననియు, గట్టిగ భాష్య కారుఁడు "ఏకః శబ్దః సమ్యక్ జ్ఞాతః సుష్ఠు ప్రయుక్తః స్వర్గేలోకే కామధుగ్భవతి" యని పల్కియున్నాఁడు. ఇది నిక్క మగుమాట. "నాకమిష్ట సుఖం యాంతి సుయుక్తైర్వద్ధ వాగ్రథైః" అను మాట కర్థమును యోజించిన నెంతయేని భావము గలదు గదా?

అయ్యలారా! శబ్ద శాస్త్ర మచేతనము గదా? దీని కింతటి ఫలంబు గలదా యని యనుమానింపకుఁడు. శబ్దశాస్త్రమును మహాదేవునితోఁ బోల్చిన శ్రుతిం దిలకింపుఁడు.

"చత్వారి శృంగాత్రయో అస్యపాదా ద్వేశీర్షే సప్తహస్తాసో అస్య త్రిధాబద్ధో వృషభో రోరవీతి మహాదేవో మర్త్యాం ఆవి వేశ" దీనికర్థము భాష్యకారుఁ డీరీతి వివరించియున్నవాఁడు. చత్వా రిశృంగాణి: నాలుగు పదజాతములు (నామము, ఆఖ్యాతము, ఉప సర్గము, నిపాతము) త్రయోస్యపాదాః: లడాది విషయములు మూఁడు విధములు:—భూత భవిష్య ద్వర్తమాన కాలములు. ద్వేశీర్షే: నిత్యానిత్యములు. సప్తహస్తాసో అస్య: తిఙ్ఙాదులు సప్త విభక్తులు. త్రిధాబద్ధః మూఁడు స్థానములయందుఁ గట్టఁబడినవి. అనఁగా ఉరంబునఁ గంఠంబున శిరంబున నిబద్ధంబయినదనియర్థము. వృషభో రోరవీతి: శబ్దమును జేయుచున్నది. మహాదేవః మహాదేవుఁడు అనఁగా శబ్దము. మర్త్యాః: మనుష్యులను, అవివేశ: ప్రవేశించె అని విస్పత్తి వ్రాయఁబడియె.

"ఇద మాద్యం పదస్థానం సిద్ధిసోపాన పర్వణామ్
ఇయం సా మోక్షమాణానా మజిహ్మా రాజపద్ధతిః"

ఈశ్లోకమును మనంబునందిడి యమేయఫలదంబు వ్యాకరణం బని యెంచి స్వచ్ఛమై యకలుషంబగుభాషను బ్రయోగించి శాశ్వత కీర్తిని బొందఁ దలంపుఁడు. వ్యాకరణము కష్టమని తలంచి స్వేచ్ఛా చారులు గాక పెద్దల మార్గం బనుసరించుట శ్రేయస్కరంబు. దాన నైహికాముష్మికసుఖంబులు తప్పక కలుగును. పరమేశ్వరుఁడు లోకానుగ్రహతత్పరుండై సత్పథంబునకు విజయంబు గలిగించుఁ గాక!

"అమ్మడు."

తెన్నేటి వేంకట రామమూర్తిగారు బి. ఏ., బి. ఎల్.,

పిన్నిగారూ, మీ దగ్గిరైనా నాకథసాంతి చెడుకోలు చెడుకోవాలని ఏకో పుకోల్పుతూంది; క్షమించాలి నాసాహసానికి; చేసినహత్యకు కాళ్ళే కన్నీటి తో మీ పాదాలు కడిగి మీరు యిచ్చే క్షమాపణశాంతిలో నాజీవితము చాలిస్తా మని కాదు, యీ పాపాస్తురాలు యిల్లా వ్రాయడములో చేసిద్వైగ్యానికి కార ణము. మరొందుకో పూర్తిగా చదివి గ్రహించండి.

పిత్రుహంతకురాల్ని; యింకా యీగదిలో ఎమడుగుండా రక్తము ధారలు గట్టి ఎండుతూండడము మొండిగా, క్రూరంగా చూస్తున్నా. యిది లోకానికి వెల్లడి పరచండి. యిది నా ఆఖరు పాపకార్యము, పూర్తి అయింది; నా పాపాలన్నిటి కాశిక్ష ఇక్కడ అనుభవింపగలిగేలాలేదు. యింకో లోకంలో అయినా, మీరు నాతండ్రితో కాపురముచెయ్యనని, ఏప్పి మీవాళ్ళని పిలిపించుకుని, అల్లరిచేసి వెళ్ళిపోయి యింతవరకూ కనపడకపోయినా, పడేబాధ, అనుభవించే చిన్నతనమూ, దినదినమూ లోకానికి మొహముచూపలేక లోలోపల నిమిడుకునే దుఃఖములో, అపకీర్తిలో కృశించే హృదయము, వీటి నష్టము చేసుకున్నా. మిమ్మల్ని నిందించలేనివాళ్ళలో నొక్కతెను.

మీరు ఉన్న ఒకటి రెండు సంవత్సరాలు నాతో ఎల్లా మసలారో జ్ఞప్తికి వస్తూంది. కాని యిప్పుడైనా కనికరిస్తారని నాకు నమ్మకము లేకపోలేదు. నాపాడు ప్రఖ్యాతి?—పాడు జీవనానికి కారణము మానాన్నగారే. అల్లా అన్నానని ఎవ్వరైనా వింటే యింకోలోకంలో ఉన్నా నామీదకి వచ్చె త్తిపడ్తారు. అయినా స్పష్టముగా చెప్పాలి—నేనూ నాధర్తతో కాపురము చేశాను పదినెలల కాలము. తనకు వద్దంటూంటే, తనగుండెలో జబ్బు తెల్సికూడా నిర్బంధించి, అందరూ బలవంతంగా కట్టిపెట్టిన నామీద అనుమానించుకుని జాలి లేకపోలేదు. తన కాలపరిమాణము గుర్తించినట్లు బ్రతికుండే కొద్దిఘడియలూ వదలకుండా నన్నే లోకంగా, నా శుశ్రూషే శాంతిగా, నా సంతోషమే ఆశయముగా కాంచుకుని, పూర్తిగా తనప్రేమనంతా నామీద వర్షించేరు. నాకు స్వర్గము చూపించి, లోకంలో ప్రేమరుచులుమాత్రము చవి చూపించేరు.

కడసారికౌగలింతలో కఠినంగా, క్రూరంగా, ఏలోపల నామనస్సు బరువు చేత క్రుంగిపోయిన గుండెలతో అన్నారు—'సాధనముకోసము కట్టుకున్న నిను, నీ వాళ్ళకి, ధనము వదలిపోతున్నా' నన్నారు. నోటి పోటు గాయము యింకా మాన లేదు. మెరుగుతూంటుంది. 'అరెరో' అని క్రిందపడ్డా. మళ్ళీ లేచేప్పటికి, యింకా ఎక్కడ— అప్రేమయూర్తి, ప్రణయ సామ్రాజ్యచక్రవర్తి అంతరించిపోయేడు. యింట నీడ మారిపోయింది. యింకా బొంది యీడ్చుకుంటూ మిగిలాను నేను మాత్రము.

తరువాత పడ్డబాధ గ్రహించగలవూ? దినాలు తనబడి ఏకగ్రీవంగా ప్రేమ కోసము తల్లడిల్లిపోయే, కొట్టుకులాడే జీవాన్ని చూడలేకపోయేవారు మానాన్న, నాన్నగారూ. ఎల్లప్పుడు ఒక్కటేస్మరణ; ఒక్కటేఆవేశము; అతడు చూపిన ప్రేమగి, చేసినలాలన, ఒదలని చేతులస్పర్శసుఖము, ఆరిగిలని జ్ఞప్తికి వచ్చేకొలది, మండిపోయేహృదయము ఆర దనుకున్నా; నా బాధలని మూల్గులు వేసేవి; మా వాళ్ళని నాగాధవిశ్వాసాలకి పూడలెత్తేవారు.......

మా నాన్నగారు అప్పటి అజమాందారు స్నేహితుల్ని పిలిపించేరు; యింట నేను దిక్కులేనుగా. వంటది ఎప్పుడో వచ్చిపోయేది; దానినినేను. యితగాణ్ణి నాకు శుశ్రూష చెయ్యడానికి, సహాయ్యముగా యింట్లో మసలడానికి పిలిపించేరు. అతణ్ణి చూడ్డానికే నీకంతకోపమే, ఏం అపకారమైనా చెయ్యకపోయినా, మరి నన్నేం చెయ్యమంటావు? నా కంతవరకు యిష్టమైన వంటరితనము యిప్పుడు భయ పెట్టింది. ఎందుకో ఎవ్వరైనా దగ్గిరుండా లనిపించేది; ఎప్పుడూ అర్థరస్వరూ పము ఎదురుగా కనపడేది. నేనే యిష్టములేకపోయిన రంగయ్యని పిలిచేదాన్ని. కొన్నాళ్ళకి పరిచయబలములో అతడు కనడూకు పోయేడా, వచ్చేనాకా ఎదురుచూస్తూ కాదుకు కూర్చునేదాన్ని.

ఒకనాడు మొటారు దిగివచ్చాడు; తిన్నగా మేడమీదకే; ఎదురువెళ్ళి ఆ హ్వానిమిన్నాను. ఎవ్వరూలేరు; యిద్దరమూ ఆగదిలో, నాపూర్వపు సరకటింటిలో తలెత్తిచూస్తే నేను కట్టిన ఊలు పటాలు పిన్నపోయి వెక్కిరించుకున్నాయి. యీ స్నేహ మేంటూ అని, వెళ్ళి గభాలున పెద్దపటము చింపేసేను, ముక్కముక్క లుగా ఊలు సగముసగము వీడికిందికి పడింది, దానికి వెనక ఆనవాలాయులు భస్స అయింది; ఆవేళ దగ్గరలేదంటూంటే నాన్నగార్ని అల్లరిపెట్టి, పక్కయింటి ప్లీడరు గారిదగ్గర అప్పు తెప్పించి కుట్టింది; ఆ చినిగినముక్కలు పోగుచేసి, వాటి లో కన్నుని మొండిమొహము చూసేప్పటికి, అపుకోలేని ఏడ్పువచ్చింది. భో రుమని అన్నాళ్ళకి గొంతెత్తి తృప్తిగా ఏడ్చాను.

రంగయ్య గభాలునవచ్చి ఒళ్ళోకితీసుకుని, 'అమ్మడూ ఏం టిది,' అన్నాడు. ఉద్రేకములో 'పో' అన్నా. వదలలేదు. అతనిచేతుల ఒత్తిడి కొంత హాయి యిస్తూంది; ధైర్యముచేసి, గోరికేసి ప్రక్కగదిలో మంచముమీదికి పోయాను. నా న్నగారు వచ్చారు. ఏం చెప్పాడో, నాదగ్గరకి వచ్చి 'అమ్మడూ, తప్పు కదూ అతన్ని అల్లా చిన్నతనముచెయ్యడము' అని కోపముచేశారు. ఏం చెప్పేది నేను. అదిమొదలు అతనితో స్నేహానికి.

అయితే ఆస్పృశ్యబాధ హెచ్చించేస్తూంది. ఇంకాయింకా కోరుకున్నట్లు శాంతిలేక లొంగిపోయే, కాలిపోతూన్న! శరీరము పుంత మంటల్లోకి శాంతి కోసము పడే అల్లకల్లోలములో పూర్తిగా నశించిపోయింది. అర్థమయినా, అఖ రికి ఎల్లా పరిణమించిందో. నారి పర్యవసానము ఒకనాటిరాత్రి పన్నెండుగంట లకి అతడూ, నాన్నగారూ డాక్టరుని తీసుకరావడము.

తరువాత కొన్నినెలలు బాధపడ్డా. అతడు కనపడేవాడు కాడు. కొంత సంతోషమైంది. అతడంటే సిగ్గు, కోపము, అసహ్యము, బాధ ముసురుకున్నాయి నాలో. ఎప్పుడైనా కనపడినా, మొహముతిప్పుకుని మసలేదాన్ని. అతడూ నన్ను లక్ష్యముచెయ్యకే మసలాడు.

ఒకనాడు మావాళ్ళింటిలో పెళ్ళిసమయంలో పాటపాడుతున్నా. పక్క గుసగుసలు వినపడ్డాయి. అమ్మడు అనగానే పాట పూర్తిచేసి, పక్కగా వెళ్ళి నాజ న్మంలో ఒక్కమారు మాత్రము దొంగతనంగా విన్నాను వారి సంభాషణ. ఆరెరో, పూర్తిగా తెల్సు మీరందరికి నాకథంతా. అపడిన సిగ్గుని ఎన్ని విశ్వాసాలు తీర్చి పారెయ్యగలవు. ఒళ్ళు జిగ్గుమంది. లోకం యినా, నాపరంచి అనుకుంటూన్న వెక్కిరింపుమాటలు; నాళ్ళందరికీ అసహ్యమట నన్నుచూడడానికి, నాపాట వినడ ము పాపమట, యింటికి పారిపోయేను. నాన్నగారు రంగయ్యతో మాట్లాడుతూ కనపడ్డారు. వేరేసెప్పి చెప్పేను; యింకనేను బ్రతకాలంటే పెళ్ళిచెయ్యా' లని— ఎందుకో అదిమాత్రము నాకు మిగిలిన ఒక్కమార్గమూ యీ ఆరాటము, సిగ్గు, అపఖ్యాతి తప్పించుకు బ్రతకడానికి అప్పటిలో కనపడింది. 'ఛీ, పరువు ప్రతి ష్టలు తీసేయ్యడానికి' అని తిట్టేరు, కోపంగా అతనివేపు చూసి వెళ్ళిపోయేరు. అది మొదలు నా పాడు ప్రఖ్యాతి వింటూన్న కొద్దిమొండికత్తి జీవిస్తున్నా.

యింక నాన్నగారు మా అమ్మపోయిన దగ్గిరనుంచీ ఒంటరితనంలో ఎన్నా ళ్ళో చాలా బాధపడ్డారు. ఆమె పోయినది నాచిన్నతనంలోనే. నాన్నగారు నన్నూ తీసుకుని ఒకఏడు సీలగిరి, ఒకమారు పూనా, ఓమారు కలకత్తా యిల్లా దేశ్రిమ్మర్తి నట్లు తిరిగేరు. కలకత్తా వెళ్ళినప్పుడే యీ బంగాళీ అమ్మాయితో పరిచయమైంది. ఆమెకు నేనంటే ఎంతో ప్రీతి. వేసంగికి చల్లదనాని కని యిక్కడికివస్తా నని వ్రాసే ప్పటికి పీచిబడ్డుక యిల్లు కాళీచేయించి యిచ్చేశారు. ఆమెచేరింది అందులో, ఎంత మందో బంధువులతో దొంగతనంగా మానాన్నగారిని రానిచ్చేది. మెల్లగా ఆ యిల్లు యీమధ్యే రాయించేసుకుంది, యిప్పటిలో మనకి మిగిలిన ఆస్తి అంతా అదేకే.

బాగా ఆవేశము వృద్ధిఅయింది. ఇంటికివచ్చేరా ఏ బ్రాందినిపాయో మరుగు పరచిరి అంతే. నాకుకూడా కొద్దిగాపట్టి నేను వేసే గొంతులలో సంతోష పడే

వారు, యిల్లా గడుస్తూంది. ఇదంతా కనిపెట్టి, చుట్టాలు, స్నేహితులు అంతా బలవంతపెట్టి యీపెళ్లి నీతోచేశారు. ఎప్పుడూ అనుకునేదాన్ని అందులో అతడు సుఖ మనుభవించడానికి ఏమి హక్కు ఉందా అని.

దానికి తోడు కాలము గడుస్తూన్నకొద్దీ క్షీణించిపొయ్యే ఐశ్వర్యముతో యింట్లో కలవరము హెచ్చిపోతూంది; అది గుర్తించి సరిచెయ్యడానికి నేను ఎంత ప్రయత్నించినా సాధ్య మయిందికాదు. లేమి తరిమే అతిశయములోపడి పెద్దత్త మానాన్నగారు కొట్టుకుపోతున్నారు. మరింత చీకాకు, అల్లర్లు; యింట్లో అశాంతి ప్రబలిపోయింది. జీవిత మసహ్యమై పోయింది. ఎందు కిల్లా ఎవ్వరైనా బ్రతుకు సాగించడమో అర్థముకాదు.

ఒక్కటే యింకా ఆశ; మామామగారివాళ్లదగ్గరనుంచి రావలసిన ఆస్తి. అది ఏమవుతుందో.

ఇంతలోనే ఈ క్రొత్తపరిచయము. నీనిగురించి అప్పుడే విని ఉంటావు. యితనితో మొదటిసమావేశమునాడే ఏదో చిరపరిచితుడులా కనపడ్డాడు; పలకరించాడు; అనిర్మలమైన, సజీవమైన, ప్రకాశవంతమైన వదనములోకి నేను ఎల్లబారిన కోర్కెలతో మలినవంతములైన కళ్లతో చూడ్డానికైనా అధికారముందా అని భయపడేదాన్ని. తప్పించుకుని తిరిగేదాన్ని. కాని అతడు ఒప్పితేనా; ప్రేమదృష్టుల చల్లదనము పంపి, మండిపోతూన్న హృదయాన్ని శాంతిపరిచేడు; ప్రేమవాక్కులతో పర్వులెత్తే, దారితప్పిన ఆలోచనలని మార్గములోకి తెచ్చేడు. క్రొత్తగా ప్రేమకు అర్థము బోధచేసేడు.

స్నేహము ఎంత దూరపరచుదా మని ప్రయత్నాలు చేస్తున్నానో అంత బలపడుతూంది; అతని దివ్యవర్చస్సు ప్రకాశింపని కాంతి చీకటిలా ముంచేసి, కలవరపెట్టేది; అతనిరూపము, ఆదర్శాలు, మాటలు, ఆవేదాధ్యయనము,పూజ, స్తోత్రపాఠములు, యీక్రొత్త పరిచయము నీలోకమంతా నింద్యంగా చూస్తూంది. నలుగురూ మమ్మల్నిద్దరినీ అనుమానపరమైన చూపులతో చూడ్డము, చూసి భయపడ్డాను; కనకటి పెండ్లినాటి తలుపుపక్కమాటలు జ్ఞప్తికి తెచ్చుకున్నా. ధైర్యముచేసి ఒకనాడు పిలిచాను అతన్ని పెరట్లోపెద్ద చానమీదికి. నాకథ అంతా పూర్తిగా వెల్లడిపరచేను ఏమాత్రమూ దాచకుండా. దానితో నాగుండెబరువు కొంత తీరింది. నేను అతనినితెలుసుకోడానికైనా తగనని చెప్పి బ్రతిమాలాను, యింక కనపడకుండా మాయమై పొమ్మని నా లోకంలో నుంచి.

వస్తూ, మెల్లగా దగ్గరగా చేరిచెయ్యితీశాడు, యింక దూరముండడము చేతకాలేదు. ఆహా యింతకుముందు అనుభవించలేదు. స్పర్శమాత్రాన్న అలవడే సుఖము గ్రహించాను. ప్రేమ ఆక్షణ హెచ్చయిపోయింది.—యీ శరీరముమీద ఆపాన్నాల ప్రకాంతి ఆనందసమయములో అతడు ముద్రించిన ప్రణయచిహ్నాలు నాపాపాల నొక్కటొకటే పరిహారముచేసి పవిత్రపరుస్తూన్నట్లు సంతోషమైంది. శాంతిచేరింది; లేచిపోయింది హృదయమంతా క్రొత్త ఆనందంలో. గ్రహించుతావూ నేను పడిన ఆవేశము. 'స్నేహితులము మళ్లీ గడుపుదామన్నా' 'వీల్లేదు; వివాహబంధము నిన్ను నాదాన్ని చేసేయ్యాలి;

'లోకము మిమ్మల్ని హర్షించదు.'
'ప్రేమ ఆమోదించుతుంది; సర్వమూ
[illegible]లతో పెడకొంగ మవనీ !
వెళ్లిపోయాడు ఈవేళ పగలంతా !

మానాన్నగారు చాలా గగ్గోలుపడుతున్నారు. ఏదిమేదకి ఎవరెనో పంపించి రహస్యంగా సంభాషించుతున్నారు. ఇంట్లో నౌజల్లా పచార్లు; బంగాళా అమ్మాయిని తిట్టుతున్నారు. నేను నాసంగతి ఎత్తకూడ దని అసలు కనపడకుండా మసలుతున్నా. సాయంకాలము పిలిచేరు నాన్నగారు, యింకా ఎవరో ఉన్నారు. దావా కాగితాలమీద సంతకము చెయ్యమన్నారు. అతని మొహములోకి చూస్తే భయమువేసింది. సంతకము చెయ్యబోయేను. మళ్లీ అంతరాత్మ ఎక్కడనుంచో పలకరించింది. 'ఏంచేస్తున్నావు' అని దగ్గిరకిటికీలోంచి తొంగిచూశాను. క్రింద దూరంగా అతడే, తొందరగా, విలాసంగా, ఆలోచనల తీవ్రింలో నడచి పోతున్నాడు. నాన్నగారి వేపుచూసి ధైర్యంగా,'చెయ్యను, పెళ్లాడుతాను, నాకిది అక్కర్లేదు.

'చెయ్యవూ' ఘర్జించేరు. కాళ్లకిందనేల వణికినట్లయింది. కదలని చేతులతో సంతకము చేశాను. సాయంకాలమంతా ఏడ్చిన ఏడ్పు యిల్లా విసిరికొట్టింది. ఆప్రేమమూర్తి దర్శనమవగానే వెళ్లి ఆవిశాలవక్షములో తలఆనించి వెక్కివెక్కి ఏడ్చాను. ఏడుపులోతప్ప శాంతి కనపడలేదు. యిక్కడ, యీగదిలోనే, 'వీల్లేదు' అన్నాను, నాన్నగారిమాటలు యింకా గింగురుపెడుతూన్న భయములోని ఒణుకుతోనే, 'ఎందుకులేదూ; నువ్వు,నాదానివి కావాలి, అవుతావు, భయపడకు; కాలమును నమ్ముదాము'—అతని నమ్మకములో ఏం నిజము లేదూ; తీవ్రంగా ఆలోచించే వ్యక్తుల ఆశయాలు, నమ్మకాలు వృథా అవగలవూ. మాపట్ల అయినట్టేనా; వెళ్లుతున్నా అతన్నిచేరకపోను, ప్రేమలోకములో పాపాత్మురాలినైనా, అతని కోసరమేనా, మాకు సమావేశభాగ్యము లభింపకపోదు.

అప్పుడే నాన్నగారల్లా వచ్చారు. యీ వ్యవధీ, కాలక్షేపము, అసహ్యంగా ఉన్నాయి అంటూ వెళ్లి, వద్దంటూంటే పలకరించారు; ఆశ్చర్య మేంటో అని నిర్ఘాంతపోయి, చలనములేక, నిర్జీవశిలనై నిలిచి ఉన్నాను. నాకు తెలుసు, నాన్నగారు పడుతూన్న మహాందోళనము, బంగాళీ అమ్మాయిపట్ల ఘోరమైన శపథాలు, గగ్గోలు, పెద్దఘర్షణజరిగింది; ఆరెండు నిముషాలు ఒక యుగంలా ఉంది.

'అమ్మడూ' అని పిలిచేరు, ఆప్రియాహ్వానములో ప్రక్కకివెళ్లి నిలిచాను.

నన్ను ప్రేమించిన వేడిరక్తము, మొదటి గాఢప్రేమాలింగనముకోసము ఉబుకుచూ, ఉద్రేకపడుతూ పెద్దవర్షధారగా వచ్చి ముంచేసి తడిపేసింది. తొందరతొందరగా బట్టలోంచి శరీరాన్ని తట్టుతూ. ఆప్రేమవాహినిలో పవిత్రస్నానము చేశాను. ప్రక్కకి ఆవేశములో చూస్తే క్రిందపడిన శరీరముమీద వెర్రి చూపులతో నాన్నగా రున్నారు. కోపము రాలేదు, 'నాన్నా' అన్నాను.

'అప్పగించు, అల్లామాడకు,నన్ను చంపుకోడానికైనా శక్తిలేదు' అన్నారు.

ప్రియుని రక్తము కాలువలు కట్టి నాపాదాలు తడిపేసి. తేగురురంగు యిదని క్రొత్తకాంతి పాదాలకి పారాయణగా నిలిచి కళ్లని మెరిపించేయి. మహాశక్తి ఆవేశముపూని, నాలో ప్రకాశించింది. బట్టతడిలోంచి ప్రియుని ప్రాణాలు శరీరాన్ని నొక్కుతూన్నాయి. ఆబాకు అందుకున్నా. పూర్తి అయింది, శక్తిస్వరూపము; అందునుండి యింకా బొట్లు బొటబొట రాల్తున్నాయి. నేను చంపగలను అన్నా, ఆచప్పుడులో అర్థమయ్యేభావాల ఉన్మాదములో. పొడిచాను—తండ్రిని. అంతమొనరించాను; గిజగిజలాడుతూన్న హృదయబాధని.

పిన్ని యింకా కతినురాలిని వ్రాయమంటావు. ఏంగుండెలో గ్రహించి వాటికి తగినసమాధి యియ్యండి.

నీప మలా వెళ్లనట్టయితే తలుపుదిగించా; యీ నిమిషములో నీవుమాత్రము నీ భవిష్యత్తుజీవితములో భయంకరంగా కనపడితే తెగించి వ్రాశాను. యింకా ఆవేశంలోనే - కాని క్రొత్తవప్పుడే భావాలు పరుగెట్టుతున్నాయి.

అదుగో కదులుతున్నాయి చీకట్లో వారి శరీరాలు. భీకరంగాలేవు. రమ్మని పలకరించుతున్నాయి. అమహాసమాధి అవతలకలుసుకొని ప్రేమగా పిలుస్తున్నారు. ఆలస్యము చేస్తున్నా. ఎలా కలుసుకోవడము జ్ఞాపకముంది. నీకర్తవ్యము—

ఎవ్వరో తలుపుకొట్టుతున్నారు, తొందరపడతా, కలవా ! —అమ్మడు.

WHAT LODHRA IS AND WHAT IT IS FOR

స్త్రీలకు కల్గు సమస్త ఋతు సంబంధ జాడ్యముల పోగొట్టి రమణుల రక్షించును. వాడి గుణమును పొందినవారు ఈ ఔషధమును పలు విధముల స్తుతించి యున్నారు.

12 ఔ. బుడ్డి రు. 3-0-0
6. ఔ. బుడ్డి రు. 1-10-0.

కేసరి కుటీరం
ఆయుర్వేద ఔషధశాల,
ఎగ్మూరు. మదరాసు.
బ్రాంచి: బెంగళూరు.

సుఖతరమైనట్టి ఆరోగ్యమును
స్త్రీలు అనుభవింప వచ్చును.

ఆరోగ్యవంతులైన స్త్రీలు, లోధ్రమొక్కటియే, పలువిధములైన ఋతుసంబంధ వ్యాధులను రూపుమాపి హాయిని కలుగజేయునని యెఱిగి, లోధ్రనైపు, నెమళ్లు శరత్కాల మేఘముల వైపు స్వల్ప నీటిబిందువులకై మెడ లంకించినట్లు, అనందానందముతో మరలుచున్నారు.

లోధ్ర వారికున్న బాధలనన్ని పోగొట్టును. పరిపూర్ణారోగ్యమును సూచించు సొంపును, చక్కదనమును కలుగజేయును.

లోధ్ర, కేసరి కుటీరము, ఆయుర్వేద ఔషధశాల, ఎగ్మూరు, మద్రాసు, వారిచే మాత్రమే తయారుచేయబడు చున్నది. ఇతరు లెవరును దీనిని తయారు చేయలేరు. ఇంత ఔషధము లేవియు దీనితో సరిపోలవు.

కేసరి కుటీరము
ఎగ్మూరు, మద్రాసు.
అన్ని మందుల షాపులలో దొరకును.

బ్యాసెట్ బ్రాంది

బ్యాస్కెట్ బ్రాంది మిక్కిలి శ్రేష్ఠమైన సారాయము. సుప్రసిద్ధిచెందిన బ్రాంది దినుసులను తయారుచేయుటలో ప్రఖ్యాతివహించిన ఫ్రెంచిదేశములో తయారుచేయబడినది.

బ్యాస్కెట్ బ్రాంది ప్రసవించిన స్త్రీలపాలిటి అమూల్యపదార్థము. చిరకాలమునుండి జీరించిన జలుబును నివారించును. డాక్టర్లచే బ్రాంది ఉపయోగించుటకు సలహా యివ్వబడినచోట్ల దీనిని మిక్కిలి ధైర్యముగా ఉపయోగించవచ్చును.

బ్యాస్కెట్ బ్రాంది యితరములగు ప్రసిద్ధిచెందిన బ్రాందీలకన్నను బజారులో తక్కువ వెలకు విక్రయింపబడుచున్నది.

బ్యాస్కెట్ బ్రాంది బజారులో విక్రయముకు కొనిరాబడి నప్పటినుండియు, తనయందుగల సుగుణములచేతనే మిక్కిలి ప్రసిద్ధిజెంది ప్రజామోదమును సంపాదించి వన్నెకెక్కియున్నది.

నేడే ఒకబుడ్డిని ఉపయోగించి చూడుడు.

ఎన్. దేశాయిగౌండర్ అండ్ కంపెని,
జనరల్ మర్చంట్సు, అండ్ పర్వేయర్స్.

కాఫీ తేయాకువగైరా సరుకులు, ద్రాక్షరసములు, సబ్బులు, పేటెంటు ఔషధములు, పసిబిడ్డల ఆహార పదార్థములు మొదలైనవానిని నేరుగా తెప్పించి విక్రయించువారు.

టెలిగ్రాఫిక్ అడ్రస్:—"DASGOWD"
టెలిఫోన్ నెం. 2420.

నెం. 41 బందరువీధి, మద్రాసు.
బ్రాంచి. కోయంబత్తూరు.

'ఎస్' తరగతి రోడ్డురోలరు.

నీటిని-కట్టెను తక్కువగ వ్యయింపజేయుటయందు "మార్షల్సు" రోడ్డు రోలరులు ప్రపంచమున చాల ప్రసిద్ధిబడసినవి. జిల్లాబోర్డులు—మునిసిపాలిటీలు—పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటులవారు వీటినే ఉపయోగించుచున్నారు.

6,8,10 టన్నుల ఒక్కసిలెండరు మరియు టాండెము రోడ్డురోలర్లు స్టాకునందు సిద్ధముగానున్నవి.

క్యాటలాగులకున్ను, ఇతరవివరములకున్ను వ్రాయుడు.

మార్షల్ సన్సు అండు కో., (ఇండియా) లిమిటెడ్

9. సెకెండ్ లైన్ బీచి, మదరాసు.

బెజవాడ, కోయంబత్తూరు, తంజావూరు.

వారు, యిల్లా గడుస్తూంది. ఇదంతా కనిపెట్టి, చుట్టాలు, స్నేహితులు అంతా బలవంతపెట్టి యీపెళ్లి నీతో చేశారు. ఎప్పుడూ అనుకునేదాన్ని అందులో అతడు సుఖ మనుభవించడానికి ఏమి హక్కు ఉందా అని.

దానికి తోడు కాలము గడుస్తూన్నకొద్దీ క్షీణించిపోయ్యే ఐశ్వర్యముతో యింట్లో కలవరము హెచ్చిపోతూంది; అది గుర్తించి సరిచెయ్యడానికి నేను ఎంత ప్రయత్నించినా సాధ్యమయిందికాదు. లేమి తరిమే అతిశయములోపడి వెర్రి మానాన్నగారు కొట్టుకుపోతున్నారు. మరింత చీకాకు, అల్లర్లు; యింట్లో అశాంతి ప్రబలిపోయింది. జీవిత మసహ్యమై పోయింది. ఎందుకిల్లా ఎవ్వరైనా బ్రతుకు సాగించడమో అర్థముకాదు.

ఒక్కటే యింకా ఆశ; మామామగారివాళ్లదగ్గరనుంచి రావలసిన ఆస్తి. అది ఏమవుతుందో.

ఇంతలో ఈ కొత్తపరిచయము. నీనిగురించి అప్పుడే విని ఉంటావు- యితనితో మొదటిసమావేశమునాడే ఏదో చిరపరిచితుడులా కనపడ్డాడు; పలకరించాడు; అనిర్మలమైన, సజీవమైన, ప్రకాశవంతమైన వదనములోకి నేను ఎండిబారిన కోర్కెలతో మలినవంతములైన కళ్లతో చూడ్డానికైనా అధికారముందా అని భయపడేదాన్ని. తప్పించుకుని తిరిగేదాన్ని. కాని అతడు ఒప్పితేనా; ప్రేమదృష్టుల చల్లదనము పంపి, మండిపోతూన్న హృదయాన్ని శాంతిపరిచేడు; ప్రేమవాక్కులతో పర్వ తెత్తే, దారితప్పిన ఆలోచనలని మార్గములోకి తెచ్చేడు. క్రొత్తగా ప్రేమకు అర్థము బోధచేసేడు.

స్నేహము ఎంత దూరపరచుదా మని ప్రయత్నాలు చేస్తున్నానో అంత బలపడుతూంది; అతని దివ్యవర్చస్సు ప్రకాశింపని కాంతి చీకటిలా ముంచేసి, కలవరపెట్టేది; అతనిరూపము, ఆదర్శాలు, మాటలు, ఆవేదాధ్యయనము,పూజ, స్తోత్రపాఠములు, యీక్రొత్త పరిచయము నీలోకమంతా నిండ్యంగా చూస్తూంది. నలుగురూ మమ్మల్నిద్దరినీ అనుమానపరమైన చూపులతో చూడ్డము, చూసి భయపడ్డాను; సెనకటి పెండ్లినాటి తలుపుపక్కమాటలు జ్ఞప్తికి తెచ్చుకున్నా. ధైర్యముచేసి ఒకనాడు పిలిచాను అతన్ని పెరట్లోపెద్ద చానమీదికి. నాకథ అంతా పూర్తిగా వెల్లడిపరచేను ఏమాత్రమూ దాచకుండా. దానితో నాగుండెబరువు కొంత తీరింది. నేను అతనినితెలుసుకోడానికైనా తగనని చెప్పి బ్రతిమాలాను, యింక కనపడకుండా మాయమై పొమ్మని నా లోకంలో నుంచి.

నవ్వుతూ, మెల్లగా దగ్గరగా చేరిచెయ్యితీశాడు, యింక దూరముండడము చేతకాలేదు. ఆహాయి యింతకుముందు అనుభవించలేదు. స్పర్శమాత్రాన్న అలవడే సుఖము గ్రహించాను. ప్రేమ అక్షణ హెచ్చయిపోయింది.—యీ శరీరముమీద ఆశాస్నాల ప్రశాంతి ఆనందసమయములో అతడు ముద్రించిన ప్రణయచిహ్నాలు నాపాపాల నొక్కటొకటే పరిహారముచేసి పవిత్రపరుస్తూన్నట్లు సంతోషమైంది. శాంతిచేరింది; తేలిపోయింది హృదయమంతా కొత్త ఆనందంలో. గ్రహించుతావూ నేను పడిన ఆవేశము. 'స్నేహితులము మళ్లీ గడుపుదామన్నా' 'వీల్లేదు; వివాహబంధము నిన్ను నాదాన్ని చేసేయ్యాలి;

'లోకము మిమ్మల్ని హర్షించదు.'
'ప్రేమ ఆమోదించుతుంది; సర్వమూ
తూర్పతో పెదమొంగ మవనీ !
వెళ్లిపోయాడు ఆవేళ పగలంతా !

మానాన్నగారు చాలా గర్గోలుపడుతున్నారు. బీబిమేడకి ఎవరినో పంపించి రహస్యంగా సంభాషించుతున్నారు. ఇంట్లో రోజల్లా పచార్లు; బంగాళా అమ్మాయిని తిట్టుతున్నారు. నేను నాసంగతి ఎత్తుతాడ దని అసలు కనపడకుండా మసలుతున్నా. సాయంకాలము పిలిచేరు నాన్నగారు, యింకా ఎవరో ఉన్నారు. దావా కాగితాలమీద సంతకము చెయ్యమన్నారు. అతని మొహములోకి చూస్తే భయమువేసింది. సంతకము చెయ్యబోయేను. మళ్లీ అంతరాత్మ ఎక్కడనుంచో పలకరించింది. 'ఏంచేస్తున్నావు' అని దగ్గిరకిటికీలోంచి తొంగిచూశాను. క్రింద దూరంగా అతడే, తొందరగా, విలాసంగా, ఆలోచనల తీవ్రింలో నడచి పోతూన్నాడు. నాన్నగారి వేపుచూసి ధైర్యంగా,'చెయ్యను, పెళ్లాడుతాను, నాకిది అక్కర్లేదు.

'చెయ్యవూ' ఘర్జించేరు. కాళ్లకిందనేల వణికినట్లయింది. కదలని చేతులతో సంతకము చేశాను. సాయంకాలమంతా ఏడ్చిన ఏడ్పు యిల్లా నిసిరికొట్టింది. ఆప్రేమమూర్తి దర్శనమవగానే వెళ్లి అవికాలవక్షములో తలఆనించి వెక్కివెక్కి ఏడ్చాను. ఏడుపులోతప్ప శాంతి కనపడలేదు. యిక్కడ, యీగదిలోనే, 'వీల్లేదు' అన్నాను, నాన్నగారిమాటలు యింకా గింగురుమెదుతూన్న భయములోని ఒణుకుతోనే, 'ఎందుకులేదూ; నువ్వు,నాదానివి కావాలి, అవుతావు, భయపడకు; కాలమును నమ్ముదాము'—అతని నమ్మకములో ఏం నిజము లేదూ; తీవ్రంగా ఆలోచించే వ్యక్తుల ఆశయాలు, నమ్మకాలు వృథా అవగలవూ- మాపట్ల అయినట్టేనా; వెళ్లుతున్నా అతన్ని చేరకపోను, ప్రేమలోకములో పాపాత్మురాలినైనా, అతని కోసరమేనా, మాకు సమావేశభాగ్యము లభింపకపోదు.

అప్పుడే నాన్నగారల్లా వచ్చారు- యీ వ్యవధీ, కాలక్షేపము, అసహ్యంగా ఉన్నాయి అంటూ వెళ్లి, వద్దంటూంటే పలకరించారు; అధైర్య మేంటో అని నిర్ఘాంతపోయి, చలనములేక, నిర్జీవశిలనై నిలిచి ఉన్నాను. నాకు తెలుసు, నాన్నగారు పడుతూన్న మహాందోళనము, బంగాళీ అమ్మాయిపట్ల ఘోరమైన శపథాలు, గర్గోలు, పెద్దఘర్షణజరిగింది; ఆరెండు నిముషాలు ఒక యుగంలా ఉంది.

'అమ్మమా' అని పిలిచేరు, ఆప్రియాహ్వానములో ప్రక్కకివెళ్లి నిలిచాను.

నన్ను ప్రేమించిన వేడిరక్తము, మొదటి గాఢప్రేమాలింగనముకోసము ఉబుకుచూ, ఉద్రేకపడుతూ పెద్దవర్షధారగా వచ్చి ముంచేసి తడిపేసింది. తొందరతొందరగా బట్టలోంచి శరీరాన్ని తట్టుతూ. ఆప్రేమవాహినిలో పవిత్రస్నానము చేశాను. ప్రక్కకి ఆవేశముతో చూస్తే క్రిందపడిన శరీరముమీద వెర్రి చూపులతో నాన్నగారున్నారు. కోపము రాలేదు, 'నాన్నా' అన్నాను.

'అప్పగించు, అల్లామాడకు,నన్ను చంపుకోడానికైనా శక్తిలేదు' అన్నారు.

ప్రియుని రక్తము కాలువలు కట్టి నాపాదాలు తడిపిరి. జేగురురంగు యిదని కొత్తకాంతి పాదాలకి పారాయణగా నిలిచి కళ్లని మెరిపించేయి. మహాశక్తి ఆవేశముపూని, నాలో ప్రకాశించింది. బట్టతడిలోంచి ప్రియుని ప్రాణాలు శరీరాన్ని నొక్కుతూన్నాయి. ఆశాను అందుకున్నా. పూర్తి అయింది, శక్తిస్వరూపము; అందునుండి యింకా బొట్లు బొటబొట రాల్తున్నాయి. నేను చంపగలను అన్నా, ఆచప్పుడులో అర్థమయ్యేభావాల ఉన్మాదములో- పాడిచాను- తండ్రిని- అంతమొనరించాను; గిజగిజలాడుతూన్న హత్యబాధని.

పిన్నీ యింకా కతినురాలిని వ్రాయమంటావు- ఏంగుండెలో గ్రహించి వాటికి తగినసమాధి యియ్యండి.

పీపములా వెళ్లనట్టయితే తలుపుదిగించా; యీ నిమిషములో నీవుమాత్రము నీ భవిష్యత్జీవితముతో భయంకరంగా కనపడితే తెగించి వ్రాశాను. యింకా ఆవేశంలోనే - కాని క్రొత్తవప్పుడే భావాలు పరుగెట్టుతున్నాయి.

అడుగో కదుల్తున్నాయి చీకట్లో వారి శరీరాలు- ధీకరంగాలేవు- రమ్మని పలకరించుతున్నాయి- ఆమహాసమాధి అవతలకలుసుకొని ప్రేమగా పిలుస్తున్నారు- ఆలస్యము చేస్తున్నా- ఎలా కలుసుకోవడము జ్ఞాపకముంది- నీకర్తవ్యము—

ఎవ్వరో తలుపుకొట్టుతున్నారు, తొందరపడతా, శలవా ! —అమృదు.

WHAT LODHRA IS AND WHAT IT IS FOR

స్త్రీలకు కల్గు సమస్త ఋతు సంబంధ జాడ్యముల పోగొట్టి రమణుల రక్షించును. వాడి గుణమును పొందినవా రీ యౌషధమును పలు విధముల స్తుతించి యున్నారు.

12 ఔ. బుడ్డి రు. 3-0-0
6. ఔ. బుడ్డి రు. 1-10-0.

కేసరి కుటీరం
ఆయుర్వేద ఔషధశాల,
ఎగ్మూరు, మదరాసు.
బ్రాంచి: బెంగళూరు.

సుఖతరమైనట్టి ఆరోగ్యమును
స్త్రీలు అనుభవింప వచ్చును.

ఆరోగ్యవంతులైన స్త్రీలు, లోధ్ర యొక్కటియే, పలువిధములైన ఋతుసంబంధ వ్యాధులను రూపుమాపి హాయిని కలుగజేయునని యెఱిగి, లోధ్రనైపు, నెమళ్లు శరత్కాల మేఘముల వైపు స్వల్ప నీటిబిందువులకై మెడ లంకించినట్లు, అమందానందముతో మరలుచున్నారు.

లోధ్ర నారికున్న బాధలనన్ని పోగొట్టును. పరిపూర్ణారోగ్యమును సూచించు సొంపును, చక్కదనమును కలుగజేయును.

లోధ్ర, కేసరి కుటీరము, ఆయుర్వేద ఔషధశాల, ఎగ్మూరు, మద్రాసు, వారిచే మాత్రమే తయారుచేయబడు చున్నది. ఇతరులెవరును దీనిని తయారు చేయలేరు. ఇంత ఔషధము లేవియు దీనితో సరిపోలవు.

కేసరికుటీరము
ఎగ్మూరు, మద్రాసు.
అన్ని మందుల షాపులలో దొరకును.

బ్యాస్కెట్ బ్రాండి

బ్యాస్కెట్ బ్రాండి మిక్కిలి శ్రేష్ఠమైన సారాయము. సుప్రసిద్ధిచెందిన బ్రాండి దినుసులను తయారుచేయుటలో ప్రఖ్యాతివహించిన ఫ్రెంచిదేశములో తయారుచేయబడినది.

బ్యాస్కెట్ బ్రాండి ప్రసవించిన స్త్రీలపాలిటి అమూల్యపదార్థము. చిరకాలమునుండి జీతించిన జలుబును నివారించును. డాక్టర్లచే బ్రాండి ఉపయోగించుటకు సలహా యివ్వబడినచోట్ల దీనిని మిక్కిలి ధైర్యముగా ఉపయోగించవచ్చును.

బ్యాస్కెట్ బ్రాండి యితరములగు ప్రసిద్ధిచెందిన బ్రాండీలకన్నను బజారులో తక్కువ వెలకు విక్రయింపబడుచున్నది.

బ్యాస్కెట్ బ్రాండి బజారులో విక్రయముకు కొనిరాబడి నప్పటినుండియు, తనయందుగల సుగుణములచేతనే మిక్కిలి ప్రసిద్ధిజెంది ప్రజామోదమును సంపాదించి వన్నెకెక్కియున్నది.

నేడే ఒకబుడ్డిని ఉపయోగించి చూడుడు.

ఎన్. దేశాయిగౌండర్ అండ్ కంపెని,
జనరల్ మర్చంట్సు, అండ్ పర్వేయర్స్.

కాఫీ తేయాకువగైరా సరుకులు, ద్రాక్షరసములు, సబ్బులు, పేటెంటు ఔషధములు, పసిబిడ్డల ఆహార పదార్థములు మొదలైనవానిని నేరుగాతెప్పించి విక్రయించువారు.

టెలిగ్రాఫిక్ అడ్రస్:—"DASGOWD"
టెలిఫోన్ నెం. 2520.

నెం. 41 బందరువీధి, మద్రాసు.
బ్రాంచి. కోయంబత్తూరు.

'ఏస్' తరగతి రోడ్డురోలరు

నీటిని-కట్టెను తక్కువగ వ్రయింపజేయుటయందు "మార్షల్సు" రోడ్డురోలరులు ప్రపంచమున చాల ప్రసిద్ధిబడసినవి. జిల్లాబోర్డులు-మునిసిపాలిటీలు-పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటులవారు వీటినే ఉపయోగించుచున్నారు.

6,8,10 టన్నుల ఒక్కసిలెండరు మరియు కాంపౌండు రోడ్డురోలర్లు స్టాకునందు సిద్ధముగానున్నవి.

క్యాటలాగులకున్ను, ఇతరవివరములకున్ను వ్రాయుడు.

మార్షల్ సన్సు అండు కో., (ఇండియా) లిమిటెడ్

9. సెకెండ్ లైన్ బీచి, మదరాసు.

బెజవాడ, కోయంబత్తూరు, బెంగుళూరు.

[illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible]

BENGAL CHEMICAL & PHARMACEUTICAL WORKS, Ld., CALCUTTA.

ఆ శ్వి న్

బలవర్ధ కౌషధము

[illegible]

హేమోబిన్ షర్బత్

రక్తవృద్ధి యొనరించు రుచికరమైనషర్బతు రక్తశూన్యతను, నిస్సత్తువను తొలగించును.

[illegible]

వివరములకు వ్రాయుడు.

బెంగాల్ కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ వర్క్సు లిమిటెడ్ కలకత్తా

ప్రణయ బలి

మ॥ రా॥ రా॥ శ్రీ దువ్వూరి రామిరెడ్డి గారు

బచ్చెన పండుఁ గీర మటు భ్రాంతిమెయిం గనిపెట్టుకొన్న నా
పిచ్చితనంబు కొందఱకు వేడ్కయు, నా కనవాప్తిలజ్జయుం,
బచ్చని కోర్కెఱుం దెవులు బంధుహితాళికి జాలిఁ గూర్చి, పై
పెచ్చుగఁ దీఱరాని వెతవెట్టునొ జీవితశేష మంతయున్.

రాజరాజ హృద్దేశ విభ్రాజమాన
కమ్రనాయకమణి శుక్తి గనును గాని
మూల్య మెఱుఁగ ద దెంతటి మూఢమతియొ;
వింత యొనగూర్చెఁ బ్రారబ్ధ విలసనంబు!

ఈఁక లెదిగినఁ గనుదాఁటి యెగురు నంచు
తెక్కలను ద్రుంచెఁ బిల్లకు నొక్క పులుగు;
ఇదియె వాత్సల్య దృష్టాంతమేని యింక
స్వార్థపరతకు ముద్దుపేరబ్బినట్లు!

అతివ, యవివేక దూషితం బైన బంధు
జన సదుద్దేశమే భావి సమయ భోగ
భాగ్యములకు నిరోధక బంగమయ్యెఁ;
దల్లి విషపాత్ర నందీయఁ ద్రావ వలెనొ!

సదనురాగంబు పరిభవకృతి నొగిలియు
ద్వేషముగ మాఱఁబోదు పవిత్ర మగుట;
వే ఱొకని జీవితంబు నీ ప్రేమ కతన
సౌఖ్యపడునేని యది కొంత సంతసంబె.

మగనాలి వౌట, నాకుం
దగ దిఁకఁ దలపోయ నిన్నుఁ దరుణీమణి, నే
నగపడను దెరల మాటున;
విగతాశుని వీడికోలు వేడకు మింకన్.

కాని, యొకకోర్కె గలదు; నీ మానసమునఁ
బ్రణయ బలి రక్త ధార లార్ద్రముగ నున్న
మఱవఁ బోకు మత్ప్రేమసమాధిమీఁదఁ
గనికరంబున నొక బాష్పకణము రాల్చ.

సెలఁతా, భగ్నమనోరథుం డగుట నేనే గాని, వాంఛింపకే
కలిగెన్ నీ కమృతత్వసిద్ధి, కవితా కల్యాణ సౌధంబునన్
సెలకొంటం; గవియాత్మనుచ్ఛ్రిలవయోన్ నీతోడి సామాన్యతాఁ
జెలులక్లే నివసింతువేమొ యిల నక్షీణంబుగం జీకటిన్.

అన్నిదినాలు భావపటమందున నే లిఖియించుకొన్న య
భ్యున్నత భావిచిత్రము లొకొక్కటిఁ జింపి, నిరాశ మంటలం
దిన్నగ వైచి, పై కెగసి తేలెడు ధూమముఁ జూచి చూచి, మే
ల్కొన్నటు క్రమ్మఱం బడయఁ గోరుదుఁ గీలల రూపరేఖలన్.

అమలం బైన ప్రభాతరాగరసవిన్యాసంబునం బ్రేమ చి
త్రములన్ వ్రాసియు వ్రాసి యిప్పటికి వర్ణంబంతయుం, గుంచెయుం
హిమికాస్వచ్ఛచిదంబరంబు వ్యయ మాయెం; దచ్ఛ్రమప్ర ప్రమో
గమనీయం బగుసృష్టి నాయెదుట దగ్ధం బౌట కెట్లోర్తునో!

కవితలు వ్రాసి చింపునటు గాదు! హృదంతరలగ్నమైన యా
యువతి మనోహరప్రతిమ నూడఁ బెకల్చెదునప్డు జీవిత
ప్రవిమలరక్తపూరములు పై కెగఁజిమ్మెడు బాధ నోర్చుకో
నవునె విధాత, నీకయిన; నారునె గాయము; మచ్చమాయునే.

ఆశాభంగ కఠోరకర్తరికల నన్నంతంబు గావించి యా
వేశోన్మత్తతఁ ద్రొక్కినన్ సరియ! దుర్వీక్ష్యంబు కోటీ నసం
కాశ ప్రాభవ దివ్యతేజము మనఃకంజంబునన్ వెల్గెఁ; ద
ద్రాశీభూత పవిత్రశక్తి యగుటన్ దర్పింతువే దుర్విధీ?

తలవంపులు ఘటియించితె
పలునంతల సన్నగిలినవానికి; విధి, నీ
బల మెంతో దెలిసికొందును
గలకాలము నీకు నాకుఁ గలహము సుమ్మా.

కాలన్ రాచి విదల్ప నేఁ బురుగునే, కాలానలజ్యోతి యం
చేలా నీ వెఱుఁగంగలేవు; నిను నీసృష్టిం దుటారించి భా
వాలంబంబున దివ్యలోకములు రమ్యం బౌనటుల్ సల్పి నీ
యాలిన్ దొంగిలిపోయి మత్ప్రణయరాజ్యశ్రీ నొనర్తున్ విధీ!

తలఁపులయందె నా వెతను దాఁచెదొ డంగితిఁగాని, వాతసం
చలిత పయోధి వీచికల చాడ్పున రేఁగు విషాద మేచి, యా
కులమయి, గాధసంయమనకూలముఁ ద్రెంపి క్రమించెనాలుకం;
దలఁగెను దానఁ గొంతపరితాపము; నర్థవిముక్తి చేకుఱెన్.

కరుణను నా కయాచితముగా వరిపించిన నీవరంబులన్
మరలఁ బరిగ్రహింపుము రమాధవ, రమ్యకళావిభూతి, యం
బరచర భావలోలతయుఁ, బల్లవకోమలమా మనంబు దు
ర్భర రుజ లొంచు నైహిక నివాస మసహ్య మొనర్చ నెంతయున్.

గఱులను ద్రుంచి, నేలకును గాలికి బంధము వైచియుం, బయో
ధర రథ చక్రముల్ పగులఁ దాఁచి, తటిల్లత జాటఁ ద్రెంపి, క
ర్బుర రమణీయతా కిరణ రోధక మాఁ గవచం బొసంగి ప్ర
స్తర కఠినాత్మఁ జేసి నను సంపరణార్హు నొనర్పు మీశ్వరా.

కవితావల్లకి, క్రూర మా విధి తిరస్కారంబునన్ నీకు సం
భవ మయ్యెన్ హృదయాంతక వ్యథలు కావ్యాలల్లి పాడంగఁ జా
లు విషా దాంకిత గీతికారవళి! చాలున్ నిల్పు మాక్రోశ గా
న విమర్యాలలు! పూను మీ యచల మౌనన్యాసదీక్షాధృతిన్.

ఆ శీ ర్వా ద ము.

చెలియా, నిత్యశుభోదయంబు, సకలశ్రేయంబులున్, భోగముల్
విలసత్ ప్రేమ సదాభివృద్ధియుఁ, గళా విద్యాభిలాషంబు, ని
శ్చల మాంగల్యము, పుత్ర పౌత్రులును బజ్ఞా తారతమ్యోజ్జ్వలల్
వెలయన్, జీవిత యాత్ర మీ కిఁక సుఖాన్వీతంబుగా సాగుతన్.

గౌరీగర్వభంగము

కావ్య వ్యాకరణ తీర్థ పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు.

"యుక్తియుక్త ముపాదేయం బాలా దపి సుభాషితమ్"—అని పెద్దల అనుశాసనము. ఈసూక్తిని వాఙ్మయమువిషయమునఁ గూడ వర్తింపఁజేసినచో, రసభావసాధను లగు కవిజనుల కవితలు ఎంతున్నను సరసుల కానందదాయకములు కాకపోవు—అనువిషయము జ్ఞప్తికి రాకమానదు. ఆంధ్రవాఙ్మయమునందు నన్నయతిక్కనాదుల గసమహితమగు కవిత్వమున కెట్టిస్థాన మొసంగవలసి యుండునో పోతరాజు, శ్రీనాథుఁడు, సోమన, పెద్దన—మున్నగు పెద్దల సుధామాధురీసరీణము లగు రచనల కెట్టి పూజ్యస్థాన మ్పింపవలసి యుండునో, అక్షరాస్యత నెఱుగకయే తమంతతామ ఉద్బుద్ధములై పొంగి పొరలివచ్చు కవితాప్రవాహములను భక్తిశ్రద్ధాకాములచేత, నాంతరంగిక మగు అభినివేశమున, నిర్గళముగా లోకముల వెల్లివిరియించిన పామరజనుల రచనలను అట్టిస్థానమునే యొసంగి మనము చరితార్థులము కావలసి యున్నది. ప్రకృతము గ్రంథస్థముగాకయే ఇంతవఱకును పల్లెటూళ్లయందలి వృద్ధస్త్రీలు పరంపరగా కంఠస్థముచేసి కాపాడుచువచ్చిన అట్టి వాఙ్మయమునుండి యొకచిన్నబిందువును ప్రత్యేకించి చూపి చదువరులను ఉపాయనీకరించుచున్నాను. అది ఈగౌరీ గర్వభంగమే.

గౌరీగర్వభంగము—అనునది యొక పాట. చదువను వ్రాయ నెఱుఁగని మన ముసలమ్మలు భక్తితో పాడుకొనునట్టిది. చక్కని కవితాధారయును, పరిణతము అగు రససంపదయును సొంపిరివోవునట్టిది. నీతినిధానము. దీనికి గంగా గౌరీసంవాదము—అనియును పేరు కలదు.

పాటలోని కథాంశము:—గంగయును, గౌరియును, ఈశ్వరునికి భార్యలు. గంగ పెద్దది. గౌరి చిన్నది. సాధారణముగా చిన్నభార్యకు ఎక్కుడు స్వాతంత్ర్యత యుండుటయు, నందుచే సాపత్న్యము కాలూనుకొని చివఱకు అసాధ్యమైన ప్రాణగుటయు లోకసాధారణము. ఇట్టి పరిస్థితిచేతనే కాని మేలు లేదని రూపింపఁ దలచి ఈపాటను రచించినట్లు తోఁచుచున్నది, సవతితనము కారణముగా నిరంతరము గౌరి తనతో పెడవాదము లాడుచు. ఒకపాఱి బహిర్గ యగుట సంభవించును. గౌరిని ఎట్లైనను మార్గమునకు తేఁదలఁచిన గంగ అసమయమును కనిపెట్టి గౌరికి గర్వభంగము చేయుటకై తా సంతర్ధానము నొందును. అప్పుడు గౌరి బుఱు స్నానమునకై యుదకముల నన్వేషించి ఎచ్చటను గానక విసిఁవి అలసిపోయి—ఏమి చేయుటకును తోఁచక తనసమావిద్వారా శివునితో తన దుస్థితిని మొఱపెట్టుకొనును. పరమేశ్వరుఁడు గౌరికి గర్వపరిహారముఁ గావించి నీతిని ఉపదేశించి వికటత్వఫలమును నీతిరూపమున నను గ్రహించును. ఇది కథ. ఈకథను మన పూర్వస్త్రీలు భక్తితో పాటగా రచించుకొని పాడుకొనెడివారు. ప్రకృతము ఈపాటను వ్రాసినవా రెవరో తెలియదు. కనుక కవికాలకర్తృత్వాదివిషయముల నటుంచి మన మిఁక విషయమును చర్చింతము.

పాట

శివశరణు మాం పాహి శివశరణు శరణు
శివశరణు మాపాలి శివునికిని శరణు
గురుశరణు మాంపాహి గురుశరణు సోమా
గురుశరణు మాపాలి గురువులకు శరణు
మాఁ(శ)రణు మాపాహి మాఁశరణు శరణు
మాఁశరణు మాపాలి మాయలకు శరణు.

ఇది యీపాటకు మకుటము—అనికాని, లేక పల్లవి అని గాని చెప్పవచ్చును. దీనిని ఆయిదేసి వాక్యాని పదేసి చరణములకు (లైన్లు Lines) ఒక్కొక్కమాఱు మఱలమఱల పాడుచుందురు. ఇట్లు పాడుటచేత పాట వినుట కింపుగానుండుటయే గాక, కథాఘట్టములందు శ్రోతలు కొమ్మదిలో నిలచి రసాస్వాదమును చేయుటకు వీలు గలుగుచున్నది. కనుక మనము అవయవ ననుసరించే అఘట్టములను పఠించుచు నడతుము గాక.

ఎక్కడనే గౌరమ్మ ఎలకఁదిమీఁద
కోసెనే పూలన్ని కొమ్మలూ వంచి
ముడిచెనే అపూలు ముందుగా గౌరి
ముడువ మిగిలినపూలు మోదమున
బంగారుపళ్లెమున బాగుగా నుంచి
హంసగా పంపెనే గంగమేడలకూ
శివశరణు మాం పాహి శివశరణుశరణు
శివశరణు మాపాలి శివునికిని శరణు

రూపము భర్తృవాల్లభ్యము స్వతంత్రతా—అనేగుణములచే కొమరొప్పెడి గౌరి గంగకంటెను ముందుగా లేచినది. మహోత్సాహముతో బాలభావమును వీడని ప్రాయపు టభిమానములో తనకు చేతికందినిపూలను సయితము నంది నెక్కి మంచి పరిమళము గల పూలను అన్నిటిని తానే కోసినదట. అంతలోఁ బోక అందులోఁ గల మంచిమంచి విరులను తాను ముందుగా ముడుచుకొన్నదట. ఆపైని ముడువఁగా మిగిలినపూవులను (తన్నదికదా మునిసవతి యని కాఁబోలు) భర్తృవాల్లభ్యగర్వసూచకముగా తనసవతికి ఇచ్చి గమ్మని, బంగారుపళ్లెములో నుంచి గంగమేడకు హంసగా పంపినదట! ఇందులో వున్న 'బంగారుపళ్లెము హంసు' అనేమాటలు గంగకు ఈర్ష్యాభిమానము లనెడి గంగకెత్తుల నెత్తించుటకేమో యని చదువరులకు అనుమానమును పుట్టించుచున్నవి. ఎందువల్లననగా— సపత్నీజన భుక్తనిర్ముక్తము లగు అనులేపాభరణాదులు సాధారణముగా మానోద్దీపకము లగుననునది ఆలంకారికసంప్రదాయము. ప్రపంచస్వభావము. ధనికుల వల్లభలు ప్రాయః ఇట్లే చేయుచుందురు కాఁబోలు. ఎట్లైననేమి- ఈపూవులు పంపుట అనేమిషతో గౌరి పైకి బంగారుపళ్లెముల హంగును చేసినను, అంతర్యమునందు సపత్నీజనసంతాపమే తనమనోరథసర్వస్వ మని తలంచుటను చెప్పకయే చెప్పుచున్నది. ఇఁక గంగను చూచెదము. ఆమె గౌరికంటెఁ దక్కువా? ఏమనుచున్నదో వినుఁడు.

వాడుపూ లంపిన వనిత యెవ రమ్మా?
వదలుపూ లంపిన వనిత యెవ రమ్మా?
వాలియుంటే తనకు సరిగ చూడాలె
నాలుసుంటే తానె సరికొల్లలాడు.

శివశరణు మాంపాహి శివశరణుశరణు
గుహశరణు మాంపాహి............

గంగకు సవతిచేసిన ఈసత్కారము చల్లనికోఁతగా పరిణమించినది. కాని తాను వయసునఁ బెద్ద. పడుచుప్రాయమునఁ దుండుడుకెత్తిన గౌరితో సమముగా గచ్చుకొట్టుటకు నిచ్చ లేనిది. కాని సవతితనము ఎంతటి శాంతమతులనైనను చురచుర లాడించునట్టిది. తన కెంతగ ఇష్టము లేకున్నను, కొలఁదిగానైనను, తన యాధిక్యమును చూపక తప్పదు. మఱొక విషయ మేమనఁగా గౌరివలె తాను అగ్నిసాక్షికముగా పరిణీతురాలు కాదు. చేపట్టినది.కనుక ఒకింతజంకుతోనే మెత్తనిమాటలతో బయలు పల్కుచున్నది. "మాకు అగౌరవముగా ఈవాడుపూవుల నంపిన దెవ్వరు? మాయందు తనకెంత ఆదరము కలుగకపోయినను, తమతో మేము సమానులము కాము—అనుఅభిప్రాయము ఉన్నప్పుడును ఇట్లు చేయుట తగదు. ఎవరిఆధిక్యము వారిదే. తనకు ఆధిక్య" మున్నచో తానే దానిని కొల్లలాడఁదగునే కాని సమానుల నిట్లు! అవమానించుట తప్పు—" అని అనీఅనకట్లు జనాలు చెప్పింది.

ఎట్టిలయినను గిల్లి కజ్జాపెట్టుకొనఁదలఁచినవారికి ఈపాటి సమాధానములు రుచించునా? ఎట్లైనను కవ్వించి మూల నున్నవారిని ముంగిలికీడ్వవలసి యున్నది. గౌరి స్వాతిశయముతో ఉన్నదని ఇదివఱకే మన మెఱుఁగుదుముకదా! అదంథముగా నాటినబీజమున శివుడామె దోహదప్రాయముగా అనుచున్నది. ఏమనీ?—వినుఁడు.

పరికొల్ల లాడను పరిగాన వటవే?

అని. ఈమాట అగుటకు చిన్నదే; కాని ఈర్ష్యాగ్నిని గనుల్చుటకు అమోఘమైన కణికగా అయినది. 'ముందు వచ్చిన చెవులకంటెను వెనుక వచ్చిన కొమ్ములు వాడవు'—అనునట్లు నాకంటెను ఎంతో వెనుక వచ్చిననీకు ఇంతటి అతిశయమా? ఎవరి హెచ్చుతగ్గులు అయినను ఈఒక్కవిషయము నాలోచించినఁ దెలియరాదా? చూడుము ఆలోచించి?—అన్నది. ఏమనీ!

పరిదానఁ గాకున్న శివుఁ డేల తెచ్చు?
శివుఁ డేల తెచ్చునే? జగ మేల మెచ్చు?
శివుని చిన్నాల! నాచిట్టిచెల్లెలా!

గంగ చేసినయీప్రశ్న గౌరికి గొంతుకపట్టుకొన్నంతపని చేసింది. జవాబుచెప్పుటకు ఏవిధమునను పాలు పోలేదు. ఇట్టిసందర్భములలోనే కదా మనోవిజ్ఞానవేత్తలు అన్నారు—ఏమని? శేషం కోపేన పూరయేత్—అని. మీరును అనుసరించియే గౌరి—ఏమి జవాబు ఇవ్వగలిగెనో ఊహించుకొనవచ్చును. కాని, ఊహాయేల?— వినండి!

అన్నమాటకు కోప మతిశయింపంగ,
తన్నె సవతిని గుండె తల్లడిలి పగుల.

అహా! గౌరి మాపిరిథాస్తర్యము ఎంత అంకుశేనిది! అనాలోచితముగా ప్రవర్తిల్లినది. ఇది నిజముగా పడుచున కృపనియే గదా! ఈవిషయము నిట్లుంచి గౌరిచేసిన యీచేష్టకు గంగ యెట్లు ప్రత్యుత్తరమిచ్చినదో మనమనస్సులు తెలియ నుత్సహించుచున్నవి. గనుక పిమ్మట చదువుదము. అప్పుడు గంగ—

అక్కా మీపాదాల రాలిన మన్ను
చక్కని యక్కాలు సవరింపఁ దెన్ను.
సందులను గట్టిస్తు గొందులను గడుదు,
కొడుకు వీరన్నకు కోటలను గడుదు
కోడలు బుద్ధికి మేడ గట్టిస్తు
బసవన్న పడుకను పంచటమొగడుదు
శివపూజగద్దెల చెలఁగఁ గట్టిస్తు
నీయాన సరిగద్దె నీకుఁ గట్టిస్తు.

అన్నది. ఈమాటలలో గంగ చక్కనినేర్పు చూపినది. నేర్పనిన నేర్పా? భగ్గుభగ్గుమనుచున్న క్రోధాభిమానములను పదిలముగా పచ్చగడ్డితో చుట్టి పట్టినది. చెవికి చుట్టుమనుటయేగాక, గుండెలు పగులునట్లు తాఁకినతాపును తియ్యని పీఁచోపులతో వెనుకవట్టించుచున్నది. తన్నిన తన్నునకు ఇనుమడిగా మాలు తన్నులను తన్ని వన్నె కెక్కవలసిన వన్నెలాడి, అతన్నును సన్నఁగా జారవిడిచి, అంతలోఁ బోక, అతిసున్నితముగా - అమన్న తనయక్కలను తీర్చఁజాలుట కొక తెన్నుగా నర్పొర్ప ననియు, దానితో సందులు గొందులు మాత్రమే గాక కొడుకువీరభద్రుఁడికి [ఇచ్చట కొడుకు—అనేమాట తనకు సవతులకుం డెడి ఈర్ష్యలేదని వెల్లడించుచున్నది.] కోటకూడ కట్టింపఁగలదఁట! కేవలము ఇంతతో వదలిపెట్టినదా? లేదు. విఘ్నేశ్వరునిభార్య యైన బుద్ధికి (ఈయనకు సిద్ధి, బుద్ధి—అని ఇద్దరు భార్యలు.) మేడను, బసవన్న పరుండుటకు చక్కని అఱుగును శివునికి పూజకై గద్దెలను (సింహాసనములు)—ఇంకా గౌరికి కూడా [తనతోఁబాటుగా] ఒక సరిగద్దెను గట్టించునఁట!

భేష్! ఎంతచక్కనిజవాబు! సుభాషితములగు విమర్శకులనిగాని, [చక్కగా మన కీ కాలమున బోధపడుటకై చక్కఁదనంతవేసిన క్ష్వేనామాత్ర లనిగాని వీనిని మనము ఎన్నవచ్చునుగదా!]

ఇఁక నిట్టిస్థితిలో గౌరిని పోలినమేధావిని ఏమన్నదని చదువరులు త్వరపడెదరు కాఁబోలు! అట్లైన వినుఁడు.

సరిగద్దె కట్ట నాసరిదానవటవే?

ఇది ఇంతకుముం దొకసారి అనినమాటయే. కాని, ఇచ్చటిపరిస్థితి వేఱు. సవతిపైఁగల క్రోధమును కాలితాపుతో ప్రతివచనీకరించియు, ఆక్రోశము తనివి నకయును, అంతకంటె ప్రతిక్రియ తాను చేయఁగలదియు లేకయును, జేవురించిన కనులతోను కటకటపడెడి భ్రూకుటితోను తాపుతినిన ఆఁడుత్రాచువలె బుసకొనుచు నిల్వఁబడియున్న స్థితిని ఇది యిచ్చట వెల్లడించుచున్నది.

ఇఁక గంగస్థితి పరికింతము. ఆమెయఁ గొంచెముగొంచెముగా విజయసూచనము కన్పట్టుచున్నది. కనుకనే ఆమె తనశాంతమునకు ఊత నేర్పరచుకొనుచు క్రోధాభిమానముల గ్రుడ్డివారిన గౌరి ఒక చేయిపట్టిమాపఁ దలఁచినట్లున్నది. కావున నామె వెనుకటిజవాబునే ఇఁక నొకమాఱుకూడ విన్పించుచున్నది.

సరిదానఁ గాకుంటె శివుఁ డేల తెచ్చు?
శివుఁ డేల తెచ్చునే జగ మేల మెచ్చు?

శివశరణు మాంపాహి......
శరణు.

పాపము! గౌరి మఱల ఈజవాబే వచ్చునని తలంపలేదు. కాని ఒకమాఱు పరాస్తమయినను మఱల ఈప్రశ్న యుదయించుటతోనే ఆమెకు పూర్తిగా కోపవు కావిరి గ్రమ్మినది. కనుక ఆమె మఱి, ఆలోచనములేకుండఁగా వెనుకటికన్న మిన్నగా ఆజవాబే చెప్పినది. ఏమి టనఁగా—

శివుని చిన్నాలని నీచెల్లి ననుచు
తన్నెకే సవతిని తలపఁట్టు గాలి.

మఱల గంగ కూడ మతింత చిగుర్తించింది. కనుక ఆమె ఇట్టి జవాబునకు వెనుకటి యట్టులనే—

రమణి! నీపాదాల రాలినపండ్లు
కూర్చుండి యేరిస్తు గుండుగంపలకు,
నిలుచుండి యేరిస్తు నిలువుగంపలకు
పరుండి యేరిస్తు పాటిగంపలకు
పిన్నలకు పెద్దలకు పెడుదు పంచంగ.

అని అన్నది. గంగయొక్క జాణతనము సాటిలేనిది. గౌరి తన్నినతన్నునకు తనతల లోఁగల పండ్లు అన్నియు రాలినవఁట! (ఇది సరస మయిన అధిక్షేపము.) అవిధముగా పండ్లూడఁదన్నుట తనపాలికి పరాభవము గాకుండుట యట్లుండ—పైగా అది భాగ్యము కూడ అగు ననియును, అభాగ్యమును కేవలము తా నొక్కర్తుక మాత్రమే గాకుండ పిన్నలు పెద్దలు—మున్నగు సందఱును బంతికలియునట్లు గుండుగంపలతో- నిలువుగంపలతో- పాటిగంపలతో ఏరించి పంచిపెట్టెద ననియును జవాబు. ఎంతగడుసరిజవాబు! మాటలు అన్నియు నన్ని ఫిరంగి పేలుటలే కదా!

ఇంతవఱకు నోటిఆక్రోశమున కారాటపడుచున్న గౌరికి—కొంచెము వాటమయిన పట్టు చిక్కినది. పిన్నలకును పెద్దలకును సమముగా పంచుట—యను మాటపట్టు ఆమెకు దొరకినది. గనుక ఇఁక ఆమె తడవుకొనకుండ —

పిన్నలకు పెద్దలకు పెట్టెదే పంచి?
పసిబిడ్డ బాలాది నే పంచి పెడుదు.
సరి పంచిపెట్ట నా సరిదాన వటనె?

అనినది. గౌరి యీమాటుకూడ ఇట్టిజవాబే చెప్పుటచేత గంగకు అలుచు చిక్కినది. ఒకపద్ధముగా గొంతెమోటమికూడ ధ్రువపడినది. సరియైనజవాబు లేనప్పుడే కదా ఈరీతి పిష్టపేషణము కలుగును.

ఈ సంగతిని గంగకూడ కనిపెట్టినది. ఇఁక గౌరి తనమాటకు బదులు చెప్పలేక మొండితగవు ఆడుచుండుటను ఆమె గుర్తించి ఇఁక నంతతోఁ దాను అచ్చటినుండి తొలఁగి పోవఁ దలంచినది. కాని మాఱు పల్కకయే పోయినయెడల—గయ్యాళియగుగౌరి తనపై గెలుపుమి పెట్టునేమో యనుకొనుచు—

సరిదానఁ గాకుంటె శివుఁ డేల తెచ్చు!
శివుఁ డేల తెచ్చునే జగ మేల మెచ్చు?
శివుని చిన్నాల! నా చిట్టిచెల్లెలా!
అనుచునే గంగమ్మ చనెను మేడలకు.

వెళ్లినది. సరి యిఁక నాలస్య మేల? గౌరియును ఇటుపైని చేయునది లేక వెళ్లిపోయినది తనయునికి! కాని ఆమెమనసునకు మాత్ర మిది మఱపురాలేదు. పాటలో నిచ్చటికి రచన తెగినది. కనుక కవి దాని నిటుపై నతుకుచున్నాఁడు:— చూడుఁడు.

అంతఁ గొన్నాళ్లకు వింతగా, గౌరి
చింతింప నొకనాడు చెంగు తా మాసె
కన నీటిజాడలు కానరా వాయె,
కొడుకు వీరన్నను కొమరొప్పఁ బిలచె.

ఇంతలో గౌరికి చెంగు మాసినదఁట! [చెంగు (చెఱఁగు) మాయుట యనఁగా నాఁడువారు బహిష్టలగుట.] చెఱఁగుమాసిన నాల్గుకొజాలును మెల్లఁగానే గడచినవి. కాని అయిదవనాఁడు స్నానదినము. ఆనాఁడు నీరెట్లు? గంగతో తాను కలహించినదిగదా! నీళ్లనాడనిది పవిత్రత గల్గదు!—మఱి కర్తవ్య మేమి?— అని గౌరి ఆలోచించినది. "గంగ అమాయకురాలు. అల్పకోపం.గనుక దూరమున నెక్కడైనను వెళ్లి దాగియుండవచ్చును" అని తలంచినది కాఁబోలు. కనుకనే ఆమె అనుచున్నదిగదా తనకొడుకు వీరభద్రునితో—

రావోయి వీరన్న! రాజశేఖరుఁడా!
వయసుతో వర్ధిల్లవయ్యా వీరన్నా!
ఇది స్నానవేళగా మరి నెన్న మన్నా!
ఉదకాలజాడలు వెదకు మాయన్నా!

అని అనినది. వీరభద్రుఁడు తల్లిమాట జవదాఁటని తనయునివలె కానవచ్చుచున్నాఁడు. కనుకనే- ఆయన తల్లికై బయలుదేరినాఁడు. కేవలము బయలుదేరుటమాత్రమేనా? ఎంతలేసి ప్రయాసము పడుచున్నాఁడో- ఆతల్లి కొఱకు! చూడుఁడు!

అటుఁబోయి వీరన్న ఆకొలను చూచె
ఆకొలని ఉదకాలు దాచింది గంగ.
ఇటుఁబోయి వీరన్న ఈకొలను చెమా
ఈకొలని నీరంత దాచింది గంగ.
చిలుకసముద్రాన్ని చేరఁబోవంగా
చిన్నమెత్తునీళ్లు చెప్పఁగా లేవు.
పాలసముద్రాన పలిమెడు లేవు
వెదకిన నెటఁగూడ నుదకము లేవు.
ఈ (వి)బూదిగుండాన నింకిపోయినవి
మల్లయ్యగుండాన మఱఁగిపోయినవి
సవతులగుండాన చట్టువాతినవి
వెన్నెనే వీరన్న వెనుకకు మఱలి.

వీరభద్రుఁ డిట్లు వెదకివెదకి వేసారి వట్టిచేతులతో వచ్చినాఁడు. గౌరికి అభిమానక్రోధాదు లలముకొనసాగినవి. కాని ఏమిచేయఁగలదు? ఏమి చేయుటకును అది సమయమా కాదు. అప్పు డిఁక విధిలేక శాంతివహించి ఆవీరభద్రుని తనతండ్రియైన దక్షునొద్దకు పంపుచున్నది.

ఉదకాల జాడలు కానరా వాయె
తుది నెట్లు గాంతునో తోయము నేను,
దక్షుమేడలదాక పోయి రా కొడుకా!
పోయి దక్షునికి ఈపారుపు జెప్పుమురా!
దయపుట్టఁగాఁ జెప్పు తాతతో నీవు
అయిదుదినములఁబట్టి స్నానమే లేదు.
అఱుదినములు గడచె హరుపూజ చేసి
శివపూజ మాతల్లి చేయలేదనుము
కఱవయ్యె నని చెప్పు కానిని నీళ్లు.

అని తండ్రికి కబురు చెప్పుమనుచున్నది. అంతట వీరభద్రుఁడును బయలుదేరి—

కొమరొప్ప వీరన్న గునకనడకలతో
గుజ్జుమామిడి దాఁటి గులిబెంద దాఁటి
బల్లెంబు శూలంబు పట్టి యిరుకేల
రాక్షసుల మర్దించు రాణ నొప్పారి
వెళ్లెనే వీరన్న దక్షుమేడలకు

అని ఇంత అట్టహాసముతో దక్షుని యునికిపట్టునకు వెళ్లినాడు. అప్పుడు మనుమని జూచి మహానందముతో—

రావోయి వీరన్న రాజశేఖరుఁడ
ఎన్నఁడు నామీఁద లెఱుఁగవే తండ్రీ!
ఏమి పని కొస్తివో ఎఱిఁగింపు తండ్రీ!

అన్నాఁడు. వీరభద్రుడికి కొంచెం తెసలిక చిక్కింది. అప్పుడు—

అయిదుదినములబట్టి స్నానంబు లేదు
అఱుదినములబట్టి హరుపూజ లేదు
శివపూజ మాతల్లి చేసికోలేదు
ఉదకాలజాడలు కానరా వాయె
ఉదకాలజాడలు మి మ్మడుగు మనెను.

అని చల్లఁగా మెల్లఁగా చెప్పినాఁడు. పాపం కూఁతుకు వచ్చినచిక్కులు తొలగించవలసిన బాధ్యత ఆకాలమునకూడ నున్నందుననే కాఁబోలు—దక్షుఁడు అమిత తత్తఱపాటుతో,

అటుపోయి దక్షుఁడు ఆకొలను జూచె
ఆకొలని ఉదకాలు దాచింది గంగ
ఇటుపోయి దక్షుఁడు ఈకొలను చూచె
ఈకొలని ఉదకాలు దాచింది గంగ.

పాపము. ప్రజాపతితర్వాత సృష్టికర్తృత్వమునకు చాలినవాఁడు దక్షుఁడు. ఈయన ఉపప్రజాపతులలో(అనఁగా ఉపబ్రహ్మలలో) ప్రధానుఁడు. గౌరిగాక(పురాణముల ననుసరించి దక్షునికి కూఁతురుగా పుట్టి శివుని చేపట్టిన దాక్షాయణి, లేక సతీదేవి అని ఈమె నిజ మగు పేరు. అయినా పాటలో అభేదమును పాటించినట్లున్నది.) ఈయనకు ఇంకను పెక్కురు కూఁతుండ్రు కలరు. అశ్విని మున్నగు నక్షత్రములరూపుతో చంద్రునకు భార్యలుగా పేర్కొనంబడిన దివ్యతేజశ్శాలినులు

ఇర్వదియేడుగురు నీ దక్షప్రజాపతికి కూతుండ్రే. వీరందఱికంటెను గడగొట్టు దగుటచేఁ గాఁబోలు గౌరియెడ దక్షున కింత మక్కువ! తనముద్దులకూఁతున కీలోపము గల్గినను తనదిగా నితఁడు భావించినాఁ డనక తప్పదు. గనుకనే అమితముగు జాడావిడితో ఆకొలనులు ఈకొలనులు గాలించినాఁడు. కాని ఫలము ఎప్పటట్లే!

అప్పుడు దక్షునకు విస్మయమును వెఱఁగుపాటును కోపమును కూడ వచ్చినవి. గంగ కావలయు నని ఈమోసము చేసియుండవచ్చు ననుకొనుచున్నాఁడు. చూడుఁడు. అప్పటి ఆయనస్థితి ఎట్లున్నదో?—

గంగ కీయధికార మెవ రిచ్చినారు?

ఈప్రశ్నకు జవాబు చెప్పుట కచట నెవరున్నారు? ఎవ్వరు లేరు. తర్వాత ఆశ్చర్య మలమికొనుచున్నది.

చిలుకసముద్రాన చేరఁడు లేవు
పాలసముద్రాన పలమెఁడు లేవు.
విభూతిగుండాన నింకి పోయినవి
మల్లయ్యగుండాన మఱఁగిపోయినవి
సవతులగుండాన చట్టువారినవి.

ఎంతవింత! తెచ్చుపాటు గదిరినదక్షునిహృదయమునకు తనకుగల సృష్టికర్తృత్వశక్తి స్ఫురించి యుండవచ్చును. దానితో ఆయనకు కొలఁదిగా పట్టింపుకూడ నెట్టుకొని నట్లు ఉన్నది?

కావిళ్ళ నంచెపై కాశి పంపింతు
గంగలో ఉదకాల కట్టి తెప్పింతు.

బలే!—ప్రతిజ్ఞ! ఇఁక ఆలస్య మేల జరుగును? అదిగో దక్షుఁడు

కాశికావిడి గట్టి కాశికే పంపె.
గంగకావిడి గట్టి గంగకే పంపె.

మహాప్రయత్నముతో కాశికావళ్లు గంగకావళ్లు అంచెలమీఁద పంపుచున్నాఁడు. ఫలిత మెట్లుండునో అందురా?—వినుఁడు.

కాశిలో నుదకాలు కళ్ళఁబడవాయె.
గంగలో నుదకాలు కానరావాయె.
అంచెకావిళ్ళన్ని అటుతిరిగివచ్చె.
కొంచెమైనా నీళ్లు కూడ లేపోరు.

అయినది. దక్షునిప్రయత్నము కూడ మఱి ఇఁక గతి యేమి? ఆలోచించినాఁడు దక్షుఁడు. రసవర్గములగు నీళ్లు దొరకనప్పుడు ప్రత్యామ్నాయముగా పాలుపెరుగు నేతులు వాడవచ్చు నని తోచింది. ఇవికూడ శుద్ధిహేతువులే కదా! కనుకనే—

పట్టించు పదివేల పాలకావిళ్లు
నెట్టించు పదివేల నేతికావిళ్లు
పెట్టించు పదివేల పెఱుఁగుకావిళ్లు.

అన్నాఁడు. అహా ఏమి రాజసము! ఎంతటిదర్జా! రాజు తలచిన దెబ్బలకు కొదువా?—అన్నట్లు సృష్టికర్తతర్వాత సృష్టికర్తంతటివాఁడు. దక్షుఁడు తల ఏవ తర్వాత—ఇఁక అడ్డేమున్నది?

పాలకావిళ్లొచ్చి పందిళ్ళ దిగెను,
నేతికావిళ్లొచ్చి నెలవులను దిగెను,
పెరుగుకావిళ్లొచ్చి యరుగులను దిగెను,

ఏమియు లోపము లేకుండ నంతయు సిద్ధమైనది. అప్పుడు గౌరి విజయసూచకములగు చిఱునవ్వులతో—

పాలతో గౌరమ్మ పసపునీళ్లాడె
పెరుగుతో గౌరమ్మ పేరోల లాడె
నేతితో గౌరమ్మ నెతిజలక మాడె

ముగిసినది స్నానము. ఎట్లయిన నేమి గౌరియే గెల్పు గట్టెక్కినదనవచ్చును. కాని ఇంతలో సరిపోయిందా. సిరి సంపదల చెలువంపు గర్వముతో నేతులను పాలను పెఱుగులను స్నానము చేసినను తేటనీటిస్నానమునందువలె ఆప్యాయనము కల్గునా? కలుగకపోవుటయే గాక మఱొకచిక్కుకూడ వచ్చినది. వినుఁడు కవి అంటున్నాడు

పాలనేతులజిడ్డుపారినవంట
చీమలు దోమలు చెదఁ గుట్టసాగె.

పెద్ద ఉపద్రవమే వచ్చినది. ఇది సవతిబాధకంటె మించినది. అప్పుడు గౌరి తన

తప్పు తెలిసికొనినది. కాని బహిరంగముగా ఒప్పుకొనుటకు అభిమానము అడ్డుకొను చున్నది. కనుక వీరభద్రునిఁ బిలచి తనకు సంభవించిన యీ ఉపద్రవమును శివుని తోఁజెప్పి తొలగించునట్లు చేయుమని వేడుటకు పంపుచున్నది. ఆసందేశ మిదిగో!

పంచవటీదాక పోయిరా కొడుకా
పరమేశ్వరుని మ్రోల ప్రార్థించు కొడుకా!

వీరన్నకు కొంచెము అనుమానం. ఇదివఱకే ఈవిధంగా తనతండ్రిని ప్రార్థించినచో మేలు అగును కాని, ఇంతవఱకు పెరిఁగినతర్వాత నిపు డీక సుపయోగ ముగునన్న ఆశ అతనికి లేదు. కాఁబట్టి సంశయాస్పదమైన భావమును సూచించుచు—

పోయి నే తండ్రిని ఏమడుగ నమ్మా?

అన్నాఁడు. పార్వతికి [గౌరికి] వీరభద్రుని ఆలోచనము కనిపెట్టునంతటి నెమ్మది యేదీ?—ఆమె ధోరణి ఆమెదే. అనినదికదా!—

అయిదుదినములనుండి స్నానమే లేదు,
ఆఱుదినములనుండి శివపూజలేదు
శివపూజ మాతల్లి చేసికోలేదు
ఉదకాలజాడలు కానరా వాయె
ఉదకాలజాడలు మిమ్మడుగు మనెను

అని చెప్పుమనినది. సరియే యని వీరభద్రుఁడు—

కొమరొప్ప వీరన్న గుముకనదకలతో
గుజ్జుమామిడి దాటి గులిబెండ దాటి
బల్లెంబు శూలంబు పట్టి యిరుకేల
రాక్షసుల మర్దించు రాణ నొప్పారి
వెళ్లెను వీరన్న తండ్రి మేడలకు

వెళ్లినాఁడు. శివుఁడు ఇది యంతయు నెఱింగియున్నను చమత్కారముగా ప్రేమ ఉట్టిపడునట్లు చేఁబిలుచుచు—

ఎన్నఁడు నామీద ఎఱఁగవే తండ్రీ!
యేమిపని కొస్తివో ఏమొ వీరన్నా!
కుశలమా మీతల్లి గుణవంతురాలు!
నీ మంచి గుణములనే చెప్పుచుండు.

అని ప్రశ్నించినాఁడు. శివుని యీ కుశలప్రశ్నలో "మీతల్లి గుణవంతురాలు"—అనుమాట మనము మఱువరానిది. వీరభద్రుఁడు చెప్పుచున్నాఁడు—

శరణార్థి శరణార్థి శరణార్థి నయ్యా!
శరణార్థి మాతల్లి శరణు మహాదేవా!
అమ్మ బంపఁగ వస్తి నయ్యా యవధారు
క్రమ్మె యాపద మమ్ము కరుణించు దేవ!
నీరాణి మాతల్లి నేటికి దేవ
ఐదుదినములనుండి స్నానమ్ము లేదు,
ఆఱుదినములనుండి శివపూజ లేదు
శివపూజ లేనిదే చేకొనదు గంగ
ఉదకాలజాడలు కానరా వాయె

వీరన్నమనవి విన్నాఁడు శివుఁడు. కొంచెముగా కోపమున మోము జేవురించినట్లే ఉన్నది. అయినా కార్యవాది కావున—

ఏప్రొద్దు గంగతో ఎదురువాదమ్ము
ఏర్పడ వాఁడు ఆయిల్లాలు తండ్రీ!
కూడ దని చెప్పిన కోపించుఁగాని,
వీరవెల్లప్పుడు విసవిస రోసలు
ఏపొద్దు సమముగా ఎదురువాదమ్మె.
కూడదని చెప్పుమీ గౌరితో నీవు.
ఈపొద్దు గంగకు నెమ్మి మ్రొక్క మను
గంగ పవిత్రమైన ఘన సుదక మబ్బు
నదు లన్ని నిధులుగా పొదలంగఁ గలవు
స్నానపానమ్ములు సకలజపములును
నీవుంటె నెఱవేరు నిజము! వీరన్న
మీతల్లి స్నానాల మేలందవచ్చు
కలసి మెలసి ఎంతో వెలయంగవచ్చు.

శివశరణు...శరణు
హరశరణు...శరణు.

అని అంటాడు. అప్పు డీసంగతి మఱలి వచ్చి గౌరితో వీరన్న చెప్పివేసినాఁడు. గౌరికి ఈమాటలు వినగానే మఱల అఱకాలిమంట నెత్తికెక్కినది. కాని ఏమిచే యుటకును తోఁచకున్నది. పైఁగా వీరభద్రుఁడు మఱికొంచెము కారముపైచి నాఁడు కూడాను. అయినను గౌరి ఊరకొనలేదు—ఏదో అనుచున్నది. విందురాని

ఆయమ్మ ఎక్కువేమి? నా తక్కువేమి?
పుట్టింప గిట్టింప శివుఁడు తా కర్త
అయ్యున్న పోయఁగా నా బ్రహ్మ కర్త
అందఱ రక్షింప నల విష్ణు కర్త
అఱయ నోచిననోము కాఁగౌరి కర్త

అని ముచ్చటగ్గులను సృష్టికార్యములలో గల వివిధపరిస్థితులలో లభించు కర్తృత్వాదులను తడవినది. ఇందులో చిత్రమేమంటే—ప్రపంచములోఁ గల త్రిమూర్తులూ తానూ మాత్రమే అఘటన ఘటనాకర్తలఁట!—తనను త్రిమూర్తులతో పాటి పెట్టుకొన్నది. కాని తనసవతి గంగకు చివఱకు ఏచిన్నకర్తృత్వాన్ని కూడ కట్టఁబెట్ట నొప్పుకొనక పోవుటేగాక ఆమెపేరైనను ఎత్తలేదు. అప్పుడు వీరన్న కొంచెము నోరు చేసికొనక తప్పినది కాదు. అతఁడు—

అనీళ్లజాడలను గంగ తాఁ గర్త.

అన్నాఁడు. అంతతో నూరకున్నాఁడా? లేదు.

ఏపొద్దు గంగతో ఎదురువాదమ్ము
లేర్పడ నాఁడును యెపుడు తా గౌరి
కూడ దని చెప్పుమీ గౌరితో నీవు
ఈపొద్దు గంగకు నెమ్మి మ్రొక్కు మను
గంగ పవిత్రమైన ఘన సుదక మబ్బు
నదులన్ని నిధులుగా బొదలంగఁ గలవు
స్నానపానమ్ములు సకలజపములును
నీవున్న నెఱవేరు నిజ మిది సుమ్ము
అని చెప్పుమనె తండ్రి అమ్మతో నీవు!
జని వేడుమీ గంగ సందేహ మేల?

గౌరికి కూడ ఇది కొంచెము యుక్త మనిపించింది. కాని తనంత తానై పోయినచో అలుసు అగునేమో!—కనుకనే ఆమె

కంటను నీరుంచి కటకటపడుచు
నీచురాలిని వేడ నెటుపోదు కొడుక
పోయిన మనతోడ పాత్రల నేయు
జాలారిదానిని పరిచేయు టెట్లు?
ఇవి కానిమాటలు ఇక నొకటి వినుము
నిను ముద్దుగాఁ జూచు నెమ్మి తా గంగ
నీవు పోయిన, పని నిశ్చయ మగును,
పోయిరా వేగమే పుత్రి వీరన్న—

అని కొడుకును మెల్లఁగా పంపింది. అప్పుడు—

వెళ్లెనే వీరన్న గంగవాడలకు

గంగ యీసంగతి కనిపెట్టినది. అమితవాత్సల్యము కలదానివలె ఎదురుగావచ్చి అనుచున్నది—

ఎన్నఁడు నావాడ లెఱుఁగవు తండ్రీ!
ఎన్నఁడు నామీద లెఱుఁగవే తండ్రీ!
యేమి పనికొస్తివో యేర్పడఁ జెపుమా.

సరే!—ఇక వీరభద్రుఁడు మాములుధోరణితో—

అని పల్క వీరన్న యనెను గంగతో
అయిదుదినములనుండి స్నానంబు లేదు
ఆఱునాళ్లనుండి శివపూజ లేదు
అమ్మ ఉపవాసాల అలమటించెడిని
శివపూజ మాతల్లి చేసికో లేదు
ఉదకాలజాడలు కానరా వయ్యె
ఉదకాలజాడలు మిమ్మడుగు మనెను
ఉదకాలజాడల ఎఱిఁగింపు తల్లీ!

అన్నాఁడు. గంగకు ఉప్పొంగినంత సంతోషం. కాని బయటపడలేదు. మెల్లఁగా ముల్లుగుల్లలు పెట్టఁదలచుకొని—

మీ యమ్మ తక్కువేమి నా యెక్కువేమి
ఆమెకన్న ఘనము ఔరయ నాకున్నె?
ఇంతకూ నే నేమి ఎఱుఁగను తండ్రీ!
ఉదకాలజాడలు నే నెఱుఁగ ననెను.

వీరభద్రునిఁ గోపముచే మొగము జేవురించినది. కొంచెము పడుచుతనపు వాగాటత్వము కూడా తోడికొని ముందుకు వచ్చింది. ఆయన అనుచున్నాఁడు గదా!

ఆమాటకు వీరన్న ఆగ్రహపడెను
తల పగులకొట్టెను తన్ని వేసెను
సాగనీసె నేను చంపివేసేను
తప్పదు యముఁనకు వప్పగించేను
నర్దుకో యమబాధ చాల చేసేను

అన్నాఁడు. తలపగులకొట్టుదును తన్నెదను చంపెదను—అని ఇత్యాదిగా బెదరింపసాగినాఁడు. ఈ బెదరింపులకు అదరుతుందా? గంగ. ఆమె కిట్టివి లచ్చోపలచ్చలు!—ఇక ఆమె జవాబు వినండి.

వద్దువద్దు వీరన్న వాదు లాడంగ
మంత్రాల మామిళ్లు మఱి రాలు నయ్యా?
పోవోయి వీరన్న పొంకాలు మాని

వీరన్న పని ముగిసింది. ఆ బింకాలు గుట్టుమట్టుముగా దాఁచుకొని

వచ్చెనే వీరన్న తల్లి మేడలకు.

గౌరి అమితముగు నాత్రముతో, ఎదురుగుబోయి అడిగినది.

ఏమని చెప్పెరా యేమి గంగమ్మ?

వీరభద్రుఁడు వినిపించుచున్నాఁడు—గంగతోడిసంభాషణము—

మీయమ్మ తక్కువేమి నాయెక్కు వేమి?
ఆమె కన్న ఘనత ఔరయ నా కున్నె?
ఇంతకూ తానేమి యెఱుఁగ దఁట తల్లీ!
ఉదకాలజాడలు తా నెఱుఁగ ననెను.

గౌరికి గుండెలు గుభేలు మన్నవి—ఆమె యొల్లైన నేమి—

ఆమాట విని ఉమాదేవి దిగులొంది
ఎందు కీవైరమ్ము ఏమి పాపమ్ము?
శివునకు చిన్నారి శిరసెక్క గనుక
ముచ్చట్లు మురియుచు ముడిత కూర్చుంది,
అనియిట్లు తలపోసి తా పయన మాయె.
ముందఱ వీరన్న వెనుక గణపన్న
ఇద్దఱ నడుమను గౌరి తా నడచె.

బయలు దేరింది. ఆహా! ఇప్పటిగౌరిమూపును వ్రాయుటకు ఎన్నిచిత్తరువు లయినను చాలవు కదా! నివురుగప్పినని ప్పులాగున అభిమానాభిమానములను ఒకవైపు మాటుకొని, పాప మెట్లో గంగమేడలకు చేరవచ్చుచున్నది. గంగకూడ ఈవిషయమును గుర్తించి, తగినట్లు పరాభవము చేసి మితిమీఱిన ఆయభిమానపు గొప్పను దఱిమివేయఁ దలఁచినదేకదా! అందులకై ఆమెముందుగానే—

గౌరప్పరాకలను గంగప్ప జూచి
వంచన చేయఁగా వన రని తలఁచె
పచ్చిచేపలు తెచ్చి పందిళ్లు వేసె
ఎండుచేపల పూల గుడ్లు చేయించె
వనటచేపలు పెద్ద పంచాది గట్టె
కప్పజచ్చిన నీళ్ల కళ్లాపి చల్లె
చేపజచ్చినవీళ్ల చేయించె శుద్ధి

ఈరీతిగా ఏర్పాట్లు చేసింది. కులాభిమానమును కూలద్రోయుట కింతకంటె ఎక్కడేర్పాట్లు కావలెనా? ఎట్లో ప్రాణాలు బిగబట్టుకొని గౌరి గంగమేడలో ప్రవేశించింది. ఇక్కడినుండి గంగాగౌరుల సంవాదము బహు సరసముగా సాగుచున్నది. కనుక ఇకమేము ఆభావములవివరించుమాటలు వ్రాయుట మాని చదువరులు స్వయముగా తమంత తామే ఆసరసమును ఆలకించుటకై ఆబంధులను ఉపాయన మిచ్చెదము. చిత్తగింపుడు.

గంగ:—(ఆశ్చర్యమును నటించుచు)
ఎన్నఁడు నామీద లెఱుఁగవే చెల్లీ!
ఏమి పని కొస్తివే ఇంతి! గౌరప్పా!

గౌరి:—ఆమాటలు విని మాయరాణి చెప్పె
అయిదుదినములబట్టి స్నానంబు లేదు
ఆఱుదినములబట్టి శివపూజ లేదు
శివపూజ సుంతైన చేసికో లేదు
ఉదకాలజాడలు కానరా వాయె
ఉదకాలజాడలు చెప్పవె గంగప్ప.

గంగ:—(నిర్లక్ష్యవైఖరి—పెదవి విఱుచుచు)
నాయెక్కువే మమ్మ నీతక్కువేమి?
నీకన్న ఘనురాల నే నెట్లు లగుదు?
ఇంతికను నే నేమి ఎఱుఁగనే తల్లీ
ఉదకాల జాడలు నే నెఱుఁగ ననెను.

గౌరి:—(దీనముగా బ్రతిమాలుచు)
నాకొడుకు వీరన్నను నీ కిత్తు గానీ,
ఉదకాలజాడలు చెప్పవే గంగా?

గంగ:—(లేని ప్రేమ నభినయించుచు)
నీకొడుకు వీరన్న నాకొడుకు గాఁడా?
ఉదకాల జాడలు ఎఱుఁగనే చెల్లీ!

గౌరి:—నాకోడలు బుద్ధిని నీకిత్తు గానీ
ఉదకాలజాడలు చెప్పవే గంగా!

గంగ:—నీకోడలు బుద్ధియును నాకోడలు గాదా
ఉదకాల జాడలు నే నెఱుఁగ తల్లీ!

ఈవిధముగానే చీరలు రవికెలు సొమ్ములు—ఇట్లు ఒక్కొక్కదానిని ఇచ్చెద నని గౌరి బ్రతిమాలుకొనుచు, నీటిజాడలు చెప్పుమనుటయును, గంగ నీవన్నియు నాకేమనకు భేదము లేదు. కాని తనకు నీటిజాడలు తెలియనే తెలియ వని బదులు చెప్పటయు జరుగును. [ఇచ్చట పాటపాడుకొనెడి స్త్రీలు అచ్చము చీరలు రవికెలు సొమ్ములు మాత్రమే గాకుండా—తమకు తెలిసిన మంచిమంచి వస్తువుల నన్నింటినీ పాటలో కలిపి పాడుచుందురు. గనుక ఇక్కడ వారివారి తెలివితేటలనుబట్టి పాటయొక్క చరణములు పెఱుఁగుచుండుటయ్యును, తఱుఁగుచుండుటయును కూడ సంభవించుచుండును.] కనుక ఆచరణములు చదువరులకే వదలివైచి, చివఱిసంభాషణ అందుకొనెదము.

గౌరి—నా ఒక్కశివుని నీకిత్తు గాని
ఉదకాల జాడలు చెప్పవే అప్పా.

గంగ:—(కలఁగిన చిత్తముతో)
ఇప్పు డనినమాట తప్పకే చెల్లీ
తప్పకుంటే నీకు గుప్పి వేసెదను.

గౌరి:—తప్పనే ఈమాట తప్ప గంగమ్మా

గంగ:—ఇందుకు సాక్షులు ఎవరో? చెప్పావే.

గౌరి:—భూమి ఆకాశాలు పొంకముగ సాక్షి
మద్దులు మాకేళ్లు మఱిమఱి సాక్షి
సూర్యచంద్రులు మనకు సొంపుగా సాక్షి
వాదవాదల దేవవర్గముల్ సాక్షి

గంగ:—(ఆనందముతో)
అనఁగ సంతోషించి అపుడు గంగప్ప
గుప్పుగుప్పున గంగ యుప్పొంగ సాగె
చెలువులు గుంటలు చెలువొప్ప నిండె
యేరులన్నీ చాల ఏకమై నిండె

అప్పుడు గౌరి మహానందముతో స్నానము చేసి మొట్టు బొట్టుకొనును. కాని అవమానజనితశోకాగ్ని దహింప రోజాచు—

గౌరి స్నానముఁజేసి శివపూజ చేసి
శివుఁ డొచ్చురాకలు చేరి వీక్షించి
గడియ గ్రక్కునఁబెట్టె గౌరమ్మ అపుడు.

సవతుల నిద్దఱను చక్కఁజేయుటకు ఇప్పటికి తీరినది శివునకు. కాని ఆయన తీరా వచ్చునప్పటికి గౌరి తలుపుమూసికొన్నది. ఎందుచేతనో?—గంగ వచ్చి ఆయనతో నన్నదికదా!

భోరున తలుపెయ్యి మేలయ్యె నాకు,
భూమి ఆకాశాలు పొసఁగఁగా సాక్షి
మద్దులు మాకొల్లు మతి మతి సాక్షి
సూర్యచంద్రులుకూడ సొంపుగా సాక్షి
వాడవాడల దేవస్థముల్ సాక్షి
ఈశ్వరా! గౌరి నిన్నిచ్చెను నాకు.

పరమేశ్వరుఁడు కూడ చతురుఁడేలాగున నున్నాఁడు. కాపన్న కందుకర్తుల (కత్తెగ) కాపుర మెట్లు చేయఁగలఁడు? ఆయన అప్పుడు ఏంచేశాడంటారా? చదవండి. దీనితో ఈపాటకూడ సరి.

అని చెప్ప శివుఁ డపుడు హర్షాన పొంగి
అతివ కిద్దఱఁ బిలిచి అంతయు నడిగి
సాక్ష్యాలు పుచ్చుకొని సఖుల నిద్దఱని

కలహంబు వద్దింక కలకంఠులార!
ఐక్యాన నొప్పుఁడీ అంగనలార!
ఐక్యమే ఎంచిన ఆనందజలధి—
అని చెప్ప నప్పు డా యతివలు తామ
సఖ్యాన ప్రేముల సరసవచనముల
పొందికగాఁ గూడి పాలు పిసగుచుండ్రి.

చదువరులారా!—ఇది గౌరీగర్వభంగపు కథ. ఇందుగల మంచి నాబుద్ధికి తోఁచి నంత మీకు ఎంచి చూపితిని. కనుక పాటలు వాఙ్మయమగునా? అనిత్రోసివేయక గాజు పెంకులును రత్నములు నొకే గనిలోఁ బుట్టుటను గమనించి గ్రంథస్థము గాక చివికి జీర్ణించిపోవుచున్న యీవాఙ్మయము నుద్ధరించి అందలి రసవాహినుల నాంధ్రలోకము నోలలాడించుటకై మీరు ప్రయత్నింతు రను నమ్మకముతో టిగ్దర్శకముగా దీనిని వ్రాసితిని. కనుక చిత్తగింప వేఁడెదను.

వింశతిశతాబ్దపు టాంధ్రకవితా లావణ్యము

సాహిత్యసరస్వతి డి. యస్. శర్మ మహాశయులవారు.

సీ. కర్మస్వరూపుఁ డౌ కాలమహావ్యక్తి
        వేయిసాగుల నిన్నుఁ బిలుచువేళ
వేకువ చల్లన వెలసి తెమ్మెర జోగి,
        వెదకి యంతట నిన్నుఁ బిలుచువేళ
నిశ్చలంపు సమాధిని నిశాతపస్విని
        నిలిచి యోంకృతి నిన్నుఁ బిలుచువేళ
తుదిలేని వనధి నీ తుదిమొద లెఱుఁగక
        విధిగ ఘోషించి నిన్ బిలుచువేళ
జననమరణ పరంపర చక్రలీల
బ్రతుకుగాఁ గల యీ సృష్టి బహుకుటుంబి
వేల్పులకు వేల్ప! నిన్ భక్తిఁ బిలుచువేళ
నేల ప్రత్యుత్తరం బీవదేమి? తండ్రి?

సీ. ఒకసోగతీఁగయం దూఁగుచు గోకిల
        నీపేరె జగముల నింపుచుండ
పూచిక ముండ్లలోఁ బుట్టిని యుగుసు బం
        గరుఁ బిచ్చుక త్వదీయ కథల చెప్ప
నఱువాత వెన్నెల్ని వ్రాలి యందు ముసుంగు
        నళికాంత నీసు వోద్యములె చూప
ముఱుగుడు గవిలోనఁ బుట్టు మార్జాలిక
        పునుఁగుఁదావుల నీదు ఘనతఁ జాట
పడిన గింజలఁ బారులు విడిసి తెచ్చి
కొక్కుపాల్సేయు చీమ నీ టక్కుఁ దెలుపఁ
దెలిసి దాసుఁడు ప్రభు! నిన్నుఁ బిలుచుచుండ
నేల ప్రత్యుత్తరం బీవదేమి తండ్రి!

ఉ. ఇట్టలమైన సోయగము లెత్తెడు పూవుల నోళ్లు విప్పి యం
దుట్టిన తావు లూని, వలినొందుచు గాడ్కొను నీటి తాల్పులన్
బిట్టదలించి, పొల్చి మముఁ బెంచెడు నీతుదిలేని చాగ మె
ప్పట్టున నగ్గడింతు? బలె వాకొన నీ వదివీవె తెమ్మెరా!

ఉ. ఎమ్మెసలారఁ గొమ్మలు రహిం దిరు తిండికిఁ బిల్వ నొప్పిరొం
చిమ్మున నేగి యాకెలన పెంచ్చెడు దావుల గెల్లువాతి యా
కొమ్మల దండలం దలరి గొంతుకబంటిగ మోవితేనియల్
నెమ్మదిఁ గ్రోలి కాల్లుదువు నివ్వెర నీ చెయిదంబు తెమ్మెరా!

ఉ. మోము చెమర్చువాఁ డొడలు పొక్కినవాఁడును మందువేసవిన్
సామయి యున్నవాఁడు చెఱసాలను గుయ్యిడువాఁడు నందఱున్
నీ మొరకంపు రాకఁ గని నిండఁ దనించుచు మ్రొక్కుచుండ్రు నీ
వే మణివంపు మూర్తమున నింతకుఁ బుట్టితొ యార తెమ్మెరా!

మరణానంతరము

శ్రీయుత చల్లా శేషగిరిరావు పంతులుగారు. ఆంధ్రపత్రికా సంపాదకులు.

మరణ మన నేమి?

మరణానంతరము జీవుడు నిలిచియుండునా, లేక దేహనాశనముతో జీవుని నాశనముగూడ గలుగునా యను ప్రశ్న, మానవులను అనాదికాలమునుండియు కలవరపెట్టుచునే యున్నది. కాని ఇప్పటికన్న, పూర్వకాలమున ప్రజలకు మరణానంతర జీవితము గూర్చి ఎక్కువ స్థిరమగు నభిప్రాయము లుండెడివని తోచును. ఈ దేహములోనే సర్వసుఖములును సర్వదుఃఖములును అంతరించునను భ్రాంతి, ఆకాలమున ప్రబలియుండలేదు. స్వల్పసంఖ్యాకు లగు చార్వాకు లున్నను, మిగిలినవారందరును జీవుని నిత్యత్వమును నమ్ముచుండిరి. భగవంతుని యునికిగూర్చి ఇదమిత్థమని చెప్పని బౌద్ధులుగూడ, పునర్జన్మమునందు నమ్మకముగలవారై యుండిరి. బుద్ధ దప్పుడప్పు డవతరించునని తెలుపుచుండిరి. పునర్జన్మము, కర్మము, హిందూబౌద్ధ మతములకు సామాన్యమయిన ఆధారములుగ నుండెను. ఈరెంటియందును నమ్మకము లేనివారలకును, హిందువులకర్మలును ఆచారములును వెఱ్ఱిగదోచుటవింత గాదు. ఉత్తరక్రియలు, శ్రాద్ధాదులు, తర్పణములు మున్నగుకర్మలన్నియు, మరణానంతరము జీవుడు నిలిచియుండునను విశ్వాసముపై నాధారపడియున్నవి. ఇహలోక జీవితము ఎంతసత్యమో, పరలోకజీవితముగూడ హిందువుల కంతసత్యమే. మానవసేవ ఎంతయవసరమో, పితృదేవతలసేవయు అంత యవసరమే. చనిపోయినవారేరూపమున దాల్తురు, ఏయేలోకములలో సంచరింతురు, మరల నెటులయిహలోకమున జన్మింతురు మున్నగు ప్రశ్నలకు ప్రాచీనగ్రంథములు తగిన సమాధాన మిచ్చుచున్నవి. హిందువులందరకును పరమప్రమాణమగు భగవద్గీత యిటుల దెలుపుచున్నది.

శ్లో. "వాసాంసి జీర్ణాని యథా విహాయ
    నవాని గృహ్ణాతి నరోఽపరాణి
    తథా శరీరాణి విహాయ జీర్ణా
    న్యన్యాని సంయాతి నవాని దేహీ."

"జీర్ణమయిన వస్త్రములను మానవుడు విసర్జించి, నూతనవస్త్రముల నెటుల ధరించునో, జీర్ణమయిన శరీరములను జీవుడు విసర్జించి నూతనశరీరముల నటులనే పొందుచుండును."

శ్లో. అవినాశి తు తద్విద్ధి యేన సర్వ మిదం తతమ్,
    వినాశ మవ్యయ స్యాస్య న కశ్చి త్కర్తు మర్హతి.

"ఈ ప్రపంచమునంతను నిండియున్న ఆత్మకు నాశనము లేదని తెలిసికొనుము. అవ్యయమగు నీయాత్మను నాశనము చేయగలిగిన దేదియు లేదు."

శరీరము అనిత్యము, ఆత్మ నిత్యమనుసిద్ధాంతమును వైదిక వస్గీతావచనములు బోధించుచున్నవి. ఇట్టి సిద్ధాంతము హిందువుల ప్రమాణగ్రంథము లన్నిటిలో సామాన్యముగ గనిపించును. క్రైస్తవమతము, పునర్జన్మనుగూర్చి ప్రతిపాదింపకున్నను, జీవుడు మరణానంతరము నిలిచియుండుననియు, తీర్పునాడు భగవంతుని ఎదుటకు వచ్చుననియు స్పష్టపరచెను. దయ్యములగూర్చిన నమ్మకము, యూదులలో వ్యాపించియుండెనని, బైబిలుగ్రంథమునందు పెక్కునిదర్శనములు గనిపించును. ఏసుక్రీస్తువారు, దయ్యములబట్టిన పలువురకు వానిబాధను తొలగించిరనియు, దయ్యములు బాధితుల శరీరములను విడువలేక ఎంతో కష్టముమీద వదలిపోయెననియు, వారిచరిత్రయందు వివరింపబడెను. ఎట్టివిత్తును నాటిన, అట్టిఫలమే గలుగునను వాక్యములందు కర్మసిద్ధాంతము గన్పట్టును. "నేనును నాతండ్రియు ఒక్కరమే" అను వాక్యములందు అద్వైతప్రతిపాదనము గోచరించును. మరణానంతరము జీవుడు నిలిచియుండుననియు, పరమేశ్వరుడు అవసరమయినప్పుడెల్ల మానవరూపము దాల్చు ననునమ్మకము ప్రాచీనకాలమున తూర్పుప్రపంచమునందు సర్వసామాన్యముగ వ్యాపించియుండెనని తలంప నవకాశము గలదు.

ఆధునికయుగము

ఏకారణముచే నయిననేమి, ఆధునికయుగమున పరలోకరహస్యములపట్ల విశ్వాసము తగ్గినది. మానవులు తమ మతగ్రంథములపట్ల కొంత గౌరవము జూపుచున్నను, నాచరణలో నాని ననుసరించుటకు పట్టుదలమాత్రము లేదు. మరణానంతర విషయమై యోచించుటకూడ నెవరును కోరుటలేదు. ఈవిషయమై కొందరకు గలవిశ్వాసములు, మూఢవిశ్వాసములని గేలిసేయబడుచున్నవి. కాని, పాశ్చాత్యప్రపంచమునందే, మరణానంతరవిషయమై అన్వేషణ ప్రారంభమయినది. ఛాయాపటములద్వారా, భూతావేశము గలవారిద్వారా, చనిపోయినవారిజీవులు నిలిచియుందురని రుజువు చేయబడుచున్నది. ప్రకృతిశాస్త్రజ్ఞులకు గూడ, యీవిషయమై నమ్మక మేర్పడుచున్నది. ఆధ్యాత్మిక సంఘములు పట్టిబూటకము లనునమ్మకము తొలగిపోవుచున్నది. ఇట్టి విషయములలో సత్యమిమిడియున్నదని పలువురు నమ్ముచున్నారు. వారివారి యనుభవములను గ్రంథరూపమున బ్రచురించుచున్నారు. పాశ్చాత్యులచే కనిపెట్టబడిన సత్యములు, విద్యాధికు లగుభారతీయులకు పరమప్రమాణము లగుటచే, వీరుగూడ తమ అవిశ్వాసమును విడిచిపెట్టుచున్నారు. రావణవధానంతరము, దశరథుడు దేవలోకమునుండి భూలోకమున కరుదెంచి, తమ ప్రియపుత్రు డగు శ్రీరాముని కౌగిలించుకొని వనవాసక్లేశములను బాసినందులకు సంతసించినటుల శ్రీరామాయణమునందు గలదు. ఇటులనే పితృదేవతలు దర్శనమిచ్చి తర్పణములను స్వీకరించిన నిదర్శనములు ప్రాచీనగ్రంథములలో గలవు. ఇట్టి నిదర్శనములు అసత్యములనియు, కల్పితకథలనియు, నిరాకరించుటకు వీలు లేదని, ప్రస్తుత పరిశోధనలు తెలుపుచున్నవి. [illegible] కేసులకు సైతముగాను, తమపుత్రునితో ముచ్చటించుటుల, వారు ప్రచురించిరి. సర్ ఆలీవర్ లాడ్జి అను ప్రసిద్ధప్రకృతిశాస్త్రజ్ఞులు, చనిపోయినవారితో తాము ప్రసంగించినరీతిని వివరించిరి. సర్. ఆర్థరు కానన్ డాయిలుగారు, అనేకనిదర్శనములను తమగ్రంథమునందు వివరించిరి. థియసాఫికల్ సంఘప్రముఖులు, సూక్ష్మశరీరులతో తరుచుగ నెటుల సంప్రతించుచుందురో, వారిగ్రంథములలో కానగును. వీరి సిద్ధాంతములకును మూలాధారము, సూక్ష్మశరీరులపట్ల గలవిశ్వాసమే. ఈరీతిని వెలువడుచున్న నిదర్శనములన్నిటిని కట్టుకథలనిగాని, భ్రాంతిమూలములనిగాని త్రోసివేయ వీలులేదు. కాని, యీ యనుభవములన్నియు వ్యక్తిగతములగుటచే, రుజువుచేసిచూపించుట కష్టము. బల్లలద్వారాను, వ్రాతమూలమునను, పరలోకవాసులతో సంభాషించుటకు సాధ్యమయినను, ఇట్టి సాధనములను అందరు చూచుచుండగ అవలంబింప వీలయినను, వీనికిగూడ నరములకదలికయే కారణముగాని భూతావేశము గాదని నిరసించుటకు వీలగును. అందుచే ఎవరికి వారీవిషయములను పరీక్షించి తెలిసికొనుట లాభకరము. మోసగాండ్రు పరులను వంచించుట కిట్టిమార్గముల నవలంబించి, అసత్యములను బలుకుట కవకాశము లేకపోలేదు. ఇట్టి అవకాశ ముండుటచేతనే, ఎవరిమాటలను విశ్వసింపవలయునో, ఎవరిమాటలను విశ్వసింప వీలులేదో కనుగొనుట కష్టమగుచున్నది. సోదెచెప్పువారు, బుడబుడక్కలవారు, దయ్యపుమంత్రగాండ్రు మున్నగువారుగూడ కొంతయావేశాపరులై, సూక్ష్మజీవుల సందర్భములను గ్రహింపగలరని యూహింపవచ్చును. కాని వీరందరును ధనార్జనమునే ప్రధానవృత్తిగ బెట్టుకొనుటచే, సత్యమును వచించెదరనిగాని, బూటకపు సంగతులను వివరింపరనిగాని చెప్ప వీలులేదు.

నా యనుభవము.

గ్రంథస్థమయినవిషయములనుగాని, ఇతరుల యనుభవములనుగాని యీ వ్యాసమునందు పేర్కొనుటకు నే బూనుకొనలేదు. నాకు తెలిసినవిషయములను, నే నూహించిన సంగతులను మాత్రమే యిట కొలదిగ వివరించెదను. 1921-వ సంవత్సరములో ఆంధ్రదేశమున పెక్కు ప్రదేశములలో చనిపోయినవారితో సంప్రతించుచున్నా రని విని, అట్టిసంగతు లెంతవరకు యథార్థములో కనుగొన యత్నించితిని. మూడుకాళ్ల బల్లద్వారా, కాగితముపై వ్రాతద్వారా, సూక్ష్మశరీరులతో సంప్రతింప వీలుగలదని కనుగొంటిని. గుంటూరులో నొక మిత్రుడీ విషయమున సహాయము చేసెను. ఇట్టి ప్రయత్నములలో మనయూహలే వ్రాతలలోను, బల్లలద్వారా తెలియుసంగతులలోను ప్రతిఫలించు ననువిష

యము కొంతవఱకు సత్యమే యయినను, మన యూహింపలేని విషయములుగూడ గోచరించుటచేతను, మన యూహలకు భిన్నము లగు సంగతులు దెలియుటచేతను, వీని కనుగుణముగ సందర్భములు తటస్థించుటచేతను, ఇట్టి యనుభవములను పూర్తిగ నిరాకరింప వీలులేదని నాకు దోచెను. ఇంతటితో నాయనుభవమాగినచో, పూర్వపు అవిశ్వాసము వన్నావసించెడిదేమో చెప్పజాలను. కాని, ఎట్టి బాహ్యసాధనలతో నిమిత్తము లేకుండనే, నాయందున్నచో, అశరీరులు సంప్రతించుట జరిగెను. వీరిద్వారా ఇదివరకు తిన్నగ దెలియనివిషయములు అనేకములు బాగుగ దెలియజొచ్చెను. సందేహములు వీడవచ్చెను. ప్రాచీనగ్రంథములు పూర్వమువలె మూఢవిశ్వాసములపోగని గోచరింపక, సత్యమును ప్రతిపాదించుచున్నట్టుల తెల్లమయ్యెను. షేక్స్పియరు మహాకవి దెలిపినట్టుల, మానవునూహ్యమునందు సూచింపబడని రహస్యము లెన్నియో ఆకసమునందును భూలోకమునందునుగూడ గలవని గోచరించెను. కాని, యీ విషయమై అన్వేషణ సలుపుటకు నాకు తీరికగాని, సావకాశముగాని కనిపింపకుండుటచే, విశేషానుభవమును సంపాదించితి నని చెప్పజాలను. సాధ్యాసాధ్యములు కొంతవఱకు తెలిసినంతమాత్రము జెప్పగలను. నాయనుభవముల నిట వివరించి చదువరులకు విసుగు గలిగింప దలపెట్టలేను. నానిబట్టి నేను గ్రహించిన విశేషములనుమాత్రము సూక్ష్మముగ వివరించెదను. పరలోకవాసులతో సంప్రతించుట, నూతనవిశేషములను గ్రహించుటకు, పరిశుద్ధమగు జీవనమవసరము. మలినమగు జీవనము గలిగినవారి కట్టి శక్తి గలిగినను, సత్యము దెలియజాలదు. మలినులగు జీవులే, వారితో మున్ప్రవేశించుచు, కల్మషమగు తలంపులనే ప్రవేశపెట్టుచుందురు. హాస్యపుటూహలే, హింసకముల నావహించుచు. ఇట్టివారు ఇతరులకు చెఱుపుజేయుట తలపెట్టుట వింతగాదు. పూర్వకాలమున మహర్షులు, యోగాభ్యాసముచేతను, తపోనిష్ఠచేతను, శమదమాదిసద్గుణసంపత్తిచేతను ఆర్జించిన ఆధ్యాత్మికశక్తులను మానవకళ్యాణముకై వినియోగించుచుండెడివారు. స్వార్థమును పెంపొందించుకొనుటకై వీరు వీనిని వినియోగింపకుండిరి. ఎప్పుడయినను వీరు కామక్రోధాదులకు వశు లయినచో, తపస్సంతయు నిష్ఫలమగుచుండెడిది. ఇందుకుగాను పంతగించి, వీరు తిరిగి ఇంద్రియనిగ్రహము నభ్యసించెడివారు. రాక్షసులుగూడ తపోనిష్ఠచేతను, హఠయోగాదిసాధనలచేతను అనేకశక్తులను సముపార్జించి, వానిని స్వలాభాభివృద్ధికిని, పరపీడనమునకును వినియోగించుటచే, లోకకంటకులయిరి. తుదకు వీరు వినాశము గాంచుచుండిరి. అందుచే, ఆధ్యాత్మికశక్తులను స్వార్థాభివృద్ధికిగాని, పరపీడనమునకుగాని వినియోగింపకుండుట యత్యవసరము. ఇటులొనర్చువారికి సత్యము అద్దమువలె కనిపించును. మహర్షులకు గోచరించిన సత్యములు, పరిశుద్ధహృదయులగు మానవులకుగూడ గోచరించుట కవకాశ మింతేని గలదు. పరలోకవాసులలో నయినను మంచివారు గలరు, చెడ్డవారును గలరు. చెడ్డవారు చెడుతలంపులను, మంచివారు మంచితలంపులను ప్రేరేపించుచుందురు. అందుచే సూక్ష్మశరీరులు దెలిపినంతమాత్రాన, అదియే పరమసత్యమని నమ్మకుండక, ఎవరిబుద్ధిచేవారు తరచిచూచికొనుట అవసరము. లేనియెడల, అనేక చిత్రములకు లోనై, క్లేశము గాంచుట సంభవింపగలదు. ఉత్తమలోకముల బొందునవకాశము తప్పిపోక మానదు. అందుచే ఎట్టిశక్తులు లభించినను అవి సద్వినియోగమయినపుడే వాని ప్రభావము బయల్పడును.

అశరీరుల శక్తులు.

అశరీరులకు, స్థూలదేహధారులకన్నను ఎక్కువశక్తులు గలవనుట నిశ్చయము. స్థూలప్రపంచమున గల అడ్డంకులు వారిని బాధింపవు. వారు ఎక్కడకయినను బోగలరు. పంచభూతములు వారి కడ్డగింపవు. దూరశ్రవణము, దూరదర్శనము వారికి సులభసాధ్యములు. గాలిలో, నిప్పులో, నీటిలో, వారు స్వేచ్ఛగ దిరుగగలరు. రాతిగోడలు, వారి ప్రవేశము నడ్డగింపవు. ఇంతకన్నను ఎక్కువ విషయమేమన, వారు మానవుల మనోభావములను కనిపెట్టగలరు. మన మేమి తలంచుచున్నామో చెప్పగలరు. తమతలంపులను మనలో ప్రవేశపెట్టగలరు. అవి మనతలంపులే యని తలచునట్టుల భ్రమపెట్టగ్గలరు. మన మనస్సులను వారు ఎటులబట్టిన నటుల యాడింపగల్గుదురు. వారిముందర మనము నిస్సహాయులమని చెప్పవచ్చును. పరలోకమున ఎందరో తెలవనితలంపుగ కార్యముల నెన్నిటినో చేయుచుందురు. మానవులను వారి యూహాలకు విరుద్ధముగ ప్రవర్తింపవచ్చును. ఇట్టిసమయములలో అశరీరుల ప్రేరేపణ చాలవఱకు గలదని నమ్మవచ్చును. వీనిని దయ్యపుచేష్టలని, మన వారు దెలుపుచుండుట యాచారమయినది. మనోనిశ్చయము మున్నవారలు, ఎట్టి ప్రేరేపణనయినను జయింపగలిగినను, సామాన్యులు అట్టి ప్రేరేపణలకు లొంగెదరు. దైవోపాసనలను మాత్రము, ఇతరులు చలింపజేయజాలరు. నా యనుభవమునందు ఇట్టిసందర్భము లనేకపర్యాయములు గోచరించెను. ముందుజరుగబోవు సంగతులను సూక్ష్మశరీరులు సులభముగ కనిపెట్టగలుగుదురు. మా గృహములో నొకమరణము ఫలానిరోజున నిన్నిగంటలకు జరుగునని దెలుపగ, అటులే సంభవించెను. సామాన్యపరిస్థితులలో నంతత్వరలో మరణము జరుగునని తలంప వీలులేకపోయెను. అకస్మికముగ నొకరికి జబ్బుచేసెనని అశరీరి తెలుపగ, నేనావిషయమును నమ్మకపోతిని. కాని నేను ఇంటికిచేరకముందే, వారొకరొకరు వ్యాధిగ్రస్తులని దెలుపుటకు సైకిలుపై పరుగెత్తికొని వచ్చుచుండిరి. ఇటులనే అనేక సమయములలో, జరుగదనువిషయములు జరుగలేదు. జరిగితీరునని చెప్పిన విషయములు జరిగెను. ఇట్టిసలితము, పలుమారులు నాయూహకు భిన్నముగ పరిణమించి యాశ్చర్యమును గలిగించెను. అయినను, పరలోకవాసులు దెలుపు జోస్యమంతయు సత్యమని చెప్పుటకుగూడ వీలులేదు. వారిలోగూడ కొందరు మోసపుచ్చువా రుందురు. కొందరు తమకు దెలియనిసంగతులను తెలిసినటులనటించెదరు. అందుచే, ఎవ్వరయినను తమ హేతుజ్ఞానమును విడనాడి, అంధప్రాయముగ విశ్వసించుట పాడిగాదు. ఒక్కవిషయమునుమాత్రము నిర్ధారిగ జెప్పవచ్చును. స్థూలదేహులగు మనకన్నను, సూక్ష్మదేహులగువారు ఎక్కుడు త్వరితముగ భావిస్థితి గ్రహింపగలరనియు, ఎక్కుడుచోట్ల జరుగుచున్నవిషయములను మనకన్న త్వరితముగ గ్రహింపగలరనియు, వారికి మనకన్న నెక్కుడు మానసికశక్తులు కలవనియు నిస్సందేహముగ జెప్పవచ్చును. ఇంకొక సందర్భమునుగూడ విచారింపవలయును. పరలోకవాసు లయినను మనకు కొలదిగ నయినను తెలిసినవిషయములనే బాగుగ గ్రహింపునటుల జేయగల్గుదురు గాని, మన కసలే దెలియనివిషయములను బోధింపజాలరు. మన మనఃపరిమితి ననుసరించియే, వారు బోధింప గల్గుదురు. గణితము బొత్తిగ దెలియనివారికి, ఆశాస్త్రమును బోధించుట వారికి కష్టమగును. కొంచెము వేదాంతశాస్త్రము దెలిసినవారికి, ఆవిషయమై బుద్ధివికాసము గలిగించుటకు వారు తోడ్పడగలరు. ఇటులనే కవిత్వము తెలిసినవారిని కవిత్వమునందు ప్రవీణుల గావింపగలరు. గానవిద్యావంతులను ఇంకను ఎక్కువ ప్రజ్ఞగలవారినిగ నొనర్పగలరు. పూర్వకవులనేకులు, తమకు వాగ్దేవీప్రసన్న మయ్యెననియు, తాము కవిత్వమును ధారగ చెప్పగల్గితి మనియు తమప్రబంధములలో వ్రాసికొనిరి. అట్టివ్రాతలు అసత్యములనియు, కల్పితములనియు ఆధునిక విమర్శకులు దెలుపసాగిరి గాని, పలువురుకవులు సత్యమునే పలికిరని నానమ్మకము. ఈవిషయమై మోసముల బలికినవారున్నను, వారిసంఖ్య లల్పమని, నేదలంతును. ఆధ్యాత్మిక ప్రపంచరహస్యములను తరచినకొలదిని గోచరమగుచుండును. కాని, భౌతికభోగాభిలాషయే ముఖ్యమని భావించువారికి, ఈవిషయము గోచరము కాజాలదు. ఈవిషయమై ఏమాత్రముజ్ఞానమున్నను, మరణానంతరము జీవు లిక్కడికన్న స్వేచ్ఛగ నుందురనియు, వారిజ్ఞానము విస్తరించుననియు, వారి కపరిమితశక్తులు లభించుననియు, నిర్బంధములతో నిండియున్నయీలోకముకంటె ఎక్కువ స్వేచ్ఛావకాశములున్న లోకమునకు బోయెదరనియు నమ్మవచ్చును. అక్కడ గల యమూల్యావకాశములనుగూడ జారవిడుచువారు దురదృష్టులని చెప్పవలయును. మానవుడు, ఈజీవితమునందే సత్కార్యాచరణమునకు బూని, కామక్రోధాదిదుర్గుణములను విడనాడి, త్యాగమార్గము నవలంబించి, స్వార్థరహితబుద్ధితో ప్రవర్తించునెడల, పరలోకమునందు సద్గతినొందగలడు. అట్టివారు, ఇహలోకమున నివసించుచున్నవారికి మేలొనర్పగల్గుదురు. తాము తరించి, మానవులను తరింప జేయగల్గుదురు. లేనివారు ఎక్కడకుబోయినను క్లేశముల ననుభవించి, క్షీణలోకముల బొందుట సహజము. అట్టివారు పలుమారు పుట్టుచు, గిట్టుచుందురని, శాస్త్రములు దెలుపుచున్నవి.

సంప్రతింపుమార్గము

పరలోకవాసులతో సంప్రతించుటకు మార్గమేమని యడుగవచ్చును. మనకు తెలిసియున్న యుత్తమజీవులపై మనస్సు లగ్నముజేసి, ఏకాగ్రచిత్తముతో ధ్యానించుచో, వారు మనతో సంప్రతించెదరని చెప్పవచ్చును. స్థూలదేహమును పరలోకవాసులు విసర్జించినను, సూక్ష్మములగు దేహములను దాల్చుచుందురు. అవి స్థూలేంద్రియములకు గోచరింపవు. ఈదేహములను గాలి చలింపజేయజాలదు. నిప్పు దహింపజాలదు. నీరు తడుపజాలదు. సూక్ష్మశరీరములలోగూడ భేదములు గలవు. సూక్ష్మ, సూక్ష్మతర, సూక్ష్మతమ దేహములుగలవని చెప్పవచ్చును. చనిపోయినవెంటనే, యీదేహమునుబోలిన సూక్ష్మదేహమునే జీవులు దాల్తురు. మనకును అట్టిదేహములతోనే వారు గనిపింతురు. ఆపిమ్మట, నింకను సూక్ష్మతరములగు దేహములను దాల్తురని తోచును. ఉత్తరక్రియలవలన లాభముగలదా లేదా యను ప్రశ్న నడుగవచ్చును. బంధువులు ప్రీతితో సలుపుకర్మలవల్ల, సూక్ష్మదేహధారులు ప్రీతినొందుట సహజము. పిండములను వారు భక్షింపకపోయినను వాని వాసనాఘ్రాణించి తృప్తిజెందగలరు. ఆయాదేశములవారు జరుపు ఉత్తరక్రియలలో భేదమున్నను, చనిపోయినవారియెడ జూపు ప్రేమయే వీనికన్నిటికిని మూలాధారము. జీవించియున్నవారికిని, చనిపోయినవారికిని, ఇట్టికర్మలు సంబంధము నేర్పరచుచున్నవి. అందుచే నివి మూఢవిశ్వాసములని త్రోసివేయ వీలులేదు. చనిపోయినవారు, ఏయంత్రములేక తమయభిప్రాయములను మన కెటుల దెలుపగలరని యడుగవచ్చును. మనమనస్సును వారొకమారు ప్రేరేపింపగలుగుచో, ఆపిమ్మట వారు చెప్పుమాటలన్నియు స్పష్టముగ వినిపించుచుండును. మనస్సున కవి గోచరించుచుండును. మనముగూడ మనస్సుతోనే వారితో సంభాషింపగలము. ఇది విచిత్రముగ గనిపించినను, నాయనుభవములో నున్నవిషయ మగుటచే, ఈవిషయమై నిర్ధారిగ జెప్పగలను. మనమాటలును, అన్యులమాటలును వేర్వేరుగ నుండును. పరుల భిన్నాభిప్రాయములను మనము వినవచ్చును. మన యభిప్రాయమును వారితో దెలుపవచ్చును. తప్పయినచో, మన యభిప్రాయములను దిద్దుకొనవచ్చును. మనకన్న నెక్కుడు ప్రజ్ఞగలవారి సహాయమును బడయ వీలగును. జ్ఞానాభివృద్ధి కిది అమూల్యసాధనముగ దోచును. ఇహలోకము, పరలోకము ననుభేదమున్నను సత్యమరసిన నట్టిభేదమే కన్పింపదు. మరణమనునదియే లేదు. ఉభయలోకభిన్నత యెటులుండునని అనంతమను మహాసముద్రమునందు, జీవులన్నియు బిందుకణములవలె నుండునని గ్రహింపవలెను. ఏజీవునకాజీవుడు ప్రత్యేకముగనున్నను, అన్నియు నేకజీవుని అంశములేయని గుర్తించుట సులభము. మనతలంపులు మనవేయని చెప్ప వీలులేదు. ఎవరో శక్తిమంతుడు నొకవిధమున దలచిన, మనకును అట్టితలంపులే గలుగుచుండును. మనతలంపులు ఇతరులతలంపుల నటులనే ప్రోద్బలపరుపగలవు. అందుచే నేను, నాది యనుభావము స్థూలదృష్టిలో గోచరించినను, సూక్ష్మదృష్టిలో సర్వమును పరమాత్మయందే లీనమయి యున్నదనియు, "నే" ననునది భ్రమయనియు గ్రహింప వీలగును. సర్వమును పరబ్రహ్మమే. బ్రహ్మపదార్థము గాని దేమియు లేదని చెప్పవచ్చును. జీవుడు స్థూలబంధములను దాటినకొలదిని, పరమాత్మస్వరూపమును సులభముగ గ్రహింపనేర్చును. అందుచే ఆధ్యాత్మికతత్త్వశాస్త్రమును పఠించుటవలన, పరమేశ్వరస్వరూపమును కనుగొన వీలగును. పాశ్చాత్యు లింకను ఆధ్యాత్మికశాస్త్రజ్ఞానమునందు, ప్రాథమికావస్థలో నున్నారు. అయినను, వారికి నిజము త్వరితముగ బోధపడుచున్నది. భారతీయు లిదివర కీవిషయమున విశేషాభివృద్ధి గాంచినను, నేడు చాలవఱకు దీనిని మరచియున్నారు. తిరిగి నూతనజ్ఞాన ముదయించుచున్నది. పూర్వస్థితి మరల చేకూర

వచ్చు ననునాశ పొడముచున్నది. స్థూలదేహులయినను, స్వప్నావస్థయందును, ధ్యానావస్థయందును, ఇతర సూక్ష్మశరీరులతో సంప్రతింప గలుగుదురు. ప్రతివారిని స్థూల సూక్ష్మదేహము లావరించియుండును. స్థూలదేహము పనిచేయనప్పుడు, సూక్ష్మదేహము చురుకుగ బనిచేయును. పాము దనకుబుసమును విడిచినటుల, జీవుడు ఒకశరీరమువెంట వేరొకశరీరమును విడుచుచుండును. ఇట్టి విషయములను గ్రంథములమూలమునసే గాక అనుభవజన్యజ్ఞానమువలనగూడ గ్రహింప వీలగును. నాకు దెలిసినవిషయములను నే నిటవివరించితిని. నాయనుభవముల నన్నిటిని వివరించిన,నవి ఇతరుల కంతలాభ మొసగవు. అందుచే నాయనుభవములబట్టి నేను గ్రహించిన సత్యములను కొన్నింటినిమాత్రము పేర్కొంటిని. చదువరులు తమతమ యనుభవములతో వీనిని పోల్చిచూచిన, ఈవిషయమునకు సంబంధించిన జ్ఞానము విస్తరించునను నమ్మకముతో, నీవ్యాసమును వ్రాయుట తటస్థించెను. ఇంకొకవిషయమును తెలిపి యీవ్యాసము నింతటితో ముగించెదను. పంచేంద్రియములు లేనియెడల వినుటకుగాని, చూచుటకుగాని, మాటాడుటకుగాని, వీలు లేదని సామాన్యముగ ననుకొనువిషయము, పూర్ణసత్యము గానేరదు. బధిరుడును, అంధుడును, మూగవాడునుగూడ సూక్ష్మశరీరుల వాక్కులను వినగలరు. చూడగలరు. వారితో సంప్రతింపగల్గుదురు. మనస్సహాయముతో, వారు ఇతరకార్యములన్నిటిని గావింపగల్గుదురు. ఇంద్రియములను బంధించి,వీనిద్వారాకన్న నెక్కుడు ఘనకార్యములను సాధింప వీలుగలదు. యోగసాధనలు ఇట్టి సత్యమును దెలుపగలవు. ప్రాచీనులు సూచించిన మార్గముల ననుసరించుచో, ఆధ్యాత్మికజ్ఞాన మలవడునటుటకు సందియము లేదు. ఆధునికప్రకృతిశాస్త్రజ్ఞులు గనుగొనుచున్న సత్యములు ట్టి యూహలను బలపరచుచున్నవి. ఈవ్యాసమును ఈక్రింది గీతావాక్యముతో ముగించెదను.

శ్లో॥ నజాయతే మ్రియతేవా కదాచి
న్నాయం భూత్వా భవితా వా నభూయః
అజో నిత్యశ్శాశ్వతోయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే.

"ఆత్మ ఒకప్పుడు పుట్టినది గాదు, ఇంకొకప్పుడు చనిపోవునది గాదు. భూతభవిష్యద్వర్తమానములు లేనిది. పుట్టుక లేనిది. నిత్యమయినది. శాశ్వతమయినది. అనాది యయినది. శరీరము నశించినను ఆత్మ నశించునది గాదు."

పైరిన్ అగ్ని ఆరుపు యంత్రము

పైరిన్ అగ్నినివారకములు

మోటారు కారులకును మోటారు బస్సులకును

పైరిన్‌బంపర్లు పెండెర్ గార్డులు.

బ్లాక్ అండ్ వైట్ విస్కీ

ఫ్రెంచి, జర్మన్ బ్రాండి, విస్కీ, జిన్

డేఫా జేబు దీపముల బ్యాటరీలు

చెన్నరాష్ట్రమునకు సోల్ ఏజెంట్లు

గార్డన్ వుడ్రాఫ్ అండ్ కో (మద్రాస్) లిమిటెడ్

ఫస్టులైన్ బీచ్-మద్రాస్.

వేంకటగిరి సంస్థానాధీశులు

సింగంపల్లి వేంకటాద్రిగారు

ఆంధ్రావనిలో సంస్థానము లనేకములు గలవు. వీనిలో విజయనగరము, బొబ్బిలి, కురుపాం, చీకటి, పర్లాకిమిడి, సంగనపల్లి, పిఠాపురము, దేవరకోట, కొచ్చెర్లకోట, మంత్రిప్రగడ తుని, వల్లూరు, నూజవీడు, ముక్త్యాల, మునగాల, వేంకటగిరి, దోమకొండ, అమరచింత, గద్వాల, వనపర్తి, పాల్వంచ, జటప్రోలు మొదలగునవి ప్రసిద్ధములు. వీనిలో విజయనగరము, బొబ్బిలి, పిఠాపురము, నూజవీడు, వేంకటగిరి యత్యంత ప్రధాన మైనవి.

ఇవన్నియు నాంధ్రసాహిత్య కవితామృతముచే పునీతమై యాంధ్రశౌరుష, పరాక్రమ రక్తధారలచేఁ బావనంబై యాంధ్రశిల్ప హస్తవిన్యాసముచే సజీవమై సస్యఫల సమృద్ధైశ్వర్య సంశోభితంబై పూర్వమునను, ప్రకృతమునను, నవన్యసామాన్య వైభవోపేతంబై యాశ్రితజనకోటికిఁ గల్పద్రుమంబులై విరాజిల్లు ననుటకు సందియంబు లేదు.

ఈ సంస్థానాధీశుల యౌదార్యస్వభావము, మాతృభాషాపోషణము, త్యాగశాలిత్వము దానగాంభీర్యత నిరుపమానములనుట నిస్సంశయము.

ప్రకృతమున వేంకటగిరి సంస్థానమునుగూర్చి దిఙ్మాత్రముగా వ్రాయ సాహసించుచున్నాను.

వేంకటగిరి సంస్థానము దక్షిణ హిందూస్థానమునందలి యత్యంత ప్రాచీనసంస్థానములలో నొకటి. ఈసంస్థానములో వేంకటగిరి, పొదిలి, సాగుటూరు, పోలూరు, మనుబ్రోలు మొదలగు పరగణాలు చేరియున్నవి. ఇవన్నియు రాజాగారి ప్రధానోద్యోగులచేఁ బాలింపఁబడుచున్నవి. సంస్థానముయొక్క వైశాల్యము 2117 చ॥ మైళ్లు. సంస్థానము క్రింద 625 శేరీగ్రామములును, 215 అగ్రహారములు లేక యీనాము గ్రామములును, పెరుమాళ్లు కైంకర్యార్థమై వినియోగింపఁబడిన గ్రామములు పండ్రెండును, మఱి పది గ్రామములును మొత్తముమీఁద 862 గ్రామము లున్నవని గణింపఁబడుచున్నవి. ఈ సంస్థానాధీశున కేఁటేఁటఁ బదునొకండులక్షల యాదాయము వచ్చును. కాని బ్రిటీషు ప్రభుత్వమువారికి పేష్కష్ క్రింద నాలుగు లక్షల నలువదివేల రూప్యములు చెల్లింపవలసి యున్నది. ఆంధ్ర దేశములో నింతకంటె నధికముగ పేష్కష్ చెల్లించు సంస్థానము మఱియొద్దియును లేదు. ఈ సంస్థానమున సువర్ణముఖి, ముసి, గుండ్లకమ్మ అను నదులు ప్రవహించుచున్నవి. ఇప్పటికిని మహారణ్యములు కొన్నిగలవు. వీనిలో రక్తచందనవృక్షములు బాగుగా పెంపొందుచుండును. వేంకటగిరి పట్టణమునకుఁ బదునైదు మైళ్ల దూరములో 'కమిలినీ' అను ప్రసిద్ధమైన యొకకోట గలదు. ఆ ప్రాంతము చూచుట కిప్పటికిని నత్యంత రామణీయకముగ నుండును. ఈ సంస్థానమునకే వేఱొకకోట యుండెడిది. పూర్వకాలమున నాకోటలో ఫిరంగులు మొదలగునవి భద్రపఱుపఁబడుచుండెను. ఆ ఫిరంగుల నన్నింటిని, బ్రిటీషు ప్రభుత్వమువారు కొంతకాలము క్రిందట స్వాధీనపఱచుకొని నాలుగు ఫిరంగులను మాత్రము పట్టాభిషేక మహోత్సవాది శుభసమయములం దుపయోగించుటకై గాను సంస్థానమువారివశ మొనర్చియుండిరి.

వేంకటగిరి సంస్థానముయొక్క పూర్వ ప్రశస్తి

ప్రప్రథమమున నీ సంస్థానము కాకతీయ ప్రభువుల క్రింద సేనాధిపతిగ నుండిన చేవిరెడ్డి యను మహావీరునిచే పండ్రెండవ శతాబ్దాంతమున స్థాపింపఁబడిన దని చరిత్ర ప్రసిద్ధి. ఈ పరాక్రమశాలియే పిల్లల మఱ్ఱి భేతాళ నాయకుఁ డను పౌరుష నామముచేఁ గీర్తింపఁబడుచుండెను. ఈ శూరాగ్రణి సాహసవిక్రమమునం దద్వితీయుఁడుగ నుండుటయె గాక సుశీలతకును, దైవభక్తికిని ప్రసిద్ధి కెక్కియుండెను. పదమూఁడవ శతాబ్దాంతమునను, పదునాల్గవ శతాబ్దారంభమునను, వేంకటగిరిసంస్థానముఁ బరిపాలించుచుండిన ప్రభువులు దక్షిణ హిందూదేశమం దతివ్యాప్తమై యున్న పాండ్యరాజ్యమును జయించి లోఁబఱచుకొని కాంచీపుర ప్రాంతములవఱకు తమ ప్రాబల్యమును జాటియుండిరి. వేంకటగిరి ప్రభు సంతతిలో నేడవవారగు పెదసింగమనాయఁడు కవీంద్రుఁడును పండితోత్తముఁడును నై యుండెను. ఈయన సంస్కృతాంధ్రములలోఁ బెక్కుగ్రంథముల రచించి ప్రసిద్ధి కెక్కెను. వానిలో రసార్ణవ సుధాకర మను నలంకార శాస్త్రమును, సంగీత రత్నాకర వ్యాఖ్య యనునవి సుప్రసిద్ధములు. ఈయనమనుమఁడగు సర్వజ్ఞసింగమనాయఁ డనుమహీపతి గొప్పభాషా కోవిదుఁడును, పండితకవిజన పోషకుఁడు నై యుండెడు. ఈ ప్రభు సత్తముని పాండిత్యగరిమను కవిసార్వభౌముఁ డగు శ్రీనాథ ప్రభృతు లెందఱో ప్రశంసించియుండిరి.

ఈ మహనీయుని సమకాలికమహాకవి యగు బమ్మెరపోతనామాత్యుఁడు భోగినీదండక మనుసద్గ్రంథమును సర్వజ్ఞన కంకితమొసఁగె నని ప్రతీతి. ఈ ప్రభుసంతతిలోఁ జేరిన యొకరు పదునాఱవ శతాబ్దమున దేవరకొండ యను రాజ్యమును విజయనగర సామ్రాజ్యాధీశ్వరుఁ డగు శ్రీ కృష్ణదేవరాయలకు సామంత ప్రభువుగా నుండి పరిపాలించి యుండెనఁట. శ్రీ కృష్ణరాయలీ ప్రభువునకు కందనోలు (కర్నూలు) మండలాంతర్గతమైన వెలుగోడు అను సంస్థానమును బహూకరించి యుండెను. ఆ కారణమున నే కాఁబోలు వేంకటగిరి ప్రభువులలో నిటీవలివారు తమ నామధేయములకుఁ బూర్వము వెలుగోటి యనుపదమును అలంకరింపఁ జేయుట పరిపాటి యైనది.

క్రీస్తు శకము 1620 సం॥ న రాయభూపతి యను ప్రభువు కొండవీడు, వినుకొండ, ప్రాంతములను జయించి విజయ నగర ప్రభువుల మైత్రిని సంపాదించి యుండెను. ఈ మహీపతికే వేటూరి రంగరాజకవి భానుమతీపరిణయ మను ప్రబంధమును రచించి కృతి యొసంగియుండెను. 1695 సం॥న సర్వజ్ఞకుమార యాచమనాయులను భూధవుఁడు సింహాసన మలంకరించెను. ఈయన సంస్కృతము నం దద్వితీయపాండిత్యమును గడించి పేరొందెను. ఈవిద్వాన్మణి కాళహస్తీశ్వరుని యర్ధాంగలక్ష్మియగు జ్ఞానప్రసూనాంబపై నొక అష్టకమును, చూర్ణికను రచించియుండెను. ఈపుణ్యశీలుఁడే అల్లయ్యదీక్షితులవారిచే విష్ణుపురాణమును సంస్కృతమునుండి యాంధ్రీకరింపఁ బ్రోత్సహించెను. 1755 సం॥ర బంగారు యాచమనాయులనువారు ఢిల్లీ పాదుషాసన్నిధినుండి యొకసన్నదును సంపాదించి సింహాసన మధిష్ఠించి సర్వతోముఖముగ రాజ్యము నభివృద్ధిఁజేయ సమకట్టెను. ఈయన శిల్పకళాభ్యుదయమునకై విశేషముగఁ దోడ్పడియుండెను. అనేకరాజసౌధములను, సుందరమందిరములను, వాపీకూపతటాకములను, ధర్మశాలలను, రాజమార్గములను ప్రతిష్ఠించియుండెను. రాజధానీనగర మగు వేంకటగిరియందు కాశీవిశ్వేశ్వరాలయ మనునొక గొప్పదేవాలయమును నిర్మింపఁజేసెను. ఈపుణ్యపురుషుని సహధర్మచారిణు లిరువురును సహగమన మొనరించి శాశ్వతకీర్తిని గడించిరి. ఈయనతరువాత రాజ్యమునకు వచ్చిన కుమారయాచమనాయు లనేకమండపములను, మందిరములను నిర్మించి పుణ్యము గట్టుకొనెను.

ఈయనగా రొక మసీదునుగూడ నిర్మించియుండెనని ప్రసిద్ధి. ఏమీ! ఈయనసర్వమతాదరణము.

1790 వ సంవత్సరమున బ్రిటీషు ప్రభుత్వమునకును టిప్పుసుల్తానునకును యుద్ధము ప్రాప్తించినపుడు వేంకటగిరి సంస్థానాధిపతులు బ్రిటీషు ప్రభుత్వమునకు బాసట యై విజయమునకుఁ దోడ్పడిరి. ఈకారణమున చెన్నరాష్ట్రీయ ప్రభుత్వమువారు కృతజ్ఞతాపూర్వకముగాను, బహుమానపురస్సరముగ నిన్నూరు తుపాకుల ననుగ్రహించి యుండిరి. తరువాత రాజ్యమునకు వచ్చిన బంగారు యాచమనాయు లను మహీపతి రాష్ట్రపాలకుఁ డగు సర్ థామస్ మన్రోగారి కాప్తమిత్రులై, విశేషసత్కారముల, మన్ననల నందిరి. ఈయనగారు తన పూర్వీకులవలెనే యనేకధర్మకార్యముల నొనర్చి సత్కీర్తి నందెను. కాశీవిశ్వనాథున కొక రజతరచితమగు గజవాహనమును సమర్పించియుండెను. ఈపుణ్యమూర్తి సంస్కృతాంధ్రవాఙ్మయముల నతివిశేషముగఁ బ్రోత్సహించెను. ఈయన కాలముననే తర్కభూషణ వేంకటాచార్యు లనువారు శృంగారకల్పవల్లి యను అలంకారగ్రంథరాజమును వ్రాసియుండిరి. ఎన్నియో గ్రంథములను సంస్కృతమునుండి యాంధ్రమున ననువదింపఁ జేసిరి. వానిలో ముఖ్యమగునవి వాల్మీకి రామాయణము, శ్రీకృష్ణజన్మకాండము, భగవద్గీత మొదలగునవి. ఇవి యెల్లను గోపీనాథ వేంకటకవిప్రణీతములు. ఈయన కంచి, రామేశ్వరము మొదలగు పుణ్యక్షేత్రముల దర్శించి యందలి దేవతానీకములకు విశేషకానుకల సమర్పించిరి. ఈయన లెక్కకు మిక్కిలిగ ధర్మకార్యము లొనర్చెను. పరమపవిత్రక్షేత్రమగు కాశీకాపురియం దొకసత్రమును నిర్మించి యనుదిన మిన్నూటయేఁబదిమంది యన్నార్తులకు భోజన మొసఁగునటుల శాశ్వతమగు నేరాటులం గావించెనఁట. ఈయనపిమ్మట 1879 సం॥న శ్రీగోపాలకృష్ణయాచేంద్రులనువారు సింహాసన మధిష్ఠించిరి. ఈయన తమపూర్వీకులు ప్రతిష్ఠించి యనుగ్రహించిన దేవాలయాదులను, మడిమాన్యములను నిర్విఘ్నముగఁ గొనసాగునట్లు ప్రోత్సహించి స్వయముగ మఱికొన్ని పత్రములఁ బ్రతిష్ఠించిరి. మదరాసునందు విక్టోరియా ఘోషాహాస్పిటలును నిర్మించి పుణ్యముఁ గట్టుకొనిరి. ప్రకృతమున నెల్లూరునందున్న కళాశాలను ప్రథమమున స్థాపించినది వీరే.

యవ్వన నటన కౌశలము

హీలింగ్ బాం

నందుదయించును.

HEALING-BALM
IS LIQUEFIED ENERGY,
& PERSONIFIED YOUTH.

మూత్రనాళ సంబంధమగు సకలవిధ స్రావములను, యువకులకైనను స్త్రీలకైనను సకల ప్రాయములయందు ఎట్టి పరిస్థితియందైనను, త్వరితముగ, నిశ్చయముగ, సంపూర్తిగ, శాశ్వతముగ స్వస్థపరుపగల 35 ఏండ్ల అనుభవమున తయారుచేయగలిగిన దివ్యామృతము. ఒక్క మోతాదుతో దానిగుణము తెలియును. ఒక్కరోజులో వాపు, నొప్పి, పూర్తిగా పోవును. వారమురోజులలో సంపూర్ణ స్వస్థత చేకూరును.

ఇంజెక్షనులు, లోషనులు, పిచికారీలు మున్నగువానిని మానివేసి హీలింగుబామునే ఉపయోగించుడు. ఇది యెన్నడు విఫలము కాదు.

హీలింగ్ బాం

ఒక మోతాదుతో నమ్మకమును కలిగించును. ఒకరోజులో బాధను మాన్పును. వారమురోజులలో సంపూర్ణస్వస్థత నొసంగును.

హీలింగ్‌బామును ప్రశంసించుచు, ప్రకటించుచు అది నిరపాయకరమనియు, బాధితులకు ప్రబోధించు సుప్రసిద్ధ భిషఙ్మణుల నామధేయములను కొన్నిటి నిందు పొందుపరచితిమి.

"ది ఇండియన్‌లాన్సెట్" కల్నల్ కే. పి. గుప్తా (ఐ. ఎం. ఎస్.) ఎం. ఏ. ఎం. డి. ఎఫ్. ఆర్. సి. ఎస్. ఎస్. ఎస్. సి. పి. హెచ్. డి. లెఫ్టినెంట్ కల్నల్ ఎస్. పి. సిన్హా.(ఐ. ఎం. ఎస్.) ఎం. ఆర్. సి.ఎస్. డా॥ ఎస్. చక్రబర్తి, ఎం. డి. డా॥ ఈ. ఎస్. ఫుహాంగ్. ఎం. డి. డా॥ యు. గుప్త, ఎం. డి, డా॥ ఆర్. మానియర్. ఎం. బి. సి. ఎం. డా॥ టి. యు. అహ్మద్, ఎం. బి. సి. ఎం. డా॥ ఫెర్మి, ఎల్. ఆర్. సి. పి. అండ్ ఎస్. డా॥ జి. సి. బెజ్‌బోరువా ఎల్. ఆర్. సి. పి. అండ్ ఎస్. ఎల్. ఎఫ్. పి. ఎల్. ఎం. డా॥ ఆర్. న్యూజెంట్ ఎల్. ఆర్, సి. పి. అండ్ ఎస్ మున్నగువారు. సచిత్రశోభితమగు వివరముల పుస్తకము వలయువారికి పంపబడును.

ధర. పెద్ద బుడ్డి రూ **3–0;** మధ్యరకము రూ **2–8;** చిన్నసైజు రూ **1–12.** తపాలాచార్జి ప్రత్యేకం.
ఇండియా బర్మా సింహళదేశములందు ఔషధవ్యాపారు లందరివద్ద దొరకును.

ఆర్. లాడిక్ అండ్ కో., మాన్యుఫాక్చరింగ్ కెమిస్టులు, 148 బౌబజార్ వీధి కలకత్తా
టెలిగ్రాములు:—"హీలింగ్" కలకత్తా
టెలిఫోన్ నెం 1615 బారాబజార్

ఈయనకు బ్రిటీషుప్రభుత్వమువారు 1888 సం॥ న నైట్ కమాండర్ ఆఫ్ ది ఇండియన్ ఎంపైర్ (కె. సి. ఐ. ఇ.) అను బిరుదము నను గ్రహించిరి. చాలకాలము రాష్ట్రీయశాసనసభయందు సభ్యులుగానుండి ప్రజాహితకార్యములందు పాల్గొనిరి. వీ రిరువదిరెండు సంవత్సరములకాలము దక్షిణహిందూదేశజమీందారీసంఘమున కధ్యక్షులుగ నుండిరి. శ్రీజార్జి సార్వభౌముని పట్టాభిషేకసమయమున శ్రీగోపాలకృష్ణ యాచేంద్రునకు మహారాజా, యను బిరుద మనుగ్రహింపఁబడెను. ఈయనభాషాభిమానము పండితాదరణము వర్ణింప నశక్యము. ఈవిద్వద్భోగభాగ్యునికాలమునం దనేక గ్రంథములు రచింపఁబడి ప్రకటితము లయ్యెను. వానిలో ముఖ్యమైనవి 'రాధాకృష్ణసంవాదము' 'శిశుపాలవధ' 'దశకుమారచరిత్రము' 'అమరుకకావ్యము' 'శ్రీకృష్ణాభ్యుదయము' 'హాలాస్యమాహాత్మ్యము' 'గీతగోవిందము' 'బ్రహ్మగణేశ ప్రకృతికాండములు' 'కాళిదాసప్రకరణము' 'వినోదకథాకల్పవల్లి' 'సుమనోవినోదభూషణము' 'ఉత్తరరామచరిత్ర' మనునాటకము 'సంస్కృతకవిజీవితము' 'రుక్మిణీపరిణయము' 'గోపీకథాకౌముది' 'కథాసరిత్సాగరము' 'ఆంధ్రదశరూపకము' మొదలగునవి.

చూచితిరా! ఈమహనీయుని యాదరణప్రోత్సాహముల వలన నెన్నిగ్రంథములు రచింపఁబడెనో. ఆంధ్రవిజ్ఞానాభ్యుదయమునకును, ఆంధ్రభావభాస్కరతేజప్రసారమున కిట్టిగ్రంథము లెంతేని యుపకరింపఁ గలవు. వీనిలో పెక్కు ద్రాక్షాగుచ్ఛములవలె మృదుమధురములై, యితిహాసములై, నీతిసాగరములై, కథాకల్లోలినులై, విరాజిల్లుచున్నవని వేఱుగఁ జెప్పనక్కఱలేదు. ఈమహారాజులుంగారు చెన్ననగరమునం బ్రతిష్ఠితమైన యాంధ్రపరిషన్మండలికి విశేషద్రవ్యసహాయమొనర్చియుండిరి. ఈయశశ్చంద్రుఁడు 1916 వ సం॥న అస్తమించెను. వీరికుమారులును ప్రకృతపాలకులు నగు శ్రీగోవిందకృష్ణయాచేంద్ర బహద్దరువారు 1917 వ సం॥ న రాజ్యభారమును వహించిరి. శ్రీవారు నెల్లూరునందలియున్నతవిద్యాలయమును కళాశాలగాఅభివృద్ధిఁజేసిరి. మహారాజా సర్ గోవిందకృష్ణ యాచేంద్ర బహద్దరువారు సైనికశిక్ష నభ్యసించి బ్రిటీషు సేనలయందుఁ బ్రవేశించిన భారతీయసంస్థానాధిపతులలో మొదటివా రని చెప్పవచ్చును. మదరాసు గవర్నరుగారియొక్క గౌరవనీయాంగరక్షకునిగా దొరతనమువారు వీరిని నియమించిరి. వీరికిని కె. సి. ఐ. ఇ. మహారాజా మున్నగు బిరుదావళి నొసంగి సత్కరించుట గమనార్హమైన యంశము. మదరాసులో జరిగిన ప్రథమబ్రాహ్మణేతర మహాజనసభ వీరి సుప్రసిద్ధాధ్యక్షతక్రింద నిర్వహింపఁబడెను. వీరు ఢిల్లీనగరమునందలి రాజ్యసభయం దొకప్రతినిధిగా ప్రభుత్వమువారిచే నియమింపఁబడిరి. కాని వీ రనతికాలముననే సభ్యత్వమును వదలివేసిరి. శ్రీరాజావారు తమతండ్రిగారైన కీర్తిశేషులగు మహారాజా సర్ రాజగోపాలకృష్ణయాచేంద్ర బహద్దూరు జి. సి. ఐ. ఇ. లోహప్రతిమను వేంకటగిరి నగరమునఁ బ్రతిష్ఠింపఁజేసిరి. శ్రీరాజావారికి శ్రీమహావిష్ణు చతుర్భుజములవలె నలువురు కొమాళ్లు గలరు. వీరిప్రథమపుత్త్రులగు సర్వజ్ఞకుమార కృష్ణయాచేంద్ర బహద్దూరుగారు స్థానికసంస్థలయందుఁ బ్రవేశించి విశేషకృషి నొనర్చుచున్నారు. వీరు ప్రజలపక్షమున శాసనసభాసభ్యులుగ నెన్నుకొనఁబడియుండిరని పాఠకు లెఱింగియే యుందురు. శ్రీగోవిందకృష్ణుని తక్కిన కుమారరత్నములుగూడ దైవభక్తియందును, శాంతశమదమాదికల్యాణగుణములయందును తమ పూర్వుల ననుసరించుట శుభావహముగ నున్నది.

కీర్తిశేషులైన శ్రీరాజా సర్ పానుగంటి రామారాయణంగారి శాసనసభాస్థానమున ఖాళీయేర్పడగా, శ్రీగోవిందకృష్ణ యాచేంద్రులవారు పోటీలేకుండ నెన్నుకొనబడియుండుట సర్వజనవిదితమే.

ఇట్టి దాన ధర్మాది సద్గుణైశ్వర్యసంపన్ను లగు మహారాజావారికిని, శ్రీవారి పుత్ర పుత్రికా సంతతికిని పరమదయాళురుఁ డగు భగవంతుఁడు పరిపూర్ణాయురారోగ్యములం బ్రసాదించుఁగాత!

టెలిగ్రాములు "మెటీరియల్" మదరాసు టెలిఫోను 8763

జనార్ధనం అండ్ కో., 130 గోవిందప్ప నాయకుని వీధి జి. టి. మదరాసు.

సైన్సు సామగ్రి అన్నివిధములు రప్పించి, నిలువచేసి, తయారుచేసి సరఫరా చేయుదుము.

ముఖ్య గమనింపు

అమితమైన స్టాకు
అతి క్రొత్త నమూనాలు

సంతృప్తి దృఢతరము
రసమగు ధరలు

సత్వర నిర్వాహకము
సంరక్షకమగు రవాణా

సక్రీత వ్యాపారము
సక్తిక సౌకర్యములకు

గ్యారంటీ

మెర్కుస్సు
రసాయనములు - ఏజెంట్లు

జీనాగ్లాసు
పింగాణీ సామగ్రి

గమనిక: జిల్లాబోర్డులు (ప్రభుత్వ ఇతర) విద్యాలయములు, కళాశాలలకు ఎక్కువగ సరఫరా చేయువారు.

హార్ట్నర్ త్రాసులకు సోల్ ఏజెంట్లు.



హార్ట్నరు్స త్రాసు

శ్రీ శుకుఁడు

పండిత పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిలవారు.

మ. సముఁడై యెవ్వఁడు ముక్తకర్మచయుఁడై సన్న్యాసియై యొంటిపో
వ మహాభీతి నొహో కుమార యనుచున్ - వ్యాసుండు నీరంగ వృ
క్షములం దన్మయతం బ్రతిధ్వనులు సేక్కంజేసి యున్నట్టి భూ
తమయున్ మ్రొక్కెద బాదరాయణిఁ దపో - ధన్యాగ్రణిన్ ధీమణిన్.

పురాణములలో నైమిశారణ్యమున సూతుఁడు శుక శౌనకాదులకుఁ బెక్కు ధర్మములను వారుసేయు దీర్ఘసత్త్రయాగ సమయమునం జెప్పినటులు కాన్పించును. శ్రీమద్భాగవతాదిని మాత్రము శౌనకుని ప్రశంసరాదుకాని శుకుని ప్రశంస ధర్మశ్రోతలలోఁ గానరాదు. కాని శుకుఁడు పరీక్షిన్నరేంద్రునకు భాగవతకథల నన్నిఁటిని జెప్పినటులు కాన్పించును. ప్రథమస్కంధాంతమున శుకుని ప్రవేశము, ద్వాదశస్కంధాంతమున నిష్క్రమణము కాన్పించును, కాన శుకు లిద్దఱా? యొక్కఁడా? యను సందియ మొకటి విమర్శకులకుఁ గలిగియుండును. శ్రీశబ్ద మొకటి గ్రంథకర్తలచే శుకయోగిశబ్దమునకు ముందు తఱచుగఁ జేర్పఁబడుచుండుటచే శుకుఁ డింకొకఁడుండెనని ధ్వనియగుచున్నది. మహాభారతమున కృష్ణశబ్దవాచ్యులు నల్వురు కలరు. అందు వ్యాసునకుఁ గల కృష్ణశబ్దమునకు ద్వైపాయనశబ్దము చివ్వటను, వాసుదేవునకు శ్రీశబ్దము మొదటను జేర్పఁబడుచుండును.

అర్జునన కొక్కడనో కాని కృష్ణశబ్దము వాడఁబడదు. ద్రౌపదికి స్త్రీలింగరూపమున నుండుటచే స్పష్టముగఁ దెలియుచుండును. అటులనే శ్రీశబ్దము గల శుకనామముచే నన్యుఁ డొకశుకుఁ డుండెనని తలంపవలసి యున్నది. శౌనకునితోఁ గూడిన శుకునివృత్తాంతము మన కంతగాఁ దెలియదు కాని, వ్యాసపుత్త్రుఁ డగు శ్రీశుకునిచరితము భాగవతపాఠకులకు సువిదితము. శ్రీశుకుని జన్మాదికము మహాభాగవతములో శాంతిపర్వమున నిటులు కలదు. భీష్ముఁ డీకథను ధర్మజునకుఁ జెప్పెనట! ఆకథ యిది.

మేరుపర్వత సమీపమునఁ గర్ణికారవనము కలదు. అందుఁ బ్రమథగణములచే సేవింపఁబడుచు నీశ్వరుఁడు పార్వతీసమేతుఁడై నివసించెను. పారాశర్య వ్యాసుఁ డచటికి యోగబలమున నేఁగి గొప్ప తపస్సుఁ జేసెను. ఈశ్వరుఁడా తపస్సునకు మెచ్చి నీకేమి కావలయు నడుగు మనఁగా వ్యాసుఁడు,పంచభూతములతో సమబలము గలపుత్త్రుని నా కిమ్మని వేఁడెను. ఈశ్వరుఁ డటులే యగుసని యనుగ్రహించెను. పిమ్మట వ్యాసుఁడు తన యాశ్రమమున నగ్నికార్యము దీర్చుట కరణిని మథింపుచుండఁగ "ఘృతాచి" యను నప్సరోవనిత వ్యాసునికి దృగ్గోచర యయ్యెను. వ్యాసుఁ డయ్యెలనాగం జూచి కామార్తుఁడు కాఁగా ఘృతాచి వంచనచే చిలుక యయ్యెను. కాని వ్యాసుఁ డప్సరోవనితా లగ్నమానసుఁడై యరణిని మథింపుసమయమున నాతనికి రేతస్స్ఖలనమై యది యయ్యరణింబడఁగా నదిచూడక యరణిని వ్యాసుఁడు మథింపుచుండగ నాయరణినుండి జనకసమానుఁ డగు శ్రీ శుకుఁ డుద్భవించెను. (అరణినుండి పుట్టుటచే "ఆరణేయుఁ డనియు, శుకనిర్దిష్టచిత్తుఁడై నపు డుద్భవించుటచే శుకుఁడనియుఁ బేరులు కలిగెను.) అపుడు శుకునకు మందాకిన్యాదులు ప్రత్యక్షమై సకలోపచారములం గావించెను. పుట్టినపుడె తండ్రి యంతవాఁడయ్యెను. వేదము లపుడె యాతనికవగతములై నను నాచుమాత్రముగ బృహస్పతిని గురువుగఁ జేసికొనెను. పిమ్మట తండ్రి యాశ్రమంబునకు వచ్చి యాటలను మరగియుండఁగా వ్యాసుఁ డాతనికి సాంఖ్యాది విద్యలను నేర్పెను. వేదాంతవిద్యలో మిథిలదేశాధీశుఁడు మిన్న యగుటచే నాతనికడ నావిద్యను నేర్వ వ్యాసుఁడే శ్రీశుకు నతనికడకుఁ బంపెను. అనేక పర్వతాదులం దాఁటి యాతఁడు మిథిలం జేరి రాజభవనమున కేఁగుచుండ, ద్వారరక్షకు లడ్డుకొనిరి. ఈ వృత్తాంతమును విమ్మటఁ దెలిసినజనకుఁ డాతని సభక్తికముగ నెదుర్కొని గౌరవించెను. అతని కానాఁడును, మఱునాఁడును జనకుఁడు సమస్తోపచారములం గావించి వచ్చినపని మోక్షధర్మజిజ్ఞాస యని తెలిసికొని నడుమ నడుమ శుకుఁ డడుగు ప్రశ్నలకు సదుత్తర మిచ్చుచు వేదాంతవిద్య నుపదేశించి నీకు మోక్షము సిద్ధించుఁ బొమ్మని పంచెను. (ఇట నొక విచిత్ర మగుగాథను మా తండ్రిగారు చెప్పుచుండిరి. అదియిది. శ్రీ శుకులు జనకు కడకు వేదాంతవిద్యను నేర్వ మిథిలాపురికరిగి యాసమయమున జనకుఁడు ధర్మాసనస్థుఁడై యుండుటచే న్యాయసభకె పోయిఁ బాలుఁడుగాన నిలిచియే జనకుఁడుతీర్పుతీర్పును వినుచుండెనట! అది యొక హత్యతో సంబంధించిన వ్యవహారము. నేరము రుజువైనది. కాని జనకుఁడు నేరము కలవానియందు కరుణకలవాఁడై వీని నొక గుఱ్ఱముపైఁ గూర్చుండబెట్టి శిరంబున నీటిపాత్రనుంచి వానినిబట్టుకొమ్మని మారిక్వముంబరుగెత్తింపుఁడు,పాత్రలోని నీరు నేలకి క్రిందఁబడినవీని శిరంబు నచ్చుటనే ఖండింపుఁడు, నీరు తొణకకుండిన వానిని జంపక విడిచిపుచ్చుఁ డని భటులకాజ్ఞాపించి వేఱుపనిఁ జూచుకొనుచుండెను. ఇంతలో భటులు జనకునాజ్ఞ ననుసరించి వడిగల యశ్వమున వాని నధిష్ఠింపఁజేసి నీటిపాత్రను వానితలపై నుంచి గుఱ్ఱమును వేగము వారించిరి. నేరగాఁడు పాత్రను గట్టిగఁ బట్టుకొని తన దృష్టినంతయు జలపాత్రపైనె యుంచి జాగ్రతగ నుండుటచే నొక్కచుక్కయైనఁ జెదరి భూమిపైఁ బడనందున నావృత్తాంతమును భటులు రాజునకు విన్నవించిరి. రాజు తదేకదృష్టికలిగి వీడు నేరమునుండి మోక్షింపఁ దగ్యుఁగాన వీనిని వదలుఁడని, జనకుఁడటులనె నిలిచి యీవృత్తాంతము నంతయుఁ జూచుచున్న శ్రీశుకుం జూచి యంతకుముందు శుకునిఁ బలుకరింపనివాఁ డపుడు మోక్షనిధానము తెలిసినదా యన, శ్రీ శుకులు తెలిసెనని యపుడే వదలిపోయిరనియు, జనకుఁ డీతఁడు వ్యాసపుత్రుఁడనియు తండ్రియాజ్ఞప్రకారము తనకడ మోక్షధర్మముఁ దెలిసికొనవచ్చెననియు, పని తీరుటచే నాతఁడు మరలిపోయెననియు, సర్వభూతమయుఁడు గాన నాతని కర్ఘ్యాదిమర్యాద లవసరములేదనియుం జెప్పెనట! ఇది పుక్కిటిపురాణగాథయే కాని యింపుగ నుండుటచేనిటఁ బ్రసక్తమయ్యెను.)

జనకుని కడనుండి శ్రీశుకుఁడు తిరిగి పర్వతాదులం దాఁటి హిమవంతంబుననున్న వ్యాసునికడ కేఁగెను. అప్పటికి వ్యాసుఁడు. "పైల, జైమిని, వైశంపాయన, సుమంతు" లనుశిష్యులకు వేదాధ్యయనముఁ జేయింపుచుండెను. కొన్నికారణములచే శిష్యులకు వ్యాసునకు నెడబడక వ్యాసు నానతిచేతనె వైశంపాయనాదులు వివిధదేశముల కరిగిరి. ఆశ్రమము వేదఘోష లేక చిన్నవోయెను. నారదుఁ డపుడచటకువచ్చి యిటులు వేదఘోష లేకుండుట మంచిదికాదన శుకవ్యాసు లిరువురును వేదపారాయణముం జేయుచుండఁగ గొప్పగాలి వీచెను. అది భగవత్ప్రీతి కై నడని శుకుఁడు వ్యాసునివలనం దెలిసికొనెను. గాలి నిలిచినపిమ్మట వ్యాసుఁడు శుకునిఁ జూచి నీవు వేదపారాయణముం జేయుచుండుము, నేను స్నానముంజేసి వత్తునని గంగానదికడకుఁ బోయెద. ఆ సమయమున శుకుని తెలివితేటలకు సంతసించి నారదుఁడు నీ కేమికావలయునో యడుగు మన, మోక్షాపేక్షను శుకుఁడు తెలిపెను. సంగవిముక్తుఁడ వయిన మోక్షమునందుదు, విటనుండిన మోక్షము నందవనగాఁ బోకనే వ్యాసునికడ కరిగి, నే నాశ్రమమును విడిచి యెటకేని యరిగి యోగాభ్యాసముం జేయుదుననఁ బుత్త్రవాత్సల్యముతోఁ బోవద్దని వ్యాసుఁడు పలికినను వినక కైలాసగిరికిఁజని యోగాభ్యాసముంజేసి యక్కడకు వచ్చిననారదునకుఁ దన వృత్తాంతముఁ జెప్పి యాయాశ్రమమును విడిచి సర్వభూతమయుఁడు గాన తరుగుల్మలతాదులతో నాతండ్రి నాపేరుపెట్టి పిలిచినయెడల మీరు, ఓ యని పలుకుఁ డనిగిరిశృంగములను భేదించుకొనిపోవుచుండగ నచట నచ్చరలు వివస్త్రలై జలకమాడు చుండిరి. కాని శ్రీశుకుఁడు సర్వసముఁడగుటచే వా రాతనింజూచి సిగ్గునొందక వివస్త్రలుగానే యుండిరి. పిమ్మట శ్రీశుకుఁ డాకాశయానమున దేవతలకందరాని బ్రహ్మపదము నొందెను. పుత్త్రునిపైనుండిన ప్రేమచే వ్యాసుఁడు వెనుకొని తానుగూడ యోగబలమున నగమ్యము లగుమహాపథముల నతిక్రమించి శుకా! యని పిలువ నంతకుముందు శుకునుపదేశానుసారము తరుగుల్మలతాదు లో యని ప్రతిధ్వనించెను. వ్యాసుఁడు పోవంబోవ సిద్ధచారణాదులు శుకునిమార్గము నెఱిఁగించిరి. అతఁ డచ్చరలు జలకమాడుచోటున కేఁగ వారు శుకుం జూచినటులు కాక సిగ్గునొంది వస్త్రధారిణులైరి. అందువలనఁ దనకంటెఁ దన కుమారుఁడధికుఁ డని వ్యాసుఁడు తెలిసికొని యొక పర్వతశిఖరముపై నిలిచి బ్రహ్మపదప్రాప్తుఁడగుశుకునిగూర్చి విచారింపుచుండఁగా విశ్వేశ్వరుఁ డటకు దేవతలతోఁ బ్రత్యక్షమై పంచభూతములతో సమ మగుబలము గలకుమారుఁడు కావలె ననియడిగితివి- శుకుఁ డటులనె నామహిమచేతను నీతపోబలముచేతను నై దేవతలుకూడ పొందరాని బ్రహ్మపదము నొందియున్నాఁడు. వాని కీర్తి సదా జగద్విదితమైయుండును. వానియాకృతి గలఛాయ నీకడ నుండునని యోదార్చి యంతర్హితుఁ డయ్యెను. ఈవృత్తాంతమును నారదునివలన నేను వింటి నని భీష్ముఁడు శరతల్పగతుఁడై ధర్మజునకుఁ జెప్పియుండెను.

భీష్ముఁడు కురుక్షేత్రయుద్ధానంతరము రెండుమాసముల లోపుననే ధర్మజునకు ధర్మముల నుపదేశించెను. అప్పటికె శుకుఁడు బ్రహ్మపదప్రాప్తుఁడైనటులు పైగాథ చెప్పుచున్నది. అయితే మహాభారతాదిని, భీష్మపర్వమునను కృష్ణద్వైపాయనుఁడు యుద్ధానంతరము మూడేండ్లవఱకు మహాభారతమును రచించిపైల, జైమిని వైశంపాయన సుమంతులకు శుకునకు వేదములతోఁగూడ మహాభారతమును జెప్పిన

టులు గలదు. [చూడుడు అనుక్రమణికాధ్యాయము] ఇంతమాత్రమే కాదుమహా భారత రచనానంతరము నారదోపదేశముచే వ్యాసుడు భాగవతము రచించి శ్రీశుకున కుపదేశించినటులు కలదు. ఇంతమాత్రమే కాదు. కురుపాండవయుద్ధానంతరము 36 సం॥రములకు హస్తిపురి రాజ్యమునకు బట్టాభిషిక్తుడై 60 సం॥ లు రాజ్యముంజేసి బ్రాహ్మణశాపోపహతుండై మృతినొందిన పరీక్షిత్తు శ్రీశుకునిచే జ్ఞానోపదేశము నొందినటులు భాగవతమునం గల దనుసంగతి సర్వజనవిదితము. అనంగా శుకుడు బ్రహ్మపదప్రాప్తుం డైనపిమ్మటకొన్నియేండ్లకు మహాభారతముంజదివి 7, 8 సం॥ములకు భాగవతముం జదివి మూడేండ్లకుం బరీక్షిత్తునకు భాగవతము నుపదేశించినటులపై గాథలచేం దెలియనగును. మఱియు మహాభారతమును ధృతరాష్ట్రాదులు మృతినొందిన పిమ్మటనే భారతమును లోకమున వ్యాసుడు ప్రకటించెనని యీ క్రిందిశ్లోకార్థము చెప్పుచున్నది.

“ధర్మాత్ముం డగువ్యాసుండు భీష్మునియొక్క, తల్లియొక్కయాజ్ఞ ననుసరించి విచిత్రవీర్యుని భార్యలయందుం ద్రేతాగ్నులంబోలు ధృతరాష్ట్రాదులం గని తపస్సు కొఱకుం దిరిగి స్వాశ్రమమున కేంగెను. ధృతరాష్ట్రాదులు పుట్టి పెరిగి ముసలివారై మృతినొందిన పిమ్మటనె మనుష్యలోకమున మహాభారతముం జెప్పెను—

శ్లో. మాతుర్నియోగా ద్ధర్మాత్మా గాంగేయస్యచ ధీమతః
క్షేత్రే విచిత్రవీర్యస్య కృష్ణద్వైపాయనః పురా
త్రీనగ్నినివ కౌరవ్యా జ్జనయామాస వీర్యవాన్
ఉత్పాద్య ధృతరాష్ట్రంచ పాండుం విదురమేవచ.
జగామ తపసే ధీమాన్ పునరేవాశ్రమం ప్రతి
తేషు జాతేషు వృద్ధేషు గతేషు పరమాం గతిం
అబ్రవీ ద్భారతం లోకే మానుషేస్మి న్మహా నృషిః — ఆదిపర్వ. 1-వ అ.

పై యంశముచే యుద్ధానంతరము 18 సం. రములకుంగాని మహాభారతము ప్రకటింపంబడలే దని తోంచును. (ధృతరాష్ట్ర విదురులు యుద్ధాంతమున 18 సం॥ ములకు మృతినొందిరి.) ఇంకొక విచిత్రమేమన, శ్రీశుకుండు పరీక్షిత్తునకడకు వచ్చునప్పటి కతనిపేరోలగంబున శుకుని తండ్రి యగువ్యాసుండు, తాత యగు పరాశరుండు, ముత్తాతతండ్రి యగువసిష్ఠుండుకూడ నుండినటులను వా రందఱు శుకునకుం బ్రత్యుద్గతులైనటులును భాగవతమున వర్ణింపంబడెను. పైగాథలకు సమర్థనమెటులు? భీష్ముడు ధర్మజునకుం జెప్పుట యబద్ధమైనం గావలయును; లేక, పరీక్షిత్తునకు శుకుం డుపదేశించుటయైన నసత్యము కావలయును. భాగవతమునం బరీక్షిత్తు శాపహతుండై జీవితాశవదలి జనమేజయుని రప్పించి యాతనికిం బట్టాభిషేకముం జేసి సర్వసంగములనువదలి ప్రాయోపవేశుం డైనటులు కలదు. మహాభారతమునను పరీక్షిత్తుచరిత మాదిపర్వమునంగలదు. అం దాతండు విరాగియై ప్రాయోపవేశము నొందినటులుగాని, శుకుం డాతనికి బ్రహ్మజ్ఞానోపదేశముం జేసినటులుకాని సూచనయైనం గాన్పింపదు. జనమేజయుం డప్పటికిం దండ్రిమృతి తెలియనంతటి బాలుండు. మంత్రులె పరీక్షిన్మరణానంతర మాతనికిం బట్టాభిషేకముం జేసినటులు కాన్పించును.

భాగవతవర్ణితపరీక్షిత్తు విరాగి. భారతవర్ణితపరీక్షిత్తు ఆత్మసంరక్షణోపాయాన్వేషి. ఏడవనాంటి సాయంకాలమున మునిశాపసమయము దాటినదని ప్రాణము పైం నిడిచే సంతసించినటులు కలదు. మహారాజపదమున నుండినవాని కీ మహాభారతపరీక్షిత్తే తగినవాండు. చారిత్రకులుంగూడ నాతండె తగియున్నాండు. కాన పరీక్షిత్తునకు శ్రీశుకుండు భాగవతము నుపదేశించుట కల్లగాం గాన్పించును. శాంతిపర్వగాథ యసమంజస మని చెప్పుటకు యుద్ధాంతమున మూడేండ్లలో పదునెనిమిదేండ్లలో ప్రకటింపంబడిన వ్యాసభారతము నాతండు శుకునకుం జెప్పెటులుండుటు హేతువగుచున్నది కాని, శుకుండు వ్యాసునికంటె ముందుగనే బ్రహ్మపదప్రాప్తుం డయ్యెననియు, నాతనికై వ్యాసుండు చింతించెననియు మాత్రము నిజముని చెప్పవలసియున్నది. అరణ్య, శాంతి, అనుశాసనిక పర్వ గాథలు పిమ్మట గూర్పంబడి మహాభారతమునం జేర్పంబడినవని పాశ్చాత్యులె కాక, వంగ, మహారాష్ట్రదేశపు పండితులగు, దత్తు బంకిం చంద్ర ఛటర్జీ, వివేకానందస్వామి, వైద్య, తిలకు మొదలగువారు పరిశోధించి వ్రాసియున్నారు. కాని యాంధ్రదేశస్థాధునాతనోద్ధయకవిమిత్ర కవిరాజాగారికి కంటగింపుగ నుండినది. వారి అక్కఱ తెలియదు. దాని నటుండనిండు. కృష్ణద్వైపాయనుని కొక యచ్చరలేమ కనుపించినమాత్రముననె తాను చేయు సత్కర్మనైనం దలంపక యింద్రియస్ఖలనముం జేసికొనునంత నికృష్టస్వభావుడా? యనునదియె విమర్శనీయము. దీనిని కవిరాజాగారును, హిందూ బాంధవి పత్రికాధిపతులును సమర్థించి వ్రాయంగలరు. ఇంకొక విశేష మేమనంగా, కృష్ణద్వైపాయనజనితులగు శుక, ధృతరాష్ట్ర, పాండు, విదురు లాతం డుండంగనే గతించిరి. ఒక్క కృష్ణద్వైపాయనునకే కాదు, భారతములో సంబంధించిన నల్వురు కృష్ణులకును నవసానమునకుం బుత్రులు గతించిరి. శ్రీకృష్ణుని పుత్రులగు ప్రద్యుమ్న సాంబాదులు యాదవ కలహమునను, అర్జున సుతులగు నభిమన్యాదులు కురుక్షేత్ర సంగ్రామమునను, కృష్ణాపుత్రులగు ప్రతివింధ్యాదులు పదునెనిమిదవనాంటి రాత్రి సమరమునను మరణించిరి. తుదకు “కార్ష్ణి” వేదమును శ్రీకృష్ణ కృతము గావించిన పంచమకృష్ణులగు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి యేకపుత్రుం డగు సుదర్శనుడుకూడ నకాలమరణము నొందుట విచారకరము. కృష్ణద్వైపాయనుడు శుకనిర్యాణముచే ఖిన్నుం డగునపుడు విశ్వేశ్వరుండు ప్రత్యక్షమై పవనాంబరాదులతో సమవీర్యుం డగుపుత్రుండు కావలెనని కోరితివి గాన నీ కోరిక ననుసరించి (కామ్య కర్మ ననుసరించి) తగిన కుమారుండు పుట్టి తదంతమ్మాతుం డయ్యె నని యోదార్చెను. శ్రీకృష్ణుం డఖండ విజ్ఞాని, మేధావి, ధీరుండు. కాన, గాంధారీపుత్రుల నన్యాయముగాం జంపించుటచే నామె యిచ్చిన శాపకారణముచేతనె తన కట్టిఫలము కలిగెనని తలంచుకొనినాండు. వీరుం డగునర్జునుండు యుద్ధారంభమునసే తానొరులం జంపునపు డొరులు తనవారిం జంపరాయని విషాదమునొంది యట్టిఫలమునకుం బ్రతిఫలము వచ్చునని యెతలంచి యభిమన్యువధానంతరమునం దగిన ప్రతీకారముం జేసి దుఃఖాపనయముం గావించుకొనెను. కృష్ణకూడ మానవతిగాన సౌప్తికవధం జేసిన యశ్వత్థామపైం బ్రతీకారముం జేయించి శిరోమణ్యపహరణముం జేయించి విచారముం బోంగొట్టుకొనినది. పంచమకృష్ణుండు మాత్రమే కారణమున సుదర్శనుం డదర్శనుండయ్యెనో మూఢత్వముచేం దెలిసికొనలేక పలవించుచు దైవముం దూఱియున్నాండు. యావద్భారతజాతికిని నాదర్శపురుషుండుగా భూతభవిష్యద్వర్తమానకాలములయందుండు నభిమన్యునివధము వ్రాయుట, వినుటకూడ గొప్ప విచారకరము. విచారకరమె కాదు, అకథాఘట్టమును వినిన బాలునకుంగూడ మనస్సు విషణ్ణమగును. అట్టి కథాసందర్భము వ్రాయుట కవిరాజా శుభసందర్భముగాం దలంచి యిటులు వాకొనెను.

క. అభిమన్యువధము వ్రాసిన
శుభసందర్భమున నున్న-చో నాకంటన్,
ప్రభవింపంజేసి యత్రులు
బుభుపతినంతున ట్లను గ్ర-హించిరె తండ్రీ.

ఇదియె సుదర్శనుం డదర్శనుం డగుటకు హేతువగును. తమ కర్మను దామనుభవించుచు దైవముందూఱుట మూఢత్వమని ద్రౌపదీధర్మజసంవాదమున ధర్మజుండు దైవముం దూఱు ద్రౌపదికి నచ్చం జెప్పియున్నాండు. ఇంకొకటి యజుర్వేదారణ్యకమున నీ క్రిందివాక్యము కలదు.

“సహోవాచవ్యాసః పారాశర్యః విద్యుద్వధ మే నాహం మృత్యుమైచ్ఛమితి” — ఆరణ్యకము 1—9—6.

దీనికి విద్యారణ్యభాష్యమునం దిటులు కలదు. “ఇతి పరాశరస్యపుత్రో వ్యాసాఖ్యః మహర్షిః యోస్తిసః, ఖల్వేవం ఉవాచ విద్యుతాఽశనినా క్రియమాణో యోవధ స్తమేవ ‘అహం’ మృత్యుమైచ్ఛం తస్య మరణస్యాతి కష్టత్వాత్, సఏవ వధ ఏకోమృత్యుశబ్దస్య ముఖ్యార్థః తదపేక్షయాన్యేషాం పాపిష్ఠత్వాభావాది తరేవధామృత్యవ ఏవనభగంతీ త్యహం మన్యే”

తా॥ (ప్రక్రమము విద్యుత్ లేక పిడుగుయొక్క ప్రశంస) “పరాశరుని కుమారుం డగువ్యాసమహర్షి యిటు లనుచున్నాండు: విద్యుత్తు పిడుగుచే నైన చావునే నేను మృత్యువని తలంచుచున్నాను. అట్టి మరణ మతికష్టమగుటవలన ఆ పిడుగువలననైన చావొకటియే మృత్యుశబ్దమునకు ముఖ్యార్థము. దాని యపేక్షచే నితరములకు పాపిష్ఠత్వాభావమువలన నితరవధలు మృత్యువులే కావనిం నేం దలంచుచుంటిని,”

లోకమున నెవం డేకష్టమునను భవించునో దానినే గొప్పకష్టమని తలంచును. వ్యాసునకు పిడుగువలననైన కష్ట మతికష్టముగాం గాన్పించెను. శ్రీశుకుండు గాలి యణంగిన పిమ్మట వృక్షములం బ్రతిధ్వనులు చిక్కంజేసి గిరిశిఖరములం భేదించుకొని భూతమయుండై పోయె ననుటయు, ఛాయమాత్రము వ్యాసునికడనిలిచియుండెననుటయు, వ్యాసుండు పిడుగువలనం జచ్చిన చా వతికష్టమని చెప్పుటయుం జూడంగా శ్రీశుకుని బ్రహ్మపదప్రాప్తికిని, పిడుగుపడుటకు నేమైనసంబంధముండునా? వికటమగునిట్టి వ్రాతకుం జదువరులను మన్నింపం బ్రార్థించుచున్నాను. ఇందువలన నన్ను నాస్తికుం డని నిందింపకుండు. శుకోపదిష్టభక్తిభావనచే నాయాత్మ సదా పునీతమగుచున్నది. నిజమగు చరిత్ర వ్రాయుటయె నాముఖ్యోద్దేశము.

లోకప్రసిద్ధము
నిరూపమానమగు మేలురకము
క్లిమాటిక్ నరము
ఎట్టిపరిస్థితులయందైనను
సంపూర్ణ సంతృప్తి నొసంగును.

శీతోష్ణాది
భేదములకు
ఏమాత్రము
సడలదు

అప్పుడు చంపబడిన గొఱ్ఱెల గట్టి ప్రేగులతో చేయబడిన నరము లోకమునం దిది యొకటే గనుక దీని కింతైనను గ్యారంటీ యివ్వగలము. ఎటువంటి తీవ్రపరిస్థితులయందైనను క్లిమాటిక్ జగ్గదు. గతవర్ష కాలమునందు మా లావాదారులు దీని ప్రభావమును శ్లాఘించుచు ప్రపంచమునందు వివిధ ప్రాంతములనుండి వ్రాసిన జాబులే అందులకు ప్రబలనిదర్శన మనదగును.

క్లిమాటిక్ యుష్ణప్రదేశములయం దెటువంటి యసాధారణ వాతావరణస్థితినైనను లక్ష్యపెట్టదు. ఈ మేలు రకపు నరము యీరోజులలో యెన్నిను ఆడువారికి తగినది. ఇది బిరుసుగ వెనుకకు జగ్గగలదు. ఎల్లపుడు బిగువుగనే యుండును. ఈ క్లిమాటిక్ నరముతో కట్టబడిన రాకట్లతోడ ఇండియాలో అనేక పందెములు గెలువబడినవి. పందెపు ఆటల కీ యుష్ణ ప్రాంతముల కుచితమగు క్రొత్తమొత్తరునరము అత్యుత్తమ మైనదని మాకనేకులు వ్రాయుచున్నారు.

పందెపుఆటల కిదియొకటే అర్హమగు మేలురకపు నరమని నిర్వివాదముగ ఋజువాయెను.

[శుద్ధప్రతి] 5-19 హైదరాబాదు పటాలము డిమోలాలీ-బొంబాయి 3-జనవరి-1929 మెసర్సు ఉబెరాయ్ లిమిటెడ్ సియాల్‌కాట్ అయ్యా, గత నవంబరులో నే నిచ్చిన నమూనా చొప్పున మీరు చేయించి పంపిన రాకెట్ సంతృప్తికరముగ నున్నది. నే నిక్కడ కొన్న వానిలో నింత మేలైనది లేదు. దీనికన్న రెండంత అధిక మగు వెలగల ఇంగ్లీషు రాకెట్లకు సమానముగనున్నది. క్లిమాటిక్ నరముతో మీరు బిగించి కట్టినవల కేవలము అద్వితీయము. దాని దెబ్బజోరు చెప్పనలవికాదు. సి. ఎస్. సి (కేప్టెన్)	[శుద్ధప్రతి] కారక్‌స్ట్రక్ U. T. సిమ్లా. S. W. మెసర్సు ఉబెరాయ్ లిమిటెడ్ సియాల్‌కాట్ అయ్యా, మీ క్లిమాటిక్ నరముతో కట్టబడిన నా క్రొత్త “ఎమినెంట్” రాకట్టును మీ కిపుడు పంపుచున్నాను. సిమ్లా హాండీ క్యాప్ పందెము లన్నిటియందు నేను దానినే యుపయోగించి “జెంటిల్ మెన్సుడబిల్సు” లో గెలు పొందితిని. దెబ్బ జోరు నందును, స్ప్రింగునందును క్లిమాటిక్ మీ నరము “ఇంగ్లీషు, యూరపియను మేకరు” నరములకు సమముగనున్నది. కాని బిరుసు సడలక యుండుటయే అందు మెచ్చుకొనదగిన లక్షణము. జె. ఎం. సి.

ప్రతి సంవత్సరము యీ క్రింది నమూనా రాకట్లు రమారమి 25000 పైబడియే మావద్ద విక్రయమగుచున్నవి. గజ ఆటగాండ్రీరాకట్ల నుపయోగింతురు. నీవెందుల కుపయోగింపరాదు? మీ కవి సంతృప్తి నొసంగుటకు మే ముత్తరవాదులము.

క్లిమాటిక్ నరము కట్టబడినది.

ది ,,	ఎంటిరెంట్	రూ	35	0	0
ది ,,	లూప్‌లాక్	,,	30	0	0
ది ,,	స్పీడీ	,,	35	0	0
ది ,,	జెనిత్	,,	30	0	0



బాడ్‌మిన్టన్ బ్యాట్లు.

ది ,, స్టాండర్డు	రూ	6	0	0	ఖాల్సా	రూ	3	0	0
ది ,, ఓరియంటల్	,,	4	0	0	ఛాలెంజ్	,,	2	0	0
ది ,, స్విఫ్ట్	,,	2	8	0	రాంగ్‌రూట్	,,	1	8	0
ఉబెరాయ్ స్పెషల్	,,	2	0	0					

ది	క్వీన్	రూ.	18	0	0
ది	హార్లీ	,,	15	0	0
ది	ఖాల్సా	,,	10	0	0
ది	రుస్తుం	,,	8	0	0
ది	రాంగ్‌రూట్	,,	6	8	0

ఇతర రాకెట్లు

ది	ఆల్‌రౌండా	రూ	25	0	0
ది	ఓరియంటల్	,,	20	0	0

Uberoi LIMITED.

ఉబెరాయ్ 22, మౌంట్‌రోడ్ మదరాసు.

"ఆర్" కంపెనీ వారు

ప్రత్యేక ధరలు
1929
వహా పెద్దవి ఐదు

రూ. 4 ఖరారు

రూ. 4 ఖరారు

E 4489 - ది "బ్రేవో"

E 4447 - ది "యూనికారన్"

రూ. 20.

E 4442 - ది "ప్రిమియర్"

రూ. 16.

E 4443 - ది "రికార్డ్"

రూ. 30

రూ. 40

రూ. 20

రూ. 30

"డయానా" గాలి పిస్తోళ్ళు

కొనుటకు లైసెన్సు అక్కరలేదు

రూ. 9/8

పి. ఆర్ అండ్ సన్సు, లిమిటెడ్

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ది జూపిటర్ జనరల్ ఇన్స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

నారాయణదాస్ గిరిధరదాస్

[illegible]

10, [illegible] వీధి, మదరాసు.

[illegible]

ఉమ్మిడి బంగారుశెట్టి అండ్ సన్సు

[illegible]

THE CITY DENTAL COMPANY,

159, BROADWAY, MADRAS.

[illegible]

పి. ధర్మలింగదేవర్

దంతవైద్యులు,

సిటీ డెంటల్ కంపెనీ,

159, బ్రాడ్వే, మదరాసు.

ఏలపదాలు - నాగరికత

శ్రీ యుత పొణకా పిచ్చిరెడ్డిగారు, ఎం. ఏ.,

ఏలపదాలంటే నాగరిక వాసన లెఱుగక, నిష్కల్మషమైన గ్రామ జీవనమున హాయి ననుభవిస్తూ ఉండు యువతీయువకుల నిర్మలహృదయములు పొంగి ప్రవహించు ప్రేమరసప్రవాహమే. విద్యాధికులకు మాత్రమే తెలియనగు ఛందోనియమములుగాని కావ్యపద్ధతులుగాని యెఱుగని అమాయకులనుండి వెలువడుటచే స్వాభావికములు భావపూర్ణములగుటచే నుద్రేకజనితములు. కృత్రిమ మెఱుగని ప్రణయవర్ణనము లగుటచే ప్రకృతి యాథార్థ్య సిద్ధాంతోపదేష్టలు.

అట్లయ్యును వీనిలో చాలమట్టుకు పరనారుల నుద్దేశించినవి ఉన్నవి. ఇట్లుండుటకు కారణ మేమి? సంసారసుఖ మెఱిగిన పరవనితలు మాత్రమేనా ప్రేమసంభాషణములకు దగిన సఖులు? విటుని గోష్ఠిలో మాత్రమేనా కుటుంబస్త్రీ లానందము గనజాలునది? కాదు. ప్రకృతిసిద్ధాంతాలు యిందుకు విరుద్ధముగా ఉన్నవి. పశుపక్ష్యాదులు మొదలు ప్రకృతిలోని హీనసృష్టి యంతయు నిందులకు వ్యతిరేకముగా ఉన్నది. మానవులలోగూడ నీచజాతుల ప్రవర్తన యిందుకు భిన్నముగా కనుపిస్తున్నది. అట్లయిన ఉత్తమ లనుకొను జాతులలో మాత్ర మీవైచిత్ర్య మెందుకు కాన్పింపవలయును? స్వేచ్ఛావిహీనులగు కాముకీకాముకులు ఈసంఘములలో మాత్రమే యేల యుండవలెను?

అందులకు కారణ మిది; అనాగరికజాతులలో స్త్రీపురుషులు ఒండొరులను ఇచ్చగించినయెడల నారు భార్యాభర్తలుగా నుండుటకు, కావలయు ననుకొన్నప్పుడు విడిపోవుటకు ఏమీ అభ్యంతరా లుండవు. వారి సహకారజీవనము వారిమీద మాత్రమే ఆధారపడి ఉంటుంది. జాతి వృద్ధిబొందేకొద్దీ, నాగరికతవల్లనాంఘికజీవనము క్లిష్టమయ్యేకొద్దీ తత్త్వము మారుతుంది.

వర్ణభేదాలవల్ల ఆర్థికవ్యత్యాసాదులవల్ల, విధినిషేధ శాసన స్మృతిబంధనములవల్ల పూర్వపు సహజస్థితి తారుమారు ఏర్పడుతుంది. చాలామంది స్త్రీలు పురుషులు, ప్రత్యక్షముగా మనకు కనుపించే విషయాలను బట్టి ఆలోచిస్తే తమ జీవితాలంతా బొత్తిగా అనుకూలతలేని దాంపత్యబాధ అనుభవిస్తూ ఉండడము అందులోనుండి తప్పించుకొనుట అసాధ్య మనేభావముతో దినదినానికి కృశించిపోవడము సంభవిస్తూ వున్నట్లు తెలుస్తుంది. ఎన్నడో జరిగినదిన్నీ, తనకు బొత్తిగా బాధ్యతలేనిదిన్నీ అయిన ఒక ఆచారము పెండ్లివల్ల తమ భావిజీవితాలంతా ఎడతెగని దుఃఖసాగరములో గడపవలసినట్లు యేర్పడుతుంది.

అట్టి పరిస్థితులలో కొందరు సౌఖ్యావహాము లగు నితరుల సంబంధాలు సాధారణముగా వెదుక్కుంటారు. కాని, ఆసంబంధాలు చాలాసందర్భాలలో రహస్యముగానే ఉండవలసినట్లు యేర్పడుతుంది. జీవితము కలసి అనుభవించుటకు లేక, పుత్రప్రేమానుభవభాగ్యము పొందలేక, గూఢముగనే చర్య నడిపించవలసివస్తుంది. అటువంటి సంబంధాలలో రహస్యముగా ఉండవలసిన లోప మొక్కటే గాక యితర యిబ్బందులుకూడ చాలా ఉంటవి.

అవసరముగా స్త్రీపురుషభేదము ప్రాముఖ్యమువహిస్తుంది. వారి సంబంధమునకు ఒక్కఅర్థము మాత్రమే కనుపిస్తుంది. మనస్సెప్పుడు స్తిమితము లేక చిందులు త్రొక్కుతూ ఉంటుంది. నరములు ఎప్పుడు పూర్తిశ్రుతిలో ఉండుటవల్ల కలిగే ఉద్రేకము (Excitement) దేహారోగ్యమునకే, శాంతికే, భంగము కలుగజేయవచ్చు. తృష్ణయినా శాంతిస్తుందా అంటే అదీసందేహమే. ప్రేమ, సంతానము, సాహచర్యము, ఈమూడు కలసిఉన్నప్పుడే స్త్రీపురుషులసంబంధము శ్రేష్ఠతమ మనిపిస్తుంది. అట్టి సౌఖ్యము, అటువంటిఆనందము, పై సందర్భాలలో కలలలోకూడ పొందుటకు సాధ్యము కానేరదు.

అయితే సంఘము వీలుకలిగించనప్పుడు రహస్యముగానైనా కాముకులు కలుసుకొనుట తప్పవుతుందా? దీనిని విచారించుటకు ముందు 'తప్పు' అంటే యేమిటో కనుక్కుందాము. మనవాళ్లు ఆచారానికి కట్టుబాట్లకు వ్యతిరేకముగా జరిపించే చర్యలన్నీ అక్రమము అంటారు. కాని ఇది న్యాయముగా ఉన్నట్లు తోచదు. ఆచారాలు ప్రపంచములో అంతా ఒకటేమాదిరిగా లేవు. ఒక్కొక్కదేశములలో ఒక్కొక్కవిధమైన కట్టుబాట్లున్నవి. అందులో కొన్ని ఒకదాని కొకటి విరుద్ధముగాకూడా ఉంటవి. ఒకచోట తప్పుజేసినవాడు యింకొకచోట నేరస్థుడుగా యెంచబడుటలేదు. అసలు యీసిద్ధాంతాలన్నీ ఆకాలానికి అవసరమని తోచి మార్పులుచేసి అప్పటిజను లేర్పరచుకున్నవేగదా! ఆపరిస్థితులు మారిపోయి వాటితో అవసరము తీరితే మనముకూడా వాటిని విసర్జించి క్రొత్తవి ఏర్పరచుకోవచ్చు.

కొందరు విద్వాంసులు పరిస్థితులవలన మలినపడుపబడని అంతరాత్మకు ఆనందము కలిగించేవన్నీ మంచివని, తక్కినవి అందులకు వ్యతిరేకగుణమును పుట్టించేవి చెడ్డవని, చెప్తారు. కాని మన ఆత్మ పరిశుద్ధముగా ఉన్నదో. కలుషితమై పోయినదో, కనుక్కొనుట దుస్సాధ్యము కాబట్టి యీమార్గముకూడ మనకు అంత ఉపయోగకారి కాజాలదు.

మరి మూడవది: ఇదిమంచి ఇదిచెడ్డ అని యితరులవలన నేర్పబడని మనిషికి సహజభావోద్రేకమువల్ల కలుగు గుణాలన్నీ మంచివని, అందుకు విరుద్ధముగా ఉండేవి చెడ్డవని అంటే సంగీతానికి ఆనందించే శక్తి. అపాయములో ఉండువానిస్థితికి వగచుట. ఇట్టివి ఒకరు నేర్పకుండనే మనకు కలుగుతున్నవికదా. అట్లే ఈ సూత్రములో ఉండే సారాంశ మేమిటంటే స్వలాభమని, సంకుచితదృష్టితో చూస్తేనేతప్ప, మనప్రకృతి మరీచెడిపోయి ఉంటేనేతప్ప, మనకు కలిగే భావాలన్నీ మంచివిగానే ఉంటవని వాటిని తృప్తిపరచుటే మనము చేయదగిన ఉత్కృష్టకార్యాలలో ఒకటని.

ఈదృష్టితో చూస్తే ఆర్థికముగాగాని, ఈర్ష్యవల్లగాని, యితరత్రాగాని, స్వలాభాపేక్షతో కూడుకొని ఉంటేనేతప్ప నిర్మలస్వభావజనిత ప్రేమోద్రేకసంతృప్తికొరకేర్పడు కాముకుల రహస్యసంచారమునందు తప్పులేనట్లు కనబడుతున్నది. అట్లుగాక సంసారమొనర్చుచు, ద్రవ్యసంపాదనకో, అత్యధికముగా ప్రయత్నము వలన వృద్ధిబొందిన కామోద్రేకసంతృప్తికొరకో ఆవృత్తి నభ్యసించువారి కార్యము లిందు జేరవు.

[అసాధారణ పరిస్థితుల కన్వయించు మన యీ సిద్ధాంతము సామాన్య గృహస్థధర్మమున మార్పుజెందక తప్పదు. ఆపరిణామ మిట్లుండవలయునని శాసించుట మనపనిగాదు. కాని విమర్శనకు బూనుకొనునపుడు ప్రతివిషయమును దాని సహజపరిస్థితులలోనుంచిమాత్రమే చూడనగును గాని, శ్రుతి స్మృతి పురాణాదుల ప్రమాణము ననుసరించిమాత్రమే అభిప్రాయప్రకటన మొనర్చుట న్యాయము గాదు.]

ఈ గుణముమాత్రము ఎట్టిసంఘములోనైనా ఉండక తప్పదు. కాని, ధారాళమైన సంస్కరణము జరిగితే కొన్నివిషయాలలోమాత్రము మార్పు వచ్చితీరుతుంది. అనవసరమైన దుఃఖము కొంతవరకు తగ్గుతుంది. దాంపత్యబాధ ననుభవించు కొందఱు స్త్రీపురుషులు సుఖపడుటకు అవకాశములుకూడ కలుగవచ్చు.

వర్ణభేదములు, ఆర్థికవ్యత్యాసములు, శాసనతీవ్రత నశించి ప్రజాభిప్రాయములో అనువగుమార్పు కలిగినయెడల అప్పుడు ప్రపంచము ఎట్లుంటుంది? అప్పుడు ప్రేమబాంధవ్యాలకు పరిపూర్ణావకాశ ముంటుంది. తమ ప్రథమప్రేమయే శాశ్వత సంబంధముగా ఉండేదంపతులు ఇప్పటివలెనే కొంద ఱుంటారు. తమ చంచలప్రేమవల్ల ఊరక సంబంధాలు మార్చుకునేవాళ్లుకూడ ఇప్పటి అమెరికాలోవలెనే కొందఱుంటారు. అయితే యిప్పటివలె వారికి ప్రతిబంధకము లంతగా ఉండవు. అయితే ఆర్థికవిషయాలలో, నోచనమే బిడ్డలసందతిని పోషించేటట్లు యేర్పడితే తప్ప అప్పటికికూడా కొన్నిచిక్కులు నిలిచి వుంటవి.

ఏకపత్నీవ్రతమే వుంటుందా? అదీచెప్పుటకు వీలులేదు. ఒక పండితుడు చెప్పినట్లు స్త్రీ లంతా ద్రౌపదివలె బహుభర్తృత్వాను సాధిస్తారేమో! అధికముగు స్వేచ్ఛ ననుభవించే కొన్నిపక్షులు తమజతలో ఒకటిచనిపోతే దుఃఖముతో అన్నీకృశించి చనిపోవునని అంటారు. ప్రపంచములో పశుపక్ష్యాదులు మొదలు అన్నిజాతుల మానవులలోను గల స్త్రీపురుష సంబంధ మనువిషయమును గూర్చి ఎక్కువ పరిశీలన చేసిన ఒకపండితుడు సృష్టిలోని జంతుజాలము యీవిషయములో ఏకమార్గము ననుసరించుటలేదని సెలవిచ్చినాడు.

కాని పశుపక్ష్యాదులను ఉదాహరణముగ గైకొనుట న్యాయమా? వయసువచ్చినతర్వాత ఆజాతికి తల్లి, దండ్రి, సంతానము. అనిలేదుగదా! భార్యాభర్తల సంబంధమేకదా అది యెఱిగినది! వాస్తవమే. కాని, మానవప్రకృతిమాత్రము యిందుకు వ్యతిరేకముగా ఉన్నదా! ఇతరకారణాలవల్ల మనము కొన్ని నిబంధనలు ఏర్పరచుకున్నాముగాని సహజముగా మనమనస్సు ఆమార్గమున వర్తించుట సాధ్యమేకాదు అని చెప్పగలమా? హిందువులు కూడ దను చెల్లెలి (పినతండ్రికూతురు) సంబంధము మహమ్మదీయులకు వెగటుగా తోచుచున్నదా? సోదరికుమార్తెను పెండ్లిజేసికొనుటకు కొందఱు అసహ్యించుకుంటున్నారా? కొందఱు తమసంఘము వెలుపలివారిని పెండ్లాడరు. దీనియర్థమేమి? పూర్వకాలమున ఈ జిప్టు దేశపు రాజులు అన్నదమ్ములు అక్కసెల్లెండ్రను వివాహము చేసికొనుచుండిరిగదా! క్రైస్తవమతసిద్ధాంతము ప్రకారము ప్రజలందఱు అన్న, చెల్లెలు సంతతియేకదా. ఇంకొకసారి ప్రళయము వచ్చినప్పుడు సంతానార్థము కుమార్తెలు తండ్రితో రమించినట్లున్నది. ఒక గ్రీకునాటకమున ఒకరాజు తనతండ్రిని చంపి తెలియక తల్లిని భార్యగా గ్రహించినపుడు అతని కామెయెడ మాతృభావము కలుగలేదని వ్రాయబడియున్నది. ఇంతేగాక తాము ఎవరైనది తెలియనప్పుడు సోదరులకుకూడ కాముకీ కాముకులవలె అనురాగము కలుగుట సహజము, అని యిప్పటిశాస్త్రజ్ఞుల యభిప్రాయము.

సాధారణముగా ప్రతియువకుడు తనకు తగినయువతిని పెండ్లాడవలెనని ఉవ్విళ్లూరుతూ వుంటాడు. ఉత్తమభార్యా సంపాదనమే వాని ముఖ్యాదర్శము. ఈ ఆదర్శముకూడా వానిని నాగరికుని చేయుటకు తోడ్పడుతుంది. అది వానిలోని నీచత్వాన్ని పోగొట్టి ఉన్నతభావాలకు ప్రేరేపిస్తుంది. కామికానివాడు మోక్షకామికానేకాడు. సత్యానురక్తి, సరస మగుసంభాషణ, నమ్రత, నిదానము మొదలగు సుగుణాలు యువకులలో అంకురించుటకు ప్రణయమహిమయే కారణము.

కాని ఉత్తమవధూకరగ్రహణమునకు చాలసందర్భాలలో మన సంఘనిర్మాణము అడ్డువస్తున్నది. వర్ణభేదములు పూర్ణవికాసము నొందదగిన కొందఱిజీవితముల మాడ్చి నరకభాజనములుగా జేస్తున్నవి. పూర్ణరాగపరిచితము లౌ తరుణప్రాణములు మేల్కొనకయే మరణిస్తూ ఉన్నవి.

తైరో - గోనాడ్ కో

—— (స్త్రీ) ——

స్త్రీలకు సంబంధించిన వ్యాధుల నెల్ల స్వస్థ మొనరించును.
దీనిని మించిన దేదియును లేదు. 15 రోజులకు సరిపడు ఒక బుడ్డిని ఉపయోగించి పరీక్షించినయెడల దీనిగుణము మీకే తెలియగలదు.

వెల బుడ్డి 1-కి రు 2—8—0.

దాదా అండు కో, 260 నైనాబజార్ రోడ్ మద్రాసు | వారలవద్ద లభించును. | శ్రీ కృష్ణ బ్రదర్సు 323 తంబుశెట్టి వీధి మద్రాసు.

ది బెంగాల్ బయో-కెమికల్ లేబరేటొరీ
205 కార్నవాలిస్ వీధి, కలకత్తా.

టెలిగ్రాములు:—బయోకెమిస్టు.

భీమా కంపెనీలు

డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు

ఒక్క విదేశీ బ్యాంకింగు ఇన్సూరెన్సుల మూలంగా మనదేశంనుండి ఏటేటా సంవత్సరానికి నూరుకోట్లరూపాయలు విదేశాలకు పోవుచున్నవి. వెనుక నొకసారి బ్యాంకింగునుగూర్చి వ్రాశాను. ఇప్పుడు భీమాలనుగూర్చి యించుక వ్రాస్తాను. పాఠకులు సాకల్యంగా చిత్తగించుదురుగాక. జీవితాల భీమాను యింగ్లీషులో లైఫ్ ఇన్సూరెన్సు అంటారు. మొదట యీ భీమాకంపెనీలు మనదేశంలోకి వచ్చినప్పుడు భీమాచేసినవాడు బ్రతికున్నంతకాలము డబ్బు చెల్లిస్తేగాని మరణానంతరం వాని కుటుంబానికి కొంతడబ్బు యిచ్చేయేర్పాటు వొక్కటే యీ కంపెనీల్లో వుండేది. కాని యిప్పుడున్నట్లు అందరికీ అనుకూలంగా బ్రతికుండగానేకూడా డబ్బువచ్చే యేర్పాట్లప్పుడులేవు. పూర్వం యే పెద్దవుద్యోగం చేసేవారో భీమా చెయ్యడం, వారిమరణానంతరం వారికుటుంబాలను కొంతడబ్బురావడం యీ సంగతి తెలుసుకొన్నవారు వీటికి చావుఫండు కంపెనీలని పేరుపెట్టడం తటస్థించింది. ఇప్పటికీ కొందరు భీమానుగూర్చి సంగతి సందర్భాలేమీ తెల్సుకోకుండానే యివి చావు కంపెనీలనియు, వాట్లలో డబ్బువెయ్యడం, అమంగళం, వాగాయిత్యం, ఆయుక్షీణకరం అనియు భయపడుతూ భీమా అంటేనే యేవగించుకొనేవారున్నారు.

న్యాయంగా యీ భీమాకంపెనీలకు తెలుగులో "అన్యోన్య అపత్సహాయ సంఘా"లని గాని, లేక "ఆపదుద్ధారకసంఘా"లనిగాని పేరుపెడితే బాగుంటుంది. ఇవి పాశ్చాత్యదేశాల్లో అత్యద్భుతంగా అభివృద్ధిపొంది మానవసంఘానికంతో మహోపకారం చేస్తున్నవి.

ఆదేశాల్లో మనదేశంలోవలె మానవుని యిహలోక కష్టసుఖాలకు వాని పూర్వజన్మ దుష్కృత సుకృతములే కారణములను కర్మసిద్ధాంతవిశ్వాస మంతగా లేదు. కావుననే పురుషయత్నంతో వారు సాధించే మహాకార్యా లెన్నో మనకు ఆశ్చర్యంగా వుంటవి. ఒకమనిషికి యేదన్నా ఆపద వస్తే వాడికర్మం వాడనుభవిస్తున్నాడని మిగతాసంఘం అంతా వుపేక్షతో మెట్టవేదాంతంచెపుతూ మనవారివలె పొడిమాటలతో వోదార్చి వూరుకోరు. సంఘంఅంతా కలిసి సమష్టిగా ప్రయత్నించి ఒకవ్యక్తికి కలిగే కష్టనష్టాలను తామంతా పంచుకొని వీలైనంతవరకూ వారివిపద్భారాన్ని తగ్గించేటట్టు చూస్తారు. ఇదే అన్నివిధాలైన భీమా కంపెనీలకు మూలసూత్రం.

అగ్నిభీమానుగూర్చి చాలమంది ధాన్యం వ్యాపారస్థు లెరిగేవుంటారు. ఒక ధాన్యంకొట్టును అగ్నిభీమా చేస్తేనేగాని, దాన్ని తాకట్టుపెట్టుకొని యేబ్యాంకువారున్నా ఋణమివ్వరు. ఎందుచేతనంటే యే ఆస్తియొక్క హామీని నమ్మి ఆబ్యాంకువారు అప్పిచ్చారో! ఆయాస్తికి అగ్నిప్రమాదం సంభవిస్తే ఆబ్యాంకు దివాలా తీయవలసి వస్తుంది. కాబట్టి, యీ యేర్పాటు చేశారు.

లోకంలో ప్రతివ్యాపారమున్నూ పరపతిమీదనే ఆధారపడివుంది. ఒక ఆస్తినిబట్టిన్నీ, సత్ప్రవర్తనమునుబట్టిన్నీ వానికి పరపతి పుట్టుచుండును. ఆస్తియొక్క భద్రతను భీమావల్ల కాపాడితే నిరాక్షేపణగా తగినపరపతి యేర్పడి వ్యాపారం సాగుతుంది, కావున దేశంలోని వ్యాపారాభివృద్ధికి భీమా కంపెనీలే మూలాధారము. ధాన్యంకొట్లకు అగ్నిభీమా అనగా అర్థం యేమంటే, సుఖంగా ధాన్యం వ్యాపారము చేసేవారంతా కలిసి దురదృష్టవశాత్తు అవ్యాపారంలో అగ్నిప్రమాదమువల్ల నష్టముపొందే ఒక నోటివర్తకుని నష్టమును భర్తీచేసి, దానితో వాడు కుంగిపోకుండా నిలువబెట్టి వానిని రక్షిస్తారన్నమాట. ఆదేవిధంగా యిండ్లు మేడలు అన్నివిధములైన సరుకులు అగ్నిభీమా చేస్తారు. పాశ్చాత్య దేశాల్లో వ్యాపించిన యీ భీమాపద్ధతులు ఎంతో ఆశ్చర్యంగా వుండును. సముద్రంమీద పోయే ఓడలను, అందలిసరుకులను జలప్రమాదాలనుండి రక్షించేనిమిత్తం సముద్రపు భీమాకంపెనీలు గలవు. మరియు వర్షాలభీమాలు, తుపానులభీమాలు దొంగతనం భీమాలు, అవయవాలభీమాలు, పశువులభీమాలు, పంటలభీమాలు, ఆరోగ్య భీమాలు, సత్ప్రవర్తనభీమాలు మొదలైన వెన్నోరకాలు భీమాలు గలవు. ఫ్యాక్టరీలలో పనిచేసే కూలివాండ్రు తమచేతులనో కాళ్లనో తమకు కావలసిన మొత్తాలకు భీమాచేసి, చేయి లేక కాలు 1-కి సంవత్సరానికి కింత అని యొక నిర్ణీతమైన వాయిదామొత్తంను ఆభీమాకంపెనీకి చెల్లిస్తూవుంటారు. ఈవిధంగా యే 50 వేలమందో చేతులూ, కాళ్లూ భీమాచేస్తే, యేపదిమందిచేతులకో ప్రమాదం సంభవిస్తుంది. ఆపదిమందీ నిరాధారులై పోకుండా వారు భీమాచేసిన మొత్తాలను ఆకంపెనీవారు వారికి చెల్లించి, వారినీ, వారికుటుంబాలను అధోగతిపాలు గాకుండా కాపాడుతారు. అనగా కాలుచేతులకు ప్రమాదం కలుగకుండా సుఖంగా సంపాదించుకొంటూ జీవిస్తూవున్న 49990 కూలీలును గలిసి ప్రమాదంపొందిన తమసాటి సోదరకూలీలు పదిమందికిన్నీ సాయంచేస్తున్నా రన్నమాట.

భీమాకంపెనీలంటే సుఖంగావున్నవారంతా కలిసి, కష్టదశలో వున్నవారికిన్నీ, లాభం పొందేవారంతా కలిసి నష్టంపొందేవారికిన్నీ, సాయంచేయుటకై యేర్పాటుచేసికొన్న ఒక ధర్మసంస్థ.

ఆదేవిధంగా మానవజీవితాల భీమాఅంటే దీర్ఘాయుష్మంతులుగా బ్రతికి వంపాదించుకొని సుఖంగా జీవిస్తున్నవారంతా కలిసి, తాము చెల్లించే భీమావాయిదాల ధనంమీద పెరిగే వడ్డీతో, తమ కంపెనీలో తమతోపాటు భీమాచేసి అకాలమరణం పొందినవారి కుటుంబాలకు ఒకనిర్ణీతమొత్తమును యిచ్చి, వారికి కొంత జీవనాధారమును చూపించి పోషిస్తారన్నమాట. జీవితాల భీమాకంపెనీ ఒక కల్పితమైన జాయింటు కుటుంబము. ఇందులో భీమాచేసేవారంతా సోదరులు. వీరిలో ముందుగా చనిపోయేవారి కుటుంబాలను, వెనుక బ్రతికిమిగిలియున్నవారంతా కలసి పోషించుటకు, లేక సాయంచేయుటకు యీకంపెనీద్వారా యొకఒడంబడిక చేసుకొన్నారని చెప్పవచ్చును. కావుననే వీనికి అన్యోన్యఆపత్సహాయ సంఘాలనిగాని, ఆపదుద్ధారక సంఘాలనిగాని పేరుపెడితే బాగుంటుందని మొదట సూచించాను. వీరిలో నూటికి 95 మంది పూర్ణాయుష్మంతులుగా బ్రతుకుతారు. మిగతా యేనలుగురైదుగురో మాత్రము అకాలమరణము పొందవచ్చును.

భీమాసహకారము.

భీమాకంపెనీ లన్నీ ముఖ్యమైన సహకారసంఘాలు. వ్యక్తి సంఘంకొరకున్నూ, సంఘంవ్యక్తికొరకున్నూ జీవించుటయే సహకారోద్యమానికి మూలసూత్రం. (All for each and each for all) నీవు సుఖంగాసంపాదించుకొనేరోజుల్లో కొంత సొమ్మును భీమావాయిదాలక్రింద చెల్లిస్తూ, సంఘంయొక్క సమష్టిక్షేమానికి తోడ్పడడం నీకు విధాయకం. నీకు వార్ధక్యం వచ్చినప్పుడుగాని, అకాలమరణాది విపత్తులు సంభవించినప్పుడుగాని నీవో, నీకుటుంబమువారో మీకు కావలసిన ధనసహాయాన్ని మీసంఘం(కంపెనీ)నుండి పొందుటకు సర్వవిధాల మీకు హక్కు గలదు. మొదట స్వధర్మం నెరవేర్చినవానికే పిదప అన్యులపై హక్కు లభించును. కావున సహకారోద్యమాభిమానులంతా భీమాకంపెనీల యభివృద్ధికి సర్వవిధాల త్రికరణశుద్ధిగా తోడ్పడవలసియున్నది. మఱియు యీ భీమాకంపెనీలు తమ ధనంతోకూడ సహకారసంఘాలకు అనేకవిధాల తోడ్పడగలవు. ఈభీమాకంపెనీల ధనమును కోఆపరేటివుబ్యాంకులలో చౌకవడ్డీలకు డిపాజిట్లుగా వేయించవచ్చును. మరియు యీసొమ్ముతో యేటేటా అనేకమైన భూమి తనఖాబ్యాంకులను నెలకొల్పి రైతులోకముయొక్క ఋణగ్రస్తత నచిరకాలంలోనే రూపుమాపవచ్చును. ఇప్పుడు మనదేశంలో పనిచేయుచున్న సహకారసంఘాలు నిజం విచారిస్తే దేశీయుల ఋణగ్రస్తతను వృద్ధిచేయుటకే తోడ్పడుచున్నవి. ఈభీమాకంపెనీలు గ్రామంలో వ్యాపించినకొలదిని రైతుల్లోకూడా నిర్బంధంగా ఆదా చేసుకొనే అలవాటు వ్యాపిస్తుంది. భీమావ్యాపారంయొక్క అభివృద్ధి యెప్పుడూ దేశైశ్వర్యాన్ని తెలియజేస్తుంది.

భీమా — సంఘజీవనము

ప్రజలకు దేవాలయాలు, చదువులబడులు, వీధులలోని దీపస్తంభాలు యెట్లాగో అట్లాగే భీమాకంపెనీలుకూడా ప్రజాసంఘానికంతకూ ఉపయోగకరమైన ధర్మసంస్థలు. పూర్వులలో ధర్మదాతలైనవారు బహుజనక్షేమమునుగోరి, ప్రజారోగ్యము కొరకును, సంఘముయొక్క విద్యాభివృద్ధికొరకును, దైవారాధనము మొదలగువాటికిని, అనేక దానాలు, ధర్మాలు చేస్తూవుండేవారు. ప్రస్తుతకాలంలో మానవసంఘం నూతనమార్గాల్లో చాలా అభివృద్ధిపొందుతోంది. జనులు పరిశ్రమలను వర్తకాన్ని ఆధారంగా చేసుకొని జీవిస్తున్నారు. ఎవరికివారు విడివిడిగా లాభాలు గడించుకొనేరోజు లొచ్చినవి. అందుచేత సంఘముమొత్తముమీద క్షేమం ఆలోచించడం పోయింది. ఈవొత్తిడివల్ల ఎవరికివారు డబ్బు పొదుపుచేసుకోవడం, తన జీవితాన్ని భీమాచేసుకోవడం అవసరమైంది. ఒకమునిసిపాలిటీలో వున్న (రేటుపెయరు) పన్ను చెల్లించేవాడొకడు ముసలివాడవడంచేత చీకటిపడగానే బయటకు రాదనుకోండి. అంతమాత్రాన ఆ మునిసిపాలిటీవారు రాత్రులందు దీపాలు వెలిగించినందుకు వసూలుచేసే పన్ను అతనిదగ్గరకూడా వసూలు చేయకుండా మానుకుంటారా? ఏయిల్లమ్మకో బిడ్డలు లేకపోవడంచేత ఆవిడదగ్గరబళ్ళకోళ్ల పన్ను పుచ్చుకోకుండా వుంటారా! అట్లాగే యిప్పుడు మేము ధనవంతులమై వున్నామనిగాని, మాకు అప్పులు సప్పులు యేమీ లేవనిగాని, ముసలితనం వచ్చినతరువాత యెట్లావుంటుందో అనే అనుమానంలేదనిగాని యీమొదలైన సాకులుచెప్పి యెవ్వరుకూడా తమ జీవితాలను భీమాచేయించకుండా వూరుకోకూడదు. జీవితాన్ని భీమాచేసుకోవడం ఒక్క మన ప్రత్యేక ధనసంరక్షణకే కాదు. అది ఒకవిధంగా మనమనుకోకుండా చేసే నిష్కామ్యధర్మం. అది సంఘంమొత్తానికి చేయబడే సేవ అంతేకాకుండా మనకంటె అదృష్టహీనులైన మనసోదరులకున్నూ మనకంటె అల్పాయుష్కులయినవారికిన్నీ చేయబడే గొప్పప్రేమపూర్వకమైనదానము. భీమాచేయడంచేత ఒకనికి పొదుపరితనమునందు మంచిశిక్షణము అబ్బేటట్లు చేస్తుంది. ఆకుటుంబానికి ముఖ్యమైన ఒక ఆధారము కల్పిస్తుంది. అటు సంఘసేవకూ, యిటు రాజ్యాంగానికి తగిన ప్రయోజనకారి అవుతుంది. రాజ్యానికంతకూ గొప్పలాభదాయక మవుతుంది. భీమాచేసినవారి కది చక్కని ఆదా చేసేమార్గము. మొట్టమొదట డాక్టరుపరీక్ష చేయించుకోవడంవల్ల ఆమనిషియొక్క ఆరోగ్యస్థితి వున్నదున్నట్లుగా తెలియనూ తెలుస్తుంది. ఇకముందింకా యిన్నాళ్లు నిశ్చయంగా బ్రతుకవచ్చు నన్నధైర్యమును కలుగుతుంది. లేకపోతే యిదివరకు మనకు తెలియకుండావున్న వ్యాధులేమైనా వుంటే తెలుసుకొని దేహస్థితిని చక్కబరుచుకొని వాటి నివారణోపాయము ఆలోచించుకోవడానికి అవకాశాలు కలుగును. సరిగా నిర్ణయంకాలానికి డబ్బుచెల్లించవలసిన అవసరం వచ్చేటప్పటికి, మనడబ్బు ఖర్చుపెట్టడములో ఒక సక్రమపద్ధతి యేర్పడి తగిన పొదుపరితనము అబ్బుతుంది. పైగా ప్రజలు అందరు కూడి నడిపే వుద్యమాలు యెట్లానడుస్తవో తెలుస్తుంది. ఈవిధంగా భీమాచేసినవారికన్నివిధాల సంతృప్తి కలుగుతుంది. అకాలమరణం పొందేవారి కుటుంబాలన్నిటికీ ఈభీమాపద్ధతి మూలాన తగినజీవనాధారా లేర్పడి వారికుటుంబాలు కటిక దారిద్ర్యంలో మునిగిపోకుండా కొంతవరకు వారిని కాపాడవచ్చును. అందుచేత సంఘంలో పరస్పర సోదర భావము వృద్ధి పొందుతుంది. సర్వజనసమానభావముకూడా పెంపొందగలదు. మీరు ధనవంతులు, మంచి ఆరోగ్యసంపత్తి గలవారనుకోండి. ఇంటువంటి మీరు చెల్లించే భీమా వాయిదాధనమువల్లనే దురదృష్టవంతులయిన మీ యిరుగు పొరుగువారి కెంతో సౌఖ్యం కలిగిన దనుకోండి. ఇట్టి సద్భావం మనస్సులో కలుగడమే మహానందకరమైనదిగదా! ఇందులో దాతలు ధన్యులే. ప్రతిగ్రహీతలు ధన్యులే. మనము ప్రత్యేకంగా బుద్ధి పుట్టితే యెవరికైనా ఋణమో పణమో ధర్మంచేసుకోవచ్చు. కాని, యీభీమావల్ల కలిగే సోదరభావం, యీమైత్రి అత్యాశ్చర్యకరం. ఏధర్మగ్రంథాలు, యేమహర్షులూ, యేవేదశాస్త్రాలు యిట్లాంటి దానపద్ధతిని నిర్ణయించలేదని ఖండితంగా చెప్పవచ్చును. ఇక భీమాపద్ధతివల్ల "ఐకమత్యం" యెట్లా కలుగుతుందో దీనివల్ల ప్రజాసంఘంతో, యీభీమాచేసినవారికీ, యెట్లాంటి గట్టిసంబంధం యేర్పడుతుందో, సంఘంమొత్తంమీద యిది యెంతలాభదాయకంగా వుండేది పాఠకులే వూహించుకో గలరు. భీమాడిపార్టుమెంటు వృద్ధి అయినకొద్దీ యెంతో పెద్దవ్యవహారాలు క్రొత్తగా సాగించవలసి వుంటుంది. వెనుకవున్న భీమాదారులందరినీ పోకుండా పట్టవలసివుంటుంది. వైద్యపరీక్షలు చేయించాలి. వ్యవహారం దిద్దుకునేటందుకు ఆఫీసర్లను నియమించాలి. భీమాపద్ధతిని, దానికి విధింపబడిన శాస్త్రీయంగానడిపించాలి. ఈడిపార్టుమెంటునంతా జాగ్రత్తగా పట్టుకొని రావలసివుంటుంది. ఇంత మహాకార్యం జరిపేటందుకు యెంతమందికో వుద్యోగాలు యివ్వవలసివస్తుంది. ఎన్నిచోట్లనో యెంతమందో సమర్థులు దీనికి పూనుకోవలసి వుంటారు. వీరందరికి కావలసినంత పని కలిగితే నిరుద్యోగ సమస్య తొలగి పోతుంది. బాగా సరియైనపద్ధతిలో నడిచే భీమా ఆఫీసులో సంవత్సరం, సంవత్సరానికి బోలెడు సొమ్ము సమకూడుతూ వుంటుంది. కొన్నికొన్ని సమయాల్లో గంటగంటకీకూడా లెక్కలేని సొమ్ము పోగుపడుతుంది. దాన్నంతా గవర్నమెంటు సెక్యూరిటీల్లోనూ వినియోగించి భద్రంచేస్తారు. ఈప్రపంచములోవున్న గవర్నమెంటు సెక్యూరిటీలు నూటికి అరవైపాళ్లు అన్నీ భీమాకంపెనీలవే. ఇక యీ భీమాకంపెనీలవారి డబ్బు, పోర్టుట్రస్టునిధులలోను, మునిసిపాలిటీలలోను రైల్వే కంపెనీలలోను, ట్రాంబండ్ల కంపెనీలలోను, బొగ్గుగనులకంపెనీలలోను, స్టీమరు కంపెనీలలోను వాటాలుకొనికొని పెట్టుబడిగా వేయబడియున్నది. అంటే ప్రభుత్వంవారు చేసే ప్రతికార్యమునకూ, యింకా ప్రజలు సమష్టిగా గావించే ప్రతిపెద్ద కార్యమునకు యీభీమాకంపెనీలే ధనసహాయం చేయుచుండును. లోకంలో జరుగుతున్న, ప్రతివుద్యమమూ, ప్రతివ్యవహారమూ, పరోక్షంగా యీభీమాకంపెనీల డబ్బుతోనే అభివృద్ధినొందుచున్నవని తెలియుచున్నది. ఈవిధంగా భీమాపద్ధతి వ్యక్తులకు ప్రయోజనకరమే కాకుండా, దేశంలో సోదరభావాన్ని వికసింపజేసి ప్రజాశక్తినికూడ గట్టి సమ్మోహనయంత్రంలా గున్నది. భద్రత, సోదరభావము, ఐకమత్యము ఈమూడును భీమాకంపెనీల ప్రధానధర్మములు.

భీమాకంపెనీలచరిత్ర.

పూర్వము సుమారు 200 సంవత్సరాలక్రిందటనే యేదోరూపంగా యీ భీమావ్యాపారం ప్రారంభం అయిందికాని, యిటీవల 25 లేక 30సంవత్సరాలనుండి మాత్రం జీవితాల భీమావ్యాపారం అత్యధికంగా వ్యాపిస్తోంది. "రాయల్ యెక్స్ఛేంజి కార్పొరేషను" "లండను అస్యూరెన్సు" అనుపేర్లతో మొట్టమొదట భీమాకంపెనీలు రెండున్నూ 1721-వ సంవత్సరం యేప్రిల్ 29-వ తేదీని క్రొత్త పట్టాలు సంపాదించి యింగ్లాండులో లైఫ్ యిన్స్యూరెన్సు వ్యాపారం మొదలుపెట్టెను. మొదట 40 సంవత్సరాల్లోను రాయల్ యెక్స్ఛేంజి కంపెనీవారు మొత్తంమీద చేసిన లైఫ్ యిన్స్యూరెన్సు వ్యాపారం 10 వేలపౌనులు అనగా సుమారు సగటున సంవత్సరానికి 250 పౌనులు భీమావ్యాపారం చేశారన్నమాట. అప్పటికి భీమాచేసినవారికి డాక్టరుపరీక్షలు చేయించడంగాని, వయఃపరిమితిలెక్కలుగాని నానావిధములైన భీమాపద్ధతులుగాని యేమీలేవు. ఈవ్యాపారానికి యింగ్లాండే పుట్టినిల్లయినప్పటికి, వారిని చూచి మొదలుపెట్టిన అమెరికావారు (కనడా సంయుక్తరాష్ట్రములు) అనేకరెట్లు వారినితలదన్ని విపరీతంగా అభివృద్ధిపొందుతున్నారు. ఇప్పుడు లెక్కవేస్తే ఒక్కఅమెరికాలోనే యీ జీవితాల భీమావ్యాపారం సంవత్సరానికి 4500 కోట్ల రూపాయలచొప్పున జరుగుతోంది. ఇంకా రెండు సంవత్సరాల్లో ప్రపంచంమొత్తంమీద లైఫ్ యిన్స్యూరెన్సు వ్యాపారం అంతటిలోను నూటికి 95 పాళ్లు ఒక్కఅమెరికావారిదే అయివుంటుంది.

ఇంగ్లాండులో 1824-వ సంవత్సరంలో బయలుదేరిన "యెులయెన్సు ఇన్స్యూరెన్సు కార్పొరేషను"వారు, అగ్నిభీమా సముద్రంభీమాలతోపాటు జీవితాల భీమానుకూడా యెక్కువగా చేయటానికి పూనుకొనిరి. జీవితాల భీమాకంటె వర్తకవ్యాపారాభివృద్ధికి తోడ్పడే అగ్నిభీమా, సముద్రంభీమాలే యెక్కువ ముఖ్యమని నమ్మి యింగ్లాండులో మొట్టమొదట వానికోసమే యెక్కువగా ప్రయత్నించారు. ఒక్క అగ్నిభీమావిషయంలో లెక్కవేస్తే నేడు లండను మహానగరములోనున్న యావత్తు స్థిరాస్తిలోను మూడవవంతు యీసరి ఒక్కకంపెనీలోనే భీమా చేయబడివున్నది. తరువాత లైఫ్ యిన్స్యూరెన్సు వ్యాపారంలోకూడా యింగ్లాండుదేశము క్రమక్రమంగా యెక్కువ అభివృద్ధిచేయ నారంభించెను. లండనులో బయలుదేరిన "ప్రూడెన్షల్" కంపెనీ లైఫ్‌వ్యాపారంలో మొన్నమొన్నటివరకు ప్రపంచంలోకెల్లా అగ్రస్థానము వహించి యుండెను. కాని యిటీవల అమెరికాదేశములోని న్యూయార్కు పట్టణమునందు స్థాపించబడిన ఒక్క మెట్రోపాలిటన్ కంపెనీమాత్రము దానితో పోటీచేసి యీ ప్రూడెన్షల్ కంపెనీని వెనకకు ద్రొక్కి ప్రపంచములో నేడు తా నగ్రస్థానము సంపాదించుకొన్నది. ఈగోడాన లెక్కజూస్తే మెట్రోపాలిటన్ కంపెనీయొక్క నిల్వ ఆస్తిమొత్తము 600 కోట్ల రూపాయలు. దీనిలో మొత్తము 4800 కోట్ల రూపాయల లైఫ్ వ్యాపారం అమలులో వున్నది. ఈ కంపెనీయొక్క సంవత్సరాదాయము 150 కోట్ల రూపాయలు, (మన యిండియా గవర్నమెంటువారి సంవత్సరాదాయం 130 కోట్ల రూపాయలు మాత్రమే అని జ్ఞాపకం వుంచుకోండి.)

కనడా.

కనడా 1846-వ సంవత్సరములో కళ్లుతెరచి స్వంత లైఫ్ యిన్స్యూరెన్సు కంపెనీలు పెట్టుకోవడం మొదలుపెట్టింది. అంతవరకు వారిభీమావ్యాపారం అంతా దాదాపుగా యింగ్లాండుకే సంక్రమిస్తూవుండేది. ఆసంవత్సరములోనే కనడియన్ లైఫ్ యిన్స్యూరెన్సుకంపెనీపుట్టింది. తరువాత క్రమంగా సన్ లైఫ్‌కంపెనీ బయలుదేరింది. ఈ కంపెనీలు పుట్టినప్పుడు కనడాదేశంలోని జనసంఖ్య యిప్పుడున్న జనసంఖ్యలో మూడోవంతుకూడా లేదు. ఇప్పుడుకూడా కనడాదేశపు జనసంఖ్య 90 లక్షలకంటె యెక్కువలేదు. వీరిప్పుడు తమదేశంలోనేగాక ప్రపంచమందంతటనూ, తమ భీమావ్యాపారాన్ని వ్యాపింపజేస్తున్నారు. నేడే కనడాదేశపు కంపెనీలు మొత్తమున 13000 కోట్లరూపాయల లైఫ్‌వ్యాపారము చేయుచున్నవి. ఈ ధనం అంతా తిరిగి అనేకవిధాలుగా ఆదేశక్షేమానికే వినియోగపడుతోంది. కనడాలోని రైల్వేలలో సుమారు సగముభాగం యీ భీమాకంపెనీలవే. వేయేల, ఆదేశంలోని ప్రజాలాభంకోసం జరిగే సకలవుద్యమాల్లోను భీమాకంపెనీల పెట్టుబడి లేనివి లేవనే చెప్పవచ్చును.

అమెరికా.

సర్వవిధాల అమెరికా యిప్పుడు ప్రపంచంలో అగ్రస్థానం వహిస్తోంది. అంతటి భాగ్యవంతమైనదేశం యింకొకటి లేదు. ఒకదేశభాగ్యం నిర్ణయించడానికి

ఆదేశంలోని భీమాకంపెనీలుకూడా ముఖ్యాధారం. ఈభీమావ్యాపారంలో కూడా అమెరికా అన్నిదేశాలను తలదన్నుతోంది. 1906-వ సంవత్సరములో అమెరికాదేశీయుల లైఫ్ యిన్స్యూరెన్సు వ్యాపారము మొత్తము 1300 కోట్ల రూపాయలు మాత్రమే. ఇప్పుడు మళ్లా లెక్కచూస్తే 24 వేల కోట్లరూపాయల లైఫ్ భీమావ్యాపారం యీదేశం ఒక్కటే చేస్తూన్నది. ప్రపంచంలో లైఫ్ వ్యాపారంలో నూటికి 75 పాళ్లు వీరచేతుల్లో వుంది. ఈదేశంలోని లైఫ్ కంపెనీల మొత్తం ఆస్తిఖరీదు 4500 కోట్ల రూపాయలు. ఈపెద్దమొత్తములో నూటికి 35 వంతులు ఇతర రైల్వేల మీదను, 30 వంతులు స్థిరాస్తులమీదను, 16 వంతులు భూమితనఖామీద చౌకరేటు వడ్డీలకు రైతుల ఋణముగాను, 9 వంతులు గవర్నమెంటు అప్పు పత్రములలోను, 10 వంతులు ప్రజోపయోగమైన మహత్కార్యములకు పెట్టుబడిగాను వినియోగపడు చున్నది. ఈ భీమాకంపెనీల దబ్బుతోనే అమెరికాలో అనేకవేల కుటుంబాలకు స్వగృహము లేర్పడినవి. ఈదబ్బుతోనే అనేకవేలమంది రైతులు ఋణవిముక్తులగుటయే గాక అనేక నూతనమార్గము లవలంబించి వ్యవసాయము నెంతో అభివృద్ధి చేయుచున్నారు. ఈదబ్బుతో బయలుదేరిన యెలెక్ట్రిసిటీ, గ్యాసుకంపెనీలు లెక్కలేదు. 1906 సంవత్సరములో అమెరికా జనసంఖ్యలో నూటికి 17 మంది చొప్పున అనగా మొత్తమున 150 లక్షలమంది జీవితాలను భీమాజేసిరి. 1926-వ సంవత్సరములో నూటికి 49 మంది చొప్పున అనగా మొత్తమున 580 లక్షలమంది అమెరికనులు లైఫ్‌యిన్స్యూర్ చేసివున్నారు. అమెరికాలో లైఫ్‌వ్యాపారం చేసే భీమాకంపెనీల మొత్తం 300 ఇవన్ని దాదాపుగా తమదేశంలోనే పనిజేయుచున్నవి. ఈవ్యాపారం అమెరికాలో ప్రారంభమై యిప్పటికి 82 సంవత్సరాలయినది. 14 సంవత్సరాల క్రిందటివరకు వారి భీమామొత్తము 1800 కోట్ల రూపాయలు మాత్రమే. అమెరికాలో లైఫ్‌భీమావ్యాపార మింత అభివృద్ధి పొందటానికి ముఖ్యకారణాలు రెండు. యుద్ధములలో ప్రజలు నిర్బంధముగా మృత్యుముఖములోనికి దూరుటయు, 1918-వ సంవత్సరంలో దేశాన్నిసంక్షోభపెట్టిన యిన్ఫ్లూయంజా జ్వరమున్నూ! ప్రజల నెక్కువగా యిటీవల భీమావ్యాపారమునకు పురికొల్పెను.

జపాను.

1881-వ సంవత్సరమువరకు లైఫ్ యిన్స్యూరెన్సు అంటే యేమో జపానునకు తెలియనే తెలియదు. ఆసంవత్సరంలోనే అచట మొదటి భీమాకంపెనీ స్థాపించారు. 1924-వ సం॥రంలో లెక్కచూస్తే 600 కోట్ల రూపాయలు మొత్తం భీమావ్యాపారాన్ని వారు చేయగలిగిరి. ఇపుడు వారు సంవత్సరానికి 150 కోట్ల రూపాయల చొప్పున భీమావ్యాపారం చేస్తున్నారు. జపాను గవర్నమెంటువారు విదేశపు భీమాకంపెనీలు తమ దేశంలో వ్యాపారంచేసుకోడానికి వీలులేకుండా అనేక కఠిన నిభూతాలు కల్పించి తమి మిటేయుచు తమ కంపెనీల అభివృద్ధికెంతో తోడ్పడుతున్నారు. ఇపుడు జపానులో 50 అగ్నిభీమాకంపెని యున్నవి. వాని ఆదాయము 23,000,000 పౌనులు. సముద్రంభీమాకంపెనీలు 43. వాని ఆదాయము 10,288,875 పౌనులు. లైఫ్ భీమాకంపెనీలు 42 గడచిన 4 ఏండ్లలోను జపానువారు రెట్టింపు లయిఫ్ వ్యాపారం చేశారు. సంవత్సరానికి 75కోట్ల రూపాయలచొప్పున జపానువారి లైఫ్ వ్యాపారం వృద్ధి అవుచున్నది. 1925 సం॥లో యీకంపెనీ లన్నింటి ఆదాయం మొత్తం 23,620,723 పౌనులు. వారి వ్యాపారం మొత్తం 40,023,460 పౌనులు. ఇదిగాక పోస్టాఫీసు యిన్స్యూరెన్సు డిపార్టుమెంటు ఒకటి 1916సం॥లో ప్రారంభించారు. వారు చేసిన భీమావ్యాపారం మొత్తం 105,000,000 పౌనులు.

ఈదేశంలో పూర్వము 1834 వ సం॥ మునుపు, 1845-వ సం॥కును మధ్య రెండు భీమాకంపెనీలు కేవలము క్రైస్తవులను మాత్రమే బయలుదేరెను. 1829-వ సం॥లో మద్రాసునందు "మద్రాసు యీక్విటబుల్" అనే కంపెనీ పుట్టి సుమారు నూరు సంవత్సరా లవిచ్ఛిన్నంగా పనిచేసి, 1906 సం॥లో అర్బుతునాటు కంపెనీవారి దివాలాలో కలిసి నశించిపోయెను. తర్వాత 1871 సంవత్సరములో బొంబాయి "మ్యూచుయల్" అనేకంపెనీ స్థాపించబడినది. ఇప్పటికి పనిచేసే కంపెనీలలోకెల్ల యిదే అత్యంత పురాతనమైనది. దీనితర్వాత 1874 సం॥లో ఓరియంటల్ కంపెనీ పుట్టి అత్యంత శ్లాఘనీయంగా పనిజేస్తూన్నది. ఇప్పుడీ దేశంలోని భీమాకంపెనీలలోకెల్ల యిది సర్వవిధాల రాజని చెప్పవచ్చును. మనదేశములో యిప్పుడు సుమారుగా సంవత్సరానికి 10 కోట్ల రూపాయల భీమావ్యాపారము జరుగుతోంది. ఇందులో సగభాగ మీవొక్క కంపెనీకే సంక్రమిస్తోంది. ఇప్పుడీ దేశంలో లయిఫ్ భీమావ్యాపారం జేసే స్వదేశీకంపెనీలు 57 గలవు. ఇవి అన్నికలిసి మొత్తం సుమారు 60 కోట్ల

వజ్రములు

బంగారు వెండి నగలు

కొనుటయందు

బాపాలాలు కంపెనీ

సేవను

వినియోగింపుడు.

బాపాలాల్ అండ్ కో,

216, చీనాబజార్, మదరాస్.

రూపాయలకు తక్కువగానే భీమావ్యాపారమును చేయుచున్నవి. ఇది గాక మన దేశంలో సన్ లయిఫ్ మొదలగు 23 విదేశీ భీమాకంపెనీలు పనిజేస్తున్నవి, ఈవిదేశీ కంపెనీలు ప్రీమియముల రూపముగా సంవత్సరానికి సుమారు 10 కోట్ల రూపాయలు యేటేట దోచుకొనిపోవుచున్నవి. ఈ కంపెనీలలో భీమాచేయుటకంటె దేశద్రోహకరమైనపని యింకొకటి లేదు. మనదేశధనాన్ని కోట్లకొలది నిరంతరము దోచుకొనిపోవుచున్నను యీ సన్ లైఫ్ కంపెనీ పుట్టినిల్లయిన కనడాదేశములోని భారతీయు లెవరును తక్కినదేశాల్లోవలె అడుగుపెట్టడానికైనా వీలులేదు. మనలనంత అవమానకరంగా చూచే యీకనడాదేశపు కంపెనీలలో భీమాచేయుట మిక్కిలి లజ్జాకరమైనపని. శాస్త్రానికైనా ఒక్క కనడాదేశస్థుడు మనదేశంలోని పుత్తమమైన కంపెనీలో కూడ ఒక్కవేయిరూపాయలకైనా భీమాచేసివుండడు. కాబట్టి యీసన్ లయిఫ్‌వగైరాకంపెనీలలో భీమాచేయడంగాని లేక వీనికియేజెంటుగా పనిచేయుటగాని, భారతజాతియొక్క గౌరవానికి చాలాహానికరమైనదని మనవిచేస్తూ ఆత్మగౌరవము గలదేశీయు లెవ్వరును ఎంతలాభకరంగా వున్నా, అట్టి పాపానికి వొడిగట్టకుందురుగాక యని ప్రార్థిస్తున్నాను.

ఇండియా దేశంలోని 57 భీమాకంపెనీల ఆస్తిని మొత్తంలెక్కవేస్తే 1925 సంవత్సరాంతానికి సుమారు 17 న్నర కోట్ల రూపాయ లుండెను. ఈదేశములో ఒకమనిషి సగటు అయుర్దాయపరిమాణం 29 సంవత్సరములు మాత్రమే ఇంగ్లాండు మొదలైన పాశ్చాత్యదేశాల్లో యీసగటు అయుర్దాయపరిమాణం 43 సం॥ మొదలు 78 సం॥ లవరకు వుండును. ఈదేశంలో వున్నన్ని అంటువ్యాధులూ అకాలమరణాలు యింకెక్కడా లేవు. అయినప్పటికీ యీదేశంలో జరుగవలసినంత భీమావ్యాపారం జరగటంలేదు.

నీగ్రోలు.

మనదేశంలోని మాలమాదిగలు, ఎరుకల యేనాదులవంటి నిమ్నజాతులవారు అమెరికా ఆఫ్రికాదేశాలలోకూడావున్నారు. వీరికి నీగ్రోలనిపేరు. వీరు నల్లగావుందురు. వీరిని అనాగరికులని తెల్లవారు,మనం నిమ్నజాతులను చూచినట్లే,కడు హీనంగా చూస్తున్నారు. వీరిలో యిటీవల వివేకోదయం గలిగి వారియభివృద్ధికై అనేకప్రయత్నాలు చేసుకొంటున్నారు. అట్టి యీ నీగ్రోజాతివారు అమెరికాలో ప్రత్యేకంగా తమపేరుతో 420కోట్ల రూపాయల మొత్తాన్ని భీమాచేసివున్నారు.

ఇందులో 57 కోట్ల రూపాయలు భీమావ్యాపారం నీగ్రోజాతివారు, తాము ప్రత్యేకంగా తమకొరకు స్థాపించి నిర్వహించుకొనుచున్న నీగ్రో భీమాకంపెనీలలోనే వున్నది. తక్కినదంతా తెల్లవారి కంపెనీలలో వున్నది. నీగ్రోలకంటె అధములమనుకొనే భారతీయు లీవిషయంలో యెంత వెనుకబడియున్నారో చూడండి. మన దేశం తక్కినదేశాలతో పోల్చిచూచినప్పుడు భీమావ్యాపారంలో యెంత వెనుకబడివున్నదో యీక్రింది అంకెలవలన తెలియగలదు. ఇటీవల లెక్కవేయగా:—

దేశంపేరు.	అమలులోవున్న భీమావ్యాపార మొత్తం.	పదిసంవత్సరముల క్రిందటి జనసంఖ్య.
యునైటెడ్ స్టేట్సు	27000 కోట్లు	920 లక్షలు
గ్రేటుబ్రిటను రాజ్యము	3300	450
కనడా	1500	72
జపాను	1000	568
జర్మనీ (యుద్ధానంతరం)	700	650
ఆస్ట్రేలియా	600	49
హాలెండు	400	62
స్వీడను	400	58
ఫ్రాన్సు	400	396
స్విడ్జర్లాండు	200	38
ఇటలీ	150	361
నార్వే	150	
డెన్మార్కు	150	28
బ్రేజిల్		205
అర్జంటైన్		85
పెరూ	150	46
చిలీ		38
పెరాగ్వే		8
ఇండియా		3100లక్షలు

ఆబాలగోపాలం దేశంలోవున్న జనసంఖ్యమీద దామాషా లెక్క కిస్తే తేలిన వివరం.

అమెరికాలో తల 1-కి	భీమామొత్తము రూ 2400
కనడాలో	1300
న్యూజిలెండులో	900
గ్రేటుబ్రిటనులో	600
ఆస్ట్రేలియాలో	600
నార్వేలో	450
స్వీడనులో	420
హాలెండులో	390
డెన్మార్కులో	330
ఇండియాలో	2

న్యూయార్కు పట్టణములోని ఒక మెట్రొపాలిటన్ లైఫ్ యిన్స్యూరెన్సు కంపెనీవారి వ్యాపారం యెంతవిపరీతంగా పెరిగినదో యీక్రింది అంకెలవలన తెలియగలదు.

1927 సం॥లో యీ కంపెనీవారు 18,938,639 డాలర్ల ధనము పెట్టుబడి పెట్టి. 19,341 గృహములను నిర్మించి, 20,645 కుటుంబములకు సంపూర్ణగృహసౌకర్యములను, 451 యిండ్లు గదులుగా కట్టించి 6894 కుటుంబములకు అసంపూర్ణ గృహసౌకర్యములను కలిగించిరి.

ఈ కంపెనీవారు 1920 సం॥ మొదలు 1927 సం॥రం ఆఖరువరకు మొత్తమున 590,861,450 డాలర్లు ఖర్చుపెట్టి 92,207 గృహవసతులను నిర్మించి 1,54,516 కుటుంబాలకు గృహసౌకర్యములు కలిగించిరి. మరియు వీరు 1927 సం॥లో వ్యవసాయాభివృద్ధికై రైతులకు 197,115,095 డాలర్ల (డాలరంటే సుమారు మూడురూపాయల ఖరీదుండును) ధనమును చౌకవడ్డీలకు భూమితనఖామీద అప్పు పెట్టిరి. ఈవిధంగా అమెరికామొదలైన దేశాలలో యీ భీమాకంపెనీలే అపారమైన తమధనంతో అనేకమైన మహత్కార్యాలు సాధించుచున్నవి. దీనినిబట్టి భీమావ్యాపారం మనదేశాభివృద్ధికిన్నీ రైతుజనక్షేమానికిన్నీ యెంత ఆవశ్యకమైనదో గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమంలో యిది యెంతముఖ్యమైనదో పాఠకులే యూహించుకొందురుగాక,

కాగితములు! స్టేషనరీ!! అట్టలు!!!

మున్నగువాటికి

కర్నాటిక్ పేపర్ కంపెనీకి వ్రాయుడు.

టెలిఫోన్ నెం. 3729, పేపర్ స్టేషనరీ సప్లయిదారులు. టెలిగ్రాం, "కార్నపేకం."

1. D. ఆండర్‌సన్ వీధి, జి. టి. మదరాస్.

నమ్మకము, సరసము, దివ్యమయిన వ్యాపారాలయము.

"మురళీధ్వని" విమర్శనము.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

చున్నాఁడు. ఇదిసత్యము. జన్యులహింసించి ధనమునార్జించువానికన్నఁ బేదయే మేలు. పేదతికము దైవభక్తిపరాయణులగు సత్పురుషులు మోక్షసామ్రాజ్యలక్ష్మిని బొందఁజేయును; దుర్మార్గుల నతల, వితల, సుతల, రసాతల, మహాతల, తలాతల, పాతాళలోకంబులకు నణఁగద్రొక్కును. పేదతిక మగ్నివంటిది; అందు సువర్ణమువడిన నన్నెఁగాంచును; దారువువడిన దగ్ధమై భస్మమగును. కాని యీ సందర్భమునఁ గవి, ధనవైభవముకంటెఁ బేదతిక యెట్లు మేలుచేయునో, యెందుచే మంచిదియో వ్రాయకపోవుట యొక లోపము. అయిన నీపద్యములు రెండును నీతిని బోధించుచున్నవి.

కవిత్వముఁగూర్చి కవిహృదయమును తెలుపు పద్యములు రెండు కలవు. అందు "సత్కవి" యనునది యొకటి. (ఈ పద్యములనఁ గవి, కవిత్వస్వాతంత్ర్యప్రియుఁ డని) తోఁచుచున్నది. తాను, నియమవిరహితంబుగఁ బాడుకొను కోయిలవలెఁ బాడుకొనునఁట. ఈకవి స్వేచ్ఛగాఁ బాడుకొనవచ్చును; అడ్డువా రెవ్వరును లేరు, కాని కోయిలపాటయందుగూడ నొక యనిర్వచనీయమైన నియమము గలదు. ఈ నియమమును గవి గమనించియేయుండును. ఇందుచేతనే కాఁబోలు, కవి స్వాతంత్ర్యజయభేరుల నెంత మ్రోఁగించినను, వానివ్రాఁతలుమాత్రము చాలవఱకు లక్షణయుక్తముగనే యున్నవి. ఒకవేళ, ఛందోవ్యాకరణశాస్త్రంబుల నుల్లంఘింపక స్వతంత్రముగా వ్రాయుటయే కవిస్వాతంత్ర్య మని కవియొక్క యభిప్రాయ మై యుండును. ఇది సత్యమైనచో సంతోషము. కాని "నాజీవనౌక", "హృదయవేదన" యనుపద్యములం జూచినచో సమయము ననుసరించి, యీకవి శాస్త్రము నుల్లంఘించునేమో యని తోఁచుచున్నది. వీలయినఁ గాఁ బై జేర్కొనఁబడినపద్యములలోఁ బాదము లసంపూర్తిగ విడువఁబడినవి. ఇట్లు పద్యముల నసంపూర్తిగ విడుచుట లాక్షణిక విరుద్ధము. కవిత్రయమువారు కాని, తదితర లాక్షణికులుగాని యిట్లు వ్రాసియుండిన ట్లగపడదు. వ్యాకరణ ఛందశ్శాస్త్రము లంగీకరింపవు. ఇతఁడు పద్యముల నసంపూర్తిగ వ్రాసివిడుచుటకుఁ గారణ మిప్పటి భావకవిత్వ సంపర్కమై యుండనోవు. కవిస్వాతంత్ర్యమును దెలియఁజేయునది "మనకు వియోగము లేద" నుపద్యము. ఇది రెండవది. ఇందు వివాదాంశములు లేవు. "కల్పనాప్రపంచమునఁ" గవి "స్వేచ్ఛావిహంగ" మై, విహరించునఁట; విహరింపవచ్చును. కాని, యీవిహంగవిహారమునఁగూడ నొక నియమము గలదు; సూక్ష్మదృష్టితోఁ జూచిన నది కాన్పించును. కొన్ని స్థలములందుఁ బాదపూరణమునకుఁ గొన్నిశబ్దములు వాడఁబడినవి. "కలయొ కల్లయొ" యను పద్యమునందుఁ "గనులపండువుగాఁగను గాననయ్యె" యనియు "కౌరవసభలోనిపాంచాలి" యను పద్యమునందు "మానరక్షణం బొనర్పఁగలేని బలం బడేల" యని యునుగలవు. వీనిలో గీటుగీయఁబడిన యక్షరములు పాదపూరణముకొఱకై వాడఁబడినవి. ఈ పద్యపాదములలో మొదటిదానిని "కనులపండుగ యగునట్లుకానవయ్యె" యనియు, రెండవపాదమును "మానరక్షణం బొనర్పఁగలేని బలంబు రిత్త" యనియు మార్చియుండిన బాగుండును.

సాంఘికవిషయములలో నీకవియొక్క యభిప్రాయము శ్లాఘనీయము. "కలయొ కల్లయొ" యను పద్యమునందు వృద్ధవివాహ మసమంజసమనియు, నందుచేఁ బ్రాణహాని వాటిల్లుననియుఁ గవి జెప్పినాఁడు. వివాహస్వాతంత్ర్యమును బ్రతిపాదించినాఁడు.

మొత్తముమీఁద నీ "మురళీధ్వని" యందలి భాష సరళముగ నున్నది. కవిత్వము చాలవఱకు సలక్షణముగనే యున్నది; ధార యనర్గళము; భావము లుదారములై, నీతిదాయకములై దేశభక్తి ప్రపూరితములై యలరారుచున్నవి. ఇందు సాంఘికవిషయములకంటెఁ గవిత్వస్వతంత్రత మెందు; కవిత్వస్వాతంత్రతకంటె దేశభక్తి యధికము; దేశభక్తికంటెఁ బ్రేమ యత్యధికము. ప్రేమయే యీఖండకావ్యమునఁ బ్రధానరసము. ఇది యాహ్లాదకరముగనున్నది.

DIVINE TREATMENT HALL

Wonderful Divine Medicine of Hernia, Filaria and Hydrocele

Radical cure without operation and injections

దివ్య చికిత్సాలయము

అత్యద్భుత దివ్యౌషధము, వరిబీజము, అండవాయువు, బుడ్డ, శస్త్రచికిత్స ఇన్‌జెక్షను లేక సంపూర్ణముగ స్వస్థత కావింపబడును.

పై సూచింపబడిన వ్యాధు లెంతటి తీవ్ర బాధాకరములయినను దీర్ఘకాల పీడితములయినను స్వల్పకాలముననే సంపూర్తిగ స్వస్థత జెందును. వ్యాధివివరములను తెలియపుచిన యెడల ఔషధము నుపయోగించవలసిన విధము తెలుపబడును. వివరముల కిదిగువ విలాసమునకు ఒక అణా స్టాంపుతో వ్రాయుడు. జాబులు ఆంగ్లభాషయందు వ్రాయవలెను.

డాక్టర్ ఏ.సి. రాయ్,
దివ్యచికిత్సాలయము, 91, అంహర్‌స్టు వీధి, కలకత్తా.

Any kind of the disease either acute or chronic is perfctly cured within a very short time. Directions are sent on production of the detailed conditions of the disease. Enquire with one anna stamp of the undersigned. All communications should be made in english.

DR. H. C. ROY,
Divine Treatment Hall,
91, Amherst Street, Calcutta.

పద్యాలు

ముద్దుకృష్ణ

గడ్డిపువ్వులార!
గడ్డిపోచలార!

తూర్పు కన్నులలోన
[illegible]
ముద్దు [illegible]లతో
పూరాగ హృదయాలతో
[illegible] ఆనంద
సౌరభ మిళిత మా
ఆహ్వానములు పంపి,

"రమ్ము నూతన దినమ!
రమ్ము నవజీవమా!
రా రమ్ము అమృతమ!

కలలు క్రమ్మిన కనులు
నులుపు మని రా ఉషా!

అరుణారుణప్రభలు
తరుణ లావణ్యాలు
తనువు ధగధగలాడ
తరలిరా రా రవీ!

ఓ ఉషా!
ఓ రవీ!

పచ్చని ఆనంద మిచ్చు ఆటలనాడ
శ్యామకణము మాచెల్లి ప్రీవీడ
మునుగు చెరగులు లాగి
ముద్దుగొన రా రవీ!"

అని ఉమః కీర్తనము
ఆలపింతురు విహారు
గడ్డిపువ్వులార!
గడ్డి పోచలార!

తల్లి భూదేవికే
తనువు పులకలు దేర.

జాహ్నవీ కాళింది చలనాల గల
జీవకళ సోయగమ్మె నీ
నిలువునా పులకించు

స్వర్ణస్వప్నపు హాయి
సోగ నీ కనుదోయి
భ్రూకుటీ నిటలమ్ము
నాకలోకము దరికి
ప్రాక పెరచును చెలీ!
చలియించి లజ్జించి
కలవరించెడి చూపు,

మలయానిలుని ఊర్పుటలసోకి
చలియించి నిలువు నామెలి తిరుగు

కళవంపుల ధూమలతవు నీవు
నీ నీలిసోయగము
నీడ దరిచేరుటకె
నివ్వెరపడి యేలో
నిశ్వసించును జాలి
జాలిగా నాకోర్కె!

ఈ దీను హృదయమ్ము
ఎటులో నీ

సిగనీడ సుమ మయి
వాడి రాలిన చాలు
ప్రేయసీ, నను నేన ప్రేమించి బ్రతుకుదును
నీ బ్రతుకు బాటలో
ఒక చిన్ని

రేణువయి ఈజీవి
నలిగి తొలిగిన చాలు
ప్రేయసీ, నను నేన ప్రేమించి బ్రతుకుదును
నీ భ్రూలతామధ్యమున
నిర్మలత

తిలకమై తళుకునని
నా ఆత్మ మెరసినను
ప్రేయసీ, నను నేన ప్రేమించి బ్రతుకుదును
ఝరులలో ఇరులలో
దొరగు వ్యాఘ్రాల
మర్మర ధ్వనులకే
కరిగినది నాయెడద,
తులలేని వెలతో
కలగ్రమ్ము నీ తళుకు
తార నీడాలలో
కోరి తారెను మనసు
భగ్నహృదయములోన
పలవరింతలలోన
ప్రణయ లీలారాగ
ప్రతిశ్రుతుల్ వినగాన.

ఈ జీవితపు కొనల
ఏ చీకటుల కొననో
పడి నడిచినట్టి ఆ
పద చిహ్నములె నాకు!
కన్నెత్తిచూడు, ఆ
కలి తొందరలు వీడు
భావిజీవిత మొక్క
పాటగా ఆటగా!

HIGH CLASS REVOLVERS, GUNS Etc., AND AMMUNITION.

N. V. RAMANJUM CHETTY & CO.,

యన్. వి. రామానుజం శెట్టి అండు కంపెనీ,

ESTD. 1863.

POPHAM'S BROADWAY, MADRAS.

12, బ్రాడ్వే, మదరాసు.

ILLUSTRATED CATALOGUE FREE.

సంజీవని

నేమసంజీవి తైలము

టపాలుచికిత్స చేయబడును

ఆంధ్ర ఆయుర్వేద వైద్యశాల, లిమిటెడ్,

(బ్రాడ్వే (బ్రాంచి)159, బ్రాడ్వే, మదరాసు.

SPORTING GOODS.

Beware of un-Scrupulous Advertiser! — Consult your needs from—

Sharman & Co.,

Latest Outfitters, Direct Importers, Manufacturers, etc., etc.

THE ONLY MADRASI CONCERN Specialised in this line, offers wider facilities in competition to other

FIRMS.

Wider Selections in :—

TENNIS. HOCKEY CRICKET FOOTBALL BADMINTON

INDOOR AND OUTDOOR GAMES

Sole Agents for :—

HARRY C. LEE. "THE BAT" Tennis Rackets.

"DARSANVAL" Rackets used by Messrs R. Lacoste, and other World Champions.

"ARMOUR'S" Golf.

Weekly Parcels received. Satisfaction guaranteed.

SHARMAN & CO.,

THE "MADRAS SPORTS WORKS"

MOUNT ROAD MADRAS.

Phone No. 3544.

పి. కోదండరామ పిళ్లె

(లేట్. పి. యస్. పొన్నుస్వామి పిళ్లగారి పుత్రుడు)

P. KOTHANDARAMA PILLAI Cabinet maker. 44. West Esplanade. Madras.

బర్గాయిన్స్ ఫ్రూట్ సెలైన్

Myers Pumps ! *Myers Pumps !!*

Standard all over the world!

ప్రపంచ విఖ్యాతి గాంచిన పంపులు. NO. 248

Sole Agents for "MYERS PUMPS" in India —

Messrs. Limaye Bros, Ltd.,

1/173, Broadway, Madras.

బెజవాడ.

THE

New India Assurance Company Limited

Subscribed Capital .. Rs. 3,56,05,275   Paid up Capital .. Rs. 71,21,055

Announces that a Life Assurance Department has now been opened.

Rates of Premiums under all Plans of Assurance are based on the lowest possible Scale consistent with the sound progress of the Company's Life Assurance Business and the provision of absolute security to Policyholders.

The Conditions and Privileges of the Company's Policies are generous and up-to-date and contain features which will be appreciated by the insuring public.

The Company, by opening a Life Assurance Department, has shown effective recognition of the present rapid development of Life Assurance in India and the consequent need for the resources and facilities of strong and soundly managed Indian Assurance Companies being placed at the service of the ever increasing Life Assuring public of the Country.

"New India" in placing its Security and Organisation at the service of intending Policyholders in India is bringing appreciably nearer the day when all the Life Assurance needs of the people of this Country will be entrusted to Assurance Companies of Indian origin and ownership.

Enquiries are solicited from intending Policyholders and Applications from persons of position desirous of working as Agents for the Company will be favourably considered.

For full particulars apply to :

4-5 FIRST LINE BEACH, MADRAS.

The Company also transacts Fire, Marine and all classes of Accident Insurance.

ది న్యూ ఇండియా అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

[illegible] రూ. 3,56,05,275.   [illegible] రూ. 71,21,055.

[illegible]

[illegible]

4-5 ఫస్టులైను బీచి, మదరాసు.

[illegible]

తప్తాశ్రుకణము

ఆంధ్రవిశారద శ్రీ ధర్మారావునాయుడుగారు బి.ఏ., ఎం. ఆర్. ఏ. ఎస్.

[అభాగ్యకోదండమునుండి యొకరంగము]

(స్థలము : జీర్ణకుటీర వితర్దిక)

ఉమాంబ.

మీరెంత చింత నందుచున్నారలు! మీ ముఖమునఁ గనులుమాత్రముగదా మిగిలి యున్నవి!

కోదండరాయలు.

(తల యూఁచుచు)

దుర్భర వ్యథను ద్రావి యీ యగాధహృదయకూపమును నించుటకు—ఘోరప్రభంజనమునకు దారినిజూపి శుద్ధాంతచిత్రపటములఁ జిందఱ గొనరించుటకు...కన్నులు---మిగిలినవి. కన్నులు! ఆహా! ఈ కన్నులే నశించియుండిన—

ఉమాంబ

నాథా—

కోదండరాయలు

క్షణ మూరకుండుము, ఉమా, ఒక్కక్షణము—"సర్వేంద్రియాణాం నయనం ప్రధాన" మ్మనుట కింతయర్థ మున్నది గదా!

ఉమాంబ

ఊహల కుద్రేక మెన్నఁడును దగదు. నాథా, నామాట వినుఁడు—

కోదండరాయలు.

దేని కుద్రేకము తగును?—ఊహలకేనా?...సంపదలకు తగునా?...భగవంతునకు తగునా?—లేక పరంపరములయివచ్చు నీ విపత్తులకు తగునా? తగదు, నిజమే. మన మాటలను వినువాఁ డెవఁడు?

ఉమాంబ

అక్కటా! కడుపుమంటకన్న, కన్నబిడ్డల గాసికన్న, ఇతరుల యనాదరణము కన్న...అన్నింటికన్న, సజ్జనుల మనోవ్యథ హృదయభేదనము నొనరించును గదా! (చెవి యొగ్గి యాలించి) ఆ! ఇదే వచ్చుచున్నాను. నాథా, చిఱుతలు వచ్చినట్లున్నది.

(పోవును)

కోదండరాయలు.

(ఉలికిపడి)

చిఱుతలు! చిఱుతలా?—శతవర్షములనయిన నెఱుఁగరాని కష్టముల నీ నాలుగుదినములలోనే యనుభవించుచున్న యీ మాసంతానము చిఱుతలా?...కాలము వక్రించిపోయినది. ఝుంఝానిలసంక్షుభితము గానిదినము సుదినమైనది... అరుణోదయము మొదలు చంద్రాస్తమయమువఱకును లేని సుదిన మింకెప్పుడుగలుగును? జగము లంధకారమున లీనమైతారలు తమ్ముఁ జూచి తామే నవ్వుకొను నీరవ నిశీథమున నా సుదినోదయము!...అవునవును. మాతృగర్భమునఁగాక, మరణావస్థయందుఁ గదా భూతము లుదయించుట. సుఖములకును మాకష్టములకు నిట్టిసంబంధ మేమయిన నుండునా! భ్రాంతి.—సత్య మేమో?—వ్యాకులితవిశ్వాసంబున రూపములు చెరి సంచలితము లయి ప్రతిఫలించుచున్నవి. కష్టశిలోచ్చయంబులు సుస్థిరములై కదలకున్నవి.—

(ప్రవేశము, దూరమున, ఒక న్యాయవాది, ఒక ధనికుఁడు.)

న్యాయవాది

వ్యయమునకు వెనుదీయరాదు. తెంపరితనమే మోక్షమనుకొనుచున్నాఁడు, దుర్మార్గుఁడు.

ధనికుఁడు

పదివేలు వ్యయమయినను లక్ష్య ముంచువాఁడను గాను. నన్ను ప్రతిఘటించుట దుస్తరమని యాతుంటరికి బోధపడవలయును.

న్యాయవాది

అట్టి యుపాయ చాతుర్యములకు మే మున్నారము. తమకా చింత వలదు.

ధనికుఁడు

అంతియే చాలును. వాని గర్వము నణఁపవలెను. వ్యయమునకు సంకోచింపనలదు. అణఁపవలెను.

(ఇద్దఱు నిష్క్రమింతురు)

కోదండరాయలు

ఎంత యణఁచికొనినను పైకుబికికొని వచ్చుచున్న దీ విషాదము! (అటుచూచి) పాపము, ఉమ యెంత యూఱడించు చున్నది యాచిఱుతలను! దుస్సహము! నేఁబోయి కంటఁబడితినో, కట్టతెగి బాష్పపూరము వెల్లువయై ప్రవహించును. అనివార్యము! శోక, హృదయభస్త్రి నెంత పవనకుంభితముగఁ జేసి యుంచఁగలను? లోకములు మాఱుమ్రోఁగునట్లు ప్రేలదా? ప్రేలును. ప్రేలి, యంధకారధూమము ఘనభోంతరములు నిండికొనును. నిశ్చయము.

[ప్రవేశము మధురకుమారుఁడు]

ఏమి! మధురకుమారా, కన్నీ రేటికి? (చేరఁదీసి తనుకల్యములఁ దడవుచుఁ జూచు చుండును.)

మధురకుమారుఁడు

జనకా, మన్నింపవలయును. చెల్లెలి కారొట్టెముక్క చాలదని యేడ్చుచున్నది. నాముక్క నిచ్చెద నంటిని, అమ్మ వలదనుచున్నది. (కన్నులఁదుడిచికొనుచు) అమ్మకన్నీ రిదిగో! ఇచ్చట పడినది. ఇంకను మండుచున్నది.

కోదండరాయలు

అట్లయిన నమ్మ చెప్పినయట్లు నీవే తినుము.

మధురకుమారుఁడు

తినుటకే యత్నించితిని. గొంతుదగ్గఱ నేదియో యడ్డుచు, నన్ను మ్రింగనీయకున్నది.

(వెక్కి, కన్నుల నీరు గార్చుచుండును.)

కోదండరాయలు

కుమారా, అట్లయిన నిందులో నొక్క ముక్కను చెల్లెలికిమ్ము—ఉమా, వాణి నిటుఁ బంపు మొక్కసారి.

వాణీకుమారి

(పరుగున వచ్చి)

నాయనా, పిలిచితిరేల? మీ ముఖమిట్లున్న దేమి ! (అని ముఖమును దడవుచుండును)...అన్నా, యేమి ?

మధురకుమారుఁడు

ఈ ముక్క తీసికొనుము, రమ్ము.

వాణీకుమారి

అబ్బా! మఱి తినఁజాలను. నాకడుపు నిండిపోయినది.

కోదండరాయలు

అమ్మ నీకు మఱియొక తునుక నిచ్చెనా వాణీ ?

వాణీకుమారి

ఇంక లేనిదే......ఆముక్కయే, అమ్మచేతులతో విఱిచి విఱిచి పెట్టినది. చిన్నముక్కే యనుకొంటిని, కాని, కడుపు నిండి పోయినది. అన్నా, నీవుగూడ అమ్మచేతితో తినిపించుకొనుము. మూఁడుదినములకయిన నాఁకలి వేయదు పొమ్ము.

(మధురకుమారుఁడు పోవును.)

జనకా, ఏమి?...ఏదీ ఒక్క ముద్దు—ఇంక నట్లున్నారేమి? "వాణీ, అమ్మదగ్గఱకు పొమ్ము" అనుడు, పోయెదను.

కోదండరాయలు

వాణీ, అమ్మదగ్గఱకు పొమ్ము. (వాణి పోవును.) ఆ-మెల్లగ-కూలిపోఁగలవు......తనువులు శుష్కించుచున్నకొలఁదిని, శల్యములతోపాటు గుణములు బయటఁ బడునుగదా!—అమ్మచేతులతో తినిపించిన, మూఁడునాళ్లకయిన నాఁకలివేయదఁట! నిజము సరస్వతీమాత కిట్టి గుణ మున్నదా ? అట్టి రొట్టెముక్కయయినఁ దనకుఁ జిక్కకున్నదా ?

[ప్రవేశము - ఇద్దఱుపౌరులు]

ప్రథముఁడు

మఱికొంచెము వేగముగఁ బోయియుండిన, మనకు తావు దొరకి యుండును.

ద్వితీయుఁడు

రెండురూపాయీల చోటయిననుసరే అని రూకలుచూపితిని.

ప్రథముఁడు

లేదులేదు, నాటకశాలయంతయు క్రిక్కిఱిసిపోయినది. రెండేసి రూకలిచ్చి క్రిందను గూర్చుండుటకు సమ్మతించి పోవుచున్నారు.

ద్వితీయుఁడు

నాటకము చాల బాగుగనుండు ననుకొనెదను.

ప్రథముఁడు

గొప్ప నటశేఖరు లెవ్వరు లేరుగాని, ఆయెఱుకలసాని "పచ్చబొట్టుపాట" వినుటకే యింత ఆత్రము. ఆ యెఱుకలసాని వలననే యీ సమాజమునకు వేనవేలు పైకము వచ్చుచున్నది.

ద్వితీయుఁడు

అయ్యో! నే నప్పాటను వినలేదు. అంత చక్కఁగనుండునా?

ప్రథముఁడు

పాటలో నేమున్నది? ఇదిగో.

పాట

పచ్చా వేసెద సామి - పచ్చా వేసెదను
పచ్చాని హురుమంజి - పసిడి సూమలతోను పచ్చా॥
చంద్రికా సుధయు ర - తీంద్రుని బూదియు
సాంద్రముగాగ ఋ-షీంద్రులు గూర్చిన॥ పచ్చా॥
కలనైనా గనలేని-కల్కిచిల్కలకొల్కి
కలకల నవ్వి నిన్- సిలుచునట్టుల జేయు॥ పచ్చా॥
మొగము చందురు మచ్చ - జిగిమీఱు నీపచ్చ।
వగలాడి జూచి బల్-సొగసి నీ గోరంగ॥ పచ్చా॥
ఎన్ని జన్మములెత్తి-యున్నా నీ ప్రేయసి
మన్నన జూచి చే-సన్నవచ్చెడి నలపు॥ పచ్చా॥

ద్వితీయుఁడు

పాట బాగుగనే యున్నది. ప్రాప్తము లేకపోయినది. పోనిమ్ము నాలుగురూకలీ దినమున మిగిలినవి.

ఐచ్ఛికభటుఁడు

[ఒక డబ్బా నాడించుచు ప్రవేశించి]

అయ్యా! దిక్కుమాలిన పక్షులకు సాహాయ్యము! గాలివాన భిక్ష! దేశనాయకుల ప్రార్థన! కాసో వీసమో, తమ చిత్తము, వారి యదృష్టము.

ఇద్దఱు

ఇప్పు డేమియు లేదండి (అనుచు నిష్క్రమింతురు.)

ఐచ్ఛికభటుఁడు

చిత్తము. నిర్భాగ్యసహస్రము......

(కోదండరాయలయొరఁగును సమీపించి)

అయ్యా! మీ రేమందురు ?

కోదండరాయలు

(ఉలికిపడి)

ఏమందును! సహనాతీతం బగువిషాదంబున కొక్క మితుగు దుండవలెనని. ఉండవలెను. మానవకరణమో - దైవప్రేరితమో - ఏదియో ఒక్కటి - ఉండవలెను. సిద్ధాంతము.

ఐచ్ఛికభటుఁడు

అన్నన్నా ! పొరపడి యీతని యూహాగభీరకాసారంబున నొక బండనువైచి యల్లకల్లోల మొనర్చితినిఁ గాఁబోలును, పాపము ఎంత తప్పు !

(నడచుకొని పోవుచుండును)

కోదండరాయలు

[భటునిఁ బిలుచుచు నెదురుగఁ బోవుచు]

అయ్యా, క్షమింపుఁడు. అన్యాయత్తచిత్తము నవజ్ఞానహితం బని యెంచకుఁడు.

ఐచ్ఛికభటుఁడు

(తిరిగివచ్చుచు)

అయ్యా, నేనే క్షంతవ్యుఁడను. అనాలోచన యన్నివిధముల ననర్థదాయకము గదా! వేగిరపాటున వివేక ముడిగి మీయూహల కడ్డువచ్చితిని.

కోదండరాయలు

(నవ్వుచు)

నాయూహల కడ్డువచ్చునదంతయు సుఖప్రదం బగునను గ్రహమే యగును. మీరడిగిన దేమి ?

ఐచ్ఛికభటుఁడు

గాలివాన భిక్షకై నేను బయలువెడలితిని. మొన్నటి గాలివాన కొనర్చిన మహోపద్రవమును మీ రెఱుంగుదురా? పత్రికలలో—

టెలిఫోన్ నెం. 3555.

టి. బి. మెహతా అండ్ సనున్.

టెలిగ్రాం "బాలకృష్ణ"



వజ్రముల వ్యాపారులు ఆభరణములను తయారు చేయువారు.



453 టంకసాలవీధి, పార్కుటవున్ పోస్టు, మదరాస్.

కోదండరాయలు

పత్రికలఁ జూచుభాగ్య మిటీవల లేకున్నను, మిత్రులవలనఁ గొంత విని విషాదము నందితిని.

ఐచ్ఛికభటుఁడు

నిరాధారులగు నాజనసహస్రముల నాదరింప దేశనాయకు లీ భిక్ష నుద్దేశించిరి.

కోదండరాయలు

ఆహా ! అమోఘోద్దేశము: అర్థజనసహస్రముల దుఃఖముల నివారించు నీ మహాపుణ్యకార్యము నా భిక్షయనుట ! భిక్ష—మనోవైక్లబ్యము! అధర్మసంపాదన మార్జనమా?—హుః—భిక్ష-కాల వైపరీత్యమా ? లేక, మన నామకరణపాండిత్యమా ?—ఒక్కక్షణము—ఉమా, (అని లోనికిఁ బోవును.)

ఉమాంబ

ఇదిగో, వచ్చుచున్నాను. [వచ్చును.]

ఐచ్ఛికభటుఁడు

ఆహా! మహాధనికుల గృహద్వారములఁ గలిగిన నిరుత్సాహమునెల్ల యీతని వాక్కులు నిర్మూలము చేయుచున్నవి. ఆహా ! ఏమి సానుభూతి! [చేతిడబ్బా నెత్తుచు] ఈతని వచనంబుల ప్రోత్సాహంబున నిది స్వర్ణభరిత మైనట్టుల నెంతబరువుగఁ దోఁచు చున్నది ! ఆహా !—

ఉమాంబ

అయ్యో ! ఎంత మహాపాపాత్మురాలను. ఇప్పుడే రెండణాల నిచ్చి యంగడి కంపితిని; నాకడ నీ రెండుకానులుమాత్రము—చినిఁగిన చెఱఁగునుండి విప్పి యిచ్చుచు, కలవు-మన నగలు కొదవయుంచినవారును గ్రామాంతరమున కేగిరి. ఏమిసేయుదుము !—రెండు కానులే యిచ్చిన నవమానకరంబుగ నుండుననియా యోచించుచున్నారు ?

కోదండరాయలు

అవమానంబున కేమియున్నది? ఉమా, నిజముగ నిప్పుడు గదా లేమికయి చింతిల్లవలయును. ఆ నిర్భాగ్యులకన్న నిప్పుడు గదా మన మభాగ్యుల మైతిమి ! ... సరియే, ఈ రెండుకానులే యిచ్చెదము.

ఉమాంబ

లోకుల కిది స్వల్పముగఁ గానవచ్చినను,భగవంతుఁ డెఱుఁగఁడా మన కిప్పుడున్న సర్వస్వము నిదియే యని!—ఆహా! సర్వస్వము (కన్నులఁ దుడిచికొనును)

కోదండరాయలు

ఇచ్చెదను—లేమి కిదియే మహదైశ్వర్యము.

(తిరిగివచ్చి)

అయ్యా, చంద్రున కొక నూలుపోఁ గనునట్లు దీనిని బరిగ్రహింపుఁడు. (ఆ రెండుకానులను వేయును. డబ్బా మీఁద కన్నీటి చుక్క పడును.)

ఐచ్ఛికభటుఁడు

అదియే పదివేలు. క్షమింపుఁడు. (వంగి నమస్కారముచేసి) అయ్యా సెలవిండు.

కోదండరాయలు

చింతానిమగ్నుఁడై ఊరకుండును.

ఐచ్ఛికభటుఁడు

అమృత వచనోత్సాహంబునఁ బూర్తిగనిండి పోయినట్లు తోఁచిన యీపేటిక నింకను రెండుకాసులకు సందున్నదా? ఆహా! ధనాశ యిట్టిదే కదా!...ఓహో! ఆపానమానురాగపూరితచేతస్కుని కన్నీటిచుక్క యిక్కడ పడెను. కన్నీరా? కలుషనివారకంబగు గంగాప్రవాహధారయా? అహో! యీ యశ్రు నెంతపావనము! ఈ తప్తాశ్రుసేచనంబున నీ పేటికపూతమైనది. నేను పవిత్రుండనయితిని. ఇఁక నా నిర్భాగ్యజనసహస్రమో! ఈ తప్తాశ్రుకణప్రభావంబునఁ దమయార్తిని ద్రోఁచి సుఖింపకుందురా? ఎట్టి కనకాభిషేకమయిన నీ బాష్పంబునకుఁ దులయగునా?......అదేమి! ఆ వర్షార్తు లెల్లరును నా కంటికిఁ గానవచ్చుచున్నారు. ఏమది? పుష్పవర్షమా – పొందళుకుల వానయా? కాదు కాదు– బహుసహస్రగుణీకృత 'మగునీమహాత్ముని యశ్రుకణము. పావనాతిపావనము. నిష్కల్మషోదారసానుభూతిపూతము. ఆహా—చిత్రము. అచినుకులఁ దడిసి యీ నిర్భాగ్యులెట్లు సుఖించు చున్నారు! గభీరకూపంబులనుండి వారలకన్నులు సమతలంబులకు లేచు చున్నవి. అల్లదే పంజరాకారవ్యక్తంబు లగువారల శల్యంబులు మాంసవడు చున్నవి. ఆసన్నమృత్యులక్షణంబులు ముఖంబులనుండి యదృశ్యము లగుచున్నవి. సంతోషకళలు నిటలంబులఁ దాండవించు చున్నవి. ఆహా! ధన్యులు, ధన్యులు.

"సంతి సంతః కియంతః"

లేకున్న నీజనంబులును, జగంబులును, మహాకంపంబుల నంతరింపవా? అగ్నిపర్వతజ్వాలల కాహుతి కాకుండునా?

తంతివచ్చు సేవకుఁడు

[ప్రవేశించుచు]

అయ్యా, తమ కీ తంతివార్తవచ్చినది, వెదకికొనుచు నిటకు వచ్చితిని.

ఐచ్ఛికభటుఁడు

ఏమిది? [విప్పిచూచి] "సంతోషము. ఆర్తజనరక్షణమునకొక్క ధనాధికుఁడు పూనుకొనెను. భిక్షు మానునది" ఆహా! మేనేల గరిపొడుచుచున్నది! సర్వోత్కృష్టమగు నిట్టి సానుభూతికి సద్యఃఫలమును గూర్పకున్న, నాసర్వేశ్వరుఁడు సత్యేశ్వరుఁడు కాఁజాలునా? ఏమి యీమహానుభావుని చరితము!

ఓ మహాత్మా, నమస్కారసహస్రంబులనందుఁడు. [సాఁగిలఁబడి మ్రొక్కును.

కోదండరాయలు

[నివ్వెఅపాటున నాతని నెత్తుచు తంతినిచూచి]

ధన్యోస్మి

ఆమా, మన రెండుకాసులతోడనే భిక్షు సమాప్తినందినది. అన్నిస్తినంతులమే.

ఐచ్ఛికభటుఁడు

కానులు కాదు: కనకము కాదు:

అతప్తాశ్రుకణము

అవును

మహాపవిత్రము.

Where to Insure for 100% Value?

Our very first valuation Discloses a Surplus: Policies Indisputable? Non-Forfeitable and World-Wide: Claims Entertained in cases of Suicide: Female Lives Insured: Profits Guaranteed under Triple Benefit Scheme: Perfect Protection at a Notably Low Cost.

Insure With

THE ASIATIC GOVERNMENT SECURITY LIFE ASSURANCE CO, LTD.,

Messrs. P. K. RAU & Sons,
33, Mukernallamuthu Street,
Chief Agents, MADRAS.

V. RANGASWAMI Esq, B.A., B.L., F.C.I.,
General Secretary,
BANGALORE.

100% విలువకొరకు ఎక్కడ భీమా చేయఁదగును.

మొదటిసారి మా లెక్కల తణిఖీయందే చాల నిలవ తేలినది. పాలసీలు, నిర్వివాదములు, లోక విఖ్యాతములు, జప్తుచేయ వీలపడనివి. ఆత్మహత్యలయందుసైతము హక్కులు ఆదరింపబడును. స్త్రీలజీవితములు భీమాచేయబడును. త్రియతరియ పద్ధతి చొప్పున లాభముల కుత్తరవాదులము. గమనార్హమైన తక్కువ విలువలో సంపూర్ణ రక్షణ కలదు.

ఏషియాటిక్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కో, లిమిటెడ్,

వారివద్ద భీమా చేసికొనుఁడు.

పి. కే. రావు అండు సన్సు,
33, మూకర్ నల్లముత్తు వీధి,
చీఫ్ ఏజెంట్లు, మద్రాసు.

వి. రంగసామిగారు, బి.ఏ., బి.ఎల్., ఎస్.సి.ఐ.
జనరల్ సెక్రటరీ,
బెంగళూరు.

సావిత్రి

శ్రీయుత పి. వి. రాజమన్నారుగారు బి. ఏ., బి. ఎల్.

"అయితే ఎన్నిదినా లీదొంగచాటు?"

"అబ్బ! దొరికిన కొంతసేపు నీప్రశ్నలతోనే గడుపుతా మనుకున్నావా?"

"మీకేమిమరి. మగవారు, అంతగా బయలుపడినా, చాగంటివారి అబ్బాయి దుడుకువాడని కొందఱు, మతిలేనివాడని కొందఱు, ఏదో కొద్దిగా గొప్పగా విమర్శించి సర్దుకుంటారు. ఇక నా దౌర్భాగ్యపు జన్మకే మంటారు? 'విధవముండతిని కూర్చుండక దిక్కుమాలినపనులు చేయడానికి మొదలుపెట్టిందని దూషిస్తారు. అవమానిస్తారు. వెలివేస్తారు."

"ఈ సన్యాసా లివ్వడంకూడా నేర్చుకొన్నావే. కాని, నీమాటలు నేను పూర్తిగా వినుటలేదనుమా. ఈగుడ్డి ఆముదపు దీపెమ్మె వెలుతురు చీకట్లో సగము కోపముతో అదురుచున్న నీపెదవిని, ఒక్కసారు తళుక్కుమని మెరసి మరల అంధకారములో లీనమైపోవు నీచూపులను, చూచి ఆనందించుచున్నానే గాని,"

"మీకవిత్వంతోనే నాబుద్ధిన్నీ, హృదయాన్నీ అన్నిటినీ మీవశం చేసుకున్నారు. నా సర్వం మీకర్పించేసినానుకదా. ఇక నెందుకీ యర్ధరాత్రి సంకేతాలు. ఈ అభిసారికాజీవనము ఎన్నాళ్లు? ఈ మూలవాని కొంపలో చీమచిటుక్కుమనిన గుండెలు దడదడ కొట్టుకొనుచు గడుపు కొంతకాలములో నిజముగ ఎట్టి ఆనందం అనుభవిస్తున్నాము."

"సావిత్రీ! నేనువచ్చునప్పుడే అనుకున్నాను ఏదో యనర్ధం సంభవిస్తుందని, పురోహితుడికొడుకు చుట్టకాలుస్తూ ఎదురైనాడు. కాని, నీవు చనువుకున్నదానవు గదా. ఈ కుగ్రామములో పూర్వ సంప్రదాయములు, సంఘమును ఎట్లు పిశాచాలవలె చుట్టుకొని ఉన్నవో ఎఱుగుదువుగదా. ఎఱిగియు నీ విట్లు పిచ్చిదానివలె దొంగచాటు, అభిసారికత్వము అని దెప్పిపొడిచిన సబబుగా ఉన్నదా? రేపటి నుంచీ మీయింటికే వచ్చి పండుకో మన్నావా?"

"అఁ అఁ ఎంతమాటన్నారు. ఏమి! ఏమి! ఇంతమోసముకూడ ఉండునా, ఈ అభాగ్యపు పర్యవసానముకొఱకా నా సర్వస్వమును గోలుపోతిని. నామానము, నాదేహము, నా ఆత్మ, నాప్రేమ అంతయు మీకు ధారపోసితినే. నన్ను అర్ధాంగలక్ష్మిగ చేపట్టెదనని పలికినపలుకులన్నియు నాటకములోని నటుల వాక్యములవంటివే యయినవా."

"సావిత్రీ! ఏమి యీప్రవాహము, నే నేమోగాని, నీవుమాత్రము ఏసంజీవరావో, ఏ మైలవరం స్త్రీపాత్రధారుడులాగో ఏకగ్రీవంగా మాట్లాడుతున్నావు."

అని రామమోహనరావు మొగము చిట్లించుకొని జేబీనుండి సిగరెట్టుతీసి, ముట్టించెను. సావిత్రి విశాలనేత్రములు అశ్రుపూరితము లాయెను. పెదవులు అదరుచుండెను. వేళ్లచే చీరచెరగు కొసను మెలిపెట్టుచు తనప్రియునివంక చూచెను. ఆచూపులో నిందాక్షేపమున్నది, ధైర్యమున్నది. రామమోహనరావు ఒక్కసారు ఆచూపు గ్రహించినంతనే మనసు చలించెను. మరల నావంక చూడలేదు. సిగరెట్టు వడివడిగా కాల్చివేయుచుండెను. కర్తవ్యము నుగమ్యము గానప్పుడు అట్లొనర్చుట యతనికి వాడుక.

ఎప్పటికో యొకనాటికి ఈయనర్ధము వాటిల్లునని యత డెఱుగును. ఈ సమస్యను సాధింపవలసిన కాలము వచ్చునని తెలియును. కాని ఇంతత్వరగా వచ్చునని ఊహింపలేదు. కొంతలెక్క పొరపాటైపోయినది. ఎంత గడుసువారికైనను అనుమానించనప్పుడు కష్టస్థితి తటస్థమైన ఎదుర్కొని సాధించుట సులభము గాదు. అందున రామమోహను డంత గడుసువాడు గాడు.

రామమోహనరావు అన్నదేవరపేట కరణము చాగంటి రామకేశవయ్యగారి యేకపుత్రుడు. చాగంటివారికి కరణీకము భూములేగాక జిరాయితీభూములు సైతము ఆగ్రామములో ఉన్నవి. పలుకుబడి ఎక్కువగా గలవారు. రామమోహనుడు ఏకపుత్రు డగుటచే తలిదండ్రుల చనువునకు పాత్రుడైనను, చెడ్డవాడని పేరింకను బడయలేదు, బి. ఏ., జూనియరులో రాజమహేంద్రవరము కాలేజీలో చదువుకొనుచుండెను. సాటి స్ఫురద్రూపుడు. ప్రత్యేకముగ వర్ణించుటకు జాలకపోయినను, మొత్తముమీద సుందరుఁ డనియే చెప్పవచ్చును. సిగరెట్లు, కాఫీహోటల్సు మొదలైన నాగరికపు దురాచారములు రాజమహేంద్రవరములో అభ్యసించినాడుగాని ఇతరమార్గములలో నింకను ప్రవేశింపలేదు. తండ్రియనిన కొంత భయము. తల్లియనిన చనువుతోకూడిన యలక్ష్యభావము. నవీన యౌవనులవలె సంఘసంస్కారకౌతూహలప్రదర్శన కొంతగలదు. వీరేశలింగముగారి గ్రంథములు చదివినట్లు నటించుటయు గలదు.

వేసవికాలపు సెలవుల కాసంవత్సరము తలిదండ్రులపోరుపడలేక గ్రామవాసమున కంగీకరించెను. మొదటి నాలుగైదుదినాలు కాలము గడుపుటయే దుస్సాధ్యముగ నుండెను. కాని అయిదవనాటినుండియు కొత్తయాసక్తి జనించుటకు కారణముగలిగెను. ఆనాడు సావిత్రిని గాంచెను.

సావిత్రి కీర్తిశేషులైన రంగాచార్యులవారి పుత్రిక, బాలవితంతువు. తల్లి అచ్చమ్మతో రామకేశవయ్యగారి గొడిదింట నివసించుచుండెను. వారికి కొంత భూస్థితిగలదు. అన్నవస్త్రములకు వారిద్దఱికి సరిపోవు నాదాయము. ఎంతకాలమైననేమి, సంపాద్యమిగులుటకు అవకాశము లేదు. వ్యయము హెచ్చుటకు వీలులేదు.

సావిత్రి చక్కదనమును వర్ణించుటకు మాకు పూర్వప్రబంధకవులకువలె నోపికలేదు. పొట్టిగనుండిన చూచి యానందించువారు కొంత పొడగరి యని చెప్పినను, స్థూలకాయప్రియులు 'కొంతపీల' యని పెదవి విరచినను, అందఱును చక్కనిదనియే అంగీకరించుచుండిరి. ఒక్కక్షణమైనను నిలకడలేని చూపులు ప్రసరించు కనుగవయు, నవ్వినపుడు వెన్నెల కాంతిని వెదజల్లుభావము స్ఫురింపజేయు పలువరసయు, నామె సౌందర్యసీమయని చెప్పవచ్చును.

సావిత్రిని రామమోహనుడు గాంచినపు డామెను పదునెనిమిదవ వత్సరము. నవయౌవన సామ్రాజ్యమునకు పట్టమహిషివలె నుండెను. ఆనాడు రామమోహనుడు ఏమియుతోచక సిగరెట్టువెంబడి సిగరెట్టు కాల్చి పారవేయుచుండగా చేతపుస్తకవలయము బుచ్చుకొని సావిత్రి అచ్చమ్మగారివద్దకు వచ్చెను. రామకేశవయ్యగారు ఆంధ్రప్రచారిణి, సరస్వతి, మొదలగు గ్రంథమాలలకు చందాదారుఁడు. గాన క్రొత్తక్రొత్త నవలలు చదువుట కవకాశముండెను. సావిత్రికి నవల లన్న నిష్టము. అప్పుడప్పుడువచ్చి యొందుమూడు గొనిపోయి చదివి మరల నొసగివేయుచుండెను. సావిత్రికి తండ్రిప్రోత్సాహమునను శిక్షచేతను అలవడిన ఆంధ్రభాషాజ్ఞానమును, గానసంపదయు ఆమె స్వయంకృషిచే వృద్ధిచేసుకొనెను. వైధవ్యము సంభవించినసంగతి తెల్పకయమున కామె యెఱుగదు, గ్రహించినవెనుక లోలోన దుఃఖించెను గాని, క్రమముగ నాదుఃఖము ప్రజ్వరిల్లుటకు నింధనములు లేమి ఉపశమించెను. అయినను నవలలందు ప్రేమస్వరూప వర్ణనలను చదివినప్పుడు చెప్పరానికోరిక వీరిక లెత్తుచుండెనుగాని ఆకోరికలు తీర్చుకొనుటకుగాని, తీక్ష్ణములగుటకుగాని పరిసర సందర్భవిశేషములు లేమి ఆకోరిక హృదయాంతరముననే సమసిపోవుచుండెను.

సావిత్రి ప్రవేశించినంతనే రామమోహనుడు నవనాగరక సాంప్రదాయమునునుసరించి చటుక్కునలేచి బల్లనానుకొని చూచుచుండెను. సావిత్రి క్రీగంటితో చూచియు చూడక లోపలికివెళ్లి అచ్చమ్మగారిని కలుసుకొనెను. కొంతసేపటికి మగలిపోవుచు, తలవనితలంపుగ, అనాలోచితముగ వెనుకదిరిగి, రామమోహనునివంక నొక్కచూపు—ఒక్కటేచూపు, హాసాత్సంభవము, చంచలము, ప్రసరించి వెళ్లిపోయెను. రామమోహనునకు చేతిసిగరెట్టుచే తొడ కాలువరకు జాగ్రత్ప్రపంచమున నుండినసంగతి విదితము కాలేదు.

సావిత్రీ రామమోహనుల ప్రణయాభివృద్ధి వృత్తాంతము సవిస్తరముగ వర్ణించుట ప్రస్తుతమున కనవసరము. చూపులనుండి మాటలకు దిగెను. మొట్టమొదట అచ్చమ్మ కొడుకును మందలింపవలెనని ప్రయత్నించెనుగాని 'ఇందు తప్పేమున్నది. పిల్లవాళ్లు మాట్లాడుకుంటారు' అను అభిప్రాయముతో మానుకొనెను. సావిత్రి రామకేశవయ్యగారు లేనప్పుడే వచ్చుచుండుటచే యతని కీవిషయము తెలియదు. అనతికాలమున శుక్లపక్షచంద్రుడు ప్రథమనుండి, దశమిదాటిని పౌర్ణిమకు దారి వెతకుచుండెను.

ఒకనాటిరాత్రి పదిఘంటలకు, (తండ్రిగారు ప్రక్కగ్రామమునకు కార్యావసరమున వెళ్లియుండెను.) ఉత్తరీయము పైచికొని షికారు వెళ్లివచ్చెదనని తల్లితో చెప్పి బయలుదేరెను. వీధిలో ప్రవేశించినంతనే అనతిదూరమున నున్న రంగాచార్యులవారి గృహము అతని సాక్షించెను. అందఱును (అనగా సావిత్రియని

వ్యాఖ్యానము) సుఖముగ నిద్రించుచుందురుకదా యని తలంచుచు ఇంటియరుగు ప్రక్క నేరను- గుండెకొట్టుకొనెను. వీధిపై భుగదిలో దీపపువెలుతురున సావిత్రి పొడగట్టెను. చెక్కిట చేయిచేర్చుకొని ఏదియో నవల చదువుచున్నట్లుండెను. మధ్యమధ్య నున్నునుని నిట్టూర్పు విడుచుచుండెను. రామమోహనుడు మెల్లన గవాక్షమును సమీపించి సావిత్రీ! యని హీనస్వరమున పిలచెను. ఉలికిపడి లేచి సావిత్రి, మసిమసమున వచ్చినవాని నెవరో గ్రహించి 'కొద్దిగమ్మ యుపంకరగండి'. యనెను 'మీయమ్మ' యని రామమోహనుడు ప్రారంభించుచుండ సావిత్రి "మీయమ్మకు కొంతనల్లముందలవా" టని చెప్పి మా యనుగొన్యెను. ఆరాత్రి రామమోహనుడు పన్నెండుఘంటలకు వచ్చి పరుండునప్పటికి అచ్చమ్మగారు గురకలుపెట్టుచుండెను. కొంతకాలమునకు సావిత్రీ రామమోహనులసద్గోష్ఠ్యము హెచ్చెను. రామమోహనుడు పొలముకాపరి మాలడు పుల్లిగానితో వాని గుడిసె(ప్రియులుదానిని కుటీరమని ఉత్ప్రేక్షించుచుండిరి) ఏర్పాటుచేసెను. రామమోహనుని రాత్రి షికార్లు ప్రబలము కాజొచ్చెను.

సావిత్రి తెలివి మోహ ఝంఝామారుతమున ప్రప్రథమున కొట్టుకొని పోయినను, శీఘ్రమునకే చేరుకొనెను. ఈ ప్రారంభమునకు ముగింపు ఒక్కటినే ఆమె కోరుచుండెను. సంఘ నియమానుసారమైన వివాహము. ఈ యంశము రెండవ సమాగమమునసే రామమోహనునకు విదిత మొనర్చెను. అతడును తారల తోడుగ (చంద్రుడు లేడు) ఎన్నిటికిని ద్రోహ మొనర్పననెను. ఎవరును నిరోధించినను తప్పక వివాహమాడెదనని బాసలాడెను. ఇంకయు సంఘ దురాచారములను తెగ నరకి భారతమాతకు వన్నె దెచ్చుటకు కంకణము గట్టుకొన్నవాడనని వివిధవిషయములు సైతము ప్రసంగించెను. నిర్మల ప్రేమ వృక్షమునకు వివాహము ఫలమని కవిత్వము సైతము చెప్పెను. సావిత్రి కాపల్కులు తలచుకొనుచున్నప్పుడు మేను పులకరించుచుండెను.

అయినను, ప్రయత్నశూన్యముగ దినములు గడచుకొలది సావిత్రికి సందేహము లంకురింప జొచ్చెను. రామమోహనుడు ఈ ప్రస్తావన ప్రారంభించినంతనే ఏ ముద్దులతోనో కౌగిలింపులతోనో విషయము మార్చివేయుచుండెను. తుదకు అతనికి తలిదండ్రులు వివాహ సన్నాహము లొనర్చుచున్నట్లు చూచాయగా తల్లి చెప్పగా వినెను. హృదయాందోళనము ఎక్కుడయ్యెను. కట్టకడకు తన మానము, తన సౌందర్యము, తన సిగ్గు, తన మర్యాద, తన సర్వస్వము దోచుకొని ప్రియుడు అధోగతిపాలు చేసి బహిష్కారరూపమున బడవేసి పోవునేమో యనుభీతి పైకొనెను. అందుచేతనే కొన్నిదినములనుండియు సమాగమములు అంత సంతోషప్రదముగ లేకుండెను. గోరుచుట్టుపై రోకటిపోటుగ గ్రామవాసులు సైతము గుసగుస లాడుకొనుటకు ప్రారంభించిరి. సావిత్రికి ఏమియును దోచలేదు.

రామమోహనునకు ఈ మహాసమస్య మొట్టమొదట గోచరమే కాలేదు. కాంక్షితవస్తుపరిగ్రహణాభిలాష తదితర పరిస్థితులను మరుగుపాటు చేసెను. సూక్ష్మముగ గోచరించినంతనే కొంత జంకెను. కాని యాజంకు అతిత్వరితముగ అలక్ష్యభావమున మాయమయ్యెను. సావిత్రిని పరిణయమాడుట కలలోని వార్తయని నిశ్చయించుకొనెను. అట్టి విపరీతచర్యలు స్వతంత్రులైన యే కొందరితో గాని తలిదండ్రుల యాజ్ఞనుల్లంఘించి వర్తించు తనవంటి వానికి గాదని సిద్ధాంతమొనర్చెను. అట్టులైన సావిత్రితో సంబంధ మంతటితో విరమించుట ఒప్పుగదా యని చింతింపసాగెను కాని, తనకు దానే సమాధాన మొసగికొనెను. ఆ సంబంధమువలన సావిత్రికి ఆనందానుభవమే గదా. అది లేకున్న నామె జీవితము శుష్కమై, నిరర్థకమై, నిర్వికాస మైయుండును. కనుక వివాహాభిప్రాయము ఉన్నను, లేకున్నను సమాగమము సౌఖ్య ప్రదమగుటచే సమంజసము, అని రామమోహనుడు తర్కశాస్త్రమును ఉపయోగించెను.

సావిత్రి మనోవేదన నానాటికభివృద్ధి గాంచెను. ఇంట తల్లి సైతము కొంత సందేహించునట్లు తోచెను. కథాప్రారంభమునందలి సంభాషణ జరిగిన నాటి మధ్యాహ్నము ఆమె "ఒసే! సావిత్రీ, నిన్నరాత్రి మంచినీళ్లు తెమ్మని పిలిస్తే పలకనే లేదేమిటే? బద్ధకంచే లేవలేక అలాగే పండుకొన్నావు. నీకెప్పుడూ ఇంత మొద్దునిద్ర ఉండేదిగాదే" యని పల్కినప్పుడు సావిత్రి పెదవులు తెల్లబడెను. గుండెలు కొట్టుకొనెను. చిరుచెమ్మటలు పోసెను. మారు పల్కలేదు. నాటినుండి లేచిన అమ్మకు తెలిసెనేమో యనుభీతి ఉదయించెను. ఆ రాత్రి ప్రియునికడకు బోకూడ దనుకొనెను. కాని, ఆలోచించి కడసిమాట్లాడి ఈ యగచాట్లనుండి తొలగింప ప్రార్థించెదనని ధైర్యము చిక్కబట్టి తల్లి సుఖముతో కన్నుమూసినంతనే పరుగిడి వచ్చెను.

రామమోహనుని వైఖరి గాంచినంతనె సావిత్రికి నిరాశ జనించెను. అతండాడిన కపటనాటకము అసహ్యముగ ఘోరముగ కన్నులకు గన్పట్టెను. తన జీవితము ఈ యధఃపతనముతో బూర్తియగునని తోచెను. నేత్రములశ్రుపూరితములయ్యెను. గద్గదస్వరమున "అబ్బ! ఎంత మోసగించినారండి" యనిమాత్రము పలికి ఏడ్వ దొడంగెను. రామమోహనుడు అతిత్వరితముగ సిగరెట్టు కాల్చివేయుచుండెను. కనుబొమలు ముడివైచెను. రుతి మారుచున్నదని గ్రహించి తొందరపడెను. వాత్సల్యము అభినయించుచు, భుజముపై చేయివైచి "సావిత్రీ! పిచ్చిదానవు సుమా! నిన్ను జూచిన నాకు జాలివేయుచున్నది. ఈ గ్రామమున విధవా వివాహమా! ఆకాశము విరిగి పడదా? నా తల్లి దండ్రులు అనుమతిస్తారా? నీ తల్లి అంగీకరించునా? అన్నానే గాని నీకు మాత్రము అంత ధైర్య మెక్కడిది?......" అని చెప్పబోవుచుండ, సావిత్రి చటుక్కునలేచి, కండ్లనీళ్లు చీరకొంగుతో దుడుచుకొని, రోషపూరితమైన యొక్క చూపుతో రామమోహనుని సహనా వాత్సల్యమును భస్మముచేసి పండ్లు గరచుకొని "దొంగా" యను వాక్యము మోమున విసరి, వడివడిగ గుడిసెవీడి అడుగులు తడబడ వెడలిపోయెను. రామమోహనుడును ఇంకొక సిగరెట్టు ఇటునటు పచారుచేయుచు కాల్చి మెల్లగ నిలుసేరెను.

సావిత్రి తనకు తెలియకనే యిల్లుసేరెను. దొడ్డితలుపు తీసి తన గదికి వెళ్లుచుండగా ఎదుట మేల్కొని సంపూర్ణ జాగ్రదవస్థలో నిలుచుకొనియున్న తల్లిని గాంచెను. దడదడ మని కొట్టుకొనుచుండిన గుండె తటుక్కున నాగిపోయెను. "అమ్మా" యని వెర్రి కేకవేసెను. "దొంగముండ సరసుడి దగ్గరనుండి వస్తూవుంది గాబోలు. ఇంటి పేరు చెరపను పుట్టింది. పో. పోయి పండుకో. నీ మొఖము చూడడానికి అసహ్య మేస్తూవుంది" అను తల్లి మాటలు ములుకులవలె బాధపెట్టి తన దురవస్థను విశదపరచెను. తల్లి తిట్లు వినినతోడనే ఆశ్చర్యము! దైన్యమంతయు పటాపంచలైపోయి గుండె నిబ్బరమగ్గలైను. మారువల్కక తన గదిచేరి తలుపు మూసుకొని చాపవైచుకొని బోరగిల పరుండెను.

మరునాడు సావిత్రి కన్పడలేదు. తల్లి దగ్గఱనున్న బావులన్నియు శోధింపజేసెను. నిష్ఫలమయ్యెను. రామమోహనుడు ఇల్లువదలి మూడురోజులు వెలుపలికి రాకుండుటచే కొందఱు పలువిధముల మాట్లాడుకొన జొచ్చిరి గాని, కట్టకడకు తానే ఎచ్చటికో వెళ్లిపోయినదని తృప్తిపడిరి. రామమోహనునకు మాత్రము తన ద్రోహముచే మతిచెడి ఏ చోటికో వెళ్లి ప్రాణహత్య యొనర్చుకొనినట్లు తోచెను. కొన్ని దినములకు ఎవ్వరో బెజవాడ స్టేషనులో సావిత్రిని జూచినట్లు చెప్పుకొనిరి. మొదలు మొదలు రామమోహనుడు మిగుల దుఃఖించెను. గాని సెలవులు ముగిసినంతనే రాజమహేంద్రవరము వెళ్లి కాలేజీ హాస్టల్ జీవనమున అంతయు మరచిపోయెను.

నాల్గు సంవత్సరములు గడచినవి. రామమోహనుని జీవితమున అనేక మార్పులు సంభవించినవి. తండ్రి గతించెను. చరస్థిరాస్తుల కన్నిటికిని అధికారి యాయెను. తండ్రియున్న కొంతయైనను భయముండెను. అతడును లేని కారణమున రామమోహనుని స్వేచ్ఛావిహారము నిరాటంకమయ్యెను. బి. ఏ., పరీక్షయందు మూడు సంవత్సరములు విఫలుడయ్యెను. తుదకు ఎట్లో తనకును తెలియక కృతార్థుడయ్యెను. ఈ మూడు సంవత్సరములును రాజమహేంద్రవరమునందే గడపెను. తల్లి యుత్తరములు చదివి చింపివేయుచు వచ్చెను. సావిత్రి సైతము లేని యాగ్రామమునకు బోవుట పిచ్చితనమని యతని వివేకము బోధించు చుండెను. అందున, రాజమహేంద్రవర మంతటి రసికజన వైకుంఠమును వదలిపోవుటయా? రామమోహనునకు ఒక్కటొకటిగ దురభ్యాసము లలవడెను. అతడు మాత్రము 'ఆనందో బ్రహ్మ' యను సూక్తియే జీవితాధారమని సిద్ధాంత మొనర్చి తన చర్యలకు విపరీతవ్యాఖ్యానము లొనర్చుచుండెను.

రామమోహనునకు వివాహమైనది గాని ఆ విషయ మతడు మరచి పోయెను. పెండ్లియైనపుడు పిల్లకు ఎనిమిదేండ్లు. పత్నినామము సార్థక మొనర్పవయస్సు వచ్చినప్పటి మాట గదా యని ఉదాసీన భావముతో కొన్నినాళ్లు, ఆవెనుక నదియు మాసిపోయెను.

రామమోహనుడు రాజమహేంద్రవరము వదలి మదరాసు చేరినాడు. లా కాలేజీ ప్రవేశించినాడు. యూనివర్సిటీ విద్యార్థుల క్లబ్బులో బస. వారమునకు రెండు దినములు సినిమా. అప్పుడప్పుడు గానసభలు, టీపార్టీలు, మూర్ఖుడనై కాలమంతయు రాజమహేంద్రవరమున ఎందులకు వ్యర్థ మొనరించితినని యతడు దుఃఖించెను. అయినను ఆ పట్టణమందువలె ఇచ్చట స్త్రీ సహవాసము ఇంకను అబ్బలేదు. అబ్బుటకు మార్గదర్శకులైనవారిస్నేహము మాత్రము అలవడుచుండెను.

నాడు ఆదివారము; సాయంత్రము నాల్గు ఘంటలు. గదిలో కూర్చుండి రామమోహనుడు సిగరెట్టు కాల్చుచుండెను. సినిమాకు వెళ్లుటకు ఇంకను సమయము గానందున ఏమియు తోచకుండెను. అట్టితఱి తన సహపాఠకుడు రామసామయ్యంగారు వచ్చెను. "ఏమి, ఊరికే కూర్చున్నావు, రా పోదాం, ఎవరో క్రొత్త ఆంధ్ర భాగవతురాలట, సావిత్రీదేవి అట. సీతాకళ్యాణం కాలక్షేపం" అనెను. అకారణముగ రామమోహనుడు ఉలికిపడెను.

"ఎవరు?"

"ఎవరో, క్రొత్తపేరు. సావిత్రీదేవి. మీ ఆంధ్రురే"

"ఏవూరు?"

"సరే, బాగానే ఉన్నది. ఎంత వయస్సు అని అడుగుతావు గాబోలు?"

"అవును. అడుగవలెననుకొంటిని" అని పెదవి గరచికొనెను.

"అంతఆసక్తి ఉన్నవాడవు; రామరి, మైలాపూరునకు బస్సులో వెళ్లితే సరిపోతుంది."

రామమోహనుడు బయలుదేరినాడు. ఎందులకోగాని ఎప్పటి చురుకు అతని వర్తనమున గాన్పింపలేదు. పరధ్యానముగ నిటునటు చూచుచు బస్సుక్రింద పడబోయెను. మాటిమాటికి బొమలు ముడివేయుచుండెను. సావిత్రీదేవి ఎవరు? 'తన' సావిత్రియా, ఛీ, పిచ్చియూహ! ఇది నవలాప్రపంచము గాదే, యథార్థప్రపంచమే. అయినను శంకకు దారి, అర్థము ఉండునా.

రూపాయ టిక్కట్లు తీసుకొని ఇర్వురును సభాభవనము ప్రవేశించిరి. గద్దెయకు చేరువగనే కూర్చుండిరి. అప్పటి కింకయు గాయకురాలు రాలేదు. రామమోహనుడు ప్రక్కకూర్చుండినవారిని సావిత్రీదేవినిగురించి ప్రశ్నించెను గాని, "ఎవరో ఆంధ్రావాళ్లు" అను ఉత్తరముతప్ప వేరు బడయలేదు. ఇంతలో నామె, మార్దంగికుడు, ఫిడేలు, హార్మోనియం వాయించువారు వెంబడింప మంటపము ప్రవేశించెను. రామమోహనుడు ప్రసరించిన యొక్క చూపులో సర్వము గ్రహించెను. సావిత్రీదేవి తన పల్లెటూరి సావిత్రియే. కాని, ఎంతమార్పు!!

అప్పటికన్న కొంతబలసియుండెను. మోమున లేతదనమునకు మారుగ ఒకవిధమైన కొంటెతనముతోఁజేరిన మోటుతనము గన్పట్టెను. సహజరక్తాధరము తాంబూలరసముతో చిప్పిలుచుండెను. కండ్లకు కాటుక, పెద్దచాదుచుక్క, కనకాంబరములు దురిమిన కీల్జడ- జరీపువ్వులతో నిండిన పచ్చనిపట్టుచీర, గులాబీవర్ణపు రవిక, మెడనిండుగ రవలహారములు, చేతికి రకరకముల బంగరు గాజులు, అచ్చపుభోగముదానివలె నుండెను.

కాలక్షేపము ముగియువరకు రామమోహనుడు ప్రాణములు బిగబట్టుకొనెను. రెండుమూడు పర్యాయములు సావిత్రి తన్ను గాంచి ఆనవాలు బట్టినట్లుండెనుగాని, నిర్ధారణచేయుట కష్టము. సభనిలిపినంతనే మైలాపూరులో మావారియింటనే భుజించి పరుండెద నని అబద్ధముచెప్పి మిత్రుని సాగనంపి భవనము ద్వారముకడ వీధిలో నిలువబడియుండెను. సావిత్రి వెలుపలికివచ్చి తనకై సిద్ధముగనుండిన మోటారునెక్కి వెళ్లిపోయెను. సభ్యులందఱు నాపాటికే తమతమ గృహములకు జనిరి. ద్వారమువద్ద తములమునేయుచు మార్దంగికుడు నిలుచుండుట గాంచి, పైకొనివచ్చు జంకు నాపుకొని యతనిని సమీపించెను. పుణ్యవశమున తెలుగు తెలిసియుండుటచే సావిత్రినిగురించి కొన్నివిషయములు అడిగి గ్రహించెను. సావిత్రి ఆంధ్రబ్రాహ్మణ యువతియేగాని 'చెడిపోయినదట.' ఇప్పుడు సుబ్రహ్మణ్యం శెట్టిగారి సంరక్షణయం దున్నదట. ఉనికి పీటర్సురోడ్డులో 'లక్ష్మీభవనము.' సుప్రసిద్ధగాయకురాలు బెంగుళూరు త్రిపురసుందరి చేరదీసి గానవిద్య గరపి సాహాయ్యమొనర్చెనట. ఇంకను యేమేమియో చెప్పుటకు మొదలుపెట్టెను గాని రామమోహనుడు సెలవు పుచ్చుకొనెను.

సావిత్రిని చూచి తీరవలెను. ఇప్పుడే. ఎట్లు? ఈరీతి నే వెళ్లినలోనికి రానియ్యరేమో. మోటారులో వెళ్లిన లెస్సయని అద్దెమోటా రొకటి నెక్కి రాయపేట వెళ్లెను. లక్ష్మీభవనమువద్ద నాగెను. ప్రాయశః శెట్టిగారు ఇంటనుండిన ఎంతప్రమాదమగునో ఆలోచింపలేదు. తోటకాపరిని అమ్మగారు ఉన్నారా అని అడిగెను. "ఉన్నారయ్యా మీ పేరు" అని హెచ్చరించిన, వానికి వడివడిగ నొక కాగితముపై "కోరిక దయసేయవలెను, చూచిమాట్లాడుటకు. రామమోహనరావు" అని వ్రాసి యొసగెను. లోనికరిగి, రామమోహనునకు మూడు సంవత్సరములో, నిజముగ మూడునిముసములకాలములో తిరిగివచ్చి "రావచ్చును" అని చెప్పి దారి తీసెను. మేడగది మెట్లెక్కి ద్వారమువరకు వచ్చి సేవకుడు వెనుదిరిగెను. రామమోహనుడు ఆవేదనతో శిరమువలయములు చుట్టుచుండ తలుపుతీసి గదిలో ప్రవేశించెను.

సావిత్రి సోఫాపై కూర్చుండెను. బహుళదశమినాటి చంద్రునిధవళిమతో గలసిన యాకసపువన్నెల- లేత నీలివర్ణము -పట్టుచీర, సన్నటిది, కట్టుకొనియుండెను. సభయందు గన్పట్టిన మోటుతనము ఇప్పుడులేదు. కాని పల్లెటూరు అమాయకత్వముమాత్రము లేదు. సానపట్టినరత్నము. 'అనావిద్ధము' గాదు. రామమోహనుడు ప్రవేశించినంతనే లేచినిలువబడలేదు. కనుబొమలు మాత్రము ఎత్తిదించివైచెను. రామమోహనునకు విద్యుద్దీప కాంతిలో సావిత్రి అభినవమోహిని వలెనుండెను. పూర్వపు మోహము వెయ్యింతలుగ నతనితల ద్రిప్పివైచెను. వెకిలి చూపులతో నా సౌందర్యమును చూరగొను చుండెను.

"అయ్యా! మీ రెవరు? ఏమిపని" సావిత్రి వాక్యములు స్పష్టముగ, నిశితముగ వినబడెను.

"సావిత్రీ! ఏమిది! నీప్రియుడు, నీపాదములకడ తనహృదయమును సమర్పింప వచ్చియున్నాడు" అని రామమోహనుడు తీవ్రముగ బదులిడెను.

"ప్రియుడా! నా కెవ్వరును ప్రియులు లేరే, నాకు ప్రస్తుతము ఒకప్రభువుమాత్ర మున్నాడు. అతనిపేరు నీకుదెలిసియే యుండును. అతనిదానిని నేను. ఈ గృహము, ఈ వస్తువులు, ఈ నాకట్టుకొన్నచీర, ధరించిన హారములు, ఆభరణములు, ఈ భాగ్యమంతయు అతనిదే. అతని సేవకురాలను, అతని మనస్సునకు సంతోషము నొసగుటయే నాధర్మము."

"తెలిసినది. నీవతనికి నీదేహమును అమ్మికొన్నావు"

"ఏమి! సాహసము. అటులే అగుగాక. మీ ఆడపిల్లలందరినిమాత్రము మీరు అమ్మికొనుచుండుట లేదా! యావజ్జీవమును, ఇష్టముండినను, లేకున్నను, పోషించుటకు భర్త అంగీకరించుచున్నాడు. భార్య అమ్ముడు బోవుచున్నది. అంతేగదా. అదితప్పుగానప్పుడు ఇదిమాత్ర మెట్లుతప్పు? అతడు నన్ను పోషించుట కంగీకరించినాడు. అతనికి సౌఖ్యము సమకూర్చుట నావంతు."

"సావిత్రీ! వేశ్యావృత్తి తత్త్వమును నిరూపించుటకు కంకణము గట్టుకొన్నావా? ఇట్టి భయంకరమైన మార్పు నీ కెట్లు సంభవించినది?"

"అయ్యా! ఇప్పటి స్థితి నాకంత భయంకరముగ లేదు. నాలుగు వత్సరములకు మునుపటి స్థితియే తలచుకొనిన ఘోరముగ నున్నది. ఈ మార్పునకు కారణ మడుగుచున్నావా? అమాయకురాలను, నన్నడుగుట వ్యర్థము. సంఘయంత్రముచే ఆడింపబడు కీలుబొమ్మను నేను ఆ సంఘమునే అడుగుడు. సంఘ నాయకులనే ప్రశ్నింపుడు......"

"ఆగుము ఆగుము. నాతల బ్రద్దలై పోవుచున్నది. నీ హృదయము ఎంత కఠినమైపోయినది, నీ పలుకు లెంత కఠోరము లైపోయినవి. సావిత్రీ! అయిన నీకు ప్రేమ యనునది లేదా? ప్రియు డనువాడు లేడా?"

"అడిగితివి గాన చెప్పెదను" సావిత్రకంఠము కొంత శుద్ధమైనది. మరల సవరించుకొన్నది. "నాలుగేండ్లక్రిందట నా కొక ప్రియుడుండెను. అతనికి నాప్రేమ, నా హృదయము, నా దేహము, నా మానము, నా సౌందర్యము, నా అభిమానము, నా సిగ్గు, నా సర్వస్వమును అర్పించితిని.........కొన్నాళ్లకు, ఒక్కనాడు నా ప్రియుడు భస్మమై పోయినాడు. నా హృదయము కరిగి, శుద్ధ గట్టి పాషాణ మైపోయినది. నా యభిమానము ప్రజ్వరిల్లి నా సిగ్గును కాల్చివేసినది......ఇంక—ప్రేమనా?—ప్రేమయనునది కవిసమయము............"

"సావిత్రీ! నీవేనా యిట్లు మాట్లాడుచుండుట. అవును. నీవే. ఈ పాపియే ఆ భస్మమైపోయినవాడు. కాదు కాదు. ఆయధమాధముడు ఇప్పుడు లేడు, నీవు చెప్పినట్లు భస్మమైపోయినాడు. నీ యెదుట నిలుచున్నవాడు అంత దుర్మార్గుడు కాడు."

సావిత్రి నేత్రము లశ్రుపూరితము లయ్యెను. పైటకొంగుతో కండ్లు దుడుచుకొనెను. "అయ్యా! ఏమేమియో మాట్లాడుచున్నారు. నాకర్థము కాలేదు. మీరువచ్చిన పని ఏమి?" కొంతయాగి "ఓహో! మీరు అన్నదేవరపేట కరణంగారి కుమార్లుగదా, మీ తల్లిని బాగుగానెఱుగుదును. బహుశః ఒక్క గ్రామములో ఉన్నవారు గనుక క్షేమము విచారించుటకు వచ్చితిరి కాబోలు......"

"సావిత్రీ! ఈ యెత్తిపొడుపుమాటలు నేను భరింపజాలను. వచ్చిన దారి వెళ్ళుమంటె వెళ్తాను."

"వృథాశ్రమ ఎందులకు! పాపము. వచ్చినందులకు నా కథ వింటూగా! ...వినండి. నాప్రియుడట్లు భస్మమై పోగానే, ఇల్లు చేరితిని. మాయమ్మ సర్వము గ్రహించి నోటికి వచ్చినట్లు తిట్టినది. తల్లియే నాపై సంతసోసినప్పుడు నాకింక కెవ్వరు లేరనుకొంటిని. నావాని మాటలు పడిభరింపజాల ననుకొంటిని

[illegible]

8

300

[illegible]

పుత్ర సంతాన సంజీవినూనె

[illegible]

మేహనివారణి అమృత సంజీవి నూనె

[illegible]

యస్. వి. గోపాల్ అండు కంపెనీ,
పోస్టుబాక్సు నెం. 58, మదరాసు.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

1

[illegible]

సీ. అలసాముగరిడీల-యందు నీదేహ పరిశ్రమమ్ముఁ గని హర్షించినాఁడ
ఖడ్గచాలనకళా-కౌశలమ్మును బరీక్షించి యెంతయును హర్షించినాఁడ
పంచగతుల వేగు-వాజిపై వాహ్యాళి, నేయు నిన్నుఁ గని హర్షించినాఁడ
కౌశలము నరిపూర్తిగ శరక్రగన, క్షితి మీఱు నిన్ను హర్షించినాఁడ

క్షత్రియాంగనా! నీ శౌర్య-సాహసములు
చిన్నతనమునుండి కని హర్షించినాఁడ
గాని నేఁటి యీ సిస్థితి-కలను జేయ
వలను గాదు గర్వమును గా-పాడుకొమ్ము.

పూర్ణిమ.

వదినెగారు వీరమాత లయ్యెదరు.

[సరోజిని తల వంచికొని నవ్వుకొనును]

గౌతముఁడు. [దృష్టి సారించి]

ఎవఁడురా; అక్కడ?

సేవకుఁడు (ప్రవేశించి) జయము జయము, మహారాజా! ఏమి యాజ్ఞ?

గౌతముఁడు.

మా ప్రియజనము గంగాస్నానమున కేగును. ఉచితపరివారము వీరివెంటఁ బోవుటకు నేర్పరించి శత్రువుల జయించి వచ్చుచున్న సైన్యము గూడ వీరికి రక్షగా గంగానదియొద్ద కేగునట్లు సేనానికి వార్తఁ బంపు మని యమాత్యునితోఁ జెప్పి రమ్ము.

సేవకుఁడు చిత్త మని నిష్క్రమించును.

గౌతముఁడు.

దేవి! ప్రసన్నురాలవగుము. నేఁ డేలనో నాహృదయము చెయిపెట్టి కలఁచిన ట్లున్నది.

సరోజిని [తనలో]

ఆయుష్మంతుఁడు నాక్షణకాలవియోగమును సయితము సహింపలేఁడు (ప్రకాశముగ) సాయంకాలమునకే తనపాదసన్నిధి సేవ సలుప రాఁగలను. నాకోర్కె నెఱవేర్చినందులకై యాయుష్మంతునికి—

గౌతముఁడు (అర్ధోక్తిలో)

నామనోభీష్టము వినుము.

పూర్ణిమ.

అన్నయ్యా! తగుప్రయత్నముఁ జేసెదను. త్వరగాఁ బంపుము. (నిష్క్రమించును).

సరోజిని.

మీచెల్లెలు సమయజ్ఞురాలు.

గౌతముఁడు. (గడ్డము పట్టుకొని)

సీ॥ కమవేగమున నీవు-నమపస సుశ్రోణి! నిట్టూర్పు గాడ్పులు-నిగుడఁగలవు
లోఁతునీటుల లోన-నీఁత నేయఁగ వీఁకఁ, కాల మాయాసంబు-గ్రుక్కఁగలదు
సుడిగుండములఁ గంటఁ-జూడ నైనను జూడ,కుము భయోద్రేక మెఱుంగుఁ గనుక
వడినడిఁ బోవు ప్రవాహంబునకు నెదురై పోకు నీయూపి-రాడలేక [గలుగు

క్రౌంచమిథునాల లేపంగఁ గడగఁబోకు
మెవ వెలుంగనిబాసలో నీదఁగలవు
పరిజనుల నిముసం బైనఁ బాయఁబోకు
మేనిమున మెట్టిదో యెవ్వ రెఱుఁగఁ గలరు?

ప్రేయసీ! ఇవియే నాకోర్కెలు. వీనిని నెఱవేర్పుము.

సరోజిని

తమకు నాయందుఁ గల ప్రేమము నన్ను లజ్జావతిని జేసినది. తమ యనుశాసనమును మల్లెపూలదండవలె సౌదల నలంకరించుకొంటిని.

తెరలో

అమ్మా! పూలు, గందాలు, పండ్లు, చేటలు, పసుపులు, గుంకాలు మొదలైన వన్నియు తయారుగా వున్నై. పూలతెప్పలుగూడ కట్టాము. మా ఆలస్యము లేదమ్మా. పురోహితులు గూడ వచ్చారు.

సరోజిని.

నాథా! సర్వము సిద్ధమైనదట. ఉషఃకాలము సాసన్నమైనది. సెలవొసంగుఁడు.

గౌతముఁడు.

(కరస్పర్శ సుఖము ననుభవించి)

భద్రముగాఁ బోయి రమ్ము. ప్రొద్దుండఁగనే యంతిపురముఁ జేరవలయును సుమా.

సరోజిని.

(భర్తపాదములఁ గంట నద్దికొని)

కం॥ తొలిమిసుసల తొయ్యలి యో! దలఁగులికెడి వెన్నునదుగుఁ దమ్ములవలె ని!
చ్చలు నారయెదండపీటం। జెలఁగుట కీ యడుగు దోయి-సేవ లొనర్తున్॥

అని పూలతోఁ బూజించి యాపూలఁ గంట నద్దికొని యశ్రుపూర్ణలోచనయై తిరిగి చూచుచు నిష్క్రమించును.

గౌతముఁడు.

(లేచి నడచుచు)

ప్రియురాలు బయలుదేఱియే యుండును.

తే॥ గీ॥ భక్తిమై గంగఁ బూజింపవలయు నచట
భక్తిమై నన్నుఁ బూజింపవలయు నిచట
రెంట నట్టింత లూఁగెడి హృదయడోల
నెట్లు భరియించెనో కదా? యింతసేపు.

ఈ ప్రణయ ప్రవాహము విప్రలంభసేతువువలన నుద్రిక్తమై దుర్భర మగుచున్నది.

తే॥ గీ॥ మాయురే! ప్రేమమునఁ గల తీయఁదనము
పాలలో లేదు మీఁగడపరక లేదు
తేనెలో లేదు శర్కరలోన లేదు
అమృతమునఁగూడ లేదు లే దంతకంటె.

ఆహా! ప్రియురాండ్ర చేష్టితములు ప్రవిమల ప్రణయమధుర వేష్టితములు.

చ॥ తనపతి యానతిం బడసి తాలిమిఁ బూని వనంబులం గనుం
గొనఁ జనుజానకింబలె; ని గూఢతర ప్రియతావిశేషముల్
వనుపడఁ గన్నుఁగోవల జలం బురలం గొనగోట మీటుకొం
చును జనెడి న్ననుం దిరిగి చూచుచుఁ దొట్రుపడం బదంబులున్.

(తెరలో గంట మ్రోఁగును.) (పరికించి.)

ఆహా! ఉషఃకాల మైనది. కాల్యముల నిర్వర్తించుకొనియెదంగాక.

(నిష్క్రమించును).

2

దృశ్యము - గంగానది

(తెరలో)

పాట.

భావాలవీథిలో పరుగెత్తుతుంటావు। జీవాలకోవలో చిందు లేస్తుంటావు
మావాలె యీ భూమి నీది కాదా? లేక—। మాకు మీకూ భేదముండేదా?
చేతలే ఆనంద మూరించురా. నీ, గీతలేమో దాన్ని పూరించురా
మాతెర్వు నీతె ర్వొకటి గాదా। లేక—మాకు మీకూ భేద ముండేదా?
ఉన్నట్టె ఉంటావువిన్నట్టె వింటావు— కన్నట్టె కని రూపు కల్పించు తుంటావు
వన్నెచిన్నెలతోడ వాదాడుతుంటావు - మన్నించు యీసృష్టి నీది కాదా?
లేక- మాకు మీకూ భేద మున్నాదా.
కిన్నెరస్వనముతో కేల్గల్పుతుంటావు-చిన్నాకుపై రూపు చిత్రించు తుంటావు
చిత్రంబులోగూడ జీవాన్ని పోస్తావు - జీవంలో ఆనంద మొలికించుతుంటావు
ఆనందమున మన స్సానుకుం దంటావు-మనసు నిలిచిన మోక్షముఁ జేతిదంటావు.
మాకు మీకూ భేద మున్నాదా? దేవ! మాకు మీకూ భేదమున్నాదా.

(అని పాడుచు. సరోజిని, పూర్ణిమ, మురళి యనుచెలికత్తె ప్రవేశింతురు.)

సరోజిని.

పూర్ణిమా! ఆహా! ఏమి యీ ప్రకృతి రంగము. ఎంత చూచినను దనివి దీరుట లేదు.

పూర్ణిమ.

అవును. వదినెగారు! మనకుఁ బ్రొద్దెక్కుచున్నదియుఁ గన్పించుట లేదు. (పరికించి) (చేతులు జోడించి) అమ్మా! గంగమ్మతల్లీ!

కం॥ గంగా! గంగా! యని నీ న్నుం గొండాడిన జనంబు, నూటొకుడ ను
న్నం గూడ దుష్కులుపరా। శిం గెడపి వికుంఠమునకుఁ జేర్తువంట గదా.

సరోజిని (కనులు మూసికొని చేతులు జోడించి)

పరమ పావనీ! భాగీరథీ! దుర్మార్గులగు సగరతనయుల నఱువదివేల మందిని సముద్ధరించిన నీ కరుణావిశేషమును బొగడ నెంతదానను. నీ వలననే కదా! వసువులు కృతార్థులైరి. నీ వలననే కదా? భగీరథుఁడు ప్రసిద్ధిఁ బొందె. నీ వలననే కదా? సమస్తభూతములు సజీవము లగుట. తల్లీ! విష్ణుపాదోద్భవీ! నీ నిలు వెల్ల జీవనమయము, నీ యునికి యెల్ల గంభీరము. నీ కృత్యము లెల్లఁ బవిత్రములు.

దండకము॥ సకలభువనసృష్టిహేతూజ్జ్వల ద్విష్ణువిష్ణ్వాంఘ్రిపద్మంబునం దేనెచందంబునం బుట్టువుం బొంది, పశ్యల్లలాటోగ్ర జూటాటవీవాటిలో నాటకం బాడి, యస్త్రీంద్ర నక్షత్రశృంగాగ్రముం దంప్రుల న్నిల్పి, స్వర్గాది లోకత్రయంబుం బవిత్రంబు గావించి చిత్రంబులై స్తోత్రపాత్రంబులై మీఱు చారిత్రముల్ పూని దీపించు తల్లీ! శ్రితాలిం గటాక్షించు నో కల్పవల్లీ! భవానీ! నమ స్తే నమ స్తే పున స్తే నమః.

మురళి:—అమ్మా! చూడు వెండిమొలత్రాడువలె వుంది గంగమ్మపాయ. పరికించి ఓహో! మనపూలదెప్ప నీళ్లమీఁద హంసివలె కులుకుచు నెంత యొయ్యారముగా పోవుచున్నది!

పూర్ణిమ. (సరోజినిదిక్కు చూచి)

మీ భక్తిపరవశతకు సంతసమున నవ్వుచున్నదో యన్న ట్లున్న యీనురుగుల మురువును బరికింపుము.

మురళి:—తనగతి నిరోధ మొనర్చినదయలను జెంపలు వాయించుమోఁతలు వినండి. అమ్మగారు పాడేటప్పటి మద్దెలమోఁతవలె వుంది.

(సరోజిని కన్నులు తెఱచును.)

తెరలో

పాట

శివునితలపై రెక్కి చిందూలు దొక్కేటి చిన్నదానా! నీకు చే మొక్కుతు
బవుదయా వుంచాలె బంగారుతల్లి! నీ పాదాలు సేవింతుము,

జోహ్నాయ్ జోహ్నాయ్

తల్లులు పిల్లలు చల్లంగ వుండాలె కల్ల కపటము లేనితల్లీ!
మల్లివొచ్చే యేల మల్లెపూదండలు వొల్లోను యేతు నోతల్లీ!

జోహ్నాయ్ జోహ్నాయ్

నీలోన పుట్టాము నీలోన పెరిగాము నీలోనికే వచ్చినాము
యేలోపముల్ లేక యీబీదవాళ్లను యేలవే గంగమ్మతల్లీ!

జోహ్నాయ్ జోహ్నాయ్

సరోజిని:—ఓహో! పడవవాండ్రు పాడుచున్నారు. అమ్మా! నిన్ను పొగడనివారు వారుఁ దడవనివారు లేరుగదా.

పూర్ణిమ:—అమ్మా! మాభూతధాత్రి సస్యసస్యాఢ్యయై రత్నగర్భ యైనది నీమూలముననే కదా?

(ఆశ్చర్యముతో వేఱొకవైపు చూచి)

మురళి:—అబ్బా! ఈయేఁ డీతిరునాళ్ల కెంతజనము వొచ్చారు. ఇసుక వేస్తే రాలడం లేదు. ఎక్కడ చూచినా భజనలే. ఎక్కడ చూచినా స్నానాలె. ఎక్కడ చూచినా మంత్రాలె. ఎక్కడ చూచినా పూలతెప్పలే. గంగమ్మతల్లి వొంటినిండ పూలుపెట్టుకుంది. జనాన్ని చూచినకొద్దీ ఆమెకు వుల్లాసం గాఁబోలును అక్కడికక్కడికి వులుకుతున్నది.

అవిగో పూలతెప్పలు చూచితివా?

పూర్ణిమ:—

సీ. ఉరణించు తరఁగల యుయ్యేలలకు నల్ల,నడయాడుచున్న వయ్యెడలఁ గొన్ని
తెలినీటిపుల్గుల యలివుపెన్బజ్జగిం, తల నూఁగులాడుచు న్న వటఁ గొన్ని
ఎదనెదఁ బఱతెంచు బుడిబుడిపరకల, నాఁగుచు మన్న వం దందుఁ గొన్ని
నడిపాయఁ గదలేని సుడిగుండములవడిఁ, జొచ్చుచు నున్న వచ్చోటఁ గొన్నిఁ
దరులు వట్టినఁ గొన్ని కొంద ఱదె చూడు। నెట్టుచున్నారు కేకిసల్ గొట్టుకొనుచు
వెండితెరలోనిరతజాల వింధువోలె। నుండెఁ దెప్పలు కన్నుల పండువుగను.

సరోజిని:—మీ తీర్థాంతప్రదేశమును జూడలేదు.

తే॥గీ॥ ఏడుగుఱ్ఱాలతేరుపై నెక్కి యినుఁడు। తఱుముకొని వచ్చుచున్నాఁడు

తమము నెల్ల

గంగలోఁ బ్రతిబింబించెఁ గనుము క్రోధ। దుర్నిరీక్ష్యాక్షిలోహిత ద్యుతి

చయంబు।

పూర్ణిమ:—చూడు మల్లదె దూరముగా నున్న తామరతోఁటను. కాలాతిపాతభీతిచే మనము త్వరగా స్నానము చేయునప్పుడు గమనింపలేదు.

సరోజిని:—

భర్త్రాజ్ఞోల్లంఘనభీతిచేత ననుము.

పూర్ణిమ:—నిశీథినీప్రోషితపతిక కాఁబోలు నీపద్మిని. ఇంతవఱకు భర్తృవియోగమున మోము వాల్చి యలంకారశూన్య యై యుండినది.

సరోజిని:—నా కొకటి తోఁచుచున్నది.

ఆ॥ పాటిగానివారి పాటి యగుటకంటె। నిరులఁ బాసి యునికి కరము మేలు
కుముదవిభవసదృశ మమరునం చనిసుమీ। తమ్మి-రేయి సొగసుదనముఁ బాయు.

కవయిత్రివి గదా! నీ వె ట్లయిన నుత్ప్రేక్షింతువు.

మురళి:—మనవేణువలె వుంది. తామరపూలు గోయుచున్నది. తుమ్మెదలు చుట్టుకొన్నవి. గాబరాపడుచున్నది.

సరోజిని:—సఖీ! మురళీ! ఇంక నాపూలఁ గోయవల దని చెప్పవే! వాని స్వేచ్ఛ నేల భంగము సేయవలయు?

(నడచుచు నాశ్చర్యముతో)

మురళి:—ఇంతప్రొద్దెక్కినను జన మింకను వచ్చుచున్నది. అమ్మగారు! చూడండి, ఆ పడవలలోనుండి ఎందఱు దిగుచున్నారో!

(నిపుణముగాఁ బరికించి)

సరోజిని:—ఆ దిగుచున్నవై ఖరిం జూడ స్త్రీవేషములలో నున్న పురుషులని నా కూహ వొడముచున్న దేమి?

(పరికించి)

పూర్ణిమ:—నడకలలోను జూపులలోను జేష్టలలోనుగూడ పుంస్త్వమే ద్యోతన మగుచున్నది సుమా.

అఁగి

మురళి:—అమ్మా! పురుషులు కాకపోతే స్త్రీలంతపొడుగుగా నుంటారండీ!

పూర్ణిమ:—భుజములు నున్నతములుగా నున్నవి. నిలుచున్నవైఖరియు ననుమానాస్పదముగా నున్నది.

సరోజిని:—ఏలొకో నాహృదయము నిముసములో మార్పు నొందినది. (వడఁకుచు) నాకుడికన్ను, పిదప నెడమకన్ను గూడ నదరిన దేమి?

మురళి:—అమ్మగారూ! ఇంక మనము డేరాల్లోకి పోదాము. సంతర్పణాలు పట్నానికి వెళ్లినతర్వాత చేయవచ్చును. డేరా లెత్తించుదాము. అదుగో మనవాండ్లందఱు గట్టెక్కారు.

పూర్ణిమ:—అన్నగారియాజ్ఞ ననుసరించి మనయమాత్యునికిఁ జేరలేదా యేమి? రక్షకసైన్యము రాదయ్యెను. ఈ ప్రాంతమున మ్లేచ్ఛులు చెదరిపోయి రనియు వింటిమి.

భయముతో

మురళి:—అమ్మగారూ! తమవొఱలో ఖడ్గ ముందిగదా?

సరోజిని:—భయము వలదు. పూర్ణిమా! పరభయమువలన స్త్రీలు పురుషవేషములు ధరింపవలయుఁ గాని, పురుషులు స్త్రీవేషము లేల ధరింపవలయునో?

పూర్ణిమ:—ప్రబలకారణము లుండకపోవు.

మురళి:—కారణా లేముంటవి? ఆఁడవాండ్లచేతిలో వోడిపోతే నామోషీ లేసందుటను?

పూర్ణిమ:—ఇ దేదియో మాయగా నున్నది. శత్రువులమాయచేష్టలు కాకపో వని తోఁచుచున్నవి.

సరోజిని:—కానిమ్ము, పూర్ణిమా ఖడ్గకౌశలము మఱొకసారి దర్శించెదరు.

పూర్ణిమ:—దానికేమి! కాని, సైన్య మేల రాదయ్యెను? మనకు జయమబ్బిన దని వచ్చి చెప్పిన యుద్ధభటుఁడు మనవాఁడు కాఁడా? యేమి? నాకు సందియ మగుచున్నది. ఏదో వ్యతిక్రమము జరిగినది. గూఢముగా నెవరినేనిఁ బంపి పడవ దిగినవా రెవరో నిజ మెఱుఁగవలయును.

మురళి:—అమ్మగారూ! మిమ్ము శిబిరముల కంపి నేనె యేగి నిజ మారసి వస్తాను. త్రోవ యిటు. పదండి.

సరోజిని:—సరియే. శిబిరములఁ జేరుదము. వస్త్రాంచలముల బిగించి సిద్ధముగా నుండుఁడు. మురళీ! సహజభీరుత్వమును వదలుము.

(నిష్క్రమింతురు.)

3

గంగాతీరము

సైనికవేషమున అభయచంద్రుని ప్రవేశము.

అయోధ్యలో మొన్న జరిగిన శస్త్రవిద్యాప్రదర్శనశాలలో నావిద్యానైపుణ్యముం దిలకించి నవాబుగారు మిక్కిలి గౌరవించి కొంతసైన్యమున కధిపతిం జేసి మిక్కిలిమైత్రిం గనఁబఱిచిరి. వల దన్నను విడువరైరి. ఇట్టిపదవి నా కిచ్చుటచే రాజపుత్రులంగూడ మన్నించుచున్నాఁ డనుకీర్తి తనకు వచ్చు ననికాఁబోలు. ఐనచో సర్వసేనాధ్యక్షపదము నేల నా కీయరాదు? దాని నొకమ్లేచ్ఛున కంటఁగట్టి రాజపుత్రసైన్యమునకు మాత్రము నన్నధినాథుం జేసె.

ఢిల్లీశ్వరుఁ డగు నాసరుద్దీన్ భయమువల్లఁగాని లేకున్న నిత డు హైందవుల నిద్రపోనీయనట్లు తోఁచుచున్నది. దానికిఁ దోడు సర్వసేనాధ్యక్షుఁడు హాస్సేన్ అనుమాయోపాయధురంధరుఁడుఁగూడ దొరకినాఁడు.

అర్గళ మనుసీచిన్నస్వతంత్రరాజ్య మొకటి మిణుకుమిణుకు మనుచు వెలుఁగుచుండ, దీని నార్పవలయు నని యీఁబదినెలలనుండి విశ్వప్రయత్నములు చేయుచున్నాఁడు. నిష్ఫలారంభుఁడై చివరకు "అభయచందూ! అర్గళమును జయించి వచ్చో నిన్నే దానికిం బ్రభునిఁ జేసెద నని నవాబుగారు నన్నుఁ బురికొల్పి యెట్టకేల కంపిరి." [ఆలోచించి] "ఇదియేకదా నాతొలుతటియుద్ధము. కానిమ్ము. చూచెద."

దూరముగా హాస్సేన్ ప్రవేశించును.

ఇప్పట్కీ హల్లాకటాచ్ఛం మాకీ వుంది తలుస్తాఁ. యేగుక్కీతీసి షరీకి కోట దాటించింది మాస్వభావం. (గుండె కొట్టుకొనుచు) అచ్ఛా. అచ్ఛా. హాస్సేన్ వోడిపోయిందివాలెనాసేనాకీకుండా బెద్బికలాలె పారిపొమ్మని హుకుం జారీచేసాను. మాకీ పొయ్యా మని విష్వాసం రాజాకీ వుంది. మాయవేసాలతో మళ్లీ వచ్చింది తెల్దూ అయన్కి. వజీర్సాహేబ్ మాత్రం కన్ను గల్గిమమ్మా తర్మినపాజాకి హుకుం పంపాడు రాణీకి కాస్తాగా గంగవొడ్డున వుండమని. ఐతే యేం ఫాయిదా? అజాబు తెచ్చేవాణ్ణి హంకూ ఇచ్చినఫకీర్ మగ్గయా చేసి మాఫ్ చేసాడు రూపుఁగూడా మాగ్పదకుండా. కన్కనే అపాజావేరేదారిన కోటకి వెళ్లింది. ఈలోగా మాకీపని ముంచేసోకని వెళ్తాము. రాజెమిస్తే రాణీ నిస్తామంటామ్. ఈ దెబ్బన రాజ్యం గెల్చా నన్నమాటే. అన్నమాటప్రకారం నావాబ్ సాహెబ్ గారు నాకార్గళ్ దేశాన్ని ఇచ్చా దన్నమాటే. చందూకీ ఖబడ్దార్ చెప్తా—కొంత నడిచి అభయుని సమీపించును.

అభయుఁడు:—ఓహో సేనాపతిగారా? సలామ్.

హాస్సేన్:—సలాం సలాం.

అభయుఁడు:—కోటను ముట్టడించున దెప్పుడు?

హాస్సేన్:—హాహ్హాహా (అని తలయెత్తి నవ్వి) కోట్కీ నై. షరీకి ముట్టడి.

తనలో

అభయుఁడు:—ఏ మిది? ఈ తుచ్ఛుఁ డిట్లు పలుకుచున్నాఁడు. కానిమ్ము త్వరపడ నేల? (ప్రకాశము) ఆఁడవారిజోలి మన కేల? అది పౌరుషము కాదు. ఆ ప్రయత్నమును మానుఁడు.

మీసము మెలివెట్టుచు

హాస్సేన్:—నీవా మాకీ నీతంగనీతుల్ సెప్పేది? ఎన్నీవుపాయాల్ తెంచీ రాజ్జాల్ గెల్చేటట్లూ హుస్కున్నావ్. నీకీ హుపాయాల్ తెల్యూ. హుస్భవఁ నీకీ తక్వా సామి.

ఆశ్చర్యముతో

అభయుఁడు:—ఇందులకా రాజపుత్రయోధుల స్త్రీవేషులం జేసి పడవలలో నెక్కించుకొని వచ్చినది?

తనలో

హాస్సేన్:—వీడూ మోసంచేస్తాడా? యేమి చెప్మా. (ప్రకాశము) సరే. హైతే మేం రాణీకి పట్టుకుంటాం. మీ కీ కోటా పట్టటానీక్ అగ్నా హిస్తాం.

తెరలో కలకలానంతరము

తెఱవకుఁడు. తెఱవకుఁడు రాజపుత్రులారా! తెఱవకుఁడు. కరవాలములం దెఱికి రిపులం జంపి చెండాడుఁడు.

ఆశ్చర్యముతో

అభయుఁడు:—ఏ మిది? అప్పుడే కయ్యమున కాజ్ఞ యిచ్చితిరా యేమి!

హాస్సేన్:—హాహా మీస్కీ వస్తే సెయ్యాకూపం దని ముదట్కే సెప్పేశా.

అభయుఁ డూరకుండును.

హాస్సేన్:—హాలోచన్ క్యాజీ.

అభయుఁడు:—ఆలోచించుట లేదు. ఆశ్చర్య మొందుచున్నాఁడను. ఏమీ నీచ! చిన్నసైన్య మైనను మనగొప్పసేనతోఁ దలపడినది?

ఖడ్గము సవరించుకొనుచు

హాస్సేన్:—మీకీ తెల్దూ రాజులసౌర్యం సామాన్నమూ?

పరికించి

అభయుఁడు:—జను లందఱు గాలికి దుబ్బులవలె విచ్చి భయభ్రాంతులై పాఱిపోవుచుండిరి. ఎంతలో నీప్రదేశము నిర్మానుష్య మైనది. చేత ఖడ్గము దాల్చినవారు గాక తదితరు లెవ్వరుఁ గన్పడుట లేదు. చెప్పకత్తె యగు రాణిగారు జనములోఁ బడి కోట కీవలను జేరియుండు నని తలంచెద.

హాస్సేన్:—నాకీ పిచ్చివాణ్ణి సేస్తావ్. రాణెమ్మ మొగయాసంలో వచ్చింది. అవిసయంలో కన్నువేసే జాగర్తగా వుండా నని తెల్సుకో.

తెరలో

పొండు. జనులారా! పొండు. మీ సెలవులకు నిర్భయముగాఁ బోఁడు.

హాస్సేన్:—మీకీ గుర్తు సెస్తా నూసో. అల్లద్గో ఆకేక తెసేగయ్యాళీ రాణీ యని తెల్సుకో.

తెరలో

కూకలవలె ఆడవారిమీఁదికి వచ్చిన యీభీరులఁ బాఱిపోనీకుఁడు. ఇఁక నణఁకుఁడు. నణఁకుఁడు తెఱవకుఁడు. ఖానకులా? రాజకుమారకులపై నణఁకునది.

హాస్సేన్:—దేఖోజీ. దేఖో. వీడ్కీ తెలుస్తా రాణీసాహెబ్ అని. ఈమె వుపాయం సూసావ్, జనాన్ని ఎందుకు పారిపొమ్మంటుందో తెల్సునా?—అఁ. అందుకుఁ దగినకట్టుబాటు సేసేవుండాన్ సుమా. అయినను దూరాన వున్నరాజాకి తెల్వకముందే మన్మ పని పూర్తిసేస్కోవాలె తలుస్తాన్.

అభయుఁడు:—నా కాశ్చర్యముగా నున్నది. ఇందు వీరు లెవరో? అంతఃపురకుమారకలీరు లెవరో? నిశ్చయింప వీలు లేకున్నది. చూచి అరరే! కొందఱు యువకులు పర్వెత్తుచున్నట్లే యుండి నిముసములోఁ గత్తులం జెఱికి మనసైన్యముతోఁ దలపడిరి.

హాస్సేన్:—ఆఁడవారు గూడా యుద్ధం సేస్తారయ్యా. బల్లు పెట్టి సేపించింది రాణెమ్మ స్త్రీపురుషు లందర్కీ. యీ అర్గళదేశంలో యుద్ధం సేయ్యనిమనిషి లేడు. హిందువల్ల నీదక్ యిన్నితిప్పల్.

తనలో

అభయుఁడు:—అహో! అర్గళరాజ్య మెంతపవిత్ర మైనది. వైశాల్యమునఁ జిన్నదైనను స్వాతంత్ర్యవాయువులం గ్రోలుచు క్షత్రియులపవిత్రతను నిలిపినది.

పరికించి

హాస్సేన్:—మనసేనా కీ పిరికి తోచిందిగా వుంది. మన్మ కూడా తోడు మూస్తాం. నిల్చిందిహేల్ నై. మూడు మూడు వెన్కకూ జాతాహై.

ఇర్వురు కొంతదూరము నడతురు.

తెరలో

అహో మర్త్రియభటులారా! పాఱిపోవువారలఁ దఱుమకుఁడు. కాని చంపకుఁడు. సమరధర్మమును వదలరాదు.

కత్తి దూసి

హాస్సేన్:—క్యాజీ మన్కి యింకా సూస్తూవుండడం ఫాయిదా నై. రాణీ మాటల్కీ వింటివా?

అభయుఁడు:— పరికించి తనలో నాహృదయము చెయిపెట్టి కలఁచిన ట్లున్న దేమి చెపుమా. ప్రకాశము చూడుఁడు చూడుఁడు. మఱలమనవారు గుమిగూడి యొక్కపెట్టున దైఁబడుచున్నారు.

పరికించి

హాస్సేన్:—షేష్ షేష్. హచ్చా హచ్చా. ఈతూకీ మన్కి జయం తప్పదు. మన్వారూ కొంచారు.

అభయుఁడు:—బాపురే! సమరతలము పీనుఁగులమయ మైనది. నెత్తుటేర్లు ప్రవహించుచున్నవి. అహా! ఆఁడవారికిఁగూడ నింతశక్తి గలదు! నిజము విచారింపఁగా, వర్ణ్యానవరతఁ "పౌరుష" శబ్దము పుట్టినది గాని స్త్రీ లేవిషయమునను బురుషులకుఁ దీసిపోవువారు కారు. వీరిఁదు మిక్కిలి మిన్నలుగూడ నగుదురు.

మ. అరరే! పూర్వయుగంబునందుఁ గలసత్యారుక్మిణీగార్గులన్
సరిపోలంగలవారు పుట్టెదరు స్త్రీస్వాతంత్ర్యమే నేఁడునుం
బరఁగన్; విందువు కాదె? భీకర రణవ్యాపారసంయుక్తని
ర్భరధీశక్తిని ఢిల్లి నేలు రజియా రాణిన్; దలం పేటికిన్.

దూరముగ పూర్ణిమ ప్రవేశించి

క. ఓవీరక్షత్రియులా! రా! వీఁపులు చూపకుఁడు దురంబునఁ బాఱన్
జీవములు నిల్చునే సత! మేవగనేఁ జావు రాదె?-యెఱుఁగరె నీతిన్?

పుట్టువుండొట్టి తినిచేఁ బోషింపఁబడిన యీశరీరముల నీడ్చుకొనిపోయి యేమి చేసి ఋణవిముక్తు లయ్యెదరు?

గీ. తఱుకుఁడురకల శిరముల తురతరాసిఁ| బఱపఱం దెగ నఱుకుఁడు బిరుదు లయ్యుఁ
బిఱికికంద లుండునె! రాచబిడ్డలకును| దొడ్డగోసాలు లేవె! మీయెద్దలోన.

అభయుఁడు:—ఔరా! ఏమి యీపౌరుషోక్తులు! ఈతొఁకునో మనధైర్యము నిర్మూల మగునట్లు తోఁచుచున్నది.

(నవ్వుచు)

హాస్సేన్:—హాహ్హాహా! నీకీ తెల్దా భాయ్ యెన్కనుంచీ మన్కి సేన వస్తూవుంది.

(సంతసముతో)

పూర్ణిమ:—పొండు మ్లేచ్ఛులారా! భీరులారా! పొండు. రాజపుత్రులారా ఇఁక వెనుకకు రండు రండు. మనరాణిగారిని మధ్య నుంచికొని చుట్టు మనము మండలముగా నేర్పడి పోరాడుచుఁ బట్టణాభిముఖుల మై పోదము.

హాస్సేన్:—బడా వుపాయం వుంచీ సీన్కి. హమ్హైతే మన్మ సీన్కి పట్టి వేస్తాం. వొక హాదవులి సిక్కినా సిక్కినట్లే.

(ఆలోచించి)

అభయుఁడు:—వలదు వలదు. ఈ జెబ్బులిబారిఁ బడఁగూడదు. ఆదెసను బాడువెట్టివచ్చినది చూచుచుంటివి కాదా? ఇది కాదు సమయము. మిక్కిలియలసి నిర్విణ్ణురా లైనపుడు తలపడుము. ప్రస్తుతము మీ రాదెసను, నే నీదెసను దలపడి పోరుదము.

(అని నిష్క్రమించును)

హాస్సేన్:—హమ్హైతే మకీబాగు. జాగర్తా భాయి.

అభయుఁడు:—ఈహాస్సేనునకుఁ గుతంత్రములఁ బన్నుటయం దున్నసైపుణ్యము యుద్ధము లొనర్చుటయందు లేదు. నాతోఁ జెప్పిన దొకటియుఁ జేసిన దొకటియు. వీనియూహాపోహాచములు దుర్గ్రాహ్యములు. ప్రకృతము నాకుఁ గర్తవ్యము తోఁచుటలేదు. ఆఁడువారలఁ జెఱవట్టుటయా? దుర్గముల ముట్టడించి యాహవరంగమున నహితుల నసిధారకు నాహుతి సేయుటయా? ఏది పౌరుషము? ఏది సముచితము? (ఆలోచించి) ఎట్టి శత్రువు లైనను బరస్త్రీలకు జోహారు లొనర్తురే? ఇది యెట్టిధర్మము? అధర్మ మని నే నూరకుంటయు ధర్మమా? ప్రభ్వాజ్ఞ నెఱవేర్చుటయే ధర్మమా? ప్రభ్వాజ్ఞ యేమని? కోటను ముట్టడించి శత్రుల జయింపు మనియే కదా? (యోచించి) అట్లొనర్తునా? వలదు. ప్రస్తుతము వీలు లేదు. మఱి యుద్ధ మిపుడు మానుదునా? (యోచించి) వలదు. హాస్సేన్ నావిముఖతను నవాబునకు గోరంతలు గొండంతలుగాఁ జెప్పకపోఁడు. చెప్పిన నేమియు లేదు కాని, భృత్యధర్మమును గాదుగదా? కనుక యుద్ధము కర్తవ్యమే. ఫలమును విడవఁ బరికింతము. (అని కత్తిని దెఱుకఁ దూయును) ఏ మిది? అపశకునమా? లేక ఆఁడవారిమీఁది కరుగుట యధర్మ మనియా? కరవాలభైరవా జోహారు (అని యనుమానించుచుఁ గత్తిఁ బట్టి నిష్క్రమించును.)

(పూర్ణిమ ముందునకు వచ్చి)

నామాట లెవరికిని విన్పింపనట్లున్నవి. (పరికించి) ఏమి పోరాటము! ఏమి మావారి యారాటము! ఔరా! వెఱ్ఱి యెత్తినట్లు మావారు పోరుచున్నారు. (వేఱొకవైపు చూచి) ఈదృఢకాయుఁ డెవఁడో యెదురులేక క్రీడించుచున్నాఁడు. వీనినైపుణ్య మసమానీతము. వీనిచే మాజయకాంక్ష నశిసిపోవుచున్నది, కానిమ్ము ఇట్టియెడ నిరుత్సాహము కూడదు. మావారి కావేశము గల్గించిచూచెద.

(కొంతదూరము నడిచి)

పాట

వీరవర్యులారా - క్షత్రియ - శూరవర్యులారా!

మీశౌర్యాగ్నికి మిడుతలవడువున మీశస్త్రములకు మేఁకలపోలిక [లారా
కూలిపోవలయుఁ దుచ్ఛమ్లేచ్ఛులు పాఱిపోవలయు బడాయితురకలు॥ వీరవర్య

తాఁచిన లేచెడి త్రాఁచులపోలిక ఏచిన లేచెడి యెలుఁగుబంట్లవలె
గుండ్రాల్ దొలిపెడికొండలపోలిక గాండ్రుగాండ్రు మని కవియుపులులవలెఁ
బంజాతో పైఁబడు సింగంబులనాద్యునఁ దైఁబడి చంపుఁడు శత్రుల

వీరవర్యులారా - అర్గళ - శూరవర్యులారా!

(తెరలోఁ గలకలము)

(పరికించి)

పూర్ణిమ:—ఏ మది? ఆ హాహాకారము లేమి? అహంకారము లేమి? మా వీరులు కొందఱటు పర్వెత్తుచుండి రేమి? మావదినెగా రెక్కడ? ఈమెను బదిలముగాఁ గూర్చుండు మనిన వినదు. దైవము తప్పఁ జూడలేదుగదా?

(తెరలో)

హా! మనీచుఁడా! దొంగా! పిఱికిదొంగా! రమ్ము. నక్కియుండెద వేల? పాఱిపోక రమ్ము, రమ్ము.

(పరికించి)

పూర్ణిమ:—అయ్యో! ఈమెగూడ యుద్ధరంగమున కుఱికినదే. శత్రులనులుముసేయుచుఁ బ్రమాదవశమున నీమె కెడ మైతిని.

(తెరలో)

ఆఁగుఁడు ఆఁగుఁడు. ఒకనితోఁ బలువురు తలపడుట పాడిగాదు.

పూర్ణిమ:—ఏమి యీమె సమరధర్మము! అఖడ్గపాలన శలము నిరుపమానము. వీరి నిర్వుర యుద్ధముసేయనిచ్చుట యుచితముగాదు. ఆమెగర్జనలకు భయపడి భటులు వెనుకంజ వైచిరి. నే నేగెదఁగాక. (పోఁబోవుచుఁ బరికించి) అప్పుడే మిఱుమిట్లు గొలుపు నామెకరవాలకాంతులకే యీబడుగు పాఱిపోవుచున్నాఁడే, నే నిట నడ్డగించెద—(నడుచుచుండును.)

(హాస్సేన్ ప్రవేశించి కుంటుచుఁ బాఱిపోవును)

తఱుముచు సరోజిని ఖడ్గహస్తయై ప్రవేశించును.

ఊఁబందివలెఁ బాఱిపోయెద వేమిరా? తుచ్ఛుఁడా! నీచుఁడా! పందా! నీకీసేనాపతిపదము నిచ్చినయాతురకవానికి బుద్ధి లేదురా. నవాబుధనమువలనఁ బెరిఁగిన యీసినెత్తురుకండల గ్రద్దలపాలు సేసియుందును. క్షణము నిలువకపో తేమిరా మూర్ఖుఁడా? అఁడుదానికి భయపడియెద వేమిరా? నీపౌరుషము కాలిపోను. నీతల్లి గొడ్రాలైనను బాగుండెడిదిరా. నరపశువా! పిఱికితురకా!

(దగ్గఱకు వచ్చి)

పూర్ణిమ:— వదినెగారూ! పరుగెత్తకుఁడు పరుగెత్తకుఁడు; ఆపిఱికి పాఱిపోయె; వెంటఁ జనకుఁడు; గోపావేశము మానుఁడు........అయ్యో! భద్రముగా నొకచో నుండక కత్తి పట్టి కదనకు జిగితి రేమి?

[ఓప్పుచు]

సరోజిని:— అమ్మా! ఈయధముఁడు నాయొంటరిపాటును జూచి పట్టుకొనవచ్చెను. సమయమునకు లేనిచదువును దగులఁబెట్టనా? మానభంగమునకంటెఁ బ్రాణములు రుచ్యములా? బొందిలో ననువులుండఁగా నన్నుఁ జెనక వీనియబ్బతరమా? ఈయధముండా నన్నుఁ జెఱఁగొనునది? ఏఁడీ వీఁడు - ఈయధముఁడు - ఈనీచుఁడు - ఈమూషి [అని ఆవేశమునఁ బోఁబోవును].

(పట్టుకొని)

పూర్ణిమ:— అమ్మా! శాంతింపుము. ఇచ్చట విశ్రమింపుము. హృదయావేగమును బదిలపఱచుకొనుము [అని కూర్చుండఁబెట్టును.]

(తెరలో)

డీన్-మాలా-డీన్-డీన్

సరోజిని:— ఏ మీ సంరంభము? మనవీరులు పలుచవడిరి. శత్రుసైన్యము క్షణక్షణమునకుఁ బెరుఁగుచున్నది. ఆయుష్మంతులమాట వినక ముప్పుఁ దెచ్చుకొంటిమి. మనరక్షకసైన్యముగూడ రాదయ్యెను. గంగాతీరముఁ గాచుచున్న సైనికులు గ్రమముగా హతు లగుచుండిరి. ఇఁకఁ గత్తిఁ బూనక చేయున దేమి? (అని కత్తి బూని లేచుచు) ఓముక్కరతురుష్కాధములారా!

పూర్ణిమ:— ఆఁగు మాఁగుము. త్వరపడకుము. (అని చేయి పట్టి కూర్చుండఁ బెట్టుచు) అయ్యో! చేయిగాయమైనదే! అయ్యయ్యో! ఎంతరక్తము స్రవించినది! నాకన్నులు మూఁతవడుచున్నవి. అయ్యో! అయ్యో! ఎంతకష్టము! ఎంతకష్టము! కట్టా! యుద్ధమేలచేసితివి? అయ్యో! ఇఁక దిక్కెవరు?

ముసలి ప్రవేశించును:— అమ్మా! ఇంకేమున్నది? కొంప మునిగింది. సేనానాయకుఁడు నిర్భయచంద్రుఁడు అధర్మంగా చంపఁబడ్డాఁడు. మనవాండ్లలో నిరుత్సాహంగా వుంది.

(కత్తి నేల వైచి)

సరోజిని:—హా, నిర్భయుండా! నిర్భయుండా! ఋణము తీర్చుకొంటివా? రాజాగారికిఁ గుడిభుజముగా నుంటివే. దేవుఁ డోర్వఁడాయెను. హా హతవిధీ!

పూర్ణిమ:— అయ్యో! నిర్భయా! మాను మూరమైతివా? కట్టా! యెట్టియు క్కట్టుము ట్టెను! కటకటా! నీ వుంటివిగదా నదృశబంటు వని యెంతో ధైర్యము గా నుంటిని.

సరోజిని:— నిర్భయా! నిర్భయా! నన్ను ముప్ప వేయక కాచుకొనియే యుంటివే. "అమ్మగారూ! యుద్ధము చేయకుఁడు. నేనుంటింగదా సేవకుఁడను-అని వేఁడుకొంటివే! అయ్యో స్వర్గమున కేగితివా?

పూర్ణిమ:— అమ్మా! వగవకుము. ధైర్యము వహింపుము; యుద్ధము చావునకేకదా వచ్చినది. కర్తవ్యము విచారింపుఁడు. గతజలసేతుబంధన మేల? నేన కభయ మిమ్ము; నీవే యిట్లయిన మా కిఁక ధైర్య మెక్కడిది? యేఱుడితుము.

సరోజిని:— నిర్భయా! నీసాహసౌదార్యములు నీయుద్ధకౌశలమును జూచి రాజాగారు పెట్టుకొనిన "నిర్భయ" అను బిరుదనామమును సార్థకము చేయఁ దురుష్కులలోని కుటికితివా? కటకటా!

మురళి:— కాదమ్మా! మీరొకని తఱుముకొంటూ వచ్చుచుంటిరి; మిమ్ము కాచుకొంటూ వెనుకనే నిర్భయచంద్రుఁడు వచ్చుచుండెను; ఇంతలో పీనుఁగుల క్రింది నుండి చప్పున ఒకఁడు లేచి వెంటనే వెనుకనుండి కత్తి విసరెను. అయ్యెంతో నే క్రింద పడెను; సూటిగా గొంతుక తగిలింది.

పూర్ణిమ:— హా! దైవమా! ఇది శత్రులపన్నుగడ; భగవదనుగ్రహము వలన వదినెగారు రక్షింపఁబడిరి.

(కన్నులనీరు తుడుచుకొనుచు)

సరోజిని:—కట్టా! నాప్రాణమునకు నీప్రాణ మిచ్చితివా? అభాగ్యా! విశ్వాసపాత్రుఁడ వని మా నాయనగారు నాయొద్ద కంపినందులకుఁ బ్రభుఋణముం దీర్చుకొంటివోయి. ధన్యము; ధన్యము నీజన్మము ధన్యము. అయ్యో పూర్ణిమా! మీయన్నగారిమాట వినక యెట్టిముప్పుఁ దెచ్చుకొంటిమి!

పూర్ణిమ:—అమ్మా! కర్తవ్యమును విచారింపక తలపోసిన నేమిలాభము?

సరోజిని:—కర్తవ్యమా? అయ్యో! ఈయపార సేనాసముద్రమును నిస్సహాయుల మగుమన మెట్లీదఁగలము?

ఈ మెం ఋకొల్పవలయు.

(తనలో)

పూర్ణిమ:—వదినెగారూ! వినచోఁ జేతుల జోడించి లోఁబడుదమా ఈ తురుష్కరతురుషాక్రమలకు?

(లేచి)

సరోజిని:—ఎంతమాట! ఎంతమాట! చేతులు జోడించుటా? లోఁబడుటా? ఏమీ! ఆంగ్లరాణినే? రాజపుత్రినే? పూర్ణిమా! నాకు నీ బరమలు—కాదు కాదు. కాలికబూడిదనుమా లోఁబడవలసినది. రెమ్ము. గెండు చేతులను గండుకత్తులం దెమ్ము. పూర్ణిమా! నీవు భద్రముగా నెట్టకేని కోట కేగుము. పవిత్రము లైన ప్రభువుగారి పవిత్రచరణములను నానమస్కారముల మనవి చేయుము. తమమాట వినకపోవు నపరాధమునకు మన్నింపుఁడని. గాచపాడి నవలంబించితి నసుము. ఆంగ్లదేశముఁ బవిత్రక్షత్రియులంగూర్గదేశమున స్వాతంత్ర్యనాయువుల విచ్చలవిడిఁ దిరుగనిమ్మనుము. పరులకుఁ జేయొగ్గుట మాత్రము పాడి గాదనుము. వెళ్లుము వెళ్లుము. (కత్తి సారించుచు,)

గీ. ఇదియె క్షత్రియకులమున నొదవె నేని, ఇదియె క్షత్రియాంగనాపాళి వెలిగె నేని ఇదియె క్షత్రియధర్మంబు నుదిరియేని, ఇదియె క్షత్రియకన్యనేయేని పూర్ణిమా! పనుము గాదు వకము గా గాత్మ వేమా, ముందుఁ బ్రాంపంచక ముక్త యంతకలును

హస్తమునఁ గరవాల ముగ్రంతపలుకు, అగమున స్వాతిజ్ఞాన ముగ్రంతవలుకు నుచ్చుమున్ మ్లేచ్ఛగళగళ ప్రస్ఫురత్, భారధానుసీభాగంబు దడపుందు.

పూర్ణిమ:—ఏమీ! నే నంతభీరుకాలనా? సమరకన్య మెఱుఁగనిదాననా? వదినెగారూ! నా ప్రాణములు నా కంతయవ్యములు గావు. మీ యూ వేఁడికోలు నుల్లంఘించినందులకు మాత్రము మన్నింపుఁడు. కత్తి దట్టి కదనరంగమున నటికి కఱుతురకలకంఠరక్తమును కొల్వులు కట్టింపక కదలఁజాలను.

(తెరలోఁ గలకలము)

మురళి:—అమ్మగారూ! మనసేనానాథుఁడు తేనిరాజ్య మైంది. చూడండి పారిపోవుచున్నారు.

(పరిక్రమించి)

సరోజిని:—ఓక్షత్రియులారా! మీవంశములఁ గలుషితములఁ జేయకుఁడు. పాలిపోయిన, మీ లేమొగములతో మీభార్యల రాకొమ్మ గాలఁ జూచెదరు? దేశస్వాతంత్ర్యమునకుఁ బోరాడి కీర్తికాయు లైనమీతండ్రుల స్మరింపరేల? పులుల కడుపునఁ జలిచీమలు పుట్టునా యేమి? తెల్లను సింగంబులు భయంపడుట యెందును వినము, కనము. ఎన్నియోధండనముల రిపుతండముల ఖండఖండములుగ ఖండించిన మీకు పిఱికికండలు మెయినిండ నెట్లుండినవి? ముష్టిపచ్చలాఱనిమీచావ్లెండ్రు కూఁతులే చూడుఁ డెట్లు రిపుల నెదిరించుచుండిరో? వారల వదలిపోవుటకు మీ మనస్సు లెట్లోప్పును? మఱలుఁడు మఱలుఁడు. ఇదే నేను మీకుఁ దోడ్పడుచున్నాను.

(నడచుచు)

(తెరలోఁ గలకలము)

మురళి:—అమ్మా! అపక్కన పట్నానికి వెళ్లువారిని శత్రు లుకట్టఁగా వృద్ధులుతప్ప మిగిలినవా రందరు పౌరుషాలు తెచ్చుకొని శత్రువులతో కలియఁబడి కత్తుల లాగుకొని యుద్ధముచేయుచున్నారు.

సరోజిని:—

బళీ! బళీ! అ ట్లుండవలయు.

ద్విపద. పిల్లి గ్రైనను దన్ను చిట్టకట్టి పిల్లునఁ గ్రైఁబడి పెఱుకుఁ గన్ గ్రుడ్ల
యుద్ధవిశారదు లూరకుండెదరె? సిద్ధాహవమ్మునఁ జేవ్వడియెదరె?
రండోయి!రండోయి ప్రజలార! మీరు! రెండోయిరెండోయి! మ్లేచ్ఛులందఱును
పొండోయి! పొండోయి పాలికలనికిని! కండోయి కండోయి కడఁకసాయమ్ము.
ఆంగ్లశూరులారా! ఘనులారా! ధర్ముఁ డైనను మిమ్ముఁ బట్టఁగాఁగలఁడె?
దుర్గాపరిపాదంబు దో వగు మీకు! దుర్గ్వాయుకుల శత్రులఁ దుమ్ముఁడయ్య!
(అని కోపావేశమునఁ బోవుచుండును.)

మురళి:—అమ్మగారూ! ఆఁగండి. ఆలోచించండి. మళ్లీ కొత్తసేన వచ్చింది. అందులో రాజపుత్రులే అందఱు. వాండ్లతో పోరుట సులభం కాదు.

పూర్ణిమ:—ఏమీ! రాజపుత్రులారా! రాజపుత్రులలో నింతనీచులు గలరా! ఆంగ్లదేశమందలియువతులే స్వాతంత్ర్యమునకై ప్రాణము లర్పించుచుండ వీరి కేల సిగ్గులేదు? చీ! చీ! వీరు రాజపుత్రులు గారు. సంకరవర్ణులు. లేనిచో సోదరదేశీయులతో, నందును యువతులతోఁ బోరుదురా? చీ! చీ! స్వదేశాభిమానము లేని యామూఢుల నఱికివేయవలసినదే. కాళిక మనకు సాయపడఁగలదు.

(వినుట నభినయించి)

మురళి:—అమ్మగారూ! మనసేన "మిమ్ము వదలి దూరముగాఁ బోవుట కూడదు" అని తలంచి వచ్చుచున్నా మని చెప్పుచున్నది. వింటిరా?

(ఆలోచించి)

పూర్ణిమ:—అవును. వదినెగారూ! మనవారు తమచుట్టు నిలువంబడి పోరాడుచుండ పట్టణాభిముఖుల మై పోవుట ప్రధానకర్తవ్య మని నాకుఁగూడఁ దోఁచుచున్నది.

సరోజిని:—మంచిది. (అని కొంతదూరము నడిచి)ఓసుక్షత్రియులారా! మాకుఁ గొంతదూరమునఁ జుట్టును మండలాకారముననుండి పైకివచ్చినవారిని ఖండింపుఁడు. వ్యూహము దొలఁగుకుఁడు.

ఉగ్గుఁబాలతోఁగూడ శౌర్యరసమును గ్రావినమీరు, స్వదేశాభిమానము గలమీరు, రాచపుట్టువు నొందినమీరు, ప్రభుభక్తివిశ్వాసములు గలమీరు, వీరపురుషులారా! చెప్పవలసిన దే మున్నది? ఓ సోదరీమణులారా! యథాశక్తి మాతృదేశసేవ సలుపుదము. ఒక్కసారియే వీరస్వర్గమును జూఱగొందము. శాశ్వతయశస్సు నాంగ్లదేశమున స్థాపింతము. మనలోఁ బోరుక్షత్రియపురుషులహృదయముల నించుకసేపులో నీఱు గావింతము. వారి దృష్టులతోడనే వారిహృదయములం జీల్చి పైచెదము. నిరాశఁ జెందకుఁడు, నిరుత్సాహముపడకుఁడు, నిలిచి పోరుఁడు, నియతిం బూనుఁడు.

యతిప్రవేశము (అందఱు నమస్కరింతురు)

యతి:— అమ్మా! సరోజినీ! నీకు మేలు గలుగును. ఉత్సాహమును వీడకుము. మీ సైన్యముగూడ త్వరలో మీకుఁ దోడ్పడును.

అమాత్యుఁ డంపినవార్తావహుని రహస్యముగా శత్రు లందింపిరి. ఆ యమాత్యుని లేఖను వివేకి యనుసరుఁడు త్రోవలో నన్నుఁ జూచి విడుచుచుండె నే దానిని గ్రహించి మాశిష్యునిచే సేనాపతి కంపి యిటు వచ్చుచున్నాను. ముట్టెంతయు ఁగాని గోటసంగూడ నంపితిని. భయపడకుము. ఇటు రమ్ము (అని చెవిలో నేదియో చెప్పును.) [పూర్ణిమను జూచి తనలో] ఈమె పోలిక లట్లేయున్నవి. ఏమో మనుష్యుని బోలిన మనుష్యు లుండరా? అయినను నాహృదయము కొట్టుకొనుచున్న దేమి చెప్పుమా?

సరోజిని (ఉత్సాహముతో)యతులకు వందనములు-అని కాళ్లఁ బడి లేచును. మీరు పరమేశ్వరునివలెఁ బ్రత్యక్షమాటచే ధన్యుల మైతిమి.

యతి:— కృతార్థురాల వగుదువు; జయము గొందువు. మీవ్యూహము ప్రకారము నడువుఁడు.

అందఱు:— చిత్తము.

(అని నిష్క్రమింతురు)

(పరిక్రమించి)

యతి:—బళిరే! ఆంగ్లవీరులు నలువంకల మైఁబడినరిపులఁ దాము నూర్గురైన ను జంకక పోరాడుచున్నారు. ఆహాహా! ఆ యువతు లెంతనైపుణ్యముగాఁ బోరుచుండిరి.

(దూరముగా సరోజిని ప్రవేశించి)

ఓ శాత్రవపక్షక్షత్రియులారా!

గీ|| అయ్యో! ప్రీత్యభిమాన దేశాభిమాన! శూన్యులైన యోక్షత్రియన్మన్యులార!
కటకటా! రాజకాంతల కడుపులు చెడఁబుట్టి భూమికి భార మైపోయినారు.

సీ|| పరరాజులం గొల్చి బ్రదుకుటకా? మీరు, ప్రభవించినది రాజ వంశమందు
పరకాంతలను జెఱపట్టుటకా? మీరు, పూరుషాకృతులతోఁ బొల్చియుంట
ఆత్మజాతిస్వేచ్ఛ నరికట్టనా? మీరు ధరియించిరది ఖడ్గలగులఁ గేల
ఆత్మదేశస్వేచ్ఛ నడఁచుటకా? మీర లాజి విద్యలను గృతార్థులగుట
కలదె? యుచితానుచితవివేకంబు మీకు! మీకుఁ దోఁబుట్టువులు లేరె? మిమ్ముఁ గన్న
తల్లులు పతివ్రతలు గారె? ధర్మ మేమి! జన్య మం దసాకో క్షత్రియమ్మన్యులార!

శా|| చేతంబందుఁ దలంపవై తిరె ఖరాసిస్ఫారధారన్ రిపు
వ్రాతంబుం దునుమాడి మీపితలు నిల్వంబెట్ట రాత్మక్షితి
స్వాతంత్ర్యంబును వారిసంతతికి నీపాపంపుఁగార్యంబులా?
నీతుల్ నేమము లుండవా? రెండఁదఁ జింతింపుం డసాకో క్షత్రియుల్.

యతి:—అబ్బా! యెంతదెబ్బ యిది? ఏ మీయుపన్యాసధోరణి! ఈదేవి స్త్రీరూపము దాల్చిన పౌరుషదేవత. ఈవాగ్బాణములచే క్షత్రియులు నీతిమంతులే యైనచోఁ దప్పక యుద్ధము మానవలసినదే.

ఓ. శత్రులారా! రాజపుత్రులారా!

సరోజిని:—

శా|| మీ తోఁబుట్టుల మైనమ మ్మకట యీ మ్లేచ్ఛాళి కర్పింపనా?
జాతీయాశయపూరితాత్మకుల సుక్షత్రాళినిం జంపుటల్;
చేతం బింతయునం గ్రహింపరొకో? యిస్సీ! యింతయజ్ఞానమా?
మీతీరుం గని నవ్వి పోయెదరు నుమ్మీ యన్యదేశప్రజల్.

శా|| స్నానంబుల్ వొనరింపవచ్చిన పయోజాతాస్యలం గ్రూరమా
యానైపుణ్యమునన్ వధించుటకో? సైన్యం బింత యేతెంచుటల్
చీ! నీచుండు నవాబు చెప్పినను మీచిత్తంబు లెట్లోర్చునో
క్కో? నిస్త్రీఁశకఠోరధారలను దర్పుంబూల ఖండింపఁగన్.

తెరలో:—

ఆ|| గోపుమానికముల గొఁతులఁ బరపరఁ, గోయు తురకవాండ్ర కొలువు లేల?
తిరిగి రార యాత్మదేశంబు నుద్ధరిం, చుటకు నుత్తమకుల శూరులార!

యతి:—ఈమె పూర్ణిమవలె నున్నదే. సేనానాయకునితోఁ దలపడి పోరుచున్నది. బళిబళీ! ఈకాంత బాలిక యైనను జక్కఁగా హితబోధఁ జేసినది.

సరోజిని:—

శా|| కంపం బొందవె మీశరీరములు? జంకంబోవె మీభావపా
రంపర్యంబులు నాత్మలుం దెలుపవే ప్రాంచత్స్వధర్మచ్యుతిన్
ఇంపై యుండెనొకో? యధర్మపథ; మింకేలా? విశంకింపఁగాఁ
జంపం బూనుఁడు వెన్కకుం దిరిగి తుచ్ఛమ్లేచ్ఛసైన్యంబులన్.

(మఱొకవైపున బూర్ణిమ ప్రవేశించి దూరముగా)

కం|| రాజకుమారులు పరకాంతాజన మేజాతి దైన్యఁదగుచందమునం
బూజింత్రు గాని మీవలె! నాజి నలిపి చెఱలుపెట్టుటారయ రెండున్.

అయ్యయ్యో! భారతమాతృభాగ్యవశమునఁ బవిత్రక్షత్రియవంశములఁ బ్రభవించిన పరమశూరులారా!

శా|| పున్నెంబా? పురుషార్థమా? యకట! పూవుంబోండ్లు స్వీయాన్వయో
త్పన్నల్ నిష్కపటల్ సహాయరహితల్ బంధింపరా దంచు మీ
కెన్నంజాలక మమ్ము మ్లేచ్ఛునికి నర్పింపం దొరంకొంటి రీ
తెన్నుల్ మీ కెట నేర్చుకొంటి రయయో! దేశంబుఁ గాపాడరే?

సరోజిని:— పూర్ణిమ ఖడ్గవాదినియే గాక కావ్యవాదినియు నగును. (పరికించి) కొందఱు రాకొమరు లలసి కాఁబోలు నిలువంబడిరి. లేక పూర్ణిమబోధామృతమును జవిమాచుటకా? (పెద్దగా) ఓశత్రుపక్షరాజపుత్రులారా!

తే-గీ|| నిఖిలజనులను మిమ్ము నిందించుచుండఁ
బితరు లే మిమ్ముఁ జూచి శపించుచుండ
గూటికొఱకు నీచాత్ములఁ గొలువనేల?
దుష్కృతము లేల? చేకొండు త్రోవ లేదె?

మ|| యవనోర్వీశులకై ముఖాతురతఁ గాయం బిమ్మి యీరీతి దు
ర్వ్యవసాయంబున నాత్మదేశమును నన్యాధీనముం జేయ నె
క్కువసంతోసముఁ జెందుచుంటి రిది మీకున్ లగ్గు గా దావలన్
మిథులఁ స్వేచ్ఛయడంగ నేడ్చెదరు సుమ్మీ భావికాలంబునన్.

పూర్ణిమ:— అహో! అస్మదాప్తదేశియరాజకుమారులారా!

శా|| మీజాతిం బొలియించి మీవిభవమున్ మీదేశమున్ సర్వమున్
రాజన్యోత్తములార! యన్యులకుఁ జేరం జేయఁగాఁ బూనివా
రీజాడల్ పరికింప యుక్తములె? మీహృచ్ఛోకముం జీల్చి వే
యోజింపుండు స్వదేశముం బొలియఁజేయుం డంచు బోధించునో?

సరోజిని:— పూర్ణిమా! చక్కనిహితబోధ వారల కెక్కునా? కానిమ్ము చెప్పిచూతము (దైవముపై భారముంచి) ఓ సోదరరాజకుమారులారా!

తే-గీ|| చేతులారంగ నిపుడొనర్చి తలదగిలి
నప్పు జేఱ్చిన మరల రాదయ్య స్వేచ్ఛ
తగదు తగదు దేశద్రోహ మగు పథంబు,
చూడుఁడా యింత తలఁపోని శూరులార!

పూర్ణిమ:— (చే యెత్తి) ఓనాసోదరవిపక్షరాజకుమారులారా! నా హితవాక్యము సావధానముగా నాలింపుఁడు.

ఉ|| గౌతమరాజవర్యునిఁ బ్రకాశితతేజాని క్షత్రియాన్వయుం
బూతచరిత్రునిం గొలువ బోదము రం డిదె రాణి? యాష్ట్ర వి
ఖ్యాతచరిత్రులార! తమ కాంగ్లరాజ్యము స్వాగతం బిడుం
బ్రాఁతిగ మి మ్మెదుర్కొని సుమంబులఁ బౌరులు చల్లుచుండఁగన్.

యతి:— భళిరే! పూర్ణిమా! ధీరపత్ని వగుము.

(సంతోషముతో)

సరోజిని:—ఏ మిది? యుద్ధము నాఁపుపతాక నెత్తినారు శత్రువులు!

(తెరలో)

ఓయోధులారా! యుద్ధము నాఁపుఁడు. ఇంతవఱకే జాతిద్వేషముల మైతిమి. పవిత్రక్షత్రియులకుం జనించినవారందఱు నాంగ్లరాణిగారిపాదములపైఁ బడి క్షమాపణము వేఁడికొందురు గాక. ఇదే నే నగ్రేసరుఁడ నగుచున్నాఁడను (అని ప్రవేశించును.)

(సంతోషముతో)

యతి:—భళీ! అభయచంద్రా! ఉచితమగు కార్య మాచరించితివి. ఇది నీకు శాశ్వతయశస్సంపాదక మగును.

అభయుఁడు:—అమ్మా! క్షమింపుము. కృపాభిక్ష పెట్టుము. మీయాశీర్వచనములచే మమ్ముఁ బవిత్రులం జేయుఁడు. మాయజ్ఞానాంధకారము వాసిన తమకు విధేయులము. భృత్యులము. (అని నమస్కరించును.)

(సంతోషముతో)

సరోజిని: —వత్సా! లెమ్ము, చిరంజీవివిగమ్ము. నీవలన రాజవంశము నేఁడు పూతమైనది.

యతి:—(తనలో) నాపోలిక లున్న వేమి చెప్పుమా! కానిమ్ము, సావకాశముగా విచారించెదను, (ప్రకాశము) అహాహా! ఒక్కపెట్టున రెండువేలమంది

రాజపుత్ర సైనికులు చెదిరిపోయినారు. శేషా మంత్రబీజము సుక్షేత్రమునం బడుటచే నంకురించి ఫలించినది.

సరోజిని:— ఓ నా రాజపుత్ర సైనికులారా! మీకు నిజముగాఁ బ్రాత్రు పమే కల్గినచో, మా యందు విశ్వాసమే యున్నచో, మా కొలువు సమ్మతమైనచో వెనుకకుం దిరిగి నఱకుఁడు. తురుష్కాధముల నఱకుఁడు.

యతి:— అ ట్లుండవలయు ప్రభావము. మిత్రభేదతంత్రముసఁ గూలం కష ప్రజ్ఞ గల దీ సరోజినికి. ఇం కేమి సేయుదురు తురకలు? తమసైన్యమే తమ కెదురుదిరుగుటచే మరికేము లగు మ్లేచ్ఛసైనికులు పాఱిపోవుచున్నారు. పాఁడు. వీరులారా! పొండు.

(కిటికీలోనుంచి చూచి)

సరోజిని:— అది యేమి? మఱొకగొప్పసైన్యము వచ్చుచున్నది! తురకల దండు గాదుగదా? (నిపుణముగాఁ బరికించి) కాదుకాదు. అశ్వికదళముసు ప్రభువుగారు వెంటఁ దీసికొని సాహాయ్యము వచ్చుచున్నారు. వాఁడుగో సేనాపతి ముందు త్వరగా వచ్చుచున్నాఁడు.

(సమీపించి)

పూర్ణిమ:— వదినెగారూ! ఇఁక మనపని తీరినది. ప్రభువు గారి కెదుర్కొందము. నడువుము.

(తెర వ్రాలును)

వనౌషధిశబ్దార్థనిఘంటు.

35000 మూలికలయొక్క సంస్కృత పదములకు తెలుగు అర్థములు కలవు. ఇది వున్నచో వైద్య శబ్ద, సింధు, సర్వశబ్ద సంబోధిని మున్నగు గ్రంథము లక్కరలేదు. కాలికో బైండు వెల రూ. 3 లు.

భస్మప్రదీపిక సమస్త ఖనిజములను భస్మములుగ జేయు పద్ధతులు గలవు. తులము. 1 కి రు 500 కిమ్మత్తు భస్మములు కలవు. కాలికో బైండు వెల రు 2-0-0

మహాభారత విమర్శన వెల రూ. 1-4-0

రెడ్డిసోదరులు,
రాయవరము, తూర్పుగోదావరి.

మదనకళ

వీర్యవృద్ధికి ఇది చాలా నమ్మకమయిన ఔషధము. అనేక కారణములవలన అనేక సమయములలో సంభవించే ఇంద్రియ దౌర్బల్యమును నీరసమును పోనాడి, ఉత్సాహము చాకచక్యము పూర్తియైన సంసార సుఖము కలిగించుట కిది ప్రఖ్యాతిపొందినది. స్త్రీలకు ఋతుదోషము తగ్గించి సంతానమును కలుగజేయును. మధురమయిన మంచి రసాయనము.

ఆనంద ఫార్మసీ,
రాయవరము, తూర్పుగోదావరి.

MAGIC ఇంద్రజాల మహేంద్రజాలము

ఈ అపూర్వగ్రంథములో జర్మనీ గారడి, యోగదృష్టి, సభకట్టు, హస్తలాఘవము ఇంగ్లీషు ఇంద్రజాలము, మంత్రశాస్త్రము, భూతవైద్యము, యంత్రములు, మలయాళ యంత్రములు, అమెరికావారి చీట్లపేక తమాషాలు, విచిత్రవినోద విద్యలు, మనుష్యుని మాయముచేయుట, మామిడిచెట్టును పుట్టించుట, కండ్లకు గంతలుకట్టుకొని చూడసందావస్తువులపేర్లు నాటివివరములతో సహా చెప్పుట, జీవముతో సమాధియగుట, మనుష్యుని చంపి తిరిగి బ్రతికించుట, శరీరములేని తలచేత మాట్లాడించుట, భూమిపై గజముయెత్తున గాలిలో మనుష్యుని నిల్పుట మొదలగు చిత్రములున్నవి. ఈ పుస్తకము తెలుగులోయున్నది. దీనిని చదివిన నీవు మేజిక్ చేయగలవు. వెల రూ 4-0-0

చమత్కారగణితము:—(అచ్చావుదు)

ఉపాధ్యాయుల చింతామణి! విద్యార్థుల వరప్రసాదము!

ఈ పుస్తకములో విచిత్రగణితము, వినోదగణితము, మనోగణితము, సమస్యలు, చిత్రములు, అద్భుతములు, చిక్కులు, చిక్కుప్రశ్నలు, యుక్తి లెక్కలు, తమాషాలెక్కలు, గణితావధానము గలవు. మంచి జ్ఞానమును, మనోబలమును, తెలివిని వృద్ధిచేయు రసవంతపు చిత్రవిచిత్ర క్రొత్తలెక్కలు యిందున్నవి. దీని చదివిన బుద్ధిబలమును, తెలివియు గలుగును. ఇది ప్రతివారివద్దను ఉండవలసిన పుస్తకము. దీని వెల రూ. 1. వి.పి. చార్జి అ 5 లు (2 ప్రతులు కొనిన పోస్టేజి ఉచితము).

ఉచితము:— సంజీవి తాయతు Mesmerised Talisman

(మంత్రించి, అద్భుతమైన క్రియతో తయారుజేయఁబడినది)

విచిత్రశక్తిగల దీనిని ధరించుకొనిన, గొప్పవారి దయ, కార్యసిద్ధి, ధనలాభము, వ్యాపారవృద్ధి, న్యాయస్థలములలో అనుకూలము, పరీక్షలలో జయము, ఉద్యోగము చేకూరుట, అదృష్టము మొదలైనవి కలుగును. ప్లేగు, కలరా, స్ఫోటకములు సోకవు. కష్టములను, గండములను తొలగించును. ఆరోగ్యము, బలము, తెలివి, అందము నిచ్చును. ఇది అనేకమందిచే మెప్పుపొందినది. ప్రచురణ, పోస్టేజి ఖర్చులకై రూ 1 పంపిన సంజీవి తాయితు ఉచితముగా పంపబడును. వి.పి. గ రూ. 1-8-0 అగును.

పి. ఆర్. జనార్దనం నాయుడు, ఒంగోలు, [గుంటూరుజిల్లా.]

వి. ఆర్. కామత్ అండ్ కో., 191 మౌంటురోడ్, మదరాసు.



కురిచీలు బల్లలు మున్నగునవి చేయువారు.

బొమ్మలు గల క్యాటలాగు వలయువారికి ఉచితముగ పంపబడును.

అనావృత వాఙ్మయము

శ్రీయుత మల్లంపల్లి సోమశేఖర శర్మ గారు.

తెలుగున ఛందోబద్ధమైన చారిత్రకవాఙ్మయము చాల తక్కువ. ఆయున్నకొలది వాఙ్మయమును రెండుతెరగతులుగ విడదీయవచ్చును: (౧) కొంచెమో గొప్పో చదువుకొన్నవారు మాత్రమే చదివి తెలిసికొని ఆనందించు వాఙ్మయము [౨] వ్రాయను, చదువను నేర్వనివారుకూడ విని ఆనందించు వాఙ్మయము. మొదటి తరగతి వాఙ్మయమే అసలు వాఙ్మయముగా ఇంతవఱకు పరిగణింపబడుచున్నది. రెండవదానిని మనవారు వాఙ్మయమే అనరు.

మొదటి తరగతిది కావ్యమున జేరినది. ఇందు పద్యప్రబంధములు, ద్విపదప్రబంధములు కలవు. ద్విపద కేవలము దేశిజాతికి సంబంధించిన ఛంద మగుట మన యాంధ్రవిద్వాంసుల నిరాదరణమునకు పాత్రమైనది. సంస్కృతచ్ఛందమునందలి వృత్తములతో గూడిననే కాని కావ్యమునకు గణన రాలేదు. పద్యప్రబంధములే రంగస్థలము నాక్రమించి ద్విపదకావ్యములను వెడలనడచినవి; అయినప్పటికి ద్విపద మేమూలనో నక్కి యెట్లో తన ప్రాణమును దాను పోసికొని తన బ్రదుకు తెరువు తాను చూచుకొనుచునే వచ్చినది. పౌరాణికేతివృత్తములు గల ద్విపదకావ్యములమాటే యిటులుండ చారిత్రకేతివృత్తము గల ద్విపదకావ్యములమాట వ్రాయవలెనా? చరిత్రమన్న, మనపూర్వుల కంతప్రీతి లేదు. చరిత్ర మిహపరసాధకమైనది కాదు. అసలు వాఙ్మయ మంతయు మతవిషయకమైన ప్రయోజనముతో చతుర్విధ పురుషార్థములలో ప్రధానముగ ప్రథమాంతిమ పురుషార్థములను సాధించుటకే పుట్టినది. మన ప్రబంధములందలి యితివృత్తము లన్నియు ధర్మ, మోక్ష ప్రతిపాదకములే; తద్బోధకములే. అందువలననే ప్రజలలో అవి యట్టిగౌరవస్థానమును కల్పించుకొన్నవి. ధర్మ, మోక్ష ప్రతిపాదన నిమిత్తమే గ్రంథములు పుట్టినపుడు అవి తదనుగుణముగనే పాఠకుల యభిరుచిని సరిదిద్దెనన్న వింత యేమి కలదు? మతాచారపరాయణులైన ప్రజలు అట్టి యితివృత్తము గల గ్రంథములనే యాదరించుచు, తద్విరుద్ధములైన గ్రంథముల ననాదరించుటంజేసి వేఱువిధములైన గ్రంథములు పుట్టుట కవకాశము లేకపోయెను. సంస్కృతచ్ఛందోబద్ధమైన పద్యగ్రంథమున చారిత్రకేతివృత్తము స్థానము కల్పించుకొనునప్పటికి చాలకాలము పట్టెను. ఇది విజయనగరసామ్రాజ్య అంతిమకాలమునకుగాని సాధ్యము కాలేదు. కేవలము నశ్వరమును, ఐహికమును, పురుషార్థసాధనానుపయుక్తమును; విశేషించి ఐహికబంధప్రోద్దీపకమునగు స్వ(దేశీయ - జాతీయ-ఆత్మా) అభిమానమును ప్రమాణమును ప్రజ్వలింపజేయు చారిత్రకేతివృత్తమునకు పద్యప్రబంధపు తొడుగు తొడుగుట ఎంతటి యపవిత్ర కార్యము! సంస్కృతసంబంధము గల 'పద్య'మును చారిత్రకేతివృత్తమును దెలుపుటకు వినియోగించుట దోషమే. ఈవిధమైన యభిప్రాయములు ఆంధ్రవిద్వాంసులలో వ్యాపించుటజేసియే చరిత్రసంబంధమైన పద్యకావ్యములు విజయనగరసామ్రాజ్యాంతిమ భాగమునకు పూర్వము మనకు గానరావు. చరిత్రగ్రంథము ప్రబంధరూపమున గాన్పించునప్పటికి అప్పటికే దేశము తెలుగు మారిపోయెను. తుంగభద్రాతీరస్థమైన విజయనగరమున తెలుగుదొరలు దొరతనము చేయుచుండిరి. తెలుగునాయకులు, తెలుగురాజులు ఆ దొరలకు ప్రతినిధులై, దణ్ణాయకులై, దుర్గాధిపతులై మంత్రులై ఒక్క తెలుగుదేశముననే కాక 'దక్షిణాది' నంతట వ్యాపించి తెలంగాణము మొదలు కన్యాకుమారివఱకు, సహ్యాద్రి మొదలు పూర్వాద్రివఱకు గల దక్షిణదేశ నంతయు తెలుగును జేసివేసిరి. రాజభాష తెలుగు; రాజులు తెలుగువారు; రాచఱికము తెలుగువారిది. ఏ మాత్రము 'తాహతు' గలవానినైనకూడ తెలుగుకవుల నాదరించుటయు, వారికృతుల నంకితము గైకొనుటయు, లేక వారిచే కృతుల రచియింపించుటయు నొక విలాస మయ్యెను. మగటిమిగల మహమ్మదీయులకుగూడ తెలుగుదొరలప్రాపు మేరువుకొండ అయినది. నాడు దొరలందఱిలో తీర్పులు దిద్దగలిగినదొరలు తెలుగుదొరలే. విజయనగరమున అరవీటిదొరల ప్రాజ్యసామ్రాజ్యమున నాడు తెలుగుబిడ్డడై పుట్టిన దొరతనమే; తెలుగుకత్తినిపట్టిన విజయమే. తెలుగునాటి మున్మిదమైన యాపూతకారున తెలుగుదొరల శౌర్యధనము పద్యప్రబంధమునుగూడ కైవసము చేసికొని విజయాంకితమైనది. నాటినుండియే కృష్ణరాయవిజయము, నరపతివిజయ మను రామరాజీయము, సోమదేవరాజీయము, రంగరాట్చరిత్రము, పద్మనాభయుద్ధము మొదలైన చారిత్రకేతివృత్తముల గ్రంథములు పద్యప్రబంధరూపమున వెలసినవి.

పద్యప్రబంధరూపమున నున్న పైగ్రంథములే కాక మఱి కొన్ని చరిత్రగ్రంథములుకూడ గలవు. కాటమరాజు కథ (దీనికి సంబంధించిన ఎఱగడ్డపాటి పోట్లాట, భట్టురాయబారము), బాలచంద్రుని యుద్ధము; అలరాజురాయబారము మొదలైన పల్నాటివీరుల చరిత్రలు, వల్లురాజుయుద్ధము, సిద్ధేశ్వరచరిత్రము-ఇవియన్నియు చరిత్రగ్రంథములే: ద్విపదకావ్యములు. ద్విపదకావ్యమున్న గణ్యత లేనిదినములలో ద్విపదరూపమున వెలయింపబడిన వగుటచేత వీటిని రచియించినవారి పేరుప్రతిష్ఠలు పైకిరాలేదు. వీటి రచనాకాలముకూడ మనకు సరిగ తెలియదు కాని పైనుడివినపద్య చరిత్రగ్రంథములకుమాత్రము పూర్వపువై యుండవచ్చును. ఇట్లనుటకు గట్టియాధారము లేవియు లేవు కాని, వాటిస్వభావమును బట్టియు, అందలిఛందమును బట్టియు అట్లూహింపవచ్చును. చారిత్రకేతివృత్తముగల ద్విపదప్రబంధములు ప్రధానముగ వీరరసపరిప్లుతము లైనవే. ఇట్టి ప్రబంధములలోని ప్రధానపాత్రలు అందఱును మానవమాత్రులే: మనవలెనే పుట్టినవారు: మనవలెనే పెరిగినవారు: మనవలెనే అంతర్వికారములకు లోనగువారు. వారికి మనకు ప్రవృత్తియందు గాని, స్వభావమునందుగాని భేదములేదు. పద్యప్రబంధములోని నాయకులవలె దేవతలతో గాని, మహర్షులతో గాని, దేవలోక, గంధర్వలోకములతోగాని సంబంధ మున్నవారు కారు. పద్యప్రబంధములలోని నాయకులకువలె వారికి మానవాతీత

ములైన, మానవా నుభూతము లైనశక్తులు లేవు. కేవలము వారును మనమును ఒకటే; ఇక భేదమేమన, వారి జీవితకథాప్రవృత్తి మానవసామాన్యానుభవమునకు ఇంచుక పైమెట్టుననుండి శ్రోతల యమాయకహృదయముల శృంగార, వీర, కరుణ, అద్భుతరసముల నెలయించుచు వారిని తన్మయులంజేయుచుండెను. ఈరసోద్దీపనమే మానవహృదయమున పొంగి, పొరలి పద, ద్విపదరూపమున జాలు వారి నురుగులు కట్టును. అట్టిరచనలు రసోద్వృత్తి వేడివేడిగనుండి పొంగులు తేరునపుడే కాని చల్లగ చల్లారినపిదప రావు. ఈకారణముచేతను, పైనుడివిన ద్విపదకావ్యములలోని యితివృత్తములు చిరవీటి విజయనగరాధీశులకు బహుకాలమునకు పూర్వము నడచినవగుటచేతను పద్యకావ్యములకంటె ద్విపదకావ్యములు పూర్వపువై యుండవలెను. అదియునుంగాక పద్యమునకంటె దేశిజాతి ద్విపదయే పూర్వపుదిగ గన్పట్టును: అతిప్రాచీనకాలమునుండియు ఆంధ్రహృదయమున స్థానము కల్పించుకొన్నవి అసలు దేశిజాతులే. ప్రాచీనశాసనములను జూచినను ఈవిషయమే స్పష్టపడును.

పై నుడివినయీ రెండువిధములైన చారిత్రికకావ్యములలో ప్రధానముగ ప్రబంధమే ఆంధ్రభాషాభిమానులదృష్టి నాకర్షించినది. దానంజేసియే చారిత్రకేతివృత్తము గలప్రబంధములు ఇప్పటికే చాలవఱకు ముద్రితములై యున్నవి. కృష్ణరాయవిజయము, నరపతివిజయ మను రామరాజీయము, రంగరాయచరిత్ర, సోమదేవరాజీయము, పద్మనాభయుద్ధము- ఈపద్యప్రబంధము లన్నియు ఆంధ్రపాఠకలోకమునకు సుపరిచితములే.

కాని ద్విపదకావ్యములపై ఆంధ్రభాషాభిమానులదృష్టి ప్రసరించి యుండలేదు. వీటిలో తప్పి జారి ౧౯౧౨-వ సంవత్సరప్రాంతమున కాబోలు పల్నాటివీరచరిత్ర మచ్చుపడునది. కేవల మది చరిత్రగ్రంథమైనందువలననే కాదు, శ్రీనాథమహాకవికృత మనునానుడి కూడ దానిసత్వరముద్రణమునకు కొంత తోడ్పడినది. కాని 'పల్నాటి వీరచరిత్ర' మని ప్రాచ్యలిఖితపుస్తక భాండాగారమున నున్న గ్రంథమంతటిలో ముద్రితమైనది స్వల్పభాగము మాత్రమే. అయినను దానిని ప్రకటించి చారిత్రకవాఙ్మయముయొక్క యునికిని, మనికిని దెలిపినందులకు శ్రీయుత విద్యాశేఖర అక్కిరాజు ఉమాకాంతము పంతులుగారు వంద్యులు.

పల్నాటి వీరచరిత్రమున ముద్రితము కావలసినగ్రంథ మింకను చాలగలదు. కాటమరాజుకథలు, సిద్ధేశ్వరచరిత్ర ఈ మొదలైన వాటి జోలికి పోయినవారే లేరు. తెలుగున చారిత్రక వాఙ్మయమే అసలు తక్కువగను, అందు ద్విపదకావ్యములు మఱియు తక్కువగను ఉన్నను అవి యింకను ఆంధ్రుల యనాదృతికి పాలగుచునే యున్నవి. ఈ ద్విపదకావ్యములు బహులోపభూయిష్టములు: తప్పులు కుప్పలుగ నున్నవి. కొన్ని కొన్ని పట్టుల సరియైన పాఠమే కుదురదు. వాటి ప్రతులు ఎంత ఎక్కువగ సంపాదించిన అంత మంచిది. ప్రతులు సంపాదించి సరిచూచి సరియైన పాఠ మేర్పఱిచి, వాటిని ముద్రించుట బహుప్రయాససాధ్యమే కావచ్చును; అయినను చరిత్రగ్రంథము లగుటచేతనే వాటిని త్వరితముగ అచ్చొత్తించి ప్రకటింప వలసిన భారము చరిత్రాభిమానులైన యాంధ్రులపై నున్నది. ఉన్న కొంచెము వాఙ్మయమును పోగొట్టుకొని, మనకు చరిత్రవాఙ్మయము లేదని వాపోయిన గార్యము లేదు.

చరిత్రగ్రంథములుగనే కాక కావ్యములుగ చూచినను పైనుడివిన గ్రంథములు చాల చక్కగ నున్నవి. వాటిలో మనోరంజకమైన శైలియు, సరసమైన కూర్పును, రక్తమును తీవరింపజేయు ఉద్వేగమును లేకపోలేదు. ఉదాహరణమునకు కాటమరాజుకథలను గైకొనుడు: ఈ కథలకు సంబంధించిన ద్విపదలు కొన్ని కొన్నిపట్టుల జాతీయములతో నిండి చాల ముచ్చటగ నుండును. ఇవి అముద్రితములుగ నున్నకారణమున వాటిరుచి ఆంధ్రలోకమున కింకను దెలియరాకున్నది. తెలుగు నుడికారమును, తెలుగు పలుకుబడియు ఇందు మూర్తివంతమై యలరారుచున్నది. ఆంధ్రపాఠకలోకమునకు రుచిచూపుటకై ఆ కథలలోని అచ్చటచ్చటి కొన్నికొన్ని చరణముల నేఱి వాటి నిట పొందుపఱుచుచున్నాను:

పదుమూడు లక్షల పశువులు గలవు.
కొమర తొమ్మిదికోట్లగోవులు
కలవు. ఏ మడిగిన పుల్ల రిచ్చేము మేము.

*　　*

పొట్లాట కదుముల పోట్లాటకాదు
పేదని కోపంబు పెదవులచేటు
కావళ్ళు మోయంగ గడలేక పెరిగి
బొజ్జలు పెంచుక బోగులాగుండు
నట్టమానిరు లెల్ల నని సేయగలరె?

*　　*

పాదవుగా వారిని పొగిడేవు సారె
ఏమిటికి పొదవు లెంచిచూచినను
బూరుగ తా నెంత పొదవుపెరిగిన
చందన తరుజములో సరితూగగలదె?

*　　*

చేతప్పు వాతప్పు చెదరని గుండె
పితికి కందయలేని బిరుదురాహుతుడు.

*　　*

పాకనాడు చెదరె పలనాడు వడకె
గొడదేశంబెల్ల కళవళంబందె
ములికి నాడంతయు నలికిపడి పోయె
కాకినాడంతయు కాకిపారాడె
కంచిభయంబందె కటకంబు జడిసె
సుత్తిరాజులకెల్ల గుండె దిగులాయె
కాటమరాజును కదుచెప్పి నపుడె
కదుపులో పిండాలు గడగడవడకె.

*　　*

కావడెత్తిన యట్లు కాదు కయ్యంబు
బాసపత్రా లిచ్చి పండిన చేలెల్ల
గానిచ్చినయట్లు కాదు కయ్యంబు

*　　*

ప్రాయగోయని కాని పగఱతో రణము
సేయంగ నది తన చేత నేమౌను?
సమరభూములు యజ్ఞశాలలు కావు
అదరించు శస్త్రాలు అక్షతల్గావు
ఘనమైన బాణాలు గాలిలు కావు
చదురించు చక్రాలు చక్కిలాల్గావు
కమ్మెటి రక్తమ్ము కావు దోసకులు
కమ్మని పాయసము కాదు కయ్యంబు
వండిన భక్ష్యాల బొమార్పగాక
బంటు లిగమేపురు? బ్రాహ్మలేవురు?

తప్పు లనేకము లున్నను గ్రంథమంతయు సరసమైన శైలిని ఉద్వేగముతో నడచుచుండును. పాఠకుల దృష్టిని ఇట్టి గ్రంథములపై ద్రిప్పుటకే పైచరణము లుదాహరింపబడినవి. ముఖ్యముగ చరిత్రకు గావలసిన ఈ విధమైన వాఙ్మయమును అచ్చటచ్చట మాఱుమూలపల్లెలలో చెదరియున్నది సేకరించుటయు, సేకరించినదానిని సరిచూచి సరియైనపద్ధతిని ప్రకటించుటయు జరుగవలసియున్నది.

౨

ఇక రెండవ తరగతి వాఙ్మయము - వ్రాయను, చదువను నేర్వనివారుకూడ విని యానందించు వాఙ్మయమును గుఱించి విచారింతము. పాటలు, పదములు, జంగంకథలు, బుఱ్ఱకథలు-ఇవి యన్నియు నిందు జేరును. వీటిని మన చారిత్రక పదములు (Historical ballads) గ పరిగణింపవచ్చును. చిన్నపరెడ్డికథ, ఆరె మరాటీలకథ, చిన్నమ్మకథ, బంగారు తిమ్మరాజుకథ, కమ్మవారి పడతికథ, లక్షుమమ్మకథ, కామమ్మకథ, పెద్దాపురపు కోడిపుంజుల కథ, బొబ్బిలి మహారాజుకథ, బాలనాగమ్మకథ, దేసింగరాజుకథ,—ఇవి యన్నియు చారిత్రకపద వాఙ్మయములోనివే. ప్రజాహృదయమును రసతరంగితము గావించి, యుఱ్ఱూతలూచి, చూఱలాడిన చారిత్రక విషయమే యిందలి కథానకము: వీరమో, కరుణమో ప్రధాన మైన రసము. నాయకుడు సామాన్యమానవుడు: కాని యాతని జీవితమున నెప్పుడో యొకమెఱుపు మెఱసి దానికంతకు నొక్క కాంతి పరివేషమును గలిగించెను: ఆ పరివేషమండలమున ప్రజలను రిచ్చవడజేయు వీరరసప్రజ్వలితము లగు శౌర్యసాహసగీతికలో, లేక ప్రజల కన్నీటిధారల నివాళి గైకొను కరుణారసార్ద్రము లగు కథానకములో పులకరించినవి. రసోద్దీపకములైన యట్టి పులకలకు స్థాయి కల్పించినవారు ప్రజలు. పై నుడివిన కథ లన్నియు నిట్టివే: 'విద్యరానివా' రనబడు ప్రజల యాదర, పోషణముల జీవించుచున్నవే. 'విద్యాధికుల' హృదయములను ప్రబంధ మెంత వశపఱుచుకొనెనో ఈ కథాపదములు 'విద్య రానివారి' చిత్తముల నంత సమ్మోహితములం జేసెను. వీటికి వారి ప్రాపే లేకపోయిన అవి యీపాటికే అంతరించియుండును. ఇతివృత్తముయొక్క స్వభావము ననుసరించి ఈ రచనల తీరు ఒక్కొక్కదానిలో ఒక్కొక్కవిధముగ వికసించినది: ఒక దానిలో నున్న 'లయకట్టు' ఇంకొకదానిలో లేదు: ఒక దానిలో నున్న పాటతీరు ఇంకొకదానిలో లేదు. దేశికవిత పండినపంటపొలము ఈ 'పద' వాఙ్మయము. వీటికి పునాది యొక్కటే: కాని రీతులు వేఱు: నడకలువేఱు (చందమామపాటలు, ఊద్పుపాటలు, తుమ్మెదపదములు - ఇవి యన్నియు ఈ కోవలోనివే.) ఈ కథ లన్నియు వీధిభిక్షుకుని దైనికసంకీర్తన గ్రంథసముదాయమున జేరి యాతని ప్రాతజోలెలో తల దాచుకొని యున్నవి. వీటి నన్నిటిని బైకితీసి, తగిన యాదరణ మొసంగి, తగు రీతిని వాటిని ప్రకటించిననే కాని యవి యాంధ్రపాఠకలోకముయొక్క గౌరవాదరములకుం బాత్రములు కావు. ఇవికూడ సున్వరూపమున వెలయునంతవఱకు మన యాంధ్రవాఙ్మయమునకు ఆశ్వాసాంతగద్యము వ్రాయలేము.

ఇట్టి వాఙ్మయమును ఆంధ్రభాషాభిమానులు అనాదృతిపాలు చేయుచున్నందువలన మన చారిత్రమున కెట్టి నష్టము వాటిల్లుచున్నదో యొక్క యుదాహరణమును గైకొని తెలిపి అంతటితో నీ వ్యాసమును ముగించెదను.

ఈ విధమైన వాఙ్మయమును గుఱించియు, దాని ప్రాముఖ్యమును గుఱించియు ఇంచుకంత వ్రాయు తలంపుతో అప్పుడప్పుడిట్టి గ్రంథములను కొనుచురాగా "సర్వాయిపాపడుకథ" అను చిన్నిపుస్తకముకూడ నాకు లభించెను. ఇది నాలుగైదుపుటలగ్రంథము. ఇది చెన్నపురి సావుకారుపేటలోని వుప్పల గవరయ్యశెట్టిగారిచే ౧౯౦౬-వ సంవత్సరమున ముద్రింపబడినది. మొదట దీనిని చదివి నప్పుడు దీనివిలువ నాకు తెలియలేదు. కాని, దక్షిణహిందూదేశ మహమ్మదీయచారిత్రమును బఠించుచున్నపుడు ఇది చాల ముఖ్యమైన దని తెలిసెను.

మొదట కథ తెలిపెదను. ఇందలి కథానాయకుడు సర్వాయిపాపడు.

పుట్టినాది జెలగామా
పెరిగినాది తాటికొండా
కిలమండు గివండ్లవాడు
ఇంటిపేరు నాళమోళ్లు
పేరు సర్దారిపాపన్న - అరాయుడూ॥

కథలో పై రీతి నీతని పుట్టు పూర్వోత్తరములు తెలుపబడినవి. కథప్రకారము ఈతడు మొదట ఆవులను మేపుకొనుచు, కల్లు గీసికొనుచు జీవితము గడపువాడు. అతని యీ గోపాలకజీవనమిట్లు వర్ణితమైనది.

ఆవులకొడ్డికాడి కొచ్చి
దొడ్డితడికె వాడు తీసెరా - అరాయుడూ॥
పిల్లంగ్రోవి వూదు తున్నదూ - అరాయుడూ॥
యెనకా యేనూరు ఆవు
ముందరామున్నూరు ఆవు
ఈని కావు వేయ పడ్డాది
కంగచేలే పరగ మేపెనురా - అమందను
జొన్నచేలే పరగ మేపెనురా- అరాయుడూ.
సకాలమ్మ గుంటకాడ
ఆవులాను నీళ్లుపెట్టి
చెట్టునీడ నిద్రబోతాడూ-అరాయుడూ॥

చెట్టునీడ నిద్రపోవుచుండిన పాపని మీదికి ఎండపొడరాగా అప్పుడు పండ్రెండుపడగల నాగుబాము వచ్చి అతనికి ఎండ తగులకుండ తన పడగ లెత్తి గొడుగుపట్టెనట. కాశినుండి రామేశ్వరము తీర్థయాత్రలు సేవింప బోవు బ్రాహ్మణు లీ వింత చూచి అతనికి రాజయోగ మున్న దని అతనిని లేపి చెప్పిరట. బ్రాహ్మణులు చెప్పిన యాజ్యోతిషము పాపని జీవితవృత్తము నంతను మార్చివేసెను. ఇంటికి వెళ్లి తల్లియైన సర్వమ్మతో తన కింక అట్టి నీచపు పనులు చెప్పవద్దనియు, భవిష్యత్కాలమున తనకు పట్టగల మహాదశకు తగిన పనులే చెప్పవలసినదనియు కోరెను. తల్లి కొడుకుల సంభాషణము ఇచట చక్కగ నున్నది: చూడుడు.

వినరా సర్దారిపాప!
పరవిద్య లెన్నియైనా
కులవిద్యకు సాటిరావు - సర్దారిపాప;
ఇంటి ఆవుల మేపు మంటాది - సర్వమ్మతల్లి
ఈతచెట్టు గీయుమంటాది - సర్వమ్మతల్లి
కాటకల్లె కట్టమంటాది - సర్వమ్మతల్లి

సమదర్శిని ఉగాదిసంచిక

ఈతకారె కట్టకుంటాది - సర్వమ్మతల్లి
ఈత బెల్లం వండమంటాది - సర్వమ్మతల్లి

తల్లిమాటలు పాపనికి రుచింపవు: పాపనిదృష్టి రాజయోగముమీద నున్నది. మొనగాడు కావలెనను దాహము అతనికి అతిశయించెను. బస్తీలు కొట్టి డబ్బు సంపాదించి మాన్యలే, మగటిమి గలమన్నీడు కావలెనని యాతని కోరిక వీరిక లెత్తుచున్నవి: తల్లితో చెప్పుచున్నాడు.

ఈదులుగీస్తే ఈండ్రవాడు
కల్లుకట్టితే గవండ్లవాడు
కత్తిపట్టితే మేదరవాడు
కుండపట్టితే కుమ్మరవాడు
మొనగాడి చట్టమెచ్చునా—సర్వమ్మతల్లి
పాళెగాడి చట్టమెచ్చునా—సర్వమ్మతల్లి

అతని వన్నియు నిపుడు పెద్దయూహలు: తన సంకల్పములను కార్యరూపమున సఫలముచేసికొనుటకు ధనము కావలెను. తల పోసినా డతడు.

ఊరు కొడితే యేమిఫలము
పల్లె కొడితే యేమిఫలము
కొడితే గోలకొండ కొట్టాలె - సర్వమ్మతల్లీ
సెల్లూరు బస్తీలు కొట్టాలె - సర్వమ్మతల్లీ
కందనోలు మహల్లు కొట్టాలె - సర్వమ్మతల్లీ
మైసూరుదేశ కొట్టాలె - సర్వమ్మతల్లీ
మీసము గిరగిర త్రిప్పె - సరదారి పాపడు.

సర్దారిపాపని పరాక్రమము సామాన్యమైనది కాదు. అతడు విక్రమించినచో నెదు రెవ్వరు నుండరు. అతని పరాక్రమక్రమ మెంత భయావహమో కనుగొనుడు:

అబ్బా! అబ్బా! పాపన్నొక్క పేరు చెపితే
పూరపిచ్చుక పాలము బారదు
పొట్టిపిచ్చుక పూరు చేరదు
కొంజాలూ కారాదు కుందు
నక్కలు నాట్యమూ త్రొక్క
పందికొక్కు డోలుకొడతాదో - వాడేటంటే
దొంతికుండలూ గంతులేస్తవీ - వాడేటంటే
పసిబిడ్డలు పాలుతాగరుగా - వాడిపేరంటే
గుఱ్ఱాలు గుగ్గిళ్లుతినవు - వాడిపేరంటే
తల్లీదర్పం వొణుకు
గోల్కొండ బస్తీ లూణుకు
సెల్లూరు బస్తీ లూణుకు
బందరు బస్తీ లూణుకు
కడపటిజిల్లా లూణుకు - వాడిపేరంటే

తరువాత పాపన్న కొంతమందిని గూర్చుకొనెను. కార్యక్రమందు దీక్ష బంట్లో 'హుషారు' కలుగుటకై కల్లు సేవించుటకై వెళ్లుచున్నా డతడు: దారిలో అపశకునము లైనవి: లెక్కచేయలేదు వాటిని బాగుగాపట్టించినాడు కల్లు. కల్లుత్రాగి వెళ్లుచుండగా అతనికి ఎరుకలనాంచారు ఎదురుపడినది: 'గెద్దబుట్ట' దింపి తనకెరుక చెప్పుమని నిర్బంధించినాడు. ప్రాణభయముచేత తుదకు అంగీకరించి గెద్దబుట్టదింపి 'ఏడు ఘడియలు గోలుకొండ ఏలుటకు పంతమున్నదనీ' కని ఆ నాంచారు ఎరుక చెప్పినది. అదివఱకే సెగలు పొగలీను అతని సంకల్పబలము అంతటితో రాజుకొనినది. ఉత్సాహముతో ఇంటికి వెళ్లి గోలుకొండ దర్బారుకొట్టవలె పైక మెక్కడ నున్నదో చెప్పలసినదని పాపడు తల్లిని నిర్బంధపెట్టెను. ధనమున్న స్థలము తల్లి ఎంతకు చెప్పక పోవుటచేత నేస్తగాండ్రచేత సిద్దెలతో నూనె తెప్పించి కోకలు చుట్టి దివిటీలు తయారుచేసి నూనెలో ముంచి వెలిగించి పైకమున్నస్థలము చెప్పినదాక సర్వమ్మను కాల్చి బాధించెను. తుదకా బాధలకు సహింపలేక తల్లి ధనమున్నస్థలము చెప్పెను. అప్పుడు పాపడు ఏడుకొప్పెర్ల ధనము లేవదీసి

పన్నెండువేలకే దండు రాణువను వెంబడి తోడ్కొని
గోలకొండాకే యుద్ధానికి ప్రయాణమైనాడు
ఈటె చుక్కలబారు ముందుగ తర్లుతు వున్నాది
కత్తులయొక్క బారు వెనుకనె తర్లుతు వున్నాది
పన్నెండు కొప్పెర్లధనము గనుకను దండుకు పంచెనురా
దండువకయునే తీసుకోనిగా ప్రయాణమైనాడు
గోలకొండకే వజ్రజాలుతే తాను బంపినాడు

గోలకొండపై యుద్ధమునకు వెడలిన పాపని దండుకు, నవాబుదండుకు ఘోరయుద్ధము జరిగెను. పాపనియుద్ధ మిట్లు వర్ణితమైనది:

దండుగా తలపట్టాలు తొడిగె సర్దారిపాపడు
కయ్యానికైతే దూకినాడుగా దండువీరుడితేమి
పాడుపాడు పాడుపాడు పాడుమంటాడు సర్దారిపాపడు
గిరగిర గిరగిర గిరమంటూ పట్టాలు తిరిగినావీ
కొట్టితేనుగా పడిపున్నావీ క్రొవ్విన దేహాలు
నరికితేను మరిపడిపున్నావి శిరసులు పేగులు
అప్పుడు తివ్వా పప్పుఅన్నమే తెప్పలుపడుతుంది
ఎగిరే పక్షి శిరస్సులాను ఎడాసందులేదు
పారేటి పోశిరస్సులాను ఎడాసందు లేదు
ఏడుగడియలు యుద్ధమాయెనూ గోల్కొండమీద

తుదకు యుద్ధమున సర్దారిపాపడు గెలిచెను: నవాబు ఓడిపోయెను. ఏడుఘడియలు గోలకొండ 'తఖ్తు' ఎక్కి పరిపాలించెను సర్దారిపాపడు. ఆ యేడుఘడియలకాలము అయినపిదప నవాబు తిరిగి సేనలను కూర్చుకొని పాపనిపై ఎత్తి వెళ్లినాడు. యుద్ధముచేసి అందు 'నిభాయించకలేక' పాపడు ఇంత పౌరుషమైన బ్రదుకు బ్రదికి,

ఇకను చేతు వకరేరేతులో చావకేటికండీ
బాకేపైకి ఎగరవేసిగా రొమ్ము వొగ్గినాడు
గరగర గరగర గరమంటూను బాకువచ్చినాది
రామారామా రామా అంటూ ప్రాణం విడిచాడు

ఇంతటితో పాపనికథ సమాప్తమైనది. పశువులను గాచుకొనుచు, కల్లు గీసికొను సామాన్యుడు పాపడు అసాధారణవిక్రమమును నెఱపి, తురకదండు నోడించి, గోలకొండపట్టణము వశముచేసికొని గద్దెయెక్కి పరిపాలనముచేసినాడు! ఆ యేలుబడి ఏడుగడియకాలమే యగు గాక! ఎట్టి పౌరుషవంతుడు!--తుదకు ఓటమి సంభవించి చావవలసివచ్చినది. చావు ఎప్పటికైన పుట్టినవారి కెల్లరికి నున్నదే. సమయము వచ్చినప్పుడు చచ్చుటకైన వెనుదీయ లేదు. ఇట్టి పౌరుషవిక్రమములు నెఱపినాడు: గమళ్లకుల మైనను చచ్చుట కూడ ఎట్లో తెలిసినవాడు: పుట్టి యింత బ్రదుకు బ్రదికినందుకు చావుకూడ గౌరవమైన చావు చావవలెను: గౌరవప్రదమైన చావు చచ్చుట ఎట్లో తెలిసినవాడు గనుకనే సంకల్పములను సఫలము చేసుకో గలిగినాడు. దానంజేసియే అతడన్న ప్రజలకు భక్తిగౌరవములు. అతడు పొందిన పదమున, చచ్చిన చావును గమనింప ప్రజాహృదయము ద్రవించినది. అందువలననే కథకుడనుచున్నాడు.

వీరస్వర్గము పోయినాడుగా సర్దారిపాపడు
పాపడియొక్క వీరస్వర్గం పాడించీ విన్న
పాడినవారికి విన్నవారికి తొలగును దోషంబు

అని.

సర్వాయిపాపడికథ యిది: తల్లి సర్వాయి కొడుకు గనుక సర్వాయిపాపడని పేరు వచ్చియుండును. ఇది యీరీతినేకాక మఱి యొకరీతినికూడ గన్పట్టుచున్నది. ఈ పదము బళ్లారిలో ఒక 'బోయి' పాడుచుండగా విని ౧౮౭౯-వ సంవత్సరమున జే. యే. బోయిల్ దొరగారుకూడ ఆనందించి ఆంధ్రదేశములోని 'ఫోక్ సాంగ్సు' (కార్మిక గీతములు) అనుపేరుతో ఒక చిన్న వ్యాసమును 'ఇండియన్ ఆంటిక్వెరీ' పత్రికకు వ్రాసియున్నారు. ఆవ్యాసమునందు వారు ఈ పాటకు సంబంధించిన మూడుపట్టులు మాత్రమే పొందుపఱచి యున్నారు. అందు మొదటిది తల్లిదగ్గఱ నుండి పాపడు శెలవు తీసికొను సందర్భము:

తల్లికొలువుకు వడిగ వెళ్లెను
తల్లికి దండం [పెట్టి] నిలిచెను
ఏరుకట్టి వ్యవసాయము, అమ్మ
ఎంగిలి ముంత ఎత్తలేను
కొడతాను గోలకొండ పట్టనము
ఢిల్లికి మొజార్ నవుతాను నేను
మూడుగడియల్లో బందరు కొడ్తాను
మూలకోట కందనోలు చూచి
బంగరుకడియాల్ పెట్టుదును
మన కంత బంట్రోతుతన మేల ?

రెండవది పాపనిపేరన్న గల భయమును వర్ణించుపట్టు:

అదుగో! పాపడు వస్తాడంటే
కుందేళ్లు కూలబడెను
లేడిపిల్లలు లేవలేవు
పసిబిడ్డలు పాలుత్రాగవు
నక్కలు సింహాలు తొక్కుళ్లాడును

మూడవది పాపడు తాగినకల్లు వర్ణించు సందర్భము:

పాపడు తాగెడి కల్లూ
ఏతాటి ఏతాటి కల్లు?
వ్రేలుపెట్టితే వ్రేలుతెగును
దివిటీపెట్టితే భగ్గునమండును
త్రాగటప్పుడు తీయగవుండును
త్రాగినవాణ్ని లేవనివ్వదు
లేచినవాణ్ని పోవనివ్వదు
పాపడు తాగెడికల్లూ
ఏతాటి ఏతాటి కల్లు

ఆ దొరగారి కీపాట సంపూర్తిగ దొరకలేదట. పైపట్టులు చూచిన ఇది దత్తమండలములందంతట వ్యాపించియుండినట్లు కనబడును. కొన్నికొన్నిచోట్ల నడక సరిగ నడవకపోవుటవలన పదములు తప్పులుగనున్నట్లు తోచును. దీనికి వేఱువేఱు పాటకులనుండి సరియైన ప్రతులు వ్రాయించి, వాటిని పరిచూచి సరియైన పాఠమేర్పఱచి చక్కగ ముద్రించి ప్రకటింపవలసిన బాధ్యత ఆంధ్రులపై గలదు.

ఇంతవఱకు సర్వాయిపాపని కథనుగుఱించియే వ్రాసితిని గాని దాని ప్రాముఖ్యము గాని, చారిత్రకముగ దాని విలువ కాని తెలిపియుండలేదు. ఇక దానిని వివరించెదను.

సర్వాయిపాపడు ఔరంగజేబు పాదుషా యంత్యకాలమున నున్నవాడు. ఇతడు పాదుషా యవసానకాలమున అతని రాజ్యములోని హైదరాబాదు- వరంగల్లు ప్రాంతదేశముపై దాడివెడలి కోటలను ముట్టడించుచు, నగరములను కొల్లగొట్టుచు వచ్చినందున ఔరంగజేబు-పాదుషాచరిత్రమును వ్రాయునపుడు మహమ్మదీయచరిత్రకారు లితనిచరిత్రమునుకూడ వ్రాయక తప్పినదికాదు.

సమదర్శిని ఉగాదిసంచిక

సర్వాయిపాపనికథలోని సత్య మరయుటకు మహమ్మదీయ చరిత్రకారులు వ్రాసియుంచిన చరిత్రములే కాని మన కితరాధారములు లేవు. మనకు సర్వాయిపాపని గుఱించి పాడబడు పాటలు సంపూర్తిగ అయిదాఱయినను దొరకుచో వీటిని మహమ్మదీయ చరిత్రములను బరిశీలించి సత్యమును తేల్చుటకు అవకాశమెక్కువయుండును. మహమ్మదీయుల కోటలను ముట్టడించి వారి నగరములను దోచుకొని, వారి రాజ్యమున కలజడి గలిగించినవానిని గుఱించి మహమ్మదీయులు అతడు బందిపోటుదొంగయనియు, ప్రజలను హింసించువాడనియు ఏమేమొ వ్రాసినారన్న అందు వింత యేమియులేదు. వారు వ్రాసినట్లు నిజముగా అతడు దొంగయేనా యని మనము విచారింపవలసి యున్నది. కాని హిందూదేశముయొక్క మధ్యయుగచారిత్రమును బరిశీలించినచో అప్పుడు నీతియు రీతియు గలిగి మెలకువతో ఎవ్వడు పదిమందిని జేరదీసి పదియూళ్లను జయింప గలిగెడువాడో వాడే దొరయని తెలియును. ఇట్లు కోటలను ముట్టడించియు, పట్టణములను దోచుకొనియు, కేవలము ప్రజోపద్రవము కలిగించుటయే పరమావధిగా బెట్టుకొనక ఎవ్వడు కోటలను గట్టి పాళెగాడై, సంస్థానసంస్థాపకుడై రాజధర్మమును వెలయించుచువచ్చెనో వాడే రాజు. ఆదినములలో బలమున్నవానిది రాజ్యముగ నుండెను. ఆకాలమట్టిది. దొంగలే దొరలు: దొరలే దొంగలు, కాని వారిరువురను వేఱుపఱచు ముఖ్యలక్షణము లివి: ఒకరు తమ కణకువయైన దేశమున ధర్మమును పాటించి ప్రజాహితము సేయువారు: వీరు దొరలు; ఇక రెండవవారు తమ కణకువయైన దేశమునగూడ పైవిధులను బాటింపక స్వలాభపరాయణులై దోచుకొనుచు ప్రజలను హింసించువారు. సర్వాయిపాపడు దొంగయో దొరయో మనము నిర్ణయించి చెప్పుటకు తగిన యాధారములు లేవు. అతడు నిజాంరాజ్యమందలి 'భోనగిరి' పరగణాలో "షాహాపుర" దుర్గమును కట్టించి, దానిని తనకు ప్రధానస్థలము చేసికొన్నవాడు: పిదప అతడు తాడికొండ దుర్గమునుకూడ నిర్మించెను. ఈదుర్గములకు తా నధిపతియై మహమ్మదీయరాజ్యముపై దాడివెడలి వారి కుపద్రవము కలిగించుచు వచ్చెను. దుర్గములను నిర్మించి, దుర్గములను సాధించి రాజ్యమును విస్తరింపజేసికొన బ్రయత్నించినవాడు దొర కాక దొంగ యెట్లౌను? అయితే అతని ప్రజాపాలన మెట్లుండెడిదో మనకు తెలియదు. సర్వాయిపాపని కథలను (పాటలు - పదములు) మన మెంత ఎక్కువగను, సంపూర్తిగను సంపాదింపగలిగిన అతని చారిత్ర మంతస్పష్టముగ తెలియుట కవకాశము కలుగును. ప్రజాదరణ లేక క్రమక్రమముగ వీధిభిక్షుకుల నోళ్లలో హరించిపోవుచున్న యీపాటలను చరిత్రాభిమానులు మేల్కొని ఎంతత్వరితముగ సంరక్షించిన దేశచరిత్రమున కంతలాభము లేనిచో చరిత్రమునకు నష్టము వాటిల్లు నని వేఱె చెప్ప నక్కఱలేదు.

సర్వాయిపాపని గుఱించి మహమ్మదీయ చరిత్రకారులు చెప్పు సంగతులకును మనకు దొరకిన పాటలోని సంగతులకును కొన్నికొన్ని వ్యత్యాసము లగుపడుచున్నవి. పాటప్రకారము ఇతడు పుట్టినది బెలగాము. కాని మహమ్మదీయచరిత్రములు చూచిన

నీతని జీవిత కథలో వెలగాముప్రసక్తియే రాదు. పాటలో ఇతడు పెరిగినది తాటికొండ యనియు, ఇతనికులము గమళ్లవాడనియు, తల్లి సర్వమ్మ అనియు గలదు. చరిత్రమున (చరిత్ర మనగా ఇచట మహమ్మదీయులు వ్రాసినచరిత్రమని యర్థము చేసికొనునది.) తాటికొండలో ఈతనికి గావలసినవారు చాలమంది యుండినట్లును ఆదుర్గము నీతని క్రిందనే యుండినట్లును తెలియును. చరిత్రకూడ ఈతడు గమళ్లవాడే యని చెప్పుచున్నది; కాని యది తల్లిపేరు చెప్పుటలేదు. పైపెచ్చు అది సర్వాయి, పాపరా('పాపరా' అనియే మహమ్మదీయచరిత్ర లీతనిం బేర్కొనుచున్నవి) అను పేరు గలవా రిరువురు మనుష్యు లున్నట్లు చెప్పును. ఇది పొరపాటని నా యూహ. కథలో పాపనితల్లిపేరు సర్వమ్మ యని స్పష్టముగ జెప్పబడినది, సర్వమ్మనే సర్వాయి అనియు అనవచ్చును. ఇట్టి రూపాంతరములు తెలుగుదేశపు స్త్రీలపేర్లలో మనము చాల గమనింపవచ్చును. 'సర్వాయి' కొడుకు గనుక పాపనికి సర్వాయిపాపడని పేరు వచ్చియుండునే కాని మహమ్మదీయ చరిత్రకారులు చెప్పినట్లు సర్వాయి, పాపడు అనువార లిరువురు లేరని నాయూహ. చరిత్రకూడ ఇతడు మొదట కల్లుగీసికొనువాడనియు, తరువాత కొంతమంది నేస్తకాండ్రను జేర్చి ఇట్టిముంఠగములు సాగించె ననియు చెప్పుచున్నవి. ఇతని ధనలాభమును గుఱించికూడ చరిత్రమున గలదు. ఇందునుగురించి చరిత్ర యిట్లు నుడువుచున్నది. పాపనికి వితంతువైన యొకసోదరి యుండెనట, అమె చాల ధనవంతురాలట. ఎప్పుడో యొకప్పు డామె ధనముపై పాపనికన్నుపడుట తటస్థించెనట. ఆధనమును తనకిమ్మని పాపడామెను వేధించెనట. ఎంతకు ఆమె ధనమియ్యకపోగా పాపడామెను అత్యంతదారుణముగను, క్రూరముగను హింసించి, ఒడలంతయు కాల్చి తుదకు ఆధనమును గైకొనెనట; దానితో సైన్యములనుజేర్చి తాను నాయకత్వమునువహించి మహమ్మదీయ రాజ్యముపై దండయాత్రలు సాగించెనట; కాని పాపడు తల్లినే హింసించి ధనము గైకొన్నట్లు పాటలో కలదు. పాటలో ఇతడు గోలకొండను ముట్టడించి, దానిని పరిపాలించుచుండిన నవాబును జయించి, ఏడు ఘడియలకాలము గోలకొండగద్దెపై నెక్కి రాజ్యముచేసె నని కలదు. చరిత్రమున ఇతడు గోలకొండ రాజ్యమును జయించి యేలుటకాదుగదా, తుదకు గోలకొండ ప్రసక్తియైన లేదు. అందీతడు వరంగల్లు ముట్టడించి జయించెనని కలదు ఒకవేళ మనము పాటలో 'గోలకొండ'కు బదులుగ 'వరంగల్లు' ను చేర్చుకొనవలసియుండునేమో. పాటలోని 'ఏడుఘడియలు' అనునది మనము నిజముగా ఏడుఘడియలేయని విశ్వసింప నక్కఱలేదు. ఏడుఘడియలకాలము మాత్రమే రాజ్యముచేసె ననుసంగతి ఎప్పటికిని విశ్వసనీయ మైనది కాదు. ఏడుఘడియ లనుదానిని అత్యంతస్వల్పకాలము అనుటకు గుర్తుగనే మనము గైకొనవలసియుండును. పాటకు చరిత్రకు ఇంకొక్కవిషయమున మాత్రము వ్యత్యాసము కలదు. మహమ్మదీయసైన్యములు పాపని ఓడించి యతనిని చెఱబట్టెననియు, తుద కాతనిని తురకప్రభువులు ముక్కలు ముక్కలుగ చెండి, హైదరాబాదు కోట గుమ్మమునకు వ్రేలగట్టిరనియు చరిత్ర చెప్పుచుండ, మహమ్మదీయులచే ఆత డోడిపోయె ననియు, ఓటమి గలిగినపిదప నింత పౌరుషముగ బ్రదికినగాడను జీవముతో శత్రుహస్తముల బడరాదని పాపడు తనకుతానే బాకుతో పొడుచుకొని మరణించె ననియు పాట చెప్పుచున్నది. ఇందేది నిజమో దైవమునకెఱుక: ఈరెంటిని పరస్పరవిరుద్ధములుగాకుండ సమన్వయము చేయదలచినచో నిట్లు చేయవచ్చును. పాపడు మహమ్మదీయులచే పరాజితుడై చెఱబెట్టబడిన పిదప బాకుతో పొడుచుకొని మరణించియుండవచ్చును. కాని మహమ్మదీయులు, తమ్మాతడు పలువిధముల పలుమాఱులు వేధించియుండుటచేత, కసితీఱక ఆచచ్చినవానినే తుండెతుండెములుగ నఱికి ఆతనిని హైదరాబాదు కోటగుమ్మమునకు వ్రేలగట్టి యుండవచ్చును. మహమ్మదీయులు చచ్చినవారినిగూడ ఇట్లు చేసిన సందర్భములు చరిత్రమున లేకపోలేదు. మహమ్మదీయ చరిత్రకును, మన పాటకును గల వ్యత్యాసములను దెలిపితిని. ఇంక మహమ్మదీయ చరిత్రముల ననుసరించి తెలియనగు పాపని జీవితమును సంగ్రహముగ నిందు పొందుపఱిచి యింతటితో నీ వ్యాసమును ముగించెదను.

పాపరాయడు కల్లుగీయు గమళ్లవాడు. అతనికి చాలధనము, ఆస్తిగల ఒక వితంతుసోదరి యుండెను. ఇత డొకనా డామెను చూచుటకు వెళ్లెను. నాలుగైదుదినము లామెయింట నున్నతరువాత అతనికళ్లు ఆమెధనముమీద ఆస్తిమీద పడెను. కొంతమంది స్నేహితులను జేర్చుకొని అత డామెను అత్యంతక్రూరముగాను, దారుణముగాను హింసించి, యొడలు కాల్చి ఆమెదగ్గరనుండి ధనము, నగలు అన్నియు దీసికొని, దానితో కొంతమంది కాలిబంటులనుజేర్చి, దారులుకొట్టి ప్రయాణికులను దోచుకొని చుట్టుపట్ల దేశమును కొల్లగొట్టజొచ్చెను.

ఫౌజుదారులు, జమీందారులు ఆతనిదుండగములను జూచి యాతనిని చెఱబట్ట నిశ్చయించిరి. ఏవిధముననో వారినిశ్చయ మీతనికి తెలిసి అతడు "కొలాస్" జమీందారు వెంకటరావుయొద్దకు పాఱిపోయి అతని కొలువులో కుదిరెను. కొంతకాల మైనపిదప ఇతడు ఆ జమీందారు కొలువులోనే యున్నమఱియొకనితో చేరి జమీందారుని యనుమతిగాని, యాజ్ఞగాని లేకయే తనంత దానే దోపిడి మొదలిడెను. వెంకటరా విది తెలిసికొని వారిని పట్టి బంధించి కారాగారమున నుంచెను. కాని వెంకటరావు కుమారున కొకప్పుడు జబ్బుచేయగా, ఆయనభార్య కుమారుని యారోగ్యము కుదురుపడినచో ఖైదీలను విడిపించెదనని, తుదకు వారినందఱిని విడిపించెను.

పాపరాయడు నల్గొండపరగణా భోనగిరి సర్కారులోని 'షాహాపురము'నకు వెళ్లి అక్కడ "సర్వా" అను మఱియొక దుండగీనితో గలిసి, మఱల కొంతమందినిజేర్చి షాహాపురమునొద్ద గుట్టమీద నొక మట్టికోట కట్టెను. ఆదుర్గమును, అది యున్నతావును చాల దిట్టమైనవి. అంతటినుండి యాతడు చుట్టుపట్ల దేశమును దోచుకొన మఱల ప్రారంభించెను. షాహాపురమునకు ఏడెనిమిది క్రోశముల దూరముననున్న కుల్పాల్ పరగణాఫౌజుదారు కొంతసైన్యమిచ్చి కాసింఖాఁ ఆఫ్ఘను అనువానిని అతనిపై బంపెను. ఈ సైన్యమునకును, పాపనికిని అప్పుడప్పుడు పోరాటము సంభవించుచుండెడిది. ఇదేతరుణమున కుల్పాల్ పరగణాకు సంబంధించిన యొక గ్రామమును పాపడుపట్టుకొనెను. ఈతడవ కాసింఖాఁ పాపనిసైన్యములపై బడి చాలమందిని హతముగావించి, పాపని తఱుమగొట్టెను. కాసింఖాఁ ఇంకను అతనిని వెంబడించుచుపోగా ఒకగుండుదెబ్బ

తగిలి యాతడు ప్రాణములు విడిచెను. నాయకుడు నేలనొరగినపిదప తురకదళము గచ్చువిచ్చై చెదరిపోయెను. మహమ్మదీయులింతటితో నిస్పృహులై యూరకుండలేదు. మఱియొక తడవ వారుదండెత్తివచ్చి పాపని, 'సర్వా'ను షాహాపురదుర్గమమున రెండునెలలవఱకు ముట్టడించిరి; కాని పాపరాయడు తప్పించుకొని పోయెను. అప్పుడు తురక లామట్టికోటను నాశముచేసిరి.

తురకదళములు వెళ్లిపోయినపిదప పాపరాయడు 'సర్వా'యు తిరిగివచ్చి షాహాపురములోనే ఈతడవ మట్టికోటకు బదులుగ రాతితోను, సున్నముతోను ఒకక్రొత్తకోట కట్టి, ఫిరంగులు మొదలైన యుద్ధసామగ్రి నందు నెక్కొలిపిరి. పాపరాయడు తిరిగి దోపిడి యారంభించెను. ఈతడవ అతడు షాహాపురమునకు పదునైదు,ఇరువది క్రోశములదూరమున నున్న దేశమునంతను దోచుకొనెను. ఈ దేశములోని ప్రజలు పాపరాయని పట్టి శిక్షించుటకు దగుసాధనముల నరయవలసిన దని ఔరంగజేబు ఫాదుషాను ప్రార్థించిరి. ఫాదుషా రుస్తుందిల్ ఖాఁ అనునతనిని హైదరాబాదు సుబేదారుగానియమించి, పాపరాయని పట్టుకొనవలసినదని యతని నాజ్ఞాపించెను. రుస్తుందిల్ ఖాఁ (ఈతనిపేరు కొన్ని చరిత్రములలో పుర్ దిల్ ఖాన్) అని కలదు. తన సైన్యములను గొన్నిటిని పాపరాయనిపై బంపెను. కాని యవి యోడిపోయిన పిదప సుబేదారే స్వయముగ నాయకత్వము వహించి షాహాపురదుర్గముపై నెత్తివెళ్లి దానిని రెండు మూడు నెలలు ముట్టడించెను కాని కోట పడలేదు. రుస్తుందిల్ ఖాఁ పాపనినుండి బహుమతివడసి వెడలిపోయెననియు, దానిని లంచమన్నను, కప్ప మన్నను పాపడు మఱల నెప్పుడు అట్టి దానిని సుబేదారు కిచ్చియుండలేదనియు, రుస్తుందిల్ ఖాఁ వెడలిపోయిన పిమ్మట కూడ పాపడు తన యాటలను సాగించుచునే యుండెననియు కొన్నిచరిత్రలు చెప్పుచున్నవి. పుర్ దిల్ ఖాఁ సైన్యములతో వచ్చి షాహాపురదుర్గమును ముట్టడించి 'సర్వాని' ప్రాణోపద్రవకరముగ గాయపఱిచెను కాని తుదకు ఆసేనాధిపతియే హతుడయ్యెనని మఱికొన్నిచరిత్రలు తెలుపుచున్నవి.

అటుతరువాత పాపరాయడు యుద్ధసామగ్రిని, సైన్యములను అభివృద్ధిచేసికొని కోటలు సాధించుటకు బూనుకొనెను. ఔరంగజేబు ఫాదుషా మరణానంతరము (క్రీ. శ. ౧౭౦౭) అతని కుమారుడు 'కాంబక్ష్' విజాపుర, హైదరాబాదు రాజ్యములకు పాలకుడయ్యెను. అతడుకూడ పాపరాయని అణచుట కంత గొప్ప ప్రయత్నములు చేయలేదు. అయినను ఎవరో యొకరి సైన్యాధిపత్యమున 'తురకదళములు' అడపా, తడపా, పాపనిమీదికి వచ్చుచునే యుండెను. ఇట్టి 'తళ్ల'లో తురక లొకసారి 'షాహాపుర' దుర్గమును కూడ ముట్టడించిరి. కాని ప్రయోజనము లేకపోయెను. ఇట్టి యుద్ధములలో సాధారణముగ తానే జయించుచుండుటవలనను, కాంబక్ష్ కూడ తన్నదుర్కొనుటకై తగినన్ని గట్టి ప్రయత్నములు చేయకపోవుటవలనను పాపరాయనికి మఱింత ప్రోత్సాహము కలిగి, అతడు షాహాపురమునకు ముప్పదిమైళ్లదూరమున నున్న వరంగల్లుపై నెత్తివెళ్లెను.

క్రీస్తుశకము ౧౭౦౮వ మొహరం పండుగలలో పదవనాడు పాలకులైన మహమ్మదీయులును, పాలితులైన హిందువులును గూడ వేడుకలలోను వినోదములలోను తన్మయులై కాలము బుచ్చుచుండగా, రెండుమూడువేల కాల్బలముతోను, నాలుగయిదువందల గుఱ్ఱపు దళముతోను పాపరాయడు ఓరుగల్లు కోటయొద్ద ప్రత్యక్షమై తన రాక పట్టణములో తెలియకుండుటకై పట్టణములోనికి వెళ్లు దారు లన్నియు మూసివేయించెను. తెల్లవారక పూర్వమే గుఱ్ఱపు దళము పట్టణమును ముట్టడించు కార్యమున నుండ, కాల్బలము కోటగోడల నెక్కి దానిని సాధింపజొచ్చెను. అనతికాలముననే కోట పాపరాయని స్వాధీనమయ్యెను. లక్షలకొలది రూపాయల ఆస్తియు, నగదును, సుప్రసిద్ధములైన ఓరుగల్లు తివాసులును దోపిడికాండ్ర వశమయ్యెను. స్త్రీలును, పురుషులును, పిల్లలును కలసి ౧౨,౦౦౦ల మంది చెఱబెట్టబడిరి. ఈఖైదీలలో వరంగల్లు కాజీ మహమ్మదు సయ్యదు భార్యయు, కూతురును గూడ నుండిరి. మహమ్మదు సయ్యదు భార్యను తన కుంచుకొని, పాపరాయడు ఎనిమిది తొమ్మిది సంవత్సరముల వయస్సుగల యాతనికూతురిని ఆటపాటలునేర్చి వారి వృత్తి నవలంబించుటకై వేశ్యల కొసంగెను.

తరువాత పాపరాయడు హైదరాబాదునకు పదునాఱు క్రోశములదూరమున నున్న భువనగిరి (బోనగిరి)పై వెళ్లెను. అక్కడ పట్టణమును, పేటనుగూడ దోచుకొని అతడు అటనుండి రెండుమూడువేలమంది స్త్రీపురుషులను ఖైదీలుగా గొనిపోయెను. పిదపనితడు షాహాపురమునకు నాలుగు క్రోశములదూరమున నున్న తరికొండ (తాడికొండ) దగ్గఱ మఱియొకకోట కట్టెను. ఆకోటలో గూడ ఆతడు గొప్పసైన్యము నుంచి, చాల యుద్ధసామగ్రిని జాగ్రత్తపఱిచెను.

నిరాటంకముగను, యథేచ్ఛముగను తనదోపిడులు సాగించునీ పాపరాయని యుద్ధతికి తాళలేక వరంగల్లు ప్రాంతములవారు స్వయముగ సైన్యములతోవచ్చి అతని నణచవలసినదని ప్రార్థించుచు డిల్లీచక్రవర్తియైన బహదూర్ షాకు మహజరు పంపుకొనిరి. సామ్రాజ్యసైన్యమును దీసికొని స్వయముగ నాయకత్వము వహించి, యొక కల్లుగీసికొనువానిపై దండెత్తివెళ్లుట తనవంటివానికది గౌరవప్రదముకాదనియు, తన ప్రతిష్ఠ కది భంగకర మనియు జెప్పి బహదూర్ షా చక్రవర్తి యుక్తిపరుడును, చుఱుకైనవాడునగు యూసఫ్ ఖాన్ 'రుజ్ బిహానీ' అనువానిని పాపరాయని అణచుటకై పంపెను. యూసఫ్ ఖాన్ సైన్యములతో దనపై కింకను రాకపూర్వమే పాపడు షాహాపురదుర్గమునకు ఎనిమిదిక్రోశముల దూరముననున్న 'కుల్పాల్' నగరమును ముట్టడించెను. ఇంతలో తురకదండొకటివచ్చి యాతని కపారనష్టము కలిగించి యాతనిని షాహాపురమునకు తఱుమగొట్టెను.

షాహాపురమున నొకప్పు డాతడు లేనిసమయమున కోటలోని ఖైదీలు కొందఱు చెఱనుండి విడివడి కోట స్వాధీనముచేసికొనిరట. గ్రామాంతరమునుండివచ్చి పాపరాయడు మరల తనకోటను స్వాధీనపఱచుకొనుటకై దానిని ముట్టడింపవలసివచ్చెను; ఈసమయముననే కుల్పాల్ ప్రాంతములనుండి యూసఫ్ ఖాన్ సైన్యములుకూడ ఆతనిపై నెత్తివచ్చెను, పాపడు ఇవతల ఈదళములతోపోరాడవలసివచ్చినకారణమున షాహాపురదుర్గమును వశపఱచుకొనజాలక పోయెను. షాహాపురము శత్రువులకు వశమయ్యెను. షాహాపురదుర్గమున ఖైదీల'విత్తూరి'రేగి కోట వారిస్వాధీనమగుటకును, సరిగా పాపడు తన

[illegible]

[illegible]

THE PHOTO NEWS AGENCY

HOME TRADE

and Press Photographers

26, General Patters Road, Mount Road, Madras

ALL KINDS OF PHOTOGRAPHIC WORK UNDERTAKEN

PRIVATE SITTINGS AND GROUPS
ENLARGEMENTS A SPECIALITY

Expert execution, prompt attention moderate charges, satisfaction guaranteed.

CALL OR PHONE No. 3891

అమరావతీ స్తూప చిత్రములు

నెం. 2 రు.

సహా శ్రీప్రెసెస్ (రిజిష్టరు)

రబ్బరుస్టాంపులకు రజత పతకముల నున్నానపత్రము లను నొసగబడినవి.

కేటలాగునకు వ్రాయుడు.

ఏజంట్లు కావలయును.

A. A. MOHAMED ISMAIL & CO.,
No. 6, Nandappa Chetty Street,
KOTHAWAL BAZAAR,
MADRAS.

కార్ఖానా:—

మదరాసు రబ్బరుస్టాంపు కంపెని

తపాల పెట్టె 74 మద్రాసు.

1890

సభ్యతకునకు, పనితనమునకు, అందము నకు, మెఱుగునకు, సుప్రసిద్ధమైన

నగల దుకాణము

కోటా. మునిరత్నము శెట్టి అండ్ సన్సు,

217, మద్రాసు.

సీమకపలాలు

(DIAMONDS)

మేలైనవి, చౌకైనవి, మొదటితరము,

క్రొత్తమోస్తరు పట్టెలుతీర్చినవి ఎల్లప్పుడు

సిద్ధముగానుండును.

టి. ఆర్. జోషి అండు సన్సు,

మదరాసు.

TOWER BRAND
MADRAS
SNUFF

గోపురము మార్కు మద్రాసు నస్యము

రూ. 3-0-0

రూ. 0-12-0

రూ. 0-4-0

రూ. 3-0-0

T. PALANI & Co.,
7, Sunkurama Chetty St.,
MADRAS.

టి. పళని అండు కో,

జయప్రదమగు సాంఘిక సమావేశములకు

హారిసన్సు

దక్షిణ ఇండియాలో సకల విధములైన

కేకులకు

ప్రతి ప్రయోజనమునకు అవసరమగు వివిధ రీతుల

మిఠాయాలకు

మిక్కిలి రుచికరములగు భక్ష్య విశేషములకు

సాటిలేని కింపైన రొట్టెలు, బిస్కట్లు, బన్నులు వగైరాలకు పెట్టినదిపేరు

డాబామీద ఫలహారశాల, ఉల్లాసకరమగు భోజనశాల, మేలురకము

పైనలుంగల బాగు కలవు. మేడమీదనున్న పూలతోటలో టీ

పార్టీలు చేయబడును. ప్రతి బుధ శని వారములయందు సంగీత

వినోదము జరుగును.

రుచికరములగు వస్తువులు వేసవికి తగినట్లు వివిధ గసములయందు

లభించును.

సాధారణముగ దక్షిణ ఇండియాలో ప్రాతఃకాలపు ఫలహారపు

విందులు, టీ, డిన్నర్, తోట విందులు యున్నగునవి జయప్రదముగ

కొనసాగిన యెడల తప్పక సదరు

పాకకర్మ

హారిసన్ వారిదే

ఈ విఖ్యాతి హఠాత్సంభవము కాదు. అనుభవము, సామర్థ్యము,

ఆధారము, సేవ మున్నగు సర్వ సాధకములవలన హారిసన్ వారి

పాకము జయప్రదమగుచున్నదని అందరు ఎరుగుదురు.

మీ కవసరమైనను విందు చేయదలచినయెడల గొప్పదైనను స్వల్పమైన

దైనను పాకకర్మను మమ్ము చేయనిండు. మీరు సంతసింతురు. మీ

యతిథులు ఆనందింతురు.

యూరపియను పద్ధతినైనను భారత సదాచార సాంప్రదాయకముగ

నైనను పాక మొనరింపబడును.

మీరు మదరాసుకు వచ్చునపుడు మీ భోజన ఫలహారాదులనెల్ల

హారిసన్సులో కావించి యానందింతురు.

(ఫోను నెం. 2091)

హారిసన్ అండ్ కో, (దక్షిణ ఇండియా యందలి సుప్రసిద్ధ పాక భవనము) **168, బ్రాడ్వే మదరాసు.**

ది ఇండస్ట్రియల్ అండ్ ప్రూడెన్షల్ అస్స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.,

హెడ్ ఆఫీసు,

జహాంగీర్ వాడియా బిల్డింగ్, ఫోర్టు, బొంబాయి.

అధ్యక్షుడు

ది ఆనరబిల్ సర్ లాలూభాయ్ శామల్‌దాస్, సి. ఐ. ఇ. (అధ్యక్షుడు)

ఈ కంపెనీ 14 ఏండ్ల క్రితము స్థాపింపబడినది.

స్వల్ప ప్రారంభములో క్రమక్రమముగ సుస్థిరాభివృద్ధి పొంది యిప్పుడు ప్రబలమగు భారత భీమా కంపెనీ యైయున్నది.

ప్రతి సంవత్సర మిప్పుడు రూ. 25 లక్షల భీమా వ్యవహారమును జరుపుచున్నది.

భీమా కంపెనీలు యీ దేశమునందు క్రమముగ జాతీయ సంస్థలుగ నభివృద్ధి చెందుచున్నవి.

పారిశ్రామిక వైజ్ఞానిక వర్గములు తమ శక్తికొలది తదభ్యుదయమునకు దోహద మొసంగుచున్నవి.

జీవితపు భీమాపాలసీ స్వీకరింప దలచువారికి పారిశ్రామిక వైజ్ఞానిక వర్గములు సంతోష పూర్వకముగ నలయు సహాయ మొసంగ నాయత్తములై యున్నవి.

నారాయణదాస్ గిరిధరదాస్

స్థానికాధికారులు

నెం. 10, మెక్లీన్ వీధి, మదరాస్.

రెడ్డి రంగమ్మ

గుడిపాటి వేంకటాచలము పంతులుగారు, బి. ఏ., ఎల్. టి.,

ఆరోజు చేలు విపరీతంగా పండడంచాత వీరారెడ్డికి యీడువే లమితంగా లాభ మొచ్చింది; యింటిల్లిపాదీ సంతోషంతో అమ్మవారికి పుర్సనాలు జరిపారు. వీరారెడ్డి మలాకీమాత్రమే యాబైరూపాయలిచ్చి, చెన్నపట్నం కొత్తరకంది, అద్దిగ చేయించాడు తనభార్యరంగమ్మకి; చెల్లెలు జానకమ్మకి పట్టంచుచీరె పెట్టాడు; పాడికి యెర్రమచ్చల ఆవుని కొని మందలో చేర్చాడు. ప్రతిమాఘమాసంలోనూ తిరనాళ్లకు సెల్లూరు వెళ్లడం మామూలు వీరారెడ్డికి. యీతడు రంగమ్మని కూడా రమ్మన్నాడు. యిదివరకూ చాలసార్లు అడిగాడు కాని అతనితల్లీ రంగమ్మా యిద్దరిదగ్గిర్నించీ వొచ్చాయి అభ్యంతరాలు. పల్లె కదిలి ఆడకూతురు బస్తీకి పోవడమంటే యేదో భయమూ, కొత్తదనమూ, అమర్యాదా. తాను పుట్టినవూరూ, అత్తవారివూరూ, మధ్యనున్న రెండుచిన్నపల్లెలూ, యీ నాలుగే రంగమ్మ భూగోళం. పట్టణాల్లో జరిగే దొంగతనాలూ, నాటకాలూ, మోసాలూ, మోటార్లూ, తాగుళ్లూ, బయస్కోపులూ, సోడాలూ, పోడాలూ, అన్నీ వినికిడిగా తెలియ వొస్తోవుంటాయి ఆవూరు.

భార్యాభర్తా పదిమైళ్లునడిచి, మోటారుబస్సుకోసం గోడ్డుపక్కన నుంచున్నారు. రెడ్డికి ప్రయాణాలూ, అనుభవాలూ మామూలే; కాని యిందేమి జరుగుతుందో, యేమితమాషాలు చూస్తామో ననే ఆశతో, రంగమ్మమనసు గంతులేస్తోంది. బొయ్యిమని వూత్తో, పెనురాక్షసుడివలె, వెనక పొగలు లేపుకుంటో, వొచ్చి నిలిచింది మోటారుబస్సు. బండీ నిండివుంది. ఆదదని డ్రైవరు పక్కన కాళీచేసి, కూచోమన్నాడు. రంగమ్మ వీరారెడ్డివంక చూసింది రమ్మని. అతనూ యెక్కబోతోంటే,

"యెక్కడెక్కుతావు? వెనక్కిపో. నీపెళ్లాన్నెవరూ యెత్తికెళ్లరు." అని యెదురుత్తరంగా అన్నాడు దబ్బులసంచీవాడు. రంగమ్మ నాళాల్లోని రెడ్డిరక్తం ఒక్కదూకుదూకింది. కొంచెం అమర్యాదగా గొంతెత్తితే ఒక్కగుద్దుతో యెద్దువంటి వాలెగాణ్ణి కిందకూల్చే వీరారెడ్డి- మోటారువాణ్ణి తనకళ్ల యెందు చీల్చేస్తాడనుకుని వెనక్కి తిరిగింది. యేమనకండా మాట బుజానేసుకుని, తోకముడిచిన కుక్కవలె వెనక్కి వెడుతున్నాడు. రెడ్డి యెర్ర మెరుపుతో నిండిన నల్లమబ్బుల వంటి చంపలతో, వెనక నూర్యులు ప్రకాశిస్తున్నారా అనిపించే కనుగుడ్ల తళుకులతో, మెక పైకెత్తి, మొహంమీది బొట్టుచ పొడు గాటివేళ్లతో పైకెత్తి, శత్రువులమధ్య చిక్కిన వీరవనితవలె నుంచుంది. తిరస్కార సుందరమైన ఆదృశ్యము డ్రైవరు హృదయాన్ని దూసుకుపోయింది. "మొగుడుతోంది యెక్కడుటయ్యా-" రావయ్యా, బాబూ, కూచో" అని చోటువేసి యిద్దర్నీ కూచోపెట్టాడు.

రెడ్డి వెనక్కి వెళ్లాడు యెక్కడానికి

డ్రైవరు యెన్నడూ లేనిది వలుగురిలో భర్తబుజానికి బుజం ఆన్చి సిగ్గుతో కలవరపడుతూ, కళ్లువాల్చి, రెండుచేతుల్నీ తొడలమధ్య కోదించికూచుంది. బుర్రమని బండికదిలింది. కాళ్లకింద యేదో జరుగుతోంది. అదిరిపడి రంగమ్మ చూసింది. అచప్పుడెక్కడ? యెట్లాకదిలింది? భర్త నడిగింది; నవ్వుతున్నాయన్నాడు. అంతకంటె అతనికేమీ తెలీలేదు. భర్తనింది అడ్రైవరు చేసే పనులవేపు మనసు తిప్పింది. వేగ మెక్కువవుతోంది. యేంచేస్తున్నాడు? అద్భుతశక్తులు కలిగిన ఐంద్రజాలికుడివలె కనపడ్డాడు ఆమోటారు కుర్రవాడు... బండి, బండి, పెద్ద మోటుబండి యెదట మోటారు సూటిగా దానిమీదికి వెడతోంది. ఈ వేగంతో, ఒక్కక్షణంలో అబండీమీద పడుతుంది. యింకేముంది? చప్పున డ్రైవరు బుజంమీద చెయ్యేసి, "అ, అ, అయ్యో, అప్పు" అని కేకేసింది. అందరూనవ్వారు, అందరికన్నా నవ్వాడు ఆకుర్రాడు. సూటిగా పొయ్యేమోటారు తప్పుకుని పక్కగా వెళ్లింది. యెట్లా తప్పించాడు? వెనక్కి తిరిగిచూసింది. దుమ్ములో దూరంగా బండీ కనపడుతోంది. రంగమ్మ మనసు ఆశ్చర్యమయమయింది. అందరూ నవ్వినందుకు సిగ్గాకలుగుతోంది. తనవ్యక్తిత్వాన్నీ, రెడ్డికుల ప్రధానుడు లక్ష్మయ్యరెడ్డి యింటి ఆడపడుచును, తనమాటలు, నగలు, అందరికీ కావలసినవిషయం, తన నిష్కల్మషజీవితం అందరినుంచీ మర్యాదను పొందుతుందనే భావం అన్నీ మాయ మైపోయినాయి. తనూ, తన భర్తా యిక్కడ యెవరికీ లక్ష్యంలేదు. యిద్దరిప్రాణాలూ తన పక్కనున్న కుర్రవాడిచేతులో వున్నాయి...... మోటా రాగుతోంది. పెద్దతలగుడ్డా, నల్లకోటూ వేసుకుని ఒక మీసాలాయన అడ్డంగా నుంచున్నాడు. "నా మామూలిస్తల మున్నదా?"

"లేదయ్యా. యింక దిగు." అన్నాడు మోటారువాడు వీరారెడ్డిని. అతను భయంతో దిగుతున్నాడు. తనూ దిగింది వెనకనే.

"ఏవమ్మాయ్. నీకు వెనక చోటు లేదు. అక్కడే కూచో"

పోటువేసి యిద్దర్నీ కూచోపెట్టాడు.

కదలలేదు రంగమ్మ. అందరికళ్లూ తన మీదవున్న జ్ఞానంతో, తలొంచుకుని, సిగ్గుతో కంగారుతో, బాటసారితో భూదేవిని ప్రశ్నించుకుంటో నుంచుంది. నిమిషాలైపోతున్నాయి. మోటారు నిలిచివుంది.

"యెక్కు" అన్నాడు రెడ్డి. భర్త లేఖ సందర్భంగా లేచింది రంగమ్మ. రెడ్డి వెనక్కి వెళ్లాడు యెక్కడానికి.

"యీ పొడుమాటా, కర్రా మా. యెవడయ్యానువ్వు."

"యేదో జంతువు."

అందరూ నవ్వారు.

రంగమ్మ తలతిరిగింది, రక్తప్రవాహం మాగింది. నుంచుని, వెనక్కి తిరిగి, "యెవడురా ఆ నాలుక కోస్తే కూసేది? యెవ రనుకున్నావు? దవడ పళ్లు రాల్తాయి, చూసుకో" అనాలనిపించింది. తరతరాలనించి యెన్నడు మాట యెదురు సహించని రాజుల రక్తం యెంత అణిచినా లొంగక తిరగబడింది. భర్త వంక చూసి, మ్యానత నైనా గుర్తించని అతని నిర్లక్ష్యానికి విస్తుపడి, కౌరవుల జూదపుసభలో ద్రౌపదివలె సిగ్గుతో కోపంతో తలవాల్చుకుంది. మోటారు సాగింది. ప్రపంచం దుఃఖమయమయింది రంగమ్మకి. గారాబంగా పెంచుకునే తరిపిదూడను, అమాంతం క్రూరమృగాలతో నిండిన మహారణ్యంలోకి తోలినట్లయింది. కళ్లు తెరవడమంటే భయమేసింది.

యెంత సేపయిందో, మోటా రాగినప్పుడు నెల్లూరు వొచ్చిందనే ఆశలో కళ్లు తెరిచింది. కాదు. విశ్రాంతికై మనుషులు దిగుతున్నారు. తనూ దిగుతో వుంటే చెరుగు మేకుకి పట్టుకుని చిరిగింది. పక్కనున్నవాడు తప్పించి చిన్నగా నవ్వాడు. కిందకి దూకింది. యింకోడు నవ్వాడు. కోపంతో వెనక్కి తిరిగి చూసింది. యింక నలుగురు నవ్వినట్లయింది. సిగ్గుతో, కోపంతో, కాళ్లు వొణికి కదలలేక పోయింది. జ్వరపు కలలో అర్థంలేని మాయలోకంలో పడే అంతంలేని భ్రమలాగుంది ఆమెకి. అందరూ వికృతంగా తనవంక చూస్తున్నట్టే, తనని వెక్కిరిస్తున్నట్టే తనని హింసిస్తున్నట్టే! పురుషశ్వాస సోకని గోషాలలో నివసించిన పూర్వవంశ స్త్రీలముగ్ధత్వం, యితరుల పరియాచకాలైనా భరించని సౌశీల్యం గాఢంగా గాయమైనాయి. తొరగా నడిచి చింతచెట్టుచాటుకి వెళ్లింది. వెనకే మూటా, కర్రా, వీరారెడ్డీ వొచ్చారు. యెర్రతీరలున్న పెద్ద కళ్లతో గాలికి నుదుటిమీద యెగురుతున్న జుట్టు పైకితోసి పట్టుకుని, తన పళ్ల నొక్కులతో యెర్రపడ్డ పెదిమ వొణుకుతో, అతనిముందు నుంచుని, యెన్నడూ లేని దీనత్వాన్ని కోపిస్తే,

"యింటి కెళదాము" అంది అధైర్యంతో హీనమైన స్వరం వినపడేట్టు. వీరారెడ్డి మామూలుగానే కనపడ్డాడు. యెన్నిసార్లో ప్రయాణాలు చేసిన అతను యిట్లాంటి 'సీను' లెన్ని చూశాడో!

"ఎందుకు?"

"నాకు బావుండ లేదు.

"నెల్లూర్లో బావుంటుంది."

"వొద్దు."

"యెట్లా వెడతా మిప్పుడు?"

"నడిచి."

"నలభై మైళ్లు."

"సరే."

"రాత్రవుతుంది."

"పోనీ,"

"దొంగలు"

"భయం లేదు."

"అంతదాకాకి యెందు కొచ్చావు? కారణం లేకండా వెనక్కి పోదామంటావు. యీ ఆడవాళ్లని తీసికొస్తే యిదే తంటా!"

వీరారెడ్డి చాలావినుకుతో మాట్లాడాడు. యేమన్నా వొదులుకుంటాడు గాని, తిరణాల మానలేడు రెడ్డి. యేడాదీకష్టపడ్డదానికి ఫలితం ఆ వొక్కరాత్రే అతనికి. భర్త మనసు కష్టపడ్డట్టు కనిపించగానే, రంగమ్మ తన స్వాభిమానని, బాధల్నీ అణగతొక్కి, మాట్లాడకుండా తల తిప్పేసి అంగీకారాన్ని సూచించింది. భరించలేనిదాన్నికూడా కర్మమనో, ధర్మమనో, సంతుష్టిచెంది నోరెత్తక శాంతంగా అనుభవించడం తరతరాలనుంచి అలవాటు.

మోటారు సాగింది. ఆమె లేతహృదయం యెంతకాలం ముడుచుకుంటుంది? ఆ చలికాలపు యెండలో, రంగమవుల్లో, గాలిలో, లేత పచ్చని చేలమధ్య! చుట్టూ చెట్లు, పిట్టలు, గడ్డి తనయింటికెళ్లు పరిగెత్తుతున్నాయి. మోటారుకింద రోడ్డు గిరగిర తిరిగిపోతూంది. చల్లనిగాలి చెంపలనించి, కనిమిటలోనుంచి, రాసుకుంటూ పోతూంది. ఆమె కష్టభావాని కడుగక, రంగమ్మ మనసు పొరల్లో గంతు వేసింది. రెండు పెద్దకళ్లూ తెరిచి, జుట్టునీ కుచ్చెళ్లనీ, యెగరకండా రెండుచేతులతో పట్టుకుని, నవ్వుపెదిమలతో చుట్టూ చూస్తోంది. మోటారు పూడడం, మనుషులు మూటలతో కావిళ్లతో పక్కకు పరిగెత్తడం, వంతెనలు, రోడ్ల మలుపులు అన్నీ ఆమె దృష్టి నాకర్షించాయి. ఆమె డ్రైవరుకుర్రాడిదృష్టి నాకర్షించింది.

"యేవూరు? నెల్లూరా?" అని వాడూ,

"కుళ్లమోగింపు, యెక్కడ మోగుతుంది?" అని యీమాటఅడగడంతో చనువయింది, అతనికి కులాసా పుట్టింది.

"తొరగా పోనీనా?"

"యేం చేస్తే పోతుంది బండి?"

"మంత్రం"

"అబద్ధం"

"పెళ్లిగాపోనీనా?...యిదిగో కాలవలో పడుతున్నావు...బండీ... పడేస్తా...యిదివర కెప్పుడూ యెక్కలా?" అని అతనూ,

"యెూ, అబండీ కనపడకండా పోనీ, యింకా కనపడతోంది లే...యింకా, యింకా తొరగా. చాలు, చాలు."

"భయమే!"

". ఆ. చాలు. దీంటో యేంపోస్తారు? నిప్పా! ఆవాసనేమిటి?...ఆ అబద్ధం, నూనెపోస్తే నడుస్తుందా యేం? నీ కెట్లా చాతయింది? నైలుకూడా నడపగలవూ? తొక్కుడు బండెక్కగలవా? నీ కేమిస్తారు? నువ్వుగొప్పా, ప్లీడరు గొప్పా?"

చుట్టూవున్న వాళ్లందర్నీ మరిచి, చిన్నప్పటి బిళ్లఆటలు ఆడేప్పటి స్నేహితులతోవలెనే, యీ కుర్రవాడితో సరదాగా మాట్లాడింది. యిట్లా, తన హోదా మరిచి ముచ్చట లాడతావని యెవరన్నా ముందటిరోజున అంటే నమ్మివుండేది కాదు. యింటికి వెళ్లింతరవాత తనేనా యిట్లా పరాయివాడితో మాట్లాడింది అని ఆశ్చర్యపడుతుంది. ఆ సరదాలో వెనకనించి యిబ్బందిగా రెండు కన్నెర్ర జేసింది తెలీదు. ఆహ్లాదయంలో తన మాటలు, నవ్వు, జాగ్రత్తని కలగచేసిన అందోళనాన్నెరగదు; నెల్లూరులో ప్రవేశించగానే యెదురుగా వచ్చిన

డ్రైవరువొంకా భర్తవొంకా చూసింది.

వొచ్చిన మోటారుని, దానిలోవున్న అందమైన దంపతుల్ని చూచినప్పుడు కళ్లెత్తింది. మేడలూ, బంగాళాలూ, ముందున్న పువ్వులతోటలూ, మన్నటిరోడ్లూ, దుకాణాలూ, ఆడవాళ్లు కట్టుకున్న చీరలూ, ఆజుట్లమోపులూ యెన్నెన్నా చూడాలి. యెన్నెన్నా ఆడగాలి. ఆమెకళ్లు యిటూఅటూ ఆశ్చర్యంతో ఆనందంతో చూసులాడాయి.

మోటారు ఆగింది. వీరారెడ్డి పక్కకికొచ్చి దిగమంటే అతనూతనతో రావట్టూ అప్పుడేఅకస్మాత్తుగా నెల్లూరులో తనకికనపడ్డట్టూ, ఆశ్చర్యంతో కళ్లుతెరిచిచూసింది.

"ఆ"

డ్రైవరువొంకా భర్తవొంకా చూసింది. అతనిక్రాపూ, గ్లాస్గోచొక్కా, నాజూకైన వొళ్లూ, చిన్న మీసమూ, దిగి మరపట్టుకున్న అతని నేర్పూ, యితనిపీచుకేగినజుట్టూ, ముతకబట్టలూ, నోరుతెరుచుకుని భయంతో చూసే పొరలుకమ్మినకళ్లూ. యీపట్టణంలో యీఅద్భుతాల్లోచేరి సహజంగా స్వేచ్ఛంగా నిర్లక్ష్యంగా తిరిగేవాడా డ్రైవరు. తనభర్తకి నాగలికట్టడం తప్ప యేమీచేతకాదు. మోటుతనమూ, వృద్ధత్వమూ, అసహాయత్వమూ వ్యక్తమైనాయి ఆమెకి. మోటారా భర్తచేసేకి స్తే ఒక్కనిట్టూర్పు విడిచి, దిగి వీరారెడ్డివెనక బైలుదేరింది.

2

యెంబళ్లు, యెంగోల, యెంబజార్లు, యెంచీరలు, కాలువలు, బొమ్మలు అమనుషు లెంత అందంగావున్నారు. ప్రతిమనిషీ, మాపువాడూ, పోలీసువాడూ, పకీరూ, బండివాడూ అందరూ గొప్పవాళ్లే! శుభ్రంగా నాజూకు యింగ్లీషు తురకం అరవం మాట్లాడుతో, తెలివిగావున్నారు. ప్రతివాడూ తనకన్న తనభర్తకన్న గొప్పవాళ్లే, ఆనందవంతులే. విచారమూ బీదతనమూ లేనిస్వర్గానికి వొచ్చినట్లుంది. బాండువాయిద్యం వెనక మోటారెక్కి, కళ్లు మిరుమిట్లు గొలిపే చీరలు కట్టుకొని పూరేగింపు వొస్తోంది.

"మన నీవూర్లో వుణ్ణిస్తారా"

"వుణ్ణియ్యారేం"

"యెప్పుడూ"

"యెట్లావుంటాం"

"యేం"

"మనవాళ్లూ, పొలమూ"

"వుండా లనుకుంటే వుణ్ణిస్తారా"

"పిచ్చిదానా యెందుకు వుణ్ణియ్యరు, యింతమంది మనుషులుండగా!"

"యిక్కడే వుందాం"

వుందామనే మాటతోనే యీ దీపాలలో యీఅంగళ్లు చూస్తూ పూరికే గుమ్మంలో కూచుని వీధికేసి చూస్తోవుంటే చాలదూ. ఆమెమనసు సంతోషంతో పొంగింది.

"యిక్కడా? యెట్లా? జీవనమో"

"అక్కడామల్లేనే"

"పొలం లేవరు చూస్తారు"

"వీళ్లందరునో"

వాళ్లు వాళ్ల పనులు చేసుకుని సంపాయించుకుంటారు"

"మీరూ"

"నాకేం చాతనౌతుంది"

అవును, యేమీ చాతకాదు ఆ పాడువ్యవసాయం తప్ప. రంగమ్మమనసులో ఒక అభిప్రాయం నాటుకోడం ప్రారంభించింది. యెవర్ని తనదైవమనీ, ధైర్యవంతుడనీ, పురుషశ్రేష్ఠుడని, తనపల్లెలోని మనుషులందరూ గౌరవిస్తారో, నౌకర్లందరూ భయంతో చూస్తారో, ఆవీరారెడ్డి, యీవూర్లో, యీగుంపుల్లో, యీరోడ్లమీద, మోటార్లమధ్య యెందుకూ కొరగానివాడూ నిస్సహాయుడు, అనాకరిమైనాడు. నిశ్చలంగా, నిర్భయంగా మోటార్లపక్కన అందరూనడుస్తోవుంటే, తన దైవం తన కొంగు పట్టుకొని పదిగజాలదూరం పరిగెత్తడం చూసింది. గబ్బు రూపాయి చెప్పిన పట్టుగుడ్డ, యితను నాలుగణాల కడితే, యెన్నడన్నా పట్టుబట్ట చూసిన మొహమేనా అని, రెడ్డికులసార్వభౌమున్ని వ్యంగ్యంగా, పామ్మరతం చూసింది. కాఫీహోటల్లో అందరూ కుర్చీలమీదకూచుంటే, తనని ప్రాణప్రాయకుణ్ణి, ఒకమూల కూచోబెట్టి పలసారం పెట్టడం గమనించింది. యీవ్యక్తిని పెళ్లిలో అందలమెక్కించి, తనవాళ్లూ, వూరివాళ్లూ అతని మహిమ్ని పొగిడి, తనని మోసం చేసినట్లుగా 'ఫీల'యింది, రంగమ్మ అనిమిషాన్ని వీరారెడ్డి నలభైఅంగుళాలఛాతీ, బలిసినకంఠమూ, పచ్చగావున్నా మూర్ఖత మెరిసే కళ్లూ, పైకి మర్యాద కనపడచకపోయినా హృదయంలోని స్త్రీగౌరవమూ, అవూర్లోవాళ్ల సెలక్షనయినానరే పదిమందిని కొట్టగల సామర్థ్యమూ, జంతువులయెడల దయా, బంధుప్రేమా, నీచత్వాన్నెరగని శీలమూ, అన్నీ కనపడలేదు రంగమ్మకి. సన్నగా - దగ్గుతో, పట్టుకుంటూ, నెయ్యి మీదనించి జార్చి, సిగరెట్టు తాగుతో, తాంబూలమేసుకుని - కులుకుతో, తనవంక వొరగా చూసే నాయుడిభార్య యెంత అదృష్టవంతురాలా అనుకుంది.

నడుస్తోంది ఆభర్త వెనక.

రంగమ్మకి తన పాతవ్యక్తిత్వం చప్పున నశించింది. తనవూళ్లో పెద్దవాళ్లు తనపైని చూపే వాత్సల్యమూ పిన్నలు చూపేభక్తి మొత్తానికి తను అందరికీ కావలసి రావడమూ- వాటి భావమే నశించినది. యిక్కడ తనెవరో తెలీదు, తన సంబంధాలు, తన గుగుణాలు, తన అత్తమామలమీదిభక్తి, వ్రతాలపైనిశ్రద్ధ, బ్రాహ్మణపూజ, తనకి రెండువందలయెకరాల పొలమున్నసంగతి యెవరికీ తెలీదు; యెవరికీ అక్కర్లేదు. కాని తన శరీరసౌందర్యం కళ్లనాకర్షించడం, దానివల్లనే అందరూ, తనకి కొంచెం ప్రాముఖ్యమివ్వడమూ కనిపెట్టింది. స్త్రీకి సహజమైన ఆసక్తి, తన సౌందర్యప్రతిభాలాభాన్ని పొందాలనే కోర్కి, ఆమెలో మొదటిసారి మేల్కొంది. ఒకటిరెండుసార్లు చూపులకు చూపు లిచ్చింది. రెండుమూడు చిరునవ్వులతో, నాలుగైదు హృదయాల్ని మండించింది. యీనూతనశక్తిభావంతో ఆమెకొక నూతనానందం జనించింది. ఆపట్టణ నూతనత్వమూ, సౌందర్యమూ, రాగినకాఫీ, పువ్వుల వాసనా, సన్నాయిమేళమూ, ఆమెవుత్సాహాన్ని, రసికత్వాన్ని. బతికివుండడమే ఆనందమయమయ్యేస్థితిని లేపాయి. నవ్వుతున్న పెదిమలతో, పూగుతున్న నడుముతో, పొంగుతున్న వక్షముతో, యెండలో గాలిలో తేలికంగా తిరిగినమెరుపుతో నడుస్తోంది ఆభర్తవెనక, గౌతముడి వెనకనడిచే అహల్యలాగు.

3

చప్పున దీపాలు వెలిగాయి. యింపీరియల్ బయస్కోపు మొదటిఆట అయిపోయింది. రెండుగంటలసేపు తదేకదీక్షగా, తన్మయతతో ఐక్యమై, ఆమె అదృష్టదురదృష్టాలను తనవిగా భావించి, సుఖదుఃఖాలకు లోనవుతున్న రంగమ్మ కళ్లుమలుముకుంటూ, పెద్దనిట్టూర్పు విడిచింది. మొదట్లో, ఆ దీపా లెట్లా వెలుగుతున్నాయా అనీ, బొమ్మ లెట్లా వొస్తున్నాయా అనీ ఆశ్చర్యపడ్డా, తొరలోనేక్షణ భాసక్తిలో మైమరచింది. బొమ్మల్లోకనపడేసౌధాలూ, కాలవలూ, ఉద్యానవనాలూ, మోటార్లూ, రైళ్లూ అందమైన ఆడవాళ్లూ, మగవాళ్లూ అన్నీ చూసి ఆలోకానికివెళ్లింది కాని, అదంతాకూడా నెల్లూరులో భాగంగానేవుంది రంగమ్మమనస్సులో. అక్కడ

నాయిక బాధపడ్డప్పుడల్లా మూల్గింది. ఒకసారి దొంగ లామెనిపట్టుకుపోతోవుంటే, "రక్షించండో, పాడు" అని అరచింది. ధీరుడు వొచ్చి అద్భుతకార్యాలు చేసినప్పుడల్లా రంగమ్మ తనహృదయా న్నాతనికి దత్తంచేసింది. కథానాయకి తనే అను



వెనక్కి తిరిగి అతనితో వేగంగా నడుస్తోంది.

కుంది. పర్యవసానంలో అతను కథానాయకిని కౌగిలించుకున్నప్పుడు రంగమ్మ వొళ్లు పులకరించింది. తనని కౌగిలించుకున్నట్టే సంతోషించింది. అంతా ఐనా, యింకా యేదో జరుగుతుందనికూచుని వుంది, అందరూ వెడలుతున్నా, వీరారెడ్డి వొచ్చి రమ్మంటే, తనకీ అతనికీ యేమీసంబంధం లేనట్టు చూసింది. తరవాత, కొంచెం జ్ఞాపకంరాగా,

"తెల్లారా! అయిపోయిందా!" అంది తన సుందర స్వప్నాన్ని విచ్ఛిన్నం చేసి, గంధర్వలోకంలో దాన్ని, తనని కిందికీడ్చి, తన అప్రమేయానందాన్ని ధ్వంసంచేసిన మహాపాతకిలాగు కనపడ్డాడు. పెద్ద టుపాకీలను కాల్చి, మంటలలో దూకి, మేడల్లనుంచి యెగిరి, కైళ్లాపి, శత్రుసంహారం చేసి లోకోద్ధరణ చెంచిన మహాయోధుల్నందర్నీ వొదిలి, యీపల్లెటూరి మొద్దురెడ్డివెనక, వీధుల్లో నడవాలా? తనకీ కనపడకుండా యెక్కడన్నా తప్పిపోనన్నా పోయినాడు కాదు! కాల్లిద్పుకుంటూ లేచింది.

"యెక్కడికి?"

"నైటికి"

"తరవాత?"

"నాటకానికి"

"నాటకమా"

4

రాత్రి వొంటిగంటయింది. నాటకం పోకనించి భర్తా రంగమ్మా నడిచి పోతున్నారు. ఆనాటి అయిపోయింది. యిరవైయేళ్లకు తనకు లభించిన ఒక్కదినము అంతమయింది. మళ్లీ యింకెన్నాళ్లకో, యీచీకాలూ, యీనిద్దూ, యీ అత్తయ్య వానపలూ, యీబొందూ—యెన్నాళ్లకో! యే అరుగుమీదో యీచలిలో ముడుచుకు పడుకోడమూ, తెల్లారగానే లేచి మోటాకెక్కి వూరికిపోవడమూ, మళ్లీ పాలు పితకడమూ, పెన్న తియ్యడమూ, వంటా, పశువులదాణా, రోగిష్టిమామకి సేవా, నిద్రా—యింతే. యీవూరును, యీఅందాన్ని, యీఎక్సైట్మెంటును, యీనాటకాల్ని వొదిలి—నాటకంలోని కృష్ణున్నివొదిలి—అవిగ్రహమూ, ఆకీవీ, ఆచాతుర్యమూ, ప్రణయవృష్టలూ, సంగీతమాధుర్యమూఅన్నీ జ్ఞాపకంవొచ్చి గుండె బలుకెక్కింది. పచనకేశ కాళ్లతోటుంగిపడ్డాయిచిన్న పృష్ణించిరంగమ్మకి కృష్ణుడుయిష్టుడై వంక్తలచేత

దితో యెన్నో ఆటలాడుతుంది, చిన్నప్పుడు అయన్ని తనభర్త అనుకుంది, సిగ్గుపడ్డది, రహస్యంగా పడుకుని మాట లెన్నో మాట్లాడింది. అతనిపైన కలలుకన్నది; భాగోతంలో పద్యాలూ, క్షేత్రయపదాలూ నేర్చుకుంది, తన భావాలు భావాలు అన్నీ నివేదించుకుంది. యీనాటి కతడు సాక్షాత్కరించాడు. యీనాటకంలోని వేషధారిలక్షణాలు తనఆశయపు కృష్ణుడిగుణాలూ ఏకమయినాయి ఆమెమనసులో. తనమనోనాథుడు మానధనచోర డీకృష్ణుడే. అప్పుడప్పుడు భర్త రాత్రుళ్లు తనదగ్గర చేరినప్పుడు, కళ్లుమూసుకుని కృష్ణుడే అని మోసగించుకొని తృప్తిపడుతుంది. రవిసెలలో గసిసుడు, వీరాతివీరుడు, అతని కళ్లలోని దయ. సత్యభామయందలి విధేయత, ఉన్నతసౌమ్యప్రణయం, ఆమాటల నేర్పరితనం, చూపుల నాజూకు, ఆ దొంగనవ్వులు, ఆవాత్సల్యం, అతనితో వుండగలిగితే, అందరు స్త్రీలలో తానొకతై, తన్ను నిరాకరిస్తాడా? కరుణాకరుడు, వాత్సల్యజలధి, ప్రేమనిధి.! గోపీలోచన చాతకాంబుదమణి! తన సౌందర్యం యితరుల నాకర్షించిన జ్ఞాపకం స్ఫురించింది, తనని చూడగానే, కృష్ణుడికళ్లల్లో మమత కనపడదా? ఆచీకిరికళ్ల కొంగమెడ సత్యభామనే అంతలోక్కలో చూసి, అంత బతిమాలి, తిట్లు భరించాడే! తన సౌందర్యాన్ని మోహించడా? యీకృష్ణుడు వేరు మనేవిషయం తెలుసు. కాని తెలుసుకోడం యిష్టం లేదు. ఆమాయవిడిపోతే, యీమాధుర్యం, యీపవిత్రత విచ్చిపోతుంది. కృష్ణుడే, తనుచూసింది కృష్ణుడే...నమస్కరించింది. ఎన్నో భావాలు కల్పించుకుంది. తన వంకనే చూసి చదివాడు, తనను గురించే పాడాడు, తనకోసమే ఆచివరికి వొచ్చినుంచున్నాడు, తనపైనే ఆచిరునవ్వు. తనభక్తురాలినినీ దాసురాలిని ఆస్త్రీసమూహంలో గుర్తించాడు.

"శిష్టజనులను బ్రోచె, దుష్టుల ఖండించె"

ఆనేపద్యం నోట్లో ఆడింది రంగమ్మకు. తనను పిలుస్తున్నాడు; తనకీకూడా స్థల ముంది, ఆగోపికావల్లభుడిహృదయంలో— అదుగో, దూరంగా, సలలితమురళీనిపాదమే యది, సందేహ మేలా వెడితే? వెడితేనేం? యీలోకంలో తనపల్లెటూరి ప్రజలతో తన కేం సంబంధం? తనకృష్ణు డిక్కడ వుండగా ఆయనపాదపద్మాలలో తనహృదయాన్ని వొదిలి యెట్లా అపల్లెటూరు పోవడం?

రంగమ్మ యోచనలన్ని ఆకాశాన తారమూర్తైనాయి, ప్రపంచాలే మారిపోయినాయి ఆమె మనోకాశంలో. ఆమె పూజించే పద్ధతులు, వ్యక్తులు, ఒక్కసారి కూలిపోయినారు. ఆమె పురాతనాహంభావం అడుగంటింది. నూతనానందవాతావరణ ద్వారాలు తెరుచుకున్నాయి. ఇదివరకు తా నెరగని సుఖాలు, ఆనందాలు, అద్భుతాలు దృష్టిపథానవికసించాయి. తానుచూచికూడా అనుభవించలేని, కొంచెంగాలోచి మాయమయ్యే. గూఢ దూరఆకర్షణలు ఆమెని తొంద

మీరెంతో బాగా పాడారు.

రపెట్టాయి. "నిత్య మూడానివి. పొదలకు వెళ్లకు. యీకాంతిలోంచి, యీఆనందంలోంచి యీ నూతన వికాసత్వంలోంచి అంధకారంలోకి మాయలోలోకి మృత్యులోకి పడకు, వెళ్లకు." అంటున్నాయి తనచుట్టువున్న పట్టణపరిస్థితులు. చిన్నగూట్లో యింతకాలమూ రెక్కలు ముడుచుకుని కూచున్న రంగమ్మఆత్మ ఒకసారిగా రెక్కలు కట్టుకొని విశాలాకాశంలో యెగర చూసింది.

యీ నవీనావేశమంతా యీరాత్రి కృష్ణుడిలో మూర్తీభవించింది. యీ వుత్సాహమూ, రసనా, ఉద్రేకమూ కృష్ణుడి లావణ్యామృతంవల్లనే కలిగాయి. కృష్ణుడే యిన్ని రూపాలతో తన హృదయపద్మంమీద నాట్యం చేస్తున్నాడు. అదుగో పిలుస్తున్నాడు. "సలలిత మురళీనినాదమే యది" అదుగో వినవొస్తోంది నమోహంగా! వెళ్లిపోతే? సందేహ మేల? వెడితేనేం? యీ గుచ్ఛలోకంతో, వడ్లదంపుడుతో, పాడితో, తన కేంపని? తనెవరు, యీభర్త ఎవరు? కృష్ణుడు, పరమాత్ముడు, సకలభక్తవత్సలుడు, అతనికంటె పరమాప్తులెవరు? వెళ్లాలి. యీరాత్రేవాసరే వెళ్లాలి. యెక్కడికి? కృష్ణుడు రంగస్థలాన లేనిసమయాన, యెవరున్నా లక్ష్యంచెయ్యక అతనియందే మనసు లగ్నంచేసి, ఆతన్నేవెతుకుతో సైడ్కర్టన్ వెనుక కళ్లుపెట్టుకునికూచుంది. లోపలయేంచేస్తున్నాడు? లోపల యెంతబాగుంటుందో? "అలవైకుంఠపురంబులో నగరిలో ఆమూలసౌధంబులోపల మందార వనాంతరామృతసరఃప్రాంతేందు కాంతోపలోత్పలపర్యంక రమావినోది" అని చిన్నప్పుడు అర్థంతోసహా చదువుకున్న పద్యం స్ఫురణకువొచ్చింది. ఆలోపల, 'పర్యంకరమావినోది' తానే! తనతోనే. లోపల ఆతెరలవెనుక గదులు అద్దాలు కుర్చీలు దాటి మధ్యదానీ జనము కొలుస్తోవుండగా, పర్యంకంమీద, కృష్ణుడిపక్కనవొళ్లుపులకరించింది... అవును అక్కడికివెళ్లిపోవొచ్చు. కృష్ణుడినిలయమే అది నగరిలో ఆమూలసౌధంబులో, వెళ్లాలి. అంతఅప్రమేయానందంముందు సందేహించడం నీచం. ప్రాణాలకి తెగించే సాహసాని కలవాటుపడ్డ పూర్వులరక్తం ఆమెనాళాలలో విజృంభించింది. "కృష్ణుడు నీకోసమే యమునా సికతాతలాల విరహిణీగీతాలు పాడుతున్నాడు. వెళ్లు" "మళ్లీ ఆపాతగోడలమధ్య వంటకొట్టిల్లో పొరుకోకు" అంటోంది హృదయం. కాని తలొంచుకుని ముందునడిచే ఆభర్త నేమిటి చెయ్యడం. యీసంగతులేవీ అర్థంకాలే? యేమి టా వాయిద్యం? వేణుగానమా? నుంచుంది. వీరారెడ్డి వెనక్కితిరిగి చూశాడు. పిలిచాడు. ఆమె పలకలేదు. చప్పున అతను పెద్దకేకేశాడు. దోవన పొయ్యేవాళ్లందరూ ఆగి చూశారు.

"నీ పట్టె డేదీ"

రంగమ్మ మెల్లిగా కళ్లు పైకెత్తింది.

"నీపట్టెడ!"

పట్టెడ! పట్టెడంటే పట్టెడేమిటి? యెందు కీగోల చెవికింద? స్వప్నాలతో తూగుతున్నకళ్లతో, ప్రశ్నపూర్వకంగా చూసింది.

"అట్లాచూస్తావేమిటి? నీపట్టెడ పోయింది" పోయిందా? యింతేకదా? పోతేనేం? యింత గోలేమిటి? యీవుత్సవంలో, యీచల్ల నిరాత్రి, యీవేణుగానంలో, యీరథంముందు, యీప్రాణసంచాలేళ పట్టెడ, అపాడుపట్టెడేమైతే నేం?

"మాట్లాడ వేం? పట్టెడేదీ?"

"లేదా"

వీరారెడ్డి ఆశ్చర్యం వేసింది.

"మెల్లిగా లేదా అంటావేం? లేదూ."

"పడిపోయిందేమో!"

"పదుపందలరూపాయలపట్టెడ! యెక్కడపోయింది?"

"యేమో!"

"యేమో! వొళ్లు తెలీటంలా? రా, పోదాం. దౌర్భాగ్యురాలా! పద"

రంగమ్మ వినటం లేదు. వెనక్కితిరిగి అతనితో వేగంగా నడుస్తోంది, కలలో వలె, యిళ్లూ, బళ్లూ, మనుషులూ, దీపాలు, నడిగాలిలోవలె కొట్టుకుపోతున్నాయి. ఆ వసంతోత్సవప్రవాహంలో ఆమెచుట్టూ కాళ్లు భూమిని తాకక, తనతో యేదో తెలియరాని దానికోసం, అనంత, అదృశ్య, అనిర్వచనీయ ఆదర్శఅనుభవంకోసం కొమ్మలాటి హృదయమెక్కడో బాహ్యవంగాలో స్తోవెళ్లింది. నాటకంపాక దగ్గరికి వెళ్లారు. దీపాలన్నీ ఆరివుండడంచాత రంగమ్మ గుర్తించలేదు.

"యెక్కడమంచో మాశి వొస్తాను."

"పట్టెడు! పిచ్చి!"

"యెవరికోసం?"

మెల్లిగా తిరిగి చూసింది. యెవరో మాట్లాడుతున్నారు. నాటకంపాకదగ్గర వుంది తను! ఆలోపలే తన కృష్ణుడున్నది. తనక్కడే నుంచుని వుంది. వైటిక్కెట్టో వొకవేళ కృష్ణుడు! తన నీ చీకట్లో చూస్తే గుండెలు కొట్టుకున్నాయి.

"యెవరికోసం?" అంటున్నారు యెవరో!

నిశ్చయించుకుంది. తన నిశ్చయాన్ని చూసి తనకే భయమేసింది.

"కృష్ణుడికోసం"

"కృష్ణుడు! యే కృష్ణుడు?"

యెంతమూర్ఖం! యేకృష్ణుడుట! యేకృష్ణు డేమిటి? ఆలోచించింది. అతని పేరు కృష్ణుడు కాదేమో!

"యిందాక కృష్ణుడివేషం వెయ్యాలా?"

వేషం అనడం తనకే అభిమానంగా వుంది.

"నారాయణా?"

వూరుకుంది.

"యెరుగుదువా?"

త నెరక్కపోవడ మేమిటి?

"యిట్లా రా"

కాళ్లువొణికాయి. నిజంగా దర్శనమౌతుందా? నిజమే? యిప్పుడే.

"యిక్కడవుండు." అని గుమ్మంలో నుంచోపెట్టి లోపలికి వెళ్లాడు. చుట్టూ చూసింది రంగమ్మ. చీకటి, కాళ్లు దుమ్ము, ఎట్లావుం దేం? కృష్ణుడుండే చోటు యిదా? కాదు. యిక్కడ వుండడు. తప్పుచోటికి వొచ్చాననుకుంది. వొస్తే! యెవరంటే? యేం చెప్తుంది? పాదాలపైనపడి కన్నీళ్లతో తడిపి, తన జన్మపావనమయిందని చెప్పి, తరవాత—ఆయనముఖకమలంవంక చూసి—యింకా యేమి టాలోక్క!—తరవాత— ఒక్కసారి.

"నీకోసం యెవరో వొచ్చారురా"

"యెవర్రా! ఆవెధవవెంకట్రాముడు కాదుకద! తన కీవలిసిన పావలాకోసం చంపుకుతింటున్నాడు!"

"కాదురా యెవరో గోపిక!"

"పో!"

"నిజం. పోయి చూడు"

వొస్తున్నాడు. చప్పున సిగ్గుపడి మొహం తిప్పేసి మూలకివొదిగి వొణుకుతో చూస్తోంది. పీతాంబరాలువిప్పి గిరజాలదగ్గు తీసేసి రంగుమాత్రం కడుక్కోక చిత్రరంగుపెదిమలమధ్య బీడీపెట్టి ప్రత్యక్షమైనాడు, నటరాజమార్తాండ లేజ విరుదాంకితుడు, సోంపల్లి నారాయణరావు.

"యెవరు?... యెందుకు... మాట్లాడ వేం?"

యేమిటిది? యెవ రితను? మెల్లిగా కలవిచ్చి పోతోంది. సత్యం బోధపడుతోంది.

పలకరిస్తున్నాడు. మాట్లాడాలి. తీరా వొచ్చి ఏంచెయ్యాలి! యేదోకొకటి అనాలి: త నెందు కొచ్చింది?

"మీరెంతో బాగా పాడారు."

యింకేమనాలి? తన నెగా దిగా చూస్తున్నాడు.

"యేవూరు? యెవరు మీరు?"

మాట్లాడలేదు. త నెందుకొచ్చిన ట్లిక్కడికి? అలవైకుంఠపురంబులో— పర్యంకరమావినోది అపన్నప్రసన్నుడు" యిదా? యిదేనా? యింకా లోపలికి వెళ్లిచూస్తే? కాని యితడేనా కృష్ణుడు! కౌస్తుభాలంకారుడు, కమనీయగాత్రుడు, త్రైలోక్యసుందరుడు, రుక్మిణీలోలుడు, యితడా? మనసు ఆమెకాంక్షల కెదురుతిరిగింది బలవంతంమీద.

"మిమ్మల్ని చూడాలని" అంది.

"యిట్లా రా, కూచో"

వెళ్లిపోవాలి. యెట్లా? వెళ్లడమే నీతైతే.

"నే నింక వెడతాను."

"అప్పుడే."

"కాచుకొని వున్నారు."

"యెవరు?... యెక్కడ?... వుండనీ...యిప్పుడే వెడుదువుగాని"

లోపలి దీపపువెలుతురు ప్రతిఫలించి పక్కనున్న నిగ్గుతో వొంగినవదనమూ,తనకు కనబడే ఆ మెచంపసునుపూ, దానిమీద జీకలాడే జుట్టుబారమూ, "తనకళ్ల నాకర్షించాయి. "రా" అని, దగ్గరికి వొచ్చాడు. వొస్తున్నాడు. ఎట్లాగి యింకా వెనక్కి తగ్గింది. వెళ్లిపోవాలి. భుజంమీద చేతులేసి లాగుకున్నాడు, నవ్వుతో. అబ్బా!అసహ్యం? యిదేమిటి? యిదేంకృష్ణుడు? యిట్లాపట్టుకుంటాడేమి యేమిటా శక్కుర్తి?

"వుండండి? వినండి"

"నాకోసం వొచ్చావా? రా! వెనుకుగాని లే. తొందరేం?"

"పొరబడుతున్నారు. నన్ను వొదలండి"

ముక్కులు బ్రాందికంపుతో బద్దలవుతున్నాయి.దగ్గిరా లాగాడు. ఆచవుట! చీదర! అసహ్యం! ఆకోటు పొడుకంపు! యిదేమిటి? ఆకోయ బీడీకంపు! ఆవె కిలినవ్వు! అచీదరకళ్లు. వొదులై; లావెక్కి? కెళ్లాడే వొళ్లు కఠినంగా పట్టుకుని సార్వభౌముడివలె తనని రెండునిమిషాల్లో రంజింపజేయగల భర్త, పట్టెడకోసం చీకటి యూలల వెతికేభర్త జ్ఞాపకంవొచ్చాడు,చప్పున అతనిమీద దయవొచ్చింది. తను కనబడక, యేమయిందో అని ఆదయగలకళ్లు, పట్టెడపోయినా పల్లెత్తుకష్టమైన మాట మాట్లాడని ఔదార్యం, జ్ఞాపక మొచ్చాయి. వీడు చీకట్లోకి లాక్కుడుతున్నాడు.

"రెడ్డిగారూ! రెడ్డిగారూ"

యెన్నడూ లేనిది ఆపేరత్తి పిలిచింది.

కాళ్లచప్పుడు:

"యేం లేదురా, మాజవరూ రాకండి......"

"యెందుకొచ్చావత! నాకోసమేగా! వొచ్చి యీ వెక్కెందుకు? వినవడితే మాత్రం వొచ్చి యేం చేస్తాడు? నవ్వేగా శాక్తి వొచ్చింది?"

కాస్తలకా ఆరిపోయింది. అవును, అయన యేమని చెప్పుతుంది? విచారం, తిట్లు, తెలి, వొద్దు కాని వీడు—"అయ్యో! అసహ్యం, పాపం! యెట్లా యిది వోర్చుకోడం! పెనుగులాడింది. తన్నింది, కాని—

యెన్నొసార్లు ఆరంగస్థలంమీదనే ద్రౌపది మానరక్షణం చేసిన కృష్ణుడు, హరిశ్చంద్రుడి సత్యవ్రతం నిలపెట్టిన శ్రీమన్నారాయణుడు, ప్రహ్లాదు న్నాదరించిన నరసింహమూర్తి, అందరూ శెవుల్లూ మూసుకున్నారు. తననినమ్మి,తన ప్రతిమాత పేమభారిచేతికి చిక్కిన ఆర్తవాదం అయనకు వినపళ్లేదు.యేలక్ష్మీ నర్మభావాలకు చెవినొగ్గాడో, యేతుంబ్రుడి గుర్రపుసంగీతం విని కళ్లుమూశాడో, యేదేవేంద్రుడి స్వాగస్తోత్రాలతో వుచ్చి పోతువున్నాడో?

"అయ్యో! వొద్దు. నమస్కారం పెడతాను. బుద్ధిలేనిదాన్ని. మూర్ఖురాల్ని. నన్ను వొదలండి. నమస్కారం పెడతాను. యిందుకు కాదు నేను వొచ్చింది, అయ్యో! యెవరూ లేరా?"

దిక్కుమాలిన మొరాలింపక ప్రపుణ్యాత్మకుల్, లేనే లే రక్కడ,అక్కడి పైడకర్టన్, మీది సరస్వతీ, వాళ్లప్పుడే పూజించిన పార్వతీదేవి విగ్రహం, కప్పలన్నా వాల్చక,యీఅన్యాయాన్ని నిబ్బరంగా చూస్తోనించున్నారు-రంగమ్మ నోచిననోములు, కొలిచినదేవతలు యెవరూ అడ్డం రాలేదు.

పల్లెటూరి రంగమ్మ శీలం శ్రీనాగరికతాలక్ష్మికి బలిఅయ్యింది.

దాత

బుక్కపట్టణము రామానుజయ్యగారు

సరసవర్ణన

ఆ. జలద ముందునెడకుఁ జాతకపక్షులు
సంతసంబుతోడఁ జనువిధమున
దాత యుందునెడకుఁ దగ నర్థిజనములు
చనుచునుండ్రు కార్యసఫలతకును

విరసవర్ణన

ఆ. తెల్ల ముందుచోటఁ బెల్లుగాఁ జీమలు
ముసరుచుండునట్లు; ముదముతోడ
దాత యుందునెడకుఁ దగ నర్థిజనులును
జనుచునుండ్రు కార్యసఫలతకును.

ది నార్తు యిండియన్ జ్యూయలరీ మ్యాన్యుఫాక్చరింగు కంపెని, బెజవాడ.

నమ్మకమునకు, పనితనమునకు, అందమునకు, మెరుగుకు, సుప్రసిద్ధమైన నగల దుకాణము

మావద్ద కాసు బంగారుతో తయారగు సనేక క్రొత్తమాదిరి కాసుల మాలలు, మెడగొలుసులు గాజులు, చంప సరములు, గాళ్ల అడ్డిగలు, వడ్యాణములు వగైరా ఆభరణములును, శుభ్రమైన బొంబయి నెండితో తయారుచేసిన మరచెంబులు, అనేకరకములగు కాలిగొలుసులు వగైరా సామానులు విక్రయమునకు సిద్ధముగనున్నవి. కావలసినవారు ఆర్డరు యిచ్చిన నియమింపబడినకాలమునకు తయారుచేసి యివ్వగలము.

మానమ్మకము చాలాకాలమునుండి ఆంధ్రదేశమునందు మాచే తయారుకాబడిన వస్తువులను తెప్పించి వాడుచుండిన జమీందార్లు ధనవంతులు, వకీల్లు, ఉద్యోగస్థులు మొదలగువారలకు అనుభవమైయున్నది.

ప్రొప్రయిటరు:—గుంటముక్కల రామమూర్తి అండు సన్సు.

ఇన్ఫ్లూయంజా! కలరా!

ప్లేగు!

వీటికి పరమౌషధము

యూకలిప్టస్ ఆయిల్

స్వచ్ఛమైన నీలగిరి తైలము.

వైద్యమునందు ప్రసిద్ధిచెందిన ఒకవైద్యునివల్ల చెప్పబడిన ఈతైలము వాంతిభేద, ప్లేగువ్యాధి, తేలు మొదలైనవిషజంతువుల కాటులు, కత్తి మొదలైన గాయములు, నరములచుళుకు, నిప్పు మొదలైనవాటివల్ల కలిగెడు అనేకతరములైన రణములు,ఇన్ఫ్లూయంజా, మలేరియా, అనేకవిషజ్వరములు, దగ్గు, వుబ్బసము, వాయువువల్ల కలిగెడిపోట్లు, నొప్పులు, పల్లునొప్పి, తలనొప్పి, ఒంటి తలనొప్పి, కండ్లమంట, శీతభేది, ఉష్ణభేది మొదలైనవాటికి అనుభవ సిద్ధౌషధము.

1 ఔన్సు బుడ్డి 1-కి క్రయం రు. 0-4-0
వి. పి. చార్జి ,, 0-4-0
1 ఔన్సుబుడ్లు 12-కి ,, 2-8-0
వి. పి. చార్జి ,, 0-12-0
1 ఔన్సుబుడ్లు గ్రోసు 1-కి రు. 28 0-0

టి—సి—యన్
పరిమళానంద నస్యము

అత్యుత్తమమైన ఈ "పరిమళానంద నస్యము"
అనేక తరమైన నాసికము
మఱియు మెదడుకు సంబంధించిన రోగములను నివారణచేయును.
మిక్కిలి మనోహరమైన సువాసన కలిగియుండును.
క్రియము డబ్బి 1-కి అ. 0-4-0
వి. పి. చార్జి 4 అ.
క్రియము 1 డజను (12 డబ్బీలకు)
రు. 2-8-0 వి. పి. చార్జి 10 అ.

మేలైన

మద్రాసు సాదానస్యము

ఆంధ్రదేశమునందనేకులచే ఉపయోగింపబడుచున్న
ఈనస్యము మిక్కిలి శ్రేష్ఠమైన పొగాకుతో చేయబడినది.
దీనివాసన ఘాటుతోగూడిన కమ్మదనము కలిగియుండును.
క్రియము 1 శేరు 24 తులములు
రు. 0-14-0 వి. పి. 0-6-0.
క్రియము 1 వీసె (120 తులములు)
రూ 3-8-0 వి. పి. 1-1-0.

చిరునామా:—టి. సి. నాగలింగప్ప అండు కంపెని,

పోస్టుబాక్సు నెం. 516. 280. వాల్టాక్సురోడు, పార్కుటవున్, మదరాసు.

పెద్ద క్యాటలాగు] పిడుగు. వేంకటకృష్ణారావు పంతులు. [ఉచితము.

వైద్యగ్రంథములు.	రూ.	అ.
వైద్యచింతామణి 2 సంపుటములు	8	0
బసవరాజీయము	7	0
అష్టాంగహృదయము సూత్రస్థానము	6	0
,, శారీరస్థానము	1	8
,, నిదానస్థానము	2	0
,, చికిత్సాస్థానము (సవరణప్రతి)	4	8
,, కల్పస్థానము	0	12
,, ఉత్తరస్థానము	6	0
సుశ్రుతము, శారీరస్థానము ప్రాచీనము	2	8
శార్ఙ్గధర సంహిత	3	0
ధన్వంతరి నిఘంటువు (సవరణప్రతి) శ్లో	2	8
వస్తుగుణపాఠము (గుణపాఠము)	2	8
అనుపానమంజరి	0	8
అనుపానరత్నాకరము	0	12
,, తెలుప్రతి	1	0
అనుపానతరంగిణి	0	12
సవైద్యజ్ఞజీవనము, లోలంబరాజీయము	0	8
వస్తుగుణమహోదధి	5	0
చికిత్సారత్నము (స్త్రీరోగ, బాలరోగ చికిత్సలుగలవు.)	1	4
చికిత్సాసారము	2	8
వైద్యామృతము (ఇందులో అజీర్ణమంజరి చేరియున్నది)	1	4
సర్వౌషధి గుణకల్పకము	2	8
వాజీకరణకల్పద్రుమము శరీరపుష్టివిధానము	1	8
వైద్యకాలజ్ఞానము	0	4

నాడీనక్షత్రమాల, నాడీనిర్ణయము	0	4
నాడీజ్ఞానము	0	8
జ్యోతిషగ్రంథములు.		
యవనజాతకము	0	8
జాతకాలంకారము	0	6
ఆరూఢరత్నసిద్ధాంజనము	0	8
జ్యోతిషార్ణవనవనీతము, అట్టబైండు	1	8
,, కలికోబైండు (ప్రాచీనము)	2	0
పోకల - శేషాచలనాయని విరచితము.		
శ్రీకృష్ణబోధామృత మను పండ్రెండు గాథలకథలు	0	12
పరమపదమార్గము	0	8
వసిష్ఠజనకసంవాదము	0	8
అచలసద్గురు సంకీర్తనలు	0	8
నిర్వచన స్వరదర్పణము	0	8
గురుగీతలు. టీకాతాత్పర్యసహితము	1	4
శ్రీకృష్ణ రుక్మిణీసంవాదం బను సుజ్ఞానశాస్త్రము	0	8
షట్చక్రవర్తుల ఇంద్రజాలపుకథలు	0	8
సుజ్ఞానరత్నావళి	0	8
జనకసులభసంవాదము	0	8
జడభరతోపాఖ్యానము	0	8
చిలకపాటి - వేంకటరామానుజశర్మ విరచితము.		
వినోదకథాకల్పవల్లి	3	0
కాళిదాసచరిత్రప్రకరణము	1	8
చమత్కారకథాకల్లోలిని 1 భాగము	0	12
,, 2 భాగము	0	12
శ్రీమదాంధ్ర భోజ చరిత్రము (అచ్చుగుచున్నది.)	1	8

ప్రింటరు అండ్ పబ్లిషరు, 2/40. పెద్దినాయని వీధి, మద్రాసు.

డాక్టరు జీ. బీ. గారి

సుగంధనస్యము

... డాక్టరు జీ. బీ. గారి సుగంధనస్యమును ... 1923 ...

—గురుబసవ ఆండు కంపెనీ లిమిటెడ్.,

పోష్టుబాక్సు 510, ..., మదరాసు.

రామాయణసందేహములు

శ్రీయుత కవికొండల వేంకట సత్యనారాయణమూర్తి గారు, "భారతీ తీర్థోపాధ్యాయ" (ఆంధ్ర రీసెర్చి యూనివర్సిటి)

రామాయణకథ కల్పితమా - చరిత్రాత్మకమా - యని యీనడుమ పెక్కండ్రు తలంచియున్నారు. ఇంకను నావిషయము విమర్శింపఁబడుచునే యున్నది. రామాయణము చరిత్రాత్మక మగుకథ కాదనియును, ఇది వాల్మీకిచే కల్పింపఁబడిన గాయత్రీ మహామంత్రాత్మక మగు నొక కల్పితకథ యనియును నభిప్రాయపడుచున్న వారిలో నే నొకఁడను. రామాయణము కల్పితకథ యని నా కప్పటికి లభించిన ఆధారములతో రుజువుచేయుచు గత జానామాసమున భారతియం దొకవ్యాసమును వ్రాసితిని. ఇప్పు డా మహాకావ్యమునందుఁ గల మఱికొన్ని సందేహములను వ్రాయుచున్నాను. నే నీవ్యాసమును వ్రాయుట రామునియందుఁగాని, రామాయణమునందుఁగాని తద్గ్రంథకర్త యగువాల్మీకియందుఁగాని గలభక్తిగౌరవలోపముల చేత కాదు. ప్రాజ్ఞు లగుపాఠకమహాశయులు చిరకాలమునుండి నన్ను బాధించుచుండిన యీ సందేహములను బాపుదు రను విశ్వాసముతో నీ వ్యాసమును వ్రాయుచున్నాను. మహనీయులు బాగుగా యోచించి సందేహములను బాప, బ్రార్థితులు.

I
వాలివధ.

రాముఁడు వాలిని వధించుట న్యాయసమ్మతమా యనునది మొదటి సందేహము. ఈ వధవిషయమున రామునిచే వాలికి వాల్మీకి చెప్పించిన సమాధానము నే యాధారములుగాఁ జేసికొని విచారింతము. రాముఁ డేమి చెప్పె నన:

శ్లో॥ శ్రూయతే మనునాగీతౌ
శ్లోకౌ చారిత్రవత్సలౌ
గృహీతౌ ధర్మకుశలైః
తత్తథాచరితం హరే
* * *
పదలం పరితాపేన
ధర్మతత్పరికల్పితః
వధో వానరశార్దూల
నవయం స్వవశే స్థితాః

అని తనకు మనుధర్మశాస్త్రములోని సూక్తులే ప్రమాణములనియును, తాను ధర్మశాస్త్రబద్ధుఁ డగుటచే తనకు స్వతంత్రత లేదనియును, శాస్త్రములోఁ జెప్పినట్లు తాను ప్రవర్తింపవలెననియును చెప్పెను. రాముఁడు (లేక వాల్మీకి) మనుస్మృతిని ప్రమాణగ్రంథముగా తీసికొనుటచే మనముకూడ మనుస్మృతి ననుసరించియే ధర్మాధర్మములను విచారించుట యుక్తము.

వాలియందుఁ గలనేరము.

ముందుగా వాలియందు రాముఁడు మోపిన నేర మేమియో చూడుఁడు:

శ్లో॥ తదేతత్కారణం పశ్య
యదర్థం త్వం మయాహతః
భ్రాతు ర్వర్తసి భార్యాయాం
త్యక్త్వా ధర్మం సనాతనం—
అస్య త్వం ధరమాణస్య
సుగ్రీవస్య మహాత్మనః
రుమాయాం వర్తసే కామాత్
స్నుషాయాం పాపకర్మకృత్—
తద్వ్యతీతస్య తే ధర్మాత్
కామవృత్తస్య వానర
భ్రాతృభార్యా వమర్శేస్మిన్
దండోయం ప్రతిపాదితః

—కిష్కింధాకాండము, 18-వ సర్గ.

ఈ శ్లోకములవలన వాలియందుఁ గలనేరము తమ్ముని భార్య నపహరించుట యై యున్నది. అందుచే వాలి వధార్హ పాత్రుఁడు. ఇట్టి నేరమునకు దండము మనుస్మృతియందుఁ గల దని రాముఁ డిట్లు చెప్పెను:

* ఔరసీం భగినీం వాపి
భార్యాం వా ప్యనుజస్య యః
ప్రచరేత నరః కామాత్
తస్య దండో వధ స్స్మృతః

ఇట్టిశిక్ష మనుస్మృతిలో నున్నదనుకొనినను వాలిని దండించుటకు రామునియందుఁ గల అధికార మేమి?—

రామునకుఁ గల దండనాధికారము.

ఇప్పుడు వాలియం దొకనేరము నిరూపింపఁబడినది. ఇఁక దండింపఁ బూనిన రామునకుఁ గల దండనాధికార మెంతవఱకుఁ గలదో యోచింపుదము.

రాజునకు తనదేశములోని ప్రజలనే దండించుట కధికారముండును గాని, యితరదేశములలోని ప్రజలను శిక్షించుట కెట్టి యధికారముండును? రాముఁ డుత్తరదేశమునం గల యయోధ్యకు రాజు. వాలి దక్షిణమునం గల కిష్కింధకు ప్రభువు. రావణాదిమహావీరుల ననేకులను నిర్జించిన బలశాలి వాలి - అందుచే కిష్కింధాధీశ్వరుఁ డగువాలిని దండించుటకు రామున కెట్టియధికారము కలదో తెలియకున్నది. ఈసందర్భమున రాముఁడు చెప్పిన సమాధాన మేమన

శ్లో॥ ఇక్ష్వాకూణాం ఇయం భూమిః
సశైల వన కాననా
మృగ పక్షి మనుష్యాణాం
నిగ్రహా ప్రగ్రహా వపి. (కిష్కిం.)

వాలి పరిపాలించుచుండిన భూమియంతయు నైక్ష్వాకులదఁట. అదెట్లో తెలియకున్నది. రాముని పూర్వీకు లగునైక్ష్వాకు లెవ్వరును దక్షిణాపథమునకు వచ్చి జయించినట్లు ఏ పురాణములయందును, ధర్మశాస్త్రములయందును గానరాదు. అంతియకాక రామునకు ప్రమాణకర్తయగు మనువు బ్రహ్మావర్తము, కురుక్షేత్రము - మత్స్యదేశము - పాంచాలము - శూరసేనము - మధ్యదేశము - ఆర్యావర్తము మాత్రమే ద్విజులకు వసింపఁ దగినకర్మభూమి యనియు, మిగిలిన దక్షిణాపథము మున్నగు దేశము లన్నియు మ్లేచ్ఛదేశములనియు వ్రాసియున్నాఁడు. ఇట్టి నిషేధింపఁబడిన మ్లేచ్ఛభూమిని రాముని పూర్వు లెప్పుడు పరిపాలించిరో తెలియదు. తమవా రెన్నడును పరిపాలింపని కిష్కింధ తమవారి దని రామునిచే చెప్పించుటయందు వాల్మీకి యుద్దేశ మేమో తెలియకున్నది. ప్రాయశః యీ యధర్మమును వాలిమీఁదకు చుట్టుటకు చెప్పఁబడిన యుక్తివలె కాన నగుచున్నది. రామునకు నిజముగా కిష్కింధపై నధికారమే యున్నచో సుగ్రీవునియొక్కఁగాని, వాలియొక్కఁగాని, సహాయమును తాను అధికారపూర్వకముగా కోరియుండునే గాని సుగ్రీవునితో సఖ్యము చేసికొని, యా సఖ్యమువలన కలిగిన ప్రతిఫలముగా తనకు సీతను వెదకుటయందు సహాయము చేయుమని కోరియుండఁడు. ఇక్కడ కిష్కింధ రామునిపూర్వీకులదని వాల్మీకి రుజువు చేయలేకపోయెను.

రాముఁడు రాజా?

వాదసౌకర్యముకొఱకు కిష్కింధ యైక్ష్వాకుల దని యొప్పుకొనినను రాముఁడు దండనాధికారి యగురా జెట్లు కాఁగలఁడు? తండ్రి మరణానంతరము రాముఁడు అయోధ్యకు పట్టాభిషిక్తుఁ డయ్యెనా? రాముఁ డరణ్యవాసమున నుండఁగానే దశరథుఁడు కాలధర్మము నొందెను. రాజ్యము భరతుఁ డేలుచుండెను. రామున కింకను పట్టాభిషేకము కాలేదు. ఇట్టి పరిస్థితులలో భరతుఁడు రాజనిపించుకొనునుగాని, రాముఁ డెట్లు రాజనిపించుకొనును? తాను రాజు కానట్లును, భరతుఁడు రాజైనట్లును రాముఁడే యొప్పుకొనిన ట్లీ క్రింది శ్లోకము చెప్పుచున్నది.

శ్లో॥ తాంపాల యతి ధర్మాత్మా
భరత స్సత్యవాగ్ ఋజుః
ధర్మకామార్థ తత్వజ్ఞో
నిగ్రహా నుగ్రహే రతః
* * *

---

* తమ్ముని భార్య నపహరించినవానికి వధ దండముగా విధించిన శ్లోకము మనుస్మృతిలోఁ గానరాకున్నది.

తస్య ధర్మ కృతా దేశా
వయ మన్యేచ పార్థివాః
చ రామో వసుధాం కృత్స్నం
ధర్మ సంతాన మిచ్ఛవః

పైశ్లోకములవలన భరతుఁడే రాజైనట్లు రాముఁ డొప్పుకొని యుండుటచే రాజు రాముఁడా? భరతుఁడా? యను ప్రశ్నకే తావులేదు. ఇప్పుడు రాముఁడు చెప్పిన దేమన భరతుని యాజ్ఞను తానును, మఱికొందఱు రాజులును ధర్మహానిని చేయు పురుషులను దండించుటకు బయలుదేఱిరఁట. అయోధ్యాకాండమున రామ భరతుల సంభాషణమునం దెక్కడను భరతుఁడు రామున కిట్టి యధికారము నిచ్చినట్లు కనఁబడదు. నిజముగా రాముఁ డరణ్యమునకు ధర్మరక్షణము చేయుటకే బయలుదేఱెనా? రాము నరణ్యమునకుఁ బంపుటలో కైక యుద్దేశము తన కుమారుఁడగుభరతుఁడు రాజ్యపరిపాలనము చేయుచున్నదినములలో రాముని ముఖము ప్రజలకు కానరాకూడ దనియును, రాముఁడు సర్వరాజచిహ్నములను విడిచి పెట్టవలె ననియును, రాముఁడు ప్రజలలో నెట్టి పలుకుబడియును లేకుండ నరణ్యములో పదునాలుగేండ్లుండిన నిఁకలో రామునివిషయమున ప్రజలు మఱచి భరతునియం దనురాగము కలిగియుండవలె ననియు గాని, అరణ్యమునకు వెళ్లినను రాముఁ డధికారమును చెలాయింపవలెనని కాదు. కానేకాక తనతోఁబాటు ధర్మరక్షణమునకై మఱికొందఱు రాజులుకూడ బయలుదేఱిరఁట. ఆమఱికొందఱు రాజు లెవరో- వారు చేసిన పను లేవియో వాల్మీకి వ్రాయలేదు.

రాముని ధర్మవిచారణ చట్టసమ్మతమా?

ఒకప్పుడు రాముఁడు ధర్మపరిపాలనమునకై వచ్చిన దండనాధికారియగు రాజే యనుకొనినను రామునివిచారణ చట్టసమ్మత మైనదా యను వేఱొక ప్రశ్న కలుగును. మనుధర్మశాస్త్రమున:

శ్లో॥ తం దేశకాలౌ శక్తించ
విద్యాం చావేక్ష్య తత్త్వతః
యథార్హత స్సంప్రణయే
న్నరేష్వ న్యాయవర్తిషు (మను. 7-16.)

అనఁగా తప్పుచేయు మనుష్యులను దండనచేయునప్పుడు దేశము- కాలము-సామర్థ్యము-విద్య, వీని నన్నిటిని రాజు యోజించిచూచి తగినట్లు శిక్ష చేయవలయు నని యర్థము. వాలిని దండించునప్పుడు పై నుదాహరింపఁబడిన దేశకాలాదుల నేనిటైనను రాముఁడు యోజించినట్లు వాల్మీకి వ్రాయలేదు.

అంతియకాక—

శ్లో॥ తస్యాంహు స్సంప్రణేతారం
రాజానం సత్యవాదినం
సమీక్ష్యకారిణం ప్రాజ్ఞం
ధర్మకామార్థకోవిదమ్. (మ)

అనఁగా పట్టాభిషేకాదిక్రియలు పొందినవాఁడుగను,సత్యము పలుకువాఁడుగను, సత్యాసత్యములను బాగుగా దెలిసి తీర్పుచేయుటయందు దక్షుఁడుగను, నీతిశాస్త్రమునందు జ్ఞానము కలవాఁడుగను, ధర్మార్థకామముల నెఱింగినవాఁడుగను నుండెడు రాజు దండనాధికారమును ధరింపవలె నని భావము. ఈ శ్లోకమున చెప్పినట్లు రాముఁడు పట్టాభిషిక్తుఁడా కాఁడు. వాదిప్రతివాదుల నుభయులను నెదుట పెట్టుకొని సత్యాసత్యవిచారమా చేయలేదు. ధర్మశాస్త్రసమ్మత మగుపాత్యమా తీసికొనలేదు. వాలిని నీవు నేరస్థుఁడ వగుదువా? కావా? యని ప్రశ్నింపనైన లేదు. వాది చెప్పినవాక్యములనే ప్రమాణ మని నమ్మి రాముఁడు వాలిని వధింపఁబూనెను. ఇది మనుధర్మశాస్త్రసమ్మత మగునా? ఒకప్పుడు తనకు బలమగు నమ్మకము తోఁచినను,

శ్లో॥ తేభ్యోధిగచ్ఛే ద్వినయం
వినీతాత్మాపి నిత్యశః
వినీతాత్మాహి నృపతి
ర్నవినశ్యతి కర్హిచిత్ (మ.)

అనఁగా "తాను న్యాయ మెఱింగియుండినను పెద్దలవలన న్యాయమును వినయముగ నడుగవలయును. (నేరస్థుఁడు) పెద్దలచే శిక్షింపఁబడినపక్షమున రాజు నశింపఁడు," అని మనువు చెప్పెను. ఈ మనుధర్మ సూక్తము ననుసరించియే పెద్దలతో రాముఁడు అరణ్యమున యోజించి ధర్మనిర్ణయము చేసెను.—అంతియ కాక రాముఁడు కార్యార్థియై సుగ్రీవు నొద్దకు వచ్చెను. సుగ్రీవుని సహాయము రామునకు కావలెను. సుగ్రీవునితో అగ్నిసాక్షిగ ప్రమాణము చేసి రాముఁడు స్నేహము చేసికొనెను. వాలి సుగ్రీవునకు బద్ధవైరి. తన మిత్రుని వైరి తనకును వైరియే కద.—అందుచే వాది తనకు పరమ స్నేహితుఁడును, ప్రతివాది తనకు శత్రువును నగుటచే నట్టి తగవులు విచారించుటకు రాముఁడు న్యాయశాస్త్ర ప్రకార మర్హుఁ డగునా? కావున నెన్నివిధములఁ జూచినను ధర్మశాస్త్ర ప్రకారము రాముఁడు వాలిని సంహరించె నని రామునితో చెప్పించుట సమంజసముగా కనఁబడదు.

రాముఁడు వాలితో యుద్ధముచేసి ధర్మయుద్ధమున రాముఁడు వాలిని సంహరించె నని చెప్పుద మనిన రాముని యుద్ధమును ధర్మసమ్మతముగా కనఁబడదు. ఏలయన యుద్ధధర్మములలో మను విట్లు చెప్పెను:

శ్లో॥ నసుప్తం నవిసన్నాహం
ననగ్నం న నిరాయుధమ్
నాయుధ్యమానం పశ్యంతం
నపరేణ సమాగతమ్ (మ.)

అనఁగా- నిదురఁబోవువానిని, ఉత్సాహము లేనివానిని, దిగంబరుని, ఆయుధము లేనివానిని, యుద్ధభూమియం దెదిరింపనివానిని, (యుద్ధమును) చూచుటకు వచ్చినవానిని చంపరా దని యర్థము. — ఇప్పుడు రాముఁ డెట్టి వాలిని చంపెనో చూడుఁడు. తన తమ్ముఁ డగుసుగ్రీవునితో పోరుచున్న వాలిని చెట్టుచాటునుండి కొట్టెను. ఇది యేయుద్ధధర్మసమ్మతమో యూహింపుఁడు.

ఇఁక నీపొంచికొట్టుటకు వాల్మీకి రామునిచే చెప్పించిన సమాధానమును చూడుఁడు.

శ్లో॥ శృణుచాప్యపరం భూయః
కారణం హరిపుంగవ
యత్ శ్రుత్వా హేతుమద్వీర
న మన్యుం కర్తు మర్హసి
నమే తత్ర మనస్తాపో
నమన్యుర్హరి యూథప
వాగురాభిశ్చ పాశైశ్చ
కూటైశ్చ వివిధై ర్నరాః
ప్రతిచ్ఛన్నాశ్చ దృశ్యాశ్చ
గృహ్ణంతి సుబహూన్ మృగాన్
ప్రధావితాన్వా విత్రస్తాన్
విస్రబ్ధాం శ్చాపినిష్ఠితాన్
ప్రమత్తాన ప్రమత్తాన్వా
నరా మాంసార్థినో భృశం
విధ్యంతి విముఖాం శ్చాపి
న చ దోషోత్ర విద్యతే
యాంతిరాజర్షయ శ్చాత్ర
మృగయాం ధర్మకోవిదాః
తస్మా త్త్వం నిహతో యుద్ధే
మయా బాణేన వానర
అయుధ్యన్ ప్రతియుధ్యన్ వా
యస్మా చ్ఛాఖామృగో హ్యసి.

వాల్మీకి రామునిచే చూపించిన యీ మహత్తరహేతువును తిలకింపుఁడు. వాలి క్రోఁతి యఁట. జంతువులను మాంసాభిలాషు లగురాజు లేవిధమున వేఁటాడినను వేఁటాడవచ్చునఁట. పరమధర్మకోవిదు లిట్లు చేయుచుండిరఁట—ఇంతలో రాముని వాద మెంత బలహీనముగా మాఱెనో చూడుఁడు. ఇంతవఱకును వాలిని మానవునిగా భావించి యాతఁడు తమ్మునిభార్య నపహరించె నని చెప్పి యాతని శిక్షించుటకు మనుధర్మశాస్త్రమును ప్రమాణముగాఁ జూపినవాఁడు ఇప్పు డింత వేగముగా వాలిని జంతువుగా మార్చుట వింతను గొలుపుచున్నది. ఇంతే కాక రాముని వెనుకటివాద మంతయు వాలిని జంతువును చేయుటలో తుడుచుకొని పోవుచున్నది. ఎట్లన, వాలిని జంతువుగనే భావించిన జంతు వగువాలిపట్ల మనుధర్మశాస్త్రమే వర్తింపదు. మనుధర్మశాస్త్రము మానవులకొఱకు వ్రాయఁబడెనుగాని, మృగములకొఱకు వ్రాయఁబడలేదు. జంతువులు విచ్చలవిడి సంచరించునప్పుడు వావివరుసలు చూచుకొని సంచరించునా? అవునై దానిమీద పడినప్పుడు మనుధర్మశాస్త్రప్రకారము రాజు ఆదూడను దండించునా? ఈవాదము మఱియు పరిహాసమున కాస్పద మగుచున్నది.

నిజముగా రాముఁడు వాలిని మృగముగా భావించి వేఁటాడినను ధర్మకోవిదులగు మాంసాభిలాషులు క్రోఁతులను వేఁటాడరు. ఏలయన క్రోఁతిమాంసము మానవు లెవ్వరును భక్షింపరు. దీనిచర్మమును పనికిరాదు. దీని యెంముకలుగాని, రోమములుగాని యేపనికిని పనికిరావు. ఈ సమాధానమును వాల్మీకి వాలితో నీక్రిందివిధమునఁ జెప్పించియు మరల నిక్కల తొట్రుపడెనో తెలియదు.

శ్లో॥ అభార్యం చర్మ మే సద్భి
ర్రోమా ణ్యస్థి చ వర్జితం
అభక్ష్యాని చ మాంసాని
త్వద్విధై ర్ధర్మచారిభిః—(కిష్కిం)
పంచపంచనఖా భక్ష్యాః
బ్రహ్మక్షత్రేణ రాఘవ
శల్యకః శ్వావిధో గోధా
శశః కూర్మశ్చ పంచమః
చర్మ చాస్థి చ మే రాజన్
న స్పృశంతి మనీషిణః
అభక్ష్యాణి చ మాంసాని
సోహం పంచనఖో హతః

వాలితో నిట్టి తెలివైన ప్రశ్న వేయించియు రామునిచేమాత్రము సంతృప్తికర మగుసమాధానమును చెప్పింపలేక వాల్మీకి తొట్రుపడినట్లు కనఁబడుచున్నది. రామునిచే పరస్పరవిరోధములగు నిన్నిసమాధానములు చెప్పించుటకంటె 'సుగ్రీవునితో నేను మైత్రి యొనరించుకొంటిని గావున మిత్రకార్య మొనరించుట నా విధి' యని యొక సమాధానము చెప్పి యూరకుండిన బాగుండెడిదేమో? యీవాలికిని రామునకును గలసంభాషణఘట్టమును వ్రాయకపోయిన నంతకంటెను బాగుండెడి దని తోఁచుచున్నది.

ఇవి యిట్లుండ పుత్రవతి యగుతారను, (విఠంతువును,) వాలిమరణానంతరము రాముఁడు సుగ్రీవున కెట్లుకట్టఁబెట్టెనో తెలియదు. ఇది దేశాచారమేమో?

II
కిష్కింధ యెక్కడది?

ఇఁక గొందవసందేహ మేమన, కిష్కింధ యెక్కడది? దీనికి నాలుగు దిక్కులం గల నదులును, పర్వతములును, దేశములును నెవ్వి?

రాముఁ డరణ్యవాసమునకుఁ బోవునప్పుడు దక్షిణముఖముగా బయలుదేఱి సరయూనదిని దాఁటి మొదట చిత్రకూటమును చేరెను. అక్కడనే భరతుఁడు రాముని కలసికొనెను. పిమ్మట రాముఁడు కొన్ని ఋష్యాశ్రమములు చూచుకొనుచు, గోదావరీతీరమునం గల పంచవటియొద్ద కొంతకాలము నివసించి యక్కడ సీతను కోల్పోయెను. అటుపిమ్మట సీతను వెదకుచు దక్షిణముఖముగాఁ బోయి ఋష్యమూకాద్రిపై నున్న సుగ్రీవునితో స్నేహముచేసి వాలిని చంపి సుగ్రీవునకు కిష్కింధారాజ్యము నొసఁగెను. దీనినిబట్టి కిష్కింధ మైసూరుప్రాంతమున నున్నదని చరిత్రకారులు కొందఱు నిర్ణయించిరి. కాని సుగ్రీవుఁడు సీతను వెదకుటకు వానరులను నాలుగుదిక్కులకును పంపు సందర్భమున కిష్కింధకు నాలుగుదిక్కులం గలనదులను, దేశములను నెట్లు వర్ణించెనో చూడుఁడు.

తూర్పు - శ్లో॥ అధిగచ్ఛ దిశం పూర్వాం। సశైల వన కాననామ్
తత్ర సీతాం చ వైదేహీం। నిలయం రావణస్య చ
మార్గధ్వం గిరి శృంగేషు। వనేషుచ నదీషుచ
నదీ భాగీరథీం రమ్యాం। సరయూన్ కౌశికీ తథా
కాళిందీం యమునాం రమ్యాం। యామునంచ మహాగిరిం
సరస్వతీం చ సింధుంచ। శోణం మణి నిభోదకం
మహీం కాలమహీం చైవ। శైల కానన శోభితాం
బ్రహ్మమాలాన్ విదేహాం శ్చ। మాలవాన్ కాశి కోసలాన్
మాగధాం శ్చ మహాగ్రామాన్। పుండ్ర వంగాం స్తథైవచ.
(కిష్కింధాకాండ)

దక్షిణము - శ్లో॥ సహస్రశిరసం వింధ్యం। నానాద్రుమలతాయుతం
నర్మదాం చ నదీం దుర్గాం। మహోరగనిషేవితామ్ 8
తతో గోదావరీం రమ్యాం। కృష్ణవేణీం మహానదీమ్
వరదాంచ మహాభాగాం। మహోరగ నిషేవితామ్ 9
మేఖలా ముత్కలం చైవ। దశార్ణ నగరా ణ్యపి
అశ్వవంతీ మవంతీం చ। సర్వ మేవాను పశ్యత 10
విదర్భాన్ ఋషికాం శ్చైవ। రమ్యాన్ మాహిషకా నపి
తథా వంగాన్ కళింగాంశ్చ। కౌశికాం శ్చ సమంతతః 11
అన్వీక్ష్య దండకారణ్యం। సపర్వత నదీ గుహాం
నదీం గోదావరీం చైవ। సర్వ మేవా నుపశ్యత 12
తథైవాంధ్రాంశ్చ పుండ్రాంశ్చ। చోళాన్ పాండ్యాన్ సకేరళాన్

పశ్చిమము- శ్లో॥ సురాష్ట్రాన్ సహబాహ్లీకాన్। శూరాన్ భీమాం స్తథైవచ
స్ఫీతాం చ న పదాన్ రమ్యాన్। విపులాని పురాణి చ
* * * *
మురచీ పత్తనం చైవ। రమ్యం చైవ జటీపురం
అవంతీ మంగ లోపాంచ। తథా చాలక్షితం వనమ్.
రాష్ట్రాణిచ విశాలాని। పత్తనాని తత స్తతః 13
సింధు సాగరయో శ్చైవ। సంగమే తత్ర పర్వతః 14
(సర్గ 42.)

ఉత్తరము- శ్లో॥ దిశం హ్యుదీచీం విక్రాంతాం। హిమశైలావతంసకాం
సర్వతః పరిమార్గధ్వం। రామపత్నీ మనిందితాం 5
తత్ర మ్లేచ్ఛాన్ పులిందాం శ్చ। శూరసేనాం స్తథైవచ
ప్రస్థలాన్ భరతాం శ్చైవ। కురూంశ్చసహమద్రకైః
కాంభోజాన్ యవనాం శ్చైవ। శకా నారట్టకా నపి
బాహ్లీకాం ఋషికాం శ్చైవ। పౌరవా నథ టంకణాన్
(సర్గ 43.)

అనఁగా:—

తూర్పున— 1 భాగీరథి, 2 సరయు, 3 కౌశికి, 4 కాళింది, 5 యమున, 6 సరస్వతి, 7 సింధు మొదలగు నదులును, బ్రహ్మమాల. విదేహ, మాళవ, కాశి, కోసల, మగధ, పుండ్ర, వంగ మున్నగు దేశములును కలవు.

దక్షిణమున—1 వింధ్య, 2 నర్మద, 3 గోదావరి, 4 కృష్ణవేణి, 5 మహానది, 6 వరద మున్నగు కొండలు నదులును, 6 ఉత్కళ, 7 దశార్ణ, 8 అశ్వవంతి 9 అవంతి, 10 విదర్భ, 11 వంగ, 12 కళింగ, 13 కౌశిక, 14 దండకారణ్యము, 15 ఆంధ్ర, 16 పుండ్ర, 17 చోళ, 18, పాండ్య, 19 కేరళ.

పశ్చిమమున:— 1 సురాష్ట్రము, 2 బాహ్లీకము, 3 శూరము, 4 భీమము, 5 అంగ, 6 అవంతి, 7 సింధుసాగరసంగమము మున్నగునవి.

ఉత్తరమున:—1 హిమవంతము, 2 మ్లేచ్ఛ, 3 పులింద, 4 శూరసేన, 5 మద్ర, 6 కాంభోజ, 7 యవన, 8 శక, 9 బాహ్లీక మున్నగునవి.

పాఠకమహాశయులారా! సుగ్రీవుఁడు చెప్పిననాలుగుదిక్కులంగలనదులను, దేశములను, కొండలను మీరు చదివితిరిగదా? ఇఁక నీనాలుగుదిక్కులం గలదేశముల కును నడుమను గలప్రదేశ మేదో మీరే నిర్ణయింపుఁడు. ఇందుదాహరింపఁబడిన నదులును, దేశములును గలపట మొకటి యిక్కడ చూపితిని. దీనినిబట్టిచూడపూర్వ



1. ఉత్తరదేశమున గుర్తింపబడిన కిష్కింధ వాల్మీకి చెప్పిన సరిహద్దుల మధ్యమున గలది,
2. దక్షిణమున గుర్తింపబడిన కిష్కింధ చరిత్రకారులు గుర్తించినది.

మార్యులు నివసించిన సప్తసింధు ప్రదేశమునకు కొంచెము ప్రక్కగా కిష్కింధ కలదని చెప్పవలసివచ్చును. తూర్పున యమున, కురుక్షేత్రము, దక్షిణమున నర్మద, వింధ్య పశ్చిమమున సురాష్ట్రము సింధుసాగర సంగమము, ఉత్తరమున హిమాలయములగల ప్రదేశమును కొంచెము హెచ్చుతగ్గులతో నీపటమున గుర్తుపెట్టితిని. చరిత్రకారులు చెప్పిన దక్షిణమునందలి కిష్కింధయు, పటమున గుర్తుపెట్టితిని. ఇందేది నిజమైన కిష్కింధ యని బుధులు చదువరులు నిర్ధారణ చేయవలసి యున్నది. మొదట వాల్మీకి వ్రాయుటలో రాముడు గోదావరీతీరము నకు వచ్చినట్లు వ్రాసెను. పిమ్మట గోదావరి తరించి యెంతో దక్షిణమునకు వచ్చి కిష్కింధను చేరెను. అట్టి కిష్కింధకు దక్షిణమున వింధ్యయు, నర్మదయు నెట్లుండుటకు వీలుండును? దక్షిణాపథమునకు తూర్పున గంగ, యమున, నదు లెట్లుండును? పశ్చిమమున సింధుసురాష్ట్రము లెట్లుండును? ఈసరిహద్దులు చెప్పుటలో వాల్మీకి యుద్దేశమేమి?—వాల్మీకియాశ్రమము గంగానదిని దాటి కొంతదూరముపోయిన పిమ్మట నెక్కడనో యున్నట్లు సీతను లక్ష్మణుడు దరణ్యమున దిగబెట్టుసందర్భమున వాల్మీకి వ్రాసెను. ఆయాశ్రమ మీసరిహద్దుల మధ్యస్థమైయుండునేమో పాఠకులను యోజింపగోరెదను. కిష్కింధను నాలుగుదిక్కులం గల ప్రదేశములను చెప్పుటకు మారుగ పొరపాటున తన యాశ్రమమునకు నాలుగుదిక్కులం గల భూములను పేర్కొనె నేమో?

III

రాముడు సీతను పరిత్యజించుట న్యాయమా?

రాముడు సీతను విడిచిపెట్టి నిందుచూలాలిని నరణ్యమునకు పంపివేయుట యెంతవఱకు న్యాయమో, తా నామెకు విధించిన శిక్ష యెంతవఱకు చట్టసమ్మతమో యనునది నా యనుమానవశంక. రాముడు రావణుని సంహరించినపిమ్మట సీతను గాంచి యామెయందు తన కనుమానమున్నదనియును, అన్యపురుషునింట కొంతకాలము నివసించియున్న స్త్రీని మరల తా నంగ్రహించుట ధర్మవిరోధమనియును, అందుచే సీతను తన యిచ్చవచ్చినచోటికిపోయి తన యిచ్చవచ్చిన పురుషుని స్వీకరింపవచ్చుననియును రాముడు చెప్పెను. గుడ కామె యొక్క నైర్మల్యమును పరిశోధించుటకై యామె నగ్నిప్రవేశము చేయించెను. అప్పు డామెను నగ్నిహోత్రుడు కనుగందకుండ, తలపూవైన వాడకుండ భద్రముగా దీసికొనివచ్చి రామునకప్పగించి యిట్లు చెప్పెను.

శ్లో॥ అక్లిష్ట మాల్యాభరణాం । తథారూపాం మనస్వినీం
దదౌ రామాయ వైదేహీం । అంకే కృత్వా విభావసుః
అబ్రవీచ్చ తదా రామం । సాక్షీ లోకస్య పావకః
ఏషా తే రామ వైదేహీ । పాప మస్యాం న విద్యతే
నైవ వాచా, న మనసా । నానుధ్యానాన్న చక్షుషా
సువృత్తా వృత్తశౌండీర । నత్వా మపిచ చారహా॥

అనగా—ఓరామా! "ఈమెయందు పాపము లేదు. ఈమె మనస్సు చేతగాని, వాక్కుచేతగాని, ధ్యానముచేతగాని, చూపుచేతగాని వ్యభిచరించి యుండలేదు." అని అగ్నిదేవుడు సాక్ష్యమిచ్చెను. బ్రహ్మేంద్రాదులును పొగడిరి. పిమ్మట రాముడు సీతను గైకొని అయోధ్యానగరము ప్రవేశించి పట్టాభిషిక్తుడై రాజ్యపరిపాలనము చేయుచుండెను. ఇట్లుండగా నొకనాడు చారుడు రామునియొద్దకువచ్చి "అయ్యా! పౌరులు కొందఱు తమరు రావణునింట చిరకాల ముండిన సీతను మరల తీసికొనివచ్చిరనియును, నది నింద్యమనియును, రాజ్యమును పరిపాలించుచుండిన రాముడే యిట్లు చేయ ప్రజలుకూడ నట్లే ప్రవర్తించెదరనియు ననుకొనుచున్నారు," అని చెప్పెను. ఆ మాటలపై రాముడు తమ్ములను పిలిచి తమ్ములారా! రాజ్యములోని ప్రజలు నన్నుగూర్చియు, సీతనుగూర్చియు నేమను కొనుచున్నారో విన్నారా? ఎవని యపకీర్తి లోకమున నెంతకాల ముండునో యంతకాలమును వాడు నరకమున నుండును. నేనీ దుష్కీర్తిని భరింపజాలను. అందుచే "లక్ష్మణా! నీవు రేపు సీతను తీసికొనివెళ్లి యరణ్యమున దిగవిడిచి రమ్ము" అని చెప్పెను. తదాజ్ఞానుసారము లక్ష్మణుడు నిరపరాధయు, నిండుచూలాలును నగు సీతను నరణ్యమున విడనాడి వచ్చెను.

రామాయణకథ నిజముగా జరిగిన చరిత్రమే యనుకొనినచో రాముని పరిపాలనమున కిది యొకగొప్పకళంకము కాదా? ఏల యన నగ్నిసాక్షిగా దాను వివాహము చేసికొనిన ధర్మపత్నిని, నిర్దోషి యని అగ్నిహోత్రునిచే నిర్ధారణ చేయబడిన ధర్మపత్నిని, దేవతలందఱిచే నిర్దోషి యని చెప్పబడిన ధర్మపత్నిని, అజ్ఞాను లనుకొను నిరాధారము లగుపలుకులను నాధారముగా తీసికొని తన యంతరాత్మకు విరోధముగా సత్యమునకు విరుద్ధముగా, వివేకవిహీనులను సంతృప్తి పఱచుకొఱకు విడిచిపెట్టునా?— దేవతలవలన కీర్తి పొగడబడును ననియును, దుష్కీర్తి నిందింపబడు ననియును రాముడు చెప్పెనుగదా? సీతయొక్క సహజపాతివ్రత్యము దేవతలకు తెలియదా? అగ్నిహోత్రుని సాక్ష్యము దేవతలకు చాలదా? ఇవియన్నియు కలిగియుండియు, దేవతలుకూడ ప్రాకృతజనములచే ననుకొనుచున్న మాటలను పాటించి నిష్కళంక మగు సహజసత్కీర్తిని కీర్తింపక కృత్రిమకీర్తినే కీర్తించెదరా? సీతను విడిచిపెట్టుటవలన శ్రీరామునకు కలుగునది సత్యమైనకీర్తియా? కృత్రిమమైనకీర్తియా? రాముడు కృత్రిమకీర్తికై యాశపడి నిరపరాధినియునియెఱిగియు ధర్మపత్నిని వీడుట న్యాయమా? ఇది కల్పితకథయేయైనచో వాల్మీకి యీకథపట్టున నేల యింత రసాభాస మొనరించెను? రాముడు శాస్త్రబద్ధుడ ననియును, మనుధర్మశాస్త్రము ననుసరించెదననియును చెప్పెనుగదా? మను వెట్టిభార్యను విడిచిపెట్టుమని తనధర్మశాస్త్రమున జెప్పెను. సీతవంటి నిరపరాధి యగుభార్యను విడిచిపెట్టు మని శాస్త్రకారుడును చెప్పలేదే? ఈ విషయమున ధర్మశాస్త్రచర్చయైనను రాముడు చేసినట్లు కనబడదే? నిరపరాధ లగు స్త్రీలపై నిందలు మోపినవారిని రాజు శిక్షింపవలెనని ధర్మశాస్త్రము చెప్పుచుండగా నాపనిమాని నిరపరాధులను శిక్షించు టెటిన్యాయము? సీతయొక్క పాతివ్రత్యము మరల శోధింపవలె నని వాల్మీకికి బుద్ధిపుట్టినయెడల అయోధ్యలో మఱియొకసారి ప్రజలయెదుట సీతను నగ్నిప్రవేశము చేయింపరాదా?

IV

అహల్యాశాపవిమోచనము

ఇక నాల్గవ విషయ మేమనగా— రాముని త్రేతాయుగ పురుషునిగా వాల్మీకి వ్రాసెను. అహల్య గౌతమునిచే శపింపబడి శిలయై పడియుండి యీ కృతయుగపురుషుడగు రామునిపాదధూళిని శాపవిముక్తి పొందినట్లును, గౌతముడు రాముని పూజించినట్లును, అహల్యపుత్రు డగు శతానందుని రాముడు జనకునింట జూచినట్లును, రామాయణమున గలదు. శతానందుడు కృపాచార్యునకు పితామహుడు. ఈకృపాచారి భారతయుద్ధకాలమునాటివాడు. పాండవుల గురువు. వీరి వంశవృక్షమును తిలకింపుడు.

శ్లో॥ ముద్గలస్యాపి మౌద్గల్యాః । క్షత్రోపేత ద్విజాతయః
ఏతేహ్యాంగిరసః పక్షే । సంస్థితాః కాణ్వ ముద్గలాః
ముద్గలస్య సుతో జ్యేష్ఠః । బ్రహ్మిష్ఠ స్సుమహాయశాః
ఇంద్రసేనాయతో గర్భం । వధ్యశ్వం ప్రత్యపద్యత
వధ్యశ్వా న్మిథునం జజ్ఞే । మేనకాయా మితి శ్రుతిః
దివోదాసశ్చ రాజర్షి । రహల్యా చ యశస్వినీ
శతానందం ఋషిశ్రేష్ఠం । తస్యా సుమహాయశాః
పుత్రస్య ధృతిర్నామ । ధనుర్వేదస్య పారగః
తస్య సత్య ధృతే శ్శుక్రం । దృష్ట్వాప్సరస మగ్రతః
ప్రచస్కందే శరస్తంబే । మిథునం సముపద్యత
కృపయా యచ్చ జగ్రాహ । శంతను ర్మృగయాం గతః।
కృపస్మృత స్సవై తస్మాత్ । గౌతమీ చ కృపీ తథా।
ఏతే శారద్వతాః ప్రోక్తాః। ఔచథ్యా గౌతమాన్వయాః

భద్రాశ్వుడు

1 కంపిలుడు, 2 యవీనరుడు, 3 బృహదిషుడు, 4 సృంజయుడు, 5 ముద్గలుడు

ముద్గలుడు
బ్రహ్మిష్ఠుడు = ఇంద్రసేన
వధ్ర్యశ్వుడు = మేనక
దివోదాసుడు — అహల్య = శరద్వతుడు
శతానందుడు
సత్యధృతి
ద్రోణుడు = కృపి — కృపాచారి
అశ్వత్థామ

భారతయుద్ధకాలమునాటి కృపాచార్యుని పితామహుడగు శతానందుడు త్రేతాయుగమునాటి శ్రీరాముని కాలమున నుండుటకు లెక్కలు సరిపోవునా? వాల్మీకి యీకథ నిక్కడ ముడిపెట్టుట కేమి హేతువో? ప్రాయశః శ్రీరాముని పాదరజముయొక్క మాహాత్మ్యమును చూపుట కీకథ నిక్కడచొప్పించె నేమో?—లేక—కథ చరిత్రాత్మకము కానప్పుడును, లోకమునకు రాముని పవిత్రతయే చూపుట ప్రధానమైనప్పుడును నీకథ నిక్కడ పెట్టిన నేమిప్రమాదమని వాల్మీకి భావించె నేమో?

చిత్రపటముల వివరణము

గాంధీ మహాత్ముడు:—"జగమెఱిగిన బ్రాహ్మణునికి జంజమేల" యనునట్లు మహాత్మా గాంధిగారినిగూర్చి ప్రత్యేకముగా మేము నాచదువరులకు బరిచయము గలిగింపవలసిన పనిలేదు. ఖద్దరు నిధికిని, లజపతిరాయిగారి స్మారకనిధికిని విరాళముల బ్రోగుచేయుటకు మహాత్ముడిపు డాంధ్రమండలముల సంచార మొనర్చుచున్నారు. ప్రజలు వారికి నిండు భక్తిస్వాగత మొసగుచు తెలుగువారి యాతిథేయ సత్కారమును క్రియాపూర్వకముగ రుజువుపరచుచున్నారు.

కీ॥ శే॥ దేశబంధు లాలా లజపతిరాయిగారు:—మన దేశ నాయక ప్రథమ గణములయం దొకరుగ బ్రఖ్యాతి వహించిన దేశబంధు లాలా లజపతిరాయిగారి నామము 1907 సం॥ రమునుండియు భారతవర్షమునందంతటను బ్రసిద్ధికివచ్చినది. పూర్వ పశ్చిమార్థగోళములం దంతటను సంచార మొనర్చి జాతీయ అంతర్జాతీయ సమస్యల గూలంకషముగ నెఱిగిన యీ భారత రాజ్యాంగశాస్త్రపండితుడు కలకత్తాయందు జరిగిన ప్రత్యేక దేశీయ మహాజనసభ కధ్యక్షునిగ నెన్నుకొనబడి గౌరవింపబడినారు. ఇటీవల చాల సంవత్సరములు అసంబ్లీ సభ్యత్వమును వహించి ప్రభుత్వమును తీవ్రముగ విమర్శించుచు వచ్చినారు. గొప్పవక్తయు, పత్రికారచయితయు నైన లాలాజీ గారికి సైమనుకమీషను వారు లాహోరులో దిగినప్పు డేర్పడిన కల్లోలములో కొన్ని బలమైన గాయములు తగిలి అటుతరువాత ప్రాణములు బోయినవి. వీరి మరణమువలన భారతమాత యొకపుత్రరత్నమును గోలుపోయినది.

పండిత మోతీలాలు నెహ్రూగారు:—మొన్న కలకత్తాలో జరగిన దేశీయ మహాజనసభకును, అన 1919 సం॥ రములో లాహోరునందు జరిగిన దేశీయ మహాజనసభకు నధ్యక్షతను వహించిన పండిత మోతీలాలు నెహ్రూగారు స్వరాజ్యపక్ష నిర్మాణమునకు కీ॥ శే॥ దేశబంధు దాసుగారికి కుడిచేయిగ బనిచేసి 1923 సం॥ రమునుండియు లెజస్లేటివ్ అసంబ్లీలో ప్రభుత్వ ప్రతిఘటన పక్షనాయకులుగ బనిచేయుచు దాసుగారి యనంతరమునుండియు స్వరాజ్యపక్షమునకు నాయకులుగ నెన్నుకొనబడి తమ కార్యక్రమము ననుసరించి దేశసేవ యొనర్చుచున్నారు. ఈ ధీరుని నాయకత్వముక్రింద నేర్పడిన యుపసంఘమువారు తయారుచేసిన భారత రాజ్యాంగ స్వరూపమును గూర్చిన చిత్తుమసాయిదా అఖిలపక్షసభవారిచేతను దేశీయ మహాజనసభవారిచేత నంగీకరింపబడియున్నది.

పండిత మదనమోహన మాళవ్యగారు:—భారత రాజకీయ నాయకులందు పండిత మదనమోహన మాళవ్యగారు శాంతిదూతగ విఖ్యాతి నార్జించుచున్నారు. ప్రభుత్వమువారును బ్రజలును మెచ్చుకొనునట్లు చాల నిలుకడ గలయభిప్రాయములతో మాటల తూచి యుపన్యసించు స్వభావముగల యీ పూర్వాచార బ్రాహ్మణనాయకుడు వారణాశియందలి హిందూ విశ్వవిద్యాలయమును స్థాపించి శాశ్వతయశశ్చంద్రికల వెలయించుకొనినాడు. అస్పృశ్యతా నివారణమున కీయన యొనర్చుచున్న ప్రబోధము సంఘసంస్కరణపరాయణులకు గూడ నాశ్చర్యమును గల్పించుచున్నది.

శ్రీ సుభాష్‌చంద్రబోసుగారు:—ఐ. సి. ఎస్. పరీక్షయందు కృతార్థులయ్యు దేశసేవార్థము దొరతనోద్యోగమునకు రాజీనామాను దాఖలుచేసిన సుభాషచంద్రబోసుగారు స్వరాజ్యపక్షమువారి యాజమాన్యముక్రింద కలకత్తా కార్పొరేషను పరిపాలింపబడిన దినములయందు దానికి కమీషనరుగ బనిచేసినారు. ప్రభుత్వమువారిచే వీరు నిర్బంధింపబడి బందీ ద్రోయబడియున్నను వంగదేశజులు వీరిని రెండుమారులు ప్రాంతీక చట్టనిర్మాణసభకు ప్రతినిధిగ నెన్నుకొనినారు. మొన్న జరగిన దేశీయమహాజనసభయందు వీ రైచ్ఛికభటాధ్యక్షునిగనుండి బ్రశంసార్హముగ తమ ధర్మమును నిర్వర్తించినారు. వంగ యువజనులందు బాబూ సుభాషచంద్రబోసుగారిని నాయకులని చేర్కొనవచ్చును.

పండిత జవహరులాలు నెహ్రూగారు:—పండిత మోతీలాలుగారి యేకపుత్రులగు జవహరులాలు నెహ్రూగారు సహాయనిరాకరణ ప్రారంభమున బ్యారిష్టరుపనికి రాజీనామా దాఖలుచేసి తదారభ్య దేశసేవయందు నిమగ్నులై బనిచేయుచున్నారు. యూరపుఖండమునం దనేకమారులు సంచార మొనర్చి అక్కడి రాజకీయపరిస్థితుల బ్రత్యక్షప్రమాణమున బరీక్ష సల్పినారు. ప్రకృతమున దేశీయమహాజనసభకు కార్యదర్శిగ నెన్నుకొనబడిన సమిష్టి వాదకోటికి జెందిన భారతీయ యువజన నాయకులు.

సర్. అబ్దుల్ రహీము సాహెబు బహద్దరువారు:—మదరాసు ప్రధాన న్యాయమూర్తిగ బనిచేసిన వీరికి వంగరాష్ట్ర ప్రభుత్వమువారి కార్యనిర్వాహకసభయందు న్యాయశాఖాపదవి యొసగబడినది. ఆయుద్యోగమును నిర్వహించినతరువాత సర్ అబ్దుల్ రహీము సాహెబు బహద్దరువారు మహమ్మదీయవాదము నవలంబించి హిందువుల యాగ్రహమునకు గురియైరి. మంత్రుల నియామకము వీరి స్వాధీనపరచబడినను శాసనసభయందు వీరు బలమును సంపాదింపజాలకయుండలేదు. సైమనుకమీషను వ్యవహారములందు ప్రభుత్వమునకు వ్యతిరేకముగ బనిచేసిరి. రానున్న శాసనసభా యెన్నికలందు పోటీ చేయ దలపెట్టిక పరిమించినామని వీరు ప్రచురించుచున్నారు.

తిరువాన్కూరు మహారాణీగారు (జూనియరు):—ప్రకృతపు మైనరు రాజావారి జనని. సంఘసంస్కరణాభిమానమున బ్రసిద్ధిని బడయుచున్న యీయువ తీమధ్య జరిగిన భారత మహిళాసంస్కరణసభ కధ్యక్షురాలిగ నెన్నుకొని భారత స్త్రీసంఘము వారి గౌరవము గాంచినారు.

శ్రీమతి శారదాబాయి నాయుడుగారు:—పూనా సేవాసదనమువారిచే పోషింపబడి చేయబడిన వైద్యోపచారిణి. ఉన్నతవిద్యను బడయుట కింగ్లండునకు వెడలిన యీమె జన్మస్థానము హైదరాబాదు.

శ్రీ ఆరండేలు సతిగారు:—రుక్మిణీ అమ్మాళు అను నీమె బ్రాహ్మణవనితయయ్యు దివ్యజ్ఞానసమాజనియమముల ననుసరించి జార్జి ఆరండేలు అను శ్వేతముఖుని బెండ్లియాడి అంతర్జాతీయ వివాహములు మదరాసు రాష్ట్రమునందును తలయెత్తుటకు దారి చూపినది.

శ్రీమతి పద్మావతి కనకరత్నము సతిగారు:—భారతీయ విశ్వవిద్యాలయములందును, ఆంగ్లేయ విశ్వవిద్యాపీఠములందు నుత్తమ పరీక్షలయందుత్తీర్ణతనుగాంచిన యీమె కాశీయందలి స్త్రీల కళాశాల పరిశీలకురాలుగ నియమింపబడినది.

చదలవాడ ఆదెమ్మగారు:—గుంటూరు మండలాంతర్గత పేరుకలపూడి నివాసులును, కమ్మ సాంఘికులు నైన కీ॥ శే॥ చదలవాడ సుబ్బయ్యగారి ధర్మపత్ని. స్వగ్రామమందలి పఠనాలయ నిర్మాణమున నైదువందల రూప్యములును, గుంటూరు కమ్మవిద్యార్థి వసతిగృహనిర్మాణమున నైదువందల రూప్యములును విరాళ మొసగి తనకు విద్యయందు గల ఆదరభావమును బ్రకటించియుండుటయగాక తనయొద్ద కరుదెంచు బీదలగు విద్యార్థుల కనేకవిధముల సాయ మొనర్చుచున్న ధర్మాత్మురాలు.

శ్రీమతి శారదాబాయిగారు:—మహారాష్ట్ర సంఘవనితలయందు పట్టభద్రతను బడసినవారిలో ప్రథమ గణనీయ మగు నీమె యిటీవల జరగిన మదరాసు విశ్వవిద్యాలయ స్నాతకసభయందు పట్టమును గ్రహించియుండెను.

దేవి కమలాక్షి పాండలేగారు:—మేజరు పాండలేగారి సతీమణి. బ్రాహ్మణేతరోద్యమాభిమానిని. ఇటీవల జరగిన ఆత్మగౌరవ యువజన సభాధ్వజారోహణోత్సవమును జరపి గౌరవము నార్జించినది.

శ్రీమతి కమలా మీననుగారు:—శ్రీ గోపాల మీనన్ ఎం. ఎల్. సి. గారి తనయ. చేతిబంతియాటయందు చాల ప్రవీణతను బడసి అనేక జయపత్రముల నందుకొనినది.

గౌ॥ సర్. నార్మన్ మార్జొరిబ్యాంక్సుగారు:—మదరాసు ప్రభుత్వమువారి కార్యనిర్వాహకసభా ప్రథమసభ్యులు. ప్రకృతపు గవర్నరుగారి యుద్యోగానంతరమున ఆక్టింగు గవర్నరుగ బనిచూచునట్లు శ్రీ సార్వభౌము లంగీకరించినారు.

శ్రీ ఘోషను ప్రభువుగారు:—ఘనతవహించిన ఘోషను ప్రభువుగారి మదరాసు గవర్నరు యుద్యోగకాలము ముగియవచ్చినది. రాజప్రతినిధి యిర్విను ప్రభువుగారు సెలవుమీద నింగ్లాండునకు బోనుండుటచే నాపదవిని వీరు తాత్కాలికముగ నిర్వహించునట్లు శ్రీ సార్వభౌము లంగీకరించినారు. చాల యుదారులనియు, సౌమ్యులనియు యీ ప్రభువు ఖ్యాతి నార్జించినారు.

గా॥ టి॥ ఇ. మాయరుగారు :— మదరాసు దొరతనమువారి కార్యనిర్వాహక సభయందు న్యాయసభ్యులుగ నున్నారు. నిమ్నజాత్యుద్ధారణయందు వీరి కభిమానము మెండు.

సైమనుసంఘ సంయుక్త సమావేశము :— ఇందు యిండియను స్టాట్యుటరీ కమీషను సభ్యులును, సెంట్రలుకమిటీ సభ్యులును, మదరాసు కమిటీ సభ్యులు నున్నారు. సర్. శంకరన్నాయరుగారును, సర్. ఏ. పి. పాత్రోగారును సర్. జాన్ సైమనుగారును, మధ్య నాసీనులై యున్నారు.

గా॥ సర్. మహమ్మదు ఉస్మాన్ సాహెబు బహద్దరు వారు :— మదరాసు ప్రభుత్వమువారి కార్యనిర్వాహక సభాసభ్యులు. ఇదివరకు పూర్వము శాసనసభా ప్రతినిధిగను, మదరాసు కార్పొరేషను అధ్యక్షునిగను బనిచేసి కీర్తిని బడసిన గొప్ప బ్రాహ్మణేతరోద్యమాభిమాని.

ఏ. వై. జి. క్యాంబెల్ గారు :— మదరాసు దొరతనమువారి ప్రధానకార్యదర్శియైన వీరు యిండియను సివిల్ సర్వీసులోనివారు.

గా॥ దీ॥ బ॥ కృష్ణమనాయరుగారు :— మదరాసు దొరతనమువారి కార్యనిర్వాహకసభయందు న్యాయశాఖాసభ్యులుగనున్న వీరు బ్రాహ్మణేతరపక్షనాయకులలో నొకరు. గొప్ప ధారాళాంతఃకరణము గలవారు.

విన్‌స్టెడుగారు :— మదరాసునందలి గొప్ప నగలవ్యాపారులగు పి. ఆర్. అండు సన్సువారి దొకభాగస్వామి. కార్పొరేషను సభ్యులు.

సర్. గార్డన్ ఫ్రేజరుగారు :— బెస్టు అండుకంపెనీ యజమానులు అసెంబ్లీయందును, స్థానిక శాసనసభయందును యూరోపియనులపక్షమున ప్రతినిధిగ పనిచేసియుండెను.

డబ్లియు. హెచ్. లూకరుగారు :— అడిసను కంపెనీ యజమానులు.

సర్. జేమ్సు సింపసను :— గార్డన్ వుడ్‌రాఫ్ కంపెనీ యజమానులు. మదరాసు యూరోపియను ఛేంబరు అఫ్ కామర్సునకు చాలకాల మధిపతిగ బనిచేసియుండెను. ఇపుడసెంబ్లీయందు సభ్యులుగనున్నారు.

సర్. అలగ్జాండర్ మాక్డుగల్ :— సింపను అండుకంపెనీ యజమానులు. మదరాసు రాష్ట్రీయ యూరోపియను సంఘాధ్యక్షులుగను బనిచేసియుండిరి.

సి. ఇ. వుడ్సుగారు :— ప్యారీ అండు కంపెనీ యజమానులు. మరిపుడు లెజిస్లేటివు కౌన్సిలు మెంబరుగను బనిచేసియుండిరి.

ఇ. సి. స్మిత్ గారు :— లోగడ గవర్నరుగారి అంతరంగిక కార్యదర్శిగ బనిచేసిన వీరిపుడు మదరాసు కార్పొరేషన్ కమీషనరుగ నున్నారు.

ఎఫ్. బి. వాతస్‌గారు :— దక్షిణ యిండియా యినుపదారి యేజంటు.

ఆరమ్ స్ట్రాంగుగారు :— హార్బరుపోర్టుట్రస్టు సభాపతి.

శ్రీ చెన్నప్పగారు :— మైసూరు రాష్ట్రీయ లింగాయతు వకీలు. అక్కడి కౌన్సిలు, అసెంబ్లీ సభ్యులు. బ్రాహ్మణేతరోద్యమాభిమాని.

శ్రీ నీలగిరి సంజీవయ్యగారు :— అఖిలభారత కురుభసంఘ నాయకులు. జమీందారు. వర్తకము, ఇండూరు సంస్థానమందలి మొదటితరగతి సర్దారు, స్వసంఘీయులగు ఇండూరు మహారాజావారు శర్మిష్టతో గావించిన వివాహమందు శ్రీవారికి వీరు బాగుగా దోడ్పడియున్నారు. మైసూరు అసెంబ్లీయందును కౌన్సిలునందు సభ్యులుగ నున్నారు. అక్కడి బ్రాహ్మణేతరోద్యమ నాయకులు.

డి. ఎస్. మల్లప్పగారు :— మైసూరు రాష్ట్రమందలి టిప్తూరు నివాసులగు వర్తకులు. అక్కడి బ్యాంకు డైరక్టరు. లింగాయతు సంఘ నాయకులు. అక్కడి అసెంబ్లీ, కౌన్సిలుయొక్కయు, రిప్రూటుమెంటు బోర్డుయొక్కయు సభ్యులు. బ్రాహ్మణేతరోద్యమమందు ఆ ప్రదేశమున ప్రాముఖ్యనాయకులలో నొకరు. అక్కడి పత్రికోద్ధరణను చాల కృషి సల్పుచున్నారు.

కొండి రామమూర్తిగారు :— మదరాసు సైమనుసంఘ కార్యదర్శిగ బనిచేసిన వీరిపుడు మదరాసు దొరతనమువారి అభివృద్ధిశాఖా కార్యదర్శిగా బని చూచుచున్నారు. ఐ. సి. ఎస్. శాఖకు చెందిన ఆంధ్రబ్రాహ్మణులు.

సర్. పాత్రోగారు :— మదరాసు సైమను సభోపసంఘాధ్యక్షులుగ బనిచేసి ప్రశంసార్హముగ తమధర్మమును నిర్వహించినారు. బ్రాహ్మణేతరోద్యమ నాయకులలో నొకరు.

రాజసభా భూషణ కాండీగారు :— దేశీయ క్రైస్తవసంఘమునకు చెందిన వీ రనేకఉద్యోగముల నిర్వహించి చివరకు మైసూరు కార్యనిర్వాహకసభా ప్రథమసభ్యులుగ నుద్యోగమునుండి విశ్రాంతిని బొందినారు. ఆ విశ్వవిద్యాలయముయొక్క ఉపాధ్యక్షులు. గొప్ప బ్రాహ్మణేతరోద్యమాభిమాని.

వి. వేంకప్పగారు :— మైసూరు రెడ్డి సంఘములోనివారు. వర్తకులు. యువజనోద్యమాభిమాని. ఇటీవల జరగిన యువజన సభాధిపత్యమును వహించియుండెను.

ఘనతవహించిన శ్రీ కొల్హాపురము ఛత్రపతిమహారాజు :— మహారాష్ట్రములందలి స్వదేశసంస్థానాధిపతులలో ప్రఖ్యాతివహించిన వీరిజనకుల వలెగొప్ప బ్రాహ్మణేతరోద్యమాభిమానులు.

శ్రీ పెద్దపవని రాజకుమార సాహెబుగారు :— పెద్దపవని జమీందారీకి చెందిన వీరు వెంకటగిరి మహారాజావారి జామాత.

శ్రీ మునగాలరాజావారు :— తమసంస్థాన వ్యాజ్యమునందు ప్రీవీ కౌన్సిలులో వీ రిటీవల విజయమునందినారు. ఇంగ్లాండు మొదలగు పడమటి దేశములందు సంచారమొనర్చిన గొప్పభాషాభిమాని.

శ్రీ రాజా వేంకటరామారావుగారు :— గొప్ప చిత్రపురాతు, వేటయం దమితప్రజ్ఞగలవారు.

శ్రీ లాల్‌దాసుగారు :— దీ॥ బ॥ గోవిందదాసు చతుర్భుజదాసుగారి తనయులు. గొప్పవర్తకులు.

శ్రీ బొబ్బిలి రాజావారు :— ప్రాచీన చరిత్ర ప్రసిద్ధిని బడసిన బొబ్బిలి సంస్థానాధిపతులు గొప్పభాషాభిమాని. పరిశాంతఃకరణులు. ధర్మదాత.

కీ॥ శే॥ ఆచంట సుబ్బారాయుడు నాయుడుగారు :— గోదావరిజిల్లా కాకినాడనివాసులు. చట్టనిర్మాణసభ్యతనుబడసిన బ్రాహ్మణేతరసంఘాను చరులు. గొప్పభూస్వామి. మదరాసు బ్రాడ్వే నెం. 9 రు గృహమందు యింగ్లీషు సైకిలు అండు మోటారు యింపోర్టింగు కంపెనీని నెలకొల్పి గొప్పవర్తకమును సాగించి ది 27-5-1924 సంవత్సరమున కాలధర్మము నొందియుండిరి.

శ్రీ చల్లపల్లి రాజాగారు :— కీ॥ శే॥ శ్రీరాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాదు బహద్దరు బి. ఏ., గారి జ్యేష్ఠపుత్రులు. బ్రాహ్మణేతరపక్షస్థాపకులలో నొకరైన వీరి తండ్రిగారివలె ప్రకృతపు రాజాగారు నీయుద్యమాభిమానులె. కమ్మ యువకులకు వీరివర్తన మాదర్శప్రాయముగ నున్నది. గొప్ప ఉత్సాహవంతులు.

శ్రీ రాజా మంత్రిప్రగడ భుజంగరావు పంతులుగారు :— పడమటి గోదావరిజిల్లా లక్కవరపుకోట జమీందారులు. గొప్పభాషాభిమాని. కవి. పండితులు ఆంధ్రమున బైబిలును పద్యమయ గ్రంథముగ రచించి ప్రచురించినారు. జీసను ధర్మబోధలయెడ విశ్వాసముగల నియోగి ప్రభువు.

గా॥ సర్. కుమారస్వామిశాస్త్రిగారు :— మదరాసు ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి. కొంతకాలము ప్రధాన న్యాయమూర్తిగను బనిచూచియుండెను. సర్. త్యాగరాయశెట్టిగారి మరణానంతరమున మదరాసు కాస్మపొలిటన్ క్లబ్బున కధ్యక్షులుగ నెన్నుకొనబడినారు

గా॥ సర్. సి. ఎమ్. కూట్సు ట్రాటరుగారు :— మదరాసు ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి.

సర్ రామేశము పంతులుగారు :— గౌరవనీయ న్యాయమూర్తులు. ఆంధ్రులు.

రా॥ బ॥ కే. పాండలేగారు :— ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుగను, స్మాలుకాజుకోర్టు ప్రధాన న్యాయమూర్తిగను బనిచేసిన వీ రిటీవలనె ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తిగ నియమింపబడినారు.

రా॥ బ॥ బండి వేంకట శ్రీహరిరావునాయుడుగారు బి. ఏ. బి. ఎల్ :— తూర్పుగోదావరిజిల్లా యేలెన్సీ రెడ్డిపోలవరములో జన్మించి రాజమంత్రియందు విద్యాభ్యాసమొనర్చి విశాఖపట్టణము, గోదావరి, కృష్ణా, నెల్లూరుజిల్లాలలో డిప్యూటీ కలెక్టరుగ బనిచేసి గత సంవత్సరము రేప్రియలు నెలలో చెన్నపట్టణమునందు ప్రెసిడెన్సీ మూడవ మేజస్ట్రేటుగా నియమింపబడియు మూడుసంవత్సరము లా యుద్యోగమునందుండ నక్కరలేకుండ యిపుడు ప్రమోషనుమీద లాండుకాలిన్యూ అసిస్టాంటు సెక్రటరీగా నియమింపబడియున్నారు. దీ॥ బ॥ రాఘవయ్యగారి తరువాత యీ పదవికివచ్చిన ఆంధ్రులు వీరే. గుడివాడ ఉద్యోగీయ తాలూకాబోర్డు ప్రెసిడెంటుగనున్నపుడు నిమ్నజాత్యుద్ధరణమునకును విద్యాభివృద్ధికిని ప్రజాసౌకర్యముల పెంపొందించుటకును చాల పాటుపడియుండిరి. విశాఖపట్టణము హార్బరు అసిస్టెంటు కలెక్టరుగా బనిచేయునప్పుడు దొరతనమువారు వీరికి 'రావుబహద్దరు' బిరుదము నొసగి సత్కరించినారు. వీరిపేరిట శ్రీ హరిపురమని ఆట నొకగ్రామమును కట్టించబడియున్నది. గుడివాడ ముదినేపల్లిగ్రామములో శ్రీహరి మిడిల్ స్కూలును, కవిలేశ్వరపురములో నొకమెడికల్ స్కూలును, నీటిగా రవాగ్రము నిర్మింపబడియుండుటయగాక ప్రజలయొద్ద సుమారు రు 40000 లు చందాలు ప్రోగుచేసి కట్టింపబడిన పెద్దసత్రమును వీరిచే తెరువబడినది. కొంత్తము మీద పురోభివృద్ధికి వచ్చుచున్న ఆంధ్రులలో వీరి నొకరిని తలంచవచ్చును.

దీ॥ బ॥ తణికాచలము శెట్టిగారు :— బ్రాహ్మణేతరోద్యమ నాయకులలో నొకరగు వీ రిటీవలనే దొరతనమువారిచే మదరాసు స్మాలుకాజుకోర్టు ప్రధాన న్యాయమూర్తిగ నియమింపబడియున్నారు.

డి. అప్పారావుగారు :— దీ॥ బ॥ దురుశేటి శేషగిరిరావుపంతులుగారి తనయులు 'బారిష్టరు' మదరాసు హైకోర్టులో అసోసియేటింగు రిజిస్ట్రారుగా నున్నారు.

రావుబహద్దరు మానెం చెంగల్వరాయలు నాయుడుగారు :— నారాయణస్వామినాయడుగారి తనయులు మదరాసు క్రైస్తవకళాశాలయందు విద్యనభ్యసించి యింగ్లీషు తెలుగు భాషలకు మొదటిబహుమానము నందుకొనినారు. స్కాటులండులోని ఆలక్‌బ్రిడ్జియందు వారముగో జాలు వీరు రెవరండు విలియమమిల్లరు ఎం.ఏ.ఎల్., ఎల్. డి. సి. ఐ. ఇ (మదరాసు క్రిస్టియన్ కాలేజి ప్రిన్సిపలు) గారి అతిధిగనుండిరి. ఎంట్రన్సు. పి. డబ్లియు. డి. బ్రాంచి అక్కౌంటెంటు డివిజనులు అక్కౌంటు పరీక్షలందును విజయము నార్జించియుండిన వీరు బర్మా పి. డబ్లియు. డి. యందు అక్కౌంటెంటుగా నియమింపబడెను. డబ్లియు. ఎఫ్. శాగ్ గారు భారోపనగణా అక్కౌంటుల విషయమున వ్రాసిన నివేదికయందు వీరినిగూర్చి యిట్లు వ్రాయబడియున్నది. "ఈప్రాంతపు అక్కౌంట్లయందు చాలఅభివృద్ధి గాన వచ్చుచున్నది, ప్రకృతపు ఎమ్. సి. నాయుడుగారి పరిశ్రమచే దానికిఫలము కార్యాలయమును చక్కగాను, పరిశుభ్రముగా నుంచుటయందును లెక్కలపుస్తకములను వరుసక్రమముగ నుంచుటయందును, నాత్యంత సమర్థులు" న్యాయశాస్త్రమును జదువ 1903 లో వారింగ్లాండునకు జని. 1905 లో బ్యారిష్టరీయందు ఉత్తీర్ణులై ఆసంవత్సరమే తిరిగివచ్చి 1906 లో మదరాసు హైకోర్టులో ప్రవేశించినారు. అటుతరువాత బర్మా చీఫ్‌కోర్టులో (యిప్పుడున్నత న్యాయస్థానము) న ప్రవేశించినారు. రోమను న్యాయశాస్త్ర సంగ్రహమును రచించి అప్పటి ప్రధాన న్యాయమూర్తిగారికి దాని నంకితము నొసంగియుండిరి. రాజకుటుంబములోని వేల్సుయువరాజాగారు దీనిని వీక్షించి యింగిలీషులో త్తగమైనదని ప్రశంసించినారు. మదరాసునందొకప్పుడు ప్రధానన్యాయమూర్తిగనుండిన సర్. వ్యాహాబుగారుకూడ "దీని యుద్దేశమును నెరవేర్చుచుండుయగాక రోమను లాయొక్క పఠమునకును యీ గ్రంథము తోడ్పడుచున్నది." రంగూను హైకోర్టుజడ్జి డక్‌వర్తుగా రిట్లు ప్రశంసించినారు:— "రోమను లానుగూర్చి మీరు వ్రాసిన గ్రంథమును చూచినాను. విద్యార్థులకిది చాల యుపయోగకరము." మదరాసు విశ్వవిద్యాలయమువారి మెట్రిక్యులేషన్ పరీక్షా తెలుగు పాఠ్యగ్రంథములమీద వీరనేకమారులు వ్యాఖ్యానముల బ్రచురించియున్నారు. రెండుమారులు అసెంబ్లీ సభాసభ్యునిగ నెన్నుకొనబడినారు. అనేకమంది ఉన్నతోద్యోగులతోను రాజులతోను వీరికి బరిచయమున్నది. అనేకమత సాంఘిక, సారస్వతోద్యమములతోడను వీరికి సంబంధము కలదు. వీరికి 1906 సం॥రములో దొరతనమువారు 'రావుబహద్దరు' బిరుదము నను గ్రహించినారు.

బ్యారిష్టరు లింగము వీరభద్రయ్య చౌదరిగారు బి. ఏ. (అక్సుఫర్డు) :— కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా బొమ్మలూరు గ్రామవాస్తవ్యులు. కమ్మవారు ప్రకృతమయికాంటాక్ట్సు సర్వీసు లోనున్నారు.

రా॥ సా॥ బి. మహాబల హెగ్డెగారు :— వీరు మంగళూరుమ్యునిసిపల్ చేర్మనుగను, మదరాసు శాసననిర్మాణ సభాసభ్యులుగను బనిచేసి ప్రకృతము పబ్లికు ప్రాసిక్యూటరుగ నియమింపబడియున్నారు. ఆజిల్లాబోర్డునకు యెన్నికమూలమున అధ్యక్షపదవిని సంపాదించినారు.

పోకల గోవిందరావు నాయుడుగారు బి. ఏ, బి. ఎల్ :— రాజమండ్రి తాలూకాబోర్డు అధ్యక్షులుగ కొంతకాలము పనిచూచినతరువాత వీ రిపుడు తూర్పుగోదావరి జిల్లాబోర్డుఅధ్యక్షులుగను, రాజమండ్రి మ్యునిసిపల్ చేర్మనుగను యెన్నుకొనబడినారు. మంచి సమర్థులు. గొప్ప బ్రాహ్మణేతరాభిమాని రాజనీతిపరులు.

శ్యామకుమారీ నెహ్రూకన్య :— పండిత మోతిలాలు నెహ్రూగారి కుటుంబములోనిది. న్యాయశాస్త్ర పరీక్షయందు కృతార్థురాలై సర్. తేజ బహద్దరు సప్రూగారియొద్ద తరిబీయతు నొందుచున్న విదుషీమణి.

చంద్రాబాయి పంక్షికన్య :— కీ॥ శే॥ గోపాలకృష్ణ ఘోక్లేగారి మేనకోడలు. పురుషకోర్టులో న్యాయవాదవృత్తి నొనర్చుటకీమెను బొంబయి హైకోర్టువా రనుజ్ఞ నొసంగినారు.

పవిత్రము కన్య :— విద్యాసంఘ ప్రముఖురాలు. కొచ్చిను చట్టసభయందు ప్రతినిధిగ నియమింపబడియుండెను.

శ్రీ భాగీరధీ అమ్మాళు :— చెంగల్పట్టుజిల్లా విద్యాసంఘమునందు సభ్యురాలిగ నియమింపబడిన యీమె శ్రీమతి రుక్మిణీ అరండేలుగారి సోదరి.

కీ॥ శే॥ గోమేధికము ఓం శ్రీ శంకరస్వాములవారు :— దేవాంగ కులగురువులగు వీరు దత్తమండలముల 1865 సం॥ రమున ప్రముఖ దేవాంగకుటుంబమున జననమొంది, సంస్కృతాంధ్రములందును, జ్యోతిశ్శాస్త్రమునందును, వేదాంతమునందును ప్రజ్ఞనార్జించి, బాల్యమునుండియు దేవాంగ వంశోద్ధారణమునుగూర్చి సర్వదాపాటుపడుచు హంపి, హేమకూటమఠాధిపతులవలన గురుత్వాధికారమును బొంది ఆసేతుహిమాచలపర్యంతము ఏకచ్ఛత్రాధిపత్యముగ శిష్యసంచార మొనరించిరి. ఆ సంచారములో దేవాంగకులజులగల ప్రతి స్థలమునకును శ్రమను పాటింపకుండపోయి మతప్రబోధమొనర్చి కొంతకాలమునకు నెల్లూరుజిల్లా గంగవరము గ్రామమందలి నారికురమువద్ధ స్థిరనివాస మేర్పరచుకొని గురుకుమారుల విద్యాభ్యాసమునకై నెల్లూరునకు మకాము మార్చవలసినవారైరి. అక్కడి దేవాంగకుటుంబము వీరియొక్కనిదే యయ్యెననుసజనులు వీరిని గౌరవించుచుండెడివారు. స్వకులజులెవ్వరక్కడికివచ్చినను, వారి నుచితవిధమున సత్కరించుచు నిరంతర శివపూజలతోడను పరోపకారములతోడను శమదమాది సద్గుణములతోడను కాలక్షేప మొనర్చిరి. వీరికిరువురుపుత్రులు. అందు జ్యేష్ఠులు ఓం. శ్రీ. చంద్రమౌళీశ్వర స్వామిగారికి హంపి హేమకూటమునందు దేవాంగగురు పట్టాభిషేక మొనర్పబడినది. శంకరస్వాములవారు క్రోధననామసంవత్సరమందు లింగైక్యమునొందినారు. వీరి భౌతిక దేహము గంగవరమునందలి శాలిమఠమునందే స్థాపితమై నిత్యారాధనలు జరిపింపబడుచున్నవి.

వావిళ్ల వేంకటేశ్వర శాస్త్రిగారు :— కీ॥ శే॥ రామస్వామిశాస్త్రిగారి తనయులు గ్రంథక్రయ ప్రకటన వ్యాపారము. 'త్రిలింగ' అను నాంధ్ర వారపత్రికను 'స్వతరేటెడు యిండియా' అను నాంగ్ల వారపత్రికను సంపాదించుచున్నారు. ఆనరరీ మేజస్ట్రేటు. స్నేహపాత్రులు.

దంతనాల నాగేశ్వర శాస్త్రిగారు, పండిత :— వీరిజన్మస్థానము గుంటూరు మండలము. సంస్కృతాంధ్రభాషలందు సాహిత్యప్రజ్ఞను సంపాదించి కీ॥ శే॥ కాటమరెడ్డి ఆదినారాయణరెడ్డిగారి ప్రోత్సాహమున నెల్లూరు జిల్లా కోవూరులో సాగింపబడుచువచ్చిన గీర్వాణపాఠశాలయందు చాలకాలము ప్రధాన పండితులుగ బనిచేసినారు. గీర్వాణాంధ్రభాషలలో నిరుపమ్మైన శాస్త్రీయకవితాధోరణి ననేకగ్రంథములవ్రాసి ముద్రింపించినారు. ఆయుర్వేద వైద్యమునం దభిమానమునువహించి వైద్యభూషణ, వైద్యరత్న, కవిరాజపరీక్షలందుత్తీర్ణులైనట్లు అఖిలభారత వైద్యసమ్మేళనము వారియొద్ద జయపత్రికలనందుకొనినారు. శ్రౌత స్మార్తాదివిద్యలయందు ఘనపాండిత్యమును సంపాదించియు సంఘసంస్కరణముపం దాదరమును వహించి విశ్వబ్రాహ్మణయువకుల కాదర్శపురుషులుగనున్నారు. మార్గ శైవమతాభిమాని. గొప్పవక్త. అఖిలభారతీయ విశ్వబ్రాహ్మణ రక్ష సంఘము (ది ఆల్ యిండియా విశ్వకర్మన్ లిబరల్ ఫెడరేషన్) వారు పడ

ఇంజెక్షను లేహ్యము.

40 దినములకు సరిపడు సీసా ఒక్కటి రూ 40—0—0

ది జర్మన్ ఇన్జెక్షన్ లేహ్య మాన్యుఫేక్చరింగు కంపెనీ.

బ్యాటరీలు, డైనామోలు, మాగ్నెటోలు, రిపేరు చేయబడును.

యూనివర్సల్

కాలకాలము పనిచేయునదియు, గమనించ నవసరములేనిదియు అగు

మోటారుకారుల లైటింగ్

తోటలయందుపనరుకు ఇంటిదీపములకు ఉపయోగించు

మోటార్ ఎలెక్ట్రిక్ కంపెనీ

మిన్సారరసము

ఇతర ఔషధములు విఫలములగుచోట నిది రామబాణముపలె పనిచేయును.

ప్రతియింట తప్పక నుండవలసినది.

వెల బుడ్డి 1–కి రూ 2. తపాలాచార్జి ప్రత్యేకము

మిన్సారరసం కంపెనీ లిమిటెడ్, సేలం. (S. I.)

MINSARARASAM COMPANY, LIMITED, SALEM. (S. I.)

విద్యానంద

శ్రీ దిగంబర విద్యానంద అవధూత స్వాములవారు, బి. ఏ.

వెల—రూ. 3-0-0 సాలునకు,

స్త్రీలకు అచ్చుకూర్పు నేర్పుట

విద్యానంద సంపాదకుని అభిలాష

సాధు వేంకటేశ్వర శాస్త్రి.

విద్యానంద సంపాదకుడు.

18, ... మద్రాసు.

Appah & Company,

CHEMIST & DRUGGIST DEPARTMENT

Appah Buildings,

286, China Bazaar Road, Madras.

ఆరోగ్యాశ్రమము.

[illegible]

[illegible]

వివరములు కావలసినవారు—డాక్టరు ఎ. లక్ష్మీపతి, బి.ఏ., ఎం.బి.సి.ఎం., భిషగ్రత్న,

[illegible]

ఉపయుక్తమైన వెండి సామానులతో

మీ గృహములనలంకరింపుడు!

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

సూరాజ్‌మల్ లల్లుభాయ్ అండు కో

[illegible]

313. ఎస్ప్లనేడ్, మదరాసు.

బొంబాయి	కలకత్తా	తిరుమనాపల్లి	రంగూన
389. [illegible]	18. [illegible]	[illegible]	184. [illegible]

అమృతాంజనము

లోక ప్రసిద్ధి చెందిన

దివ్యామృతము.

చకటని డబ్బితో సహా

సీసా 1-కి 0-10-0

అమృతాంజనముడిపో

మద్రాసు బొంబాయి

పి. నటేశన్ అండు కంపెనీ

55-57 రతన్‌బజారు, మదరాసు.

టంగ్‌స్రాం ల్యాంపులు

1927 సం॥లో జరిగిన కాంగ్రెస్ ఆవరణ మంతయు వీనిని ఉపయోగించుటచేతనే కాంతివంతముగా జేయబడెను.

5000 కు పైగా గ్యాసుచే నింపబడిన ల్యాంపులు మద్రాసు కార్పొరేషనుకు సప్లయిచేయబడెను. క్రొత్తగా మరల 6000 గ్యాసుచే నింపబడిన దీపములను సప్లయిచేయుటకొరకు ఆర్డరును పొందియున్నాము.

మా "D" టైపు, వ్యాక్యూమ్ ల్యాంపుల నుపయోగించి, దానిని వెలిగించుటచే కలుగు ఫలితములను పరీక్షింపుడు.

డజనుకు ఖరీదు రు. 9-12-0

ఓపల్ ల్యాంపులు, డేలైట్ ల్యాంపులు మొదలైనవి విరివిగా తెప్పించి నిలువచేసినాము.

ప్రాకాశీగెలు, టంగ్‌స్రాం ల్యాంపులకు సోల్ ఏజంట్లు : | కొలోనులోని ది యూస్టర్న్ అండ్ ఓరియంటల్ ట్రేడింగ్ కంపెనీవారి తరఫున వ్యవహరించువారు.

తంతులు వేయు కంట్రాక్టర్లు, ఎలెక్ట్రిక్ పంకాలు, విందురీతుల అలంకారములు, గ్లాసు షేడ్లు మొదలగువానిని నేరుగా తెప్పించి విక్రయించువారు.

బ్రాంచీలు:—5, మంజనకారవీథి, మధుర. 210. పెద్దబజారువీథి, తిరుచినాపల్లి, చాలబజారు, తిరువనందపురం.

ఏజెంట్లు—బెంగుళూరు, చెట్టినాడు.

Trade Mark

మానేజర్

షణ్ముగమొదలియారం

కుమారులు

రె. కాశీ విశ్వనాథ

మొదలియార్

32 స్వర్ణపతకములను

బహుమతిపొందిన

పట్టణము

నస్యభవనము

పట్టణము నస్యము

ఘాటు

పరిమళము

గుణము

చాయ

సుఖము

వాసన

అను షడ్గుణములను పొంది

యున్నది

వీశె 1-కి

వెల రూ. 3-8-0

మధుర మొదటి నెంబరు

వీశె 1-కి

వెల రూ. 4-4-0

మధుర 2 వ నెంబర్

వీశె 1 కి

వెల రూ. 3-4-0

తపాలాచార్జి పాకింగుచార్జి

ప్రత్యేకము

(ఇతర పట్టణములయందు ఏజెంట్లు కావలెను)

మా అడ్రసు:—

పట్టణము నస్యభవనము

మానేజరు:— రె. కాశీవిశ్వనాథ మొదలియార్. తపాలుపెట్టె. నెం 156. చెన్నపట్టణము.

చౌక దృఢమైనది నమ్మకమైనది

టెలిఫోన్ నం. 2224



ఇనుపపెట్టెలు

మిక్కిలి నవీన పద్ధతుల ననుసరించి
తయారు చేయబడినవి.

పి. నటేశ మొదలియార్

ఇనుపపెట్టెలు తయారుచేయువారు.

59, బ్రాడ్వే, మదరాసు.

బ్యాంకులు, ఫరములు, గవర్నమెంటు కచ్చేరీలు, రైల్వే, మునిసిపల్ ఆఫీసులు,
కో ఆపరేటివ్ సొసైటీలకు సప్లయి జేయువారు.

అధికారులు

నటరాజన్ ఇంజనీరింగు వరుక్సు,

ఇనుము, ఇత్తడి పోతపోయువారు.



బియ్యముచేయు మెల్లర్లు, బియ్యపుమరల భాగము
లగు సిలెండర్లు, కాయిలర్లు, షాఫ్టింగు వగైరాలు చౌక



ధరలకు దొరకగలవు. ఆర్డరు ఇచ్చినచో యంత్రము
లకు కావలసిన అన్నిభాగములు తయారుజేసి యివ్వ
బడును. ఆయిల్ ఇంజనులు, మోటారులు, యంత్రభాగ
ములు మరమ్మతు జేయుటలో నైపుణ్యత కలవారు.

వివరములకొరకు వ్రాయగోరెదము.

కర్మాగారము: సుబ్బరాయపిళ్లైవీధి, మదరాసు.

ఆఫీస్: 59, బ్రాడ్వే, మదరాసు.

4-వ కూర్పు! వెలువడినది!! 4-వ కూర్పు!!!

మా రిజిస్టర్డు లేడీ ట్రేడుమార్కును చూచి కొనుడు.

ఇతర కూర్పుల పుస్తకములను కలవారు సైతము మా 4-వ కూర్పునందొక ప్రతిని కొనవలయునని యభిలషింతురు.

ద్రావిడదేశమున రమారమి 5,75,000 జనులకు సులభముగ ఆంగ్లభాషను ప్రబోధించి జగత్ప్రసిద్ధి వహించిన దియు, మదరాసు చట్టసభ విద్యాశాఖ మంత్రిగారిచే యోగ్యతాపత్రమును పొందినదియు నగు,

"ఆంగ్ల ఆసాన్" అనగా ఆంగ్లబోధిని

సద్గుణదాయకమగు ఆంగ్లభాషను ప్రతివారును చదువనిమొదల నవనాగరిక సంస్కరణ మలవడదనుట నిజము కావున ఆ భాషను సులభముగ నేర్చుకొనుట కొక సదుపాధ్యాయుడైనను లేదా అటువంటి బోధకగ్రంథమైన నుండవలయును. ఆ లోపమును వారించుటకు సుప్రసిద్ధ ద్రావిడ కోవిదులగు ఆంగ్లఆసాన్ అను అపురూపమగు గ్రంథమును విరచించిరి.

ఉపాధ్యాయుని సహాయములేక ఆంగ్లభాషను నేర్వగలుగుట కుపయుక్తమగు గ్రంథ మిదియొక్కటియే. ఇందు ఒకమాట నుచ్చరించువిధము దాని ఆంగ్లపదము, అర్థమును, మృగములు పక్షులు వారములు నెలలు సంవత్సరములు, పుష్పవగైరా, ఆయుధములు, ఊళ్లు మున్నగు వానిపేళ్లు జాబులు, దరఖాస్తులు, పత్రములు, పెండ్లిపేరంటి కగ్నాదిపత్రికలు వ్రాయువిధము, చిన్నకథలు సామెతలు వాని అర్థములు మిక్కిలి సులభశైలిని వ్రాయబడి యున్నవి. ఉపాధ్యాయులకు స్త్రీలకు వ్యాపారులకు తోటల కంగాణిలకు స్త్రీలకు, బాలురకు వేయేల ఎల్లవారలకు లాభకారియగు దగును. 800 పేజీలకు పైబడికలది. వెల (కాలికో బైండు) రూ. 2-0-0

టి. రాజగోపాల మొదలియార్

302. టంకశాలవీధి. మదరాస్.

టెలిఫోను నెం. 3523! స్థాపితము 1915 సం॥ ము!! తంతివిలాసము షార్ణమి!!!





చెడిపోదు! దొంగభయములేదు!! చౌకధర!!!

గొప్పబహుమానములు, స్వర్ణపతకములు, లెక్కలేని యోగ్యతాపత్రములు పొందినది.

మేము. ప్రభుత్వ, మ్యునిసిపాలిటీ, రివిన్యూబోర్డు జిల్లాబోర్డు, లోకల్ బోర్డు, బ్యాంకు, ఇన్స్యూరెన్సు కంపెనీలు మున్నగు సంస్థలకు సప్లయి చేయుదుము.

ఇండియన్ బ్యాంకు (లిమిటెడ్) తిరువాన్కూరు పీపిల్సు బ్యాంకు (లిమిటెడ్)
వారలకు ప్రత్యేకముగ మేమే సరఫరా చేయుదుము.

కొలంబూ, చింతామణి, బెంగుళూరు, ప్రొద్దుటూరు, కరిమద్దెల పట్టణములలో మా (ఆథరైజ్డు) ఏజెన్సీలు కలవు.

మా పెట్టెలు, పరిశ్రమయందు ఆరితేరిన కర్మకారులచే, బకమా రంధ్రము చేయు వీలుపడని రేకుల నుపయోగించి, దొంగతాళము లభించని గట్టి బీగముల నమర్చి మేలైన పనితనముతో తయారు చేయబడును.

మీరు మరియొకచోట కొనుటకుముందు మాధరలను తెలిసికొనుడు. ఒక ట్రయల్ ఆర్డరు చేసిచూడుడు.

విశ్వనాథ్ అండు కో,

ఇనుప పెట్టెల వ్యాపారులు, 131, బ్రాడ్వే మదరాసు.
పోస్టుబాక్సు నెం. 84

ప్రతాప కస్తూరి మాత్రలు

ఇందు మంచికస్తూరి, గోరోజనం, కుంకుమపువ్వు మొదలగువాటిని చేర్చి తయారుచేయబడినవి. మిక్కిలి ఘాటుగలిగి సువాసనగా నుండును. తాంబూలములోగాని, విడిగాగాని, 1, 2 మాత్రలు పుచ్చుకొనిన మిక్కిలి రుచికరముగా నుండుటయే గాక శైత్యము, వాయువు, జలుబు, జ్వరములు, సన్నిపాతములు, మాంద్యములు, చిన్నబిడ్డగుణములు, దగ్గు, ఉబ్బసము, శీతభేదులు, అజీర్ణదోషములు, మొదలగువాటిని ఖండించును. మంచిఆరోగ్యమును, బలమును, గలిగించును. కీటిని చిన్నబిడ్డలకు అప్పుడప్పుడు వాడుచుండిన వాయువును చేరనివ్వక దేహమును చక్కగాపోషించుచుండును. వెల మిగుల స్వల్పము. ప్రతిగృహమున నుండదగినవి.

300 మాత్రల సీసా రు. 0-4-0
డజను సీసాలు రు. 2-8-0
వి. పి. ఖర్చులు ప్రత్యేకము.

మావద్ద అన్నిరకములగు ఆయుర్వేదౌషధములు సిద్ధముగానున్నవి- కోరినవారికి మా క్యాటలాగు ఉచితముగా పంపెదము.

పి. సి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేద సమాజం-పెరిదేపి-నెల్లూరుజిల్లా.

లూమినియోసా సిల్కు అంగవస్త్రము.

మనోజ్ఞమైన ఇమిటేషను సిల్కు, చలువచేయబడినను పక్కాచాయకు జవాబుదారీ. అందమైన పట్టుకుచ్చులు కట్టబడినది. పచ్చ, గులాబీ, నారింజ, నేరేడు, నీలము మున్నగు పలువిధములగు రంగులలో నున్నవి.

5 మూరల పట్టు అంగవస్త్రము. ధర రూ-2-0-0 మాత్రమే,

లభించకున్నదే! యని వ్యసనపడవలదు. ఇంతవరకీ పదినెలలలో 60,000 వేల అంగవస్త్రములు విక్రయించబడియున్నవి. ఒక్కటికొన్నవారు వెంటనే మరియొక డజనుకు ఆర్డరు పంపుచున్నారు. ఇందలి యథార్థమును మీరొక్కటి కొనిచూచినయెడల మీకే తెలియగలదు. కావున తక్షణమే ఆర్డరును పంపుడు.

కె. ఎస్. ముత్తయ్యా కంపెనీ,
పోస్టుబాక్సు నెం. 99 రు. మదరాసు.

ఆనందాశ్రమ గ్రంథరత్నమాల ప్రచురములు.

శ్రీమదాంధ్ర మహాభారత - పద్యకావ్యము

మేలు కాలికో బైండు గిల్టుపేరుగలది.

7 సంపుటముల ప్రతి	...	14 0
3 సంపుటముల ప్రతి	...	13 0

శ్రీమదాంధ్ర మహాభాగవతము పద్యకావ్యము

సుందరములైన పటములు చేర్చి క్యాలికో బైండు గిల్టుపేరు గలది. సంపూర్ణ ప్రతి రు. 5-8-0
సంపూర్ణ ప్రతి 2 సంపుటములుగా రు. 7-8-0
సంపూర్ణప్రతి 3 సంపుటములుగా రు. 8-4-0

భాస్కరరామాయణము—అత్యుత్తమ ప్రతి

క్యాలికో బైండు, గిల్టుపేరుగలది. ... 4-0-0

శ్రీరామ కర్ణామృతము

"ఆనంద చంద్రిక" అను తాత్పర్యముతోను, క్యాలికో బైండు గిల్టుపేరు గలది. ... 1-8-0

శ్రీ కృష్ణ కర్ణామృతము.

మూండాశ్వాసములు, ఆంధ్రటీకా తాత్పర్య విశేషార్థములతోను ఆంధ్ర పద్యములతోను, క్యాలికో బైండు అతి సుందరమైన గిల్టుపేరు గలది ... 1-8-0

భర్తృహరిసుభాషితము.

ఆంధ్ర టీకాతాత్పర్యములతోను, ఏనుగు లక్ష్మణకవి, ఎలకూచి బాలసరస్వతి, పుష్పగిరి తిమ్మనల ఆంధ్ర పద్యములతోను క్యాలికో బైండు గిల్టుపేరుగలది... 2-0-0

ముకుందమాల.

సటీకాతాత్పర్యము 40 శ్లోకములు గల్గిన యీ దేశమునందలి ప్రతులందు లేని క్రొత్త శ్లోకములు 6 అధికముగ చేర్చి ముద్రించి యున్నారము ... 0-4-0

సమస్త సంస్కృతాంధ్ర గ్రంథములు—మావద్ద గలవు. పూర్తి క్యాటలాగు చూడగోరువారు,

ఎ. కణ్ణసెట్టి అండు కంపెనీ, 286 చైనా బజారురోడ్డు, మద్రాసు. అని వ్రాయవలెను.

సమదర్శిని

ప్రతి బుధ శనివారములయందు ప్రకటింపబడు ప్రజాహిత పత్రిక

ఆంధ్ర బ్రాహ్మణేతర సంఘాభ్యుదయము నపేక్షించి రాజకీయ, మత, సాంఘిక, నైతిక, విద్యా, పారిశ్రామికాది, సమస్త విషయములను చర్చించు ద్వైవారపత్రిక.

ఇందు చిత్రపటములతోగూడిన స్వదేశ వార్తలును తమాషాలును, చిన్న కథలును మున్నగునవి ప్రచురింపబడుచుండును. వివిధ రాజకీయ పక్షాభిప్రాయముల నిర్మొగమోటముగ నిష్పాక్షికముగ విమర్శించుచు సత్వర స్వారాజ్య సముపార్జనకు దారిచూపుపత్రికయిదిదే.

ఇందలి విషయము లమోఘములు, అభిప్రాయములు నిష్పాక్షికములు, శైలి కడుసులభము. చందా రుసుము అతిస్వల్పము.

వ్యాపారాభివృద్ధి నభిలషించువారీ పత్రికయందు ప్రకటనలను గావించినయెడల మంచి లాభమును పొందగలరు.

చందా యేర్పాట్లు :—

సంవత్సరము 1-కి పోస్టేజితోసహా	...	రు.	5—0—0
అర్ధ సం॥ రమునకు ,,	...	,,	3—0—0
విడి ప్రతి 1-కి	...	,,	0—1—0

మేనేజరు, "సమదర్శిని" కార్యస్థానము,
సర్. త్యాగరాయ మెమోరియల్ బిల్డింగ్సు,
నెం. 14, మౌంటురోడ్డు, మదరాసు.

నిజాం రాష్ట్రమునందు అంగ్రేజీ వి. పి. సౌకర్యము లేనందున

హైద్రాబాదు, నెం. 566, రెసిడెన్సీ బజారులోనుండు నామపల్లి గౌరీశంకర వర్మ అండు కో., వారిని

మా ఏజెంట్లుగ నేర్పరచినాము. అభిమానులు సదరు కంపెనీవారిపేర వ్రాసి పత్రికలు వగైరాలు తెప్పించుకొనవచ్చును.

చందా వివరములు :—

సంవత్సరమునకు ఉస్మానియా	రు. 5—15—0	కల్దార్ రు. 5—0—0
ఆరు నెలలకు	,, 3—9—0	,, ,, 3—0—0

అచ్చు బైండింగు ఆఫీసులకు వలయు సామాను వింతలు

C. P. BROWN
MEMORIAL LIBRARY
Acc.
Date
CUDDAPAH

ముద్రాలయముల సామగ్రులు:

అన్ని తరగతుల సామానులు మాకడ లభించును.

12345

NELSON & CO.

Fine Art Type Foundery

62, SWAMI PILLAI ST.,

Choolai, Madras.

Tel. Add: NELSON MADRAS. | Telephone No. 2722

Friends & Co.

BEZWADA

ఫ్రెండ్సు అండు కో.,

బెజవాడ.

C. P. BROWN
MEMORIAL LIBRARY
Acc. 226
Date
CUDDAPAH

Watch Repairing a Speciality

Wholesale and Retail Watch & Clock Merchants.

ఉత్తర సర్కారులలో గొప్ప గడియారముల షాపు.

Suppliers to all Local Boards and Municipalities

సప్లయిదారులు.

If you are satisfied tell your Friends. If you are not tell us. We will be highly obliged. Friends & Co., Bezwada.

IMPORTANT:

With great pleasure we beg to inform you that we are in direct connections with most of the factories in Switzerland and Germany and that we are the authorised dealers in

Westend Watches, Eberhard Watches, Werkhard Watches, Galco, Electa, etc.

Do you wish to possess a First rate Watch? "Friends" Will Satisfy you. Friends & Co., Bezwada.

A Challenge

Telephone No. 5 Bezwada.

We are in a position to quote such competitive prices as you will not find elsewhere and we are sure you are likely to find what you want from our stock.

Telegrams "Friends" Bezwada.

Write to day & judge the truth of our Statement.

FRIENDS & Co., *Bezwada.*

END OF
TITLE